కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహిత

వేదార్థ దీపికా సహితము

సప్తమ కాండము

సప్తమ సంపుటము

అనువాదకర్త, వ్యాఖ్యానకర్త, సంపాదకుడు

రామవరపు కృష్ణమూర్తిశాస్త్రి

ప్రచురణ

కార్యనిర్వహణాధికారి

తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి

2003

Kṛṣṇa Yajurvedīya Taittirīya Saṃhita Vol. 7

With Telugu Commentary Vedārthadīpika

Translation, Commentary and Edited by

Ramavarapu Krishnamoorthy Sastry

T.T.D. Religious Publications Series No. 619

© All Rights Reserved

First Edition : 2003

Copies : 2000

Published by
Ajeya Kallam, I.A.S.,
Executive Officer,
Tirumala Tirupati Devasthanams,
Tirupati.

Printed at
Tirumala Tirupati Devasthanams Press,
Tirupati.

ముందుమాట

వేదాలు విశ్వవిజ్ఞానా నిధులు. ధర్మార్థకామ మోక్షాలనే పురుషార్థాలకు వేదాలే మూలభూతాలు. భారతీయుల జీవనవిధానంలో వేదానికి మహోన్నత స్థానం ఉంది.

వేదకాలాన్ని నిర్ణయించడానికి చాలమంది చారిత్రక దృష్టితో పరిశీలనచేశారు. కాని కాల నిర్ణయం నిర్దేశించలేక పోయారు.

వేదవాఙ్మయం మీద అభిమానం ఉండి తెలుసుకోవాలనుకునే సామాన్య ప్రజలకు, విద్యార్థులకు వేదంలోని సారాంశం అందుబాటులో ఉండాలనీ, వేదతత్త్వం అందరికీ అర్థం అయ్యే విధంగా చెయ్యటానికి, అందరూ ప్రయత్నం చేయాలి. అందుకే ఋషిలైన సాయణాచార్యాదులు వేదాలకు భాష్యాలు వ్రాశారు. మాక్స్‌ముల్లర్ వంటి పాశ్చాత్య పండితులు వేదతత్త్వాన్ని అవగతం చేసుకోవడానికి పరిశ్రమించారు. మరి వేదార్థాన్ని తెలుగులోకి తీసుకు వస్తే ఆంధ్రప్రజానీకానికి మహోపకారమౌతుందనే ఉద్దేశ్యంతో తిరుమల తిరుపతి దేవస్థానం భావించి ఋగ్వేదాన్ని తెలుగులో పద్యరూపంలో వ్రాసిన ప్రచురించి అందించాయి. అథర్వణవేదం తెలుగులో అనువాదం ముద్రణసాగుతున్నం. ఐదు సంపుటాలు వెలువరించడం జరిగింది. యజుర్వేదాన్ని కూడ తెలుగులోకి తీసుకురావలనే సంకల్పంతో శిరోమణి శ్రీ రామవరపు కృష్ణమూర్తిశాస్త్రిగారు ప్రతిపదార్థ తాత్పర్య మంత్రవినియోగ విశేషాలతో విపులంగా వ్రాసినవేదార్థదీపికా వ్యాఖ్యానంతో కూడ కృష్ణయజుర్వేదాన్ని స్వరసహితంగవెలువరిస్తున్నాం. అందులో ఇది సప్తమ కాండము – పంచమ సంపుటం. ఇంతటితో సంహితాభాగం పూర్తి అయింది. ఆయన వ్రాసిన ప్రతిపదార్థవ్యాఖ్యల, ఆరణ్యక భాగాలు, ఉపనిషత్ భాగాలు ఇక నాలుగు సంపుటాలలో ప్రచురణకై సిద్ధముగా ఉన్నది. కాలక్రమేణ తెలుగుపాఠకులు అందుకోగలరు.

కార్యనిర్వహణాధికారి
తిరుమల తిరుపతి దేవస్థానములు,
తిరుపతి.

విషయ సూచిక

సప్తమ కాండము

ప్రథమ ప్రపాఠకము

విషయము		పుట
జ్యోతిష్టోమము – దృష్టాంత త్రయము	...	1
స్తోమముల సంభూయ కారిత్వ కథనము	...	9
అతిరాత్ర విధ్యన్నయనము	...	11
అంగిరస ద్విరాత్రాహీన విధికథనము	...	15
గర్గ త్రిరాత్రాభిధానము	...	20
సహస్ర తమ్యభిధానము	...	27
సహస్ర తమ దానవిధి	...	34
ఆత్రేయ చతూరాత్రాభిధానము	...	38
జామదగ్న్య చతూరాత్రాభిధానము	...	41
పంచరాత్రాభిధానము	...	43
అశ్వమేధ మంత్ర కథనము	...	48
అశ్వమేధ మంత్ర కథనము	...	50
అశ్వమేధ మంత్ర కథనము	...	52
అశ్వమేధ మంత్ర కథనము	...	53
అశ్వమేధ మంత్ర కథనము	...	54
అశ్వమేధ మంత్ర కథనము	...	55
అశ్వమేధ మంత్ర కథనము	...	56
అశ్వమేధ మంత్ర కథనము	...	57
అశ్వమేధ మంత్ర కథనము	...	59
అశ్వమేధ మంత్ర కథనము	...	62

ద్వితీయ ప్రపాఠకము

షడ్రాత్రా కథనము	...	64
సప్తరాత్ర కథనము	...	70
అష్టరాత్ర కథనము	...	74
నవరాత్ర కథనము	...	76
దశరాత్ర కథనము	...	80

ఏకాదశరాత్ర కథనము ... 86
ద్వాదశరాత్ర కథనము ... 90
ద్వాదశరాత్ర కథనము ... 96
ద్వాదశరాత్ర కథనము ... 105
ద్వాదశరాత్ర కథనము ... 109
అశ్వమేధ మంత్ర కథనము ... 114
అశ్వమేధ మంత్ర కథనము ... 116
అశ్వమేధ మంత్ర కథనము ... 117
అశ్వమేధ మంత్ర కథనము ... 118
అశ్వమేధ మంత్ర కథనము ... 119
అశ్వమేధ మంత్ర కథనము ... 120
అశ్వమేధ మంత్ర కథనము ... 121
అశ్వమేధ మంత్ర కథనము ... 122
అశ్వమేధ మంత్ర కథనము ... 123
అశ్వమేధ మంత్ర కథనము ... 124

తృతీయ ప్రపాఠకము

ద్వాదశహ శేషవిశేష కథనము ... 126
ద్వాదశహ శేషవిశేష కథనము ... 131
త్రయోదశరాత్ర కథనము ... 133
చతుర్దశరాత్ర కథనము ... 136
అన్యచ్చతుర్దశరాత్ర కథనము ... 139
పంచదశరాత్ర కథనము ... 144
ద్వితీయ పంచదశ రాత్ర కథనము ... 147
సప్తదశరాత్ర కథనము ... 151
వింశతిరాత్ర కథనము ... 154
ఏకవింశతిరాత్ర కథనము ... 157
అశ్వమేధమంత్ర కథనము ... 163

చతుర్థప్రపాఠకము

ప్రథమ చతుర్వింశతిరాత్ర కథనము ... 183
ద్వితీయ చతుర్వింశతిరాత్ర కథనము ... 187
త్రింశద్రాత్ర కథనము ... 194
ద్వాత్రింశదాత్ర కథనము ... 201

త్రయస్త్రింశద్రాత్ర కథనము ... 205
షట్త్రింశదాత్ర కథనము ... 210
ఏకోనపంచాశద్రాత్ర కథనము ... 213
సంవత్సరసత్ర కథనము ... 217
ప్రాయణీయాఖ్య ప్రథమాహాభిధానము ... 223
మాసగతాహ కథనము ... 226
అశ్వమేధాంగ మంత్రములు ... 231
అశ్వమేధాంగ మంత్రములు ... 233
అశ్వమేధాంగ మంత్రములు ... 234

పంచమ ప్రపాఠకము

సంవత్సర సత్ర కథనము ... 257
ద్వాదశమాస ప్రయోగ వికల్పకథనము ... 265
పృష్ఠ్యషడహవిషయ వికల్పాభిధానము ... 268
ఉత్తర పక్షః ప్రకార విశేషాభిధానము ... 270
గవామయనద్వయ విశేషాభిధానము ... 273
అహరుత్సర్గభిధానము ... 277
అహరుత్సర్గభిధానము ... 282
సామవిశేష కథనము ... 287
శతతంతు వీణాది కథనము ... 293
దాసీనృత్య కథనము ... 297
అశ్వమేధాంగ మంత్ర కథనము ... 299
అశ్వమేధాంగ మంత్ర కథనము ... 301
అశ్వమేధాంగ మంత్ర కథనము ... 303
అశ్వమేధాంగ మంత్ర కథనము ... 304
అశ్వమేధాంగ మంత్ర కథనము ... 306
అశ్వమేధాంగ మంత్ర కథనము ... 309
అశ్వమేధాంగ మంత్ర కథనము ... 310

* * *

అథ/సప్తమకాణ్డే/చతుర్థప్రపాఠకే/ద్వావింశోఽనువాకః।

మూలము: (1) సితాయ/స్వాహాఽసితాయ/స్వాహాఽభిహితాయ/స్వాహాఽనభిహితాయ/స్వాహా/యుక్తాయ/స్వాహాఽయుక్తాయ/స్వాహా/సుయుక్తాయ/స్వాహోద్యుక్తాయ/స్వాహా/విముక్తాయ/స్వాహా/ప్రముక్తాయ/స్వాహా/వఞ్చతే/స్వాహా/పరివఞ్చతే/స్వాహా/సంవఞ్చతే/స్వాహాఽనువఞ్చతే/స్వాహోద్వఞ్చతే/స్వాహా/యతే/స్వాహా/ధావతే/స్వాహా/తిష్ఠతే/స్వాహా/సర్వస్మై/స్వాహా/(1)॥ [సితాయాష్టాత్రింశత్।]

ఇతి/కృష్ణయజుర్వేదీయ/తైత్తిరీయ/సంహితాయాం/సప్తమాష్టకే/చతుర్థప్రపాఠకే/ద్వావింశోఽనువాకః॥

వేదార్థదీపికః

అవతారిక:- ఏకవింశానువాకమునందు/అన్నహోమములలో/సంతత్యాఖ్య/హోమముల లక్షిత/బోధితములు/అైనవి.// ఈ/ద్వావింశానువాకమునందు/అన్నహోమములలో/ప్రముక్తి/నామక/హోమములు/ఈ చెప్పబడుచున్నవి.

(1) అర్థము:- సితాయ=తెల్లని/అశ్వము కొఱకు/స్వాహా=ఈ/ఇయ్యబడిన/హవిస్సు/హుతమగుగాక./అసితాయ=నల్లని/అశ్వము కొఱకు/స్వాహా./సితాసిత/శబ్దములచే/ఆరోహణ/కాలీన/బంధాబంధములు/వివక్షి/చేయబడినవి.
అభిహితాయ=రశనా/యుగములచే/బంధితమైన/అశ్వము కొఱకు/స్వాహా./అనభిహితాయ=రశనా/యుగములందు/బంధింపబడని/అశ్వము కొఱకు,/స్వాహా./యుక్తాయ=రథమునందు/సంయోజనము/చేయబడిన/అశ్వము కొఱకు,/స్వాహా./అయుక్తాయ=రథమందు

సంయోజితము/కాని/అశ్వము కొఱకు/స్వాహా./ సుయుక్తాయ= రథమందు/ బాగుగ/ కూర్చఁబడిన/అశ్వము కొఱకు/స్వాహా./ ఉద్యుక్తాయ= యత్నించిన/అశ్వము కొఱకు/స్వాహా./ విముక్తాయ= విశేషముగ/ విడువఁబడిన/అశ్వము కొఱకు/స్వాహా./ ప్రముక్తాయ= ప్రకర్షముగా/ విడువఁబడిన/అశ్వము కొఱకు/స్వాహా./

వఞ్చతే= అశ్వముపైని/ఆరోహించిన వానిచే/ప్రేరితమైన/అశ్వము కొఱకు/స్వాహా./ పరివఞ్చతే= అంతటను/ప్రేరితమైన/అశ్వము కొఱకు/స్వాహా./ సంవఞ్చతే= బాగుగ/ప్రేరితమైన/అశ్వము కొఱకు/స్వాహా./ అనువఞ్చతే= వెనువెంటనే/ప్రేరితమైన/అశ్వము కొఱకు/స్వాహా./ ఉద్వఞ్చతే= పైకి/ప్రేరితమైన/అశ్వము కొఱకు/స్వాహా./ యతే= స్వేచ్ఛగ/ప్రయత్నించిన/అశ్వము కొఱకు/స్వాహా./ ధావతే= పరుగెత్తుచున్న/అశ్వము కొఱకు/స్వాహా./ తిష్ఠతే= నిలుచుచున్న/అశ్వము కొఱకు/స్వాహా./ సర్వస్మై= సర్వవిధములు/కల/అశ్వము కొఱకు/స్వాహా.

తాత్పర్యము:- సితాసితాది/విశేషణ/విశిష్టమైన/అశ్వము కొఱకు/అన్నరూప/హవిస్సు/హుత/మగుగాక./ సితాది/శబ్దముల/అర్థమునందు/వివరించఁబడినవి./ సితాసిత/శబ్దములచే/ఆరోహణ/కాలీనములైన/బంధాబంధములు/ వివక్ష/చేయఁబడినవి./ అభిధానానభిధాన/శబ్దములచే/రశనాయుగ్మమునందలి/బంధాబంధములు/వివక్ష/చేయఁబడినవి./ యుక్తాది/పద/చతుష్టయముచే/రథ/యోజన/విశేషములు/వివక్షితములు/ఐనవి./ విముక్త/ప్రముక్త/శబ్దములచే/మోచన/విశేషములు/వివక్షితములు/ఐనవి./ వఞ్చతాది/శబ్దపంచకముచే/గమన/ప్రకార/విశేషములు/వివక్షితములు/ఐనవి./ యతాది/శబ్దములచే/స్వేచ్ఛాకృత/గమన/ప్రకార/విశేషములు/వివక్షితములు/ఐనవి./ ఈ/ద్వావింశతి/మంత్రములతో/శతముక్తాగ్నిన/హోమము/చేయఁదగినది.

ద్వావింశానువాకము/సమాప్తము.

సప్తమాష్టకమునందు/చతుర్థప్రపాఠకము/పరిసమాప్తము.

అంకితము



శ్రీ వేంకటాద్రి వాసో యశ్శరణాగత వత్సలః,
వేదార్థ దీపికా మేతాం మద్వ్యాఖ్యాం స్వీకరోతు సః.

సకల స్థావర జంగమాత్మక జగత్సర్గ స్థితి ధ్వంస కా
రకుఁ డార్తావనుఁ డిందిరావరుఁడు ధర్మస్థాపకుం డాగమ
ప్రకర స్తుత్యుఁడు శ్రీనివాసునకు శ్శ్వద్భక్తి వేదార్థదీ
పిక నర్పించెద మమ్ముఁ బ్రోచుటకునై వేవేల దండమ్ములన్.

ఆగమార్థ దీపికాఖ్యలఁ జెలువారు
ఆరుసంపుటమ్ము లంకితమ్ము
సలిపినాఁడ నీకు సప్తమ కాండమ్ము
వ్యాఖ్య దీని గొనుమ! వనరుహాక్ష!

రామవరపు కృష్ణమూర్తి శాస్త్రి

అథ సప్తమం కాణ్డమ్

తత్ర ప్రథమ ప్రపాఠకే ప్రథమోఽనువాకః

హరిః ఓమ్

మూలము : [1]ప్రజవనం జ్యోతి రగ్ని ర్దేవతానాం జ్యోతి ర్విరాట్ఛన్దసాం జ్యోతి ర్విరాడ్వాచోఽగ్నౌ సం తిష్ఠతే విరాజమభి సం పద్యతే తస్మాత్తజ్జ్యోతి రుచ్యతే [2]ద్వౌ స్తోమౌ ప్రాతఃసవనం వహతో యథా ప్రాణశ్చాపానశ్చ ద్వౌ మాధ్యందినగ్ం సవనం యథా చక్షుశ్చ శ్రోత్రం చ ద్వౌ తృతీయసవనం యథా వాక్చ ప్రతిష్ఠా చ పురుషసంమితో వా ఏష యజ్ఞోఽస్థూరిః (౧) [3]యం కామం కామయతే తమేతేనాభ్యశ్నుతే సర్వగ్ం హ్యస్థూరిణాఽభ్యశ్నుతే [4]ఽగ్నిష్టోమేన వై ప్రజాపతిః ప్రజా అసృజత తా అగ్నిష్టోమేనైవ పర్యగృహ్ణాత్తాసాం పరిగృహీతానా మశ్వతరో ఽత్యప్రవత తస్యానుగ్రహాయ రేత ఆఽదత్త తద్గర్దభే న్యమార్ట్తస్మా ద్గర్దభో ద్విరేతా అథో అహు ర్వడబాయాం న్యమార్డితి తస్మాద్వడబా ద్విరేతా అథో ఆహు రోషధీషు (౨) న్యమార్డితి తస్మాదోషధయోఽనభ్యక్తా రేభన్త్యథో ఆహుః ప్రజాసు న్యమార్డితి తస్మాద్యమౌ జాయేతే తస్మాదశ్వతరో న ప్ర జాయత ఆత్తరేతా హి తస్మాద్బ ర్హిష్యనవక్లృప్తః సర్వవేదసే వా సహస్రే వాఽవక్లృప్తోఽతి హ్యప్రవత [5]య ఏవం విద్వానగ్నిష్టోమేన యజతే ప్రాజాతాః ప్రజా జనయతి పరి ప్రజాతా గృహ్ణాతి తస్మాదాహు ర్జ్యేష్ఠయజ్ఞ ఇతి (3) ప్రజాపతి ర్వావ జ్యేష్ఠః స హ్యేతేనాగ్రేఽయజత [6]ప్రజాపతి

రకామయత ప్రజాయేయేతి స ముఖతస్త్రివృతం నిరమిమీత తమగ్నిర్దేవతాఽన్వసృజ్యత గాయత్రీ

ఛన్దో రథంతరగ్ం సామ బ్రాహ్మణో మనుష్యాణామజః పశూనాం తస్మాత్తే ముఖ్యా ముఖతో హ్యసృజ్యన్తో

[7]రసో బాహుభ్యాం పఞ్చదశం నిరమిమీత తమిన్ద్రో దేవతాఽన్వసృజ్యత త్రిష్టుప్ఛన్దో బృహత్ (౪)సామ

రాజన్యో మనుష్యాణామవిః పశూనాం తస్మాత్తే వీర్యావన్తో వీర్యాద్ధ్యసృజ్యన్త [8]మధ్యతః సప్తదశం

నిరమిమీత తం విశ్వే దేవా దేవతా అన్వసృజ్యన్త జగతీ ఛన్దో వైరూపగ్ం సామ వైశ్యో మనుష్యాణాం

గావః పశూనాం తస్మాత్త ఆద్యా అన్నధానాద్ధ్యసృజ్యన్త తస్మాద్భూయాగ్ంసోఽన్యేభ్యో భూయిష్ఠా హి

దేవతా అన్వసృజ్యన్త [9]పత్త ఏకవిగ్ంశం నిరమిమీత తమనుష్టుప్ఛన్దః(౫)అన్వసృజ్యత వైరాజగ్ం సామ

శూద్రో మనుష్యాణామశ్వః పశూనాం తస్మాత్తౌ భూతసంక్రామిణావశ్వశ్చ శూద్రశ్చ తస్మాచ్ఛూద్రో

యజ్ఞేఽనవక్లృప్తో న హి దేవతా అన్వసృజ్యత తస్మాత్పాదావుప జీవతః పత్తో హ్యసృజ్యేతాం [10]ప్రాణా వై

త్రివృదర్ధమాసాః పఞ్చదశః ప్రజాపతిః సప్తదశ త్రయ ఇమే లోకా అసావాదిత్య ఏకవిగ్ంశ ఏతస్మిన్వా

ఏతే శ్రితా ఏతస్మిన్ప్రతిష్ఠితా య ఏవం వేదైతస్మిన్నేవ శ్రయత ఏతస్మిన్ప్రతి తిష్ఠతి (౬)॥

[అస్థూరి రోషధీషు జ్యేష్ఠయజ్ఞ ఇతి బృహదనుష్టుప్ఛన్దః ప్రతిష్ఠితా నవ చ।]

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం సప్తమాష్టకే ప్రథమ ప్రపాఠకే ప్రథమోఽనువాకః ॥౧॥

వేదార్థదీపిక

అవతారిక : బ్రాహ్మణ శేషములైన అనువాకములయొక్క అర్థములను నిరూపించుటతో షష్ఠకాండము ముగిసినది. జ్యోతిష్టోమాది యాగములు ఈ సప్తమకాండమునందు విధించఁబడుచున్నవి. ఈ ప్రథమానువాకమునందు జ్యోతిష్టోమ యాగము విధించఁబడుచున్నది. తద్విధికి ముందు ఆ జ్యోతిష్టోమమునకుఁగల జ్యోతిష్ట్వము దృష్టాంత త్రయముతో నిపట ప్రదర్శించఁబడుచున్నది.

1. అర్థము : (మనుష్యాణామ్=మనుష్యులలో,) ప్రజననమ్=ప్రజోత్పాదనము, జ్యోతిః=జ్యోతిస్సు, . దేవానామ్=దేవతలలో, అగ్నిః=అగ్ని, జ్యోతిః=జ్యోతిస్సు, ఛన్దసామ్=ఛందస్సులలో, విరాట్=విరాట్ఛందస్సు, జ్యోతిః=జ్యోతిస్సు. విరాట్ వాచః=విరాట్ఛందస్సు నందలి అక్షరముల సంబంధినియగు దశ సంఖ్య, అగ్నౌ=అగ్ని సంబంధమైన యజ్ఞా యజ్ఞియ స్తోత్రమునందు, సంతిష్ఠతే=సమాప్తమై యుంటున్నది. (అయమ్=ఈ సోమయాగము, యత్=ఏ కారణము వలన,) విరాజమభి=విరాట్ఛందస్సు నభిలక్షించి, సంపద్యతే=సంపన్న మగుచున్నదో, తస్మాత్=ఆ కారణమువలన, జ్యోతిః=సోమ యాగ రూపము జ్యోతిస్స్వరూపముగా, ఉచ్యతే=చెప్పఁబడుచున్నది.

తాత్పర్యము : మనుష్యులలో ప్రజోత్పాదనము జ్యోతిస్సు. సంతానహీనులైన మనుష్యులు మ్లానముఖులై తమస్సదృశులుగా నుందురు. అట్టివారికి ప్రజోత్పత్తి (సంతానము) కలుగఁగానే వారు తేజస్వంతులై యొప్పుచుందురు. కనుక మనుష్యులలో ప్రజోత్పాదనము జ్యోతిస్సని చెప్పఁబడినది. దేవతలలో అగ్ని జ్యోతిస్సు. ఇతర దేవతల గృహములందు దీపాపేక్ష యుండును. అగ్నిదేవునకు ఈ విధముగ అన్యాపేక్ష లేదు. కనుక దేవతలలో అగ్ని జ్యోతిస్సుగా చెప్పఁబడెను. ఛందస్సులలో విరాట్ ఛందస్సు జ్యోతిస్సు. విరాట్టు దీప్తి వాచకమైన 'రాజృ' ధాతువుచే వ్యవహరించఁబడుటచే విరాట్ఛందస్సు ఛందస్సులలో జ్యోతిస్సుగా నిరూపించఁబడినది. ఈ మూఁడు విధములైన లోక ప్రసిద్ధ జ్యోతిష్ట్వము సోమయాగమునందు సంపాదించుటకు సాధ్య మగును.

"అగ్నిష్టోమేన వై ప్రజాపతిః ప్రజా అసృజత" ='ప్రజాపతి అగ్నిష్టోమ యాగముచేతనే ప్రజలను సృజించెను' అను శ్రుతివలన అగ్నిష్టోమ యాగమునకు ప్రజోత్పత్తి సాధనరూపత్వము సిద్ధించినది. ఇఁక సోమయాగమునకు అగ్నిరూపత్వము విరాట్ రూపత్వముకూడ ఇచటనే సంపన్నమగుచున్నవి. "దశాక్షరా విరాట్" అను శ్రుతివలన విరాట్ఛందస్సు దశాక్షర యని స్పష్ట మగుచున్నది. ఆ దశసంఖ్య అగ్నిసంబంధమైన యజ్ఞాయజ్ఞియ స్తోత్రమునందు సమాప్త మగుచున్నది. ఎట్లనఁగా:-

ప్రాతః సవనమునందు బహిష్పవమాన స్తోత్రమునకు త్రివృత్ స్తోమము కలదు. ఆ స్తోమమునందలి మూఁడు సూక్తములలో ఒక్కొక్క సూక్తమునందు మూఁడేసి ఋక్కులు కలవు. అందువలన తొమ్మిది స్తోత్రీయములు ఏర్పడు చున్నవి. ఆ ప్రాతఃసవనమునందే నాలుగు ఆజ్యస్తోత్రములందలి పంచదశ స్తోమము వినియోగింపఁబడఁగా అరువది స్తోత్రీయములు సిద్ధించుచున్నవి. ఈ విధముగ ప్రాతఃసవనమునందు ఏకోనసప్తతి (69) స్తోత్రీయములు నిష్పన్నము లగుచున్నవి. మాధ్యందిన సవనమునందు మాధ్యందిన పవమానాఖ్య స్తోత్రమునకు పంచదశ స్తోమము కలుగఁగా పదునైదు స్తోత్రీయము లేర్పడుచున్నవి. ఈ మాధ్యందిన సవనమునందే నాలుగు పృష్ఠస్తోత్రములందు సప్తదశ స్తోమముండుటచే అష్టషష్టి (68) స్తోత్రీయములు నిష్పన్నము లగుచున్నవి. ఈ విధముగ మాధ్యందిన సవనమునందు త్ర్యశీతి (83) స్తోత్రీయములు సిద్ధించుచున్నవి. తృతీయ సవనమునందు ఆర్భవ పవమానాఖ్య స్తోత్రమునకు సప్తదశ స్తోమముండఁగా సప్తదశ స్తోత్రీయములు సిద్ధించుచున్నవి. ఆ సవనమునందే యజ్ఞాయజ్ఞీయ స్తోత్రమునకు ఏకవింశ స్తోమముండఁగా ఏకవింశతి (21) స్తోత్రీయము లేర్పడుచున్నవి. ఈ విధముగ తృతీయ సవనమునందు అష్టత్రింశత్ (38) స్తోత్రీయములు నిష్పన్నము లైనవి. మూఁడు సవనములలోను మొత్తము నవత్యధిక శత సంఖ్యాక (190) స్తోత్రీయము లేర్పడినవి. ఆ నూటతొంబది స్తోత్రీయములు దశసంఖ్యచే విభజింపఁబడిన వగుచు ఏకోనవింశతి (19) విరాడ్రూప స్తోత్రీయములు సంపన్నము లగుచున్నవి. అనుష్ఠేయములైన స్తోత్రములలో అంతిమ స్తోత్రము యజ్ఞాయజ్ఞీయ స్తోత్రము. ఆ స్తోత్రమునందు అగ్ని ప్రతిపాదింపఁబడుటచే అది ఆగ్నేయ మైనది. "యజ్ఞాయజ్ఞా వో అగ్నయే" అని అగ్ని అచట ప్రతిపాదించఁబడెను. ఈ విధముగ సోమయాగమునకు అగ్నిరూపత్వము విరాడ్రూపత్వము సిద్ధించినవి.

పైని చెప్పఁబడినవిధముగ ఈ సోమయాగము విరాడ్రూపము నభిలక్షించి సంపన్నమగుటచే విరాడ్రూపమగుటవలన, ప్రజోత్పత్తి హేతువగుటవలనను సోమయాగరూపము జ్యోతి యని చెప్పఁబడుచున్నది. (ఇచట సోమయాగమునకు జ్యోతిష్ట్వము నిరూపించఁబడినది.)

2. అర్థము : ద్వౌ స్తోమౌ=రెండు స్తోమములు, ప్రాతఃసవనమ్=ప్రాతఃసవనమును, వహతః=నిర్వహించుచున్నవి. ప్రాణః చ=ప్రాణమును, అపానః చ=అపానమును, యథా=ఏ విధముగ, వహతః=జీవనమును నిర్వహించుచున్నవో; ద్వౌ=రెండు స్తోత్రములు, మాధ్యందినం సవనమ్=మాధ్యందిన సవనమును, వహతః= నిర్వహించుచున్నవి. యథా=ఏ విధముగ, చక్షుః చ=చక్షురింద్రియమును, శ్రోత్రం చ=శ్రోత్రేంద్రియమును, వహతః=రూపదర్శన శబ్దశ్రవణ వ్యవహారమును నిర్వహించుచున్నవో; ద్వౌ=రెండు స్తోమములు, తృతీయ సవనమ్=తృతీయ సవనమును, వహతః=నిర్వహించుచున్నవి. యథా=ఏ విధముగ, వాక్ చ ప్రతిష్ఠా చ=వాగింద్రియమును, పాదేంద్రియమును, వహతః=అభివదన గమన వ్యవహారమును నిర్వహించుచున్నవో; ఏషః యజ్ఞః=ఈ యజ్ఞము, పురుష సంమితః వై=పురుషసదృశ మైనదే. అస్థూరిః=ఏ యంగముచేతను న్యూనమైనది కాదు.

తాత్పర్యము : (i) ప్రాతఃసవనమునందు త్రివృత్ స్తోమము బహిష్పవమానాఖ్య స్తోమమును నిష్పాదించుచున్నది. పంచదశ స్తోమము నాలుగు ఆజ్యస్తోత్రములను వహించుచున్నది. ఈ విధముగ త్రివృత్ పంచదశ స్తోమములు రెండు ప్రాతఃసవనమును నిర్వహించుచున్నవి. లోకమునందు ప్రాణాపానములు రెండు పురుషునియొక్క జీవనమును నిర్వహించుచుండుట ఇందుకు దృష్టాంతము. (ii) మాధ్యందిన సవనమునందు పంచదశ స్తోమము మాధ్యందిన పవమాన స్తోత్రమును, సప్తదశ స్తోమము నాలుగు పృష్ఠస్తోత్రములను వహించుచున్నవి. ఈ విధముగ పంచదశ సప్తదశ స్తోమములు రెండును మాధ్యందిన సవనమును నిర్వహించుచున్నవి. పురుషునియొక్క చక్షుశ్శ్రోత్రేంద్రియములు రెండును క్రమముగ రూపదర్శన శబ్దశ్రవణ వ్యవహారములను నిర్వహించుచుండుట ఇందుకు దృష్టాంతము. (iii) తృతీయ సవనమునందు సప్తదశ స్తోమము ఆర్భవపవమాన స్తోత్రమును, ఏకవింశతి స్తోమము యజ్ఞాయజ్ఞియ స్తోత్రమును వహించుచున్నవి. ఈ విధముగ సప్తదశ, ఏకవింశ స్తోమములు రెండు తృతీయ సవనమును నిర్వహించుచున్నవి. పురుషునియొక్క వాగింద్రియ, పాదేంద్రియములు రెండును క్రమముగ అభివదన, గమనవ్యవహారములను నిర్వహించుచుండుట ఇందుకు దృష్టాంతము. ఈ విధముగ స్తోమములచే నిష్పన్నమైన ఈ యజ్ఞము పురుషసదృశమై యున్నది. ఇది ఏ యొక యంగముచేతను న్యూనమైనది కాదు. ఈ యనువాకమున విధేయమైన జ్యోతిష్టోమ యాగమునకు సంబంధించిన నామధేయమునందలి జ్యోతిష్ట్వము అను అంశము ఒకటవ మంత్రమునందును, అవశిష్టమైన 'స్తోమ' అను నంశము ఈ మంత్రమునందును ప్రతిపాదింపఁబడినవి.

3. అర్థము : (యజమానః=యజమానుఁడు,) యమ్=దేనిని, కామయతే=కోరుచున్నాఁడో, తమ్=దానిని, ఏతేన=ఈ జ్యోతిష్టోమ యాగముచే, అభ్యశ్నుతే=అంతటను పొందుచున్నాఁడు. (లోకే=లోకమునందు, పురుషః=పురుషుఁడు,) అస్థూరిణా=సర్వావయవ సంపూర్ణమైన సాధనముచే, సర్వమ్=సర్వఫలమును, అభ్యశ్నుతే హి=అంతటను పొందుచున్నాఁడు కదా!

తాత్పర్యము : లోకమునందు సర్వావయవ సంపూర్ణమైన సాధనముచే పురుషుఁడు తాను కోరిన ఫలమును సమస్తమును పొందుచున్నవిధముగ జ్యోతిష్టోమ యాగకర్త కూడ సర్వకామముల నొసఁగుటకు శక్యమైనదియు స్తోమ సంపూర్ణమైనదియు నగు ఈ జ్యోతిష్టోమ యాగముచే తాను కోరిన సర్వఫలమును పొందును. కనుక ఈ జ్యోతిష్టోమ యాగమును చేయవలెనను విధి ఇచట తెలియఁబడుచున్నది. [పూర్వమంత్రములందు అగ్నిష్టోమ నామవ్యుత్పాదనముచే విధేయమైన జ్యోతిష్టోమ యాగ ప్రశంస చేయఁబడినది. ఇచట జ్యోతిష్టోమవిధి ద్యోతితమైనది.]

4. అర్థము : అగ్నిష్టోమేన వై=అగ్నిష్టోమ యాగముచేతనే, ప్రజాపతిః=ప్రజాపతి, ప్రజాః=ప్రజలను, అసృజత=సృజించెను. తాః=ఆ ప్రజలను, అగ్నిష్టోమేనైవ=అగ్నిష్టోమముచేతనే, పర్యగృహ్ణాత్=స్వాధీనులనుగా గ్రహించెను. పరిగృహీతానాం తాసామ్=స్వాధీనులుగా గ్రహింపఁబడిన యా ప్రజలలో, అశ్వతరః=(సంకీర్ణ పశుజాతివిశేషము) అశ్వతరము, అత్యప్రవత= (ప్రజాపతి పరిగ్రహము నుల్లంఘించి) అత్యంతదూరముగ పోయినది. తస్య అనుహాయ=ఆ అశ్వతరమునకు వెనుకనే పోయి, రేతః=రేతస్సును, ఆదత్త=తీసెను. తత్=ఆ రేతస్సును, గర్దభే=గాడిదయందు,

న్యమార్ట్=బాగుగా శోధించెను(ఉంచెను). తస్మాత్=ఆ కారణమువలన, గర్దభః=గాడిద, ద్విరేతః=రెండు రేతస్సులు కలది, ఆసీత్=ఆయెను. అథో=మఱియు, వడబాయామ్=ఆఁడు గుఱ్ఱమునందు, న్యమార్ట్ ఇతి=శోధించెనని, ఆహుః=కొందఱు చెప్పిరి. తస్మాత్=ఆ కారణమువలన, వడబా=ఆఁడు గుఱ్ఱము, ద్విరేతాః=రెండు రేతస్సులు కలది. అథో=మఱియు, ఓషధీషు=ఓషధులయందు, న్యమార్ట్ ఇతి=శోధించెనని, ఆహుః=కొందఱు చెప్పిరి. తస్మాత్=ఆకారణమువలన, ఓషధయః=ఓషధులు, అనభ్యక్తాః=ఘృతతైలాదులచే పూయఁబడనివై, రేభన్తి=స్నిగ్ధములుగా ప్రకాశించుచున్నవి. అథో=మఱియు, ప్రజాసు=మనుష్య జాతులందు, న్యమార్ట్ ఇతి=శోధించెనని, ఆహుః=కొందఱు చెప్పిరి. తస్మాత్=ఆ కారణమువలన, యమౌ=కవలలు, జాయేతే=పుట్టుచున్నారు. తస్మాత్=ఆ కారణమువలన, అశ్వతరః=అశ్వతరము, న ప్ర జాయతే=సంతానము నుత్పాదించుట కసమర్థ మైనది. ఆత్తరేతాః హి=అపహృత రేతస్క కదా! తస్మాత్=ఆ కారణమువలన, బర్హిషి=యజ్ఞమునందు, అనవక్లప్తః=అయోగ్య మైనది. సర్వ వేదసే వా=సర్వస్వ దక్షిణాక యజ్ఞవిశేషమునందు కాని, సహస్రే వా=సహస్ర దక్షిణాక యజ్ఞవిశేషమునందు కాని, అవక్లప్తః=యోగ్యమైనది. అత్యప్రవత హి=అత్యంతము లంఘించి పోవుటకు సమర్థమైనది కదా!

తాత్పర్యము : ప్రజాపతి అగ్నిష్టోమ యాగము చేసి దానిచేతనే ప్రజలను సృష్టించెను. అగ్నిష్టోమముచేతనే ఆ ప్రజలను స్వాధీనులనుగా గ్రహించెను. స్వాధీనులుగా గ్రహించఁబడిన యా ప్రజలలో అశ్వతరము అను సంకర జాతీయ పశువిశేషము ప్రజాపతి పరిగ్రహము నుల్లంఘించి చాల దూరము పోయెను. ప్రజాపతి దానివెనుకనే పోయి దానినుండి రేతస్సును గ్రహించి దానిని గాడిద శరీరమునందు శుద్ధము చేసి యుంచెను. అందువలన అది రెండు రేతస్సులు కలది దాయెను. ఆ రేతస్సును ఆఁడు గుఱ్ఱమునందు శుద్ధము చేసియుంచెనని కొందఱు చెప్పిరి. ఆ కారణమువలననే వడబ ద్విరేతస్క అయినది. దానిని ఓషధులందు శుద్ధము చేసి యుంచెనని కొందఱు చెప్పిరి. అందువలన ఓషధులు ఘృత తైలాదులచే పూయఁబడనివైనను స్నిగ్ధములై ప్రకాశించుచున్నవి. మఱియు మనుష్యజాతులయందు దా రేతస్సును శుద్ధము చేసి యుంచెనని కొందఱు చెప్పిరి. ఆ కారణమువలననే ఒకప్పుడు ఒక గర్భమునందే శరీరద్వయము (కవలలు) పుట్టుచున్నది. అందువలన అశ్వతరము ప్రజాపత్యపహృత రేతస్క యగుటచే నపుంసకమువలె సంతానము నుత్పాదింపఁజేయుట కసమర్థమైనది. అందువలన యజ్ఞమునందు అయోగ్య మైనది. సర్వస్వ దక్షిణాక యజ్ఞవిశేషమునందు కాని, సహస్ర దక్షిణాక యజ్ఞ విశేషమునందు కాని అశ్వతరము యోగ్యమైనది. రేతోరహితమైనను అది అత్యంతము లంఘించి పోవుటకు సమర్థ మైనది కావున అతిలంఘిత ప్రాకృత దక్షిణాక యజ్ఞ విశేషమునందు అర్హమైనదని భావము. అశ్వతరః=గర్దభాశ్వములచే ఉత్పాదితమైన సంకీర్ణ జాతి పశువిశేషము. 'అనుహాయ'. అను పూర్వక "హన=హింసాగత్యోః" అను ధాతువునకు 'ల్యప్' ప్రత్యయము చేయఁగా 'అనుహాయ' అను పదము ఏర్పడినది. పూర్వమంత్రమున సర్వసోమయాగ ప్రకృతిభూతమైన జ్యోతిష్టోమమును విధించి, తదీయములైన సప్తసంస్థలలో ప్రథమ సంస్థారూపమైన అగ్నిష్టోమమును విధించుటకు ముందు శ్రుతి యిచట అగ్నిష్టోమ ప్రశంసనః చేసినది.

5. అర్థము : యః=ఏ యజమానుఁడు, ఏవమ్=ఈ పూర్వోక్తవిధముగ, విద్వాన్=తెలిసికొనినవాఁడై, అగ్నిష్టోమేన యజతే=అగ్నిష్టోమ యాగము చేయునో, సః=అతఁడు, అజాతాః=పూర్వము అనుత్పన్నులైన, ప్రజాః=ప్రజలను, ప్రజనయతి=ప్రకర్షముగా పుట్టించును. ప్రజాతాః=ప్రకర్షముగా పుట్టిన ప్రజలను, పరిగృహ్ణాతి=స్వాధీనులనుగా చేసికొనును. ప్రజాపతిః వావ=ప్రజాపతియే; జ్యేష్ఠః=దేవతలలో జ్యేష్ఠుఁడు. తస్మాత్=ఆ కారణమువలన, జ్యేష్ఠయజ్ఞః ఇతి=అగ్నిష్టోమము జ్యేష్ఠయజ్ఞమని, ఆహుః=చెప్పిరి. సః=ఆ అగ్నిష్టోమము, ఏతేన=ఈ ప్రజాపతిచే, అగ్రే=ప్రథమమున, అయజత హి=యజింపఁబడినది కదా!

తాత్పర్యము : ఈ పూర్వోక్త విధముగ తెలిసికొని అగ్నిష్టోమ యాగముచేసిన యజ్వ పూర్వ ముత్పన్నములుకాని ప్రజల నుత్పా దించుటకు, ఉత్పన్న ప్రజలను స్వాధీనులనుగా చేసికొనుటకును సమర్థుఁడగును. సర్వదేవతలలో జ్యేష్ఠుఁడగుటచే ప్రజాపతి చేసిన అగ్నిష్టోమము జ్యేష్ఠయజ్ఞమని చెప్పుచున్నారు. ప్రథమమున యజింపఁబడుటచే ఈ అగ్నిష్టోమము

ఉక్థ్యాదుల కన్నింటికి మూలప్రకృతి భూతము. అగ్నివిషయమైన "యజ్ఞాయజ్ఞా వో అగ్నయః" అను మంత్రముచే సంపాద్యమానమైన ఏకవింశస్తోమముచే సమాప్తి చేయఁబడుటచే నిది 'అగ్నిష్టోమ' మని వ్యవహరించఁబడుచున్నది. ఇచట అగ్నిష్టోమము విధించఁబడినది.

6. అర్థము : ప్రజాపతిః=ప్రజాపతి, ప్రజాయేయ ఇతి=సృష్టించెదనని, అకామయత=సంకల్పించెను. సః=ఆ ప్రజాపతి, ముఖతః=తన ముఖమునుండి, త్రివృతమ్='త్రివృత్' స్తోమమును, నిరమిమీత=నిర్మించెను (సృష్టించెను). తమ్ అను=ఆ త్రివృతము ననుసరించి, అగ్నిః దేవతా=దేవతలలో అగ్ని, అసృజ్యత=సృజించఁబడెను. తమపి అను=ఆ యగ్ని ననుసరించియు, గాయత్రీ ఛన్దః=ఛందస్సులలో గాయత్రీ ఛ్ఛందస్సు, అసృజ్యత. తమపి అను, రథంతరం సామ=సామములలో రథంతర సామము, అసృజ్యత. తమపి అను, మనుష్యాణామ్=మనుష్యులలో, బ్రాహ్మణః=బ్రాహ్మణుఁడు, అసృజ్యత. తమపి అను, పశూనామ్=పశువులలో, అజః=మేఁక, అసృజ్యత. తస్మాత్=ఆ కారణమువలన, తే=ఆ త్రివృదాదులు, ముఖ్యాః=ముఖ్యములు. తే=అవి, ముఖతః=ముఖమునుండి, అసృజ్యన్త హి=సృష్టించఁబడినవి కదా!

తాత్పర్యము : సర్జనేచ్ఛ కలవాఁడై ప్రజాపతి తత్సాధనముగ అగ్నిష్టోమము ననుష్ఠించి తత్సామర్థ్యముచే సత్యసంకల్పుఁడగుచు తనముఖమునుండి త్రివృత్ స్తోమమును సృష్టించెను. పిమ్మట దేవతలలో అగ్నిదేవుని, అనంతరము ఛందస్సులలో గాయత్రీ ఛ్ఛందస్సును వెనువెంటనే సామములలో రథంతర సామమును, అటుపిమ్మట మనుష్యులలో బ్రాహ్మణుని, పశువులలో మేఁకను సృష్టించెను. ఈ త్రివృదాదులు ముఖమునుండి సృజించఁబడినవి. కనుక, ముఖ్యములు. వక్ష్యమాణములకంటె శ్రేష్ఠములు. "అగ్నిష్టోమేన వై ప్రజాపతిః ప్రజా అసృజత"= 'ప్రజాపతి అగ్నిష్టోమముచేతనే ప్రజలను సృష్టించెను' అని అగ్నిష్టోమమునకు ప్రజోత్పాదన సాధనత్వము పూర్వము చెప్పఁబడినది. దానిని ముఖాది చతుష్టయముచే విస్తరింపఁజేయుటకు ముందుగా ముఖజన్యమైన సృష్టి యిచట చూపఁబడినది.

7. అర్థము : ఉరసః=వక్షఃస్థలమునుండి, బాహుభ్యామ్=బాహువులనుండి, పఞ్చదశం స్తోమమ్=స్తోమములలో పంచదశ స్తోమమును, నిరమిమీత=సృష్టించెను. తమ్ అను=ఆ పంచదశ స్తోమము ననుసరించి, ఇన్ద్రః దేవతా=దేవతలలో ఇంద్రుఁడు, అసృజ్యత=సృజించఁబడెను. తమ్ అను, త్రిష్టుప్ ఛన్దః=ఛందస్సులలో త్రిష్టుప్పు, అసృజ్యత. తమ్ అను,బృహత్ సామ=సామములలో బృహత్=బృహత్సామము, అసృజ్యత. తమ్ అను, మనుష్యాణామ్=మనుష్యులలో, రాజన్యః=క్షత్త్రియుఁడు, అసృజ్యత. తమ్ అను, పశూనామ్=పశువులలో, అవిః=గొఱ్ఱె, అసృజ్యత. తస్మాత్=ఆ కారణమువలన, తే=ఆ త్రిష్టుబాదులు, వీర్యావన్తః=వీర్య (సామర్థ్య) వంతములు. వీర్యాత్=వీర్యయుక్తమైన బాహు దేశమునుండి, అసృజ్యన్త హి=సృజించఁబడెను కదా!

తాత్పర్యము : ప్రజాపతి ముఖజన్య సృష్టికి పిమ్మట ద్వితీయ స్థానమైన ఉరస్సునుండి బాహువులనుండి పంచదశ స్తోమమును సృజించి, పిమ్మట వరుసగా ఛందస్సులలో త్రిష్టుప్పును, సామములలో బృహత్సామమును, మనుష్యులలో క్షత్త్రియుని, పశువులలో గొఱ్ఱెను సృష్టించెను. పంచదశ స్తోమాదులు వీర్యయుక్తములైన బాహువులనుండి సృజించఁబడుటచే వీర్యవంతము లైనవి. ఇచట బాహుజన్య సృష్టి చూపఁబడినది.

8. అర్థము : మధ్యతః=ఉదర ప్రదేశమునుండి, సప్తదశం=సప్తదశ స్తోమమును, నిరమిమీత=సృష్టించెను. తమ్ అను, విశ్వేదేవాః దేవతాః=దేవతలలో విశ్వేదేవ దేవతలు, అసృజ్యన్త. తమ్ అను, జగతీ ఛన్దః=ఛందస్సులలో జగతి, అసృజ్యత. తత్ అను, వైరూపం సామ=సామములలో వైరూప సామము, అసృజ్యత. తత్ అను, మనుష్యాణామ్=మనుష్యులలో, వైశ్యః=వైశ్యుఁడు, అసృజ్యత. తమ్ అను, పశూనామ్=పశువులలో, గావః=గోవులు, అసృజ్యన్త=సృజించఁబడినవి. తస్మాత్=ఆ కారణమువలన, తే=ఆ సప్తదశాదులు, అద్యాః=భోగ్యములు. అన్నధానాత్=అన్నాధారమైన ఉదరము నుండి, అసృజ్యన్త హి=సృజించఁబడినవి కదా! తస్మాత్=ఆ కారణమువలన, అన్యేభ్యః=బ్రాహ్మణ రాజన్యులకంటె, భూయాంసః=వైశ్యులు అధిక సంఖ్యాకులు. భూయిష్ఠాః దేవతాః అను=దేవతలలో అతి బహుల సంఖ్యాకులైన విశ్వేదేవ దేవతల ననుసరించి, అసృజ్యన్త హి=వైశ్యులు సృజింపఁబడిరి కదా!

తాత్పర్యము : ప్రజాపతి తృతీయ స్థానమైన తన శరీర మధ్యము(ఉదరము)నుండి స్తోమములలో సప్తదశ స్తోమమును సృజించెను. దాని ననుసరించి దేవతలలో విశ్వేదేవ దేవతలను, వారి ననుసరించి ఛందస్సులలో జగతీ ఛ్ఛందస్సును, దాని ననుసరించి సామములలో వైరూప సామమును, దాని ననుసరించి మనుష్యులలో వైశ్యులను, వారి ననుసరించి పశువులలో గోవులను సృష్టించెను. అవి అన్నాధారమైన ఉదరమునుండి సృజించఁబడుటచే భోగ్యములైనవి. వైశ్యులు వాణిజ్యముచే ధనసంపాదకు లగుటచే భోగ్యులు. గోవులు క్షీరాది సంపాదనముచే భోగ్యములు. దేవతలలో అతి బహుల సంఖ్యాకులగు విశ్వేదేవ దేవతల ననుసరించి సృజించఁబడుటచే వైశ్యులు బహుల సంఖ్యాకులు. ఇచట తృతీయ స్థానమునుండి ఉత్పత్తి చూపఁబడినది.

9. అర్థము : ప్రజాపతిః=ప్రజాపతి, పత్తః=పాదములనుండి, ఏకవింశమ్=ఏకవింశ స్తోమమును, నిరమిమీత=నిర్మించెను. తమ్ అను, అనుష్టుప్ ఛన్దః=ఛందస్సులలో అనుష్టుప్ ఛందస్సు, అస్పృజ్యత=సృజించఁబడెను. తమ్ అను, వైరాజం సామ=సామము లలో వైరాజ సామము, తత్ అను, మనుష్యాణామ్, శూద్రః=శూద్రుఁడు, తమ్ అను, పశూనామ్, అశ్వః=గుఱ్ఱము, అస్పృజ్యన్త=సృజించఁబడెను. తస్మాత్=ఆ కారణమువలన, అశ్వఃచ= గుఱ్ఱమును, శూద్రః చ=శూద్రుఁడును, తౌ=ఆ ఉభయులు, భూతసంక్రామిణౌ=పూర్వోత్పన్నులైన బ్రాహ్మణా=దులలో తదధీనులుగా స్థానము కలవారు. దేవతాః అను=దేవతల ననుసరించి, హి=ఏ కారణమువలన, న అస్పృజ్యత= సృజించఁబడలేదో, తస్మాత్=ఆ కారణమువ లన, శూద్రః=శూద్రుఁడు, యజ్ఞే=యజ్ఞమునందు, అనవక్లప్తః=ప్రవర్తించుటకు అయోగ్యుఁడు. హి=ఏ కారణమువలన, పత్తః=పాదములనుండి, అస్పృజ్యేతామ్=అశ్వ శూద్రులు సృజించఁబడిరో, తస్మాత్=ఆ కారణమువలన, పాదౌ ఉప జీవతః=పాదముల నాధారముగాఁజేసికొని జీవించుచున్నారు.

తాత్పర్యము : ప్రజాపతి చతుర్థ స్థానమైన తన పాదములనుండి ఏకవింశ స్తోమమును నిర్మించెను. ఆ ఏకవింశ స్తోమము ననుసరించి వరుసగా ఛందస్సులలో అనుష్టుప్ ఛందస్సును, సామములలో వైరాజ సామమును, మనుష్యులలో శూద్రుని, పశువులలో గుఱ్ఱమును సృజించెను. అశ్వ శూద్రులు పూర్వము ఉత్పన్నులయిన బ్రాహ్మణాదుల కధీనులుగా స్థానము కలవారైరి. శూద్రులు బ్రాహ్మణాది వర్ణత్రయమువారికి పరిచర్య చేయుటచే బ్రాహ్మణాదుల కధీనులనియు అశ్వములు వహనముచే (వారిని మోయుటచే) వారి కధీనములనియు నర్థము. పూర్వోక్తములైన ముఖాదిస్థానములనుండివలె పాదస్థానమునుండి ఏ దేవతయు సృజించఁబడలేదు. శూద్రుఁడు దేవత ననుసరించి సృజించఁబడలేదు కనుక, యజ్ఞమునందు ప్రవర్తించుటకు యోగ్యుఁడు కాఁడు. అశ్వశూద్రులు పాదములనుండి సృజించఁబడుటవలన పాదముల నాధారముగాఁ జేసికొని జీవించుచున్నారు. అనఁగా శూద్రుఁడు బ్రాహ్మణాదుల ఆజ్ఞచే పాదములతో ఆ యా ప్రదేశములకు గమనాగమనములను చేయుచు జీవించుచుండును. అశ్వము బ్రాహ్మణాదులను వహించి ఆ యా ప్రదేశములకు పాదములతో పోవుచు ఖాద్యమును పొందుచున్నదని అర్థము. ఇచట చతుర్థ స్థానమునుండి ఉత్పత్తి ప్రదర్శించఁబడినది.

10. అర్థము : ప్రాణాః=ప్రాణాపాన వ్యానములు, త్రివృత్ వై= త్రివృత్ స్తోమ స్వరూపములే. అర్ధమాసాః=అర్ధమాస గత రాత్రులు, పఞ్చదశః= పంచదశ స్తోమ స్వరూపములు. ప్రజాపతిః=ప్రజాపతి స్వరూపములైన "ఆశ్రావయ" ఇత్యాది మంత్రాక్షరములు, సప్తదశః=సప్తదశ స్తోమ స్వరూపములు. "త్రయ ఇమే లోకాః అసావాదిత్యః" ="త్రయ ఇమే లోకా అసావాదిత్యః" అను బ్రాహ్మణాంతరముచే ప్రత్యభిజ్ఞాతములైన పంద్రెండు మాసములు, అయిదు ఋతువులు ఈ భూరాది లోకములు మూఁడు, ప్రత్యక్షముగా కనఁబడుచున్న ఈ సూర్యుఁడు, ఏకవింశః=ఏకవింశ స్తోమ స్వరూపములు. ఏతస్మిన్ వై=ఈ ఏకవింశ స్తోమమునందే, ఏతే=ఈ త్రివృదాదులు, శ్రితాః=ఆ శ్రితములై యున్నవి. ఏతస్మిన్=ఈ ఏకవింశ స్తోమమునందు, ప్రతిష్ఠితాః=సమాప్తములైనవి. యః=ఏ యజమానుఁడు, ఏవమ్=ఈ విధముగ, వేద=తెలిసికొనెనో, ఏతస్మిన్నేవ=ఇతనియందే, సః=అతఁడు, ఏతస్మిన్నేవ= ఈ ఏకవింశ స్తోమమునందే, శ్రయతే=ఆశ్రయించఁబడును. ఏతస్మిన్=ఈ ఏకవింశ స్తోమమునందు, ప్రతి తిష్ఠతి=ప్రతిష్ఠితుఁ డగును.

తాత్పర్యము : ఊర్ధ్వా ధోమధ్యవర్తులగు ప్రాణాపానవ్యానములు త్రిసంఖ్యాకములు. బహిష్పవమాన స్తోత్రమునందలి సూక్తములు త్రిసంఖ్యాకములు. కావున త్రిత్వ సంఖ్యాసామ్యముచే ప్రాణాపానవ్యానములు త్రివృత్ స్తోమ స్వరూపములు. అర్ధమాస గత రాత్రులు పంచదశ యగుటచే సంఖ్యాసామ్యముచే పంచదశస్తోమ స్వరూపములు. ప్రజాపతి రూపములుగా వర్ణించఁబడిన "ఆశ్రావయ" "అస్తు శ్రౌషట్" ఇత్యాది మంత్రగతములైన అక్షరములు సప్తదశ యగుటచే సంఖ్యాసామ్యము వలన సప్తదశ స్తోమ స్వరూపములు. "ద్వాదశ మాసాః పఞ్చర్తవ స్త్రయ ఇమే లోకా అసావాదిత్యః" అను బ్రాహ్మణోక్తి ననుసరించి పండ్రెండు మాసములు, అయిదు ఋతువులు ఈ పృథివ్యాది లోకములు మూఁడు, ఈ యాదిత్యుఁడు మొత్తము ఈ పదునేడుగురు ఏకవింశ సంఖ్యాసామ్యముచే ఏకవింశ స్తోమ స్వరూపులు. ఈ యేకవింశ స్తోమమునందే ఈ త్రివృత్ స్తోమాదులు ఆశ్రయించఁబడియున్నవి. ఏకవింశతి స్తోమము అధిక సంఖ్యాకము. త్రివృత్ పంచదశ సప్తదశ స్తోమములు అల్పసంఖ్యాకములు. కనుక అధిక సంఖ్యలో అల్పసంఖ్య అంతర్భూతమని భావము. ఈ యేకవింశ స్తోమమునందే త్రివృదాది స్తోమములు ప్రతిష్ఠితములై యున్నవి. అగ్నిష్టోమమునందు ఏకవింశ స్తోమ వినియోగానంతరము మఱియొక అధిక స్తోమము ఏదియు వినియోగించఁబడుట లేదు కనుక ఈ యేకవింశతి స్తోమమునందే మిగిలిన స్తోమము లన్నియు సమాప్తము లైనవని యర్థము. ఈ విధముగ ఈ యేకవింశ స్తోమముయొక్క మహిమను తెలిసికొనిన యజ్వ దీనియందు ఆశ్రితుఁడు, ప్రతిష్ఠితుఁడు నగును. అగ్నిష్టోమము ననుష్ఠించుటకు ఫలమును పొందుటకును యోగ్యుఁ డగును. ఈ విధముగ సృష్టిసాధనమైన అగ్నిష్టోమమును ప్రశంసించుటకు సృష్టిని విస్తృతముగ నిరూపించి ఆ యగ్నిష్టోమమునందు ప్రకృతోపయుక్తములైన స్తోమములను శ్రుతి యిచట ప్రశంసించినది.

ప్రథమానువాకము సమాప్తము

అథ సప్తమకాణ్డే ప్రథమ ప్రపాఠకే ద్వితీయోఽనువాకః

మూలము : [1]ప్రాతః సవనే వై గాయత్రేణ ఛన్దసా త్రివృతే స్తోమాయ జ్యోతి ర్దధదేతి త్రివృతా బ్రహ్మవర్చసేన పఞ్చదశాయ జ్యోతి ర్దధదేతి పఞ్చదశేనౌజసా వీర్యేణ సప్తదశాయ జ్యోతి ర్దధదేతి సప్తదశేన ప్రాజాపత్యేన ప్రజననేనైకవిꣳశాయ జ్యోతి ర్దధదేతి స్తోమ ఏవ తత్స్తోమాయ జ్యోతి ర్దధదేత్యథో స్తోమ ఏవ స్తోమమభి ప్ర ణయతి [2]యావన్తో వై స్తోమా స్తావన్తః కామా స్తావన్తో లోకా స్తావన్తి జ్యోతీꣳ [3]ష్యేతావత ఏవ స్తోమానేతావతః కామానేతావతో లోకానేతావన్తి జ్యోతీꣳష్యవ రున్ధే(౧)॥

(తావన్తో లోకా స్త్రయోదశ చ)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం సప్తమాష్టకే ప్రథమ ప్రపాఠకే ద్వితీయోఽనువాకః॥౨॥

వేదార్థదీపిక

అవతారిక : ప్రథమానువాకమునందు సోమయాగములలో మొదటిదైన జ్యోతిష్టోమము, తదీయ సప్తసంస్థలలో ఆద్య సంస్థారూపమైన అగ్నిష్టోమము అభిహితములైనవి. ఆ యగ్నిష్టోమమునందు ప్రయోగించఁబడు స్తోమములకు ముఖ్యత్వమును నిరూపించుటకు ముందు ప్రథమమున ఈ ద్వితీయానువాకమునందు ఆ స్తోమముల సంభూయకారిత్వము నిరూపించఁబడుచున్నది.

1. అర్థము : (ప్రజాపతిః=ప్రజాపతి,)ప్రాతఃసవనే వై=అగ్నిష్టోమముయొక్క ప్రాతస్సవనమునందే, గాయత్రేణ ఛన్దసా="ఉపాస్మై గాయతా" అను మంత్రమునందలి గాయత్రీ ఛ్ఛందస్సుతో కూడినవాఁడై, త్రివృతే స్తోమాయ=త్రివృత్ స్తోమ సిద్ధికై, జ్యోతిః= తద్విషయమై ప్రసరింపఁజేయఁబడిన మనోవృత్తిని, దధత్=ధరించుచు, ఏతి=ప్రవర్తించుచుండెను. బ్రహ్మవర్చసేన=బ్రహ్మవర్చస రూపమైన త్రివృత్ స్తోమముచే, (తుష్టోఽపి=తుష్టుఁడైనను, అపరితుష్టః=సంపూర్ణముగ తృప్తి నొందనివాఁడై,) పఞ్చదశాయ=పంచదశ స్తోమ సిద్ధికై, జ్యోతిః=మనోవృత్తిని, దధత్=ధరించుచు, ఏతి=ప్రవర్తించుచుండెను. పఞ్చదశేన ఓజసా వీర్యేణ=ఓజోవీర్యముల రూపమైన పంచదశ స్తోమములో కూడినవాఁడై, (పునః=మఱల,)సప్తదశాయ=సప్తదశ స్తోమముకొఱకు, జ్యోతిః=మనోవృత్తిని, దధత్=ధరించుచు, ఏతి=ప్రవర్తించుచుండెను. సప్తదశేన ప్రాజాపత్యేన ప్రజననేన=ప్రజాపతి సంబంధియు, ప్రజోత్పత్తి హేతువునగు సప్తదశ స్తోమముతో, (యుక్తః అపి=కూడినవాఁడైనను, పునః=మఱల) ఏకవింశాయ=ఏకవింశ స్తోమానుష్ఠానమునకై, జ్యోతిః=మనోవృత్తిని,

దధత్=ధరించుచు, ఏతి=ప్రవర్తించుచుండెను. (ఏవమ్=ఈ విధముగ,) స్తోమః ఏవ=స్తోమరూపుఁడే యగుచు, స్తోమాయ=ఇంకొక స్తోమముయొక్క అనుష్ఠానముకొఱకు, తత్ జ్యోతిః=ఆ మనోవృత్తిని, దధత్=ధరించుచు, ఏతి=ప్రవర్తించుచుండెను. అథో=మఱియు, స్తోమః ఏవ=స్తోమరూపుఁడే యగుచు, స్తోమమ్ అభి ప్రణయతి=ఉత్తర స్తోమము నభిముఖముగా పొందించుచుండెను.

తాత్పర్యము : ప్రజాపతి ప్రథమమున అగ్నిష్టోమము ననుష్ఠించుచు, ప్రాతఃసవన కాలమందు "ఉపాస్మై గాయతా" అను మంత్రమునందలి గాయత్రీ ఛందస్సుతో కూడినవాఁడై దానిచే పరితోషమును పొంది, త్రివృత్ స్తోమము సిద్ధించుటకై తద్విషయమున మనస్సును ధారణ చేసెను. 'అనఁగా త్రివృత్ స్తోమము ఈ విధముగ ప్రయోగించవలసినది' అని ఆలోచించుచునే యుండెను. ఆ త్రివృత్ స్తోమము బ్రహ్మవర్చస ప్రదము కావున, బ్రహ్మవర్చస రూపమైన యా త్రివృత్ స్తోమానుష్ఠానముచే తుష్టుఁడైనను, ఆ మాత్రముచే తృప్తి నొందక పంచదశ స్తోమానుష్ఠానమునకై మనస్సును ధారణ చేసెను. ఆ పంచదశ స్తోమము శరీర బలమునకు ఇంద్రియ సామర్థ్యమునకు హేతు వగుటచే తద్రూపమైన పంచదశ స్తోమమును ప్రయోగించియు ఇంకను సప్తదశ స్తోమానుష్ఠానమునకై మనస్సును కేంద్రీకరించెను.

"ఆశ్రావయ," "అస్తు శ్రౌషట్," "యజ," "యే యజామహే," "వౌషట్," అను మంత్రములందలి అక్షరములు సప్తదశ యగుటచే సప్తదశ స్తోమము సప్తదశ సంఖ్యాసామ్యముచే సప్తదశాక్షరాత్మక ప్రజాపతి సంబంధియు, ప్రజోత్పత్తి హేతువు కూడ నగుచున్నది. ఆ సప్తదశ స్తోమమును ప్రయోగించియు మఱల ఏకవింశ స్తోమానుష్ఠానమునకై మనస్సును ధారణ చేసెను. ఈవిధముగ ప్రజాపతి స్తోమరూపుఁడే యగుచు ఉత్తర స్తోమము ననుష్ఠించుటకై మనస్సును ప్రవర్తింపఁజేసెను. మఱియు ఆ విధముగ ప్రవర్తించుచు ఉత్తర స్తోమము నభిముఖముగ ప్రయోగింపఁజేసెను. ప్రజాపతి అగ్నిష్టోమీయ ప్రాతఃసవనమునందు స్తోమముల నన్నింటిని ప్రయోగించెనని ఇచట చెప్పఁబడినది. అనఁగా స్తోమముల సంభూయకారిత్వము ఇచట చూపఁబడినది.

2\. అర్థము : స్తోమాః=స్తోమములు, యావన్తః వై=యావత్సంఖ్యాకములో, కామాః=ఆ స్తోమములచే లభించునట్టి కామ్య ఫలములు, తావన్తః=తావత్సంఖ్యాకములు. లోకాః=తత్ఫలభోగాధారభూత దేహములు, తావన్తః=తావత్సంఖ్యాకములు. జ్యోతీంషి=ఆ దేహములందు తత్ఫలానుభవములు, తావన్తి=తావత్సంఖ్యాకములు.

తాత్పర్యము : స్తోమములు ఎన్నియో, ఆ స్తోమములచే నిష్పాద్యములైన కామ్యఫలములు అన్నియే. తత్సంభోగమునకు ఆధారములైన దేహములు అన్నియే. ఆ దేహములందు తత్ఫలానుభవములు కూడ అన్నియే. ఇచట స్తోమ ప్రశంస చేయఁబడినది. త్రివృదాది స్తోమములు బ్రహ్మవర్చసాది ఫలప్రదములని ఒకటవ మంత్రమున చెప్పఁబడినది.

3\. అర్థము : (యః అగ్నిష్టోమేన యజతే=ఏ పురుషుఁడు అగ్నిష్టోమ యాగము చేయునో, సః=అతఁడు,) ఏతావతః స్తోమాన్=ఈ పూర్వోక్తములైన స్తోమములను, ఏతావతః కామాన్=ఇంతమాత్రపు కామ్యఫలములను, ఏతావతః లోకాన్=ఈ మాత్రపు ఫలభోగాధార భూత దేహములను, ఏతావన్తి జ్యోతీంషి=ఆ దేహములందు ఈ మాత్రపు ఫలానుభవములను, అవరున్ధే ఏవ=తప్పక పొందును.

తాత్పర్యము : అగ్నిష్టోమ యాగము నాచరించిన పురుషుఁడు పూర్వోక్తములైన స్తోమములను, అన్ని కామ్యఫలములను, అన్ని ఫల భోగాధార భూత దేహములను, ఆ దేహములందు అన్ని ఫలానుభవములను, తప్పక పొందును. ఇచట అగ్నిష్టోమ యాగకర్తకు లభించు ఫలము ప్రశంసించఁబడినది.

ద్వితీయానువాకము సమాప్తము.

అథ సప్తమకాణ్డే ప్రథమ ప్రపాఠకే తృతీయోఽనువాకః

మూలము : [1]బ్రహ్మవాదినో వదన్తి స త్వై యజేత యోఽగ్నిష్టోమేన యజమానోఽథ సర్వస్తోమేన యజేతేతి [2]యస్య త్రివృత మన్తర్యన్తి ప్రాణాగ్ం స్తస్యాన్తర్యన్తి ప్రాణేషు మేఽప్యసదితి ఖలు వై యజ్ఞేన యజమానో యజతే [3]యస్య పఞ్చదశ మన్తర్యన్తి వీర్యం తస్యాన్తర్యన్తి వీర్యే మేఽప్యసదితి ఖలు వై యజ్ఞేన యజమానో యజతే [4]యస్య సప్తదశ మన్తర్యన్తి (౧)ప్రజాం తస్యాన్తర్యన్తి ప్రజాయాం మేఽప్యసదితి ఖలు వై యజ్ఞేన యజమానో యజతే [5]యస్యైకవిగ్ంశ మన్తర్యన్తి ప్రతిష్ఠాం తస్యాన్తర్యన్తి ప్రతిష్ఠాయాం మేఽప్యసదితి ఖలు వై యజ్ఞేన యజమానో యజతే [6]యస్య త్రిణవ మన్తర్యన్త్యృతూగ్ంశ్చ తస్య నక్షత్రియాం చ విరాజ మన్తర్యన్త్యృతుషు మేఽప్యసన్నక్షత్రియాయాం చ విరాజీతి (౨)ఖలు వై యజ్ఞేన యజమానో యజతే [7]యస్య త్రయస్త్రిగ్ంశ మన్తర్యన్తి దేవతా స్తస్యాన్తర్యన్తి దేవతాసు మేఽప్యసదితి ఖలు వై యజ్ఞేన యజమానో యజతే [8]యో వై స్తోమానామవమం పరమతాం గచ్ఛన్తం వేద పరమతామేవ గచ్ఛతి త్రివృద్వై స్తోమానా మవమ స్త్రివృత్పరమో య ఏవం వేద పరమతా మేవ గచ్ఛతి(3)॥

(సప్తదశ మన్తర్యన్తి విరాజీతి చతుశ్చత్వారిగ్ంశచ్చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం సప్తమాష్టకే ప్రథమ ప్రపాఠకే తృతీయోఽనువాకః॥ (3)॥

వేదార్థదీపిక

అవతారిక : ప్రథమానువాక విహితమైన జ్యోతిష్టోమమునందు పురుషుని ఆసక్తునిగాఁ జేయుటకై ద్వితీయానువాకమునందు స్తోమప్రశంస చేయఁబడినది. అగ్నిష్టోమమునకు ప్రాథమ్యము "తస్మాదాహు ర్జ్యేష్ఠయజ్ఞః" (కా.7, ప్ర. 1, అ.1) అను వాక్యముచే చెప్పఁబడినది. ఆ యగ్నిష్టోమ ప్రాథమ్యమువలె అతిరాత్ర యాగమునకు కూడ ప్రాథమ్యము వైకల్పికముగఁగలదు. ఈ విషయమునే సూత్రకారుఁడు "అగ్నిష్టోమః ప్రథమయజ్ఞోఽతిరాత్ర మేకే పూర్వం సమామనన్తి" ="అగ్నిష్టోమము ప్రథమ యజ్ఞము, కొందఱు అతిరాత్రమును ప్రథమమునుగా వ్యవహరించుచున్నారు" అని ప్రవచించెను. ఆ యతిరాత్రవిధి ఈ తృతీయానువాకమునందు ఉన్నయనము చేయఁబడుచున్నది.

1. అర్థము : యః=ఏ పురుషుఁడు, అగ్నిష్టోమేన యజేత=అగ్నిష్టోమ యాగము చేయునో, అథ=పిమ్మట, సః ఏవ=అతఁడే, సర్వస్తోమేన యజేత చేత్ =సర్వస్తోమాత్మకమైన అతిరాత్ర యాగము చేయునో, సః త్వై=అతఁడే, యజేత=ముఖ్యముగా యాగము చేసినవాఁడగును; ఇతి=అని, బ్రహ్మవాదినః=వేదవేత్తలు, వదన్తి=చెప్పుచున్నారు.

తాత్పర్యము : ఏ పురుషుఁడు అగ్నిష్టోమము ననుష్ఠించి మఱల సర్వస్తోమాత్మకమైన అతిరాత్ర యాగమును చేయునో అతఁడే ముఖ్యయష్ట యని బ్రహ్మవిదులు చెప్పుచున్నారు. అగ్నిష్టోమమునందు త్రివృదాది స్తోమములు నాలుగు మాత్రమే ప్రయోగించఁబడును. అతిరాత్ర యాగమునందైతే త్రిణవ త్రయస్త్రింశత్ స్తోమములు కూడ ప్రయోగించఁబడును. కనుక అతిరాత్రము సర్వస్తోమ మైనది.

2. అర్థము : యస్య=ఏ యజమానుని యొక్క (యాగమునందు), త్రివృతమ్=త్రివృత్ స్తోమమును, అన్తర్యన్తి=అంతరితము (లుప్తము) చేయుదురో, తస్య=ఆ యజమానునియొక్క, ప్రాణాన్=ప్రాణములను, అన్తర్యన్తి=అంతరితములుగా (లుప్తములుగా) చేయుచున్నవా రగుదురు. యజమానః=యజమానుఁడు, "మే=నాకు, ప్రాణేష్వపి=ప్రాణములందుఁగూడ, అసదితి=భాగిత్వము ఉండుఁ గాక యని, యజ్ఞేన యజతే ఖలు వై=యజ్ఞము చేయుచున్నాఁడు కదా!

తాత్పర్యము : త్రివృత్ స్తోమము ప్రజాపతి ముఖమునుండి ఉత్పన్నమైనది. ప్రాణము ఊర్ధ్వభాగమున సంచరించును. కనుక త్రివృత్ స్తోమము ప్రాణరూపము. యజమానుని యాగమునందలి ఋత్విజులు త్రివృత్ స్తోమమును ప్రయోగించక అంతరితము చేయుచో వారు ఆ యజమానుని ప్రాణముల నంతరితములుగా (లుప్తములుగా) చేసినవా రగుదురు. యజమానుఁడు తనకు ప్రాణము లుండవలెనని అభిలషించియే యాగము చేయును కదా! కావున త్రివృత్ స్తోమము అవశ్యం భావి. ఇచట అన్వయ వ్యతిరేకములచే ప్రథమస్తోమము ప్రశంసించఁబడినది.

3. అర్థము : యస్య=ఏ యజమానుని యొక్క యాగమునందు, పఞ్చదశస్తోమమ్=పంచదశ స్తోమమును, అన్తర్యన్తి=అంతరితము చేయుదురో, తస్య=అతనియొక్క, వీర్యమ్=ఇంద్రియ సామర్థ్యమును, అన్తర్యన్తి=అంతరితము చేసిన వారగుదురు. యజమానః=యజమానుఁడు, "మే=నాకు, వీర్యే=ఇంద్రియ సామర్థ్యమునందు, అసత్ ఇతి=భాగిత్వము ఉండుఁగాక అని, (అభిలషించి,) యజ్ఞేన యజతే ఖలు వై=యజ్ఞము చేయుచున్నాఁడు కదా!

తాత్పర్యము : ద్వితీయమైన పంచదశ స్తోమము ఇంద్రియ సామర్థ్యప్రదమని పూర్వము చెప్పఁబడినది. యజమాన యాగమునందు ఋత్విజులు పంచదశ స్తోమమును అనుష్ఠించనిచో, వారు ఆ యజమానుని ఇంద్రియ సామర్థ్యమును లోపింపఁజేసిన వారగుదురు. తనకు ఇంద్రియ సామర్థ్యముండవలెనని అభిలషించి యజమానుఁడు యాగమును చేయును కదా! కావున యాగమునందు పంచదశ (ద్వితీయ) స్తోమము అవశ్యంభావి. ఇచట పంచదశ స్తోమము ప్రశంసించఁబడినది.

4. అర్థము : యస్య=ఏ యజమానుని యాగమునందు, సప్తదశమ్=సప్తదశ (తృతీయ) స్తోమమును, అన్తర్యన్తి=లోపింపఁజేయుదురో, తస్య=ఆ యజమానునియొక్క, ప్రజామ్=సంతానమును, అన్తర్యన్తి=లోపింపఁజేసినవారగుదురు. యజమానః, మే ప్రజాయామ్=నా సంతానమునందు, అసత్ ఇతి, యజ్ఞేన యజతే ఖలు వై. (అర్థము పూర్వోక్తమే)

తాత్పర్యము : సప్తదశ (తృతీయ) స్తోమము ప్రజోత్పత్తి హేతువుగా పూర్వము చెప్పఁబడినది. యజమానుఁడు తనకు సంతానముండవలెనని అభిలషించియే యాగము చేయును కదా! అట్టి యజమానుని యాగమునందు ఋత్విజులు సప్తదశ స్తోమమును ప్రయోగించనిచో వారు ఆ యజమానునకు సంతానమును లోపింపఁజేసినవా రగుదురు. కనుక సప్తదశ స్తోమము అవశ్యంభావి. ఇచట తృతీయ స్తోమము (సప్తదశ స్తోమము) ప్రశంసించఁబడినది.

5. అర్థము : యస్య, ఏకవింశం, అన్తర్యన్తి, తస్య, ప్రతిష్ఠామ్, అన్తర్యన్తి. యజమానః, 'మే ప్రతిష్ఠాయామ్, అసత్ ఇతి, యజ్ఞేన యజతే ఖలు వై.' అర్థము పూర్వోక్తమే.

తాత్పర్యము : ఏకవింశ స్తోమము ప్రతిష్ఠాహేతువుగా ప్రథమానువాకాంతమున వర్ణించఁబడినది. యజమానుని యజ్ఞమునందు ఋత్విజులు ఏకవింశ (చతుర్థ) స్తోమమును అంతరితము చేయుచో వారు ఆ యజమానుని ప్రతిష్ఠను లోపింపఁజేసినవా రగుదురు. యజమానుఁడు "తనకు ప్రతిష్ఠ యుండవలె"నని యభిలషించి యాగము చేయును కదా! కావున ఏకవింశ (చతుర్థ) స్తోమము అవశ్యంభావి. ఇచట ఏకవింశ స్తోమము ప్రశంసించఁబడినది.

6. అర్థము : యస్య=ఏ యజమానునియొక్క యాగమునందు, త్రిణవమ్=త్రిణవ(పంచమ)స్తోమమును, అన్తర్యన్తి=అంతరితము చేయుదురో, తస్య=ఆ యజమానునకు, ఋతూన్ చ=ఋతువులను, నక్షత్రియామ్=నక్షత్రసంబంధినియైన, విరాజం చ=విరాజమును (విరాట్ఛన్దోపలక్షితమైన ఫలసమూహమును), అన్తర్యన్తి=లోపింపఁజేసినవా రగుదురు. యజమానః=యజమానుఁడు, "మే=నాకు, ఋతుషు=ఋతువులందు, నక్షత్రియాయామ్=నక్షత్ర సంబంధినియైన, విరాజి=విరాట్ఛన్దోపలక్షిత ఫలసమూహమునందు, అసత్ ఇతి=భాగిత్వము ఉండుఁగాక" యని, యజ్ఞేన యజతే ఖలు వై=యజ్ఞము చేయుచున్నాఁడు కదా!

తాత్పర్యము : త్రిణవము పంచమ స్తోమము ఈ త్రిణవ స్తోమము ఋతువుగా శాఖాంతరమునందు స్తుతించఁబడినది. ఈ త్రిణవమునందు సప్తవింశతి (27) స్తోత్రీయములు, సప్తవింశతి సంఖ్యాకములైన కృత్తికాది నక్షత్రములు కలవు. వివిధ రాజ్యవాచియైన విరాట్ఛన్దము కూడ నక్షత్రేష్టులందు శ్రూయమాణమైన ఫలసమూహమును లక్షణచే తెలియఁజేయుచున్నది. యజమానుని యాగమునందు ఋత్విజులు త్రిణవ స్తోమము నంతరితము చేయుచో, వారు ఆ యజమానునకు ఋతువులను (ఋతుఫలములను), నక్షత్రేష్టులందు ఫలసమూహము నుపలక్షింపఁజేసిన విరాజమును లోపింపఁజేసినవా రగుదురు. యజమానుఁడు 'తనకు ఋతువులందు (ఋతు ఫలములందు), నక్షత్రేష్టుల ఫలసమూహము నుపలక్షింపఁజేయు విరాజమునందును, భాగిత్వము ఉండుఁగాక' అని యభిలషించి యాగము చేయును కదా! కావున యాగమునందు త్రిణవస్తోమము అవశ్యంభావి. ఇచట త్రిణవస్తోమము ప్రశంసించఁబడినది.

7 అర్థము: యస్య=ఏ యజమానుని యాగమునందు, త్రయస్త్రింశమ్=త్రయస్త్రింశ (షష్ఠ) స్తోమమును, అన్తర్యన్తి=లోపింపఁజేయుదురో, తస్య=ఆ యజమానునకు, దేవతాః=దేవతలను (దేవతానుగ్రహమును), అన్తర్యన్తి=అంతరింపఁజేసినవా రగుదురు. యజమానః=యజమానుఁడు, "మే=నాకు, దేవతాసు=దేవతలందు, అసత్ ఇతి=ఫలము ఉండుఁగాక" యని, యజ్ఞేన యజతే ఖలు వై=యాగము చేయుచున్నాఁడు కదా!

తాత్పర్యము: ఒక్కొక్క లోకమునందు పదునొకండుగురు దేవతల విధమున మూఁడు లోకములందును ముప్పది ముగ్గురు దేవతలున్నారని పూర్వము "యే దేవా దివ్యేకదశ స్థ" అను మంత్రమునందు చెప్పఁబడినది. యజమానుని యాగమునందు ఋత్విజులు త్రయస్త్రింశ స్తోమమును లోపింపఁజేసినచో, ఆ యజమానునకు దేవతల నంతరింపఁజేసినవా రగుదురు. దేవతలు ముప్పదిముగ్గురు. త్రయస్త్రింశ స్తోమమునందు ముప్పదిమూఁడు స్తోత్రీయములు కలవు. ఈ స్తోమమునకు దేవతలకు త్రయస్త్రింశత్వ రూప సంఖ్యా సామ్యము కలదు. యజమానుఁడు 'దేవతలందు ఏ ఫలము కలదో, ఆ ఫలము తనకు ఉండుఁగాక' అని యభిలషించి యాగమును చేయును కదా! కావున త్రయస్త్రింశ స్తోమము అవశ్యంభావి. ఇచట ఆఱవదియైన త్రయస్త్రింశ స్తోమము ప్రశంసించఁబడినది.

8. అర్థము: యః వై=ఏ యజమానుఁడైతే, పరమతామ్=ఉత్తమత్వమును, గచ్ఛన్తమ్=పొందుచున్నదియు, స్తోమానామ్=స్తోమములలో, అవమమ్=అల్పసంఖ్యాక మైనదియునగు త్రివృత్ స్తోమమును, వేద=తెలిసికొనెనో, సః=అతఁడు, పరమతామ్=ఉత్తమత్వమును, గచ్ఛతి ఏవ=తప్పక పొందును. త్రివృత్ వై=త్రివృత్ స్తోమమే, స్తోమానామ్=స్తోమములలో, అవమః=అల్పసంఖ్యాక మైనది. త్రివృత్=త్రివృత్ స్తోమము, పరమః=ఉత్తమము. యః, ఏవమ్, వేద; సః, పరమతామ్, గచ్ఛతి ఏవ. ఈ వాక్యము ఉపసంహార సూచకముగ ద్విరుక్త మైనది.

తాత్పర్యము: త్రివృత్ స్తోమము స్తోమములలో అల్పసంఖ్యాకము కనుక అవమము. ఉత్తమము కూడ. అతిరాత్ర యాగమునందు అంతమందు కూడ త్రివృత్ స్తోమము ప్రయోగించఁబడును. కనుక ఉత్తమ మగును. ఈ త్రివృత్ స్తోమము అవమము (అల్పసంఖ్యాకము), ఉత్తమము కూడ అని తెలిసికొనిన యజమానుఁడు నిశ్చయముగ ఉత్తమత్వమును పొందును. స్తోమములలో త్రివృత్ స్తోమమే అవమము. అది పరమము కూడ. "య ఏవం వేద" అను వాక్యము ఉపసంహారార్థము ద్విరుక్తమైనది. ఇచట అతిరాత్రగత విశేషమును విధింప నిచ్ఛతో ప్రశంసచేయఁబడినది.

తృతీయానువాకము సమాప్తము.

అథ సప్తమకాణ్డే ప్రథమ ప్రపాఠకే చతుర్థోఽనువాకః

మూలము : [1]అఙ్గిరసో వై సత్రమాసత తే సువర్గం లోకమాయన్తేషాగ్ం హవిష్మాగ్ంశ్చ హవిష్కృచ్చాహీయేతాం తావ

కామయేతాగ్ం సువర్గం లోకమియావేతి తావేతం ద్విరాత్ర మపశ్యతాం తమాఽహరతాం తేనాయజేతాం

తతో వై తా సువర్గం లోకమైతాం య ఏవం విద్వాన్ద్విరాత్రేణ యజతే సువర్గమేవ లోకమేతి [2]తావైతాం

పూర్వేణాహ్నాఽగచ్ఛతా ముత్తరేణ (౧)అభిప్లవః పూర్వ మహ ర్భవతి గతిరుత్తరం [3]జ్యోతిష్టోమోఽగ్నిష్టోమః

పూర్వ మహర్భవతి తేజ స్తేనావ రున్ధే సర్వస్తోమోఽతిరాత్ర ఉత్తరగ్ం సర్వస్యాఽఽప్త్యై సర్వస్యావరుద్ధ్యై

[4]గాయత్రం పూర్వేఽహన్త్సామ భవతి తేజో వై గాయత్రీ గాయత్రీ బ్రహ్మవర్చసం తేజ ఏవ బ్రహ్మవర్చసమవ

మాత్మన్ధత్తే త్రైష్టుభముత్తర ఓజో వై వీర్యం త్రిష్టుగోజ ఏవ వీర్య మాత్మన్ధత్తే [5]రథంతరం పూర్వే (౨)ఽహన్

త్సామ భవతీయం వై రథంతర మస్యామేవ ప్రతి తిష్ఠతి బృహదుత్తరేఽసౌ వై బృహదముష్యామేవ

ప్రతి తిష్ఠతి [6]తదాహుః క్వ జగతీ చానుష్టుప్చేతి వైఖానసం పూర్వేఽహన్త్సామ భవతి తేన జగత్యై నైతి

షోడశ్యుత్తరే తేనానుష్టుభో [7]ఽథాఽఽహు ర్యత్స మానేఽర్ధమాసే స్యాతామన్యతరస్యాహ్నో వీర్యమను

పద్యేతేత్యమావాస్యాయాం పూర్వమహ ర్భవత్యుత్తరస్మి న్నుత్తరం నానైవార్ధమాసయో ర్భవతో నానావీర్యే

భవతో [8]హవిష్మన్నిధనం పూర్వమహర్భవతి హవిష్కృన్నిధన ముత్తరం ప్రతిష్ఠిత్యై(3)॥

[ఉత్తరేణ రథంతరం పూర్వేఽన్వేకవిగ్ంశతిశ్చ।]

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం సప్తమాష్టకే ప్రథమ ప్రపాఠకే చతుర్థోఽనువాకః॥4॥

వేదార్థదీపిక

అవతారిక : తృతీయానువాకమునందు సర్వస్తోమ రూపమైన అతిరాత్ర యాగము విహితమైనది. అది ఏకాహ క్రతువు కనుక దానిచే ఏకాహ క్రతువులన్నియు నుపలక్షితము లైనవి. ఇఁక అహీన నామకములైన ద్విరాత్రాది యాగములు క్రమముగ చెప్పఁబడుచున్నవి. ఈ ద్విరాత్ర యాగములలో నాలుగు భేదములు కలవు. వీనిలో వ్యుష్టిద్విరాత్ర మనునది రాజులకు విహితమైనది. ఈ చతుర్థానువాకమునందు అంగిరస మహర్షుల ద్విరాత్ర యాగము విధింపఁబడుచున్నది.

1. అర్థము : అఙ్గిరసః=అంగిరస మహర్షులు సత్రమ్ ఆసత వై=సత్ర యాగ మనుష్ఠించిరఁట. తే=ఆ మహర్షులు, సువర్గం లోకమ్=స్వర్గలోకమును, ఆయన్=పొందిరి. తేషామ్=ఆ యంగిరసులలో, హవిష్మాన్ చ=హవిష్మంతుఁడను నతఁడును, హవిష్కృత్ చ=హవిష్కృత్తను నతఁడును, అహీయేతామ్=హీనులైరి. సువర్గం లోకమ్=స్వర్గలోకమును, ఇయావ ఇతి=పొందుదుము గాక అని, తౌ=ఆ యుభయ మహర్షులు, అకామయేతామ్=అభిలషించిరి. తౌ= ఆ యిద్దఱు, ఏతం ద్విరాత్రమ్=ఈ ద్విరాత్ర యాగమును, అపశ్యతామ్=కనుఁగొనిరి. తమ్ ఆహరతామ్=ఆ యాగమున కవసరమైన సామగ్రిని సంపాదించిరి. తేన అయజేతామ్=దానిచే యాగము చేసిరి. తేన వై=ఆ ద్విరాత్ర యాగానుష్ఠానము చేతనే, సువర్గం లోకమ్=స్వర్గలోకమును, ఐతామ్=పొందిరి. యః=ఏ పురుషుఁడు, ఏవం విద్వాన్=ఈ విధముగ తెలిసికొనినవాఁడై, ద్విరాత్రేణ యజతే=ద్విరాత్ర యాగము చేయునో, సః=అతఁడు, సువర్గం లోకమ్=స్వర్గలోకమును, ఏత్యేవ=నిశ్చయముగ పొందును.

తాత్పర్యము : అంగిరస మహర్షులు సత్రయాగము చేసి స్వర్గమును పొందిరి. వారిలో హవిష్మంతుఁడు హవిష్కృత్తు అను మహర్షులు స్వర్గమును పొందియు హీనులైరి. అనఁగా స్వర్గమునుండి తొలఁగిరి. వా రుభయులు ఘటఁల స్వర్గమును పొందవలెనని తలంచి స్వర్గసాధనముగా ద్విరాత్ర నామక యాగమును కనుఁగొని (నిశ్చయించి) ఆ యాగమున కవసరమైన సామగ్రిని సంపాదించి దానిచే ద్విరాత్ర యాగము ననుష్ఠించి ఆ యనుష్ఠానముచే స్వర్గము నొందిరి. కావున ఇతరుఁడు కూడ స్వర్గము నొందుటకై ద్విరాత్ర యాగము నాచరించవలెను. ఇచట ద్విరాత్రయాగము విధింపఁబడినది.

2. అర్థము : తౌ=ఆ హవిష్మద్ధవిష్కృ న్నామక ఋషులు, పూర్వేణ అహ్నా=ద్విరాత్ర గత పూర్వాహస్సుచే (ఏక దిన సాధ్య స్తోమ ప్రయోగముచే), ఐతామ్=స్వర్గమును ప్రవేశించిరి. ఉత్తరేణ=ద్వితీయ దినము(న అనుష్ఠితమైన అతిరాత్రము)చే, అగచ్ఛతామ్=స్వర్గమును పొందిరి. అభిప్లవః=అభిప్లవము, పూర్వాహః భవతి=పూర్వాహస్సు అగుచున్నది. గతిః=గతి, ఉత్తరమ్=ఉత్తరాహస్సు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : ఇచట అహశ్శబ్దముచే ఏకదిన సాధ్య స్తోమప్రయోగము (లక్షణచే) చెప్పఁబడుచున్నది. అభిప్లవ నామకమైన ఒకానొక షడహయాగ విశేషము కలదు. ఆ షడహ యాగముయొక్క ప్రథమ దినమునందు జ్యోతిష్టోమ ప్రథమ సంస్థా రూపమైన అగ్నిష్టోమము విహిత మైనది. ఆ యగ్నిష్టోమమే యిచట అభిప్లవ శబ్దముచే (లక్షణయా) చెప్పఁబడుచున్నది. ఆ యగ్నిష్టోమాత్మకమైన అభిప్లవము ఈ ద్విరాత్రయాగమునందు పూర్వాహస్సు అగుచున్నది. అనఁగా పూర్వదినమునందు అనుష్ఠేయము. 'గమ్యతే స్వర్గః యేన అతిరాత్రేణ సః అయమ్ అతిరాత్రవిశేషః గతిః'. ఈ యతిరాత్రముచే స్వర్గము గమ్యమాన మగుచున్నది కనుక, అతిరాత్రము గతి యనఁబడుచున్నది. ఇది ఉత్తరాహస్సు అగుచున్నది. అనఁగా ద్వితీయ దినమందు అతిరాత్రము అనుష్ఠేయము. ఇచట అహర్విశేషము విధింపఁబడినది.

3. అర్థము : జ్యోతిష్టోమః అగ్నిష్టోమః=జ్యోతిష్టోమ ప్రథమ సంస్థారూపమైన అగ్నిష్టోమము, పూర్వమ్ అహః భవతి=షడహ యాగముయొక్క ప్రథమ దినమునందు అనుష్ఠేయమగుచున్నది. తేన=తదనుష్ఠానముచే, తేజః=తేజస్సును, అవరున్ధే=పొందుచున్నాఁడు. సర్వస్తోమః=సర్వ స్తోమ రూపమైన, అతిరాత్రః=అతిరాత్రయాగము, ఉత్తరమ్=ఉత్తర దిన మునందు అనుష్ఠేయము, భవతి=అగుచున్నది. ఏతత్=ఈ సర్వస్తోమానుష్ఠానము, సర్వస్య ఆప్త్యై=సర్వఫలముయొక్క ప్రాప్తి కొఱకు, సర్వస్య అవరుద్ధ్యై=సర్వఫలముయొక్క స్వాధీనతకొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : జ్యోతిష్టోమముయొక్క ప్రథమ సంస్థారూపము అగ్నిష్టోమమని వెనుక చెప్పఁబడినది. ఆ యగ్నిష్టోమమునందు త్రివృదాది స్తోమముల ప్రయోగము కలదు. ఆ నాలుగు స్తోమముల ప్రయోగము షడహ యాగముయొక్క ప్రథమ దినమునందు చేయవలెను. తదనుష్ఠానముచేత యజమానుఁడు తేజస్సును పొందును. అతిరాత్ర యాగమునందు త్రివృదాది స్తోమముల నాలుగింటితోఁబాటు త్రిణవ త్రయస్త్రింశ స్తోమముల ప్రయోగము కలదు. కనుక అతిరాత్రము సర్వస్తోమ రూపమైనది. షడహ యాగముయొక్క ఉత్తర (ద్వితీయ) దినమునందు సర్వస్తోమముల ప్రయోగము చేయవలెను. ఆ సర్వస్తోమ ప్రయోగరూపమైన అనుష్ఠానముచేత యజమానుఁడు ఇదివఱలో పొందనిది సర్వము పొందును. మఱియు పొందినది సర్వము స్వాధీన మగును. ఇచట పూర్వోక్తార్థమును స్పష్టీకరించుచు శ్రుతి స్తోమ విశేషములను విధించినది.

4. అర్థము : గాయత్రం సామ=గాయత్ర నామక సామము, పూర్వే అహన్=ద్విరాత్ర యాగముయొక్క పూర్వదినమునందు, భవతి=గానము చేయఁబడినదియై ఉండవలెను. గాయత్రీ=గాయత్రీ చ్ఛందస్సు, తేజః వై=తేజస్స్వరూపమే. గాయత్రీ=గాయత్రి, బ్రహ్మవర్చసమ్=బ్రహ్మవర్చస రూపము. (అయమ్=ఈ గానము చేసిన యజమానుఁడు) తేజః=తేజస్సును, బ్రహ్మవర్చసమ్=బ్రహ్మవర్చసమును, ఆత్మన్=తనయందు, ధత్తే ఏవ=తప్పక ధరించును. త్రైష్టుభమ్=త్రైష్టుభ సామము, ఉత్తరే=ద్విరాత్ర యాగముయొక్క ఉత్తర (ద్వితీయ) దినమునందు, భవతి=గానము చేయఁబడినదై ఉండవలెను. త్రిష్టుక్=త్రిష్టుక్ఛందస్సు, ఓజః=ఓజఃప్రదము, వీర్యమ్ ఏవ=ఇంద్రియ సామర్థ్య ప్రదమే. (తత్=ఆ కారణమువలన, యజమానః=యజమానుఁడు,) ఓజః=శారీర బలమును, వీర్యమ్=ఇంద్రియ సామర్థ్యమును, ఆత్మన్=తనయందు, ధత్తే ఏవ=తప్పక ధరించును.

తాత్పర్యము : గాయత్రీ చ్ఛందస్కమైన ఋక్కునందు పుట్టిన సామము గాయత్ర సామము. ఈ గాయత్ర సామమును హోత కభిముఖముగ పఠించఁదగిన ఋక్కునందు ద్విరాత్ర యాగముయొక్క ప్రథమ దినమునందు గానము చేయవలెను. గాయత్రి అగ్నితోఁగూడ పుట్టుటచే తేజస్స్వరూప మయినది. బ్రాహ్మణానుష్ఠేయము కనుక బ్రహ్మవర్చస రూపమైనది. కనుక ఈ విధముగ గాయత్ర సామమును గానము చేసిన యజమానుఁడు తేజస్సును బ్రహ్మవర్చసమును తప్పక పొందును. త్రైష్టుభమను పేరుతో సామము లేకున్నను త్రిష్టుప్ఛందస్కమైన ఋక్కునందు పుట్టుటచే త్రైష్టుభ సామమని ఈ మంత్రమున ఆమ్నాతమైనది. ఈ త్రైష్టుభ సామమును ద్విరాత్ర యాగముయొక్క ద్వితీయ దినమునందు గానము చేయవలెను. త్రిష్టుప్ ఛందస్సు ఓజః ప్రదమగుటచే ఓజస్స్వరూపము, ఇంద్రియ సామర్థ్యప్రద మగుటచే వీర్యస్వరూపము కూడ నగుచున్నది. త్రైష్టుభ సామగానముచే యజమానుఁడు శారీర బలమును, ఇంద్రియ సామర్థ్యమును తప్పక తనయందు ధరించును. ఇచట హోతను గూర్చి ప్రయోక్తవ్యమైన స్తోత్రమునందు దినభేదముచే సామవిశేషము విధించఁబడినది.

5. అర్థము : రథంతరం సామ=రథంతర సామము, పూర్వే అహన్=ద్విరాత్ర యాగముయొక్క పూర్వ (ప్రథమ) దినమునందు, భవతి=గానము చేయవలసినదై యుండవలెను. ఇయం వై=ఈ పృథివియే, రథంతరమ్=రథంతర సామము. (అతః=ఈ సామగానము చేయుటవలన, అయమ్=ఈ యజమానుఁడు,) అస్యామ్=ఈ పృథివియందు, ప్రతితిష్ఠతి=ప్రతిష్ఠితుఁడగు చున్నాఁడు. బృహత్=బృహత్సామము, ఉత్తరే=ద్విరాత్రముయొక్క ఉత్తర (ద్వితీయ) దినమునందు, భవతి=గానము చేయ వలసినదై యుండవలెను. అసౌ వై=స్వర్గలోకమే, బృహత్=బృహత్సామము. అముష్యామేవ=దివియందే, ప్రతితిష్ఠతి=ప్రతి ష్ఠితుఁడగును.

తాత్పర్యము : రథంతర సామమును ద్విరాత్ర యాగ ప్రథమదినమునందు, బృహత్సామమును ద్వితీయ దినమునందును గానము చేయ వలెను. రథంతర సామము పృథివియందు ప్రతిష్ఠా హేతు వగుటచే పృథివీరూపముగాను, బృహత్సామము ద్యులోక ప్రాప్తి హేతు వగుటచే ద్యులోక స్వరూపముగాను వర్ణించఁబడినవి. కనుక యథోక్త ప్రకారము రథంతర బృహత్సామము లను గానముచేయుటవలన యజమానుఁడు పృథివియందు ప్రతిష్ఠను పొంది, దివిని పొందును. ప్రకృత యాగమునందు బృహద్రథంతర సామములకు ఐచ్ఛిక వికల్పము. ఇచట ఆ సామములకు దినభేదముచే వ్యవస్థ చేయఁబడినది.

6. అర్థము : జగతీ చ=జగతీ ఛ్ఛందస్సును, అనుష్టుప్ చ=అనుష్టుప్ ఛందస్సును, క్వ=ఎచ్చట? ఇతి=అను ప్రశ్నయందు, తత్ ఆహుః=ఆ ప్రశ్నకు సమాధానముగా అభిజ్ఞు లీ విధముగ చెప్పుచున్నారు. పూర్వే అహన్=ద్విరాత్ర యాగముయొక్క పూర్వ దినమునందు, వైఖానసం సామ=వైఖానస నామకమైన సామము, భవతి=గానము చేయవలసినదై యుండవలెను. తేన=ఆ సామగానముచే, జగత్యై=జగతీ ఛ్ఛందస్సు సకాశమునుండి, న ఏతి=అతిరాత్రయాగము తొలఁగిపోవుట లేదు. షోడశి=షోడశి నామక సామము, ఉత్తరే=ద్విరాత్రము యొక్క ఉత్తర దినమునందు, భవతి=గానము చేయవలసినదై ఉండవలెను. తేన=ఆ షోడశిసామగానముచేత, అనుష్టుభః=అనుష్టుప్ఛందస్సు సకాశమునుండి, నైతి=ద్విరాత్ర యాగము తొలఁగి పోవుట లేదు.

తాత్పర్యము : ద్విరాత్రము రెండు దినములందే చేయవలసిన యాగము. ఆ రెండు దినములలో పూర్వదినమునందు గాయత్రీ ఛ్ఛందస్క ఋక్కునందు ఉత్పన్నమైన గాయత్రసామము గానము చేయఁబడినది. ఉత్తర దినమునందు త్రిష్టు ఋత్పన్న త్రైష్టుభసామము గానము చేయఁబడినది. ద్విరాత్ర యాగమునందు రెండే దినములు కాని, మూఁడు నాలుగు దినములు లేవు. జగత్యనుష్టుప్ఛందస్క ఋక్కులం దుత్పన్నమైన సామములు మిగిలియున్నవి. ఆ జగత్యనుష్టుప్పులనుండి ద్విరాత్ర యాగము తొలఁగిపోవుచున్నది కదా! -- అని బ్రహ్మవాదులు ప్రశ్నించుచున్నారు. కొందఱు అభిజ్ఞులు ఈ ప్రశ్నకు ఈ క్రిందివిధముగ సమాధానము చెప్పుచున్నారు.

బృహతీ ఛ్ఛందస్క ఋక్కునందు ఉత్పన్నమైన వైఖానస నామక సామమును ద్విరాత్రయాగముయొక్క పూర్వ దినమునందు గానము చేయవలెను. ముప్పదియాఱు అక్షరములు గల బృహతీ ఋక్కును నాలుగు మారులు ఆవృత్తి చేయఁగా, అష్టాచత్వారింశ దక్షరములు(48)గల జగతీ ఛ్ఛందస్క ఋక్కులు మూఁడు ఏర్పడును. జగతీ త్రయముయొక్క అక్షరసంఖ్య (144) బృహతీ చతుష్టయ సంఖ్య(144)తో సమానము. దీనివలన వైఖానస నామక సామము ఏర్పడును. ఏతత్సామ గానము ద్విరాత్ర పూర్వదినమునందు చేయఁబడుటచే ద్విరాత్రము జగతిసమీపమునుండి తొలఁగి పోవుట లేదు.

ఈ మంత్రమునందలి 'షోడశి' శబ్దముచేత షోడశస్తోత్రమునందు గానము చేయఁబడుచున్న 'గౌరివీత' నామక సామము చెప్పఁబడుచున్నది. ఈ సామమును ద్విరాత్రముయొక్క ఉత్తరాహస్సునందు గానము చేయవలెను. తదాధారభూత ఋక్కు నవలంబించి పూర్వమువలెనే అనుష్టుప్పును సంపాదించవలెను. ఈ షోడశి (గౌరవీత) సామము ఉత్తర దినమునందు గానము చేయఁబడుటచే, ఈ ద్విరాత్ర యాగము అనుష్టుప్పు సకాశమునుండి తొలఁగి పోవుట లేదు. (దినభేదముచే వ్యవస్థితమైన మఱియొక సామము ఇచట విధించఁబడినది.)

7. అర్థము : అథ=మఱియు, సమానే అర్ధమాసే=సమానమైన అర్ధమాసమునందు, (కృష్ణ పక్షమునందు కాని, శుక్ల పక్షమునందు కాని,) స్యాతాం యత్=ద్విరాత్ర దినములు రెండును ఉండునెడల, అన్యతరస్య అహ్నః=ఆ రెండు దినములలో ఏదియేని ఒక్క దినముయొక్క, వీర్యమ్ అనుపద్యేత=సామర్థ్యమే కలుగును. ఇతి=అని, ఆహుః=బ్రహ్మవిదులు చెప్పుచున్నారు. అమావాస్యాయామ్=అమావాస్యయందు, పూర్వమ్ అహః=ద్విరాత్రముయొక్క పూర్వదినము, భవతి=కావలెను. ఉత్తరస్మిన్=అమావాస్యకు ఉత్తరపు దినమునందు, ఉత్తరమ్=ద్విరాత్రముయొక్క ఉత్తర దినము, భవతి=కావలెను. (తథా సతి=అట్లు కాఁగా,) నానా ఏవ=ద్విరాత్రముయొక్క నానా దినములే, అర్ధమాసయోః=అర్ధమాసములైన కృష్ణపక్ష శుక్లపక్షములందు, భవతః=ఉంటున్నవి. నానావీర్యే=నానాసామర్థ్యములే, భవతః=కలుగుచున్నవి.

తాత్పర్యము : కృష్ణపక్షము కాని, శుక్లపక్షము కాని ఒక అర్ధమాసము. ద్విరాత్ర యాగముయొక్క రెండు దినములు ఒకపక్షమునందే అయినచో, ఒక పక్షమునకు ఎంత సామర్థ్య ముండునో, అంత సామర్థ్యమే కలుగునని బ్రహ్మవిదులు చెప్పుచున్నారు. అందువలన ద్విరాత్ర యాగముయొక్క ప్రథమ దినము అమావాస్యగాను, రెండవ దినము అమావాస్యకు మఱునాడు కావలయును. అట్లు అయినచో ద్విరాత్ర యాగము రెండు అర్ధమాసములందును అనుష్ఠించినట్లగును. అప్పుడు రెండు పక్షముల సామర్థ్యము లభించును. (ఇచట దినద్వయమునకు పక్షవ్యవస్థ విధించఁబడినది.)

8. అర్థము : హవిష్మన్నిధనమ్=హవిష్మచ్ఛబ్దరూప నిధనము, పూర్వమ్ అహః భవతి=ద్విరాత్ర యాగముయొక్క పూర్వదినము కావలెను. హవిష్కృన్నిధనమ్=హవిష్కృచ్ఛబ్దరూప నిధనము, ఉత్తరమ్=ఉత్తరాహస్సు కావలెను. ఏతత్=ఇది, ప్రతిష్ఠిత్యై=ప్రతిష్ఠకొఱకు, (సంపద్యతే=సంపన్న మగుచున్నది.)

తాత్పర్యము : పంచధా విభక్తమైన సామముయొక్క పంచమ భాగము నిధనము. హవిష్మచ్ఛబ్దరూప నిధనము కల దినము హవిష్మన్నిధనము. అనఁగా ద్విరాత్రయాగమునందలి పూర్వ దినమునందు హవిష్మచ్ఛబ్దమును ప్రయోగించవలెను. ఈ విధముగ ద్విరాత్రముయొక్క ఉత్తర దినమునందు 'హవిష్కృత్' అను శబ్దమును ప్రయోగించవలెను. ఇట్లు ప్రయోగించుటవలన నిధనములు రెండు అగుటచే పాదసాదృశ్య మేర్పడుచున్నది. రెండు పాదములు కల యజమానునకు ప్రతిష్ఠ సిద్ధించుచున్నది. మానవుఁడు రెండు పాదములచే నిలుచుండుట కాని, నడచుట కాని చేయును కదా! అదియే ప్రతిష్ఠ. ఇచట దినభేదముచే నిధనవిశేషము విధించఁబడినది.

చతుర్థానువాకము సమాప్తము.

అథ సప్తమకాణ్డే ప్రథమ ప్రపాఠకే పఞ్చమోఽనువాకః

మూలము: [1]ఆపో వా ఇదమగ్రే సలిల మాసీత్తస్మి న్ప్రజాపతి ర్వాయుర్భూత్వా ఽచరత్స ఇమా మపశ్యత్తాం వరాహో భూత్వాఽహరత్తాం విశ్వకర్మా భూత్వా వ్యమార్ట్సాఽప్రథత సా పృథివ్యభవ త్తత్పృథివ్యై పృథివిత్వం [2]తస్యామశ్రామ్య త్ప్రజాపతిః స దేవానసృజత వసూన్రుద్రానాదిత్యాన్తే దేవాః ప్రజాపతి మబ్రువన్ప్ర జాయామహా ఇతి సోఽబ్రవీత్ (౧) యథాఽహం యుష్మాగ్ంస్తపసా ఽసృక్ష్యేవం తపసి ప్రజనన మిచ్ఛధ్వమితి తేభ్యోఽగ్ని మాయతనం ప్రాయచ్ఛ దేతే నాఽఽయతనేన శ్రామ్యతేతి తేఽగ్నినాఽఽయతనేనాశ్రామ్యన్తే సంవత్సర ఏకాం గామసృజన్త తాం వసుభ్యో రుద్రేభ్య ఆదిత్యేభ్యః ప్రాయచ్ఛ న్నేతాగ్ం రక్షధ్వమితి తాం వసవో రుద్రా ఆదిత్యా అరక్షన్త సా వసుభ్యో రుద్రేభ్య ఆదిత్యేభ్యః ప్రాజాయత త్రీణి చ (౨) శతాని త్రయస్త్రిగ్ంశతం చాథ సైవ సహస్రతమ్యభవ [3] త్తే దేవాః ప్రజాపతి మబ్రువ న్త్సహస్రేణ నో యాజయేతి సోఽగ్నిష్టోమేన వసూనయాజయత్త ఇమం లోక మజయన్తచ్చాదదుః స ఉక్థ్యేన రుద్రానయాజయన్తేఽన్తరిక్షమజయ న్తచ్చాదదుః సోఽతిరాత్రేణాఽఽదిత్యా నయాజయత్తేఽముం లోకమజయ న్తచ్చాదదు [4]స్తదన్తరిక్షమ్ (౩)వ్యవైర్యత తస్మాద్రుద్రా ఘాతుకా అనాయతనా హి తస్మాదాహుః శిథిలం వై మధ్యమ మహస్త్రిరాత్రస్య వి హి తదవైర్యతేతి త్రైష్టుభం మధ్యమస్యాహ్న ఆజ్యం భవతి సంయానాని సూక్తాని శగ్ంసతి షోడశినగ్ం శగ్ంసత్యహ్నో ధృత్యా అశిథిలంభావాయ [5]తస్మాత్త్రిరాత్రస్యాగ్నిష్టోమ ఏవ ప్రథమమహః స్యాదథోక్థ్యోఽథాతిరాత్ర ఏషాం

లోకానాం విధృత్యై [6]త్రీణి త్రీణి శతాన్యనూచీనాహ మవ్యవచ్ఛిన్నాని దదాతి (౪)ఏషాం లోకానామను సంతత్యై [7]దశతం న వి ఛిన్ద్యాద్విరాజం నేద్విచ్ఛినదానీ [8]త్యథ యా సహస్రతమ్యాసీ త్తస్యామిన్ద్రశ్చ విష్ణుశ్చ వ్యాయచ్ఛేతాగ్ం స ఇన్ద్రోఽమన్యతానయా వా ఇదం విష్ణుః సహస్రం వర్క్ష్యత ఇతి తస్యా మకల్పేతాం ద్విభాగ ఇన్ద్ర స్తృతీయే విష్ణు స్తద్వా ఏషాఽ భ్యనూచ్యత ఉభా జిగ్యథురితి [9]తాం వా ఏతా మచ్ఛావాకః (౫)ఏవ శగ్ంసత్యథ యా సహస్రతమీ సా హోత్రే దేయేతి హోతారం వా అభ్యతిరిచ్యతే యదతిరిచ్యతే హోతాఽనాప్తస్యాఽఽపయితా [11]ఽథాఽఽహురున్నేత్రే దేయేత్యతిరిక్తా వా ఏషా సహస్రస్యాతిరిక్త ఉన్నేతర్త్విజా [12]మథాఽఽహుః సర్వేభ్యః సదస్యేభ్యో దేయేత్య [13]థాఽఽహు రుదాకృత్యా సా వశం చరే [14]దిత్యథాఽఽహు ర్బ్రహ్మణే చాగ్నీధే చ దేయేతి (౬)ద్విభాగం బ్రహ్మణే తృతీయ మాగ్నీధ ఐన్ద్రో వై బ్రహ్మా వైష్ణవో ఽగ్నీద్యథైవ తావకల్పేతామి [15]త్యథాఽఽహుర్యా కల్యాణీ బహురూపా సా దేయే [16]త్యథాఽఽహుర్యా ద్విరూపోభయత ఏనీ సా దేయేతి సహస్రస్య పరిగృహీత్యై [17]తద్వా ఏతత్సహస్రస్యాయనగ్ం సహస్రగ్ం స్తోత్రీయాః సహస్రం దక్షిణాః సహస్రసంమితః సువర్గో లోకః సువర్గస్య లోకస్యాభిజిత్యై (౭)॥

[అబ్రవీచ్చ తదన్తరిక్షం దదాత్యచ్ఛావాకశ్చ దేయేతి సప్తచత్వారిగ్ంశచ్చ॥]

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం సప్తమాష్టకే ప్రథమ ప్రపాఠకే పఞ్చమోఽనువాకః॥(౫)॥

వేదార్థదీపిక

అవతారిక : చతుర్థానువాకమునందు ద్విరాత్రయాగ మభిహితమైనది. ఇఁక త్రిరాత్రయాగమును విధించుటకు ముందు ఇచట ఒక

ఆఖ్యాయిక చెప్పఁబడుచున్నది.

1. అర్థము : ఇదమ్=ఈ కనఁబడుచున్న గిరినదీసముద్రాదికమైన జగత్తు, అగ్రే=పృథివ్యుత్పత్తికి పూర్వము, సలిలమ్=జలముగా, ఆసీత్=ఉండెను. (తదా=అప్పుడు,) ఆపో వై=ఉదకములే, (ఆసన్=ఉండెను.) (తదానీమ్=అప్పుడు,) ప్రజాపతిః=ప్రజాపతి, వాయుః=వాయువుగా, భూత్వా=ఉండి, అచరత్=సంచరించెను. సః=ఆ ప్రజాపతి, ఇమామ్=ఈ పృథివిని, అపశ్యత్=చూచెను. వరాహః భూత్వా=వరాహముగా అయి, తామ్=ఆ పృథివిని, ఆహరత్=పైకి తీసెను. విశ్వకర్మా=విశ్వకర్మగా, భూత్వా=అయి, తామ్=ఆ పృథివిని, న్యమార్ట్=విశేషముగ శుభ్రము చేసెను. సా=అది, అప్రథత=విస్తరించెను. సా=అది, పృథివీ=పృథివిగా, అభవత్=అయినది. తత్=ఆ కారణమువలన, పృథివ్యై=పృథివికి, పృథివిత్వమ్=విస్తరించెను అను నర్థమున 'పృథివి' అను పేరు సిద్ధించినది.

తాత్పర్యము : పృథివియొక్క ఉత్పత్తికి పూర్వము ఈపరిదృశ్యమానమైన గిరి నదీ సముద్రాదికమైన జగత్తు సలిలము (ఉదకము)గా నుండెను. ఆ ఉదకమునందే కేవలము జలములే కాని, తత్కార్యమైన భూతాంతరము లేదు. అప్పుడు మూర్తపదార్థమైన ప్రజాపతి ఉండుటకు స్థానము లేకపోవుటచే ఆ ప్రజాపతి వాయువుగా అయి ఆ ఉదకమునందు సంచరించెను. సంచరించియు నతఁడు సలిలమునందు నిమగ్నమైయున్న భూమిని చూచి తాను వరాహ రూపమును ధరించి, దంష్ట్రాగ్రముచే ఆ భూమిని ఉదకముయొక్క పైభాగమునకు తెచ్చెను. తెచ్చియు నతఁడు వరాహ రూపమును విసర్జించి విశ్వకర్మఅయి విశేషముగ శుద్ధి చేసి ఆ భూమియందలి ద్రవమును తొలఁగించి దానిని విస్తరింపఁజేసెను. అది విస్తరించి పృథివి యైనది. ఆ పృథివికి 'పృథుత్వాత్ పృథివీ' = విశాలమైనది అను నర్థమున 'పృథివి' అను పేరు ఏర్పడినది. ఆప్నువన్తీతి ఆపః. 'ఆప్ల= వ్యాప్తౌ' వ్యాపించునది. సరతీతి సలిలమ్. "సృ=గతౌ"=ప్రవహించునది. రలలకు అభేదము. "షల=గతౌ"=పోవునది. ఇచట ఆఖ్యాయికారూపమున పృథివ్యుత్పత్తి చెప్పఁబడినది.

2. అర్థము : ప్రజాపతిః=ప్రజాపతి, తస్యామ్=ఆ పృథివియందు, అశ్రామ్యత్=శ్రమించెను. (తపస్సు చేసెను). సః=ఆ ప్రజాపతి, వసూన్ రుద్రాన్ ఆదిత్యాన్ దేవాన్=వసు రుద్రాదిత్యు లనెడి దేవతలను, అసృజత=సృజించెను. తే దేవాః=ఆ దేవతలు, ప్రజాయామహై ఇతి=ప్రజోత్పాదనము చేసెదమని, ప్రజాపతిమ్=ప్రజాపతిని, అబ్రువన్=అడిగిరి. అహమ్=నేను, యథా=ఏ విధముగ, యుష్మాన్=మిమ్ము, తపసా=తపస్సుచేత, అసృక్షి=సృజించితినో, ఏవమ్=ఈ విధముగ, తపసి=తపస్సు, (కృతే సతి=చేయఁబడిన దగుచుండఁగా,) ప్రజననమ్=ప్రజోత్పాదనమును, ఇచ్ఛధ్వమ్=అభిలషించుఁడు, ఇతి=అని, సః=ఆ ప్రజాపతి, అబ్రవీత్=పలికెను. (తతః=పిమ్మట,) తేభ్యః=ఆ దేవతల కొఱకు, ఏతేన ఆయతనేన=ఈ ఆధారముచే, శ్రామ్యతేతి=తపస్సు చేయుఁడని, అగ్నిమ్=అగ్నిని, ఆయతనమ్=హోమరూప తపస్సునకు ఆధారమునుగా, ప్రాయచ్ఛత్=ఇచ్చెను. తే=ఆ దేవతలు, ఆయతనేన అగ్నినా=హోమాధారమైన అగ్నిచేత, అశ్రామ్యన్=శ్రమించిరి (తపస్సు చేసిరి). తే=ఆ దేవతలు, సంవత్సరే=సంవత్సరమునందు, ఏకాం గామ్=ఒక గోవును, అసృజన్త=సృజించిరి. సః=ఆ ప్రజాపతి, ఏతామ్=ఈ గోవును, రక్షధ్వమ్ ఇతి=రక్షించుఁడని, వసుభ్యః రుద్రేభ్యః ఆదిత్యేభ్యః=వసురుద్రాదిత్యులకొఱకు, తామ్=ఆ గోవును, ప్రాయచ్ఛత్=ఇచ్చెను. తామ్=ఆ గోవును, వసవః రుద్రాః ఆదిత్యాః=వసురుద్రాదిత్యులు, అరక్షన్త=రక్షించిరి. సా=ఆ గోవు, వసుభ్యః=వసువులకొఱకు, త్రీణి చ శతాని త్రయస్త్రింశతం చ= మూఁడు వందల ముప్పదిమూఁడు గోవులను, ప్రాజాయత=ఉత్పాదించెను. రుద్రేభ్యః త్రీణి చ శతాని త్రయస్త్రింశతం చ ప్రాజాయత. ఆదిత్యేభ్యః త్రీణి చ శతాని త్రయస్త్రిం శతం చ, ప్రాజాయత. అథ=అనంతరము, సైవ=ఆ గోవే, సహస్రతమీ=సహస్ర సంఖ్యాపూరణి, అభవత్=అయినది.

తాత్పర్యము : ఆ ప్రజాపతి తన శరీరముతోనే ఆ భూమియందు ఉండి సృజించ నిచ్ఛకలవాఁడై తపస్సు చేసెను. ఆ తపస్సామర్థ్యమువలన వసురుద్రాదిత్యులనెడి దేవతలను సృజించెను. ఆ దేవతలు ప్రజాపతిని గూర్చి ప్రజోత్పాదనోపాయము నడిగిరి. మీరు కూడ నావలె తపస్సు చేసి ప్రజోత్పాదనము నభిలషించుఁడని ప్రజాపతి పలికి హోమరూప తపస్సున కాధారమైన అగ్నిని వారికొసఁగి ఆ యగ్నిచే హోమలక్షణ తపస్సు చేయుఁడని చెప్పెను. వారు సంవత్సర

కాలము తపస్సుచేసి పిమ్మట అందఱిని కలసి ఒక గోవును సృజించిరి. ప్రజాపతి ఆ గోవును రక్షణార్థము వసువుల కొసఁగెను. అది వసువులకొఱకు మూఁడు వందల ముప్పదిమూఁడు గోవుల నుత్పాదనము చేసెను. అనంతరము రుద్రులకు ఆదిత్యులకు వరుసగా ఆ గోవును ఈయఁగా, అది రుద్రులకు మూఁడు వందల ముప్పదిమూడు గోవులను, ఆదిత్యులకు కూడ అన్నియే గోవులను ఉత్పాదనము చేసెను. ఇప్పటికి ఉత్పన్నములైన గోవులు ఏకోనసహస్ర సంఖ్యాకములు (999) అయినవి. అనంతరము ఆ గోవు తనతోఁగూడ గోవుల సహస్ర సంఖ్యను పూరించుటచే సహస్రగోవు అయ్యెను. ఇచట దేవసృష్టి గోసృష్టియు వరుసగా చూపఁబడినవి.

3. అర్థము : సహస్రేణ=సహస్ర గో దక్షిణచే, నః=మమ్ము, యాజయేతి=యజింపఁజేయుమని, తే దేవాః=ఆ దేవతలు, ప్రజాపతిమ్=ప్రజాపతిని గూర్చి, అబ్రువన్=పలికిరి. సః=ఆ ప్రజాపతి, అగ్నిష్టోమేన=అగ్నిష్టోమముచే, వసూన్=వసువులను, అయాజయత్=యజింపఁజేసెను. తే=ఆ వసువులు, ఇమం లోకమ్=ఈ భూలోకమును, అజయన్=జయించిరి. చ=మఱియు, తత్=ఆ గోధనమును, అదదుః=ఇచ్చిరి. సః ఉక్థ్యేన రుద్రాన్ అయాజయత్=ఆ ప్రజాపతి రుద్రులచే ఉక్థ్య నామక యాగమును చేయించెను. తే=ఆ రుద్రులు, అన్తరిక్షమ్=అంతరిక్ష లోకమును, అజయన్=జయించిరి. తత్ చ=ఆ గోధనమును కూడ, అదదుః=ఇచ్చిరి. సః=ఆ ప్రజాపతి, అతిరాత్రేణ=అతిరాత్రముచే, ఆదిత్యాన్=ఆదిత్యులను, అయాజయత్=యజింపఁజేసెను. తే=ఆ ఆదిత్యులు, అముం లోకమ్=స్వర్గలోకమును, అజయన్=జయించిరి. తచ్చ=ఆ గోధనమును కూడ, అదదుః=ఇచ్చిరి.

తాత్పర్యము : వసురుద్రాదిత్య దేవతలందఱు కలసి గోసహస్ర దక్షిణాక యజ్ఞమును చేయించుఁడని ప్రజాపతిని ప్రార్థించిరి. ఆ ప్రజాపతి దేవగణత్రయమును విభజించి మూఁడు దినములలో వారిచే వరుసగా అగ్నిష్టోమ యాగమును, ఉక్థ్య యాగమును, అతిరాత్ర యాగముమ చేయించెను. వానిలో అగ్నిష్టోమము ద్వాదశ స్తోత్రములు కలది. ఉక్థ్య యాగము పంచదశ స్తోత్రములు కలది. అతిరాత్ర యాగము ఏకోనవింశ (19) స్తోత్రములు కలది. వారు తమయొద్దఁగల ఆయా గోధనమును ఋత్విజులకు దక్షిణగా నొసఁగిరి. సహస్ర దక్షిణాక త్రిరాత్ర యాగమును చేయించిన విధము ఇచట చూపఁబడినది.

4. అర్థము : తత్ అన్తరిక్షమ్=రుద్రులు జయించిన ఆ యంతరిక్షము, వ్యవైర్యత=విశీర్ణ మయ్యెను. తస్మాత్=ఆ కారణమువలన, రుద్రాః=రుద్రులు, ఘాతుకాః=హింసకులు. అనాయతనాః హి=అంతరిక్ష రూప స్థానము లేనివారు కదా! హి=ఏ కారణమువలన, త్రిరాత్రస్య=త్రిరాత్రయాగముయొక్క, మధ్యమమ్ అహః=మధ్యమ దినము, శిథిలం వై=ఏదియో ఒక వైకల్యముచే శిథిలమే యైనదో, తస్మాత్=ఆ కారణమువలన, తత్=ఆ అంతరిక్షము, వ్యవైర్యత=విశీర్ణమైనది, ఇతి=అని, ఆహుః=అభిజ్ఞులు చెప్పిరి. అహ్నః=మధ్యమాహస్సుయొక్క, దార్ఢ్యముకొఱకు, అశిథిలంభావాయ=అంతరిక్షము శిథిలము కాకుండుటకొఱకును, మధ్యమస్య అహ్నః=త్రిరాత్ర యాగముయొక్క మధ్యమాహస్సునకు, త్రైష్టుభమ్ ఆజ్యం భవతి=త్రైష్టుభ నామకమైన హోతయొక్క ఆజ్య శస్త్రము స్తుతింపఁ(పఠింపఁ)దగినదై యుండవలెను. సంయనాని సూక్తాని=సంయన నామక సూక్తములను, శంసతి=పఠించ వలెను. షోడశినమ్=షోడశి నామక శస్త్రమును, శంసతి=స్తుతించవలెను.

తాత్పర్యము : రుద్రులు జయించిన అంతరిక్షము విశీర్ణ మాయెను. గృహరూప లోకసంస్థానము భగ్నమైనదని భావము. రుద్రులు తమకు స్థానమైన అంతరిక్షము భగ్నమైనందున కోపావిష్టులై అంతటను ప్రాణిహననము చేయువారైరి. త్రిరాత్రయాగ మధ్యమాహ స్సాధనముచే సంపాదించఁబడిన ఫల రూపమైన అంతరిక్షము భగ్నమైనది కనుక, అంతరిక్ష ప్రాప్తి సాధనమైన త్రిరాత్ర యాగ మధ్యమాహః క్రతువు ఏదియేని ఒక వైకల్యముచే శిథిలమైనదనియే కొందఱు అభిజ్ఞులు చెప్పిరి. కనుక మధ్యమాహస్సుయొక్క దార్ఢ్యముచే శైథిల్యమును పరిహరించుటకై మధ్యమాహఃక్రతువునకు త్రిష్టుప్ఛందస్క ఋక్కునం దుత్పన్నమైన త్రైష్టుభ మనెడి హోతయొక్క ఆజ్య శస్త్రమును పఠించవలెను. ఈ విధముగానే సంయనము లనెడి సూక్తములను, షోడశి నామక శస్త్రమును స్తుతించవలెను. ఇచట ఉక్థ్యరూప మధ్యమాహస్సునందు కొన్ని

శంసన విశేషములు విధించఁబడినవి.

5. అర్థము : తస్మాత్=వస్వాది దేవతలు అహస్త్రయముచే లోకత్రయ జయముకొఱకు అహస్త్రయ సంఘాతరూపమైన యాగము ననుష్ఠించుటవలన, త్రిరాత్రస్య=త్రిరాత్ర యాగమునకు, అగ్నిష్టోమః ఏవ=అగ్నిష్టోమమే, ప్రథమమ్ అహః=ప్రథమాహస్సు, స్యాత్=అగును. అథ=అనంతర(దిన)ము, ఉక్థ్యః=ఉక్థ్యక్రతువు. అథ=అనంతర(దిన)ము, అతిరాత్రః=అతిరాత్ర క్రతువు. ఏనమ్=ఈ త్రిరాత్ర యాగమును, ఏషాం లోకానామ్=ఈ భూరాది లోకములయొక్క, విధృత్యై=విశేష దార్ఢ్యము కొఱకు, అనుతిష్ఠేత్=అనుష్ఠించవలెను.

తాత్పర్యము : వసురుద్రాదిత్యులు లోకత్రయ జయముకొఱకు అహస్త్రయ సంఘాతరూప త్రిరాత్ర యాగమును మూఁడు దినములలో క్రమముగ ననుష్ఠించిరి. కావున, త్రిరాత్ర యాగముయొక్క ప్రథమ దినమునందు అగ్నిష్టోమమును, మధ్యమ దినమునందు ఉక్థ్యమును, తృతీయ దినమునందు అతిరాత్రమును లోకత్రయముయొక్క దృఢత్వముకొఱకు అనుష్ఠించవలెను. ఇంతవఱకు ఆఖ్యాయికను ప్రస్తుతించి, త్రిరాత్ర మధ్యమాహస్సునందు విశేషాంశములను విధించి, యిచట ఆ త్రిరాత్ర యాగముయొక్క అహర్విశేషములను శ్రుతి విధించినది.

6. అర్థము : ఏషాం లోకానామ్ అను సంతత్యై=ఈ భూరాది లోకములయొక్క అనుసంతతికొఱకు, అనూచీనాహమ్=ప్రతిదినము, అవ్యవచ్ఛిన్నాని=విచ్ఛిన్నములు కాని విధముగ, త్రీణి త్రీణి శతాని (త్రయస్త్రింశతమ్)=మూఁడు వందల ముప్పదిమూఁడు గోవులను, దదాతి=ఋత్విజులకు దక్షిణగా నీయవలెను.

తాత్పర్యము : త్రిరాత్ర యాగకర్త త్రిరాత్ర యాగముయొక్క మూఁడు దినములలో ప్రతిదినము విచ్ఛిన్నములు కాని విధముగ మూఁడు వందల ముప్పదిమూఁడు చొప్పున గోవులను ఋత్విజులకొఱకు దక్షిణగా నీయవలెను. ఈ దక్షిణ ఈ భూరాది లోకములయొక్క అనుసంతతికొఱకు అగును. ఇచట దక్షిణ విధించఁబడినది. 'త్రీణి త్రీణి శతాని' అనునది త్రయస్త్రింశత్సంఖ్యకు ఉపలక్షణము.

7. అర్థము : దశతమ్=దశవర్గమును, న విచ్ఛిన్ద్యాత్=విచ్ఛిన్నము చేయరాదు. విరాజమ్=దశసంఖ్యను, న విచ్ఛినదాని ఇత్ ఇతి=విచ్ఛిన్నమే చేయనని, నేతుః అభిప్రాయః=గోవులను దక్షిణగా తీసికొనిపోవు నేతయొక్క అభిప్రాయము.

తాత్పర్యము : వేదికి దక్షిణ దిశయందు ఉన్నటువంటి గోవులను ప్రాగ్వంశ సదస్సుల మధ్యమునుండి ఉత్తర దిశకు దక్షిణకై తీసికొనిపోవునపుడు నేత పదేసి గోవులను ఒక వర్గముగా చేసి తీసికొనిపోవలెను. ముప్పదికి పైని మిగిలిన మూఁడు గోవులను చివరి దశకముతో చేర్చి తీసికొనిపోవలెను. ఒక్కొక్కమారు దశకము కంటె తక్కువగా గోవులను తీసికొని పోరాదు. దశసంఖ్య విరాడ్రూపము కనుక, (విరాట్టును) దశసంఖ్యను విచ్ఛిన్నము చేయనే చేయనని నేతయొక్క అభిప్రాయము. "దక్షిణానయనే న్యూనా దశధా నయేత్" అని సూత్రకారోక్త విషయము ఇచట విధించఁబడినది. దశానాం వర్గః దశత్. తం, దశతమ్.

8. అర్థము : అథ=అనంతరము, సహస్రతమీ యా ఆసీత్=గోవులయొక్క సహస్రసంఖ్యను ఏ గోవు పూరించెనో, తస్యామ్=ఆ గోవు విషయమున, ఇన్ద్రశ్చ=ఇంద్రుఁడును, విష్ణుశ్చ=విష్ణువును, వ్యవచ్ఛేతామ్=కలహించుకొనిరి. 'విష్ణుః=విష్ణువు, అనయా=ఈ గోవుచే, ఇదం సహస్రమ్=ఈ సహస్రమును,వర్క్ష్యతే = స్వాధీనము చేసికొనును,' ఇతి=అని, సః ఇన్ద్రః=ఆ యింద్రుఁడు, అమన్యత=తలఁచెను. తస్యామ్=ఆ గోవు విషయమై, ద్విభాగే=రెండు భాగములందు, ఇన్ద్రః=ఇంద్రుఁడు, తృతీయే=మూఁడవ భాగమునందు, విష్ణుః=విష్ణువు, అకల్పేతామ్=వ్యవస్థను కల్పించుకొనిరి. తత్ వై=ఆ విషయము నుద్దేశించియే, ఏషా=ఈ, "ఉభా జగ్యథుః" ఇతి="ఉభా జగ్యథుః" అను ఋక్కు, అభ్యనూచ్యతే=(ఋగ్వేదమునందు) చెప్పఁబడుచున్నది.

తాత్పర్యము : ఏకోన సహస్ర సంఖ్యాకములైన గోవులు దక్షిణగా నీయఁబడిన యనంతరము ఆ ఏకోన సహస్ర (999) సంఖ్యను తనతో పూరించిన సహస్రతమి గోవు తనకే కావలెనని ఇంద్రుఁడును, తనకే కావలెనని విష్ణువును పరస్పరము కలహించుకొనిరి. విష్ణువు సహస్రతమియైన గోవును తీసికొని ఈ గోవుల సహస్రమును స్వాధీనము చేసికొనునని ఇంద్రుఁడు తలఁచెను. ఆ సహస్రతమియైన గోవు విషయమై ఇంద్రునకు రెండు

భాగములు, విష్ణువునకు మూఁడవ భాగము అని వ్యవస్థను కల్పించుకొనిరి. ఈ విషయము నుద్దేశించియే ఋగ్వేదమునందు "ఉభా జిగ్యథుః" అను ఋక్కు చెప్పఁబడినది. ఈ ఋక్కు ఇందు షష్ఠానువాకమునందు చెప్పఁబడును. గో సహస్రదానము బహుధా వికల్పిత మైనది. అది ఇచట ప్రస్తుతించఁబడినది.

9. అర్థము : తామ్ ఏతాం వై=ఆ యీ సహస్రతమి గోవునే, అచ్ఛావాకః ఏవ=ఋక్కే, శంసతి=స్తుతించును.

తాత్పర్యము : పూర్వోక్తమైన సహస్రతమి గోవును ఋక్కే స్తుతించును. ఇచట ఋక్కునకు శంసన నియమము విధించఁబడినది.

10 అర్థము: అథ=పక్షాంతరమున, యా సహస్రతమీ=సహస్రతమియైన గోవు ఏది కలదో; సా=అది, హోత్రే=హోతకొఱకు, దేయా=ఈయఁదగినది. హోతారమ్ అభి=హోతను, అభిలక్ష్యైవ=అభిలక్షించియే, అతిరిచ్యతే=అతిరిక్తమైనది. యత్ అతిరిచ్యతే=ఏది అతిరిక్తమగుచున్నదో, అనాప్తస్య తస్య=పొందఁబడని (అతిరిక్తమైన) ఆ సర్వఫలమునకు, హోతా=హోత, ప్రాపయితా=పొందించునట్టి కర్త.

తాత్పర్యము : త్రిరాత్ర యాగమునందు ప్రతిదినము మూఁడు వందల ముప్పది మూఁడు గోవుల చొప్పున దక్షిణ ఈయఁగా మొత్తము ఏకోన సహస్రము (999) అగును. ఇఁక సహస్ర సంఖ్యను పూరించిన సహస్రతమి గోవు మిగులును. యాగమునందు ఏ ద్రవ్యము మిగులునో, ఆ ద్రవ్యము హోత నుద్దేశించియే మిగిలి యుండునని నియమము. అనాప్త ఫలమునకు సర్వమునకు ప్రాపణకర్త హోత. వికల్పితములైన దానపక్షములందు ఇచట ప్రథమ పక్షము చూపఁబడినది. 'అథ' అను అవ్యయము పక్షాంతర వాచకము.

11. అర్థము : ఉన్నేత్రే=ఉన్నేత యను ఋత్విజునికొఱకు, దేయా ఇతి=ఈయఁదగినదని, అథ-ఆహుః=కొందఱు అభిజ్ఞులు పక్షాంతరమును చెప్పిరి. ఏషా=సహస్రతమి గోవు, సహస్రస్య=గో సహస్రముయొక్క, అతిరిక్తా వా=అతిరిక్త వీర్యము కలది కదా!, ఉన్నేతా=ఉన్నేత యను ఋత్విజుఁడు, ఋత్విజామ్=ఋత్విజులలో, అతిరిక్తః=అతిరిక్త వీర్యము కలవాఁడు.

తాత్పర్యము : ఈ సహస్రతమి గోవు సహస్ర గోవులలో అతిరిక్త సామర్థ్యము కలది. ఋత్విజులలో ఉన్నేత యను ఋత్విజుఁడు అతిరిక్త వీర్యుఁడు. కావున ఈ సహస్రతమి గోవును ఉన్నేత కీయవలెనని కొందఱు చెప్పుచున్నారు. ఇది ద్వితీయ పక్షము.

12. అర్థము : సర్వేభ్యః సదస్యేభ్యః=సదస్సునందున్న సభ్యులందఱికి, దేయేతి=ఈ గోవు నీయవలెనని ఆహుః=కొందఱు చెప్పుచున్నారు.

తాత్పర్యము : "యావన్తో వై సదస్యాః స్తే సర్వే దక్షిణ్యాః"='సదస్యు లందఱు దక్షిణ కర్హులు" అని మఱియొకచోట ఆమ్నాత మగుటవలన సదస్యులందఱికి ఈ గోవు నీయవలెనని మఱికొందఱు చెప్పుచున్నారు. ఇది తృతీయ పక్షము.

13. అర్థము : అథ=మఱియు ఉదాకృత్యా=యజ్ఞభూమినుండి వెలుపలకు తీసికొనివచ్చి, సా=ఆ గోవు, వశమ్=స్వవశముగా, చరేత్=(ఏ విధముగ)చరించునో, తథా కుర్యాత్ ఇతి=ఆ విధముగ చేయవలెనని, ఆహుః=చెప్పుచున్నారు.

తాత్పర్యము : ఈ గోవును యజ్ఞభూమినుండి వెలుపలకు తీసికొనివచ్చి అది స్వవశముగ సంచరించువిధముగ చేయవలెనని మఱికొందఱు చెప్పుచున్నారు. ఇది చతుర్థ పక్షము

14. అర్థము : అథ=మఱియు, బ్రహ్మణే చ=బ్రహ్మ యను ఋత్విజుని కొఱకును, అగ్నీధే చ=అగ్నీధుఁడను ఋత్విజునికొఱకును, దేయా ఇతి=ఈ గోవు ఈయఁదగినదని, ఆహుః=చెప్పుచున్నారు. ద్విభాగమ్=రెండుభాగములు, బ్రహ్మణే=బ్రహ్మ కొఱకు తృతీయమ్=మూఁడవ భాగము, అగ్నీధే=అగ్నీధునికొఱకు బ్రహ్మే=బ్రహ్మ, ఐన్ద్రః వై=ఇంద్ర సంబంధియే. అగ్నీత్=అగ్నీధుఁడు, వైష్ణవః=విష్ణు సంబంధి. తౌ=ఆ ఇంద్ర విష్ణువులు, యథా=ఏ విధముగా, అకల్పేతామ్=వ్యవస్థ నేర్పఱచికొనిరో, తథైవ= ఆ విధముగానే, కుర్యాత్=చేయవలయును, ఇతి=అని, ఆహుః=చెప్పుచున్నారు.

తాత్పర్యము : బ్రహ్మ యను ఋత్విజునకు రెండు భాగములు. అగ్నీధ్రుఁడను ఋత్విజునకు మూఁడవ భాగము. బ్రహ్మ ఇంద్ర సంబంధియే. అగ్నీధ్రుఁడు విష్ణు సంబంధి. పూర్వము ఆ యింద్రుఁడు విష్ణువు ఈ గోవు విషయమున నే విధముగ వ్యవస్థను ఏర్పఱచుకొనిరో, ఆ విధముగ బ్రహ్మకు అగ్నీధునకు భాగము నీయవలెనని మఱికొందఱు చెప్పుచున్నారు. ఇంద్ర విష్ణువులు ఏర్పఱచుకొనిన వ్యవస్థ 8 వ మంత్ర వ్యాఖ్యానమున వివరించఁబడినది. ఇది పంచమ పక్షము.

15. అర్థము : అథ=మఱియు, యా=ఏ గోవు, కల్యాణీ=బహుక్షీరాది గుణములు కలదియో, బహురూపా=విచిత్రవర్ణములు కలదియో, సా=ఆ గోవు, దేయా=ఈయఁదగినది, ఇతి=అని, ఆహుః=చెప్పుచున్నారు.

తాత్పర్యము : ఈ సహస్రతమియైన గోవును ఏ ఒకరికిని ఈయరాదు. ఈ గోవునకు ప్రతినిధిరూపమైన గోవు నీయవలెను. ఆ ప్రతినిధిరూప గోవు కల్యాణియు, బహురూపయునై యుండవలెనని మఱికొందఱు చెప్పుచున్నారు. ఇది షష్ఠ పక్షము.

16. అర్థము : యా=ఏ గోవు, ద్విరూపా=శుక్ల కృష్ణ వర్ణములతో కూడియుండుటచే ద్విరూపయో, ఉభయత ఏనీ=రెండు పార్శ్వములందు శుక్లకేశములు కలిగియుండుటచే ఉభయత ఏనియో, సా=ఆ గోవు, సహస్రస్య పరిగృహీత్యై=సహస్ర సంఖ్యా పూర్తికొఱకు, దేయా ఇతి=ఈయఁదగినదని, ఆహుః=చెప్పుచున్నారు.

తాత్పర్యము : సహస్రతమి గోవునకు ప్రతినిధి రూపముగ సహస్రసంఖ్యా పూర్తికై మఱియొక గోవు నీయవలెను. ఆ యీయఁదగిన గోవు ద్విరూపయు ఉభయత ఏనియునై యుండవలెనని మఱికొందఱు చెప్పుచున్నారు. ఇది సప్తమ పక్షము.

17. అర్థము : (అస్మిన్=ఈ త్రిరాత్ర యాగమునందు,) సహస్రం స్తోత్రీయాః=సహస్ర సంఖ్యాక ఋక్కులు, విద్యన్తే=ఉంటున్నవి. సహస్రం దక్షిణాః=సహస్ర సంఖ్యాక గోవులు దక్షిణలు. సువర్గః లోకః=స్వర్గలోకము, సహస్ర సంమితః=(సుఖాధిక్యముచే) భూలోక సహస్రముతో సమానము. తత్ వై=ఆ కారణమువలననే, ఏతత్=ఈ త్రిరాత్ర యాగము, సహస్రస్య అయనమ్=సహస్ర సంఖ్యాక ఫలప్రాపకము. తత్=ఆ కారణమువలన, సువర్గస్య లోకస్య=స్వర్గలోకముయొక్క, అభిజిత్యై=ప్రాప్తికొఱకు, (ఇదమ్=ఈ త్రిరాత్రాఖ్య యాగకర్మ, యోగ్యమ్=యోగ్యమైనది.)

తాత్పర్యము : ఈ త్రిరాత్ర యాగముయొక్క మూఁడు దినములందు మొత్తము సహస్ర స్తోత్రీయములైన ఋక్కులు కలవు. సహస్ర సంఖ్యాక గోవులు దక్షిణలు. స్వర్గలోకము సుఖాధిక్యముచే భూలోక సహస్రముతో సమానమైనది. అందువలన ఇది సహస్ర సంఖ్యాక ఫలముల నొసఁగునది. కావున స్వర్గలోక ప్రాప్తికొఱకు ఈ త్రిరాత్రయాగము యోగ్యమైనది. ఇచట సహస్ర దక్షిణోపేత త్రిరాత్రము ప్రశంసించఁబడినది.

పంచమానువాకము సమాప్తము.

అథ సప్తమకాణ్డే ప్రథమప్రపాఠకే షష్ఠోఽనువాకః

మూలము: [1]సోమో వై సహస్ర మవిన్ద త్తమిన్ద్రోఽన్వవిన్దత్తౌ యమో న్యాగచ్ఛ త్తావ బ్రవీదస్తు మేఽత్రాపీత్యస్తు హీ(3)ఇత్యబ్రూతాగ్ం స యమ ఏకస్యాం వీర్యం పర్యపశ్యదియం వా అస్య సహస్రస్య వీర్యం బిభర్తీతి తావబ్రవీదియం మమాస్త్వితి ద్యువయోరితి తావబ్రూతాగ్ం సర్వే వా ఏతదేతస్యాం వీర్యమ్ (౧)పరిప శ్యామో ఽగ్ంశమా హరామహా ఇతి తస్యామగ్ంశమాఽహరన్త [2]తామప్సు ప్రావేశయన్త్సోమాయో దేహీతి సా రోహిణీ పిఙ్గలైకహాయనీ రూపం కృత్వా త్రయస్త్రిగ్ంశతా చ త్రిభిశ్చ శతైః సహోదైత్తస్మాద్రోహిణ్యా పిఙ్గలయైకహాయన్యా సోమం క్రీణీయాద్య ఏవం విద్వాన్రోహిణ్యా పిఙ్గలయైకహాయన్యా సోమం క్రీణాతి త్రయస్త్రిగ్ంశతా చైవాస్య త్రిభిశ్చ (౨) శతైః సోమః క్రీతో భవతి సుక్రీతేన యజతే [3]తామప్సు ప్రావేశయ న్నిన్ద్రాయోదేహీతి సా రోహిణీ లక్ష్మణా పష్ఠౌహీ వార్త్రఘ్నీ రూపం కృత్వా త్రయస్త్రిగ్ంశతా చ త్రిభిశ్చ శతైః సహోదైత్తస్మా ద్రోహిణీం లక్ష్మణాం పష్ఠౌహీం వార్త్రఘ్నీం దద్యాద్య ఏవం విద్వాన్రోహిణీం లక్ష్మణాం పష్ఠౌహీం వార్త్రఘ్నీం దదాతి త్రయస్త్రిగ్ంశచ్చైవాస్య త్రీణి చ శతాని సా దత్తా(3) భవతి [4]తామప్సు ప్రావేశయ న్యమాయోదేహీతి సా జరతీ మూర్ఖా తజ్జఘన్యా రూపం కృత్వా త్రయస్త్రిగ్ంశతా చ త్రిభిశ్చ శతైః సహోదైత్తస్మా జ్జరతీం మూర్ఖాం తజ్జఘన్యామనుస్తరణీం కుర్వీత య ఏవం విద్వాఞ్జరతీం మూర్ఖాం తజ్జఘన్యామనుస్తరణీం కురుతే త్రయస్త్రిగ్ంశ చ్చైవాస్య త్రీణి చ శతాని సాఽముష్మిల్లోకే భవతి [5]వాగేవ సహస్రతమీ తస్మాత్(౪) వరో దేయః సా హి వరః సహస్రమస్య సా దత్తా భవతి

తస్మాద్వరో వప్రతిగృహ్యః సా హి వరః సహస్రమస్య ప్రతిగృహీతం భవతీయం వర ఇతి బ్రూయా దథాన్యాం బ్రూయాదియం మమేతి తథాఽస్య తత్సహస్ర మప్రతిగృహీతం భవత్యుభయతఏనీ స్యా [7]త్తదాహు రన్యతఏనీ స్యాత్సహస్రం పరస్తాదేతమితి [8]యైవ వరః (౫) కల్యాణీ రూపసమృద్ధా సా స్యాత్సా హి వరః సమృద్ధ్యై [9]తాముత్తరేణాఽఽగ్నీధ్రం పర్యాణీయాఽఽహవనీయస్యాన్తే ద్రోణకలశమవ ఘ్రాపయే [10]దాజిఘ్ర కలశం మహ్యురుధారా పయస్వత్యా త్వా విశన్త్విన్దవః సముద్రమివ సిన్ధవః సా మా సహస్ర ఆ భజ ప్రజయా పశుభిః సహ పునర్మాఽఽవిశతాద్రయిరితి [11]ప్రజయైవైనం పశుభీ రయ్యా సమ్ (౬) అర్ధయతి [12]ప్రజావా న్పశుమా న్రయిమా న్భవతి య ఏవం వేద [13]తయా సహాఽఽగ్నీధ్రం పరేత్య పురస్తా త్ప్రతీచ్యాం తిష్ఠన్త్యాం జుహుయా [14]దుభా జిగ్యథుర్న పరా జయేథే న పరా జిగ్యే కతరశ్చనైనోః ఇన్ద్రశ్చ విష్ణో యదపస్పృధేథాం త్రేధా సహస్రం వి తదైరయేథామితి [15]త్రేధా విభక్తం వై త్రిరాత్రే సహస్రగ్ం సాహస్రీ మేవైనాం కరోతి సహస్రస్యైవైనాం మాత్రామ్ (౭)కరోతి [16]రూపాణి జుహోతి రూపైరేవైనాగ్ం సమర్ధయతి [17]తస్యా ఉపోత్థాయ కర్ణమా జపే [18]దిడే రన్తేఽదితే సరస్వతి ప్రియే ప్రేయసి మహి విశ్రుత్యేతాని తే అఘ్నియే నామాని సుకృతం మా దేవేషు బ్రూతాదితి [19]దేవేభ్య ఏవైనమా వేదయత్యన్వేనం దేవా బుధ్యన్తే (౮)॥

[ఏ తద్దేతస్యాం వీర్యమస్య త్రిభిశ్చ దత్తా సహస్రతమీతస్మాద్దేవ వరః సం మాత్రామేకాన్నచత్వారింశచ్చ।]

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం సప్తమాష్టకే ప్రథమ ప్రపాఠకే షష్ఠోఽనువాకః॥౬॥

వేదార్థదీపిక

అవతారిక : పంచమానువాకమునందు త్రిరాత్ర యాగ మభిహితమైనది. ఆ త్రిరాత్ర యాగము నందలి సహస్రతమిని గూర్చి విపులముగ వివరించుటకై ఈ యనువాకమునందు ఒక ఆఖ్యాయిక చూపఁబడుచున్నది.

1. అర్థము : సోమః వై=సోముఁడైతే, సహస్రమ్=గోసహస్రమును, అవిన్దత్=పొందెను. తమ్ అను=ఆ సోము ననుసరించి, ఇన్ద్రః= ఇంద్రుఁడు, అవిన్దత్=ఆ గో సహస్రమునే పొందెను. తౌ=ఆ సోమేంద్రులను గూర్చి, యమః=యముఁడు, న్యాగచ్ఛత్=భాగమును కోరినవాఁడై వచ్చెను. (ఆగత్య చ=వచ్చియు,) మే అపి=నాకు కూడ, అత్ర=ఈ గోసహస్రమునందు, అస్తు=భాగము ఉండుఁగాక, ఇతి=అని, తౌ=ఆ సోమేంద్రులను గూర్చి, అబ్రవీత్=పలికెను. అస్తు హి(3) ఇతి=అట్లు అగుఁగాక యని, అబ్రూతామ్=సోమేంద్రులు పలికిరి. స యమః=ఆ యముఁడు, ఏకస్యామ్=ఒక గోవునందు, వీర్యమ్=సామర్థ్యమును, పరి అపశ్యత్=పరీక్షించి చూచెను. ఇయం వై=ఈ గోవే, అస్య సహస్రస్య=ఈ గో సహస్రముయొక్క, వీర్యమ్=సామర్థ్యమును, బిభర్తి ఇతి=ధరించుచున్నదని, ఇయమ్=ఈ గోవు, మమ అస్తు=నాకు ఉండుఁగాక, ఏతత్=ఈ గో సహస్రము, యువయోః ఇతి=మీయిద్దఱికని, తౌ=ఆ సోమేంద్రులను గూర్చి, అబ్రవీత్=పలికెను. తౌ=ఆ సోమేంద్రులు, అబ్రూతామ్=యమునితో పలికిరి. "సర్వే వై=అందఱమే, ఏతస్యామ్=ఈ గోవునందు, ఏతత్ వీర్యమ్=ఈ సామర్థ్యమును, పరిపశ్యామః=పరీక్షించి చూచుచున్నాము. అంశమ్=ఈ గోవునందలి ఒక్కొక్క అంశమును, ఆహరామహై ఇతి=తీసికొందుమని," తస్యామ్=ఆ గోవునందు, అంశమ్=ఒక్కొక్క అంశమును, ఆహరన్త=తీసికొనిరి.

తాత్పర్యము : పూర్వము ఒకప్పుడు సోముఁడు గో సహస్రమును పొందెను. ఇంద్రుఁడుకూడ ఆ సోము ననుసరించి ఆ గో సహస్రమునే పొందెను. ఆ సోమేంద్రులను గూర్చి యముఁడుకూడ భాగమును కోరినవాఁడై వచ్చి, గోసహస్రమునందు తనకు భాగము కావలెనని వారి నడిగెను. వారు అట్లే యనిరి. అనంతర మా యముఁడు ఆ గో సహస్రములోని ఒక ఉత్తమ గోవును పరీక్షించి ఈ గోవు ఈ గోసహస్రముయొక్క సామర్థ్యమును వహించుచున్నదని నిశ్చయించి ఈ గోవు తన కనియు, మిగిలిన గో సహస్రము సోమేంద్రుల కనియు పలికెను. మన మందఱము కలసియే ఈ ఉత్తమ గోవునందలి సామర్థ్యమును పరీక్షించి దీనియందలి ఒక్కొక్క యంశమును గ్రహించుదమని వారు పలుకఁగానే వారందఱు ఆ గోవునందలి ఒక్కొక్క అంశమును తీసికొనిరి.

2. అర్థము : సోమాయ=సోముని కొఱకు, ఉత్ ఏహి=లేచి రమ్ము, ఇతి=అని, తే=వారు, తామ్=ఆ గోవును, అప్సు=ఉదకములందు, ప్రావేశయన్=ప్రవేశపెట్టిరి. సా=ఆ గోవు, రోహిణీ=శరీరమునందు లోహిత వర్ణము కలదియు, పిఙ్గలా=పింగలవర్ణ నేత్రములు కలదియు, ఏకహాయనీ=ఒక సంవత్సరపు వయస్సు కలదియునై, రూపమ్=వారు కోరిన రూపమును, కృత్వా= చేసికొని, త్రయస్త్రింశతా చ త్రిభిః శతైః చ సహ=మూఁడు వందల ముప్పది మూఁడు గోవులతో కూడ, ఉదైత్=ఉదకమునుండి లేచివచ్చెను. తస్మాత్=ఆ కారణమువలన, రోహిణ్యా=లోహిత వర్ణము కలదియు, పిఙ్గలయా=పింగళ వర్ణ నేత్రములు కలదియు, ఏకహాయన్యా=ఒకసంవత్సరము వయస్సు కలదియునైన గోవుచే, సోమమ్=సోమమును, క్రీణీయాత్=కొనవలెను. యః=ఏ యజమానుఁడు, ఏవమ్=ఈ విధముగ, విద్వాన్=తెలిసికొనినవాఁడై, రోహిణ్యా పిఙ్గలయా ఏకహాయన్యా=లోహిత వర్ణాది గుణవిశిష్టమైన గోవుచే, సోమమ్=సోమమును (సోమలతను), క్రీణాతి=కొనునో, అస్య=ఈ యజమానుని (యాగ) నిమిత్తము, త్రయస్త్రింశతా చ త్రిభిః శతైః చ=మూఁడు వందల ముప్పది మూఁడు గోవులచేతను, సోమః=సోమము, క్రీతః=కొనఁబడినది, భవతి=అగుచున్నది. సుక్రీతేన=బాగుగ కొనఁబడిన సోమముచేత, యజతే=యాగము చేసినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము : ఆ సోమేంద్ర యమ దేవతలు కలసి "సోమునకు ఎటువంటి రూపము యోగ్యమో అటువంటి రూపమును గ్రహించి జలమునుండి లేచి రావలయునని" పలుకుచు ఆ ఉత్తమ గోవును జలమునందు ప్రవేశపెట్టిరి. పిమ్మట ఆ గోవు ఉదకములందు ప్రవేశించినదై, జలమునుండి ఉద్గమన సమయమున శరీరమున ఎఱ్ఱని వర్ణము, కన్నులందు పచ్చఁదనము, ఒకసంవత్సరము వయస్సును కలిగిన రూపమును ధరించి మూఁడు వందల ముప్పదిమూఁడు గోవులతోఁ గూడి లేచి వచ్చెను. సోముని నిమిత్తము రోహిణ్యాదికమును ధరించి వచ్చినది కనుక, యాగకర్త రోహిణ్యాది రూపవిశిష్టయైన గోవునిచ్చి యాగమునకై సోమమును కొనవలెను. అప్పుడా యజ్వ మూఁడు వందల ముప్పదిమూఁడు గోవుల నిచ్చి సోమమును కొనినవాఁ డగును. మఱియు బాగుగ కొనిన సోమముతోనే యాగము చేసినవాఁ డగును. ఇచట సోమునకు ప్రథమాంశమును గ్రహించిన విధము చూపఁబడినది.

3. అర్థము : ఇన్ద్రాయ ఉదేహి ఇతి తామ్ అప్సు ప్రావేశయన్. (అర్థము పూర్వోక్తము) సా=ఆ గోవు, రోహిణీ=లోహితవర్ణయు, లక్ష్మణా=శృంగ పుచ్ఛాద్యవయవ సౌష్ఠవ యోగ్య లక్షణములు కలదియు, పష్ఠౌహీ=నాలుగు సంవత్సరములు వయస్సు కలదియు, వార్త్రఘ్నీ=దర్శనమాత్రముచే మానస క్లేశమును పోఁగొట్టునదియునై, రూపం కృత్వా=ఇంద్రునకు యోగ్యమైన రూపమును ధరించి, త్రయస్త్రింశతా చ త్రిభిః శతైః చ సహ=మూఁడు వందల ముప్పదిమూఁడు గోవులతో కూడ, ఉదైత్=జలమునుండి పైకి వచ్చెను. తస్మాత్=ఆ కారణమువలన, రోహిణీం లక్ష్మణాం పష్ఠౌహీం వార్త్రఘ్నీం=రోహిణ్యాది లక్షణములు కల గోవును, దద్యాత్=దక్షిణగా నీయవలెను. యః=ఏ యజ్వ, ఏవం విద్వాన్=ఈ విధముగ తెలిసినవాఁడై, రోహిణీం లక్ష్మణాం పష్ఠౌహీం వార్త్రఘ్నీం దదాతి=రోహిణ్యాది లక్షణోపేత గోవును దక్షిణగా నొసఁగునో, అస్య=ఈ యజ్వయొక్క యాగమునందు, త్రయస్త్రింశత్ చ త్రీణి శతాని చ=మూఁడువందల ముప్పదిమూఁడు గోవులు, దత్తాని భవన్తి=ఈయఁబడిన వగును. సా=ఆ దక్షిణ, దత్తా=ఈయఁబడినది, భవతి=అగును.

తాత్పర్యము : ఇచ్చట వర్ణించఁబడిన గోవు ఇంద్రునకు ఇష్టమైనది కావున యజ్ఞమునందు ఇటువంటి గోవునే దక్షిణగా నీయ వలెను. మిగిలిన తాత్పర్యము సుస్పష్టము. ఇచట ఇంద్రునకు ఆ గోవుయొక్క అంశమును గ్రహించిన విధము చూపఁబడినది.

4. అర్థము : తే యమాయ ఉదేహి ఇతి తామ్ అప్సు ప్రావేశయన్. సా జరతీ మూర్ఖా తజ్జఘన్యా రూపం కృత్వా త్రయస్త్రింశతా చ త్రిభిః శతైః చ సహ ఉదైత్. తస్మాత్ జరతీం మూర్ఖాం తజ్జఘన్యామ్ అనుస్తరణీం కుర్వీత. యః ఏవం విద్వాన్, జరతీం మూర్ఖాం తజ్జఘన్యామ్ అనుస్తరణీం కురుతే; అస్య త్రయస్త్రింశత్ చ త్రీణి చ శతాని అముష్మిన్ లోకే సంపద్యన్తే. సా భవతి. ఇచట అన్వయక్రమము మాత్రము చూపఁబడినది. జరతీ=వృద్ధ. మూర్ఖా=రోషణశీల. తజ్జఘన్యా= అత్యంత కురూపయైనది. అనుస్తరణీ=చనిపోయిన పురుషు ననుసరించి గోవును చంపి ఆ మృతగోవు యొక్క అవయవములతో మృతపురుష శరీరమును కప్పుదురు. అట్టి గోవు అనుస్తరణి: జరాది గుణయుక్తనుగా గోవును చేయవలెను. ఆ విధముగ చేయుటచే ఇతనికి పరలోకమునందు మూఁడు వందల ముప్పదిమూఁడు గోవులు లభించును. ఆ గోవు పరలోకమునందు సంపన్న మగును. ఇచట క్రయ దానానుస్తరణి విధులు ప్రాసంగికములు. యమునకు ఆ గోవుయొక్క అంశమును హరించు విధము చూపఁబడినది. జరాది పదములకు మాత్రము అర్థము వ్రాయఁబడినది. మిగిలిన పదములు పూర్వోక్తములే.

తాత్పర్యము : తాత్పర్యము అర్థమునందే వివరించఁబడినది.

5. అర్థము : సహస్రతమీ=సోమాదులకొఱకు రూపత్రయమును స్వీకరించి జలమునుండి వెలువడిన సహస్రతమి యనెడి గోవు, వాగేవ=వాగ్దేవతయే. తస్మాత్=సహస్రతమి వాగ్దేవత యగుటవలన, వరః=శ్రేష్ఠమైన గో విశేషము, దేయః=(సహస్ర దక్షిణాక యాగమునందు వాగ్దేవతాత్వ సంపాదనమునకై దక్షిణగా) ఈయఁదగినది. హి=ఏ కారణమువలన, సా=ఆ దక్షిణగా నీయఁబడిన గోవు, వరః=శ్రేష్ఠమైన గో విశేషమో, (తత్=ఆ కారణమువలన,) అస్య=ఈ యజమానుని నిమిత్తము, సహస్రమ్=సహస్ర స్వరూపయైన, సా=ఆ సహస్రతమి గోవు, దత్తా భవతి=ఈయఁబడిన దగుచున్నది.

హి=ఏ కారణమువలన, వరః సా=ఆ శ్రేష్ఠమైన గోవిశేషము, సహస్రమ్=సహస్ర సదృశమో, తస్మాత్=ఆ కారణమువలన, వరః=శ్రేష్ఠమైన గోవిశేషము, న ప్రతిగృహ్యః=ప్రతిగ్రహించరానిది. (తత్ప్రతిగ్రహే సతి=ఆ గోవు ప్రతిగ్రహించఁబడినదగుచుండఁగా,) అస్య= ఇతనికి, ప్రతిగృహీతమ్=గోసహస్ర ప్రతిగ్రహ దోషము, భవతి=అగును. (ప్రతిగృహీతః చేత్=ప్రతిగ్రహించఁబడినచో,) వరః=శ్రేష్ఠమైన గోవిశేషము, ఇయమితి=ఈ సహస్ర తమియని, బ్రూయాత్=నిర్దేశించి పలుకవలెను. అథ= నిర్దేశించిన పిమ్మట, ఇయమ్=ఈ శ్రేష్ఠ గో వ్యతిరిక్తమైన గోవు, 'మమ' ఇతి=నాకు అని, అన్యామ్=ఇతర గోవు నుద్దేశించి, బ్రూయాత్=పలుకవలెను. తథా సతి=ఆ విధముగ కలుగుచుండఁగా, అస్య=ఈ ప్రతిగ్రహీతకు, తత్సహస్రమ్=ఆ గోసహస్రము, అప్రతిగృహీతమ్=ప్రతిగ్రహించఁబడనిది, భవతి=అగును.

తాత్పర్యము : సోమాదులకొఱకు రూపత్రయమును పొంది జలమునుండి పైకి వచ్చిన ఆ సహస్రతమి గోవు వాగ్దేవతయే. ఈ సహస్రతమి గోవు వాగ్దేవత కనుక, సహస్ర దక్షిణాక యాగమునందు వాగ్దేవతాత్వ సంపాదనమునకై శ్రేష్ఠమైన గోవిశేషమును దక్షిణగా నీయవలెను. అట్టి శ్రేష్ఠ గోవిశేషము నిచ్చినచో, గోసహస్రరూప ఆ సహస్రతమి దక్షిణగా ఇచ్చిన ట్లగును. శ్రేష్ఠగోవిశేషము సహస్ర గోసదృశము కావున దానిని దక్షిణగా నీయఁగా, ప్రతిగ్రహీతకు గో సహస్ర ప్రతిగ్రహ దోషము సంభవించును. కనుక గోసహస్ర సదృశ శ్రేష్ఠ గోవును ప్రతిగ్రహించరాదు. ప్రతిగ్రహించినచో ఈ విధముగ నిర్దేశించి ప్రతిగ్రహించవలెను. ఈ శ్రేష్ఠగోవు సహస్రతమి యని నిర్దేశించి పలుకవలెను. నిర్దేశానంతరము ఈ శ్రేష్ఠ గో వ్యతిరిక్త గోవు 'నాకు' అని అన్యగోవును గూర్చి పలుకవలెను. ఇట్లు చేసినచో ప్రతిగ్రహీతకు గోసహస్ర ప్రతిగ్రహదోషము కలుగదు. ఇచట సహస్రతమి ప్రకారాంతరముగ ప్రశంసించఁబడినది.

6. అర్థము : ఉభయత ఏనీ=దక్షిణగా నీయఁదగిన గోవు రెండు పార్శ్వములందు తెల్లని రేఖ కలదిగా, స్యాత్=ఉండవలెను.

తాత్పర్యము : త్రిరాత్ర యాగమునందు సహస్రతమికి రెండు వైపులను తెల్లని రేఖ ఉండవలెను. ఇచట దాతవ్యమైన గోవుయొక్క లక్షణము చెప్పఁబడినది.

7. అర్థము : అన్యత ఏనీ=అన్యతర పార్శ్వమునందు రేఖ కలదిగా, స్యాత్=ఉండవలెను. ఏతం పరస్తాత్=ఈ సహస్రతమి గోవుయొక్క పరభాగమునందు, సహస్రమ్ ఇతి=గోసహస్రము ఉంటున్నదని, తత్=ఆ సహస్రతమి విషయమై ఆహుః=అభిజ్ఞులు చెప్పిరి.

తాత్పర్యము : సహస్రతమియొక్క పరభాగమునందు గోసహస్రము ఉండుటవలన, ఒక పార్శ్వమునందు తెల్లనిరేఖ కలదిగా నుండవలెనని ఆ సహస్రతమి విషయమై అభిజ్ఞులు చెప్పిరి. ప్రకారాంతరమున గోలక్షణము ఇచట చెప్పఁబడినది.

8. అర్థము : యా=ఏ గోవు, కల్యాణీ=బహుక్షీరాది గుణవతియో, రూపసమృద్ధా=సమీచీన శృంగపుచ్ఛాద్యుపేతయో, సా ఏవ=అదియే, వరః స్యాత్=ఆ శ్రేష్ఠగోవు ఈయఁదగినది కావలెను. సా వరః=ఆ శ్రేష్ఠగోవిశేషము, సమృద్ధ్యై హి=సమృద్ధి కొఱకు అగును కదా!

తాత్పర్యము : బహుక్షీరములు కలదియు, సమీచీన శృంగపుచ్ఛాదులు కలదియునైన శ్రేష్ఠమైన గోవిశేషమే దక్షిణగా నీయఁదగినది. ఆ గోవును దానము చేయుటచేతనే సమృద్ధి కలుగును. ఇచట సహస్రతమి ప్రతినిధిగా పక్షాంతరము విధించఁబడినది.

9. అర్థము : ఆగ్నీధ్రమ్ ఉత్తరేణ=ఆగ్నీధ్రస్థానమునకు ఉత్తరభాగమున, తామ్=ఆ దాతవ్యమైన గోవును ప్రదక్షిణముగా తీసికొనివచ్చి, ఆహవనీయస్య అన్తే=ఆహవనీయ సమీపమునందు, ద్రోణకలశమ్= ద్రోణకలశమునందలి సోమమును, అవఘ్రాపయేత్=ఆఘ్రాణింపఁజేయవలెను.

తాత్పర్యము : ఆగ్నీధ్రునకు శరణమైనది ఆగ్నీధ్రము. అట్టి ఆగ్నీధ్రమునకు ఉత్తర భాగమున ఉన్నటువంటి ఆ గోవును ప్రదక్షిణముగా తీసికొనివచ్చి ఆహవనీయ సమీపమునందు ద్రోణకలశమునందలి సోమమును దానిచే ఆఘ్రాణింపఁజేయవలెను. ఇచట దాతవ్య గోవునకు ఆఘ్రాపణము విహితమైనది.

10. అర్థము : హే మహి! =మహినామకమైన ఓ గోవిశేషమా!, ఉరుధారా=దీర్ఘక్షీర ధారోపేతవు, పయస్వతీ=బహుక్షీరోపేతవునైన నీవు, కలశమ్=ద్రోణకలశ(సోమ)మును, ఆజిఘ్ర=అంతటను వాసన చూడుము. సిన్ధవః=నదులు, సముద్రమివ=సముద్రమువలె, త్వా=నిన్ను, ఇన్దవః=సోమబిందువులు, ఆవిశన్తు=అంతటను ప్రవేశించుఁగాక. సా=అటువంటి నీవు, మా=నన్ను, సహస్రే=గో సహస్రమునందు, ఆభజ=అంతటను పొందించుము. (తథా=ఆ విధముగ,) రయిః=ధనము, ప్రజయా=సంతానముతోను, పశుభిః సహ=పశువులతోను, పునః=మఱల, మా=నన్ను, ఆ విశతాత్=అంతటను ప్రవేశించుఁగాక ఇతి=అని, అవఘ్రాపయేత్=ఆఘ్రాణింపఁజేయవలెను.

తాత్పర్యము : (దాతవ్యమైన గోవునకు 'మహి' అను పేరు 18 వ మంత్రమునందు చెప్పఁబడును.) ఓ మహినామక గో విశేషమా! నీవు ద్రోణకలశమునందు సోమరసమును వాసనచూడుము. నీవు దీర్ఘక్షీరధారలు కలదానవు. క్షీరసమృద్ధి కలదానవు. అటువంటి నిన్ను నదులు సముద్రమున ప్రవేశించువిధముగ సోమరస బిందువులు ప్రవేశించుఁగాక. అటువంటి నీవు నన్ను గో సహస్రమునం దంతటను పొందించుము. (గోసహస్రమును నేను పొందుదును గాక యని భావము.) ఆ విధముగ ధనము ప్రజా పశువులతోఁ గూడ నన్ను పొందుఁగాక; అను ఈ మంత్రమును చెప్పుచు గోవుచే ద్రోణకలశస్థ సోమరసము నాఘ్రాణింపఁజేయవలెను. ఇది ఆఘ్రాపణ మంత్రము.

11. అర్థము : ప్రజయా=సంతానముచేతను, పశుభిః= పశువులచేతను, రయ్యా=ధనముచేతను, ఏనమ్=ఈ యజమానుని, సమర్ధయతి= సమృద్ధునిగా చేయును.

తాత్పర్యము : పూర్వోక్త విధముగ గోవుచే ద్రోణకలశస్థ సోమరసము నాఘ్రాణము చేయించుటవలన యజమానునకు ప్రజా పశు ధన సమృద్ధి కలుగును. ఇచట ఆఘ్రాపణ ఫలము చూపఁబడినది.

12. అర్థము : యః=ఏ యజమానుఁడు, ఏవమ్=ఈ విధముగ, వేద=తెలిసికొనునో, సః=అతఁడు, ప్రజావాన్=సంతాన వంతుఁడు, పశుమాన్=పశుమంతుఁడు, రయిమాన్=ధనవంతుఁడు, భవతి= అగుచున్నాఁడు.

తాత్పర్యము : ఈ పూర్వోక్త విధముగ తెలిసికొనిన పురుషుఁడు సంతానవంతుఁడు, పశుమంతుఁడు, ధనవంతుఁడు నగును. ఇచట వేదనము ప్రశంసింపఁబడినది.

13. అర్థము : తయా సహ=ఆహవనీయ సమీపమునందున్న యా గోవుతోఁ గూడ, ఆగ్నీధ్రం పరేత్య=ఆగ్నీధ్ర సమీపమునకు మఱల వచ్చి, పురస్తాత్=ఆగ్నీధ్ర పూర్వభాగమునందు, ప్రతీచ్యాం తిష్ఠన్త్యామ్=గోవు ప్రత్యఙ్ముఖముగ ఉండఁగా, జుహుయాత్=హోమము చేయవలెను.

తాత్పర్యము : ఆహవనీయాగ్నికి సమీపమున ఉన్నట్టి యా గోవుతోఁగూడ మఱల ఆగ్నీధ్ర సమీపమునకు వచ్చి ఆ యాగ్నీధ్ర పూర్వభాగమున గోవు ప్రత్యఙ్ముఖముగ ఉండఁగా హోమము చేయవలెను. ఇచట తదంగమైన ఒకానొక హోమము విహిత మైనది.

14. అర్థము : హే ఇన్ద్రా విష్ణో!=ఓ ఇంద్రా విష్ణువులారా!, యువామ్ ఉభౌ=మీరుభయులు, జిగ్యథుః=అంతటను జయించిరి. న పరాజయేథే=పరాజయమును పొందలేదు. ఏనోః (ఏనయోః)=ఈ ఉభయులలో, కతరశ్చన=ఒక్కఁడు కూడ, న పరాజిగ్యే=పరాజయమును పొందలేదు. హే విష్ణో! =ఓ విష్ణూ!, (త్వమ్=నీవు,) ఇన్ద్రశ్చ=ఇంద్రుఁడును, యత్=ఎప్పుడు, అపస్పృధేథామ్=పరస్పరము స్పర్ధ వహించిరో, తత్=అప్పుడు, సహస్రమ్=గో సహస్రమును, త్రేధా=మూఁడు విధములుగా, విభజ్య=విభజించి, ఐరయేథామ్=ఇంద్రునకు రెండు భాగములు విష్ణువునకు ఒక భాగము అను వ్యవస్థను పొందిరి; ఇతి=ఈ మంత్రము (ఋక్కు)చే, జుహుయాత్=పూర్వోక్త హోమము చేయవలెను.

తాత్పర్యము : ఓ ఇంద్రా విష్ణులారా! మీరుభయులు అంతటను జయము నొందితిరి. ఎచ్చటను పరాజయము నొందలేదు. మీయుభయులలో ఏ ఒక్కరును పరాజయమును పొందలేదు. ఓ విష్ణూ! నీవు, ఇంద్రుఁడును పరస్పరము స్పర్ధ వహించినప్పుడు గోసహస్రమును మూఁడు విధములుగా విభజించి ఇంద్రునకు రెండు భాగములు నీకు ఒక భాగము అను వ్యవస్థను ఏర్పఱచుకొంటిరి. ఈ ఋక్కును పఠించుచు పూర్వమంత్రోక్త హోమము చేయవలెను. ఇచట

హోమాంగమైన మంత్రము ఆమ్నాత మైనది. పంచమానువాకమునందలి 8 వ మంత్రవ్యాఖ్యానమున ఈ విషయము వివరించఁబడినది. ఈ ఋక్కే ఆ మంత్రముయొక్క అంతమునందు "ఏషాఽభ్యనూచ్యత ఉభా జిగ్యథురితి" అను దానిచే సూచిత మైనది. ఇచట హోమాంగమైన మంత్రము ఆమ్నాత మైనది.

15. అర్థము : త్రిరాత్రే=త్రిరాత్రాఖ్య యాగమునందు, సహస్రమ్=గోసహస్రము, త్రేధా=మూఁడు విధములుగా, విభక్తం వై=విభక్తమైనదియే, ఏనామేవ=ఏ సహస్రతమినే, సాహస్రీమ్=సహస్రముతో కూడినదానినిగా, కరోతి=చేసినవాఁ డగుచున్నాఁడు. ఏనామ్=ఈ సహస్రతమిని, సహస్రస్య=గోసహస్రముయొక్క మాత్రామేవ=పరిమితినే, కరోతి=చేసినవాఁడగుచున్నాఁడు.

తాత్పర్యము : త్రిరాత్ర యాగమునందు గో సహస్రము మూఁడుగా విభజింపఁ దగిన దనునది, ఈ సహస్రతమి గోవునే సహస్రవతిగా చేసినట్లగుచున్నది. కేవలము సహస్రోపేతయే కాదు. ఆ గో సహస్రమునకు ఎంత పరిమితి (శక్తి) కలదో, ఈ సహస్రతమిని తావన్మాత్రనుగా చేసిన ట్లగును. "త్రేధా సహస్రమ్" అను మంత్రభాగముయొక్క తాత్పర్య మిచట చూపఁబడినది.

16. అర్థము : రూపాణి=గోవుయొక్క రోహిణ్యాది రూపముల నుద్దేశించి, జుహోతి=హోమము చేయవలెను. తథా సతి=అట్లు కాఁగా, రూపైః ఏవ= రోహిణ్యాది రూపములచేతనే, ఏనామ్=ఈ గోవును, సమర్ధయతి=సమృద్ధనుగా చేసినవాఁడగుచున్నాఁడు.

తాత్పర్యము : పూర్వము గోవునకు రోహిణీ పింగళేత్యాది రూపములు చెప్పఁబడినవి. ఆ రోహిణ్యాది రూపముల నుద్దేశించి హోమము చేయవలెను. ఈ హోమమువలన యజ్వ గోవును సమృద్ధి కలదానినిగా చేసినవాఁడగును. ఇచట హోమాంతరము విహిత మైనది.

17. అర్థము : తస్యాః=ఆ గోవుయొక్క, కర్ణమ్ ఉప=కర్ణసమీపమున, ఉత్థాయ=లేచి, ఆజపేత్=వక్ష్యమాణ మంత్రమును అంతటను జపించవలెను.

తాత్పర్యము : యజమానుఁడు గోవుయొక్క కర్ణ (చెవి) సమీపమున లేచి యుండి వక్ష్యమాణ మంత్రమును అంతటను జపించవలెను.

18. అర్థము : ఇడే! రన్తే! అదితే! సరస్వతి! ప్రియే! ప్రేయసి! మహి! విశ్రుతి! అఘ్నియే!=ఇడేత్యాది నామములచే పిలువఁబడునట్టి ఓ గోవిశేషమా! ఏతాని= ఇవి, తే నామాని=నీయొక్క నామములు. మా=నన్ను, సుకృతమ్=పుణ్యము చేసినవానినిగా, దేవేషు=దేవతలయందు, బ్రూతాత్=చెప్పుము, ఇతి=అని, జపేత్= జపించవలెను.

తాత్పర్యము: ఓ అఘ్నియ నామక గోవిశేషమా! ఇడేత్యాదులు నీ నామములు. నీవు నన్ను పుణ్యకృత్తుగా దేవతలకు చెప్పుము. పూర్వమంత్రోక్త విధముగ ఈ మంత్రమును జపించవలెను. ఇచట జపించవలసిన మంత్రము చెప్పఁబడినది. కేనాపి న హన్యతే ఇతి అఘ్నియా=ఎవనిచేతను హింసించఁబడనిది. గోవు.

19. అర్థము: దేవేభ్యః ఏవ=దేవతలకొఱకే, ఏనమ్=ఈ యజమానుని, ఆ వేదయతి=తెలియపఱచును. దేవాః=దేవతలి, ఏనమ్=ఈ యజమానుని, అనుబుధ్యన్తే=పుణ్యకారినిగా తెలిసికొందురు.

తాత్పర్యము: ఈ మంత్ర జపముచేత ఈ గోవు ఈ యజమానుని పుణ్యకారినిగా దేవతలకు తెలియపఱచును. ఆ దేవతలు ఈ యజమానుని పుణ్యకారినిగా తెలిసికొందురు. ఇచట జపమంత్ర తాత్పర్యము చూపఁబడినది.

షష్ఠానువాకము సమాప్తము.

అథ సప్తమకాణ్డే ప్రథమప్రపాఠకే సప్తమోఽనువాకః

మూలము : [1]సహస్రతమ్యా వై యజమానః సువర్గం లోకమేతి సైనగ్ం సువర్గం లోకం గమయతి సా మా సువర్గం
లోకం గమయేత్యాహ సువర్గ మేవైనం లోకం గమయతి [2]సా మా జ్యోతిష్మన్తం లోకం గమయే
త్యాహ జ్యోతిష్మన్త మేవైనం లోకం గమయతి సా మా సర్వాన్పుణ్యాంల్లోకా న్గమయేత్యాహ సర్వానేవైనం
పుణ్యాల్లోకా న్గమయతి సా (౧)మా ప్రతిష్ఠాం గమయ ప్రజయా పశుభిః సహ పునర్మాఽఽవిశతా
ద్రయిరితి ప్రజయైవైనం పశుభీ ర్రయ్యాం ప్రతి ష్ఠాపయతి [3]ప్రజావా న్పశుమా న్రయిమా న్భవతి య ఏవం
వేద [4]తామగ్నీధే వా బ్రహ్మణే వా హోత్రే వోద్గాత్రే వాఽధ్వర్యవే వా దద్యాత్సహస్ర మస్య సా దత్తా
భవతి [5]సహస్రమస్య ప్రతిగృహీతం భవతి యస్తా మవిద్వాన్ (౨)ప్రతిగృహ్ణాతి తాం ప్రతిగృహ్ణీయా దేకాఽసి
న సహస్రమేకాం త్వా భూతాం ప్రతి గృహ్ణామి న సహస్రమేకా మా భూతాఽఽ విశ మా సహస్రమి
[6]త్యేకామేవైనాం భూతాం ప్రతి గృహ్ణాతి న సహస్రం య ఏవం వేద [7]స్యోనాఽసి సుషదా సుశేవా స్యోనా
మాఽఽవిశ సుషదా మాఽఽవిశ సుశేవా మాఽఽవిశ (3)ఇత్యాహ స్యోనైవైనగ్ం సుషదా సుశేవా
భూతాఽఽవిశతి నైనగ్ం హినస్తి [8]బ్రహ్మవాదినో వదన్తి సహస్రగ్ం సహస్రతమ్యన్వేతీ౩ సహస్రతమీగ్ం
సహస్రా౩మితి యత్ప్రాచీ ముత్సృజే త్సహస్రగ్ం సహస్రతమ్యన్వియా త్తత్సహస్రమప్రజ్ఞాత్రగ్ం సువర్గం లోకం
న ప్ర జానీయా త్ప్రతీచీ ముత్సృజతి తాగ్ం సహస్రమను పర్యావర్తతే సా ప్రజానతీ సువర్గం లోకమేతి
[9]యజమాన మభ్యుత్సృజతి క్షిప్రే సహస్రం ప్ర జాయత ఉత్తమా నీయతే ప్రథమా దేవాన్గచ్ఛతి(౪)॥

[లోకాన్గమయతి సాఽవిద్వాన్త్సశేవా మాఽఽవిశ యజమానం ద్వాదశ చ]

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం సప్తమాష్టకే ప్రథమప్రపాఠకే సప్తమోఽనువాకః॥౭॥

వేదార్థదీపిక

అవతారిక : షష్ఠానువాకమునందు సహస్రతమి గోవును ప్రశంసించి శ్రుతి తద్గవాంగభూత హోమాదికమును విధించినది. ఈ సప్తమానువాకమునందు సహస్రతమీదానమును విధించుచున్నది. తద్గోదాన సమయమున ఆ గోవు ననుమంత్రించుటకు నాలుగు అనుమంత్రణ మంత్రములను ఈ సప్తమానువాకమున ఉత్పాదింపఁజేసి ఆ మంత్రములను వ్యాఖ్యానింప నిచ్చచే శ్రుతి ఆ మంత్రములలో ప్రథమ మంత్రముయొక్క తాత్పర్యము నిచటఁ జూపుచున్నది.

1. అర్థము : సహస్రతమ్యా వై=సహస్రతమి గోవుచేతనే, యజమానః=యజమానుఁడు, సువర్గం లోకమ్=స్వర్గలోకమును, ఏతి=పొందుచున్నాఁడు. సా=ఆ సహస్రతమి, ఏనమ్=ఈ యజమానుని, సువర్గం లోకమ్=స్వర్గలోకమును, గమయతి=పొందించుచున్నది. (తత్=ఆ కారణమువలన,) "సా మా సువర్గం లోకం గమయ" ఇతి ఆహ="ఓ సహస్రతమి! అటువంటి నీవు ఈ యజమానుని స్వర్గమును పొందించుము" అను మంత్రమును పఠించవలెను. [తేన=ఆ మంత్రపాఠముచే, సా=ఆ సహస్రతమి,] ఏనమ్=ఈ యజమానుని, సువర్గం లోకమ్=స్వర్గలోకమును, గమయత్యేవ=నిశ్చయముగ పొందించును.

తాత్పర్యము : యజ్వ సహస్రతమి గోవుచేతనే స్వర్గమును పొందును. ఆ సహస్రతమి యజమానుని స్వర్గలోకమును పొందించును. కావున యజమానుఁడు "సా మా సువర్గం లోకం గమయ" అనుమంత్రమును పఠించుచు సహస్రతమిని అను మంత్రించవలెను. ఆ మంత్రమును పఠించుటచే సహస్రతమి ఈ యజమానునకు తప్పక స్వర్గమును కలిగించును. ఇచట ప్రథమానుమంత్రణ మంత్రముయొక్క తాత్పర్యము ప్రదర్శించఁబడినది.

2. అర్థము : (i) "సా మా జ్యోతిష్మన్తం లోకం గమయ" ఇతి ఆహ="ఓ సహస్రతమి! అటువంటి నీవు నన్ను (యజమానుని) ఆదిత్య లోకమును పొందించుము" అను మంత్రమును (యజ్వ) పఠించవలెను. (సా=ఆ సహస్రతమి,) ఏనమ్=ఈ యజమానుని, జ్యోతిష్మన్తం లోకమ్=ఆదిత్య లోకమును, గమయత్యేవ=తప్పక పొందించును.(ii) "సా మా సర్వాన్ పుణ్యాల్లోకాన్ గమయ" ఇతి ఆహ= "ఓ సహస్రతమి! ఈ యజమానుని, పుణ్యములైన ఇంద్రలోకాదుల నన్నింటిని పొందించుము" అను అనుమంత్రణ మంత్రమును పఠించవలెను. [తేన=ఆ మంత్రపాఠముచే, సా=ఆ సహస్రతమి], ఏనమ్=ఈ యజమానుని, సర్వాన్ పుణ్యాన్ లోకాన్=ఇంద్రలోకాదులైన సర్వపుణ్యలోకములను, గమయత్యేవ=తప్పక పొందించును.(iii) "సా మా ప్రతిష్ఠాం గమయ ప్రజయా పశుభిః సహ పునర్మాఽఽవిశతాద్రయిః" ఇతి= "ఓ సహస్రతమి! అటువంటి నీవు నాకు స్థిరనివాసమును కల్పించుము. ఇంకను సంతానముతోను పశువులతోను కూడ ధనము నన్ను ప్రవేశించుఁగాక" అను అనుమంత్రణమంత్రమును పఠించవలెను. (తేన=ఆ పఠనముచేత, సా=ఆ సహస్ర తమి), ఏనమ్=ఈ యజమానుని, ప్రజయా=సంతానముతోడను, పశుభిః=పశువులతోడను, రయ్యామ్=ధనమునందు, ప్రతిష్ఠాపయతి=ప్రతిష్ఠింపఁజేయును.

తాత్పర్యము : ఇచట మూఁడు అనుమంత్రణ మంత్రములు, ఆ మంత్రముల తాత్పర్యము ప్రదర్శింపఁబడినవి. జ్యోతిష్మల్లోక మనఁగా ఆదిత్యలోకము. పుణ్యలోకము లనఁగా ఇంద్రలోకాదులు. ప్రతిష్ఠ యనఁగా స్థిరావస్థానము. తాత్పర్యము అర్థమునందే స్పష్టీకరించఁబడినది.

3. అర్థము : యః=ఏ పురుషుఁడు, ఏవమ్=ఈ విధముగ, వేద=తెలిసికొనెనో, సః=అతఁడు, ప్రజావాన్=సంతానవంతుఁడు, పశుమాన్=పశుమంతుఁడు, రయిమాన్=ధనవంతుఁడు, భవతి= అగును.

తాత్పర్యము : స్పష్టము.

4. అర్థము : తామ్=ఆ సహస్రతమి గోవును, అగ్నీధే వా=అగ్నీధ్రుఁడను ఋత్విజుని కొఱకుఁగాని, బ్రహ్మణే వా=బ్రహ్మ యను ఋత్విజుని కొఱకుఁగాని, హోత్రే వా=హోత యను ఋత్విజుని కొఱకుఁగాని, ఉద్గాత్రే వా=ఉద్గాత యను ఋత్విజునికొఱకుఁగాని, అధ్వర్యవే వా=అధ్వర్యుఁడను ఋత్విజుని కొఱకుఁగాని, దద్యాత్=ఈయవలెను. తేన=ఆ సహస్రతమి దానముచేత, అస్య=ఈ యజ్వ నిమిత్తము, సహస్రమ్=గో సహస్ర రూపమైన, సా=ఆ సహస్రతమి, దత్తా=ఈయఁబడినది, భవతి=అగును.

తాత్పర్యము : అగ్నీధాదులు యజ్ఞమునందు యజమానునకు సహకారులుగా నుండునట్టి ఋత్విజులు. వీరిలో ఎవ్వరికైనను సహస్రతమిని ఈయవలెను. సహస్రతమిని దానముచేయుటచేత యజమానుని నిమిత్తము గో సహస్రమును దానము చేసినట్లగును. ఇచట సహస్రతమి దానము విధించఁబడినది.

5. అర్థము : యః=ఏ ఋత్విజుఁడు, తామ్=ఆ సహస్రతమి గోవును, అవిద్వాన్=ప్రతిగ్రహ మంత్రమును తెలియనివాఁడై, ప్రతిగృహ్ణాతి=ప్రతిగ్రహించునో, అస్య=ఈ ప్రతిగ్రహీతకు, సహస్రం ప్రతిగృహీతం భవతి=గో సహస్ర ప్రతిగ్రహ దోషము సంభవించును. "ఏకా=సహస్రతమివైన నీవు ఒక్కతెవే, అసి=గోవువు అగుచున్నావు. సహస్రమ్=గో సహస్రము, న=గోవు కాదు. అతః=ఈ కారణము వలన, భూతాం త్వా=ఇటువంటిదానవైన నిన్ను, ప్రతి గృహ్ణామి=ప్రతిగ్రహించుచున్నాను. సహస్రమ్=గో సహస్రమును, న=ప్రతిగ్రహించుట లేదు. (త్వమపి=నీవు కూడ), ఏకా భూతా=ఒక్కదానవే అయినదానవై, మా=నన్ను, ఆవిశ=ప్రవేశించుము. సహస్రమ్=సహస్రమై, మా విశ=ప్రవేశించవద్దు." ఇతి=ఈ మంత్రముచేత, తామ్=ఆ సహస్రతమిని, ప్రతిగృహ్ణీయాత్=ప్రతిగ్రహించవలెను.

తాత్పర్యము : సహస్రతమీ దానమును స్వీకరించునట్టి ఋత్విజుఁడు ప్రతిగ్రహ మంత్రమును తెలియనివాఁడై సహస్రతమిని ప్రతిగ్రహించినచో అతనికి గోసహస్ర ప్రతిగ్రహ దోషము సంభవించును. కనుక అతఁడు "ఏకాఽసి న సహస్రమేకాం -------------మా సహస్రమ్" అను ప్రతిగ్రహ మంత్రమును పఠించుచు సహస్రతమిని ప్రతిగ్రహించవలెను. "సహస్రతమివైన నీవు ఒక్కతెవే గోవువు. సహస్రము గోవు కాదు. కావున ఇటువంటి ఒక్కతెవే యైన నిన్ను ప్రతిగ్రహించుచున్నాను. సహస్రమును ప్రతిగ్రహించుట లేదు. నీవు ఒక్కతెవుగానే నన్ను ప్రవేశించుము. సహస్రమై ప్రవేశించవద్దు." ఇది ప్రతిగ్రహ మంత్ర తాత్పర్యము. ఇచట ప్రతిగ్రహ దోష నివారణమునకై ఆ ప్రతిగ్రహ మంత్రము విధించఁబడినది.

6. అర్థము: యః=ఏ ప్రతిగ్రహీత, ఏవమ్=ఈ విధముగ, వేద=ప్రతిగ్రహ మంత్రమును తెలిసికొనెనో, సః=అతఁడు, ఏకామేవ భూతామ్ ఏనామ్=ఒక్కతెగానే అయిన ఈ సహస్రతమిని, ప్రతిగృహ్ణాతి=ప్రతిగ్రహించినవాఁడగును.

తాత్పర్యము : పూర్వోక్త విధముగ ప్రతిగ్రహ మంత్రమును తెలిసికొనిన యతఁడు ఏకాకినిగానేయున్న సహస్రతమిని ప్రతిగ్రహించినవాఁడగును. ఇచట మంత్రవేదనము ప్రశంసించఁబడినది.

7. అర్థము : (హే సహస్రతమి!=ఓ సహస్రతమీ!, త్వమ్=నీవు) "స్యోనా=సుఖప్రదవు, సుషదా=దోహనాది సమయమునందు, సుఖముగా పొందుటకు శక్యమైన దానవు, సుశేవా=సుఖముగ సేవించుటకు శక్యమైనదానవును, అసి=అగుచున్నావు. (అతః=ఈ కారణమువలన,) స్యోనా= సుఖప్రదవై, మా=నన్ను, ఆవిశ=ప్రవేశించుము. సుషదా=సుఖముగ పొందుటకు శక్యమై, మా, ఆవిశ. సుశేవా=కండూయనాదికముచే సుఖముగ సేవించుటకు శక్యమై, మా, ఆవిశ." ఇతి ఆహ=అను మంత్రమును పఠించవలెను. తదా=అప్పుడు, సా=ఆ సహస్రతమి, ఏనమ్=ఈ ప్రతిగ్రహీతను, స్యోనైవ, సుషదైవ, సుశేవైవ, భూతా=సుఖప్రదయే, సుఖప్రాప్యయే, సుశేవ్యయే అయి, ఆవిశతి=ప్రవేశించును. ఏనమ్=ఈ ప్రతిగ్రహీతను, న హినస్తి=హింసించదు.

తాత్పర్యము : ప్రతిగ్రహీత సహస్రతమీదానమును స్వీకరించిన పిమ్మట "స్యోనాఽసి సుషదా సుశేవా ------మాఽఽవిశ" అను మంత్రమును జపించవలెను. "ఓ సహస్రతమీ! నీవు సుఖము నొసఁగుదానవు, దోహనాది సమయమున సుఖముగ

తనదగ్గఱకు రానిచ్చు దానవు, కండూయనాదికముచే సేవించఁదగిన దానవు నగుచున్నావు. నీవు అట్టి దానవై నన్ను ప్రవేశించుము" అని ఆ మంత్రముయొక్క తాత్పర్యము. ఈ మంత్రమును జపించుటచే సహస్రతమి స్యోనాది గుణములు కలదియే అయి ఈ ప్రతిగ్రహీతను ప్రవేశించును. ఇతనిని హింసించదు. దోహనము=పాలు పితుకుట. కండూయనాదికము=దురద పోవుటకై గోకుట మొదలగునవి. ఇచట ప్రతిగ్రహానంతరము ప్రతిగ్రహీత జపించవలసిన మంత్రమును ప్రతిపాదించి శ్రుతి దాని తాత్పర్యమును తెలియఁజేసినది.

8. అర్థము: సహస్రమ్=గో సహస్రమును, సహస్రతమీ=సహస్రతమి, అన్వేతి3=అనుసరించి పోవునా?, సహస్రతమీమ్=సహస్రతమిని, సహస్ర3మ్=గో సహస్రము అనుసరించి పోవునా?, ఇతి=అని, బ్రహ్మవాదినః=వేదార్థవిదులు, వదన్తి=పలుకుచున్నారు. ప్రాచీమ్=సహస్రతమిని ప్రాఙ్ముఖము కలదానినిగా, ఉత్సృజేత్ యత్=విడిచినచో, సహస్రమ్=గో సహస్రమును, సహస్రతమీ=సహస్రతమి, అన్వియాత్=అనుసరించిపోవును. తత్=అప్పుడు, అప్రజ్ఞాతమ్=ప్రజ్ఞాన రహితమైన, సహస్రమ్=గోసహస్రము, సువర్గం లోకమ్=స్వర్గలోకమును, న ప్ర జానీయాత్=తెలిసికొనలేదు. ప్రతీచీమ్ ఉత్సృజతి=ప్రత్యఙ్ముఖము కలదానినిగా విడువవలెను. తామ్=ఆ సహస్రతమిని, సహస్రమ్=గో సహస్రము, అనుపర్యావర్తతే=అనుసరించి పోవును. ప్రజానతీ సా=మార్గాభిజ్ఞ యగుచు ఆ సహస్రతమి, సువర్గం లోకమ్=స్వర్గలోకమును, ఏతి=పొందును.

తాత్పర్యము : సహస్రతమి గో సహస్రము ననుసరించిపోవునా? గో సహస్రము సహస్రతమి ననుసరించిపోవునా? అని వేదార్థవిదులు ప్రశ్నించుచున్నారు. సహస్రతమిని తూర్పుముఖము కలదానినిగా విడిచినచో, పురోభాగమున సహస్రము పోవుచుండఁగా వెనుక సహస్రతమి పోవలసియుండును. పురోభాగమున పోవుచున్న సహస్రము ప్రజ్ఞాన రహితము కావున స్వర్గమును తెలిసికొన లేకపోవును. కనుక ఆ దోషము లేకుండుటకై సహస్రతమిని ప్రత్యఙ్ముఖము కలదానినిగా విడువవలెను. అప్పుడు పురోభాగమున పోవుచున్న సహస్రతమిని గో సహస్రము అనుసరించి పోవును. ఆ సహస్రతమి మార్గాభిజ్ఞ యగుచు స్వర్గమును పొందును. ఇచట అన్వయ వ్యతిరేకములచే సహస్రతమికి ప్రత్యఙ్ముఖముగ ఉత్సర్జనము విధించఁబడినది.

9. అర్థము : యజమానమ్ అభి=యజమాన గృహాభిముఖముగ, ఉత్సృజతి=విడువవలెను. తథా సతి=అట్లు కాఁగా, క్షిప్రే=స్వల్ప కాలమునందు, సహస్రమ్=గో సహస్రము, ప్రజాయతే=ఉత్పన్నమగును. ఉత్తమా నీయతే=ఈ సహస్రతమి దక్షిణా నయన కాలమునందు చరమ యగుచు పొందించఁబడును. ప్రథమా=స్వర్గప్రాప్తికాలమునందు ప్రథమ యగుచు, దేవాన్ గచ్ఛతి= యజమానునితో కూడ స్వర్గమును పొందును.

తాత్పర్యము : "తాం శతమానేన హిరణ్యేన నిష్క్రీయ యజమానస్య గోష్ఠే విసృజతి" "=ఆ సహస్రతమిని నూఱు బంగారు నాణెములను ప్రతిగ్రహీత కిచ్చి కొని, దానిని యజమానుని గోశాలయందు విడువవలెనని" కల్పసూత్రము చెప్పినవిధము ఇచట విధించఁబడినది. ఋత్విక్కులనుండి కొనఁబడిన సహస్రతమిని యజమాన గృహమున కభిముఖముగ విడువవలెను. అట్లు చేయుటవలన యజమాన గృహమునందు స్వల్పకాలముననే గో సహస్రము కలుగును. ఈ సహస్రతమి దక్షిణగా తీసికొని రాఁబడినప్పుడు చరమ యగుచు తీసికొనిరాఁబడును. స్వర్గప్రాప్తి కాలమునందు ప్రథమ యగుచు ఈ సహస్రతమి యజమానునితో కూడ దేవతలను పొందును.

సప్తమానువాకము సమాప్తము

అథ సప్తమకాణ్డే ప్రథమప్రపాఠకే ఽష్టమోఽనువాకః

మూలము: [1]అత్రిరదదాదౌర్వాయ ప్రజాం పుత్రకామాయ స రిరిచానోఽమన్యత నిర్వీర్యః శిథిలో యాతయామా స ఏతం చతూరాత్ర మపశ్య త్తమాఽహ రత్తేనాయజత తతో వై తస్య చత్వారో వీరా ఆఽజాయన్త సుహోతా సూద్గాతా స్వధ్వర్యుః సుసభేయో య ఏవం విద్వాగ్ంశ్చతూరాత్రేణ యజత ఆఽస్య చత్వారో వీరా జాయన్తే సుహోతా సూద్గాతా స్వధ్వర్యుః సుసభేయో [2]యే చతుర్విగ్ంశాః పవమానా బ్రహ్మవర్చసం తత్ (౧)[3]య ఉద్యన్తః స్తోమాః శ్రీః సా [4]ఽత్రిగ్ం శ్రద్ధాదేవం యజమానం చత్వారి వీర్యాణి నోపానమన్తేజ ఇన్ద్రియం బ్రహ్మవర్చస మన్నాద్యగ్ం స ఏతాగ్ం శ్చతుర శ్చతుష్టోమా న్త్సోమా నపశ్య త్తానాఽహర త్తైరయజత తేజ ఏవ ప్రథమేనావారున్ధేన్ద్రియం ద్వితీయేన బ్రహ్మవర్చసం తృతీయేనాన్నాద్యం చతుర్థేన [5]య ఏవం విద్వాగ్ంశ్చతురశ్చతుష్టోమా న్త్సోమానాహరతి తైర్యజతే తేజ ఏవ ప్రథమేనావ రున్ధ ఇన్ద్రియం ద్వితీయేన బ్రహ్మవర్చసం తృతీయేనాన్నాద్యం చతుర్థేన యామేవాత్రి రృద్ధిమార్ధ్నోత్తామేవ యజమాన ఋధ్నోతి (౨)॥

[తత్తేజ ఏవాష్టాదశ చ]

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం సప్తమాష్టకే ప్రథమప్రపాఠకే ఽష్టమోఽనువాకః(౮)॥

వేదార్థదీపిక

అవతారిక: సప్తమానువాకమునందు సహస్రతమీ దానము చెప్పఁబడినది. దానిలో పంచమ షష్ఠ సప్తమానువాకములందు గర్గ త్రిరాత్ర యాగము సమాప్తి చేయఁబడినది. ఇఁక అష్టమ నవమానువాకములందు రెండు చతూరాత్ర యాగములు చెప్పఁబడు చున్నవి. అందు అత్రిమహర్షియొక్క చతూరాత్ర యాగము ఈ యష్టమానువాకమునందు విధించఁబడుచున్నది.

1. అర్థము: అత్రిః=అత్రిమహర్షి, పుత్రకామాయ=పుత్రేచ్ఛ కలవాఁడగు, ఔర్వాయ=ఉర్వుని కుమారుఁడైన ఔర్వుని కొఱకు, ప్రజామ్=ప్రజను, అదదాత్=ఇచ్చెను. (తతః=పిమ్మట), సః=ఆ అత్రి, రిరిచానః=ప్రజారాహిత్యముచే శూన్యుఁడగుచు, "అహమ్=నేను, నిర్వీర్యః=ప్రజోత్పాదన సామర్థ్య రహితుఁడను, శిథిలః=కార్యములందు అసమర్థుఁడను, యాతయామా=గతసారుఁడను," ఇతి=అని, అమన్యత=తలఁచెను. సః=అతఁడు, ఏతం చతూరాత్రమ్=ఈ చతూరాత్ర యాగమును, అపశ్యత్=ప్రజోత్పాదన సాధనముగా చూచెను (తెలిసికొనెను). తమ్=ఆ చతూరాత్ర యాగ సామగ్రిని, ఆహరత్=తెచ్చెను. తేన=ఆ యాగసామగ్రితో, అయజత=యాగము చేసెను. తతః వై=ఆ యాగమువలననే, తస్య=ఆ అత్రికి, సుహోతా సూద్గాతా స్వధ్వర్యుః సుసభేయః ఇతి=సుహోత, సూద్గాత, స్వధ్వర్యుఁడు, సుసభేయుఁడు అనెడి, చత్వారః వీరాః=నలుగురు యజ్ఞప్రయోగ కుశలురు, ఆ అజాయన్త=పుట్టిరి. యః=ఏ పురుషుఁడు, ఏవమ్=ఈ విధముగ విద్వాన్=తెలిసికొనినవాఁడై, చతూరాత్రేణ యజతే=చతూరాత్ర యాగమును చేయునో, అస్య=ఇతనికి సుహోతా సూద్గాతా స్వధ్వర్యుః సుసభేయః ఇతి వీరాః=సుహోత, సూద్గాత, స్వధ్వర్యుఁడు, సుసభేయుఁడు అను యాగప్రయోగ కుశలురు, ఆ జాయన్తే=పుట్టుదురు.

తాత్పర్యము: ఉర్వుని పుత్రుఁడు ఔర్వుఁడు. అతఁడు పుత్రకాముఁడై అత్రిమహర్షిని యాచింపఁగా, అత్రి అతనికి తనసంతానము నొసఁగెను. పిమ్మట అతఁడు తనకు సంతానము లేకుండుటచే శూన్యుఁడగుచు 'నేను నిర్వీర్యుఁడను, ప్రజోత్పాదన సామర్థ్యము లేనివాఁడను, కార్యములం దసమర్థుఁడను, గతసారుఁడను' అని మనస్సునందు విచారించి చతూరాత్ర యాగమును ప్రజోత్పాదన సాధనమునుగా నిశ్చయించి తత్సామగ్రిని సంపాదించి, దానితో చతూరాత్ర యాగము చేసెను. తద్యాగానుష్ఠానమువలన అతనికి సుహోత్రాద్యులు నలుగురు యాగప్రయోగ కుశలురైన కుమారులు పుట్టిరి. కనుక ఈ విధముగ తెలిసికొని చతూరాత్ర యాగము చేసినవానికి సుహోత్రాద్యులు నలుగురు యజ్ఞప్రయోగ కుశలురైన కుమారులు పుట్టుదురు. సుహోతా=హౌత్రమునందు కుశలుఁడు. సూద్గాతా=ఔద్గాత్రమునందు నేర్పరి. స్వధ్వర్యుః=ఆధ్వర్యవమునందు కుశలుఁడు. సుసభేయః=యజ్ఞప్రయోగోపదేశమునందు సమర్థుఁడు. చతూరాత్రము=నాలుగు దినములందు చేయఁదగిన యాగము. ఈ చతూరాత్రమును అత్రిమహర్షి కనుఁగొనెను, కనుక ఇది ఆత్రేయ చతూరాత్రమని వ్యవహరించఁబడుచున్నది.

2. అర్థము : యే=ఏవి, చతుర్వింశాః=ఇరువదినాలుగు ఋక్కులు (స్తోత్రీయములు) ఆవృత్తములగుటచే ఏర్పడిన, పవమానాః=పవమాన స్తోమములో [తే=అవి, కర్తవ్యాః=చేయఁదగినవి], తత్=ఆ పవమాన స్తోమము సర్వము, బ్రహ్మవర్చసమ్=బ్రహ్మవర్చస స్వరూపము, భవతి=అగుచున్నది.

తాత్పర్యము: ఏ స్తోమమునందు స్తోత్రీయములైన ఋక్కులు చతుర్వింశతి సంఖ్యచే (ఇరువది నాలుగు మారులు) ఆవృత్తి చేయఁబడునో, ఆ స్తోమము పవమాన స్తోమమని యర్థము. అవి బహిష్పవమానము, మాధ్యందిన పవమానము, ఆర్భవ పవమానము అని మూఁడు పవమాన స్తోమములుగా నున్నవి. ఈ చతూరాత్ర యాగమునందు ఆ మూఁడు పవమాన స్తోమములను చేయవలెను. చతుర్వింశతి సంఖ్య గాయత్రీ జపాదికముచే బ్రహ్మవర్చస హేతువగుటచే, చతుర్వింశ పర్యాయములు స్తోత్రీయ ఋక్కులు ఆవృత్తి చేయఁబడుటచే ఏర్పడినది కనుక ఈ పవమాన స్తోమము సర్వము బ్రహ్మవర్చస స్వరూప మగును. ఇచట స్తోమవిశేషము విధించఁబడినది.

3. అర్థము: యే=ఏ, ఉద్యన్తః స్తోమాః=ఉత్తరోత్తరోత్కర్షమును పొందుచున్న స్తోమములు, (సన్తి=కలవో), సా=అది, శ్రీః=శ్రీ స్వరూపము.

తాత్పర్యము : ఉత్తరోత్తరము ఉత్కర్షము నొందుచున్న స్తోమములు ఉద్యత్స్తోమము లనఁబడును. అవి శ్రీ హేతువు లగుటచే శ్రీ స్వరూపము లగును. స్తోమముల అభివృద్ధి ప్రకారము:- త్రివృత్ పంచదశ సప్తదశ ఏకవింశ త్రిణవ త్రయస్త్రింశములు అను స్తోమములు ఆఱు కలవు. ఈ యాగము చతూరాత్రము. అనఁగా నాలుగు దినములందు అనుష్ఠించఁదగినది.

(i) ప్రథమ దినమున ప్రాతఃసవనము త్రివృత్స్తోమ యుక్తము. మాధ్యందిన సవనము పంచదశ స్తోమ యుక్తము. తృతీయ సవనము సప్తదశ స్తోమ యుక్తము. (ii) ద్వితీయ దినమున త్రివృత్స్తోమమును పరిత్యజించి పంచదశ సప్తదశ ఏకవింశ స్తోమములచే సవనత్రయమును నిష్పన్నము చేయవలెను. (iii) తృతీయ దినమున సప్తదశ ఏకవింశ త్రిణవ స్తోమములచే సవన త్రయమును నిష్పన్నము చేయవలెను. (iv) చతుర్థ దినమున ఏకవింశ త్రిణవ త్రయస్త్రింశ స్తోమములచే సవన త్రయమును నిష్పన్నము చేయవలెను. ఈ విధముగ ఈ చతూరాత్ర యాగమునందు సవనత్రయమునందు పవమాన వ్యతిరిక్త స్తోత్రములయందు ఉత్తరోత్తర స్తోమ వృద్ధిని చేయవలెను. ఇచట ఉత్తరోత్తర స్తోమ వృద్ధి విధించఁబడినది.

4. అర్థము: శ్రద్ధాదేవమ్=శ్రద్ధ దేవతగాఁగల, అత్రిం యజమానమ్=అత్రియను యజమానుని, తేజః=శరీరకాంతి, ఇన్ద్రియమ్=చక్షు రాది సామర్థ్యము, బ్రహ్మవర్చసమ్=శ్రుతాధ్యయన సంపత్తి, అన్నాద్యమ్=స్వాద్వన్న సంపత్తి అను, చత్వారి వీర్యాణి=నాలుగు సామర్థ్యములు, నోపానమన్=పొందలేదు. సః=ఆ అత్రి మహర్షి, ఏతాన్ చతురః చతుష్టో మాన్ సోమాన్=చతుష్టోమములు నాలుగు సోమయాగములను నాలుగు దినములందును అనుష్ఠేయములనుగా, అపశ్యత్=కనుఁగొనెను. తాన్ ఆహరత్=ఆ యాగముల సామగ్రులను సంపాదించెను. తైః అయజత=ఆ నాలుగు సోమయాగములను చేసెను. ప్రథమేన=ప్రథమ దినముచే, తేజః ఏవ=శరీరకాంతినే, అవారున్ద=పొందెను. ద్వితీయేన=రెండవ దినముచే, ఇన్ద్రియమ్=చక్షురాది సామర్థ్యమును, తృతీయేన=తృతీయ దినముచే, బ్రహ్మవర్చ సమ్=శ్రుతాధ్యయన సంపత్తిని, చతుర్థేన=చతుర్థ దినముచే, అన్నాద్యమ్=స్వాద్వన్న సంపత్తిని, అవారున్ద=పొందెను.

తాత్పర్యము: శ్రద్ధాదేవుఁడైన యజ్వయగు అత్రికి తేజ ఆది నాలుగు సామర్థ్యములు లభించలేదు. చతూరాత్ర యాగమునందు ఒక్కొక్క దినమున పవమాన స్తోత్రములందు చతుర్వింశ స్తోమము, పవమానత్రయమునకై పూర్వోక్తవిధముగ త్రివృదాదులైన మూఁడు స్తోమములచొప్పన నాలుగు దినములందును చతుష్టోమములు చతుస్సోమ యాగములను తేజ ఆదుల ప్రాప్తికి సాధనములనుగా ఆ అత్రి కనుఁగొని తత్సామగ్రిని సంపాదించి, యా సామగ్రిచే నాలుగు సోమ యాగములను చేసెను. అత్రి అందు ప్రథమ దినముచే తేజస్సును, ద్వితీయ దినముచే ఇంద్రియమును, తృతీయ దినముచే బ్రహ్మవర్చసమును, చతుర్థ దినముచే అన్నాద్యమును పొందెను. ఇచట పూర్వోక్త చతూరాత్ర విచారము ప్రశంసించఁబడినది.

5. అర్థము: యః=ఏ పురుషుఁడు, ఏవమ్=ఈ పూర్వోక్త విధముగ, విద్వాన్=తెలిసికొనినవాఁడై, చతురః చతుష్టోమాన్ సోమాన్= చతుష్టోమములను చతుస్సోమ యాగములను, ఆ హరతి=సంపాదించుచున్నాఁడో, తైః యజతే=ఆ యాగములను చేయుచున్నాఁడో, సః=అతఁడు, ప్రథమేన=ప్రథమ దినముచే, తేజః ఏవ=శరీరకాంతినే, అవరున్ధే=పొందుచున్నాఁడు. ద్వితీయేన=రెండవ దినముచే, ఇన్ద్రియమ్=చక్షురాది సామర్థ్యమును, తృతీయేన=తృతీయ దినముచే, బ్రహ్మ వర్చసమ్=శ్రుతాధ్యయన సంపత్తిని, చతుర్థేన=నాల్గవ దినముచే, అత్రిః=అత్రి, యామ్ ఋద్ధిమ్=ఏ సమృద్ధిని, ఆర్ధ్నోత్=పొందెనో, తామేవ=ఆ సమృద్ధినే, యజమానః=యజమానుఁడు, ఋధ్నోతి=పొందుచున్నాఁడు.

తాత్పర్యము: ఈ విధముగ తెలిసికొనిన వాఁడై యజమానుఁడు నాలుగు దినములందు చతుష్టోమములను నాలుగు సోమ యాగములను చేసినచో అత్రిమహర్షి పొందినవిధముగనే తేజ ఆది సమృద్ధిని పొందును. పూర్వము చతూరాత్రయాగము విహితమైనది. ఇచట క్రత్వవయవములైన చతురహర్విశేషములు విధించఁబడినవి.

అష్టమానువాకము సమాప్తము

అథ సప్తమకాణ్డే ప్రథమప్రపాఠకే నవమోఽనువాకః

1\. మూలము: [1]జమదగ్నిః పుష్టికామ శ్చతూర్రాత్రేణాయజత్ స ఏతాన్పోషాగ్ం అపుష్య త్తస్మాత్పలితౌ జామదగ్నియౌ న సం జానాతే [2]ఏతానేవ పోషాన్పుష్యతి య ఏవం విద్వాగ్ంశ్చతూర్రాత్రేణ యజతే [3]పురోడాశిన్య ఉపసదో భవన్తి పశవో వై పురోడాశః పశూనేవావ రున్ధేఽన్నం వై పురోడాశోఽన్నమేవావ రున్ధే[4]ఽన్నాదః పశుమా న్భవతి య ఏవం విద్వాగ్ంశ్చతూర్రాత్రేణ యజతే (౧)॥

[జమదగ్ని రష్టాచత్వారిగ్ంశత్।]

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం సప్తమాష్టకే ప్రథమ ప్రపాఠకే నవమోఽనువాకః॥౯॥

వేదార్థదీపిక

అవతారిక: అష్టమానువాకమునందు ఆత్రేయ చతూరాత్ర యాగము నిరూపించఁబడినది. ఈ నవమానువాకమునందు జామదగ్న్య చతూరాత్రము నిరూపించఁబడుచున్నది. జమదగ్ని మహర్షి చతూరాత్ర యాగమును పుష్టిహేతువుగా కనుఁగొని ఈ చతూరాత్రముచేత పుష్టిని సంపాదించుటచే ఈ చతూరాత్రము జామదగ్న్యము (జమదగ్ని సంబంధి) గా ప్రసిద్ధమైనది.

1\. అర్థము: జమదగ్నిః=జమదగ్ని మహర్షి, పుష్టికామః=ప్రజా పశు ధన పుష్టులను కోరినవాఁడై, చతూరాత్రేణ అయజత=చతూరాత్ర యాగము నాచరించెను. సః=ఆ జమదగ్ని, ఏతాన్ పోషాన్=ఈ ప్రజా పశు ధన పుష్టులను, అపుష్యత్=సంపాదించెను. తస్మాత్=ఆ కారణమువలన, జామదగ్నియౌ=జమదగ్నివంశీయులు, పలితౌ=దరిద్రులుగా, న సం జానాతే=పుట్టుట లేదు.

తాత్పర్యము: జమదగ్ని మహర్షి పుష్టిని కోరినవాఁడై చతూరాత్ర యాగము చేసెను. ఆ యాగము చేయుటచే అతఁడు ప్రజా పశు ధన పుష్టులను (సమృద్ధులను) సంపాదించెను. జమదగ్ని పుష్టిహేతు చతూరాత్ర యాగప్రవర్తకుఁడగుటవలన, అతని వంశమునందు పుట్టినవారు ఇద్దఱు పితృపుత్రులు పుష్టి లేకుండఁగ కేవలము దరిద్రులుగా పుట్టుట లేదు. పుష్టి సంప్రదాయమును జమదగ్ని నెలకొల్పుటవలన అతని వంశమునందు ఒక్కఁడును దరిద్రుఁడు లేఁడని యర్థము. ఇచట పుష్టిహేతువైన చతూరాత్రమును విధించుటకు ముందు తత్ప్రశంస చేయఁబడినది.

2\. అర్థము: యః=ఏ పురుషుఁడు, ఏవమ్=ఈ పూర్వోక్తవిధముగ, విద్వాన్=తెలిసికొనినవాఁడై, చతూరాత్రేణ యజతే=చతూరాత్ర యాగము చేయునో, సః=అతఁడు, ఏతాన్ పోషాన్=ఈ ప్రజా పశు ధనపుష్టులను, పుష్యత్యేవ=తప్పక సంపాదించును.

తాత్పర్యము: స్పష్టము. ఇచట పుష్టిహేతు చతూరాత్ర యాగము విధించఁబడినది.

3\. అర్థము: ఉపసదః=ఉపసత్ అను హోమములు, పురోడాశిన్యః=పురోడాశ హవిస్సు కలవిగా, భవన్తి=కావలెను. పురోడాశః=పురోడాశము, పశవః వై=పశుస్వరూపమే. పశూన్=పశువులను, అవరున్ధే ఏవ=తప్పక పొందును. పురోడాశః=పురోడాశము, అన్నం వై=అన్న స్వరూపమే. అన్నమ్=అన్నమును, అవరున్ధే ఏవ=తప్పక పొందును.

తాత్పర్యము: ఉపసద్ధోమములందు పురోడాశమును హవిస్సుగా నుపయోగించవలెను. పురోడాశము పశుప్రాప్తి హేతు వగుటచే పశు స్వరూపముగా వర్ణించఁబడినది. అట్టి పురోడాశ హవిస్సుతో ఉప సద్ధోమములు చేయుటవలన యాగకర్త తప్పక పశువులను పొందును. పశు పుష్టి కలవాఁ డగునని యర్థము. పురోడాశము అన్నప్రాప్తి హేతువగుటచే అన్న స్వరూపముగా వర్ణించఁబడినది. అన్న స్వరూపమైన పురోడాశముతో ఉపసద్ధోమము చేయుటవలన యజమానుఁడు తప్పక అన్నమును పొందును. అన్నపుష్టి కలవాఁ డగునని యర్థము. ఉపసద్ధోమములు పండ్రెండు కలవు. ఆ పండ్రెండు ఉపసత్తులందు పురోడాశమును హవిస్సుగా నుపయోగించవలెను.

ద్వాదశ పురోడాశ విశేషములు:- (1) అగ్ని దేవతాకమైన ఏక కపాల సంస్కృత పురోడాశము. (2) అశ్వినీ దేవతాకమైన ద్వికపాల సంస్కృత పురోడాశము. (3) విష్ణు దేవతాకమైన త్రికపాల సంస్కృత పురోడాశము. (4) సూర్య దేవతాకమైన చతుష్కపాల సంస్కృత పురోడాశము. (5) సవితృ దేవతాకమైన పంచ కపాల సంస్కృత పురోడాశము. (6) ధాతృ దేవతాకమైన షట్కపాల సంస్కృత పురోడాశము. (7) మరుద్దేవతాకమైన సప్తకపాల సంస్కృత పురోడాశము. (8) బృహస్పతి దేవతాకమైన అష్టాకపాల సంస్కృత పురోడాశము. (9) మిత్ర దేవతాకమైన నవకపాల సంస్కృత పురోడాశము. (10) వరుణ దేవతాకమైన దశకపాల సంస్కృత పురోడాశము. (11) ఇంద్ర దేవతాకమైన ఏకాదశ కపాల సంస్కృత పురోడాశము. (12) విశ్వేదేవ దేవతాకమైన ద్వాదశ కపాల సంస్కృత పురోడాశము -- ఈ పండ్రెండును దర్వీహోమములుగా సూత్రకారుఁడు చెప్పియుండెను. ఇవియే ద్వాదశ ఉపసద్ధోమములు. ఇచట ఉపసత్తులందు పురోడాశ విశేషములు విధించఁబడినవి.

5. అర్థము: యః=ఏ పురుషుఁడు, ఏవమ్=ఈ విధముగ, విద్వాన్=తెలిసికొనినవాఁడై, చతూరాత్రేణ యజతే=చతూరాత్ర యాగము చేయునో, సః=అతఁడు, అన్నాదః=అన్న సమృద్ధి కలవాఁడును, పశుమాన్=పశు సమృద్ధి కలవాఁడును, భవతి=అగును.

తాత్పర్యము: స్పష్టము. ఇచట వేదన పూర్వకమైన అనుష్ఠానము ప్రశంసించఁబడినది.

నవమానువాకము సమాప్తము.

అథ సప్తమకాణ్డే ప్రథమప్రపాఠకే దశమోఽనువాకః

మూలము: [1]సంవత్సరో వా ఇదమేక ఆసీత్సో ఽకామయత ర్తూన్త్సృజేయేతి స ఏతం పఞ్చరాత్ర మపశ్య త్తమాఽహర
త్తేనాయజత తతో వై స ఋతూనసృజత య ఏవం విద్వాన్పఞ్చరాత్రేణ యజతే ప్రైవ జాయతే [2]త
ఋతవః సృష్టా న వ్యావర్తన్త త ఏతం పఞ్చరాత్ర మపశ్య న్తమాఽహర న్తేనాయజన్త తతో వై తే
వ్యావర్తన్త (౧) య ఏవం విద్వాన్పఞ్చరాత్రేణ యజతే వి పాప్మనా భ్రాతృవ్యేణాఽఽవర్తతే [3]సార్వసేనిః
శౌచేయోఽకామయత పశుమాన్త్స్యామితి స ఏతం పఞ్చరాత్ర మాఽహర త్తేనాయజత తతో వై స
సహస్రం పశూన్ప్రాఽఽప్నోద్య ఏవం విద్వాన్పఞ్చరాత్రేణ యజతే ప్ర సహస్రం పశూనాప్నోతి [4]బబరః
ప్రావాహణి రకామయత వాచః ప్రవదితా స్యామితి స ఏతం పఞ్చరాత్రమా (౨) అహర త్తేనాయజత
తతో వై స వాచః ప్రవదితాఽభవద్య ఏవం విద్వాన్పఞ్చరాత్రేణ యజతే ప్రవదితైవ వాచో భవత్యథో ఏనం
వాచస్పతి రిత్యాహు [5]రనాప్త శ్చతూరాత్రోఽతిరిక్తః షడ్రాత్రోఽథ వా ఏష సంప్రతి యజ్ఞో యత్పఞ్చరాత్రో
య ఏవం విద్వాన్పఞ్చరాత్రేణ యజతే సంప్రత్యేవ యజ్ఞేన యజతే [6]పఞ్చరాత్రో భవతి పఞ్చ వా
ఋతవః సంవత్సరః (౩) ఋతుష్వేవ సంవత్సరే ప్రతి తిష్ఠత్యథో పఞ్చాక్షరా పఙ్క్తిః పాఙ్క్తో యజ్ఞో
యజ్ఞమేవావ రున్ధే [7]త్రివృదగ్నిష్టోమో భవతి తేజ ఏవావ రున్ధే పఞ్చదశో భవతీన్ద్రియమేవావ రున్ధే సప్తదశో
భవత్యన్నాద్యస్యావరుద్ధ్యా అథో ప్రైవ తేన జాయతే పఞ్చవింశోఽగ్నిష్టోమో భవతి ప్రజాపతే రాప్త్యై
మహావ్రతవా నన్నాద్యస్యావరుద్ధ్యై విశ్వజిత్సర్వపృష్ఠోఽతిరాత్రో భవతి సర్వస్యాభిజిత్యై (౪)॥

(తే వ్యావర్తన్త ప్రవదితా స్యామితి స ఏతం పఞ్చరాత్రమపశ్యత్తమాహరత్తేనాయజత తతో వై స ప్రజాపతి ఋతూనసృజత సంవత్సరోఽభిజిత్యై)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం సప్తమాష్టకే ప్రథమప్రపాఠకే దశమోఽనువాకః॥౧౦॥

వేదార్థదీపిక

ఆవతారిక: నవమానువాకమునందు జామదగ్న్య చతూరాత్ర యాగ మభిహితమైనది. ఈ దశమానువాకమునందు పంచరాత్ర యాగము విధించఁబడుచున్నది.

1. అర్థము: ఇదమ్=ఈ వసంతాద్యృతుభేదముతో కూడిన కాలస్వరూపము ఋతూత్పత్తికి పూర్వము, సంవత్సరః ఏకః వై=సంవత్సరాత్మకుఁడైన ఒక్క ప్రజాపతిగానే, ఆసీత్=ఉండెను. సః=ఆ ప్రజాపతి, 'ఋతూన్=ఋతువులను, సృజేయ ఇతి=ఋతువులను సృజించెదనని', అకామయత=కోరెను. సః=ఆ ప్రజాపతి, ఏతమ్=ఈ పఞ్చరాత్రమ్=పంచరాత్ర యాగమును, అపశ్యత్=ఋతుసృష్టి సాధనముగ చూచెను (తెలిసికొనెను). తమ్=ఆ పంచరాత్రమును, త హరత్=సంపాదించెను. తేన అయజత=ఆ పంచరాత్ర యాగము ననుష్ఠించెను. తతః వై=ఆ పంచరాత్రానుష్ఠానము వలననే, సః=ఆ ప్రజాపతి, ఋతూన్=ఋతువులను, అసృజత=సృష్టించెను. యః=ఏ పురుషుఁడు, ఏవమ్=ఈ విధముగ, విద్వాన్=తెలిసికొనినవాఁడై, పఞ్చరాత్రేణ యజతే=పంచరాత్ర యాగము చేయునో, సః=అతఁడు, ప్రజాయతే ఏవ=నిశ్చయముగ ప్రజను ఉత్పాదింపఁ జేయును.

తాత్పర్యము: వసంతాది ఋతుభేదముతో కూడిన కాలస్వరూపము ఋతూత్పత్తికి పూర్వము ఒక్క ప్రజాపతి రూపముగానే యుండెను. అప్పుడు ప్రజాపతి ఋతువులను సృష్టించవలెనని తలఁచి ఋతూత్పత్తి సాధనముగ పంచరాత్ర యాగమును కనుఁగొనెను. కనుఁగొని యా పంచరాత్ర యాగము ననుష్ఠించి దానివలననే యతఁడు ఋతువులను సృష్టించెను. ఈ విధముగ ప్రజాకాముఁడైన యితరుఁడు కూడ ఆ పంచరాత్ర యాగానుష్ఠానముచేత ప్రజోత్పాదనము చేయును. ఇచట పంచరాత్రము విధించఁబడినది.

2. అర్థము: తే ఋతవః=ఆ ఋతు దేవతలు, సృష్టాః=సృష్టించఁబడినవారై, న వ్యావర్తన్త=ఆ యా ఋతువుల చిహ్న విశేషములచే వ్యావృత్తిని పొందకపోయిరి. తే=ఆ ఋతుదేవతలు, ఏతం పఞ్చరాత్రమ్=ఈ పంచరాత్ర యాగమును, అపశ్యన్=వ్యావృత్తి సాధనముగా కనుఁగొనిరి. తమ్=ఆ పంచరాత్రమును, ఆహరన్=సంపాదించిరి. తేన అయజన్త=ఆ పంచరాత్రము ననుష్ఠించిరి. తతః వై=ఆ పంచరాత్రానుష్ఠానము వలననే, తే=ఆ ఋతుదేవతలు, వ్యావర్తన్త=ఆ యా ఋతువుల చిహ్నములచే వ్యావృత్తిని పొందిరి. యః=ఏ పురుషుఁడు, ఏవమ్=ఈ విధముగ, విద్వాన్=తెలిసికొనినవాఁడై, పఞ్చరాత్రేణ యజతే=పంచరాత్ర యాగమును చేయునో, (సః=అతఁడు,) పాప్మనా=పాపముచేతను, భ్రాతృవ్యేణ=శత్రువుచేతను, వ్యావర్తతే=వ్యావృత్తిని పొందును. వ్యావృత్తి=వియోగము.

తాత్పర్యము: ప్రజాపతిచే సృష్టించఁబడిన ఋతు దేవతలు తత్తదృతు చిహ్నవిశేషములచే వియుక్తులు కాలేదు. అప్పుడు ఆ ఋతు దేవతలు ఈ పంచరాత్రమును వ్యావృత్తి సాధనముగా కనుఁగొని తత్సామగ్రిని సంపాదించి యా పంచరాత్ర యాగము ననుష్ఠించిరి. ఆ యాగానుష్ఠానము వలననే వారు వ్యావృత్తిని పొందిరి. ఈ విధముగ వ్యావృత్తి కాముఁడితరుఁడు కూడ ఈ పంచరాత్ర యాగము ననుష్ఠించి పాపముచేతను శత్రువుచేతను వ్యావృత్తిని (వియోగమును) పొందును. ఇచట వ్యావృత్తికామునకు ఆ పంచరాత్ర యాగమే విధించఁబడినది.

3. అర్థము: సార్వసేనిః=సర్వసేనుని కుమారుఁడైన, శౌచేయః=శుచి యను స్త్రీయందు పుట్టిన యతఁడు, పశుమాన్=పశువులు కలవాఁడను, స్యామితి=అగుదును గాక యని, అకామయత=కోరెను. సః=అతఁడు, ఏతం పఞ్చరాత్రమ్ అపశ్యత్=ఈ పంచరాత్రమును పశుప్రాప్తి సాధనముగా కనుఁగొనెను. తమ్, ఆహరత్. తేన, అయజత. తతః, వై, సః,

సహస్రం, పశూన్, ప్రాప్నోత్=పొందెను. యః, ఏవమ్, విద్వాన్, పఞ్చరాత్రేణ యజతే. సః, సహస్రమ్, పశూన్ ప్రాప్నోతి. అర్థము పూర్వోక్తమే కనుక, ఇచట సమన్వయము మాత్రము చేయఁబడినది.

తాత్పర్యము: సర్వసేనుఁడను పురుషునకు శుచి యను స్త్రీయందు పుట్టినవాఁడు సార్వసేని యనియు, శౌచేయుఁ డనియు వ్యవహరించఁబడును. అతఁడు తనకు పశుసంపద కావలెనని సంకల్పించి పశుప్రాప్తి సాధనముగా పంచరాత్రమును కనుఁగొని తద్యాగసామగ్రిని సంపాదించి పంచరాత్రము ననుష్ఠించి పశు సహస్రమును పొందెను. ఈ విధముగ పశుసంపదను కోరునట్టి యితరుఁడు కూడ పంచరాత్రము ననుష్ఠించినచో పశుసంపదను పొందును. ఇచట పశుప్రాప్తికై పంచరాత్రము విధించఁబడినది.

4. అర్థము: ప్రావాహణిః=ప్రవాహణుని కుమారుఁడైన, బబరః=బబరుఁడను నతఁడు, వాచః ప్రవదితా=బాగుగా (సభయందు) మాటలాడఁగలవాఁడను, స్యామితి=కావలెనని, అకామయత=కోరెను. సః=అతఁడు, ఏతం పఞ్చరాత్రమ్=ఈ పంచరాత్ర యాగమును, ఆహరత్=సంపాదించెను. తేన అయజత=ఆ పంచరాత్రము ననుష్ఠించెను. తతః వై=అ పంచరాత్రము వలననే, సః=ఆ బబరుఁడు, వాచః ప్రవదితా అభవత్=సభయందు ప్రకర్షముగ మాటలాడఁగలవాఁడు (ప్రకృష్టవక్త) అయ్యెను. యః, ఏవమ్, విద్వాన్, పఞ్చరాత్రేణ, యజతే; సః, వాచః, ప్రవదితా, భవత్యేవ. (అర్థము పూర్వోక్తము). అథో=మఱియు, ఏనమ్=పంచరాత్రానుష్ఠానమువలన ప్రకృష్టవక్తయైన యితనిని, వాచస్పతిః ఇతి=వాచస్పతి యని, ఆహుః=సభలోనివారు వ్యవహరింతురు.

తాత్పర్యము: ప్రవాహణుని కుమారుఁడైన బబరుఁ డను నతఁడు తాను సభయందు గొప్ప వక్తను కావలెనని కోరెను. అందుకై యతఁడు ఈ పంచరాత్ర యాగ సామగ్రిని సంపాదించి పంచరాత్రము ననుష్ఠించి దానివలన గొప్ప వక్త అయ్యెను. ఈ విధముగ తలఁచిన ఇతరుఁడు కూడ ఈ యాగము చేసినచో సభయందు గొప్ప వక్త యగును. మఱియు ఇతనిని సభలోని సభ్యులు వాచస్పతి యని వ్యవహింతురు. ఇచట సభయందు వక్తృత్వమును కోరిన యతనికి కూడ తత్సాధనముగ ఆ పంచరాత్రమే విధించఁబడినది.

5. అర్థము: చతూరాత్రః=(పూర్వానువాకమునందు విహితమైన) చతూరాత్ర యాగము, అనాప్తః=ఈ పూర్వోక్త ఫలములకొఱకు పర్యాప్తము కాదు. షడ్రాత్రః=ఇఁక ముందు చెప్పఁబడఁబోవు షడ్రాత్ర యాగము, అతిరిక్తః=పంచరాత్రము కంటె ఒక దినము అతిరిక్తమైనది. అథవా=లేదా, పఞ్చరాత్రః యత్=పంచరాత్రము ఏది కలదో, ఏషః=ఇది, సంప్రతి యజ్ఞః=న్యూనాతిరిక్తాభావముచే సమీచీన యజ్ఞము. యః, ఏవమ్, విద్వాన్, పఞ్చరాత్రేణ యజతే; సః, సంప్రత్యేవ=యోగ్యమే అయిన, యజ్ఞేన యజతే=యజ్ఞము చేసినవాఁ డగును.

తాత్పర్యము: చతూరాత్ర యాగము పంచరాత్రముకంటె ఒక దినము తక్కువైనది. కనుక, పంచరాత్రమువలన కలుగు ఫలములు చతూరాత్రము వలన కలుగవు. షడ్రాత్ర యాగము పంచరాత్రముకంటె ఒక దినము అధికముగా కలది. అయిదు దినములచేతనే పూర్వోక్త ఫలములు సిద్ధించుటవలన ఒక దినముచే షడ్రాత్రము అతిరిక్త మగుచున్నది. ఈ పంచరాత్రము న్యూనాతిరిక్తములు లేనిదగుటచే యోగ్యమైన యాగ మగుచున్నది. ఈ పంచరాత్ర యాగానుష్ఠాయి యోగ్యమే అయిన యాగము చేసినవాఁడగును. [బహువిధ ఫలసాధనముగా విహితమైన పంచరాత్రము న్యూనాతిరిక్తాభావముచే ఇచట ప్రశంసించఁబడినది.]

6. అర్థము: పఞ్చరాత్రః=పంచరాత్ర యాగము అయిదు దినములందు చేయఁదగినది, భవతి=అగుచున్నది. పఞ్చ ఋతవః=అయిదు ఋతువులు, సంవత్సరః వా=సంవత్సర స్వరూపము కదా! ఋతుష్వేవ సంవత్సరే=పంచ ఋతు స్వరూపమే అయిన సంవత్సరమునందు, ప్రతి తిష్ఠతి=ప్రతిష్ఠితుఁడగును. అథో=మఱియు, పఙ్క్తిః=పంక్తిచ్ఛందస్సు, పఞ్చాక్షరా=అయిదు అక్షరములు కలది. యజ్ఞః=యజ్ఞము, పాఙ్క్తః=పంచద్రవ్య నిష్పాద్య మైనది. [తత్=ఆ పంచ సంఖ్యా సాదృశ్యముచే, అయమ్=ఈ పంచరాత్రయజ్ఞః] యజ్ఞమేవ=యజ్ఞఫలమునే, అవరున్ద్ధే=పొందును.

తాత్పర్యము: పంచరాత్ర యాగము అయిదు దినములందు చేయవలసినదై యున్నది. అయిదు ఋతువులు ఒక సంవత్సరము. హేమంత శిశిర ఋతువులను ఒక్కటిగా పరిగణించుటచే సంవత్సరమునకు అయిదు ఋతువులని వేదములో పలుచోట్ల చెప్పఁబడినది. పంచరాత్రమునకు పంచ ఋత్వాత్మక సంవత్సరమునకు పంచసంఖ్యా సామ్య ముండుటచే పంచరాత్ర యాగానుష్ఠాయి యైన యజమానుఁడు సంవత్సరమునందు సంపూర్ణముగ ప్రతిష్ఠితుఁడగును. మఱియు పంక్తి ఛ్చందస్సు పంచాక్షరములు కలది. యాగము పంచద్రవ్య నిష్పాద్యము. ఈ విధముగ యాగమునకు పంక్తిచ్ఛందస్సునకు పాంక్తత్వ మేర్పడినది. కనుక ఈ పంచరాత్ర యజ్వా యాగ (మును) ఫలమును నిశ్చయముగ పొందును. {ఇచట పంచరాత్రమునందలి అహస్సుల పంచసంఖ్య ప్రశంపించఁబడినది.}

7. అర్థము: (అత్ర=ఈ పంచరాత్రమునందు,) త్రివృత్=త్రివృత్ స్తోమము కల, అగ్నిష్టోమః=అగ్నిష్టోమము, భవతి=ప్రథమాహస్సునందు అనుష్ఠేయము కావలెను. తేన=ఆ త్రివృత్ స్తోమముచే, తేజః=తేజస్సును, అవరున్ద్ధే ఏవ=తప్పక పొందును. పఞ్చదశః=ద్వితీయాహస్సు పంచదశ స్తోమముచేతనే కూడియున్న ఉక్థ్య యాగము కలది, భవతి=కావలెను. తేన=దానిచే, ఇన్ద్రియమ్=ఇంద్రియ సామర్థ్యమును, అవరున్ద్ధే ఏవ=నిశ్చయముగ పొందును. సప్తదశః=తృతీయాహస్సు సప్తదశ స్తోమముచేతనే కూడియున్న ఉక్థ్య యాగము కలది, అన్నస్య అవరుద్ధ్యై=అన్నప్రాప్తికై, భవతి=కావలెను. అథో=మఱియు, తేన=ఆ తృతీయాహః కర్మవిశేషముచే, ప్ర జాయతే ఏవ=నిశ్చయముగ ప్రజోత్పత్తి కలుగును. పఞ్చవింశః=చతుర్థాహస్సు పంచవింశ స్తోమముచేతనే కూడియున్న అగ్నిష్టోమము కలది కావలెను. (ఏతత్=ఈ చతుర్థాహః కర్మానుష్ఠానము,) ప్రజాపతేః=ప్రజాపతియొక్క, అవరుద్ధ్యై=ప్రాప్తికొఱకు, భవతి=అగుచున్నది. [అయమ్=ఈ చతుర్థాహః కర్మానుష్ఠానము చేసిన యజ్వ,] మహావ్రతవాన్=మహావ్రతాఖ్య కర్మానుష్ఠానము చేసినవాఁడు, భవతి=అగును.[ఏతత్=ఈ మహావ్రతానుష్ఠానము,]అన్నాద్యస్య=శ్రేష్ఠమైన అన్నముయొక్క ప్రాప్తి కొఱకు, భవతి=అగును. విశ్వజిత్=విశ్వజిన్నామకమైన ఏకాహః కర్మవిశేషము, సర్వపృష్ఠః=పృష్ఠస్తోత్ర గతములైన సర్వసామములు కలది యగు, అతిరాత్రః=అతిరాత్ర వికృతిత్వమును పొందించఁబడినదియై పంచమాహస్సునందు అనుష్ఠేయముగా, భవతి=కావలెను. అయమ్=ఈ విశ్వజిద్యాగము, సర్వస్య=సర్వఫలముయొక్క, అభిజిత్యై=ప్రాప్తికొఱకు, భవతి=అగును.

తాత్పర్యము: పంచరాత్రావయవములైన పంచాహస్సులు ఇచట విధించఁబడుచున్నవి. (1)ప్రకృతి యాగమునందు త్రివృత్ పంచదశ సప్తదశైకవింశ స్తోమములచే అగ్నిష్టోమగత ద్వాదశ స్తోత్రములు నిష్పన్నము లగును. ఈ పంచరాత్రము యొక్క ప్రథమాహస్సునందు అనుష్ఠేయమైన అగ్నిష్టోమమునందు ఒక్క త్రివృత్ స్తోమముచేత సర్వస్తోత్ర నిష్పత్తి కలుగును. ఈ యగ్నిష్టోమము పంచరాత్ర ప్రథమాహస్సునందు అనుష్ఠేయము కావలెను. త్రివృత్ స్తోమము, అగ్నియు ప్రజాపతి ముఖమునుండి సహోత్పన్ను లగుటచే ఈ త్రివృత్ స్తోమముచే యజ్వకు తేజః ప్రాప్తి యగును.

(2) పంచరాత్రముయొక్క ద్వితీయాహస్సు పంచదశ స్తోమ యుక్తమైన ఉక్థ్య యాగవిశేషము కలది కావలెను. ఈ ద్వితీయాహస్సునందలి ఉక్థ్యము పంచదశ స్తోమ మాత్రమే కలిగియుండును. పంచదశ స్తోమము ఇంద్రుఁడు ప్రజాపతి యొక్క ఊరువునందు బాహువులందును సహోత్పన్ను లగుటవలన పంచదశ స్తోమముచే యజ్వకు ఇంద్రియప్రాప్తి కలుగును.

(3) ఒక్క సప్తదశ స్తోమముతో కూడిన ఉక్థ్య యాగము పంచరాత్రము యొక్క తృతీయాహస్సునందు అనుష్ఠేయము కావలెను. సప్తదశ స్తోమము అన్నాధారమైన మధ్యప్రదేశమునందు ఉత్పన్న మగుటవలన సప్తదశ స్తోమమువలన యజ్వకు అన్నప్రాప్తి కలుగును. మఱియు సప్తదశ స్తోమము ప్రజాపతి సంబంధి యగుటవలన ఈ యజ్వకు ప్రజోత్పాదకత్వము కూడ లభించును. ఈ ప్రథమ ద్వితీయ తృతీయాహస్సులు చోదక ప్రాప్తము లైనను, స్పష్టప్రతిపత్తికై మఱల నిచట విధించఁబడినవి.

(4) ఒక్క పంచవింశ స్తోమముతో కూడిన యగ్నిష్టోమము పంచరాత్రముయొక్క చతుర్థాహస్సునందు అనుష్ఠేయము కావలెను. త్రివృదాది స్తోమమువలె పంచవింశ స్తోమము సామబ్రాహ్మణమునందు ఆమ్నాతము కాలేదు కాని, "తస్యాహాని త్రివృదగ్నిష్టోమః పఞ్చదశ ఉక్థ్యః సప్తదశ ఉక్థ్యః పఞ్చవింశోఽగ్నిష్టోమో మహావ్రతవా న్విశ్వజిత్సర్వపృష్ఠోఽతిరాత్రః" అను కల్పసూత్రము చెప్పిన విధము ననుసరించి ఆ పంచవింశ స్తోమము ఊహించఁదగినది. ఈ పంచవింశ స్తోమము ప్రజాపతి దేవతాకము కావున, ఈ స్తోమమువలన యజ్వకు ప్రజాపతి ప్రాప్తి కలుగును. ఈ చతుర్థాహస్సునందు అనుష్ఠేయమైన అగ్నిష్టోమము మహావ్రత ధర్మములు కలది. 'గవామయనము' అను క్రతువునందుమహావ్రత మనెడి ఒక అహస్సు కలదు. ఆ యహస్సునందు ప్రయోగించఁబడు స్తోత్రము లన్నియు ఈ చతుర్థాహాగ్నిష్టోమమునందు ప్రయోగించఁబడును. కనుక ఈ యగ్నిష్టోమము మహావ్రతవత్తైనది. మహావ్రతము అన్నప్రాప్తి సాధన మగుటచే దానివలన ఈ యజ్వకు అన్నప్రాప్తి కలుగును.

(5) విశ్వజిన్నామకమైన ఒక ఏకాహఃకర్మ విశేషము పంచరాత్రముయొక్క పంచమాహస్సునందు అనుష్ఠేయ మగును. ఈ విశ్వజిత్కర్మ విశేషము అగ్నిష్టోమ వికారము. దీనికి అతిరాత్ర యాగవికృతిత్వమును కల్పించవలెను. మఱియు ఈ విశ్వజిత్కర్మ విశేషము రథంతర బృహ ద్వైరూప వైరాజ శాక్వర రైవతము లనెడి పృష్ఠస్తోత్ర గతములైన సర్వ సామములు కలదగుటచే సర్వపృష్ఠ మగును. దీనివలన యజ్వకు సర్వఫలప్రాప్తి కలుగును.

దశమానువాకము సమాప్తము.

అథ సప్తమకాణ్డే ప్రథమప్రపాఠకే ఏకాదశోఽనువాకః

మూలము: [1]దేవస్య త్వా సవితుః ప్రసవేఽశ్వినో ర్బాహుభ్యాం పూష్ణో హస్తాభ్యామా దద [2]ఇమా మగృభ్ణ న్రశనా మృతస్య పూర్వ ఆయుషి విదథేషు కవ్యా। తయా దేవాః సుతమా బభూవు రృతస్య సామన్త్సరమారపన్తీ। [3]అభిధా అసి భువనమసి యన్తాఽసి ధర్తాఽసి సోఽగ్నిం వైశ్వానరగ్ం సప్రథసం గచ్ఛ స్వాహాకృతః పృథివ్యాం యన్తా రాడ్యన్తాఽసి యమనో ధర్తాఽసి ధరుణః కృష్యై త్వా క్షేమాయ త్వా రయ్యై త్వా పోషాయ త్వా పృథివ్యై త్వాఽన్తరిక్షాయ త్వా దివే త్వా సతే త్వాఽసతే త్వాఽద్భ్య స్త్వౌషధీభ్యస్త్వా విశ్వేభ్యస్త్వా భూతేభ్యః ॥(౧)॥

[ధరుణః పఞ్చవిగ్ంశతిశ్చ।]

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం సప్తమాష్టకే ప్రథమప్రపాఠకే ఏకాదశోఽనువాకః॥౧౧॥

వేదార్థదీపిక

అవతారిక: దశమానువాకమునందు పంచరాత్రము వర్ణించఁబడినది. ఈ యేకాదశానువాకమునుండి ఏతత్ప్రపాఠక సమాప్తి పర్యంతము అశ్వమేధ మంత్రములు చెప్పఁబడుచున్నవి. బ్రాహ్మణమునందు చెప్పఁబడిన విధము ననుసరించి యథాసంభవముగ ఆ మంత్రములకు వినియోగము కూడ చెప్పఁబడును.

1. అర్థము: (హే రశనే!=ఓ బంధన విశేషమా!) సవితుః దేవస్య=ప్రేరకుఁడైన దేవునియొక్క, ప్రసవే సతి=ప్రేరణము కలుగుచుండఁగా, అశ్వినోః=అశ్వినీ దేవతలయొక్క, బాహుభ్యామ్=బాహువులచేతను, పూష్ణః=పూషదేవునియొక్క, హస్తాభ్యామ్=హస్తములచేతను, త్వా=నిన్ను, ఆదదే=గ్రహించుచున్నాను.

తాత్పర్యము: అశ్వమేధమునందు అశ్వము యజ్ఞపశువు. దానిని యూపస్తంభమున బంధించుటకై త్రాటిని (రశనను) గ్రహించునప్పుడు యజమానుని పక్షమున అధ్వర్యుఁడు ఆ త్రాటిని ఈ విధముగ సంబోధించి మాట్లాడును. ఓ రశనా! ప్రేరకుఁడైన దేవుని ప్రేరణము ననుసరించి అశ్వినీ దేవతలయొక్క బాహు మూలములతోను, పూషదేవ సంబంధములైన హస్తాగ్రములతోను నిన్ను గ్రహించుచున్నాను. అశ్వినీ దేవతలు దేవతల యజ్ఞములందు అధ్వర్యులుగా నుండుటచే ఈ యధ్వర్యుఁడు తన బాహువులను అశ్వినీదేవతల బాహువులుగా భావించుకొనెను. హస్తాగ్రములచేతనే త్రాటితో బంధించుట సాధ్యము కావున పూషదేవుని హస్తాగ్రములని వర్ణించఁబడినది. "దేవస్య త్వా" ఇత్యాదికము మంత్రపాఠము.

2. అర్థము: విదథేషు=యజ్ఞములందు, ఆయుషి=యజమానునియొక్క ఆయువు నిమిత్తము, పూర్వే కవ్యా (కవ్యాః)=పూర్వపు కవులు (విద్వాంసులు,ఋత్విజులు), ఋతస్య=యజ్ఞసంబంధినియైన, ఇమామ్=ఈ రశనను (త్రాటిని), అగృభ్ణన్=స్వీకరించిరి. యా=ఏ రశన, ఋతస్య=యజ్ఞముయొక్క, సామన్ (సామని)=సమాప్తియందు, సరమ్=ప్రవృత్తిని, ఆరపన్తీ=చెప్పుచున్నదో, తయా=ఆ రశనచే, దేవాః=దేవతలు, సుతమ్=త్రిరాత్రాఖ్యమైన సోమయాగమును, ఆ బభూవుః=అంతటను పొందిరి.

తాత్పర్యము: పూర్వపు ఋత్విజులు యజ్ఞములందు యజమానుని ఆయువునిమిత్తము యజ్ఞమునకు సంబంధించిన ఈ రశనను గ్రహించిరి. "ఓ ఋత్విజులారా! శీఘ్రముగ యజ్ఞమును సమాప్తి చేయుఁడు" అని చెప్పుచున్నట్లుగ ఉన్నటువంటి ఆ రశనచే దేవతలు త్రిరాత్రాఖ్యమైన సోమయాగము నంతటను పొందిరి. మంత్రసిద్ధి కలుగుటకై అధ్వర్యుఁడు "ఇమామగృభ్ణన్" అను మంత్రమును పఠించవలెను.

3. అర్థము: (హే అశ్వ!=ఓ యశ్వమా!, త్వమ్=నీవు,) అభిధాః=బంధించఁబడుచున్నదానవు, అసి=అగుచున్నావు. భువనమ్=భువనరూపము, అసి=అగుచున్నావు. యన్తా=నియన్తవు, అసి=అగుచున్నావు. ధర్తా=ధరించుదానవు, అసి. సః=ఆ (అటువంటి) నీవు, సప్రథసమ్=విస్తారములో కూడిన, వైశ్వానరమ్=సర్వజన హితకారియైన, అగ్నిమ్=ఆహవనీయాగ్నిని, గచ్ఛ=పొందుము. స్వాహాకృతః భవ=(మాచే దేవతలకొఱకు) ఈయఁబడినదాన వగుము. పృథివ్యామ్=భూమియందు, యన్తా=నియామకుఁడైన, రాట్=రాజువుగా, అసి=అగుము. (లోడర్థమున లట్ ప్రయోగము వైదికము.) యన్తా యమనః అసి=గ్రహ నక్షత్రాదులను నియమించుటకు ఉద్యుక్తుఁడవు, నియమించుటకు సమర్థుఁడవును అగుము. ధర్తా ధరుణః అసి=స్వర్గస్థితులైన పురుషులను పోషించుట కుద్యుక్తుఁడవు, సమర్థుఁడవును కమ్ము. త్వా=అటువంటి నిన్ను, కృష్యై=సర్వనిష్పత్తి కొఱకు, (బధ్నామి=బంధించుచున్నాను.) క్షేమాయ=క్షేమము కొఱకు, త్వా, బధ్నామి. రయ్యై=పొందించఁదగిన ధనము కొఱకు, త్వా, బధ్నామి. పోషాయ=భోగపుష్టికొఱకు, త్వా, బధ్నామి. పృథివ్యై=పృథివీలోక ప్రాప్తికొఱకు, త్వా, బధ్నామి. అన్తరిక్షాయ= అంతరిక్షలోక ప్రాప్తికొఱకు, త్వా, బధ్నామి. దివే=ద్యులోక ప్రాప్తికొఱకు, త్వా, బధ్నామి. సతే=ముల్లోకములందు పూర్వము ఉన్న ధనము కొఱకు, త్వా, బధ్నామి. అసతే=ఇఁకముందు సంపాదించఁదగిన ధనముకొఱకు, త్వా, బధ్నామి. అద్భ్యః=ఉదకములకొఱకు, త్వా, బధ్నామి. ఓషధీభ్యః=ఓషధులకొఱకు, త్వా, బధ్నామి. విశ్వేభ్యః భూతేభ్యః=సర్వప్రాణులకొఱకు, త్వా, బధ్నామి.

తాత్పర్యము: ఓ యశ్వమా! నీవు బంధించఁబడినదాన వగుచున్నావు. నీవు ప్రజాపతి సంబంధివి కావున, ప్రజాపతి గుణము లన్నియు నీయందు కలవు. ప్రజాపతి భువన కారణ మగుటచే భువనరూపుఁడు. అంతర్యామి కనుక, యంత. పోషకుఁడగుటచే ధర్త. తద్ద్వారా నీవును అటువంటిదాన వగుచున్నావు. అటువంటి నీవు సర్వజన హితకారియు, విస్తృతుఁడు నయిన ఆహవనీయాగ్నిని పొందుము. (ఆహవనీయాగ్నియందు అశ్వాంగములు హోమము చేయఁబడును.) ఆ యగ్నిని పొంది దేవతలకొఱకు మాచే నీయఁబడినదాన వగుము. హుతమైన నీవు, భూమియందు నియామకుఁడైన రాజు వగుము. తదనంతరభావియైన అంతరిక్షమునందు గ్రహ నక్షత్రాదులను నియమించుటకు ఉద్యుక్తుఁడవు, నియమన సమర్థుఁడవు నగుము. అంతకంటెను ఉపరితనమైన ద్యులోకమునందు స్వర్గవాసులను పోషించుటకు ఉద్యుక్తుఁడవు, పోషణ సమర్థుఁడవును కమ్ము. అటువంటి నిన్ను సర్వనిష్పత్తికొఱకు, క్షేమాదుల కొఱకును బంధించుచున్నాను. క్షేమః=ప్రాప్తమైన ధనమును రక్షించుట. రయిః=ప్రాపణీయ ధనము. పోషః=ధన జన్యమైన భోగపుష్టి. సత్=త్రిలోకములందు ఇంతకు పూర్వము కల ద్రవ్యము. అసత్=ఇఁకముందు సంపాదనీయమైన ద్రవ్యము. ఇదియంతయు భావిజన్మ విషయము. ఉదకములు ఓషధులు ఏతజ్జన్మ విషయములు.

ఏకాదశానువాకము సమాప్తము.

అథ సప్తమకాణ్డే ప్రథమప్రపాఠకే ద్వాదశోఽనువాకః

మూలము: [1]విభూర్మాత్రా ప్రభూః పిత్రాఽశ్వోఽసి హయోఽస్యత్యోఽసి నరోఽస్యర్వాఽసి సప్తిరసి వాజ్యసి వృషాఽసి
నృమణా అసి యయుర్నామాస్యాదిత్యానాం పత్వాన్విహ్య[2]గ్నయే స్వాహా స్వాహేన్ద్రాగ్నిభ్యాగ్ం స్వాహా
ప్రజాపతయే స్వాహా విశ్వేభ్యో దేవేభ్యః స్వాహా సర్వాభ్యో దేవతాభ్య [3]ఇహ ధృతిః స్వాహేహ విధృతిః
స్వాహేహ రన్తిః స్వాహేహ రమతిః స్వాహా [4]భూరసి భువే త్వా భవ్యాయ త్వా భవిష్యతే త్వా
విశ్వేభ్యస్త్వా భూతేభ్యో [5]దేవా ఆశాపాలా ఏతం దేవేభ్యోఽశ్వం మేధాయ ప్రోక్షితం గోపాయత (౧)

[రన్తిః స్వాహా ద్వావిగ్ంశతిశ్చ]

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం సప్తమాష్టకే ప్రథమప్రపాఠకే ద్వాదశోఽనువాకః॥౧౨॥

వేదార్థదీపిక

అవతారిక: ఏకాదశానువాక వ్యాఖ్యానారంభమున ఏతత్ప్రపాఠకాంతమువఱకు అశ్వమేధ మంత్రములు తద్వ్యాఖ్యానము చెప్పఁబడు చున్నవని వివరించఁబడినది. కనుక ఈ ప్రపాఠకము చివవఱకు అవతారికలు ఉండవు.

1. అర్థము: (హే అశ్వ!=ఓ యశ్వమా!, త్వమ్=నీవు,) మాత్రా=పృథివీరూపమైన నీ తల్లిచేత, విభూః=వ్యాప్తి కలదానవు, పిత్రా=ద్యులోకరూపమైన తండ్రిచేత, ప్రభూః=ప్రభుత్వ శక్తి కలదానవును, అసి=అగుచున్నావు. ("ఇయం వై మాతా, అసౌ పితా" అను బ్రాహ్మణము ననుసరించి యిచట అశ్వమేధాశ్వమునందు పృథివీ ధర్మమైన విభుత్వము, ద్యులోక ధర్మమైన భోగప్రభుత్వమును ఉపచరించఁబడినవి.) హయః అసి=ముఖ్యాశ్వజాతి కలదాన వగుచున్నావు. (క్రమణార్థకమైన 'హి' ధాతువునుండి హయశబ్ద ముత్పన్నమైనది. కనుక సమీచీన క్రమణము కలదాన వగుచున్నావు. ఖురసౌకర్యముచే భూమియందు నీయాక్రమణము స్థిరమని భావము.) అత్యః అసి=సంతతము గమన శీలము కలదాన వగుచున్నావు. నరః అసి=నీపైని కూర్చున్నవారిని తీసికొనిపోవుదాన వగుచున్నావు. అర్వా అసి=సమీచీన గతి కలదాన వగుచున్నావు. సప్తిః=సర్వయుద్ధ కార్యములందు సంబద్ధవు, అసి. వాజీ=వేగము కలదానవు, అసి. వృషా=పుంస్త్వ సామర్థ్యము కలదానవు, అసి నృమణాః=నరులచే మననము చేయఁబడుదానవు, అసి. యయుః నామ= 'స్వర్గప్రాపకము' అనునదియే నీకు ప్రియమైన నామము. "యయుర్నామాసీ త్యాహ ఏతద్వా అశ్వస్య ప్రియం నామధేయమ్" అని బ్రాహ్మణము చెప్పినది.(ఈదృశః త్వమ్=ఇటువంటి నీవు,) ఆదిత్యానామ్=ప్రతిమాసమునందుండు నట్టి ద్వాదశాదిత్యులయొక్క, పత్వ అను=అంతరిక్ష గమనము ననుసరించి, ఇహి=వెళ్లుము. ("అత=సాతత్యగమనే" అను ధాతువునుండి 'అత్యః' అను శబ్దము పుట్టినది.)

తాత్పర్యము: అశ్వమేధమునందు అశ్వమును విశసనము చేసి తదవయవములను హోమము చేయునపుడు యజ్వ ఆ యశ్వముతో పైని చెప్పినవిధముగ అనును. ఆ యశ్వము ఇచట 'విభు' రిత్యాదులచే వర్ణించఁబడినది. మిగిలిన తాత్పర్యము అర్థమునందే వివరించఁబడినది.

2. అర్థము: అగ్నయే=అగ్నికొఱకు, స్వాహా=ఈ ఆహుతి హుతమగుఁగాక. ఇన్ద్రాగ్నిభ్యామ్=ఇంద్రాగ్నులకొఱకు, స్వాహా. ప్రజాపతయే=ప్రజాపతికొఱకు, స్వాహా. విశ్వేభ్యః దేవేభ్యః=విశ్వేదేవ నామక దేవతలకొఱకు, స్వాహా. సర్వాభ్యః దేవతాభ్యః=సర్వదేవతలకొఱకు, స్వాహా.

తాత్పర్యము: అగ్న్యాది దేవతలకు ఈ హవిస్సు సమర్పించఁబడినదని భావము. ఇవి అయిదు మంత్రములు. "అగ్నయే స్వాహా" అని స్వాహాంతమైనది ప్రథమ మంత్రము. మిగిలిన స్వాహాదులైనవి నాలుగు మంత్రములు. ఈ పంచ మంత్రములచేతను హోమము చేయవలెను. ఇవి పూర్వహోమములు.

3. అర్థము: ఇహ=ఈ అశ్వముయొక్క దక్షిణ పూర్వపాదమునందు, ధృతిః=ధరణము (స్థైర్యము), భవతు=ఉండుఁగాక. స్వాహా=అందుకై ఇది బాగుగ హుతమగుఁగాక. ఇహ=ఈ దక్షిణ పృష్ఠపాదమునందు, విధృతిః=విశేషముగ స్థైర్యము, అస్తు=కలుగుఁగాక. స్వాహా=ఆస్థైర్యమునకై యీ హవిస్సు హుత మగుఁగాక. ఇహ=ఈ ఉత్తర పృష్ఠపాదము నందు, రన్తిః=రమణము, అస్తు=కలుగుఁగాక, స్వాహా. ఇహ=ఈ ఉత్తర పూర్వపాదమునందు. రమతిః=అత్యంత స్థిరమైన రమణము, అస్తు=కలుగుఁగాక. స్వాహా.

తాత్పర్యము: అశ్వమేధ యాగకర్త రథకార గృహమునందలి అశ్వముయొక్క నాలుగు పాదములందు నాలుగు హోమములు చేయవలెను. "ఇహ ధృతిః స్వాహా" ఇత్యాది మంత్రములు నాలుగు. తాత్పర్యము సులభము.

4. అర్థము: హే అశ్వ!=ఓ అశ్వమా!, త్వమ్=నీవు, భూః=అతీతానాగత వర్తమాన శ్రేయస్సులను కలుగఁజేయుదానవు, అసి=అగుచున్నావు. భువే=అతీత శ్రేయస్సుకొఱకు, త్వా=నిన్ను, ఉత్సృజామి=విడుచుచున్నాను. భవ్యాయ=వర్తమాన శ్రేయస్సుకొఱకు, త్వా=నిన్ను, ఉత్సృజామి=విడుచుచున్నాను. భవిష్యతే=భవిష్యచ్ఛ్రేయస్సుకొఱకు, త్వా=నిన్ను, ఉత్సృజామి=విడుచుచున్నాను. విశ్వేభ్యః భూతేభ్యః=సర్వప్రాణుల స్వాధీనత్వము కొఱకు, త్వా=నిన్ను, ఉత్సృజామి=విడుచుచున్నాను.

తాత్పర్యము: మూఁడవ వాక్యమునందలి నాలుగు మంత్రములచేత రథకార గృహమునందలి అశ్వముయొక్క నాలుగు పాదములందు హోమముచేసి, ఈ భూరసీత్యాది మంత్రములను పఠించుచు ఆ యశ్వమును విడువవలెను. ఇచట భూ శబ్దము అతీత వాచకము. భవ్య శబ్దము వర్తమాన వాచకము. భవిష్యచ్ఛబ్దము ఆగామి వాచకము. ఈ త్రివిధ శ్రేయస్సు సిద్ధించుటకై అశ్వమును విడుచుచున్నానని భావము. "విశ్వేభ్యస్త్వా భూతేభ్యః" అను నది మంత్రశేషపాఠము.

5. అర్థము: ఆశాపాలాః=దిక్కులందు పరిపాలనము చేయునట్టి, హే దేవాః=దేవమూర్తిధారులైన ఓ రాజపుత్రులారా!, మేధాయ=యజ్ఞముకొఱకు, ప్రోక్షితమ్= ప్రోక్షించఁబడిన, ఏతమ్=ఈ అశ్వమును, దేవేభ్యః=దేవతలకొఱకు, గోపాయత= రక్షించుఁడు.

తాత్పర్యము: నానా దిక్కులందు పరిపాలకులుగా ఉన్నవారును, దేవమూర్తి ధారులును, రత్నాద్యాభరణ భూషితులును, శతసంఖ్యాకులునగు ఓ రాజపుత్రులారా! యజ్ఞము కొఱకు ప్రోక్షించఁబడిన ఈ యశ్వమును దేవతల నిమిత్తము రక్షించుఁడు. అశ్వమేధ యాగకర్త పూర్వోక్తవిధముగ అశ్వమును, నాలుగు పాదములందు హోమము చేసి విడుచుచున్నానని చెప్పుచు "దేవా ఆశాపాలాః" అను మంత్రముచే రత్నాద్యాభరణ భూషితులైన శతసంఖ్యాక రాజపుత్రుల కప్పగించవలెను. త్రేతాయుగమున శ్రీరాముఁడు చేసిన అశ్వమేధము, ద్వాపర యుగమున ధర్మరాజు ఆచరించిన అశ్వమేధమును ఇట్టివే.

ద్వాదశానువాకము సమాప్తము.

అథ సప్తమకాణ్డే ప్రథమప్రపాఠకే త్రయోదశోఽనువాకః

మూలము: [1] ఆయనాయ స్వాహా ప్రాయణాయ స్వాహోద్ద్రావాయ స్వాహోద్ద్రుతాయ స్వాహా శూకారాయ స్వాహా శూకృతాయ స్వాహా పలాయితాయ స్వాహాఽఽపలాయితాయ స్వాహాఽఽవల్గతే స్వాహా పరావల్గతే స్వాహాఽఽయతే స్వాహా ప్రయతే స్వాహా సర్వస్మై స్వాహా ॥(౧)॥

[ఆయనాయోత్తరమాపలాయితాయ షడ్విగ్ంశతిః।]

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం సప్తమాష్టకే ప్రథమప్రపాఠకే త్రయోదశోఽనువాకః॥౧౩॥

వేదార్థదీపిక

1. అర్థము: ఆయనాయ=అభిముఖముగ గమనము గల అశ్వముకొఱకు, స్వాహా=ఈ హవిస్సు బాగుగ హుతమగుఁగాక. ప్రాయణాయ=ప్రకృష్టమైన ఆయనము గల అశ్వము (ప్రీతి) కొఱకు, స్వాహా. ఇట్లే చతుర్థ్యంతములైన ఉద్ద్రావాది శబ్దము లన్నియు అశ్వవిశేషణములు. అట్టి అశ్వముయొక్క ప్రీతికై ఈ హవిస్సు బాగుగ హుతమగుఁగాక అని సమన్వయము. గమనము రెండు విధములు. మందగమనము ఆయన శబ్దముచే అభిహితమైనది. తీవ్రగమనము ప్రాయణ' శబ్దార్థము. కొన్ని ధూర్తములైన అశ్వములు అశ్వచోదకునిచే తాడితములై గమనమును ఇచ్ఛయించనివియై పూర్వపాదములను పైకి ఎత్తుచుండును. వాని గమనము ఉద్ద్రావ మనఁబడును. మఱికొన్ని తదితర పాదముల నెత్తుచుండును. వానిగమనము ఉద్ద్రుత మనఁబడును. కొరడాచే కొట్టఁబడిన అశ్వము ఉద్ద్రవణమునకై చేయు శబ్దముయొక్క అనుకరణమును సూచించునది శూకారము. శుకృతముకూడ ఇటువంటిదియే. ధావనమ్=పురోభాగమునకు వేగముగ పరుగిడుట. ఆపలాయనమ్=అభిముఖముగ వేగముగ పరుగిడుట. ఆవల్గనమ్=అభిముఖముగ నాల్గుపాదములను ఒక్కపర్యాయము పైకి ఎత్తుట. పరావల్గనమ్=పరాఙ్ముఖముగ నాల్గుపాదములను పైకెత్తుట. ప్రారంభమున చెప్పఁబడిన ఆయన ప్రాయణ శబ్దముల అర్థములే ఆయత్ ప్రయత్ శబ్దములకు కూడ. అది అతీత విషయము. ఇది వర్తమాన విషయము. సర్వస్మై=సర్వప్రకార గమన విశేషయుక్తమైన అశ్వముయొక్క ప్రీతికొఱకు, స్వాహా.

తాత్పర్యము: ఈ అనువాకమునందు "ఆయనాయ స్వాహా" అని స్వాహాంతమువఱకుఁగల ఒక్కొక్క వాక్యము ఒక్కొక్క మంత్రము. ఒక్కొక్క మంత్రమును పఠించుచు ఉత్కృష్టమైన అశ్వము ప్రీతికొఱకు హోమము చేయవలెను. ఇవి ఉత్కృష్ట గమన విషయము లగుటచే ఈ హోమములకు ఉద్ద్రావములను నామధేయ మేర్పడినది. కనుకనే కల్పసూత్రము "ఆయనాయ స్వాహా ప్రాయణాయ స్వాహేత్యుద్ద్రావాన్" అని చెప్పినది.

త్రయోదశానువాకము సమాప్తము.

అథ సప్తమకాణ్డే ప్రథమప్రపాఠకే చతుర్దశోఽనువాకః

మూలము: [1]అగ్నయే స్వాహా సోమాయ స్వాహా వాయవే స్వాహాఽపాంమోదాయ స్వాహా సవిత్రే స్వాహా సర
స్వత్యై స్వాహేన్ద్రాయ స్వాహా బృహస్పతయే స్వాహా మిత్రాయ స్వాహా వరుణాయ స్వాహా సర్వస్మై
స్వాహా ॥(౧)॥

[అగ్నయే వాయవేఽపాం మోదాయేన్ద్రాయ త్రయోవిగ్ంశతిః]

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం సప్తమాష్టకే ప్రథమప్రపాఠకే చతుర్దశోఽనువాకః॥౧౪॥

వేదార్థదీపిక

అర్థము: అగ్నయే=అగ్నికొఱకు, స్వాహా=ఈ హవిస్సు బాగుగ హుతమగుఁగాక. ఇట్లే సోమాది దేవతలకొఱకు ఈ హవిస్సు బాగుగ హుతమగుఁగాక యని సమన్వయము. అపాంమోదాయ=పర్జన్యదేవునికొఱకు. సర్వస్మై=సర్వదేవతల కొఱకు, అనుక్త పూర్వహోమాంగ దేవతల సంగ్రహమునకై "సర్వస్మై" అని ప్రయుక్తమైనది. పూర్వమువలెనే ఇచటఁ గూడ స్వాహాంతమువఱకుఁ గల ఒక్కొక్క వాక్యము ఒక్కొక్క మంత్రము. ప్రతిమంత్రమును పఠించుచు హోమము చేయవలెను. ఈ హోమములు పూర్వహోమము లనఁబడును. తాత్పర్యము సులభము.

చతుర్దశానువాకము సమాప్తము.

అథ సప్తమకాణ్డే ప్రథమప్రపాఠకే పఞ్చదశోఽనువాకః

మూలము: [1]పృథివ్యై స్వాహాఽన్తరిక్షాయ స్వాహా దివే స్వాహా సూర్యాయ స్వాహా చన్ద్రమసే స్వాహా నక్షత్రేభ్యః స్వాహా ప్రాచ్యై దిశే స్వాహా దక్షిణాయై దిశే స్వాహా ప్రతీచ్యై దిశే స్వాహోదీచ్యై దిశే స్వాహోర్ధ్వాయై దిశే స్వాహా దిగ్భ్యః స్వాహాఽవాన్తరదిశాభ్యః స్వాహా సమాభ్యః స్వాహా శరద్భ్యః స్వాహాఽహో రాత్రేభ్యః స్వాహా ఽర్ధమాసేభ్యః స్వాహా మాసేభ్యః స్వాహర్తుభ్యః స్వాహా సంవత్సరాయ స్వాహా సర్వస్మై స్వాహా ॥(౧)॥

[పృథివ్యై సూర్యాయ నక్షత్రేభ్యః ప్రాచ్యై సప్తచత్వారిగ్ంశత్।]

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం సప్తమాష్టకే ప్రథమప్రపాఠకే పఞ్చదశోఽనువాకః॥(౧౫)॥

వేదార్థదీపిక

1 అర్థము: పృథివ్యై=పృథివీదేవతకొఱకు, స్వాహా=ఈ హవిస్సు బాగుగ హుతమగుఁగాక. ఇట్లే అంతరిక్షాది దేవతలకొఱకు స్వాహుతమని సమన్వయము. ఇచటఁ గూడ స్వాహాంతములు మంత్రములు. ఈ మంత్రములను పఠించుచు హోమము చేయవలెను. ప్రాచ్యాది శబ్దములు దిగ్విశేష వాచకములు. దిక్చబ్దము దిక్సామాన్య వాచకము. సమా శరత్సంవత్సర శబ్దములు సంవత్సర వాచకములే కాని, ఇచట సౌర చాంద్ర నాక్షత్ర విషయములుగా గ్రహించవలెను. సర్వశబ్దము అనుక్తకాల విషయము. తాత్పర్యము స్పష్టము.

పంచదశానువాకము సమాప్తము.

అథ సప్తమకాణ్డే ప్రథమప్రపాఠకే షోడశోఽనువాకః

మూలము: [1] అగ్నయే స్వాహా సోమాయ స్వాహా సవిత్రే స్వాహా సరస్వత్యై స్వాహా పూష్ణే స్వాహా బృహస్పతయే స్వాహా ఉపాంమోదాయ స్వాహా వాయవే స్వాహా మిత్రాయ స్వాహా వరుణాయ స్వాహా సర్వస్మై స్వాహా (౧)

[అగ్నయే సవిత్రే పూష్ణేఽ పాంమోదాయ వాయవే త్రయోవిగ్ంశతిః।]

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం సప్తమాష్టకే ప్రథమప్రపాఠకే షోడశోఽనువాకః॥౧౬॥

వేదార్థదీపిక

1. అర్థము: ఈ యనువాకమునందలి మంత్రములు అశ్వమేధ యాగమునకు సంబంధించిన పూర్వదీక్షా విషయములు. పూర్వ హోమానువాకము (14వ అనువాకము) వలెనే ఈ యనువాకమునకు కూడ అర్థతాత్పర్యములు చెప్పుకొనవలెను. అగ్న్యాది పదము లన్నియు తత్తద్దేవతా వాచకములు. ఈ మంత్రములను పఠించుచు పూర్వదీక్ష నుద్దేశించి హోమము చేయవలెను.

షోడశానువాకము సమాప్తము.

అథ సప్తమకాణ్డే ప్రథమప్రపాఠకే సప్తదశోఽనువాకః

మూలము: [1]పృథివ్యై స్వాహా౽న్తరిక్షాయ స్వాహా దివే స్వాహా౽గ్నయే స్వాహా సోమాయ స్వాహా సూర్యాయ స్వాహా చన్ద్రమసే స్వాహా౽హ్నే స్వాహా రాత్రియై స్వాహర్జవే స్వాహా సాధవే స్వాహా సుక్షిత్యై స్వాహా క్షుధే స్వాహా౽౽శితిమ్నే స్వాహా రోగాయ స్వాహా హిమాయ స్వాహా శీతాయ స్వాహా౽౽తపాయ స్వాహా౽రణ్యాయ స్వాహా సువర్గాయ స్వాహా లోకాయ స్వాహా సర్వస్మై స్వాహా ॥(౧)॥

[పృథివ్యా అగ్నయే ఽహ్నే చతుశ్చత్వారిగ్ంశత్।]

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం సప్తమాష్టకే ప్రథమప్రపాఠకే సప్తదశోఽనువాకః॥(౧౭)॥

వేదార్థదీపిక

1. అర్థము : పృథివ్యై= పృథివీ దేవతకొఱకు, స్వాహా=ఈ హవిస్సు స్వాహుతమగుఁగాక. ఇట్లే అంతరిక్షాది దేవతలకొఱకు ఈ హవిస్సు స్వాహుతమని భావము. ఋజవే=పృథివీ లోకముకొఱకు. సాధవే=అంతరిక్ష లోకముకొఱకు. సుక్షిత్యై=ద్యులోకముకొఱకు. "ఇయం వా ఋజుః౹ అన్తరిక్షగ్ంసాధుః౹ అసౌ సుక్షితిః౹" అని బ్రాహ్మణము. అశితిమ్నే=క్షున్నివారకమైన అశితృత్వముకొఱకు. సువర్గము=పుణ్యఫలభూతము. లోకశబ్దము లోకసామాన్యవాచకము. "అగ్నయే స్వాహా" "పృథివ్యై స్వాహా" అను 14, 15, అనువాకములు పూర్వహోమ విషయములు. ఈ పూర్వ హోమములు చేసిన యజమానుఁడు పూర్వమే తనను ద్వేషించుచున్న శత్రువు నతిక్రమించును. "అగ్నయే స్వాహా" "పృథివ్యై స్వాహా" అను 16, 17 అనువాకములు దీక్షా విషయములు. వీనిలో "అగ్నయే స్వాహా సోమాయ స్వాహా" అను మంత్రములచే పూర్వదీక్ష నుద్దేశించి హోమము చేయవలెను. ఈ హోమములచే యజ్వ పూర్వమే తనను ద్వేషించుచున్న శత్రువు నతిక్రమించును. "పృథివ్యై స్వాహా ఽన్తరిక్షాయ స్వాహా" అను మంత్రములచే ఏకవింశిని దీక్ష నుద్దేశించి హోమము చేయవలెను.

సప్తదశానువాకము సమాప్తము.

అథ సప్తమకాణ్డే ప్రథమప్రపాఠకే ఽష్టాదశోఽనువాకః

మూలము: [1]భువో దేవానాం కర్మణాఽపసర్తస్య పథ్యాఽసి వసుభి ర్దేవేభి ర్దేవతయా గాయత్రేణ త్వా ఛన్దసా యునజ్మి వసన్తేన త్వర్తునా హవిషా దీక్షయామి [2]రుద్రేభి ర్దేవేభి ర్దేవతయా త్రైష్టుభేన త్వా ఛన్దసా యునజ్మి గ్రీష్మేణ త్వర్తునా హవిషా దీక్షయామ్యాదిత్యేభి ర్దేవేభి ర్దేవతయా జాగతేన త్వా ఛన్దసా యునజ్మి వర్షాభి స్త్వర్తునా హవిషా దీక్షయామి విశ్వేభి ర్దేవేభి ర్దేవతయాఽఽనుష్టుభేన త్వా ఛన్దసా యునజ్మి(౧)శరదా త్వర్తునా హవిషా దీక్షయామ్యఙ్గిరోభి ర్దేవేభి ర్దేవతయా పాఙ్క్తేన త్వా ఛన్దసా యునజ్మి హేమన్తశిశిరాభ్యాం త్వర్తునా హవిషా దీక్షయామ్యా[3]ఽహం దీక్షామరుహమృతస్య పత్నీం గాయత్రేణ ఛన్దసా బ్రహ్మణా చర్తగ్ం సత్యేఽధాగ్ం సత్యమృతేఽధామ్ । [4]మహీమూ షు సుత్రామాణ [5]మిహ ధృతిః స్వాహేహ విధృతిః స్వాహేహ రన్తిః స్వాహేహ రమతిః స్వాహా ॥(౨)॥

[ఆనుష్టుభేన త్వా ఛన్దసా యునజ్మ్యేకాన్నపఞ్చాశచ్చ।]

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం సప్తమాష్టకే ప్రథమప్రపాఠకే ఽష్టాదశోఽనువాకః॥౧౮॥

వేదార్థదీపిక

1. అర్థము: [హే దీక్షే!=ఓ దీక్షా!, త్వమ్=నీవు] దేవానామ్=దేవతల సంబంధియగు, కర్మణా=కర్మచేత, ఋతస్య=యజ్ఞసంబంధియైన, అపసా=వ్యాపారముచేతను, భువః=కూడినదానవగుము. (త్వమ్=నీవు,)పథ్యా=దేవతలకు, యజ్ఞమునకు, హితము, అసి=అగుచున్నావు. అహమ్=నేను, వసుభిః=వసుసంజ్ఞకులైన, దేవేభిః=దేవతలతోడను, దేవతయా=దీక్షాభిమాని దేవతతోను, గాయత్రేణ ఛన్దసా=గాయత్రీ చ్ఛందస్సుతోను, త్వా=నిన్ను, యునజ్మి=కలుపుచున్నాను. వసన్తేన ఋతునా=వసంత ఋతువుతో, [సహితః అహమ్=కూడిన నేను,] త్వా=నిన్ను, హవిషా=హవిస్సుచే, దీక్షయామి=సంస్కరించుచున్నాను.

తాత్పర్యము: ఓ దీక్షా! నీవు దేవతల కర్మతోను, యజ్ఞవ్యాపారముతోను కూడియున్నావు. వసంతర్తువుతో కూడియున్న నేను నిన్ను హవిస్సుచే సంస్కరించుచున్నాను. [ఈ యనువాకమునందు ఎనిమిది మంత్రములు కలవు. వానిలో ఇది ప్రథమ మంత్రము. కృష్ణాజినము నధిరోహించుచున్న యజమానుని ఈ యెనిమిది మంత్రములచేతను అభిమంత్రించవలెను.]

2. అర్థము: హే దీక్షే!, త్వమ్, దేవానామ్, కర్మణా, ఋతస్య అపసా భువః. త్వమ్, పథ్యా, అసి, (ఈ భాగము పూర్వ మంత్రమునుండి అనువృత్తమైనది. అర్థము పూర్వోక్తము.) అహమ్=నేను, రుద్రేభిః దేవేభిః=రుద్ర నామక దేవతలతోను, దేవతయా=దీక్షాభిమాని దేవతతోను, త్రైష్టుభేన ఛన్దసా=త్రిష్టుప్ ఛందస్సుతోను, త్వా=నిన్ను, యునజ్మి=కూడినదానినిగా చేయుచున్నాను. గ్రీష్మేణ ఋతునా=గ్రీష్మర్తువుతో, [సహితః అహమ్=కూడియున్న నేను,] హవిషా=హవిస్సుచే, దీక్షయామి=సంస్కరించుచున్నాను. [3]హే దీక్షే! త్వమ్, దేవానామ్, కర్మణా, ఋతస్య, అపసా, భువః. త్వమ్, పథ్యా అసి. అహమ్, ఆదిత్యేభిః దేవేభిః=ఆదిత్య నామక దేవతలతోను, దేవతయా, జాగతేన ఛన్దసా=జగతీ ఛ్చందస్సుతోను, త్వా, యునజ్మి. వర్షాభిః ఋతునా=వర్షర్తువుతో, సహితః, అహమ్, త్వా, హవిషా, దీక్షయామి. [అర్థము పూర్వోక్తము] [4]హే దీక్షే, త్వమ్, దేవానామ్, కర్మణా, ఋతస్య, అపసా, భువః. త్వమ్, పథ్యా అసి. అహమ్, విశ్వేభిః దేవేభిః=విశ్వేనామక దేవతలతోను, దేవతయా, ఆనుష్టుభేన ఛన్దసా=అనుష్టుప్ ఛందస్సుతోను, త్వా, యునజ్మి. శరదా ఋతునా=శరదృతువుతో, సహితః, అహమ్, త్వా, హవిషా, దీక్షయామి. [5]హే దీక్షే! త్వమ్, దేవానామ్, కర్మణా, ఋతస్య, అపసా, భువః. త్వమ్, పథ్యా, అసి. అహమ్, అఙ్గిరోభిః దేవేభిః=అంగిరో నామక దేవతలతోను, దేవతయా, పాఙ్క్తేన ఛన్దసా=పంక్తిచ్ఛందస్సుతోను, త్వా, యునజ్మి. హేమన్త శిశిరాభ్యామ్=హేమంత శిశిర ఋతువులతో సహితః అహమ్, త్వా, దీక్షయామి.

తాత్పర్యము: ఓ దీక్షా!, నీవు దేవతల కర్మతోను, యజ్ఞవ్యాపారముతోను కూడియుందుము. నీవు దేవతలకు, యజ్ఞమునకును హితకారిణివి. నిన్ను రుద్రాది దేవతలతోను, దీక్షాభిమాని దేవతతోను, జగతీచ్ఛందస్సుతోను కలుపుచున్నాను. గ్రీష్మర్తువుతో కూడియున్న నేను నిన్ను హవిస్సుచే సంస్కరించుచున్నాను. 3,4,5, మంత్రములకు కూడ ఈ విధముగనే తాత్పర్యమును గ్రహించవలెను. 'వర్షాభిః'- వర్షా శబ్దము నిత్యబహువచనాంతము. స్త్రీవాచకము.

3. అర్థము: అహమ్=యజమానుఁడనైన నేను, గాయత్రేణ ఛన్దసా=గాయత్రీ ఛ్చందస్సుచేతను, బ్రహ్మణా=ఛందోరహిత మంత్రము చేతను, అనుగృహీతస్సన్=అనుగ్రహించఁబడినవాఁడనగుచు, ఋతస్య. పత్నీమ్=యజ్ఞమును పాలించునట్టి, దీక్షామ్=నియమ విశేషరూప దీక్షను, ఆరుహమ్=ఆరోహించితిని(అవలంబించితిని). ఋతమ్=నా ఋతమును (మనస్సుచే ఆలోచించఁబడుచున్న వస్తుతత్త్వమును), సత్యే=సత్యమునందు (వాక్కుచే చెప్పఁబడుచున్న వస్తుతత్త్వమునందు), అధామ్=స్థాపించుచున్నాను. (వర్తమానార్థమున భూతార్థక లఙ్ ప్రయోగము ఛాందసము). సత్యమ్=సత్యమును, ఋతే=ఋతమునందు, అధామ్=స్థాపించుచున్నాను.

తాత్పర్యము: యజమానుఁడనైన నేను గాయత్రీ ఛ్చందస్సుచేతను, ఛందోరహితమైన మంత్రముచేతను అనుగ్రహించఁబడిన వాఁడనగుచు యజ్ఞమును పాలించునట్టి నియమ విశేషరూప దీక్షను వహించితిని. నేను ఎల్లప్పుడు మనస్సుచే వస్తుతత్త్వము నాలోచించి అనంతరము పలుకుదును. ఆ విధముగనే వాక్కుచేఁగూడ వస్తుతత్త్వమును చెప్పి అనంతరము అన్యవస్తుతత్త్వమును ఆలోచించుచున్నాను.(ఇది ఆఱవ మంత్రము)

4. అర్థము: "మహీ మూ షు" అనునది "మహీమూ షు మాతరమ్"అను మంత్రము యొక్క ప్రతీకము. "సుత్రామాణమ్" అనునది "సుత్రామాణం పృథివీం ద్యామ్" అను మంత్రముయొక్క ప్రతీకము. ఈ రెండు మంత్రములు "వైశ్వానరో న ఊత్యా"అను అనువాకమునందు వ్యాఖ్యానించఁబడినవి. ఇచట సప్తమాష్టమ మంత్రముల ప్రతీకములు చూపఁబడినవి.

5. అర్థము: [1]ఇహ, ధృతిః, స్వాహా. [2]ఇహ, విధృతిః, స్వాహా. [3]ఇహ, రన్తిః, స్వాహా. [4]ఇహ, రమతిః, స్వాహా. ఈ నాలుగు మంత్రములు ద్వాదశానువాక వ్యాఖ్యానమున వివరించఁబడినవి. ఇవి ధృతి మంత్రములు. సాయంకాలమున ఈ ధృతిమంత్రముల నుచ్చరించుచు హోమములు చేయఁబడుచుండఁగా రాజన్యుఁడు వీణాగానము చేయవలెను.

అష్టాదశానువాకము సమాప్తము.

అథ సప్తమకాణ్డే ప్రథమప్రపాఠక ఏకోనవింశానువాకః

మూలము: 1 ఈంకారాయ స్వాహేంకృతాయ స్వాహా క్రన్దతే స్వాహాఽవక్రన్దతే స్వాహా ప్రోథతే స్వాహా ప్రప్రోథతే స్వాహా
గన్ధాయ స్వాహా ఘ్రాతాయ స్వాహా ప్రాణాయ స్వాహా వ్యానాయ స్వాహాఽపానాయ స్వాహా సందీయమా
నాయ స్వాహా సందితాయ స్వాహా విచృత్యమానాయ స్వాహా విచృత్తాయ స్వాహా పలాయిష్యమాణాయ
స్వాహా పలాయితాయ స్వాహోపరగ్ంస్యతే స్వాహో పరతాయ స్వాహా నివేక్ష్యతే స్వాహా నివిశమానాయ
స్వాహా నివిష్టాయ స్వాహా నిషత్స్యతే స్వాహా నిషీదతే స్వాహా నిషణ్ణాయ స్వాహా (౧) ఆసిష్యతే
స్వాహాఽఽసీనాయ స్వాహాఽఽసితాయ స్వాహా నిపత్స్యతే స్వాహా నిపద్యమానాయ స్వాహా నిపన్నాయ
స్వాహా శయిష్యతే స్వాహా శయానాయ స్వాహా శయితాయ స్వాహా సంమీలిష్యతే స్వాహా సంమీలతే
స్వాహా సంమీలితాయ స్వాహా స్వప్స్యతే స్వాహా స్వపతే స్వాహా సుప్తాయ స్వాహా ప్రభోత్స్యతే స్వాహా
ప్రబుధ్యమానాయ స్వాహా ప్రబుద్ధాయ స్వాహా జాగరిష్యతే స్వాహా జాగ్రతే స్వాహా జాగరితాయ స్వాహా
శుశ్రూషమాణాయ స్వాహా శృణ్వతే స్వాహా శ్రుతాయ స్వాహా వీక్షిష్యతే స్వాహా (౨)వీక్షమాణాయ
స్వాహా వీక్షితాయ స్వాహా సగ్ంహాస్యతే స్వాహా సంజిహానాయ స్వాహోజ్జిహానాయ స్వాహా వివర్త్స్యతే
స్వాహా వివర్తమానాయ స్వాహా వివృత్తాయ స్వాహోత్థాస్యతే స్వాహోత్తిష్ఠతే స్వాహోత్థితాయ స్వాహా
విధవిష్యతే స్వాహా విధూన్వానాయ స్వాహా విధూతాయ స్వాహోత్క్రగ్ంస్యతే స్వాహోత్క్రామతే
స్వాహోత్క్రాన్తాయ స్వాహా చఙ్క్రమిష్యతే స్వాహా చఙ్క్రమ్యమాణాయ స్వాహా చఙ్క్రమితాయ

స్వాహా కణ్డూయిష్యతే స్వాహా కణ్డూయమానాయ స్వాహా కణ్డూయితాయ స్వాహా నికషిష్యతే స్వాహా నికషమాణాయ స్వాహా నికషితాయ స్వాహా యదత్తి తస్మై స్వాహా యత్పిబతి తస్మై స్వాహా యన్మేహతి తస్మై స్వాహా యచ్ఛకృత్కరోతి తస్మై స్వాహా రేతసే స్వాహా ప్రజాభ్యః స్వాహా ప్రజననాయ స్వాహా సర్వస్మై స్వాహా (3)॥

[నిషణ్ణాయ స్వాహా వీక్షిష్యతే స్వాహా నికషమాణాయ స్వాహా సప్తవిగ్ంశతిశ్చ।]

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం సప్తమాష్టకే ప్రథమప్రపాఠక ఏకోనవింశోఽనువాకః॥(౧౯)॥

వేదార్థదీపిక

1. అర్థము : ఈంకారాయ=ఉత్సృష్టమైన అశ్వముయొక్క ఈంకారముకొఱకు, స్వాహా=ఈ హవిస్సు హుతమగుఁగాక. ధృతి హోమానంతరము అశ్వము విడువఁబడినదని ద్వాదశానువాకమునందు చెప్పఁబడినది. విడువఁబడిన ఆ యశ్వము తిరుగుచు చేయునట్టి చేష్టల నుద్దేశించి "ఈకారాయ స్వాహా" ఇత్యాది మంత్రములచే హోమములు చేయవలెను. కఠిన పదముల కర్థము మాత్ర మిచట వ్రాయఁబడుచున్నది. అశ్వము ఖాద్యమైన తృణాదికమును చూచి వెళ్లుటకు మందమైన శబ్దమును చేయును. ఆ మంద శబ్దముయొక్క అనుకరణము ఈంకారముచే చెప్పఁబడినది. అది వర్తమానము. అతీతమైనది ఈంకృతము. క్రన్దతే=ఆఁడు గుఱ్ఱమును చూచి ఉత్సాహముతో బిగ్గఱగా అఱచునట్టి అశ్వము కొఱకు. అవక్రన్దతే=విరోధియైన అశ్వమును చూచి క్రోధముతో బిగ్గఱగా అఱచునట్టి అశ్వముకొఱకు. ప్రోథతే=గమన సమయమున నాసాపుటములందు శ్వాసమును విడుచుచున్న అశ్వముకొఱకు. ప్రప్రోథతే=ఆ శ్వాసమునే అనుస్యూతముగ విడుచుచున్న అశ్వముకొఱకు. తృణభక్షణమునందలి శ్వాస శబ్దము కూడ ప్రప్రోథనమని చెప్పవచ్చును. గన్ధః=అశ్వాంతరాఘ్రాణము. ఘ్రాతః=అతీతమైన ఆ ఆఘ్రాణము. ప్రాణాపాన వ్యానములు ఊర్ధ్వాధోమధ్య వృత్తులు. సందీయమానః=బంధించఁబడుచున్న అశ్వము. సన్దితః=బద్ధమైన అశ్వము. విచృత్యమానః=బంధనమునుండి విడువఁబడుచున్నది. విచృత్తః= విడువఁబడినది.

పలాయిష్యమాణః=పరుగెత్తుటకు ఉద్యతమైనది. పలాయితః=పరుగెత్తినది. ఉపరమః=పరుగెత్తుటను విరమించుట. ఉపరంస్యతే=పరుగెత్తుటను విరమించఁబోవు నశ్వముకొఱకు. ఉపరతాయ=పరుగెత్తుటను విరమించిన అశ్వముకొఱకు. నివేక్ష్యతే=శాలాప్రవేశము చేయఁబోవు నశ్వముకొఱకు. నివిశమానాయ=శాలాప్రవేశము చేయుచున్న అశ్వముకొఱకు. నివిష్టాయ=శాలాప్రవేశము చేసిన అశ్వముకొఱకు. నిషత్స్యతే=(శాలయందు ప్రవేశించి అందు) ఉండఁబోవు అశ్వముకొఱకు. నిషీదతే=ఉంటున్న అశ్వము కొఱకు. నిషణ్ణాయ= (శాలయందు) ఉన్నట్టి అశ్వము కొఱకు. ఆసిష్యతే=క్షణమాత్రము పాదములను ముడుచుకొనఁబోవు అశ్వముకొఱకు. ఆసీనాయ=క్షణమాత్రము పాదములను ముడుచుకొనుచున్న అశ్వము కొఱకు. ఆసితాయ=క్షణమాత్రము పాదములను ముడుచుకొనిన అశ్వము కొఱకు. నిపత్స్యతే=పార్శ్వభాగమును భూమికి స్పృశించఁబోవు అశ్వముకొఱకు. నిపద్యమానాయ=పార్శ్వమును

భూమికి తాఁకించుచున్న అశ్వముకొఱకు. నిపన్నాయ=పార్శ్వమును భూమికి తాఁకించిన అశ్వము కొఱకు. శయిష్యతే=పాదములను చాఁచుకొనఁబోవు నశ్వము కొఱకు. శయానాయ=పాదములను చాఁచుకొనుచున్న యశ్వముకొఱకు. శయితాయ=పాదములను చాఁచుకొనిన యశ్వముకొఱకు. సంమీలిష్యతే=కనులు మూసికొనఁబోవునది. (ప్రతి విశేషణమునకు అశ్వముకొఱకని అర్థము చెప్పుకొనవలెను.) సంమీలితాయ=కనులు మూసికొనిన. స్వప్స్యతే=నిద్రించఁబోవు. స్వపతే=నిద్రించుచున్న, సుప్తాయ=నిద్రించిన. ప్రభోత్స్యతే=నిద్రాత్యాగము చేయఁబోవు. ప్రబుధ్యమానాయ=నిద్రాత్యాగము చేయుచున్న, ప్రబుద్ధాయ=నిద్రాత్యాగము చేసిన. జాగరిష్యతే=బాహ్యము నవలోకించఁబోవు. జాగ్రతే=బాహ్యము నవలోకించుచున్న, జాగరితాయ=బాహ్యము నవలోకించిన యశ్వముకొఱకు.

శుశ్రూషమాణాయ=అశ్వపాలకులు తనను లేపఁబోవునప్పుడు చేయు శబ్దము ననుసంధానము చేయఁబోవు. శృణ్వతే=అనుసంధానము చేయుచున్న. శ్రుతాయ=ఉత్థాపన శబ్దమును అనుసంధానము చేసిన. వీక్షిష్యతే=తినఁదగిన తృణాదికము నన్వేషించఁబోవు. వీక్షమాణాయ=తృణాదికము నన్వేషించుచున్న. వీక్షితాయ=అన్వేషించిన. సంహాస్యతే=శాలనుండి వెలుపలికి పోఁబోవు. సంజిహానాయ=శాలనుండి వెలుపలకు పోవుచున్న. ఉజ్జిహానాయ=వెలుపలకు వెడలిన. వివర్త్స్యతే=(శాలనుండి వెలుపలకు వచ్చి) భూమియందు దొర్లఁబోవు. వివర్తమానాయ=దొర్లుచున్న. వివృత్తాయ=దొర్లిన. ఉత్థాస్యతే=పైకి లేవఁబోవు. ఉత్తిష్ఠతే=పైకి లేచుచున్న. ఉత్థితాయ=పైకి లేచిన. విధవిష్యతే=(పైకి లేచిన పిమ్మట ధూళిని పోఁగొట్టుకొనుటకు) శరీరమును చలింపఁజేయఁబోవు. విధూన్వానాయ=శరీరమును చలింపఁజేయుచున్న. విధూతాయ=చలింపఁజేసిన. ఉత్క్రంస్యతే=పాదమును పైకెత్తఁబోవు. ఉత్క్రామతే=పాదమును పైకెత్తుచున్న. ఉత్క్రాన్తాయ=పాదమును పైకెత్తిన. చఙ్క్రమిష్యతే=మెల్లగా పోఁబోవు. చఙ్క్రమ్యమాణాయ=మెల్లగా పోవుచున్న. చఙ్క్రమితాయ=మెల్లగా పోయిన. కణ్డూయిష్యతే=పృష్ఠభాగమున దంతములతో కొఱుకఁబోవు. కణ్డూయమానాయ=కొఱుకుచున్న. కణ్డూయితాయ=కొఱికిన.

నికషిష్యతే=కుడ్యస్తంభాదికమునందు శరీరమును రాపుడు చేయఁబోవు. నికషమాణాయ=ఒరయఁజేయుచున్న. నికషితాయ=ఒరయఁజేసిన, యత్ అత్తి=దేనిని తినుచున్నదో, తస్మై=దానికొఱకు. యత్ పిబతి=దేనిని త్రాగుచున్నదో, తస్మై=దానికొఱకు. యత్ మేహతి=ఏ మూత్రమును విసర్జించుచున్నదో, తస్మై=దానికొఱకు. యత్ శకృత్ కరోతి=ఏ మలమును విసర్జించుచున్నదో, తస్మై=దానికొఱకు. రేతసే=అశ్వముయొక్క రేతస్సు కొఱకు, ప్రజాభ్యః=అశ్వసంతానములకొఱకు. ప్రజననాయ=అశ్వ సంతానోత్పాదనముకొఱకు. సర్వస్మై=అవశిష్టమైన అశ్వముయొక్క సర్వచరితములకొఱకు, స్వాహా=ఈ హవిస్సు హుత మగుఁగాక.

తాత్పర్యము : అశ్వమేధమందు విడువఁబడిన అశ్వముయొక్క సర్వవిధములైన చేష్టలను ప్రాణాపానాదికమును ఉద్దేశించి "ఈంకారాయ స్వాహా" ఇత్యాది మంత్రములచే హోమము చేయవలయును. తాత్పర్యము అర్థమునందే వివరించఁబడినది. అశ్వముయొక్క చేష్టలు భూత భవిష్యద్వర్తమాన కాలభేదముచే మూఁడు విధములుగా వర్ణించఁబడినవి.

ఏకోనవింశానువాకము సమాప్తము.

అథ సప్తమకాణ్డే ప్రథమప్రపాఠకే వింశోఽనువాకః

మూలము: [1]అగ్నయే స్వాహా వాయవే స్వాహా సూర్యాయ స్వాహా [2]ఋతమసి ఋతస్యర్తమసి సత్యమసి సత్యస్య సత్యమసి [3]ఋతస్య పన్థా అసి దేవానాం ఛాయాఽమృతస్య నామ తత్సత్యం యత్త్వం ప్రజాపతిరస్యధి [4]యదస్మిన్వాజినీవ శుభః స్పర్ధన్తే దివః సూర్యేణ విశోఽపో వృణానః పవతే కవ్యన్పశుం న గోపా ఇర్యః పరిజ్మా ॥(౧)॥

[అగ్నయే వాయవేఽష్టా చత్వారిꣳశత్।]

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం సప్తమాష్టకే ప్రథమప్రపాఠకే వింశోఽనువాకః॥ (౨౦)॥

వేదార్థదీపిక

1. అర్థము: అగ్నయే, స్వాహా. వాయవే, స్వాహా. సూర్యాయ, స్వాహా. (అర్థము స్పష్టము)

తాత్పర్యము: అశ్వము నుద్దేశించి ఈ మూఁడు మంత్రములను పఠించుచు హోమము చేయవలెను. తాత్పర్యము స్పష్టము.

2. అర్థము: [హే అశ్వ!= ఓ అశ్వమా!, త్వమ్=నీవు] ఋతమ్=మానస సత్యరూపము, అసి=అగుచున్నావు. ఋతస్య=యాగరహిత పురుషులయొక్క మానస సత్యమునకు, ఋతమ్=ఉత్తమ మానస సత్యము, అసి=అగుచున్నావు. సత్యమ్=వాచక సత్య స్వరూపము, అసి=అగుచున్నావు. సత్యస్య=యాగరహిత పురుషులయొక్క వాచక సత్యమునకు, సత్యమ్=ఉత్తమ సత్యస్వరూపము, అసి=అగుచున్నావు.

తాత్పర్యము: ఓ అశ్వమా! నీవు మానస సత్యస్వరూపమవు. నీవు యాగసాధన మగుటచే యాగము చేయని పురుషులయొక్క మానస సత్యముకంటెను ఉత్తమ మానస సత్య స్వరూపమవు. నీవు వాచక సత్యస్వరూపమవు. యాగరహిత పురుషుల వాచక సత్యముకంటెను ఉత్తమ వాచక సత్యస్వరూపమవు. ఇవి చతుర్థ పంచమ మంత్రములు. ఈ మంత్రములచే హోమము చేయవలెను.

3. అర్థము: [హే అశ్వ!=ఓ యశ్వమా!, త్వమ్=నీవు] ఋతస్య=యాగమునకు, పన్థాః=మార్గము, అసి=అగుచున్నావు. దేవానామ్=దేవతలకు, ఛాయా=నీడవు. అమృతస్య=అమృతమునకు, నామ=నామధేయమవు. త్వమ్=నీవు, ప్రజాపతిః అసి యత్=ప్రజాపతి స్వరూప మగుచున్నా వనుట యేది కలదో, తత్=అది, సత్యమ్=యథార్థము.

తాత్పర్యము: ఓ అశ్వమా! నీ మూలమున యాగము నిర్వర్తింపఁబడుచున్నది కావున, నీవు యాగమునకు మార్గ మగుచున్నావు. గ్రీష్మకాలమున వృక్షచ్ఛాయ సుఖప్రద మగువిధముగ నీవు దేవతలకు నీడవు (సుఖప్రదవు) అగుచున్నావు. దేవతలు నీ హవిస్సును అమృతమువలె స్వీకరించుచున్నారు కావున, అమృతమునకు నామధేయ మగుచున్నావు. నీవు ప్రజాపతి స్వరూప మగుచున్నా వనుట యథార్థము. ఇది ఆఱవ మంత్రము. ఈ మంత్రముచేఁగూడ హోమము చేయవలెను.

4. అర్థము: యత్=ఏ కారణమువలన, అస్మిన్ వాజిని=ఈ అశ్వమునందు, శుభః=శోభన గుణ సముదాయము, అధీవ=దేవతలకంటె నధికమువలె, [దృశ్యతే=కనఁబడుచున్నదో తత్=ఆ కారణమువలన,] దివః=ద్యులోక సంబంధులగు, విశః=(మరుద్గణములు)ప్రజలు, సూర్యేణ=సూర్యసదృశమైన అశ్వముతోఁగూడ, స్పర్ధన్తే=స్పర్ధ వహించుచున్నారు. గోపాః=ఋత్విగ్యజమానులకు రక్షకమును, ఇర్యః=అన్న హేతువును, పరిజ్మా=స్వర్గాది లోకములందు అంతటను పోవుటకు సమర్థమునగు ఈ యశ్వము, కవ్యన్ పశుం న=యాగమునందు స్తుతిని కోరుచున్న దేవత పశు రూప హవిస్సును వలె, అపః=ఈ యాగకర్మను, వృణానః=ప్రవర్తింపఁజేయుటను వరించుచున్నదియై, పవతే=విశ్వమును పవిత్రము చేయుచున్నది.

తాత్పర్యము: ఈ యశ్వమునందు దేవతలకంటెను సద్గుణ సముదాయ మధికముగ నున్నట్లు కనఁబడుటచే ద్యులోక ప్రజలు (మరుద్గణములు) 'మేమే గుణాధికులము; అశ్వము గుణాధికము కాదు' అని సూర్య సమానమైన ఈ యశ్వముతో స్పర్ధ వహించుచున్నారు. మఱియు ఈ యశ్వము ఋత్విగ్యజమానులకు రక్షకము. యాగముద్వారా అన్న హేతువు. స్వర్గాది లోకములందు అంతటను పోవుటకు సమర్థము. యాగములందు నానావిధములైన స్తుతులచే స్తోత్రము చేయఁబడుచున్న దేవత పశురూప హవిస్సును అతిప్రీతిపూర్వకముగ కోరుచున్న విధముగ, ఈ యశ్వము ఈ యాగకర్మను ప్రవర్తింపఁజేయఁగోరుచు విశ్వమును పవిత్రము చేయుచున్నది. ఇది సప్తమ మంత్రము. ఈ మంత్రముచేఁ గూడ హోమము చేయవలెను. "సావిత్రాణి జుహోత్యగ్నయే స్వాహా వాయవే స్వాహేతి" అని బౌధాయన మహర్షి చెప్పుటవలన ఈ సప్త మంత్రములచేతను హోమము చేయవలెను. ఈ హోమములకు సావిత్రములని పేరు.

వింశానువాకము సమాప్తము.

సప్తమాష్టకమునందు ప్రథమ ప్రపాఠకము సమాప్తము.

అథ సప్తమకాణ్డే ద్వితీయః ప్రపాఠకః

తత్ర ప్రథమోఽనువాకః

హరిః ఓమ్ ।

మూలము: [1]సాధ్యా వై దేవాః సువర్గకామా ఏతగ్ం షడ్రాత్ర మపశ్యన్తమాహర న్తేనా యజన్త తతో వై తే సువర్గం లోకమాయన్య ఏవం విద్వాగ్ంసః షడ్రాత్ర మాసతే సువర్గమేవ లోకం యన్తి [2]దేవసత్రం వై షడ్రాత్రః ప్రత్యక్షగ్ం హ్యేతాని పృష్ఠాని య ఏవం విద్వాగ్ంసః షడ్రాత్ర మాసతే సాక్షాదేవ దేవతా అభ్యారోహన్తి [3]షడ్రాత్రో భవతి షడ్వా ఋతవః షట్పృష్ఠాని (౧) పృష్ఠైరేవ వర్తూ నన్వారోహన్త్యృతుభిః సంవత్సరం తే సంవత్సర ఏవ ప్రతి తిష్ఠన్తి [4]బృహద్రథన్తరాభ్యాం యన్తీయం వావ రథం తరమసౌ బృహదాభ్యామేవ యన్త్యథో అనయోరేవ ప్రతి తిష్ఠన్త్యేతే వై యజ్ఞస్యాఞ్జసాయనీ స్రుతీ తాభ్యామేవ సువర్గం లోకం యన్తి [5]త్రివృదగ్నిష్టోమో భవతి తేజ ఏవావ రున్ధతే పఞ్చదశో భవతీన్ద్రియ మేవావ రున్ధతే సప్తదశః (౨) భవత్యన్నాద్యస్యావరుద్ధ్యా అథో ప్రైవ తేన జాయన్త ఏకవిగ్ంశో భవతి ప్రతిష్ఠిత్యా అథో రుచమేవాఽఽత్మ న్దధతే త్రిణవో భవతి విజిత్యై త్రయ స్త్రిగ్ంశో భవతి ప్రతిష్ఠిత్యై [6]సదోహవిర్ధానిన ఏతేన షడ్రాత్రేణ యజేరన్నాశ్వత్థీ హవిర్ధానం చాఽఽగ్నీధ్రం చ భవత స్తద్ధి సువర్గ్యం [7]చక్రీవతీ భవతః సువర్గస్య లోకస్య సమష్ట్యా [8]ఉలూఖలబుధ్నో యూపో భవతి ప్రతిష్ఠిత్యై ప్రాఞ్చో యాన్తి ప్రాఙివ హి సువర్గః (౩) లోకః [9]సరస్వత్యా యాన్త్యేష వై దేవయానః పన్థా స్తమేవాన్వారోహ[10]న్త్యాక్రోశన్తో యాన్త్యవర్తి మేవాస్మి న్నప్రతిషజ్య ప్రతిష్ఠాం గచ్ఛన్తి [11]యదా దశ శతం కుర్వన్త్యథైక ముత్థానగ్ం శతాయుః పురుషః శతేన్ద్రియ

ఆయుష్యేవేన్ద్రియే ప్రతి తిష్ఠన్తి [12]యదా శతగ్ం సహస్రం కుర్వన్త్యథైక ముత్థానగ్ం సహస్రసంమితో వా

అసౌ లోకోఽముమేవ లోక మభి జయన్తి [13]యద్యేషాం ప్రమీయేత యదా వా జీయేరన్నథైక ముత్థానం

తద్ధి తీర్థమ్ (౪)॥

[పృష్ఠాని సప్తదశః సువర్గో జయన్తి యద్యేకాదశ చ॥]

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం సప్తమాష్టకే ద్వితీయ ప్రపాఠకే ప్రథమోఽనువాకః॥౧॥

వేదార్థదీపిక

అవతారిక : ఈ సప్తమాష్టక ప్రథమ ప్రపాఠకమునందు పంచరాత్రాంతములైన అహీనక్రతువు లభిహితము లైనవి. ఈ ద్వితీయ ప్రపాఠకమునందు షడ్రాత్రాది క్రతువులు విధించఁబడుచున్నవి. వానిలో షడ్రాత్రక్రతువు ఈ ప్రథమానువాకమునందు చెప్పఁబడుచున్నది.

1. అర్థము : సాధ్యాః దేవాః వై=సాధ్య నామకులైన దేవతలే, సువర్గకామాః=స్వర్గమును కోరినవారై, ఏతం షడ్రాత్రమ్=ఈ షడ్రాత్ర క్రతువును, అపశ్యన్= స్వర్గప్రాప్తి సాధనముగ నిశ్చయించిరి. తమ్ ఆహరన్=ఆ క్రతుసామగ్రిని సంపాదించిరి. తేన అయజన్త= ఆ షడ్రాత్రక్రతువు ననుష్ఠించిరి. తతః వై=ఆ షడ్రాత్రక్రత్వనుష్ఠానము వలననే, తే=ఆ సాధ్యనామక దేవతలు, సువర్గం లోకమ్=స్వర్గలోకమును, ఆయన్=పొందిరి. యే=ఎవరు, ఏవమ్=ఈ విధముగ, విద్వాంసః=తెలిసికొనినవారై, షడ్రాత్రమ్ ఆసతే=షడ్రాత్ర క్రతువు ననుష్ఠింతురో, (తే=వారు,) సువర్గం లోకమ్=స్వర్గలోకమును, యన్తి ఏవ=నిశ్చయముగ పొందుదురు.

తాత్పర్యము : దేవగణములలో సాధ్య నామకులు ఒకానొక గణమునకు (తెగకు) చెందినవారు. వారు షడ్రాత్ర నామకమైన యాగమును స్వర్గప్రాప్తి సాధనముగ శాస్త్రీయపద్ధతిచే నిశ్చయించి, తదనుష్ఠానమున కవసరమైన సామగ్రిని సంపాదించి పిమ్మట ఆ షడ్రాత్రక్రతువు ననుష్ఠించిరి. ఆ షడ్రాత్రానుష్ఠానమువలననే వారు స్వర్గమును పొందిరి. కనుక ఈ విధముగ తెలిసికొనిన స్వర్గకాములు షడ్రాత్రక్రతువు ననుష్ఠించవలెను. అప్పుడు వారు నిశ్చయముగ స్వర్గమును పొందుదురు. ఇచట షడ్రాత్రక్రతువు విధించఁబడినది. ఈ షడ్రాత్రము అహీనక్రతువులలోనిది కావున, 'విద్వాంసః యజన్తి' అని విధించవలెను. కాని, కొన్ని సారస్వత సత్రధర్మములు దీనియందు కలవను నభిప్రాయముతో "విద్వాంసః ఆసతే" అని విధించఁబడినది. అనఁగా 'యజతి' చోదనచే విధించఁబడక, 'ఆసి' చోదనచే విధించఁబడినదని భావము. ఆ సారస్వత సత్ర ధర్మములు 'ఆశ్వత్థీ' 'హవిర్ధానమ్' ఇత్యాదికముచే చెప్పఁబడును.

2. అర్థము: షడ్రాత్రః=షడ్రాత్రక్రతువు, దేవసత్రం వై=దేవతలకు ప్రియమైన సత్రయాగమువంటిదే. ఏతాని పృష్ఠాని=ఈ పృష్ఠ స్తోత్రములు, ప్రత్యక్షం హి=ప్రత్యక్షముగ ఈ షడ్రాత్రమునందు ఉపలభ్యము లగుచున్నవి కదా! యే, ఏవమ్, విద్వాంసః, షడ్రాత్రమ్ ఆసతే. (అర్థము పూర్వోక్తమే.) తే=వారు, సాక్షాదేవ=సాక్షాత్తుగానే, దేవతాః=దేవతలను, అభ్యారోహన్తి= పొందుదురు.

తాత్పర్యము: సత్రయాగము ద్వాదశాహ క్రతువు. ఆ సత్రయాగము దేవతలకు ప్రియమైనది. దానివలె ఈ షడ్రాత్రము కూడ

దేవతలకిష్టమైనది. అందువలన షడ్రాత్రము దేవసత్రముగా ఇచట పేర్కొనఁబడినది. ఆ సత్రయాగమువలె ఈ షడ్రాత్రము ప్రియమైనదను విషయము ఇచట స్పష్టీకరించఁబడుచున్నది:- ద్వాదశాహక్రతువైన సత్రయాగమునందలి మొదటి ఆఱు దినములందు పృష్ఠస్తోత్రములు ఆచరించఁ బడును. అవి రథంతర బృహద్వైరూప వైరాజ శాక్వర రైవత సామములచే నిష్పాద్యము లైనవి. ఆ విధముగనే ఈ షడ్రాత్రమునందుఁగూడ ఆఱు దినములందు క్రమముగ పృష్ఠస్తోత్రములు ఉపలభ్యము లగుచున్నవి. అందువలన దేవతలకు సత్రయాగమువలె షడ్రాత్రము ప్రియమైనది. ఈ విధముగ షడ్రాత్రము దేవప్రియమని తెలిసికొని ఈ షడ్రాత్రము ననుష్ఠించుటచేత వారు బహుకాల వ్యవధానము లేకుండనే దేవతలను పొందుదురు. ఈ షడ్రాత్రము సత్రత్వోపచార భావనచే ప్రశంసించఁబడినది.

3. అర్థము: షడ్రాత్రః=షడ్రాత్రక్రతువు ఆఱు దినములు కలది, భవతి=అగుచున్నది. ఋతవః=ఋతువులు, షట్ వై=ఆఱే. పృష్ఠాని=షడ్రాత్రమునందు అనుష్ఠేయములైన పృష్ఠస్తోత్రములు, షట్=ఆఱు. (అతః=ఈ కారణమువలన), పృష్ఠైః ఏవ=పృష్ఠస్తోత్రములచేతనే, ఋతూన్=ఋతువులను, అన్వారోహన్=పొందుచు, ఋతుభిః=ఋతువులచేత, సంవత్సరమ్=సంవత్సరమును, (ప్రాప్య=పొంది), తే=ఆ షడ్రాత్ర యజమానులు, సంవత్సరే ఏవ=సంవత్సరమునందే, ప్రతితిష్ఠన్తి=ప్రతిష్ఠితు లగుచున్నారు.

తాత్పర్యము: షడ్రాత్రమును ఆఱు దినములందు అనుష్ఠించవలెను. సంవత్సరమునకు ఆఱు ఋతువులు.షడ్రాత్రక్రతువునందు అనుష్ఠేయములైన పృష్ఠ స్తోత్రములు ఆఱు. ఋతువులకు షడ్రాత్ర దినములకు షడ్రాత్రమునందు అనుష్ఠేయములైన పృష్ఠస్తోత్రములకుఁగల షట్సంఖ్యా సామ్యముచే ఈ షడ్రాత్రము ననుష్ఠించిన యజ్వలు షడ్రాత్రగత పృష్ఠ స్తోత్రములచే ఋతువులను, ఋతువులద్వారా సంవత్సరమును పొంది, సంవత్సరమునందు ప్రతిష్ఠితు లగుదురు. [మంచి స్థితి కలవారగుదురు]. ఇచట షడ్రాత్రాహర్గత షట్సంఖ్య ప్రశంసించఁబడినది.

4. అర్థము: బృహద్రథంతరాభ్యామ్=రథంతర బృహత్సామములచే, యన్తి=పృష్ఠస్తోత్రము ననుష్ఠింతురు (అనుష్ఠించవలెను). ఇయం వావ= ఈ భూమియే, రథంతరమ్= రథంతరసామము. అసౌ=ద్యులోకము, బృహత్=బృహత్సామము. [అతః=ఈ కారణమువలన], ఆభ్యామేవ=ఈ భూలోక ద్యులోకములచేతనే, యన్తి=షడ్రాత్రము ననుష్ఠించినవారగుచున్నారు. అథో=మఱియు, అనయోః ఏవ=ఈ భూలోక ద్యులోకములందే, ప్రతి తిష్ఠన్తి=ప్రతిష్ఠితు లగుచున్నారు. ఏతే వై=ఈ రథంతర బృహత్సామములే, యజ్ఞస్య=యజ్ఞమునకు, అఞ్జసాయనీ స్రుతీ=ఋజువుగా సమాప్తిని పొందించునట్టి మార్గములు. తాభ్యామేవ=ఆ రథంతర బృహత్సామములచేతనే, సువర్గం లోకమ్=స్వర్గలోకమును, యన్తి=పొందుచున్నారు. రథంతర సామముచే నిష్పాద్యమైన పృష్ఠస్తోత్రము రథంతర పృష్ఠము. బృహత్సామముచే నిష్పాద్యమైన పృష్ఠస్తోత్రము బృహత్పృష్ఠము.

తాత్పర్యము: షడ్రాత్రగత షడ్దినములలో ప్రథమ ద్వితీయ దినములందు వరుసగా రథంతర పృష్ఠస్తోత్ర బృహత్పృష్ఠ స్తోత్రముల ననుష్ఠించవలెను. మంత్రమునందు 'బృహద్రథంతరాభ్యామ్' అని బృహచ్ఛబ్దమునకు వ్యాకరణ శాస్త్రముచే పూర్వనిపాతము (ప్రయోగము) కలిగినది. కాని ప్రథమ దినమున రథంతర పృష్ఠ స్తోత్రమే అనుష్ఠేయము. రథంతర సామము భూలోక స్వరూపము. బృహత్సామము ద్యులోక స్వరూపము. కావున ప్రథమ ద్వితీయ దినములందు వరుసగా రథంతర బృహత్సామ పృష్ఠ స్తోత్రముల ననుష్ఠించిన యజ్వలు భూలోక ద్యులోకములచేతనే షడ్రాత్రము ననుష్ఠించినవారగుదురు. మఱియు వారు ఈ భూలోక ద్యులోకములందే ప్రతిష్ఠితు లగుదురు. ఈ రథంతర బృహత్సామములే ఋజువుగా యజ్ఞ సమాప్తిని పొందించు మార్గములు. ఆ మార్గములచేతనే వారు స్వర్గము నొందుదురు. షడ్రాత్రగత ప్రథమ ద్వితీయ దినములందు వరుసగా అనుష్ఠేయములైన రథంతర బృహత్పృష్ఠ స్తోత్రములు ఇచట విశేషముగ ప్రశంసించఁబడినవి.

5. అర్థము: త్రివృత్, అగ్నిష్టోమః భవతి=త్రివృత్ స్తోమము కల అగ్నిష్టోమము ప్రథమాహస్సునందు అనుష్ఠేయము కావలెను. తేజః ఏవ అవరున్ధతే=ఈ షడ్రాత్ర యజ్వలు ఏతదనుష్ఠానముచే తేజస్సును తప్పక పొందుదురు. పఞ్చదశః

భవతి=షడ్రాత్రగత ద్వితీయాహస్సు పంచదశ స్తోమముతో కూడియున్న ఉక్థ్యయాగము కలది కావలెను. (తేన=దాని చేత), ఇన్ద్రియమ్ అవరున్ధతే ఏవ=తప్పక ఇంద్రియ సామర్థ్యమును పొందుదురు. సప్తదశః భవతి=షడ్రాత్రగత తృతీయాహస్సు సప్తదశ స్తోమముచేతనే కూడియున్న ఉక్థ్యయాగము కలది కావలెను. [ఏతత్=ఈ అనుష్ఠానము], అన్నాద్యస్య అవరుద్ధ్యై=శ్రేష్ఠమైన అన్నముయొక్క ప్రాప్తికై, భవతి=అగుచున్నది. అథో=మఱియు, తేన=ఆ తృతీయాహః కర్మవిశేషముచేత, ప్రజాయన్తే ఏవ=నిశ్చయముగ ప్రజలు పుట్టుదురు. ఏకవింశః భవతి=షడ్రాత్రగత చతుర్థాహస్సు ఏకవింశ స్తోమముతో కూడిన షోడశి యాగము కలది కావలెను. (ఏతత్=ఏతదనుష్ఠానము), ప్రతిష్ఠిత్యై=ప్రతిష్ఠకొఱకు, భవతి=అగుచున్నది. అథో=మఱియు, రుచమ్=కాంతిని, ఆత్మన్=తనయందు, దధతే ఏవ=నిశ్చయముగ ధరింతురు. త్రిణవః భవతి=షడ్రాత్రగత పంచమాహస్సు, త్రిణవ స్తోమముతో కూడిన ఉక్థ్యయాగము కలది కావలెను. విజిత్యై=విజితికొఱకు, భవతి=అగుచున్నది. త్రయస్త్రింశః భవతి=షడ్రాత్రగత షష్ఠాహస్సు త్రయస్త్రింశ స్తోమముతో కూడిన ఉక్థ్య యాగము కలది కావలెను. (ఏతత్=ఏ తదనుష్ఠానము), ప్రతిష్ఠిత్యై=ప్రతిష్ఠ కొఱకు, భవతి=అగును.

తాత్పర్యము: త్రివృదాది శబ్దములు ప్రథమ ప్రపాఠకగత దశమానువాకమునందలి "త్రివృదగ్నిష్టోమో భవతి" అను మంత్రమునందు వలె వ్యాఖ్యేయములు. అచట సత్ర ధర్మాతిదేశము లేనందున బహుయజమానకత్వ నియమము లేదు. కావున అచట 'అవరున్ధే' అని ఏకవచన నిర్దేశము చేయఁబడినది. షడ్రాత్రము బహుయజమానకము కావలెనని నియమ ముండుటచేత ఇచట బహువచన నిర్దేశము చేయఁబడినది. ఈ షడ్రాత్రమునకు సత్ర యాగమునందలి పృష్ఠ్య షడహము ప్రకృతి. ప్రకృతి రూపమైన పృష్ఠ్యషడహమునందు త్రివృదగ్నిష్టోమము, రథంతర సామము ప్రథమాహస్సునందుందును. పంచదశ స్తోమముతోఁ గూడిన ఉక్థ్యయాగము బృహత్సామము ద్వితీయాహస్సునం దనుష్ఠేయములు. సప్తదశ స్తోమసహితమైన ఉక్థ్యయాగము, వైరూపసామము తృతీయా హస్సునం దనుష్ఠేయములు. ఏకవింశ స్తోమసహితమైన షోడశి యాగము వైరాజసామము చతుర్థాహస్సునం దనుష్ఠేయములు. త్రిణవ స్తోమముతోఁ గూడిన ఉక్థ్యయాగము శాక్వర సామము పంచమాహస్సునం దనుష్ఠేయములు. త్రయస్త్రింశ స్తోమసహితమైన ఉక్థ్యయాగము రైవత సామము షష్ఠాహస్సునం దనుష్ఠేయములు. ఇది ద్వాదశాహాంతర్గత పృష్ఠ్య షడహముయొక్క స్వరూపము. తద్వికృతి యగుటచే ఈ షడ్రాత్రమునందుఁగూడ అట్టి అహస్సులనే చూడవలెను. మిగిలిన తాత్పర్యము సుస్పష్టము. చోదకప్రాప్తము లయిన షట్సంఖ్యాకాహస్సులు ఇచట స్పష్టముగా చూపఁబడినవి.

6. అర్థము: సదోహవిర్ధానినః=సదో హవిర్ధాన మండపములోఁ గూడిన యజమానులు, షడ్రాత్రేణ యజేరన్=షడ్రాత్రక్రతువు ననుష్ఠించవలెను. హవిర్ధానం చ=హవిర్ధాన మండపమును, ఆగ్నీధ్రం చ=ఆగ్నీధ్ర మండపమును, ఆశ్వత్థీ=అశ్వత్థ (రావి) కాష్ఠ నిర్మితములు, భవతః=అయి ఉండవలెను. తత్=ఆ అశ్వత్థ కాష్ఠము, సువర్గ్యం హి=స్వర్గ సాధనము కదా!

తాత్పర్యము: షడ్రాత్ర క్రతువు ననుష్ఠించు యజ్వలు సదోహవిర్ధాన మండపములతో కూడినవారై షడ్రాత్రము ననుష్ఠించవలెను. అశ్వత్థకాష్ఠము స్వర్గ సాధనము కనుక, వారియొక్క హవిర్ధాన మండపము, ఆగ్నీధ్ర మండపము అశ్వత్థకాష్ఠ నిర్మితములై యుండవలెను. సారస్వత సత్రయాగ ధర్మములలో ఒకధర్మము షడ్రాత్రమునందు ఈ మంత్రముచే అతిదేశింపఁ బడినది.(విధింపఁ బడినది).

7. అర్థము: సువర్గస్య లోకస్య=స్వర్గలోకముయొక్క ప్రాప్తికై, చక్రీవతీ= ఆగ్నీధ్ర హవిర్ధాన మండపములు శకటముయొక్క చక్రము కలవిగా నుండవలెను.

తాత్పర్యము: షడ్రాత్రక్రతు యజ్వలు ఆగ్నీధ్ర హవిర్ధాన మండపములను రథచక్రమును కాని, శకట చక్రమును కాని కలవానినిగా చేయవలెను. అనఁగా:- రెండు చక్రములయందు బండికంటిని (అక్షమును) ఉంచి, శకటాకారముగఁ జేసి దానిపైని ఫలకములను (పలకలను) పఱచి వానిపైభాగమున భూమియందువలె మండపమును నిర్మించవలెను. రథము చేతనువలె

చక్రయుక్తమైన మండపముచేత పోవుటకు సాధ్య మగును. ఇది స్వర్గలోక ప్రాప్తికి సాధన మగును. ఇచట సారస్వత సత్రధర్మములలోని మఱియొక ధర్మము విధించఁబడినది.

8. అర్థము: ప్రతిష్ఠిత్యై=ప్రతిష్ఠ కొఱకు, యూపః=యూపస్తంభము, ఉలూఖల బుధ్నః=రోఁకలితో సమాన మైనదిగా, భవతి=ఉండవలెను.

తాత్పర్యము: యూప మూలము ఉలూఖల (తోలు) మూలమువలె అతి స్థూలముగాను, సమతలముగాను ఉండవలెను. ఇట్టి యూపమును ఎచ్చటకు తీసికొనిపోయినను అచ్చట ఆధారాంతరము లేకుండ నిలువఁబెట్టుటకు వీలుపడును. ఇచట షడ్రాత్రమునందు మఱియొక ధర్మము విధించఁబడినది.

9. అర్థము: ప్రాఞ్చః యాన్తి=అధ్వర్యుఁడు మున్నగువారు చక్రయుక్తములైన ఆగ్నీధ్రాది మండపములతోఁ గూడ ప్రాఙ్ముఖులై పోవలెను. సువర్గః లోకః=స్వర్గలోకము, ప్రాఙ్ ఇవ హి=తూర్పు దిక్కున ఉన్నదివలె భాసించుచున్నది కదా!

తాత్పర్యము: స్వర్గలోకము ప్రాగ్వర్తిగా భాసించుటవలన అధ్వర్యాదులు చక్రయుక్తములైన ఆగ్నీధ్రాది మండపములతోఁగూడ ప్రాఙ్ముఖులై పోవలెను. ఇచట మఱియొక ధర్మము విహిత మైనది.

10. అర్థము: సరస్వత్యా=సరస్వతీ నదితో (నదీ తీరమున), యాన్తి=వెళ్లవలెను. ఏషః=సరస్వతీ తీరగత మార్గము, దేవయానః వై=దేవతలను పొందించుటకు సమర్థమైనది. (ఏతే=వీరు), తమేవ=ఆ స్వర్గమునే, అన్వారోహన్తి=పొందుదురు.

తాత్పర్యము: షడ్రాత్రక్రతువు జరుగుచున్న ఆఱు దినములలో ప్రతిదినము యజమానులు సరస్వతీ నదీతీరమున వెళ్లుచుండవలెను. ఈ సరస్వతీ నదీతీర మార్గము దేవతలను పొందించుటకు సమర్థమైనది. ఈ విధముగ వెళ్లినవారు (యజమానులు) ఆ స్వర్గమునే పొందుదురు. ఇచట మఱియొక ధర్మము విహితమైనది.

11. అర్థము: ఆక్రోశన్తః=ఆక్రోశించుచున్నవారై, యాన్తి=వెళ్లవలెను. (ఏతే=వీరు), అవర్తిమేవ=దారిద్ర్యమునే, అన్యస్మిన్=ఇతరుని యందు (శత్రువునందు), ప్రతిషిజ్య=ప్రతిష్ఠితముగా సంయుక్తము చేసి, ప్రతిష్ఠాం గచ్ఛన్తి=స్వయముగ ధనసంపన్నమైన ప్రతిష్ఠను పొందుదురు. ఆక్రోశః=ఉత్సాహాతిశయముచే చేయఁబడు ఉచ్చతమధ్వని.

తాత్పర్యము: సరస్వతీ నదీతీరమున పోవునప్పుడు వారు ఆక్రోశించుచు వెళ్లవలెను. ఈ విధముగ వెళ్లిన యజ్వులు తమ శత్రువునందు దారిద్ర్యమును ప్రతిష్ఠితము చేసి (దరిద్రులనుగాఁ జేసి), తాము స్వయముగ ధనసంపన్నమైన ప్రతిష్ఠను పొందుదురు. ఇచట మఱియొక ధర్మము విధించఁబడినది.

12. అర్థము: యదా=ఎంతకాలములో, దశ=పది ఆవులు (ఒక వృషభముతో కూడినవై), శతం కుర్వన్తి=అపత్య ప్రసవముచే శత సంఖ్యాక గోవులను చేయునో, (సః=ఆ కాలము), ఏకమ్ ఉత్థానమ్=ఒక సమాప్తికాలము. పురుషః=పురుషుఁడు, శతాయుః=నూఱు సంవత్సరముల ఆయుఃపరిమితి కలవాఁడు. శతేన్ద్రియః=దశేంద్రియములు నాడీశతమునందు సంచరించుటచే శతేంద్రియుఁడు. (ఏతే=ఈ యజ్వులు), ఆయుషి=అట్టి శతాయువునందు, ఇన్ద్రియే=అట్టి ఇంద్రియ శతమునందును, ప్రతితిష్ఠన్తి=ప్రతిష్ఠితు లగుదురు.

తాత్పర్యము: పది ఆవులు ఒక వృషభముతో కూడినవై ఎంతకాలములో నూఱు గోవులను సంపాదించఁగలవో, అంతకాలము యజ్వులు షడ్రాత్రక్రతువును మఱల మఱల చేసి, అనంతరము ఆ యనుష్ఠానమును సమాప్తి చేయవలెను. ఇంతకాలములో గోశతము ఏర్పడుచున్నది కనుక ఇంతకాలము అనుష్ఠించిన యజ్వులు తమకు నిర్దిష్టమైన శతాయువునందు ఇంద్రియ శతమునందును ప్రతిష్ఠితు లగుదురు. మానవుని ఆయుఃప్రమాణము నూఱు సంవత్సరములు. మఱియు దశేంద్రియములు నూఱునాడులందు సంచరించుచుండుటచే అతఁడు ఇంద్రియ శతము కలవాఁడు కూడ. ఇచట షడ్రాత్రక్రత్వనుష్ఠాతలకు కాలావధి రూపమైన ధర్మాంతరము విధించఁబడినది.

13. అర్థము: యదా=ఎంతకాలములో, శతమ్=నూఱు గోవులు, సహస్రం కుర్వన్తి=పూర్వోక్తవిధముగ సహస్రగోవులను చేయునో, అథ ఏకమ్ ఉత్థానమ్=అప్పుడు ఒక సమాప్తి కాలము. అసౌ లోకః=ద్యులోకము, సహస్ర సంమితః వై=సహస్ర సంఖ్యాక భోగ్యజాతములచే సమృద్ధ మైనదే. (ఏతే=వీరు), అముంలోకమేవ=సహస్ర సంఖ్యాక భోగ్యజాత సమృద్ధ

స్వర్గమునే పొందుదురు.

తాత్పర్యము: నూఱు గోవులు ఒక వృషభములో కూడినవై ఎంతకాలములో వేయి గోవులను అపత్యప్రసవముచే సంపాదించునో, అంతకాలము యజ్వలు షడ్రాత్రక్రతువును మఱల మఱల చేసి అనుష్ఠానమును సమాప్తి చేయవలెను. ఇది యొక సమాప్తికాలము. స్వర్గము సహస్ర సంఖ్యాకముగ భోగ్యపదార్థములతో సమృద్ధమై యుండును. ఇంతకాలము పౌనఃపున్యముగ షడ్రాత్రక్రతువు ననుష్ఠించిన యజ్వలు ఆ సహస్ర సంఖ్యాక భోగ్యజాత సమృద్ధ స్వర్గమునే పొందుదురు. ఇచట కాలావధియందు పక్షాంతరము విధింపఁబడినది.

14. అర్థము: ఏషామ్=ఈ యజమానులలో, యదా=ఎప్పుడు, ప్రమీయేత=ఒకానొకఁడు మరణించునో, వా=లేదా, యదా=ఎప్పుడు, జీయేరన్=శత్రువులచే ఈ యజమానులు జయింపఁబడుదురో, అథ=అప్పుడు, ఏకమ్ ఉత్థానమ్=ఒక సమాప్తి కాలము. తత్ హి=అదియే, తీర్థమ్=పాపములనుండి తరింపఁ జేయునది.

తాత్పర్యము: ఈ షడ్రాత్రము ననుష్ఠించుచున్న యజమానులలో ఒకానొకఁడు ఎప్పుడు మరణించునో, అది యొక అనుష్ఠాన సమాప్తికాలము. లేదా, ఎప్పుడు రాష్ట్రక్షోభా దికముచే శత్రువులు ఈ యజమానుల సర్వస్వము నపహరింతురో, అది యొక సమాప్తికాలము. ఆ కాలము పాపములనుండి తరింపఁజేయునట్టిది. ఇచట కాలావధియందే మఱియొక పక్ష ద్వయము విధింపఁ బడినది.

ప్రథమానువాకము సమాప్తము

అథ సప్తమకాణ్డే ద్వితీయప్రపాఠకే ద్వితీయోఽనువాకః

మూలము: [1]కుసురుబిన్ద ఔద్దాలకి రకామయత పశుమాన్థ్స్యామితి స ఏతగ్ం సప్తరాత్ర మాఽహర త్తేనాయజత తేన వై స యావన్తో గ్రామ్యాః పశవ స్తానవారున్ధ య ఏవం విద్వాన్థ్సప్తరాత్రేణ యజతే యావన్త ఏవ గ్రామ్యాః పశవ స్తానేవావ రున్ధే [2]సప్తరాత్రో భవతి సప్త గ్రామ్యాః పశవః సప్తాఽఽరణ్యాః సప్త ఛన్దాగ్ంస్యుభయ స్యావరుద్ధ్యై [3]త్రివృదగ్నిష్టోమో భవతి తేజః (౧) ఏవావ రున్ధే పఞ్చదశో భవతీన్ద్రియమేవావ రున్ధే సప్తదశో భవత్యన్నాద్యస్యా వరుద్ధ్యై అథో ప్రైవ తేన జాయత ఏకవిగ్ంశో భవతి ప్రతిష్ఠిత్యా అథో రుచమేవాఽఽత్మన్ధత్తే త్రిణవో భవతి విజిత్యై పఞ్చవిగ్ంశోఽగ్నిష్టోమో భవతి ప్రజాపతేరాప్త్యై మహావ్రతవా నన్నాద్య స్యావరుద్ధ్యై విశ్వజిత్సర్వ పృష్ఠోఽతిరాత్రో భవతి సర్వస్యాభిజిత్యై [4]యత్ప్రత్యక్షం పూర్వేష్వహస్సు పృష్ఠాన్యుపేయుః ప్రత్యక్షమ్ (౨) విశ్వజితి యథా దుగ్ధా ముపసీదత్యేవ ముత్తమమహః స్యాన్నైకరాత్రశ్చన స్యాద్బృహద్రథంతరే పూర్వేష్వహస్సూప యన్తీయం వావ రథంతరమసౌ బృహదాభ్యామేవ న యన్త్యథో అనయోరేవ ప్రతి తిష్ఠన్తి యత్ప్రత్యక్షం విశ్వజితి పృష్ఠాన్యుపయన్తి యథా ప్రత్తాం దుహే తాదృగేవ తత్ (3) ॥

[తేజ ఉపేయుః ప్రత్యక్షం ద్విచత్వారిగ్ంశచ్చ॥]

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం సప్తమాష్టకే ద్వితీయ ప్రపాఠకే ద్వితీయోఽనువాకః॥౨॥

వేదార్థదీపిక

అవతారిక: ప్రథమానువాకమునందు షడ్రాత్రక్రతు వభిహిత మైనది. ఈ ద్వితీయానువాకమున సప్తరాత్రక్రతువు చెప్పఁబడుచున్నది.

1. అర్థము: కుసురుబిన్దః=కుసురుబిందుఁడను పేరు కల, ఔద్దాలకిః=ఉద్దాలకుని కుమారుఁడు, పశుమాన్=బహు పశువులు కలవాఁడను, స్యామ్ ఇతి=కావలెనని, అకామయత=కోరెను. సః=అతఁడు, ఏతం సప్తరాత్రమ్ ఆహరత్=ఈ సప్తరాత్ర క్రతు సామగ్రిని సంపాదించెను. తేన అయజత=ఆ సప్తరాత్రక్రతువు ననుష్ఠించెను. తేన వై=ఆ సప్తరాత్రానుష్ఠానముచేతనే, సః=అతఁడు, యావన్తః గ్రామ్యాః పశవః=గ్రామ్యపశువు లెన్ని కలవో, తాన్=ఆ పశువులను, అవారున్ధ=పొందెను. యః=ఏ పురుషుఁడు, ఏవమ్=ఈ విధముగ, విద్వాన్=తెలిసికొనినవాఁడై, సప్తరాత్రేణ యజతే=సప్తరాత్రక్రతువును చేయునో, యావన్తః ఏవ గ్రామ్యాః పశవః=ఎన్నియైతే గ్రామ్య పశువులు కలవో, తానేవ=ఆ గ్రామ్యములే అయిన అన్ని పశువులను, అవరున్ధే=పొందును.

తాత్పర్యము: ఉద్దాలక మహర్షియొక్క కుమారుఁడు కుసురుబింద నామకుఁడు తాను బహుపశుసంపద కలవాఁడను కావలెనని కోరెను. అందుకై యతఁడు సప్తరాత్రక్రతు సామగ్రిని సంపాదించి ఆ సప్తరాత్రము ననుష్ఠించి గ్రామ్యపశువుల నన్నింటిని పొందెను. ఈ విధముగ తెలిసికొనిన పురుషుఁడు బహు పశుసంపదను కోరి సప్తరాత్రము ననుష్ఠించినచో గ్రామ్యపశువుల నన్నింటిని పొందును. గ్రామ్యపశువులు=గోవు, మేఁక, అశ్వము, గొఱ్ఱె, పురుషుఁడు, గాడిద, ఒంటె అనునవి. ఇచట సప్తరాత్రక్రతువు విధించఁబడినది.

2. అర్థము: సప్తరాత్రః భవతి=సప్తరాత్రక్రతువు ఏడు దినములు కలది కావలెను. గ్రామ్యాః పశవః=గ్రామమునందు సంచరించు పశువులు, సప్త=సప్తసంఖ్యాకములు. ఆరణ్యాః=అరణ్యమునందు సంచరించు పశువులు, సప్త=సప్తసంఖ్యాకములు. ఛందాంసి= ఛందస్సులు, సప్త. ఉభయస్య=పశుసమూహ ఛందస్సమూహముల ఉభయముయొక్క, అవరుద్ధ్యై=ప్రాప్తికై, భవతి=అగుచున్నది.

తాత్పర్యము: సప్తరాత్రక్రతువు ఏడు దినములలో అనుష్ఠేయము కావలెను. గ్రామ్యపశువులు ఆరణ్యపశువులు ఛందస్సులును ఏడేసియే కలవు. కావున సప్తరాత్రము ననుష్ఠించిన యజమానుఁడు గ్రామ్యారణ్య పశు సమూహమును ఛందస్సమూహమును పొందును. సప్త ఆరణ్య పశవః=ద్విఖుర శ్వాపద (వ్యాఘ్ర) పక్షి సరీసృప(సర్ప) హస్తి మర్కట నాదేయములు. సప్త ఛన్దాంసి=గాయత్రి-ఉష్ణిక్ అనుష్టుప్ బృహతీ పంక్తి త్రిష్టుప్ జగతీ ఛ్ఛందస్సులు ఏడు. ఇచట అహస్సంఖ్య ప్రశంసించఁబడినది.

3. అర్థము: త్రివృత్ అగ్నిష్టోమః భవతి. తేజః ఏవ అవరున్ధే. పఞ్చదశః భవతి. ఇన్ద్రియమ్ ఏవ అవరున్ధే. సప్తదశః భవతి. అన్నాద్యస్య అవరుద్ధ్యై. అథో తేన ప్రజాయతే ఏవ. [దీని యర్థమును ప్రథమ ప్రపాఠకమునందలి దశమానువాకమునఁ గల సప్తమ మంత్ర వ్యాఖ్యానమున చూడుఁడు.] ఏకవింశః భవతి. ప్రతిష్ఠిత్యై. అథో రుచమ్ ఏవ ఆత్మన్ ధత్తే. త్రిణవః భవతి. విజిత్యై. [దీనియర్థమును ద్వితీయ ప్రపాఠక గత ప్రథమానువాకమునందలి పంచమ మంత్ర వ్యాఖ్యానమున చూడుఁడు. అచట 'దధతే' అని బహువచనాంత ప్రయోగ మున్నది. ఇచట 'ధత్తే' అని ఏకవచనాంత ప్రయోగము కలదు.]

పఞ్చవింశః అగ్నిష్టోమః భవతి=సప్తరాత్ర గత షష్ఠాహస్సు పంచవింశ స్తోమముతోఁ గూడిన అగ్నిష్టోమము కలది కావలెను. ఏతత్=ఈ షష్ఠాహః కర్మానుష్ఠానము, ప్రజాపతేః=ప్రజాపతియొక్క, ఆప్త్యై=ప్రాప్తికొఱకు, భవతి=అగుచున్నది. మహావ్రతవాన్ అన్నాద్యస్య అవరుద్ధ్యై భవతి. ఈ షష్ఠాహః కర్మానుష్ఠానము చేసిన యజ్వ మహావ్రతాఖ్య కర్మానుష్ఠానము చేసిన వాఁడగును. ఈ మహావ్రతానుష్ఠానము శ్రేష్ఠమైన అన్నముయొక్క ప్రాప్తి కగును. విశ్వజిత్=విశ్వజిన్నామకమైన ఏకాహః కర్మవిశేషము, సర్వపృష్ఠః=పృష్ఠస్తోత్రగతములైన సర్వసామములు కలది యగు, అతిరాత్ర వికృతిత్వమును పొందించఁబడినదియై సప్తమాహస్సునందు అనుష్ఠేయముగా, భవతి=కావలెను. అయమ్=ఈ విశ్వజిద్యాగము, సర్వస్య=సర్వఫలముయొక్క, అభిజిత్యై=ప్రాప్తికొఱకు, భవతి=అగును.

తాత్పర్యము: [సప్తరాత్రావయవములైన సప్తాహస్సులు ఇచట విధించఁబడుచున్నవి.]

(1) ప్రకృతి యాగమునందు త్రివృత్ పంచదశ సప్తదశ స్తోమములచే అగ్నిష్టోమగత ద్వాదశ స్తోత్రములు నిష్పన్నము

లగును. ఈ సప్తరాత్రముయొక్క ప్రథమాహస్సునందు అనుష్ఠేయమైన అగ్నిష్టోమమునందు ఒక్క త్రివృత్ స్తోమము చేత సర్వస్తోత్ర నిష్పత్తి కలుగును. ఈ యగ్నిష్టోమము సప్తరాత్రముయొక్క ప్రథమాహస్సునందు అనుష్ఠేయము కావలెను. త్రివృత్ స్తోమము, అగ్నియు ప్రజాపతిముఖమునుండి సహోత్పన్ను లగుటచే ఈ త్రివృత్ స్తోమముచే యజ్వకు తేజఃప్రాప్తి యగును.

(2) సప్తరాత్రము యొక్క ద్వితీయాహస్సు పంచదశ స్తోమయుక్తమైన ఉక్థ్య యాగవిశేషము కలది కావలెను. ఈ ద్వితీయాహస్సునందలి ఉక్థ్యము పంచదశస్తోమ మాత్రమే కలిగియుండును. పంచదశ స్తోమము, ఇంద్రుఁడు ప్రజాపతియొక్క ఊరువునందు, బాహువులందును సహోత్పన్ను లగుట వలన పంచదశస్తోమముచే యజ్వకు ఇంద్రియప్రాప్తి యగును.

(3) ఒక్క సప్తదశ స్తోమముతో కూడిన ఉక్థ్య యాగము సప్తరాత్రము యొక్క తృతీయాహస్సునందు అనుష్ఠేయము కావలెను. సప్తదశ స్తోమము అన్నాధారమైన మధ్యప్రదేశమునం దుత్పన్న మగుటవలన సప్తదశ స్తోమముచే యజ్వకు అన్నప్రాప్తి యగును. మఱియు సప్తదశ స్తోమము ప్రజాపతి సంబంధి యగుటవలన ఈ యజ్వకు ప్రజోత్పాదకత్వము కూడ లభించును.

(4) ఏకవింశస్తోమ సహితమైన షోడశి యాగము వైరాజసామము సప్తరాత్రముయొక్క చతుర్థాహస్సునం దనుష్ఠేయములు. దీనివలన యజ్వ ప్రతిష్ఠావంతుఁ డగును. మఱియు తన[illegible]దు కాంతి కలుగును.

(5) త్రిణవ స్తోమముతోఁ గూడిన ఉక్థ్య యాగము, శాక్వర సామము సప్తరాత్రము యొక్క పంచమాహస్సునం దనుష్ఠేయములు. ఏతదనుష్ఠానమువలన యజ్వకు విజయము లభించును.

(6) పంచవింశ స్తోమముతోఁ గూడిన అగ్నిష్టోమము సప్తరాత్రముయొక్క షష్ఠాహస్సునం దనుష్ఠేయము కావలెను. ఈ పంచవింశ స్తోమము ప్రజాపతి దేవతాకము కావున ఈ స్తోమమువలన యజ్వ ప్రజాపతిని పొందును. ఈ షష్ఠాహస్సునందు అనుష్ఠేయమైన అగ్నిష్టోమము మహావ్రత ధర్మములు కలది. 'గవామయన' మనెడి 'మహావ్రత' మనెడి ఒక అహస్సు కలదు. ఆ అహస్సునందు ప్రయోగించఁబడు స్తోత్రము లన్నియు ఈ సప్తరాత్ర షష్ఠాహోగ్నిష్టోమమునందు ప్రయోగించఁబడును. కనుక ఈ యగ్నిష్టోమము మహావ్రతవ త్తైనది. మహావ్రతము అన్నప్రాప్తి సాధన మగుటచే ఈ మహావ్రతవత్తైన యగ్నిష్టోమము ననుష్ఠించిన యజ్వకు అన్నప్రాప్తి యగును.

(7) విశ్వజిన్నామకమైన ఒక ఏకాహఃకర్మ విశేషము సప్తరాత్రముయొక్క సప్తమాహస్సునందు అనుష్ఠేయ మగును. ఈ విశ్వజిత్కర్మ విశేషము అగ్నిష్టోమ వికారము. దీనికి అతిరాత్ర వికృతిత్వమును కల్పించవలెను. మఱియు ఈ విశ్వజిత్తు రథంతర బృహత్ వైరూప వైరాజ శాక్వర రైవతము లనెడి పృష్ఠస్తోత్ర గతములైన సర్వసామములు కలదగుటచే సర్వపృష్ఠ మగును. దీనివలన యజ్వకు సర్వఫలప్రాప్తి యగును.

4. అర్థము: పూర్వేషు అహస్సు=సప్తమాహస్సునకు పూర్వములైన అహస్సులందు, పృష్ఠాని=పృష్ఠస్తోత్రములు, ప్రత్యక్షమ్ ఉపేయుః యత్=అవికృతముగ ప్రయోగించఁబడుచో, విశ్వజితి=విశ్వజిత్ కర్మవిశేషమునందును, ప్రత్యక్షమ్=అవికృతముగ ప్రయోగించఁబడిన వగును. తథాసతి=అట్లు కాఁగా, దుగ్ధామ్=ఒకమారు పాలు పితికిన గోవును, యథా ఉపసీదతి=మఱల పాలు పితుకుటకై పాలు పితుకు వతఁడు ఏ విధముగ పొందునో, ఏవమ్=ఈ విధముగ, ఉత్తమమ్ అహః=సప్తమాహస్సు, స్యాత్=అగును. ఏకరాత్రశ్చన=ఏకాహః కర్మవిశేషమైన విశ్వజిత్తు కూడ, న స్యాత్=ఉండదు. (తత్=ఆ కారణమువలన), పూర్వేషు అహస్సు=సప్తమాహస్సునకు పూర్వములైన అహస్సులందు, బృహద్రథంతరే=బృహద్రథంతర సామములను, ఉపయన్తి=పొందవలెను (అనుష్ఠించవలెను). ఇయం వావ=ఈ భూమియే, రథంతరమ్=రథంతర సామము. అసౌ=ద్యులోకము, బృహత్=బృహత్సామము. ఆభ్యామేవ=ఈ భూలోక ద్యులోకముల నుండియే, న యన్తి=తొలఁగిపోరు. అనయోః ఏవ=ఈ భూలోక ద్యులోకములందే, ప్రతితిష్ఠన్తి=ప్రతిష్ఠితు లగుదురు. విశ్వజితి=విశ్వజిత్తునందు, పృష్ఠాని= పృష్ఠ స్తోత్రములను, ఉపయన్తి యత్=ప్రయోగించినచో, యథా ప్రత్తాం దుహే=క్షీరము

నిచ్చుటకు ప్రవృత్తమైన గోవును ఏ విధముగ పితుకుదుమో, తత్=అది, తాదృగేవ=అటువంటిదియే.

తాత్పర్యము: సప్తరాత్ర క్రతువునందు సప్తమాహస్సుకంటె పూర్వాహస్సులందు రథంతర బృహత్ వైరూప వైరాజ శాక్వర రైవత సామములు గల పృష్ఠస్తోత్రములు అవికృతములుగా ప్రయోగించినచో, "విశ్వజిత్ సర్వపృష్ఠః" అను విధివలన విశ్వజిత్తు కల సప్తమాహస్సునందును ఆ విధముగ పృష్ఠ స్తోత్రములను ప్రయోగించవలెను. అప్పుడు ఒకమారు పాలు పితికిన గోవునుండి మఱల పాలు పితుకుటకు భ్రాంతుఁడైన పురుషుఁడు ప్రయత్నించిన విధముగానే సప్తమాహస్సు అగును. అట్లు కాఁగా ఈ విశ్వజిత్తు దుగ్ధ గోవువలె నిస్సార మగుటచే ఒక ఏకరాత్ర యాగము కూడ కానేరదు. కనుక సప్తరాత్ర యాగాంతర్భావము కూడ సంభవించదని వేఱుగ చెప్పనవసరము లేదు. అందువలన విశ్వజిత్తు సారవంత మగుటకై వైరూపాదులైన పృష్ఠ స్తోత్రములను ప్రయోగించక పూర్వాహస్సులందు బృహద్రథంతరములను రెండింటినే పర్యాయముగ ఆవృత్తి చేయవలెను. ఈ భూమియే రథంతరసామము. దివి బృహత్సామము. కనుక ఈ విధముగ ననుష్ఠించిన యజ్వలు ఈ భూలోక ద్యులోకములనుండి తొలఁగిపోరు. మఱియు ఈ భూ ద్యు లోకములందే ప్రతి ష్ఠితు లగుదురు. పూర్వాహస్సులందు బృహద్రథంతరములను రెండింటినే అనుష్ఠించి విశ్వజిత్తునందు అవికృతములైన సర్వపృష్ఠ స్తోత్రములను అనుష్ఠించినప్పుడు లోకమునందు ఏ విధముగ క్షీరము నిచ్చుటకు ప్రవృత్తమైన గోవునుండి దోగ్ధ పాలు పితుకునో, విశ్వజిత్తు కూడ ప్రత్తయైన గోవువంటిదే యగును. ఇచట పంచరాత్ర షడ్రాత్ర క్రతువులకంటె కొంత విశేషము చెప్పఁబడినది.

ద్వితీయానువాకము సమాప్తము.

అథ సప్తమకాణ్డే ద్వితీయప్రపాఠకే తృతీయోఽనువాకః

మూలము: [1]బృహస్పతి రకామయత బ్రహ్మవర్చసీ స్యామితి స ఏత మష్టరాత్ర మపశ్యత్తమాఽహర త్తేనాయజత తతో వై స బ్రహ్మవర్చస్యభవద్య ఏవం విద్వానష్టరాత్రేణ యజతే బ్రహ్మవర్చస్యేవ భవత్యష్టరాత్రో భవత్యష్టాక్షరా గాయత్రీ గాయత్రీ బ్రహ్మవర్చసం గాయత్రియైవ బ్రహ్మవర్చసమవ రున్ధేఽష్టరాత్రో భవతి చతస్రో వై దిశ శ్చతస్రోఽవాన్తరదిశా దిగ్భ్య ఏవ బ్రహ్మవర్చసమవ రున్ధే (౧)[2]త్రివృదగ్నిష్టోమో భవతి తేజ ఏవావ రున్ధే పఞ్చదశో భవతీన్ద్రియమేవావ రున్ధే సప్తదశో భవత్యన్నాద్యస్యావరుద్ధ్యా అథో ప్రైవ తేన జాయత ఏకవిగ్ం శో భవతి ప్రతిష్ఠిత్యా అథో రుచమేవాఽఽత్మన్ధత్తే త్రిణవో భవతి విజిత్యై త్రయస్త్రిగ్ంశో భవతి ప్రతిష్ఠిత్యై పఞ్చవిగ్ంశోఽగ్నిష్టోమో భవతి ప్రజాపతేరాప్త్యై మహావ్రతవా నన్నాద్యస్యావరుద్ధ్యై విశ్వజిత్సర్వపృష్ఠోఽతిరాత్రో భవతి సర్వస్యాభిజిత్యై (౨)॥

[దిగ్భ్య ఏవ బ్రహ్మవర్చసమవ రున్ధేఽభిజిత్యై।]

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం సప్తమాష్టకే ద్వితీయ ప్రపాఠకే తృతీయోఽనువాకః॥3॥

వేదార్థదీపిక

అవతారిక: ద్వితీయానువాకమునందు సప్తరాత్ర క్రతువు అభిహితమైనది. ఈ తృతీయానువాకమునందు అష్టరాత్ర క్రతువు చెప్పఁబడుచున్నది.

1. అర్థము: బృహస్పతిః=బృహస్పతి, బ్రహ్మవర్చసీ=బ్రహ్మవర్చస్సు కలవాఁడను, స్యామ్ ఇతి=కావలెనని, అకామయత=కోరెను. సః=ఆ బృహస్పతి, ఏతమ్ అష్టరాత్రమ్=ఈ అష్టరాత్ర క్రతువును, అపశ్యత్=బ్రహ్మవర్చస ప్రాప్తి సాధనముగ కనుఁగొనెను. తమ్ ఆహరత్=ఆ అష్టరాత్ర సామగ్రిని సంపాదించెను. తతః వై=ఆ అష్టరాత్రానుష్ఠానమువలననే, సః=ఆ బృహస్పతి, బ్రహ్మవర్చసీ=బ్రహ్మవర్చస్సు కలవాఁడు, అభవత్=ఆయెను. యః=ఏ పురుషుఁడు, ఏవమ్=ఈ విధముగ, విద్వాన్=తెలిసికొనినవాఁడై, అష్టరాత్రేణ యజతే=అష్టరాత్ర క్రతువును చేయునో, (సః=అతఁడు), బ్రహ్మవర్చసీ=బ్రహ్మవర్చస్సు కలవాఁడు, భవత్యేవ=తప్పక అగును.

అష్టరాత్రః భవతి=అష్టరాత్ర క్రతువు ఎనిమిది దినములం దనుష్ఠేయము, భవతి=కావలెను. గాయత్రీ=గాయత్రీ చ్ఛందస్సు, అష్టాక్షరా=ఎనిమిదక్షరములు కలది. గాయత్రీ=గాయత్రీ చ్ఛందస్సు, బ్రహ్మవర్చసమ్=బ్రహ్మవర్చస స్వరూపము. గాయత్రియైవ= గాయత్రిచేతనే, బ్రహ్మవర్చసమ్=బ్రహ్మవర్చస్సును, అవరున్ధే=పొందును. అష్టరాత్రః భవతి=అష్టరాత్ర క్రతువు ఎనిమిది దినములం దనుష్ఠేయము కావలెను. దిశః=ప్రధాన దిక్కులు, చతస్రః వై=నాలుగే. అవాన్తరదిశాః=అవాంతర దిక్కులు, చతస్రః=నాలుగు. దిగ్భ్యః ఏవ=దిక్కుల నుండియే, బ్రహ్మవర్చసమ్=బ్రహ్మవర్చసమును, అవరున్ధే=పొందును.

తాత్పర్యము: బృహస్పతి తాను బ్రహ్మవర్చస్సు కలవాఁడను కావలెనని తలఁచి తత్సాధనముగ అష్టరాత్ర క్రతువును తెలిసికొనెను. పిమ్మట అతఁడు అష్టరాత్రక్రతు సామగ్రిని సంపాదించి ఆ క్రతువు ననుష్ఠించెను. ఆ యష్టరాత్రక్రతువు ననుష్ఠించుటవలననే అతఁడు బ్రహ్మవర్చసమును పొందెను. ఈ విధముగ తెలిసికొనిన పురుషుఁడు అష్టరాత్రము ననుష్ఠించినచో బ్రహ్మవర్చసమును పొందును. అష్టరాత్రక్రతువు ఎనిమిది దినములలో అనుష్ఠేయము కావలెను. గాయత్రీ చ్ఛందస్సు ఎనిమిది అక్షరములు కలది. గాయత్రి బ్రహ్మవర్చస స్వరూపము. కనుక గాయత్ర్యనుష్ఠానము చేసిన యతఁడు గాయత్రిచేతనే బ్రహ్మవర్చస్సును పొందును. ఇట్లే ప్రధాన దిక్కులు నాలుగు. అవాంతర దిక్కులు నాలుగు. మొత్తము దిక్కుల సంఖ్య ఎనిమిది యగును. అష్టరాత్ర క్రతువు ఎనిమిది దినములలో అనుష్ఠేయము కావలెను. కనుక అష్టసంఖ్యా సాదృశ్యముచే యజ్వ అష్టదిక్కులనుండియే బ్రహ్మవర్చస్సును పొందును. [ఇచ్చట అష్టరాత్రక్రతు వభిహిత మైనది. పూర్వానువాకమునందు కుసురుబిందుఁడు బాల్యమునందు అధ్యయన కాలముననే గురుముఖముగ సప్తరాత్రమును పశుసంపత్ప్రాప్తి సాధనముగ నిశ్చయించుట వలన కామనానంతరము దర్శనము అపేక్షితము కాలేదు కనుక 'అపశ్యత్' అని చెప్పలేదు. ఇచట ఆ నిశ్చయము లేదు కావున 'అపశ్యత్' అని ప్రయుక్తమైనది].

2. అర్థము: త్రివృత్ అగ్నిష్టోమః భవతి. తేజః ఏవ అవరున్ధే. పఞ్చదశః భవతి. ఇన్ద్రియమేవ అవరున్ధే. సప్తదశః భవతి. అన్నాద్యస్య అవరుద్ధ్యై. అథో తేన ప్రజాయతే ఏవ. ఏకవింశః భవతి. ప్రతిష్ఠిత్యై. అథో రుచమేవ ఆత్మన్ ధత్తే. త్రిణవః భవతి. విజిత్యై. త్రయస్త్రింశః భవతి. ప్రతిష్ఠిత్యై. పఞ్చవింశః అగ్నిష్టోమః భవతి. ప్రజాపతేః ఆప్త్యై. మహావ్రతవాన్ అన్నాద్యస్య అవరుద్ధ్యై. విశ్వజిత్ సర్వపృష్ఠః అతిరాత్రః భవతి. సర్వస్య అభిజిత్యై. సప్తరాత్రమువలెనే ఈ అష్టరాత్రమును కూడ చెప్పవలెను. ప్రతిపదార్థ తాత్పర్యములు పూర్వోక్తములే. ఈ యష్టరాత్రమునందు త్రయస్త్రింశము షష్ఠదినమునందు, పంచవింశ సహితమైన అగ్నిష్టోమము సప్తమ దినమునందును, విశ్వజిత్తును అష్టమ దినమునందు ననుష్ఠించవలెను శేషము పూర్వమువలెనే గ్రహించవలెను.

తృతీయానువాకము సమాప్తము.

అథ సప్తమకాణ్డే ద్వితీయ ప్రపాఠకే చతుర్థోఽనువాకః

మూలము: [1]ప్రజాపతిః ప్రజా అసృజత తాః సృష్టాః క్షుధం న్యాయన్త్స ఏతం నవరాత్ర మపశ్యత్తమాఽహర త్తేనాయ
జత తతో వై ప్రజాభ్యోఽకల్పత యర్హి ప్రజాః క్షుధం నిగచ్ఛేయుస్తర్హి నవరాత్రేణ యజేతేమే హి వా
ఏతాసాం లోకా అక్లృప్తా అథైతాః క్షుధం ని గచ్ఛన్తీమానేవాఽఽభ్యో లోకాన్కల్పయతి తాన్కల్పమానా
న్ప్రజాభ్యోఽను కల్పతే కల్పన్తే (౧) అస్మా ఇమే లోకా ఊర్జం ప్రజాసు దధాతి [2]త్రిరాత్రేణైవేమం
లోకం కల్పయతి త్రిరాత్రేణాన్తరిక్షం త్రిరాత్రేణాముం లోకం యథా గుణే గుణమన్వస్యత్యేవమేవ తల్లోకే
లోకమన్వస్యతి ధృత్యా అశిథిలంభావాయ [3]జ్యోతిర్గౌరాయురితి జ్ఞాతాః స్తోమా భవన్తీయం వావ జ్యోతి
రన్తరిక్షం గౌరసావాయు రేష్వేవ లోకేషు ప్రతితిష్ఠన్తి జ్ఞాత్రం ప్రజానామ్ (౨) గచ్ఛతి [4]నవరాత్రో భవత్య
భిపూర్వ మేవాస్మిన్తేజో దధాతి [5]యో జ్యోగామయావీ స్యాత్స నవరాత్రేణ యజేత ప్రాణా హి వా
ఏతస్యాధృతా అథైతస్య జ్యోగామయతి ప్రాణానేవాస్మి న్దాధార్గోత యదీతాసు ర్భవతి జీవత్యేవ (3)॥

[కల్పన్తే ప్రజానాం త్రయస్త్రిగ్ంశచ్చ]

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం సప్తమాష్టకే ద్వితీయ ప్రపాఠకే చతుర్థోఽనువాకః॥౪॥

వేదార్థదీపిక

అవతారిక: తృతీయానువాకమునందు అష్టరాత్రక్రతువు చెప్పఁబడినది. ఈ చతుర్థానువాకమునందు నవరాత్రక్రతువు చెప్పఁబడుచున్నది.

I. అర్థము: ప్రజాపతిః=ప్రజాపతి, ప్రజాః=ప్రజలను, అసృజత=సృజించెను. సృష్టాః తాః=సృజింపఁబడిన యా ప్రజలు, క్షుధమ్=ఆకలిని, న్యాయన్ (ని+ఆయన్ =నితరామ్ ఆయన్)=ఎక్కువగా పొందిరి. సః=ఆ ప్రజాపతి, ఏతం నవరాత్రమ్=ఈ నవరాత్ర క్రతువును, అపశ్యత్=(క్షున్నివారణ సాధనముగా) కనుఁగొనెను. తమ్ ఆహరత్=ఆ నవరాత్రక్రతు సామగ్రిని సంపాదించెను. తేన అయజత=ఆ నవరాత్రక్రతువు ననుష్ఠించెను. తతః వై=ఆ నవరాత్రానుష్ఠానమువలననే,

ప్రజాభ్యః=ప్రజల (ఆఁకలిని పోఁగొట్టుట) కొఱకు, అకల్పత=సమర్థుఁ డయ్యెను.

యర్హి=ఎప్పుడు, ప్రజాః=ప్రజలు, క్షుధమ్=ఆఁకలిని, నిగచ్ఛేయుః=ఎక్కువగా పొందుదురో, తర్హి=అప్పుడు, నవరాత్రేణ యజేత=నవరాత్ర క్రతువు ననుష్ఠించవలెను. ఇమే లోకాః=ఈ లోకములు, ఏతాసామ్=ఈ ప్రజలకు, అక్లప్తాః హి వై=(సస్యనిష్పత్తి లేకుండుటచే ప్రజల ఆఁకలిని పోఁగొట్టుటకు) అసమర్థములు కదా! అథ=అప్పుడు, ఏతాః=ఈ ప్రజలు, క్షుధమ్=ఆఁకలిని, ని గచ్ఛన్తి=ఎక్కువగా పొందుదురు. (అయమ్=ఈ నవరాత్రక్రతు కర్త), ఆభ్యః=ఈ ప్రజలకొఱకు, ఇమాన్ లోకాన్=ఈ లోకములను, కల్పయతి ఏవ=తప్పక క్షున్నివారణ సమర్థములనుగా చేయఁగలుగును. (లోకమునందు సస్యము ఎక్కువగా నిష్పన్న మగునని భావము.) కల్పమానాన్ తాన్ అను=క్షున్నివారణ సమర్థములైన లోకముల ననుసరించి, (అయమ్=ఈ యజ్వ), ప్రజాభ్యః=ప్రజల (రక్షణము) కొఱకు, కల్పతే=సమర్థుఁ డగును. ఇమే లోకాః=ఈ లోకములు, అస్మై=ఈ యజమానునికొఱకు, కల్పన్తే=సమర్థము లగును. (యజమానుని కోరిక ననుసరించి సస్యమును కలుగఁ జేయునని అర్థము. తతః=అందువలన, యజమానః=యజమానుఁడు), ప్రజాసు=ప్రజలయందు, ఊర్జమ్=అన్నరసమును, దధాతి=స్థాపించును. తాత్పర్యము అర్థమునందే వివరించఁబడినది. దేశములో క్షామము ఏర్పడి ప్రజలు ఆఁకలిచే బాధపడుచున్నచో, ఈ నవరాత్ర క్రతువు నాచరించి దేశమును సస్యసమృద్ధముగాఁ జేసి ప్రజల ఆఁకలి బాధను పోఁగొట్టవలెనని సారాంశము.

2. అర్థము: త్రిరాత్రేణ=నవరాత్రములలోని ప్రథమ దినత్రయముచేత, ఇమం లోకమ్=ఈ భూలోకమును, త్రిరాత్రేణ=రెండవ దినత్రయము చేత, అన్తరిక్షమ్=అంతరిక్ష లోకమును, త్రిరాత్రేణ=మూఁడవ దినత్రయముచేత, అముం లోకమ్=ద్యులోకమును, కల్పయతి=క్షున్నివారణ సమర్థమునుగా చేయును. (లోకే=లోకమునందు, కశ్చిత్=ఒకానొక పురుషుఁడు), గుణే=దారమునందు, గుణమ్=మఱియొక దారమును, అన్యస్యతి=కూర్చుచున్నాఁడో, ఏవమేవ=ఈ విధముగనే, తత్=మఱల మఱల అభ్యస్తమైన ఆ త్రిరాత్రము చేత, లోకే=ప్రథమమున లోకము సమర్థ మగుచుండఁగా, లోకమ్=ద్వితీయ లోకమును, తృతీయ లోకమును, అన్వస్యతి=సమర్థమునుగాఁ జేయును. ఏతత్=ఇది, ధృత్యై=సర్వప్రజల ధారణము కొఱకు, అశిథిలంభావాయ=లోకములు శిథిలములు కాకుండుటకొఱకును, సంపద్యతే=సంపన్న మగును.

తాత్పర్యము: నవరాత్రక్రతువు తొమ్మిది దినములందు చేయఁదగినది. అట్టి నవరాత్రమును మూఁడు అవయవములను చేసి యజ్వ ప్రథమ త్రిరాత్రాత్మకమైన అవయవము ననుష్ఠించుటచే భూలోకమును క్షున్నివారణ సమర్థముగాఁ జేయును. ఇట్లే ద్వితీయ త్రిరాత్రానుష్ఠానముచే అంతరిక్ష లోకమును, తృతీయ త్రిరాత్రానుష్ఠానముచేత ద్యులోకమును క్షున్నివారణ సమర్థముగాఁ జేయును. లోకమునందు ఒకానొక పురుషుఁడు మూఁడు పేటల త్రాటిని చేయుటకై ప్రథమమున ఒక సూత్రమునందు రెండవ సూత్రమును యోజన చేసి (పెనవేసి), పిమ్మట మూఁడవ సూత్రమును దానియందు కూర్చును. ఆ విధముగనే, ఈ యజ్వ కూడ పునఃపునః అభ్యస్తమైన ఈ త్రిరాత్రముచేత ప్రథమమున ఈ భూలోకము సమర్థము కాఁగా, అనంతరము ద్వితీయ లోకమును, పిమ్మట తృతీయ లోకమును సమర్థమునుగాఁ జేయును. ఇది సర్వప్రజల ధారణము కొఱకు, లోకములకు శైథిల్యము లేకుండుట కొఱకు సంపన్న మగును. ఇచట నవరాత్రమును విభజించి, ఆ మూఁడు అవయవములచే లోకత్రయ సామర్థ్యమును చూపించుచు దృష్టాంతపురస్సరముగ తత్ప్రశంస చేయఁబడినది.

3. అర్థము: స్తోమాః=స్తోమములు, జ్యోతిః ఇతి, గౌః ఇతి, ఆయుః ఇతి=జ్యోతియని, గోవని, ఆయువని, జ్ఞాతాః=ప్రసిద్ధములుగా, భవన్తి=అగుచున్నవి. ఇయం వావ=ఈ పృథివియే, జ్యోతిః=జ్యోతిష్టోమము. అన్తరిక్షమ్=అంతరిక్షము, గౌః=గోష్టోమము. అసౌ=ద్యులోకము, ఆయుః=ఆయుష్టోమము. ఏతేష్వేవ లోకేషు=ఈ లోకములందే, (ఏతే=ఈ నవరాత్ర యజ్వలు), ప్రతితిష్ఠన్తి=ప్రతిష్ఠితు లగుచున్నారు. ప్రజానామ్=ప్రజలలో, జ్ఞాతమ్=ప్రసిద్ధిని, గచ్ఛతి=పొందుచున్నాఁడు.

తాత్పర్యము: జ్యోతిర్గౌరాయు శ్శబ్ద పూర్వక స్తోమ శబ్దాభిధేయములైన మూఁడు అహర్విశేషములు సామగులచే జ్ఞాతములై యున్నవి. అనఁగా జ్యోతిష్టోమము ప్రథమాహస్సు. గోష్టోమము ద్వితీయాహస్సు. ఆయుష్టోమము తృతీయాహస్సు. ఇవి సామశాఖయందు ప్రసిద్ధములు. ఇవి యీ నవరాత్రమునందుఁ గూడ అనుష్ఠేయములు. జ్యోతిష్టోమాదులు లోకత్రయ రూపము లగుటవలన వీని ననుష్ఠించిన యజమానుఁ డీ లోకత్రయమునందు ప్రతిష్ఠితుఁ డగును. మఱియు ఈ యజమానుఁడు క్షున్నివారకుఁడు' అని ప్రజలలో ఖ్యాతిని పొందును. ఆవృత్తి చేయఁబడుచున్న త్రిరాత్రమున కవయవములైన అహస్సులు విధించఁబడినవి.

4. అర్థము: నవరాత్రః భవతి=జ్యోతిరాదికమైన త్రిరాత్రము ఆవృత్తి చేయఁబడినదై నవరాత్ర మగుచున్నది. అస్మిన్=ఈ నవరాత్రము ననుష్ఠించిన యజమానునియందు, అభిపూర్వమేవ=అనుక్రమముగానే, తేజః=తేజస్సును, దధాతి=సంపాదింపఁ జేయును.

తాత్పర్యము: జ్యోతిష్టోమము గోష్టోమము ఆయుష్టోమము అను అహస్త్రయము (త్రిరాత్రము) మఱల మఱల ఆవృత్తము కాఁగా, నవరాత్ర మగును. అనఁగా జ్యోతిష్టోమము, గోష్టోమము, ఆయుష్టోమము ఒకమారు అనుష్ఠించఁబడినదై త్రిరాత్ర మగును. ఆ త్రిరాత్రము రెండవ మారు అనుష్ఠితము కాఁగా, షడ్రాత్ర మగును. మూఁడవమారు అనుష్ఠితము కాఁగా నవరాత్ర మగును. ఈ విధముగ తేజస్సు కూడ ఈ యజమానునియందు ఉత్తరోత్తరాభివృద్ధిని పొందును. ఇచట నవరాత్రక్రతువు ప్రశంసించఁబడినది.

5. అర్థము: యః=ఏ పురుషుఁడు, జ్యోగామయావీ=చిరకాలీన రోగయుక్తుఁడు, స్యాత్=అగునో, సః=అతఁడు, నవరాత్రేణ యజేత=నవరాత్రక్రతువును చేయవలెను. యదా=ఎప్పుడు, ఏతస్య=ఈ పురుషుని యొక్క, ప్రాణాః=ప్రాణములు, అధృతాః=ధాతువైషమ్యమువలన ధరింపఁజేయుట కశక్యములగునో, అథ=అప్పుడు, ఏతస్య=ఈ పురుషునకు, జ్యోగామయతి హి=దీర్ఘరోగము ఉత్పన్న మగును కదా! అస్మిన్=నవరాత్రము ననుష్ఠించిన ఈ పురుషునియందు, ప్రాణాన్=ప్రాణములను, దాధార ఏవ=నవరాత్రాను ష్ఠానముచే (నవరాత్రము) నిశ్చయముగ ధరింపఁజేయును. ఇతాసుః భవతి యది=రోగాధిక్యమువలన మొదట క్షణమాత్రము మూర్ఛచే గతప్రాణుఁడైనను, జీవత్యేవ=ఈ క్రతుసామర్థ్యమువలన తప్పక జీవించును.

తాత్పర్యము: ధాతువైషమ్యమువలన మానవుని ప్రాణములు శరీరమును ధరింపఁజేయుట కసమర్థము లగును. అప్పు డతఁడు దీర్ఘరోగి యగును. అట్టి దీర్ఘరోగియైన పురుషుఁడు నవరాత్రక్రతువు ననుష్ఠించవలెను. తదనుష్ఠానముచే నతనియందు ప్రాణము లుండును. మఱియు రోగాధిక్యముచే మూర్ఛ వచ్చి, క్షణమాత్రము కాని, యామ మాత్రము కాని, ప్రాణహీనుఁ డైనను, ఏతత్క్రతు సామర్థ్యమువలన అతఁడు పునరుజ్జీవితుఁ డగును. [పూర్వము అన్నసంపాదనము మూలమున క్షున్నివారణమునకై నవరాత్రక్రతు వభిహిత మైనది. దీర్ఘరోగ నివృత్తి కొఱకు కూడ ఇచట ఆ నవరాత్రక్రతువే యభిహిత మైనది.]

చతుర్థానువాకము సమాప్తము.

అథ సప్తమకాణ్డే ద్వితీయప్రపాఠకే పఞ్చమోఽనువాకః

మూలము: [1]ప్రజాపతి రకామయత ప్ర జాయేయేతి స ఏతం దశహోతార మపశ్య త్తమజుహో త్తేన దశరాత్ర మసృజత తేన దశరాత్రేణ ప్రాజాయత దశరాత్రాయ దీక్షిష్యమాణో దశహోతారం జుహుయా ద్దశహోత్రైవ దశరాత్రగ్ం సృజతే తేన దశరాత్రేణ ప్ర జాయతే [2]వైరాజో వా ఏష యజ్ఞో యద్దశరాత్రో య ఏవం విద్వా న్దశరాత్రేణ యజతే విరాజమేవ గచ్ఛతి [3]ప్రాజాపత్యో వా ఏష యజ్ఞో యద్దశరాత్రః (౧)య ఏవం విద్వా న్దశరాత్రేణ యజతే ప్రైవ జాయత [4]ఇన్ద్రో వై సదృఙ్దేవతాభి రాసీత్స న వ్యావృత మగచ్ఛత్స ప్రజాపతి ముపాధావ త్తస్మా ఏతం దశరాత్రం ప్రాయచ్ఛ త్తమాఽహర త్తేనాయజత తతో వై సోఽన్యాభి ర్దేవతాభి ర్వ్యావృత మగచ్ఛద్య ఏవం విద్వాన్దశరాత్రేణ యజతే వ్యావృతమేవ పాప్మనా భ్రాతృవ్యేణ గచ్ఛతి [5]త్రికకుద్వై (౨) ఏష యజ్ఞో యద్దశరాత్రః కకుత్పఞ్చదశః కకుదేకవిగ్ంశః కకుత్త్రయస్త్రిగ్ంశో య ఏవం విద్వాన్దశరాత్రేణ యజతే త్రికకుదేవ సమానానాం భవతి యజమానః పఞ్చదశో యజమాన ఏకవిగ్ంశో యజమాన స్త్రయస్త్రిగ్ంశః పుర ఇతరా [6]అభిచర్యమాణో దశరాత్రేణ యజేత దేవపురా ఏవ పర్యూహతే తస్య న కుతశ్చనోపవ్యాధో భవతి నైనమభిచర న్స్తృణుతే [7]దేవాసురాః సంయత్తా ఆసన్తే దేవా ఏతాః (3) దేవపురా అపశ్య న్యద్దశరాత్రస్తాః పర్యూహన్త తేషాం న కుతశ్చనోపవ్యాధో ఽభవత్తతో దేవా అభవ న్పరాఽసురా యో భ్రాతృవ్యవాన్త్స్యాత్స దశరాత్రేణ యజేత దేవపురా ఏవ పర్యూహతే తస్య న కుతశ్చనోపవ్యాధో భవతి భవత్యాత్మనా పరాఽస్య భ్రాతృవ్యో భవతి స్తోమః స్తోమస్యోపస్తి ర్భవతి భ్రాతృవ్య

మేవోపస్తిం కురుతే [8]జామి వై (४) ఏతత్కుర్వన్తి యజ్జ్యాయాగ్ంసగ్ం స్తోమమభ్యుపేత్య కనీయాగ్ంస

ముపయన్తి యదగ్నిష్టోమసామాన్యవస్తాచ్చ పరస్తాచ్చ భవన్త్యజామిత్వాయ [9]త్రివృదగ్నిష్టోమోఽగ్నిష్టుదాగ్నే

యీషు భవతి తేజ ఏవావ రున్ధే [10]పఞ్చదశ ఉక్థ్య ఐన్ద్రీష్విన్ద్రియమేవావ రున్ధే [11]త్రివృదగ్నిష్టోమో వైశ్వ

దేవీషు పుష్టిమేవావ రున్ధే [12]సప్తదశోఽగ్నిష్టోమః ప్రాజాపత్యాసు తీవ్రసోమోఽన్నాద్యస్యావరుద్ధ్యా అథో

ప్రైవ తేన జాయతే (५) [13]ఏకవిగ్ంశ ఉక్థ్యః సౌరీషు ప్రతిష్ఠిత్యా అథో రుచమేవాఽఽత్మన్ధత్తే [14]సప్తదశోఽ

గ్నిష్టోమః ప్రాజాపత్యాసూపహవ్య ఉపహవమేవ గచ్ఛతి [15]త్రిణవా వగ్నిష్టోమా వభిత ఐన్ద్రీషు విజిత్యై

[16]త్రయస్త్రిగ్ంశ ఉక్థ్యో వైశ్వదేవీషు ప్రతిష్ఠిత్యై [17]విశ్వజి త్సర్వపృష్ఠోఽతిరాత్రో భవతి సర్వస్యాభిజిత్యై

(६)॥

[ప్రాజాపత్యో వా ఏష యజ్ఞో యద్దశరాత్ర స్త్రికకుద్వా ఏతా వై జాయత ఏకత్రిగ్ంశచ్చ।]

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం సప్తమాష్టకే ద్వితీయ ప్రపాఠకే పఞ్చమోఽనువాకః॥५॥

వేదార్థదీపిక

అవతారిక: చతుర్థానువాకమునందు నవరాత్రక్రతు వభిహితమైనది. ఈ పంచమానువాకమునందు దశరాత్రక్రతువు చెప్పఁబడు చున్నది.

1. అర్థము: ప్రజాపతిః=ప్రజాపతి, "ప్రజాయేయ=ప్రజలను సృష్టించెదను," ఇతి=అని, అకామయత=తలఁచెను. సః=అతఁడు, ఏతం దశహోతారమ్=="చిత్తిః స్రుక్। చిత్తమాజ్యమ్।" ఇత్యాదికమైన ఈ దశహోతృ నామకమైన మంత్రమును, అపశ్యత్=దశరాత్రక్రతు సాధనముగ కనుఁగొనెను. తమ్ అజుహోత్=తన్మంత్రసాధ్యమైన హోమమును చేసెను. తేన=ఆ హోమముచేత, దశరాత్రమ్=దశరాత్రక్రతువును, అసృజత=సృష్టించెను. తేన దశరాత్రేణ=ఆ దశరాత్ర క్రతువుచే, ప్రాజాయత=ప్రజలను సృష్టించెను. దశరాత్రాయ=దశరాత్రక్రతువుకొఱకు, దీక్షిష్యమాణః=దీక్షను వహింపఁబోవు నతఁడు, దశహోతారమ్=దశహోతృ మంత్రమును హోమము చేయవలెను. దశహోత్రైవ=దశహోతృ మంత్రము చేతనే, దశరాత్రమ్=దశరాత్రక్రతువును, సృజతే=సృజించును. తేన దశరాత్రేణ=ఆ దశరాత్ర క్రతువుచే, ప్రజాయతే=ప్రజోత్పత్తిని చేయును.

తాత్పర్యము: ప్రజాపతి ప్రజలను సృష్టించవలెనని తలంచి ప్రథమమున తత్సాధనమైన దశరాత్రక్రతువు నుత్పాదింపఁజేయుటకు

ఆ దశరాత్రక్రతువునకుఁ గూడ సాధనమైన దశహోత్రాఖ్యమైన "చిత్తిః స్రుక్ చిత్తమాజ్యమ్" ఇత్యాది మంత్రమును (ఆరణ్యకాండోక్తమును) నిశ్చయించి ఆ మంత్రముచే హోమము చేసి దశరాత్రక్రతువును సృష్టించెను. అనంతర మా ప్రజాపతి దశరాత్రక్రతువు ననుష్ఠించి దానిచే ప్రజలను సృష్టించెను. దశరాత్రక్రతువుకొఱకు దీక్షనువహించఁబోవు నతఁడు దశహోతృ మంత్రముచే హోమము చేయవలెను. ఆ హోమముచే నతఁడు దశరాత్రక్రతువును సృష్టించి దాని ననుష్ఠించి ఆ క్రతువుచే ప్రజలను సృష్టించును. దశహోతృ మంత్రమునందు "చిత్తిః స్రుక్ చిత్తమాజ్యమ్ — - - - -సామాధ్వర్యుః" "చిత్తిఃస్రుక్" మొదలు "సామాధ్వర్యుః" వఱకుఁగల వాక్యములలో హోమనిష్పాదకములైన స్రుగాదులు పది కలవు కనుక ఈ మంత్రము దశహోత నామకమైనది. లేదా - తన్మంత్రాభిమాని పురుషుఁడు పదిమారులు ఆహూతుఁడై వినెను కనుక, ఈ మంత్రము 'దశహోత' యని ప్రసిద్ధ మయ్యెను. దశరాత్రక్రతువును విధించఁబోవుచు ప్రథమమున శ్రుతి యిచట తదంగభూత మంత్రమును విధించినది.

2. అర్థము: దశరాత్రః యత్=దశరాత్రక్రతువు ఏది కలదో, ఏషః యజ్ఞః=ఈ యజ్ఞము, వైరాజః వై=విరాట్సంబంధియే. యః=ఏ పురుషుఁడు, ఏవమ్=ఈ విధముగ, విద్వాన్=తెలిసికొనినవాఁడై, దశరాత్రేణ యజతే=దశరాత్రక్రతువును చేయునో, [సః=అతఁడు,] విరాజమ్=విరాట్ఛంద స్సాధ్యమైన అన్నమును, గచ్ఛత్యేవ=తప్పక పొందును.

తాత్పర్యము: దశరాత్రక్రతువు పది దినములలో చేయఁదగినది. విరాట్ ఛందస్సు దశాక్షరములు కలది. దశసంఖ్యా సాదృశ్యము రెండింటియందు కలదు. కనుక దశరాత్రక్రతువు విరాట్ ఛందస్సంబంధి యైనది. ఈ క్రమమును తెలిసికొని దశరాత్రక్రతువు ననుష్ఠించిన యజమానుఁడు విరాట్ ఛందస్సాధ్యమైన అన్నమును తప్పక పొందును. ఇచట దశసంఖ్య నాధారముగాఁ జేసికొని క్రమము ప్రశంసించఁబడినది.

3. అర్థము: దశరాత్రః యత్=దశరాత్రక్రతువు ఏది కలదో, ఏషః యజ్ఞః=ఈ యజ్ఞము, ప్రాజాపత్యః వై=ప్రజాపతి సంబంధియే. యః, ఏవమ్ విద్వాన్, దశరాత్రేణ యజతే (అర్థము పూర్వమంత్రోక్తమే. సః=అతఁడు,) ప్రజాయతే ఏవ=ప్రజను పుట్టించును.

తాత్పర్యము: దశరాత్రక్రతువు ప్రజాపతి సృష్టము కావున, ప్రాజాపత్యము (ప్రజాపతి సంబంధి) అయినది. ఈ విధమును తెలిసికొని దశరాత్రక్రతువు ననుష్ఠించిన యజమానుఁడు తప్పక ప్రజలను (సంతానమును) పుట్టించును. దశరాత్రక్రతువు ప్రజాపతి సృష్టమగుటచే తత్సంబంధము నాధారముగాఁజేసికొని యిచట తత్ప్రశంస చేయఁబడినది.

4. అర్థము: ఇన్ద్రః=ఇంద్రుఁడు, దేవతాభిః=దేవతలతో, సదృఙ్=సమానుఁడుగా, ఆసీత్ వై=ఉండెనఁట! సః=అతఁడు, వ్యావృతమ్=ఆధిక్యరూప వ్యావృత్తిని, న అగచ్ఛత్=పొందలేదు. సః=ఆ యింద్రుఁడు, ప్రజాపతిమ్=ప్రజాపతిని, ఉపాధావత్=సమీపించెను (పొందెను). తస్మై=ఆ యింద్రునికొఱకు, ఏతం దశరాత్రమ్=ఈ దశరాత్రక్రతువును, ప్రాయచ్ఛత్=ఇచ్చెను. తమ్ ఆహరత్=ఇంద్రుఁడు ఆ దశరాత్రమును తీసికొనెను. తేన అయజత=ఆ దశరాత్ర క్రతువు ననుష్ఠించెను. తతః వై=ఆ దశరాత్రక్రతువువలననే, సః=ఆ యింద్రుఁడు, అన్యాభిః దేవతాభిః=ఇతర దేవతలచేత, వ్యావృతమ్=ఆధిక్యరూప వ్యావృత్తిని, అగచ్ఛత్=పొందెను. యః, ఏవమ్, విద్వాన్, దశరాత్రేణ యజతే. (అర్థము పూర్వోక్తము. సః=అతఁడు), పాప్మనా భ్రాతృవ్యేణ=పాపరూప శత్రువుచే, వ్యావృతమ్=వియోగమును, గచ్ఛత్యేవ=నిశ్చయముగ పొందును.

తాత్పర్యము: పూర్వము ఇంద్రుఁడు ఇతరదేవతలతో సమానుఁడుగానే ఉండెనఁట! "ఓ ఇంద్రుఁడా! పొమ్ము పొమ్ము, అని సర్వదేవతలు వ్యవహరించుచుండెడివారు. ఓ రాజా!, ఓ స్వామీ!, అని ఒక దేవత కూడ వ్యవహరించలేదఁట!" అప్పుడు ఇంద్రుఁడు ప్రజాపతిని సేవించఁగా ఆ ప్రజాపతి యింద్రునకు దశరాత్రక్రతువు నొసఁగెను. ఇంద్రుఁడు ఆ దశరాత్రక్రతువును ప్రజాపతివలన తెలిసికొని దాని ననుష్ఠించి తదనుష్ఠానముచే వ్యావృత్తిని పొందెను. ఇతరుఁడు కూడ ఈ విధముగ తెలిసికొని దశరాత్రక్రతువు ననుష్ఠించినచో, పాపరూప శత్రువుచే వియోగము నొందును. అతనికి పాపక్షయ మగునని భావము. పూర్వము దశరాత్రక్రతువునకు ప్రజోత్పాదన లక్షణ ఫలమును చెప్పి శ్రుతి యిచట

పాపక్షయ లక్షణ ఫలమును చెప్పుటకు దశరాత్రమును విధించినది.

5. అర్థము: దశరాత్రః యత్=దశరాత్రక్రతువు ఏది కలదో, ఏషః యజ్ఞః=ఈ యజ్ఞము, త్రికకుత్ వై=ఎద్దుమూఁపువంటి (శ్రేష్ఠమైన) మూఁడు అహస్సులు కలది కదా! పఞ్చదశః=పంచదశ స్తోమయుక్తమైన ఉక్థ్యాహస్సు (దశరాత్రమునందలి ద్వితీయాహస్సు), కకుత్=కకుత్స్థానీయ మైనది. ఏకవింశః=ఏకవింశ స్తోమయుక్తమైన ఉక్థ్యాహస్సు (పంచమాహస్సు), కకుత్=కకుత్స్థానీయమైనది. త్రయస్త్రింశ స్తోమయుక్తమైన ఉక్థ్యాహస్సు (అష్టమాహస్సు), కకుత్=కకుత్స్థానీయ మైనది. యః, ఏవమ్, విద్వాన్, దశరాత్రేణ యజతే. (అర్థము పూర్వోక్తము). సః=అతఁడు, సమానానామ్=సమానులలో, త్రికకుత్ ఏవ=త్రిగుణౌన్నత్యముచే కకుత్స్థానీయుఁడే, భవతి=అగును.

యజమానః=దశరాత్రక్రతు యజమానుఁడు, పఞ్చదశః=పంచదశ స్తోమయుక్తమైన ఉక్థ్యాహ(ద్వితీయాహ)స్థానీయుఁడు. యజమానః=యజమానుఁడు, ఏకవింశః=ఏకవింశ స్తోమయుక్తమైన ఉక్థ్యాహ (పంచమాహ) స్స్థానీయుఁడు. యజమానః=యజమానుఁడు, త్రయస్త్రింశః=త్రయస్త్రింశ స్తోమయుక్తమైన ఉక్థ్యాహ(అష్టమాహ) స్స్థానీయుఁడు. ఇతరాః=ఇతరులైన ప్రజలు, పురః=నగరములవంటివారు.

తాత్పర్యము: దశరాత్రక్రతువునందలి ద్వితీయ పంచమా ష్టమాహస్సులు ఉన్నత స్తోమయుక్తము లగుటచే త్రికకుత్తు అగుచున్నవి. ఆ అహస్సులలో ద్వితీయమైన ఉక్థ్యాహస్సు ఉన్నతమైన పంచదశ స్తోమముతో కూడియున్నది. ఆ అహస్సునకు ముందు వెనుకల నున్న త్రివృదగ్నిష్టోమాహస్సులు (ప్రథమ తృతీయాహస్సులు) నీచస్తోమయుక్తములు. వృషభముయొక్క మూఁపునకు ముందున్న గళభాగము, వెనుకనున్న పృష్ఠభాగము నిమ్నములుగా నున్నవిధమున ఈ ప్రథమ తృతీయాహస్సులు నీచము లనియు, ద్వితీయాహస్సు మూఁపువలె ఉన్నతమైనదనియు భావము. ఇట్లే దశరాత్రక్రతువునందలి పంచమాహస్సు అష్టమాహస్సు ఉన్నత స్తోమయుక్తము లగుటచే ఉన్నతమైన కకుత్తు (మూఁపు) వంటివి. చతుర్థ షష్ఠ సప్తమ నవమ దశమాహస్సులు నీచస్తోమ యుక్తము లగుటచే నీచములు. యజమానుఁడు కూడ పంచదశ ఏకవింశ త్రయస్త్రింశ స్తోమములతోఁగూడిన ఉక్థ్యాహస్సులవంటివాఁడు కావున ఉన్నతుఁడు. ఇతరులైన అహస్స్థానీయులైన ప్రజలు పురములవంటివారు. ఈ దశరాత్రక్రతువు నీ విధముగ తెలిసికొని అనుష్ఠించినచో పురములవంటి ప్రజలకు రాజుగాను, ఇతర యజమానులకు స్వామిగాను ఉండును. విధించఁబడఁబోవు దశాహస్సులలోని మూఁడు అహస్సులకు వృషభసంబంధి కకుత్సామ్యముచే ఔన్నత్యమును సంపాదించి శ్రుతి యిచట ప్రశంసించినది.

6. అర్థము: అభిచర్యమాణః=శత్రుకృతమైన అభిచారక్రతువునందు ఉద్దిష్టుఁడైన యతఁడు, దశరాత్రేణ యజేత=దశరాత్రక్రతువు ననుష్ఠించవలెను. [తేన=ఆ దశరాత్రానుష్ఠానముచే, సః=ఆ దశరాత్ర యజ్వ], దేవపురాః ఏవ=దేవతల పురములనే, పర్యూహతే=స్వరక్షణమునకై అంతటను స్థాపించినవాఁ డగును. తస్య=అతనికి, కుతశ్చన=ఎచ్చటినుండియు, ఉపావ్యాధః=అభిచారాదికమువలన బాధ, న=సంభవించదు. అభిచరన్=అభిచారక్రతువును చేయుచున్న శత్రువు, ఏనమ్=ఇతనిని, న స్తృణుతే=హింసించఁడు.

తాత్పర్యము: శత్రువు చేయునట్టి అభిచార (హింసా) క్రతువునందు ఉద్దిష్టుఁడైన యతఁడు అభిచర్యమాణుఁ డనఁబడును. ఆ యభిచర్యమాణుఁడు శత్రుకృత హింసనుండి తనను రక్షించుకొనుటకై దశరాత్రక్రతువు ననుష్ఠించవలెను. ఆ దశరాత్రానుష్ఠానముచే అతఁడు బహువిధ శూరభటభృత్య పరిపూర్ణములైన దేవతల పట్టణములను స్వరక్షణమునకై అంతటను స్థాపించినవాఁ డగును. ఏ అభిచారాది క్రియవలనను ఇతనికి బాధ కలుగదు. అభిచారహోమ కర్తయైన శత్రువు ఇతనిని హింసించలేఁడు. పూర్వము దశరాత్రక్రతువునకు అన్నప్రాప్తి పాపవ్యావృత్తి యనెడి ఫలద్వయము చెప్పఁబడినది. శ్రుతి యిచట అభిచారబాధ నివృత్తిరూపమైన ఫలమును చూపుటకు దశరాత్రమును విధించినది.

7. అర్థము: దేవాసురాః=దేవతలు రాక్షసులు, సంయత్తాః=యుద్ధ సన్నద్ధులు, ఆసన్=అయిరి. తే దేవాః=ఆ దేవతలు, దశరాత్రః యత్=దశరాత్రక్రతువు ఏది కలదో, ఏతాః దేవపురాః=ఈ దశరాత్ర రూపములైన దేవతల పట్టణములను, అపశ్యన్=విజయోపాయముగా కనుఁగొనిరి. తాః=ఆ పురములను, పర్యూహన్త=అంతటను స్థాపించిరి. తేషామ్=ఆ దేవతలకు,

కుతశ్చన=ఏ శత్రువునుండియు, ఉపావ్యాధః=శత్రుసంబంధమైన బాధ, న అభవత్=కలుగలేదు. తతః=అనంతరము, దేవాః=దేవతలు, అభవన్=విజయులైరి. అసురాః=రాక్షసులు, పరాభవన్=తిరస్కృతులైరి. యః=ఏ పురుషుఁడు, భ్రాతృవ్యవాన్=శత్రువులు కలవాఁడు, స్యాత్=అగునో, సః=అతఁడు, దశరాత్రేణ యజేత=దశరాత్రక్రతువు నను ష్ఠించవలెను. దేవపురాః ఏవ=(అతఁడు)దేవ పట్టణములనే, పర్యూహతే=అంతటను స్థాపించుకొనినవాఁ డగును. తస్య=అతనికి, కుతశ్చన=ఏ శత్రువునుండియు, ఉపావ్యాధః=శత్రుసంబంధమైన బాధ, న భవతి=కలుగదు. ఆత్మనా భవతి=స్వయముగ విజయము కలవాఁడు అగును. అస్య=ఇతనియొక్క, భ్రాతృవ్యః=శత్రువు, పరాభవతి=తిర స్కృతుఁ డగును. స్తోమస్య=కకుద్రూపమైన పంచదశ స్తోమముయొక్క సమీపవర్తియైన, స్తోమః=త్రివృదాది స్తోమము, ఉపస్తిః=క్షీణము, భవతి=అగును. (తేన=దానిచే), భ్రాతృవ్యమేవ=శత్రువునే, ఉపస్తిమ్=క్షీణుఁడైనవాని నిగా, కురుతే=చేయును.

తాత్పర్యము: పూర్వము దేవదానవులు యుద్ధ సన్నద్ధులైరి. దేవతలు దశరాత్రరూపములైన దేవపురములను విజయోపాయముగ నిశ్చయించి ఆ దశరాత్రరూప పురములను అంతటను స్థాపించుకొనిరి. అప్పుడు వారికి ఏ శత్రువునుండియు శత్రుసంబంధమైన బాధ కలుగలేదు. అనంతరము దేవతలు విజయులు, అసురులు పరాభూతులును అయిరి. కనుక శత్రువులు కలిగియుండిన పురుషుఁడు దశరాత్రక్రతువు ననుష్ఠించవలెను. ఆ దశరాత్రకర్త తద్యాగానుష్ఠానముచే అంతటను దేవపట్టణములనే స్థాపించుకొనినవాఁ డగును. అతనికి ఏ శత్రువునుండియు బాధ కలుగదు. అతఁడు విజయుఁ డగును. అతని శత్రువులు పరాభూతు లగుదురు. మఱియు ఈ దశరాత్రక్రతువునందు కకుద్రూపమైన పంచదశ స్తోమముయొక్క సమీపవర్తియైన త్రివృదాది స్తోమము క్షీణించును. దానిచే విఁతఁడు శత్రువునే క్షీణునిగా చేయును. పూర్వమంత్రమున అభిచారబాధ నివృత్తిరూప ఫలము చెప్పఁబడినది. ఇచట శత్రుక్షయరూప ఫలమును చెప్పుటకు దశరాత్రము విధించఁబడినది.

8. అర్థము: జ్యాయాంసమ్=ఉన్నతమైన, స్తోమమ్=కకుద్రూపమైన పంచదశస్తోమమును, ఉపేత్య (ద్వితీయాహస్సునందు) అను ష్ఠించి, (పశ్చాత్=పిమ్మట), కనీయాంసమ్=నిమ్నభాగ స్థానీయమైన త్రివృత్ స్తోమమును, ఉపయన్తీతి యత్=(తృతీ యాహస్సునందు) అనుష్ఠించుచున్నారనుట యేది కలదో, ఏతత్=ఇది, జామి కుర్వన్తి వై=అలసత్వముతో కూడినదిగా చేయుచున్నా రనుటయే. అవస్తాచ్చ=ప్రథమాహస్సునందు, పరస్తాచ్చ=తృతీయాహస్సునందును, అగ్ని ష్టోమ సామాని=యజ్ఞాయజ్ఞీయము లనెడి సామములను, భవన్తి యత్=అనుష్ఠించఁబడిన వగుచున్నవో, ఏతత్=ఈ అనుష్ఠానము, అజామిత్వాయ=అలసత్వ పరిహారముకొఱకు, భవతి=అగును.

తాత్పర్యము: లోకమునందు రాజామాత్యాదులు మహాసంపద ననుభవించి పిమ్మట దారిద్ర్యము ననుభవించుచు అత్యంతము అలసులై క్లిష్టపరిస్థితిలో నుండునట్లుగానే, ఈ దశరాత్రమునందుఁ గూడ, ద్వితీయాహస్సునందు ఉన్నతమును, కకుద్రూపమునైన పంచదశ స్తోమము ననుష్ఠించి, పిమ్మట తృతీయాహస్సునందు నిమ్నభాగ స్థానీయమైన త్రివృత్ స్తోమము ననుష్ఠించుట యగును. ఇది అలసత్వముతో కూడినదానినిగా చేయుట యగుచున్నది. అలసత్వ పరిహారమునకై పంచదశోక్థ్యరూప ద్వితీయాహస్సునకు పూర్వమైన ప్రథమాహస్సునందు, పరమైన తృతీయాహస్సునందును యజ్ఞాయజ్ఞీయ నామకములైన అగ్నిష్టోమ సామములను అనుష్ఠించవలెను. దానిచే అలసత్వము పరిహరింపఁబడును. ఈ విధముగనే ఏకవింశోక్థ్యరూప పంచమాహస్సునకు పూర్వోత్తర దినములందుఁ గూడ యజ్ఞాయజ్ఞీయ సామముల ననుష్ఠించవలెను. షట్లే త్రయస్త్రిం శోక్థ్యరూప మైన అష్టమాహస్సునకు పూర్వోత్తరములైన సప్తమ నవమాహస్సులందు అగ్నిష్టోమసంస్థా ప్రయోజకములైన యజ్ఞాయజ్ఞీయ సామముల ననుష్ఠించవలెను. ఈ విధముగ చేయుటచే అంతటను అలసత్వము పరిహృత మగును.

9. అర్థము: త్రివృత్=త్రివృత్ స్తోమయుక్తమును, అగ్నిష్టోమః= అగ్నిష్టోమముయొక్క అవాంతర విశేషమునైన, అగ్నిష్టుత్=ఒకానొక అగ్నిష్టుత్తు, ఆగ్నేయీషు= అగ్నిప్రధాన స్తోత్రములైన ఋక్కులందు, భవతి=ఉండవలెను. తేజః ఏవ=తేజస్సునే, అవరున్ధే= పొందును.

తాత్పర్యము: అగ్నివిషయము యజ్ఞాయజ్ఞీయ సామసాధ్యము, అంతిమస్తోత్రగతమునైన స్తోమము కలది అగ్నిష్టోమము. ఆ అగ్నిష్టోమముయొక్క ఒకానొక అవాంతర విశేషము అగ్నిష్టుత్ అనఁబడును. ఎచట సర్వస్తోత్రములందును అగ్నియే స్తుతింపఁబడుచుండునో, అది యంతయు త్రివృత్ స్తోమములోనే కూడియుండును. అంతటను అగ్నియే ఆగ్నేయ ములైన ఋక్కులందు స్తుతించఁబడుచుండుటవలన అది అగ్నిష్టుత్ అగును. ఇది దశరాత్రమునందలి ప్రథమాహస్సు కావలెను. దీనిచే యజమానుఁడు తేజస్సును తప్పక పొందును. ఇచట దశరాత్రముయొక్క ప్రథమాహస్సు విధించఁబడినది.

10. అర్థము: ఐన్ద్రీషు=ఇంద్ర సంబంధములైన ఋక్కులు, ప్రయుజ్యమానాసు= ప్రయోగించఁ బడుచుండగా, పఞ్చదశః=పంచదశ స్తోమయుక్తమైన, ఉక్థ్యః= ఉక్థ్య క్రతు విశిష్టమైన ద్వితీయాహస్సు, భవతి=ఉండవలెను. తేన=దానిచే, యజమానః= యజమానుఁడు, ఇన్ద్రియమేవ=ఇంద్రియ సామర్థ్యమునే, అవరున్ధే=పొందును.

తాత్పర్యము: దశరాత్ర ద్వితీయాహస్సు పంచదశస్తోమ యుక్తమైన ఉక్థ్యక్రతువు కలది కావలెను. ఈ ఉక్థ్యమునందు ఇంద్ర సంబంధములైన ఋక్కులను పఠించవలెను. ఈ ఋక్కు లన్నియు ఇంద్రవిషయము లగుటచే యజమానుఁడు ఇంద్రియ సామర్థ్యమునే పొందును. ఇచట ద్వితీయాహస్సు విధించఁబడినది.

11. అర్థము: త్రివృత్=త్రివృత్ స్తోమముతో కూడినదైన, అగ్నిష్టోమః= అగ్నిష్టోమము, వైశ్వదేవీషు=విశ్వేదేవ సంబంధులగు ఋక్కు లందు, భవతి=ఉండవలెను. [తేన= దానిచే, యజమానః=యజమానుఁడు], పుష్టిమ్=పుష్టిని, అవరున్ధే ఏవ=తప్పక పొందును.

తాత్పర్యము: దశరాత్రముయొక్క తృతీయాహస్సు త్రివృత్ స్తోమయుక్తమైన అగ్నిష్టోమము కలది కావలెను. ఆ తృతీయాహస్సునందు అనుష్ఠించఁబడు ఋక్కులు విశ్వేదేవ సంబంధులై యుండవలెను. దానిచే యజమానుఁడు పుష్టిని తప్పక పొందును. ఇచట తృతీయాహస్సు విధించఁబడినది.

12. అర్థము: అన్నాద్యస్య=శ్రేష్ఠమైన అన్నముయొక్క, అవరుద్ధ్యై= ప్రాప్తికొఱకు, సప్తదశస్తోమః=సప్తదశ స్తోమ యుక్తమున్ను, అగ్నిష్టోమః=అగ్నిష్టోమ రూపమునైన, తీవ్ర సోమః=తీవ్రసోమ నామకమైన ఉక్థ్యావాంతర విశేషము, ప్రాజాపత్యాసు= ప్రజాపతి సంబంధములైన ఋక్కులందు, భవతి=అనుష్ఠేయము కావలెను. అథ=మఱియు, తేన= దానిచే, ప్రజాయతే ఏవ=ప్రజోత్పత్తిని కలుగఁజేయువాఁ డగును.

తాత్పర్యము: తీవ్రసోమమను నది ఒకానొక ఉక్థ్యావాంతర విశేషము. ఈ ఉక్థ్యాహస్సునందు ఆశీస్సునకై నూఱు గోవులనుండి పాలు పితుకుదురు. ఈ ఉక్థ్యమునకు అగ్నిష్టోమత్వమును అపాదింపఁజేసి అనుష్ఠించవలెను. పంచదశ స్తోత్రములందలి అంతిమ స్తోత్రత్రయమును పరిత్యజించఁగా ద్వాదశస్తోత్రము లగును కావున అప్పుడు ఆ ఉక్థ్యమునకు అగ్నిష్టోమత్వము సంపన్నమగును. స్తోత్రములన్నియు ప్రజాపతి సంబంధములైన ఋక్కులందు ప్రయోగించఁబడవలయును. దీనిచే యజమానునకు అన్నప్రాప్తి కలుగుటయే గాక, అతడు విశేషముగ ప్రజోత్పాదకుఁ డగును. ఇది చతుర్థాహస్సు. ఇచట చతుర్థాహస్సు విధించఁబడినది.

13. అర్థము: ఏకవింశః=ఏకవింశ స్తోమయుక్తమైన, ఉక్థ్యః=ఉక్థ్యాహస్సు, [పఞ్చమమ్ అహః=పంచమాహస్సు, భవతి=కావలెను.]; సౌరీషు=సూర్యసంబంధములైన ఋక్కులందు, స్తోత్రాణి ప్రయోక్తవ్యాని=స్తోత్రములు ప్రయోగించవలసినవి. అయమ్=ఇది, ప్రతిష్ఠిత్యై=ప్రతిష్ఠకొఱకు, భవతి=అగుచున్నది. అథో=మఱియు, ఆత్మన్=తనయందు, రుచమ్=కాంతిని, ధత్తే ఏవ=తప్పక ధరించును.

తాత్పర్యము: పంచమాహస్సు ఏకవింశ స్తోమ యుక్తమైన ఉక్థ్యక్రతుయుక్తము కావలెను. ఈ ఉక్థ్యమునందలి సూర్యసంబంధములైన ఋక్కులందు సర్వస్తోత్రములను ప్రయోగించవలెను. ఏకవింశస్తోమ యుక్త మగుటచే యజమానునకు ప్రతిష్ఠాప్రాప్తి, ఋక్కులు సూర్యసంబంధము లగుటచే కాంతిప్రాప్తియు కలుగును. ఇచట పంచమాహస్సు విధించఁబడినది.

14. అర్థము: సప్తదశః=సప్తదశ స్తోమ యుక్తమైన, అగ్నిష్టోమః= అగ్నిష్టోమము, ఉపహవ్యః=ఉపహవ్య నామకమైన ఒకానొక ఏకాహ

విశేషము, భవతి=అగుచున్నది. ప్రాజాపత్యాసు=ప్రజాపతిసంబంధములైన ఋక్కులందు, స్తోత్రాణి=స్తోత్రములు, ప్రయోక్తవ్యాని=ప్రయోగింపవలసినవి. [తేన=దానిచే, యజమానః=యజమానుఁడు], ఉపహవమ్ ఏవ=పూజావిషయమైన అందఱి అనుజ్ఞనే, గచ్ఛతి=పొందును.

తాత్పర్యము: ఉపహవ మనెడి ఏకాహవిశేషము సప్తదశ స్తోమ యుక్తమైన అగ్నిష్టోమము కలది కావలెను. ఇందు ప్రజాపతి సంబంధములైన ఋక్కులందు సర్వస్తోత్రములను ప్రయోగించవలెను. ఈ అనుష్ఠానముచే యజమానుఁడు పూజావిషయమున అందఱి అనుజ్ఞను పొందును. ఇచట షష్ఠాహస్సు విధించఁబడినది.

15. అర్థము: అభితః=అష్టమాహస్సునకు పూర్వాపరములం దంతటను, ఐన్ద్రీషు= ఇంద్రసంబంధములైన ఋక్కులు, ప్రయుజ్యమానాసు=ప్రయోగించఁబడిన వగుచుండఁగా, త్రిణవౌ అగ్నిష్టోమౌ=త్రిణవ స్తోమ యుక్తములైన అగ్నిష్టోమములు, కార్యౌ=చేయఁదగినవి. ఏతత్=ఈ అనుష్ఠానము, విజిత్యై=విజయముకొఱకు, భవతి=అగును.

తాత్పర్యము: అష్టమాహస్సునకు పూర్వపరములైన సప్తమ నవమాహస్సులందు త్రిణవస్తోమ యుక్తములైన అగ్నిష్టోమముల ననుష్ఠించవలెను. ఈ యనుష్ఠానమువలన యజమానునకు విజయము లభించును. ఇచట సప్తమ నవమాహస్సులు విధించఁబడినవి.

16. అర్థము: త్రయస్త్రింశః=త్రయస్త్రింశ స్తోమయుక్తమైన, ఉక్థ్యః=ఉక్థ్య క్రతువు, వైశ్వదేవీషు=విశ్వేదేవ సంబంధములైన ఋక్కులు, ప్రయుజ్యమానాసు=ప్రయోగించఁబడిన వగుచుండఁగా, భవతి=అష్టమాహస్సునందు ఉండవలెను. ఏతత్=ఇది, ప్రతిష్ఠిత్యై= ప్రతిష్ఠకొఱకు, భవతి=అగును.

తాత్పర్యము: అష్టమాహస్సునందు త్రయస్త్రింశ స్తోమ యుక్తమైన ఉక్థ్యక్రతువు ననుష్ఠించవలెను. విశ్వేదేవ సంబంధములైన ఋక్కుల నుపయోగించవలెను. దీనివలన యజమానునకు ప్రతిష్ఠ కలుగును. ఇచట అష్టమాహస్సు విధించఁబడినది.

17. అర్థము: సర్వస్య అభిజిత్యై=సర్వఫల ప్రాప్తికై, విశ్వజిత్=విశ్వజిత్ అను అగ్నిష్టోమ వికారమైన ఏకాహము, సర్వపృష్ఠః=సర్వపృష్ఠ స్తోత్రములు కలదియు, అతిరాత్రః= అతిరాత్రధర్మమును పొందినదై, భవతి=కావలెను.

తాత్పర్యము: దశరాత్రక్రతు దశమాహస్సునందు విశ్వజిన్నామకమైన అగ్నిష్టోమ వికృతి అతిరాత్ర ధర్మమును పొందించఁబడినదై అనుష్ఠించఁబడినది కావలెను. దీనివలన సర్వఫల ప్రాప్తి యజమానునకు కలుగును. దశమాహస్సు ఇచట విధించఁబడినది.

పంచమానువాకము సమాప్తము.

అథ సప్తమకాణ్డే ద్వితీయ ప్రపాఠకే షష్ఠోఽనువాకః

మూలము: [1]ఋతవో వై ప్రజాకామాః ప్రజాం నావిన్దన్త తేఽకామయన్త ప్రజాగ్ం సృజేమహి ప్రజామవ రున్ధీమహి ప్రజాం విన్దేమహి ప్రజావన్తః స్యామేతి త ఏతమేకాదశరాత్ర మపశ్య న్తమాఽహర న్తేనాయజన్త తతో వై తే ప్రజామసృజన్త ప్రజామవారున్ధత ప్రజామవిన్దన్త ప్రజావన్తోఽభవన్త ఋతవోఽభవ న్తదార్తవానా మార్తవత్వ మృతూనాం వా ఏతే పుత్రాస్తస్మాత్ (౧) ఆర్తవా ఉచ్యన్తే య ఏవం విద్వాగ్ంస ఏకాదశరాత్రమాసతే ప్రజామేవ సృజన్తే ప్రజామవ రున్ధతే ప్రజాం విన్దన్తే ప్రజావన్తో భవన్తి [2]జ్యోతిరతిరాత్రో భవతి జ్యోతిరేవ పురస్తాద్దధతే సువర్గస్య లోకస్యానుఖ్యాత్యై [3]పృష్ఠ్యః షడహో భవతి షడ్వా ఋతవః షట్పృష్ఠాని పృష్ఠైరేవర్తూ నన్వారోహన్త్యృతుభిః సంవత్సరం తే సంవత్సర ఏవ ప్రతి తిష్ఠన్తి [4]చతుర్విగ్ంశో భవతి చతుర్విగ్ంశత్యక్షరా గాయత్రీ (౨) గాయత్రం బ్రహ్మవర్చసం గాయత్రియామేవ బ్రహ్మవర్చసే ప్రతి తిష్ఠన్తి [5]చతుశ్చత్వారిగ్ంశో భవతి చతుశ్చత్వారిగ్ంశదక్షరా త్రిష్టుగిన్ద్రియం త్రిష్టుప్త్రిష్టుభ్యేవేన్ద్రియే ప్రతి తిష్ఠన్త్య [6]ష్టాచత్వారిగ్ంశో భవత్యష్టాచత్వారిగ్ంశదక్షరా జగతీ జాగతాః పశవో జగత్యామేవ పశుషు ప్రతి తిష్ఠన్త్యే[7] కాదశరాత్రో భవతి పఞ్చ వా ఋతవ ఆర్తవాః పఞ్చర్తుష్వేవాఽఽర్తవేషు సంవత్సరే ప్రతిష్ఠాయ ప్రజామవ రున్ధతే [8]ఽతి రాత్రావభితో భవతః ప్రజాయై పరిగృహీత్యై (3)॥

[ఏతే పుత్రా స్తస్మాద్గాయత్ర్యేకాన్న పఞ్చాశచ్చ॥]

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం సప్తమాష్టకే ద్వితీయ ప్రపాఠకే షష్ఠోఽనువాకః॥౬॥

వేదార్థదీపిక

అవతారిక: పంచమానువాకమునందు దశరాత్రక్రతు వభిహిత మైనది. ఈ షష్ఠానువాకమునందు ఏకాదశరాత్రక్రతువు చెప్పఁబడు చున్నది.

1\. అర్థము: ఋతవః=వసంతాది ఋత్వభిమాని దేవతలు, ప్రజాకామాః=సంతానమును కాంక్షించినవారై, న అవిన్దన్త వై=సంతానమును పొందనేలేదు. తే=ఆ ఋతుదేవతలు, "ప్రజాం, సృజేమహి=ప్రజను సృష్టించెదము; ప్రజామ్ అవరున్ధీమహి=ప్రజను అవరోధించెదము (నియమించెదము); ప్రజాం విన్దేమహి=ప్రజను పొందెదము; ప్రజావన్తః స్యామ ఇతి=బహు సంతానవంతుల మగుదుము" అని, అకామయన్త=కోరిరి. తే=ఆ ఋతుదేవతలు, ఏతమ్ ఏకాదశరాత్రమ్ అపశ్యన్=ఈ యేకాదశ రాత్రక్రతువును తత్సాధనమునుగా కనుఁగొనిరి. తమ్ ఆహరన్=ఆ యేకాదశరాత్రక్రతు సామగ్రిని సంపాదించిరి. తేన అయజన్త=ఆ యేకాదశరాత్ర క్రతువు ననుష్ఠించిరి. తతః వై=ఆ యేకాదశరాత్రానుష్ఠానమువలననే, తే=ఆ ఋతు దేవతలు, ప్రజామ్ అసృజన్త=ప్రజను సృష్టించిరి. ప్రజామ్ అవారున్ధన్త=ప్రజను నియమించిరి. ప్రజామ్ అవిన్దన్త=ప్రజను పొందిరి. ప్రజావన్తః అభవన్=బహుసంతానవంతు లయిరి. తే=ఆ దేవతలు, ఋతవః=వసంతాది ఋతువులుగా, అభవన్=అయిరి. తత్=ఆ కారణమువలన, ఆర్తవా నామ్=ఋతు సంబంధులైన ప్రజలకు, ఆర్తవత్వమ్=ఆర్తవత్వమ్, అభవత్=అయెను. ఏతే=ఈ సర్వప్రాణులు, ఋతూనామ్=ఋతువులయొక్క, పుత్రాః వై=పుత్రులే. తస్మాత్=ఆ కారణమువలన, ఆర్తవాః=ఆర్తవులుగా, ఉచ్యన్తే=చెప్పఁబడుచున్నారు.

యే=ఎవరు, ఏవమ్=ఈ విధముగ, విద్వాంసః=తెలిసికొనినవారై, ఏకాదశరాత్రమ్ ఆసతే=ఏకాదశరాత్ర క్రతువు ననుష్ఠింతురో, తే=వారు, ప్రజామేవ=సంతానమునే,సృజన్తే=సృష్టించుదురు. ప్రజామ్ అవరున్ధతే=ప్రజను నియమింతురు. ప్రజాం విన్దన్తే=ప్రజను పొందుదురు. ప్రజావన్తః=బహు సంతానవంతులు, భవన్తి=అగుదురు.

తాత్పర్యము: పూర్వము ఋత్వభిమాని దేవతలు సంతానకాములై యుండియు సంతానమును పొందలేదు. (1) "ప్రజను సృష్టించెదము. (2) ప్రజను అవరోధించుటకు సమర్థుల మగుదుము. (3) ప్రజలను పొందుదుము. (4) బహు సంతానవంతుల మగుదుము గాక" అని ఆ ఋతుదేవతలు కోరిరి. అప్పుడు వారు తత్సాధనముగా ఈ యేకాదశరాత్ర క్రతువును కనుఁగొని, తత్సామగ్రిని సంపాదించి తత్క్రతువు ననుష్ఠించి దానివలననే ప్రజను సృష్టించుట, ప్రజానియమన సామర్థ్యము, ప్రజోత్పాదనముచే ప్రజాప్రాప్తి, బహు ప్రజాయుక్తులుగా ఉండుట అను సర్వఫలమును పొందిరి. అప్పుడు ఆ దేవతలు వసంతాది ఋతువులుగా నైరి. ఈ ప్రాణు లందరు ఋతు పుత్రులు కనుక, ఆర్తవులని చెప్పఁబడుచున్నారు. అందువలన సర్వప్రాణులకు ఆర్తవత్వము ఏర్పడినది. ఈ విధముగ తెలిసికొని ఈ యేకాదశరాత్రక్రతువు ననుష్ఠించినవారు ఋతుదేవతలు పొందిన ఫలములను పొందుదురు. ఇచట ఏకాదశరాత్రక్రతువు విధించఁబడినది.

2\. అర్థము: జ్యోతిః=జ్యోతిశ్శబ్దాభిధేయమైన ఏకాహము (ప్రథమాహస్సు), అతిరాత్రః=అతిరాత్ర సంస్థారూపము, భవతి=కావలెను. పురస్తాదేవ=ముందుగానే, జ్యోతిః=జ్యోతిని (ప్రకాశమును), దధతే=యజమానుఁడు ధరించును. ఏతత్=ఇది, సువర్గస్య లోకస్య=స్వర్గలోకముయొక్క, అనుఖ్యాత్యై=ప్రకాశముకొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము: ఏకాదశరాత్రక్రతు ప్రథమాహస్సునందు జ్యోతిష్టోమమును అతిరాత్ర సంస్థా రూపముగా చేయవలెను. ప్రథమాహస్సునందే జ్యోతిష్టోమము ననుష్ఠించుటవలన స్వర్గకాముఁడైన యజమానునకు ప్రథమముననే ప్రకాశము చేయఁబడినదగుచున్నది. అది స్వర్గలోక ప్రకాశముకొఱకు అగును. ఇచట ఏకాదశ రాత్రముయొక్క ప్రథమాహస్సు విధించఁబడినది.

3\. అర్థము: షడహః=ద్వితీయాహస్సు మొదలు అహష్షట్కము పృష్ఠ్యః భవతి=పృష్ఠస్తోత్రసంఘ యుక్తము కావలెను. ఋతవః=ఋతువులు, షట్ వై=ఆఱే పృష్ఠాని=పృష్ఠ స్తోత్రములు, షట్=ఆఱు. పృష్ఠైః ఏవ=పృష్ఠస్తోత్రముంచేతనే, ఋతూన్=ఋతువులను, అన్వారోహన్తి=పొందుదురు. ఋతుభిః=ఋతువులచే, సంవత్సరమ్=సంవ

త్సరమును, అన్వారోహన్తి. తే=వారు, సంవత్సరే=సంవత్సరమునందు, ప్రతితిష్ఠన్త్యేవ=తప్పక ప్రతిష్ఠితులగుదురు.

తాత్పర్యము: ద్వాదశాహక్రతువునందు ద్వితీయదినము మొదలు సప్తమ దినపర్యంతము గల ఆఱు దినములందు రథంతరా దులైన ఆఱు పృష్ఠస్తోత్రములతోఁగూడిన ఆఱు అహస్సులు విహితము లైనవి. ఈ విషయము షడ్రాత్రక్రతు ప్రసంగమున వివరించఁబడినది. ఈ యేకాదశరాత్రక్రతువునందు కూడ ద్వితీయ దినముతో కూడిన షడహమును పృష్ఠస్తోత్ర సంఘ యుక్తముగా చేయవలెను. షడహగత షట్సంఖ్యామూలమున యజమానునకు ఋతుప్రాప్తి, ఆ ఋతువుల మూలమున సంవత్సర ప్రాప్తియు కలుగును. అప్పుడు యజమానుఁడు సంవత్సరమునందు తప్పక ప్రతిష్ఠితుఁ డగును. ఇచట ద్వితీయాది సప్తమాంతములైన అహస్సులు విధించఁబడినవి.

4. అర్థము: చతుర్వింశః=చతుర్వింశస్తోమ యుక్తము, రథంతర సామము కలదియునగు ఉక్థ్యక్రతువు, భవతి=అష్టమాహస్సు కావలెను. గాయత్రీ=గాయత్రి ఛందస్సు, చతుర్వింశత్యక్షరా=ఇరువదినాలుగు అక్షరములు కలది. బ్రహ్మవర్చసమ్=బ్రహ్మవర్చస్సు, గాయత్రమ్=గాయత్రి సంబంధమైనది. [తథా సతి=అట్లు కాఁగా, యజమానాః=ఏకాదశరాత్ర క్రతువు నందలి అష్టమాహస్సును యథోక్తముగ అనుష్ఠించిన యజమానులు], గాయత్రియామ్=గాయత్రియందు, బ్రహ్మవర్చసే=తద్వారా బ్రహ్మవర్చసమునందు, ప్రతితిష్ఠన్తి=ప్రతిష్ఠితు లగుదురు.

తాత్పర్యము: ఏకాదశరాత్రక్రతువునందలి అష్టమాహస్సు చతుర్వింశస్తోమ యుక్తము, రథంతర సామ యుక్తమునైన ఉక్థ్యక్రతువు కలది కావలెను. గాయత్రీ మంత్రము ఇరువది నాలుగు అక్షరములు కలది. బ్రహ్మవర్చస్సు గాయత్రీమంత్రానుష్ఠానముచే లభించునట్టిది. ఈ యష్టమాహస్సును యథోక్తముగ అనుష్ఠించిన యజమానులు చతుర్వింశతి సంఖ్య ద్వారా గాయత్రి యనుగ్రహమును, తద్వారా బ్రహ్మవర్చస్సును పొందుదురు. ఇచట అష్టమాహస్సు విధించఁబడినది. అష్టమాహస్సునందు పైని చెప్పఁబడిన ఉక్థ్యక్రతువు ననుష్ఠించవలెనని భావము.

5. అర్థము: చతుశ్చత్వారింశః భవతి=నవమాహస్సు చతుశ్చత్వారింశస్తోమ యుక్తము బృహద్రథంతరసామములతో కూడినదియునైన ఉక్థ్యము కలది కావలెను. త్రిష్టుక్=త్రిష్టుప్ఛందస్సు, చతుశ్చత్వారింశదక్షరా =నలుబదినాలుగు అక్షరములు కలది. త్రిష్టుప్=త్రిష్టుప్ ఛందస్సు, ఇన్ద్రియమ్=ఇంద్రియ స్వరూపము (ఇంద్రియ సామర్థ్యప్రదము). (ఏతే=ఈ యజమానులు), త్రిష్టుభి ఏవ=త్రిష్టుప్ ఛందోరూపమే అయిన, ఇన్ద్రియే=ఇంద్రియసామర్థ్యమునందు,ప్రతితిష్ఠన్తి=ప్రతిష్ఠితు లగుదురు.

తాత్పర్యము: ఏకాదశరాత్ర క్రతువుయొక్క నవమాహస్సునందు చతుశ్చత్వారింశత్స్తోమ యుక్తమైనదియు, బృహద్రథంతర సామములు కలది యునగు ఉక్థ్యక్రతువు ననుష్ఠించవలెను. త్రిష్టుప్ ఛందస్సు చతుశ్చత్వారింశ దక్షరములు కలది. ఈ చతుశ్చత్వారింశ సంఖ్యమూలమున ఈ నవమాహస్సును యథోక్తముగ అనుష్ఠించిన యజమానులు త్రిష్టుప్పును, తద్వారా ఇంద్రియ సామర్థ్యమును పొందుదురు. ఇచట నవమాహస్సు విధించఁబడినది.

6. అర్థము: అష్టాచత్వారింశః భవతి=ఏకరాత్రక్రతు దశమాహస్సు అష్టాచత్వారింశస్తోమ యుక్తమును బృహత్సామము కలదియునగు ఉక్థ్యక్రతువు కలది కావలెను. జగతీ=జగతీ ఛందస్సు, అష్టాచత్వారింశదక్షరా =నలుబదియెనిమిది అక్షరములు కలది. పశవః=పశువులు, జాగతాః=జగతీ ఛందోదేవతకు సంబంధించినవి (జగతీ ఛందో దేవతవలన పొందఁదగినవి). [ఏతదనుష్ఠానేన=ఈ దశమాహస్సు ననుష్ఠించుటచే, యజమానాః=యజమానులు], జగత్యామ్=అష్టాచత్వారింశ సంఖ్య ద్వారా జగతీ ఛందస్సునందు, పశుషు=తద్వారా పశువులయందును, ప్రతితిష్ఠన్తి=ప్రతిష్ఠితు లగుదురు.

తాత్పర్యము: ఏకాదశరాత్రక్రతువుయొక్క దశమాహస్సునందు అష్టాచత్వారింశ స్తోమ యుక్త మైనదియు, బృహత్సామముతో కూడినదియునైన ఉక్థ్యక్రతువు ననుష్ఠించవలెను. జగతీ ఛందస్సు నలుబదియెనిమి దక్షరములు కలది. పశువులు జగతీ ఛందో దేవతా సంబంధములు. కనుక ఈ దశమాహస్సు ననుష్ఠించుటచే యజమానులు అష్టాచత్వారింశ సంఖ్యద్వారా జగతీ ఛందో దేవతానుగ్రహమును, తద్వారా పశువులను పొందుదురు. ఇచట దశమాహస్సు విధించఁబడినది.

7. అర్థము: ఏకాదశరాత్రః భవతి=ఏకాదశరాత్రక్రతువు ఏకాదశ (పదనొకండు) అహస్సులు కలది అగుచున్నది. ఋతవః=వసన్తాది

ఋతువులు, పఞ్చ వై=(హేమంత శిశిర ఋతువుల నొక్కటిగా భావించుటచే) పంచ సంఖ్యాకములే. ఆర్తవాః=ఋతు దేవతలచే సంపాదితములైన పుష్పోద్గమాది ఋతు స్వభావములు పఞ్చ=సంఖ్యాకములు. సంవత్సరః=సంవత్సరము, ఏకాదశః= పదునొకండవది. ఏతేన=ఈ ఏకాదశరాత్రానుష్ఠానముచే, ఏతే=ఈ యజమానులు, పఞ్చర్తుషు= అయిదు ఋతువులందు, ఆర్తవేషు=ఐదు పుష్పోద్గమాదులైన ఋతుస్వభావములందు, సంవత్సరే= సంవత్సరమునందును, ప్రతిష్ఠాయ=ప్రతిష్ఠను పొంది, ప్రజామ్=ప్రజను, అవరున్ధతే= పొందుదురు.

తాత్పర్యము: ఏకాదశరాత్రక్రతువు పదునొకందు అహస్సులు కలది. వసంతాది ఋతువులు అయిదు. ఋతుదేవతలచే సంపాదితములైన పుష్పోద్గమాది ఋతుస్వభావములు అయిదు. ఇవి మొత్తము పది. సంవత్సరము పదునొకండవది. ఈ యేకాదశరాత్రానుష్ఠానముచే యజమానులు మొత్తము పదునొకందు అయిన అయిదు ఋతువులందు, అయిదు ఆర్తవములందు సంవత్సరమునందును ప్రతిష్ఠను పొంది (అనఁగా తత్ఫలమును పొంది), సంతానమును పొందుదురు. ఇచట ఏకాదశరాత్ర ప్రశంస చేయఁబడినది.

8. అర్థము: అతిరాత్రౌ=ఏకాదశరాత్రక్రతువుయొక్క ప్రథమాహస్సు, ఏకాదశాహస్సు అతిరాత్రక్రతువులు కలవి, భవతః=కావలెను. ఏతత్=ఇది, ప్రజాయై పరిగృహీత్యై=ప్రజా రక్షణమును అంతటను గ్రహించుటకొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము: ఏకాదశరాత్రక్రతువుయొక్క ఏకాదశాహస్సు ఏకోనత్రింశస్తోమ యుక్తమైన అతిరాత్ర మనెడి ఏకాహవిశేషము కలది కావలెను. "జ్యోతి రతిరాత్రో భవతి"=ఏకాదశరాత్ర ప్రథమాహస్సునందు జ్యోతిష్టోమమును అతిరాత్ర సంస్థారూపముగా చేయవలెనని పూర్వము చెప్పఁబడినది. అనఁగా ప్రథమాహస్సునందుఏకాదశాహస్సునుఅతిరాత్రముల ననుష్ఠించవలెను. ప్రథామాహర్గతమైన అతిరాత్రముతో కలసి యిచట 'అతిరాత్రౌ' అని ద్వివచనము ప్రయుక్తమైనది. 'సత్ర' మనెడి యాగము ఆద్యంత దినములందు అతిరాత్రమును కలిగియుండును. దానిని తెలియఁజేయుటకై ప్రజాసాధనమైన యేకాదశరాత్రక్రతువునకు ఆద్యంతములందు అతిరాత్రము విహితమైనది. ఆద్యంతములందు అతిరాత్రము ఉండుటచే ఏతత్క్రతు ఫలమైన ప్రజకు రెండువైపులందును రక్షణము గ్రహించఁబడిన దగుచున్నది. ఇచట ఏకాదశాహము విధించఁబడినది.

షష్ఠానువాకము సమాప్తము

అథ సప్తమకాణ్డే ద్వితీయ ప్రపాఠకే సప్తమోఽనువాకః

మూలము: [1]ఐన్ద్రవాయవాగ్రా న్గృహ్ణీయాద్యః కామయేత యథాపూర్వం ప్రజాః కల్పేరన్నితి యజ్ఞస్య వై క్లృప్తిమను ప్రజాః కల్పన్తే యజ్ఞస్యాక్లృప్తిమను న కల్పన్తే యథాపూర్వమేవ ప్రజాః కల్పయతి న జ్యాయాగ్ంసం కనీయానతి క్రామ [2]త్యైన్ద్రవాయవాగ్రా న్గృహ్ణీయా దామయావినః ప్రాణేన వా ఏష వ్యృధ్యతే యస్యాఽఽమయతి ప్రాణ ఐన్ద్రవాయవః ప్రాణేనైవైనగ్ం సమర్ధయతి [3]మైత్రా వరుణాగ్రా న్గృహ్ణీరన్యేషాం దీక్షితానాం ప్రమీయేత (౧) ప్రాణాపానాభ్యాం వా ఏతే వ్యృధ్యన్తే యేషాం దీక్షితానాం ప్రమీయతే ప్రాణాపానౌ మిత్రావరుణౌ ప్రాణాపానావేవ ముఖతః పరి హరన్త [4]ఆశ్వినాగ్రా న్గృహ్ణీతాఽఽనుజావరోఽశ్వినౌ వై దేవానా మానుజావరౌ పశ్చేవాగ్రం పర్యైతా మశ్వినావేతస్య దేవతా య అనుజావర స్తావేవైనమగ్రం పరిణయతః శుక్రాగ్రా న్గృహ్ణీత గతశ్రీః ప్రతిష్ఠాకామోఽసౌ వా ఆదిత్యః శుక్ర ఏషోఽన్తోఽన్తం మనుష్యః (౨) శ్రియై గత్వా ని వర్తతేఽన్తాదేవాన్తమా రభతే న తతః పాపీయా న్భవతి [5]మన్థ్యగ్రా న్గృహ్ణీతాభిచర న్నార్తపాత్రం వా ఏతద్యన్మన్థిపాత్రం మృత్యునైవైనం గ్రాహయతి తాజగార్తి మార్చ్ఛ[6]త్యాగ్రయణాగ్రా న్గృహ్ణీత యస్య పితా పితామహః పుణ్యః స్యాదథ తన్న ప్రాప్నుయాద్వాచా వా ఏష ఇన్ద్రియేణ వ్యృధ్యతే యస్య పితా పితామహః పుణ్యః (౩) భవత్యథ తన్న ప్రాప్నోత్యుర ఇవైతద్యజ్ఞస్య వాగివ యదాగ్రయణో వాచైవైన మిన్ద్రియేణ సమర్ధయతి న తతః పాపీయా న్భవ [7]త్యుక్థ్యాగ్రా న్గృహ్ణీతాభిచర్యమాణః సర్వేషాం వా ఏతత్పాత్రాణా మిన్ద్రియం యదుక్థ్యపాత్రగ్ం సర్వేణైవైన మిన్ద్రియేణాతి ప్ర యుఙ్క్తే [8]సరస్వత్యభి

నో నేషి వస్య ఇతి పురోరుచం కుర్యాద్వాగ్వై (౪) సరస్వతీ వాచైవైనమతి ప్ర యుఙ్క్తే [9]మా

తృఫ్త్రీత్రాణ్యరణాని గన్మేత్యాహ మృత్యోర్వై క్షేత్రాణ్యరణాని తేనైవ మృత్యోః క్షేత్రాణి న గచ్ఛతి

[10]పూర్ణాన్గ్రహా న్గృహ్ణీయాదామయావినః ప్రాణాన్వా ఏతస్య శుగృచ్ఛతి యస్యా౽౽మయతి ప్రాణా గ్రహాః

ప్రాణానేవాస్య శుచో ముఞ్చత్యుత యదీతాసు ర్భవతి జీవత్యేవ [11]పూర్ణాన్గ్రహా న్గృహ్ణీయాద్యర్హి పర్జన్యో

న వర్షేత్ప్రాణాన్వా ఏతర్హి ప్రజానాగ్ం శుగృచ్ఛతి యర్హి పర్జన్యో న వర్షతి ప్రాణా గ్రహాః ప్రాణానేవ

ప్రజానాగ్ం శుచో ముఞ్చతి తాజక్ప్ర వర్షతి (౫) ॥

[ప్రమీయేత మనుష్య బుధ్యతే యస్య పితా పితామహః పుణ్యో వాగ్వా ఏవ పూర్ణాన్గ్రహా న్పఞ్చవిగ్ంశతిశ్చ।]

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం సప్తమకాణ్డే ద్వితీయ ప్రపాఠకే సప్తమో౽నువాకః॥౭॥

వేదార్థదీపిక

అవతారిక: షష్ఠానువాకమునందు ఏకాదశరాత్ర క్రతు వభిహితమైనది. సప్తమాష్టమ నవమ దశమానువాకములందు ద్వాదశరాత్రక్రతువు విధించఁబడుచున్నది. ప్రథమమున ఈ సప్తమానువాకమునందు కామ్యగ్రహానుష్ఠాన ప్రకారములు చెప్పఁబడుచున్నవి.

1. అర్థము: ప్రజాః=ప్రజలు, యథాపూర్వమ్=పూర్వాచార ప్రకారముగ, కల్పేరన్ ఇతి=ప్రవర్తించవలెనని, యః=ఏ పురుషుఁడు, కామయేత=కోరునో, సః=ఆ పురుషుఁడు, ఐన్ద్రవాయవాగ్రాన్=ప్రథమమున ఐంద్రవాయవ గ్రహములను, గృహ్ణీయాత్=గ్రహించవలెను. యజ్ఞస్య=యజ్ఞముయొక్క, క్లప్తిమ్ అను వై=సమ్యక్ ప్రవృత్తి ననుసరించియే, ప్రజాః=ప్రజలు, కల్పన్తే=ప్రవర్తింతురు. యజ్ఞస్య=యజ్ఞముయొక్క, అక్లప్తిమ్ అను=విపర్యయము ననుసరించి, ప్రజాః=ప్రజలు, న కల్పన్తే=బాగుగ ప్రవర్తించరు. [తత్=ఆ ఐంద్రవాయవ గ్రహ ప్రాథమ్య గ్రహణము], ప్రజాః=ప్రజలను, యథాపూర్వమేవ=పూర్వాచార ప్రకారముగనే, కల్పయతి=ప్రవర్తింపఁజేయును. కనీయాన్=కనిష్ఠుఁడు, జ్యాయాంసమ్=జ్యేష్ఠుని, న అతిక్రామతి=అతిక్రమించఁడు.

తాత్పర్యము: ఇచట ప్రజలనఁగా పుత్ర పౌత్రాది ప్రజలని యర్థము. పూర్వులైన పితృ పితామహాదులు ఎటువంటి ఆచారమును కలిగియుండిరో, పుత్ర పౌత్రాదులు కూడ అటువంటి యాచారమునే కలిగి యుండవలెనని కోరునట్టి పురుషుఁడు యజ్ఞమునందు సోమరస పూర్ణములైన ద్విదేవత్య గ్రహములను గ్రహించు సమయమున ముందుగా ఐంద్రవాయవ గ్రహములను గ్రహించవలెను. యజ్ఞము బాగుగ ప్రవృత్తమైనచో ప్రజలు కూడ బాగుగ ప్రవర్తింతురు. యజ్ఞము సరిగా ప్రవృత్తము కానిచో ప్రజలును బాగుగ ప్రవర్తించరు. కనుక ప్రథమమున ఐంద్రవాయవ గ్రహ గ్రహణమువలన పుత్రపౌత్రాది ప్రజలు పితృ పితామహాదులవలెనే ఆచారము కలిగియుందురు. పెద్దవాఁడైన తండ్రిని కాని,

పితామహుని కాని, కనిష్ఠుఁడు ఒక్కఁడును అతిక్రమించఁడు. కామ్యగ్రహానుష్ఠాన ప్రకారములలో ఇచట ఒక ప్రకారము విధించఁబడినది.

2. అర్థము: ఆమయావినః=రోగవంతుని నిమిత్తము, ఐన్ద్రవాయవాగ్రాన్=ఐంద్రవాయవ గ్రహ ప్రాథమ్యముగ గ్రహములను, గృహ్ణీయాత్=గ్రహించవలెను. యస్య=ఏ పురుషునకు, ఆమయతి=రోగము కలుగునో, ఏషః=ఇతఁడు, ప్రాణేన=ప్రాణముచే, వ్యృధ్యతే వై=తప్పక వియుక్తుఁ డగుచున్నాఁడు. ప్రాణః=ప్రాణము, ఐన్ద్రవాయవః=ఐంద్రవాయవగ్రహ స్వరూపమైనది. [తథా సతి=ఐంద్రవాయవగ్రహమును ప్రథమముగ గ్రహించఁబడిన దగుచుండఁగా,] ఏనమ్=ఈ రోగియైన యజమానుని, ప్రాణేనైవ=ప్రాణముచేతనే, సమర్ధయతి=సమృద్ధునిగా చేసినవాఁడగును.

తాత్పర్యము: రోగము కలిగియున్న పురుషుని నిమిత్తము అధ్వర్యుఁడు యజ్ఞమునందు ద్విదేవత్య గ్రహములను గ్రహించునపుడు ప్రథమమున ఐంద్రవాయవ గ్రహమును గ్రహించవలెను. రోగము కలిగినప్పుడు ప్రాణి తప్పక ప్రాణముచే వియుక్తుఁడగును. "ప్రాణ ఐన్ద్రవాయవః" అను శ్రుతి ప్రాణము ఐంద్రవాయవగ్రహ రూపమని చెప్పినది. కనుక, ఐంద్రవావ గ్రహమును ప్రథమమున గ్రహించుటవలన ఆ యధ్వర్యుఁడీ యజమానుని ప్రాణసమృద్ధునిగానే చేసినవాఁ డగును. అప్పుడు రోగము నివృత్త మగును. రోగనివృత్త్యర్థము కూడ పూర్వోక్త ప్రకారమే ఇచట విహితమైనది.

3. అర్థము: యేషాం దీక్షితానామ్=సత్రరూప ద్వాదశాహ క్రతువునందు దీక్ష వహించిన యెవరిలో, ప్రమీయేత=ఒకఁడు మరణించునో, [తదా=అప్పుడు, తన్మరణం నిమిత్తీకృత్య=ఆ మరణమును నిమిత్తముగా జేసికొని, ఇతరే=ఇతర దీక్షితులు], మైత్రావరుణాగ్రాన్=మైత్రావరుణ గ్రహములను ప్రథమమున, గృహ్ణీరన్=గ్రహించవలెను. యేషాం దీక్షితానామ్=యజ్ఞదీక్ష వహించిన యెవరిలో, ప్రమీయతే=ఒకఁడు మరణించునో, ఏతే=మిగిలిన యీ దీక్షితులు, ప్రాణాపానాభ్యామ్=ప్రాణాపానములచే, వ్యృధ్యన్తే వై=తప్పక వియుక్తులువలె అగుచున్నారు. మిత్రావరుణౌ=మిత్రావరుణ దేవతలు, ప్రాణాపానౌ=ప్రాణాపాన స్వరూపులు. [తదీయ గ్రహస్య=ఆ మిత్రావరుణ దేవతాక గ్రహమునకు, ప్రాథమ్యే సతి=ప్రాథమ్యము కలుగుచుండఁగా], ముఖతః ఏవ=ఆదినుండియే, ప్రాణాపానౌ=ఇతర దీక్షితుల ప్రాణాపానములను, పరిహరన్తే=అంతటను సరిచేయుదురు.

తాత్పర్యము: సత్రరూప ద్వాదశాహ క్రతువునందు దీక్షవహించినవారిలో ఏ యొకఁడైనను మరణించినచో ఇతర దీక్షితులు ఆ మరణమును నిమిత్తముగా చేసికొని ఐంద్రవాయవ గ్రహ గ్రహణముకంటె ముందుగా మిత్రావరుణ దేవతాక గ్రహమును గ్రహించవలెను. యజ్ఞదీక్షితులలో ఒకఁడు మరణించినను మిగిలిన యజ్ఞ దీక్షితులు మరణించినవారి వంటివారే యగుదురు. మిత్రావరుణులు ప్రాణాపానాభిమాన దేవతలు. కనుక మైత్రావరుణ గ్రహమును ప్రథమమున గ్రహించినచో ఆ మిత్రావరుణ దేవతలు ఇతర దీక్షితుల ప్రాణాపానములను ఆదియందే అంతటను సరిచేయుదురు. నైమిత్తికమైన ఒకానొక గ్రహప్రకార మిచట విధించఁబడినది.

4. అర్థము: ఆనుజావరః=అనుజావరుఁడు, ఆశ్వినాగ్రాన్=[ఐంద్రవాయవగ్రహ గ్రహణమునకంటె], ప్రథమమున ఆశ్వినగ్రహమును, గృహ్ణీత=గ్రహించవలెను. అశ్వినౌ=అశ్వినీదేవతలు, దేవానామ్=దేవతలలో, ఆనుజావరౌ వై=అనుజావరులే అయినవారై, పశ్చా=కాలాంతరమునందు, అగ్రమివ=శ్రేష్ఠత్వమునే, పర్యైతామ్=పొందిరి. యః=ఎవఁడు, ఆనుజావరః=అనుజావరుఁడో, ఏతస్య=ఇతనికి, అశ్వినౌ=అశ్వినులు, దేవతా=దేవతలు. తావేవ=ఆ యశ్వినీదేవతలే, ఏనమ్=ఈ యానుజావరుఁడైన యజమానుని, అగ్రమ్=శ్రేష్ఠత్వమును, పరిణయతః=పొందింతురు.

తాత్పర్యము: ఎవఁడు స్వయముగ అగ్రజుఁడుగా పూజింపఁదగినవాఁడైనను, అనుజునివలె అయి అందఱిచేత తిరస్కృతుఁ డగునో, అతఁడు అనుజావరుఁడని వ్యవహరించఁబడును. అట్టి యానుజావరుఁడు ద్వాదశాహక్రతువునందు ఆశ్విన గ్రహమును ప్రథమమున గ్రహించి, అనంతరము ఐంద్రవాయవ గ్రహమును గ్రహించవలెను. అశ్వినీ దేవతలు దేవతలలో అనుజులే అయి స్వయముగ దేవత లగుటచే పూజ్యులైనను భిషజులు కనుక అవరత్వమును (అపకర్షను అనగా న్యూనతను) పొంది, కాలాంతరమున శ్రేష్ఠత్వమును పొందిరి. ఆనుజావరునకు అశ్వినులు దేవతలు. కనుక ఆనుజావరుఁడు తనకు

కలిగిన అపకర్షను (న్యూనతను) తొలఁగించుకొనుటకై ద్వాదశాహక్రతువునందు ఐంద్రవాయవాది గ్రహములకంటె ముందుగా ఆశ్విన గ్రహమును గ్రహించుటవలన ఆ యశ్వినీదేవతలే యీ యజమానునకు శ్రేష్ఠత్వమును సంపాదింపఁజేయుదురు. అనఁగా శ్రేష్ఠునిగాఁ జేయుదురని భావము. అపకర్ష పరిహారమునకై యిచట ప్రాకారాంతరము విధింపఁబడినది.

5. అర్థము: గతశ్రీః=సంపదను కోల్పోయిన యతఁడు, ప్రతిష్ఠాకామః=మఱల ప్రతిష్ఠను కోరినవాఁడై, శుక్రాగ్రాన్=శుక్రగ్రహము ప్రథమమునఁ గల గ్రహములను, గృహ్ణీత=గ్రహింపవలెను. అసౌ ఆదిత్యః వై=ఈ కనఁబడుచున్న సూర్యుఁడే, శుక్రః=శుక్రగ్రహ స్వరూపుఁడు. ఏషః=ఈ సూర్యుఁడు, అన్తః=ప్రకాశములకు పరాకాష్ఠ (పరమావధి). అతః=ఈ కారణమువలన, మనుష్యః=మనుష్యుఁడు, శ్రియై=సంపదయొక్క, అన్తమ్=పరాకాష్ఠను (పరమావధిని), గత్వా=పొంది, నివర్తతే=దారిద్ర్యమునుండి నివృత్తుఁడగుచున్నాఁడు. అన్తాదేవ=ప్రకాశ పరాకాష్ఠ రూపుఁడైన ఆదిత్యునినుండియే, అన్తమ్=సంపదయొక్క పరమావధిని, ఆరభతే=పొందుచున్నాఁడు. తతః=అటుపిమ్మట, పాపీయాన్=దరిద్రుఁడు, న భవతి=అగుటలేదు.

తాత్పర్యము: సంపదను కోల్పోయిన పురుషుఁడు మఱల సంపదయందు ప్రతిష్ఠను కోరునెడల అతఁడు ద్వాదశాహక్రతువునందు సోమరస పూర్ణములైన ఐంద్రవాయవాది గ్రహములను గ్రహించునపుడు ప్రథమమున శుక్రగ్రహమును గ్రహించి అనంతరము ఐంద్రవాయవాది గ్రహములను గ్రహింపవలెను. ఈ కనఁబడుచున్న ఆదిత్యుఁడే శుక్రగ్రహ స్వరూపుఁడు. ఈ సూర్యుఁడే ప్రకాశములకు పరమావధి. ఆదిత్యుని కంటె నధికమైన ప్రకాశము లేదు. కావున మనుష్యుఁడు శుక్ర గ్రహమును ప్రథమమున గ్రహించుటచే సంపదయొక్క పరమావధిని పొంది దారిద్ర్యమునుండి నివృత్తుఁ డగును. ప్రకాశ పరమావధి రూపుఁడైన ఆదిత్యుని నుండియే సంపదయొక్క పరాకాష్ఠను పొందును. అనంతరము ఒకానొకప్పుడును అతఁడు దరిద్రుఁడు కాఁడు. ఇచట ప్రతిష్ఠకై ప్రకారాంతరము విధింపఁబడినది.

6. అర్థము: అభిచరన్=శత్రుహింసను కోరువాఁడగుచు, మన్థ్యగ్రాన్=మంథిగ్రహము ఆదియందుఁగల గ్రహములను, గృహ్ణీత=గ్రహింపవలెను. యత్ మన్థిపాత్రమ్=ఏ మంథిగ్రహము, ఏనమ్=ఈ శత్రువును, మృత్యునైవ=మృత్యువు చేతనే, గ్రాహయతి=గ్రహింపఁజేయునో, ఏతత్=ఈ మంథిపాత్రము, ఆర్తపాత్రం వై=ఆర్తపాత్రమే. (శత్రువునకు ఆర్తత్వమును పొందించు పాత్రము). తాజక్=వెంటనే, సః=ఆ శత్రువు, ఆర్తిమ్=మృత్యువును, ఆర్ఛతి=పొందును.

తాత్పర్యము: శత్రువును హింసింపఁగోరు పురుషుఁడు ద్వాదశాహక్రతువునందు ప్రథమమున మంథిగ్రహమును గ్రహింపవలెను. మంథిగ్రహ పాత్రము శత్రువును మృత్యుగ్రస్తుని చేయును కావున ఇది ఆర్తపాత్ర మగుచున్నది. ప్రథమమున మంథి గ్రహమును గ్రహించుటవలన శత్రువు అప్పుడే మరణించును. ఇచట అభిచారహేతు ప్రకారము విహితమైనది.

7. అర్థము: యస్య=ఏ పురుషునియొక్క, పితా=తండ్రి, పుణ్యః=ఉత్కృష్టుఁడో, పితామహః=తాత (తండ్రియొక్క తండ్రి), పుణ్యః=ఉత్కృష్టుఁడో, అథ=మఱియు, తత్=ఆ ఉత్కర్షమును, స్వయమ్=స్వయముగా, న ప్రాప్నుయాత్=పొంద లేదో, సః=అతఁడు, ఆగ్రయణాగ్రాన్=ఆగ్రయణ గ్రహము ప్రథమమునఁగల గ్రహములను, గృహ్ణీత=గ్రహింపవలెను. యస్య, పితా, పితామహః, పుణ్యః, భవతి, అథ, స్వయమ్, తత్, న ప్రాప్నోతి. ఏషః=ఇతఁడు, వాచా=వాక్పాండిత్యము చేతను, ఇన్ద్రియేణ=ఇతర వ్యవహారములందు ఇంద్రియ సామర్థ్యముచేతను, వ్యృధ్యతే వై=తప్పక హీనుఁ డగు చున్నాఁడు. ఆగ్రయణః యత్=ఆగ్రయణ పాత్ర మేది కలదో, ఏతత్=ఇది, యజ్ఞస్య=యజ్ఞమునకు, ఉరః ఇవ=ఉరః ప్రదేశము వంటిది. వాగివ=వాగింద్రియమువంటిది. [ఏతత్=ప్రథమమున ఈ ఆగ్రయణగ్రహ గ్రహణము], ఏనమ్=ఈ యజమానుని, వాచైవ=పాండిత్యరూప వాక్కుచేతను, ఇన్ద్రియేణ=వ్యవహారాంతర సామర్థ్యరూపమైన ఇంద్రియముచే తను, సమర్ధయతి=సమృద్ధునిగాఁ జేయును. తతః=పిమ్మట, పాపీయాన్=దరిద్రుఁడు (తదుభయహీనుఁడు), న భవతి=కాఁడు.

తాత్పర్యము: ఏ యజమానునియొక్క పితృ పితామహులు ధనవిద్యాది గుణములచే ఉత్కృష్టులో, స్వయముగ తాను ఆ యుత్కర్షమును పొందలేదో, అట్టి యజమానుఁడు ద్వాదశాహక్రతువునందు ప్రథమమున ఆగ్రయణ గ్రహమును గ్రహించవలెను. పితృ పితామహాదులకు ఉత్కర్ష ముండఁగా, తాను స్వయముగ ఉత్కర్షము లేనివాఁడై, వాక్పాండిత్యము చేతను, ఇతర వ్యాపారములందు ఇంద్రియ సామర్థ్యముచేతను హీనుఁడై యుండును. ఆగ్రయణ గ్రహము యజ్ఞమునకు ఉరఃప్రదేశమువలె సామర్థ్యాధారమును, వాగింద్రియమువలె ఉత్కర్షహేతువు నగుచున్నది. కావున ఈ యాగ్రయణగ్రహ ప్రథమ గ్రహణము ఈ యజమానుని సర్వదా పాండిత్యరూప వాక్కుచేతను, వ్యవహారాంతర సామర్థ్యరూపమైన ఇంద్రియముచేతను సమృద్ధునిగాఁ జేయును. పిమ్మట అతఁడు ఒకప్పుడును తదుభయ హీనుఁడు కాఁడు. ఇచట స్వకీయ పిత్రాది సమానోత్కర్ష ప్రాప్తికొఱకు ప్రకారాంతరము విధించఁబడినది.

8. అర్థము: అభిచర్యమాణః=ఇతరునిచే అభిచారము చేయఁబడుచున్న యజమానుఁడు, ఉక్థ్యాగ్రాన్=ఉక్థ్యగ్రహ ప్రాథమ్యము కల గ్రహములను, గృహ్ణీత= గ్రహించవలెను. ఉక్థ్యపాత్రం యత్=ఉక్థ్యపాత్ర మేది కలదో, ఏతత్=ఇది, సర్వేషాం పాత్రాణామ్=సర్వ సోమపాత్రములలో, ఇన్ద్రియం వై=ఇంద్రియ సామర్థ్యోపేతమే. [అతః= ఈ కారణమువలన, తస్య అగ్రత్వే సతి=ఆ ఉక్థ్య పాత్రమునకు అగ్రత్వము ఉండఁగా, ఏషః= ఈ అభిచరించఁబడుచున్న యజమానుఁడు], ఏనమ్=ఈ అభిచారమును చేయుచున్న శత్రువును, సర్వేణ ఇన్ద్రియేణైవ=సర్వ సామర్థ్యముచేతను, అతి=అతిక్రమించి, ప్రయుఙ్క్తే= స్వయముగ అనుష్ఠించువాఁ డగును.

తాత్పర్యము: శత్రువు చేయుఁ నభిచారక్రియయందు ఉద్దేశించఁబడిన యజమానుఁడు ద్వాదశ రాత్ర క్రతువునందు ప్రథమమున ఉక్థ్యగ్రహమును గ్రహించవలెను. సర్వ సోమపాత్రములలో ఉక్థ్య సోమపాత్రము ఇంద్రియ సామర్థ్యోపేత మైనది. కనుక ఉక్థ్యగ్రహమును ప్రథమమున గ్రహించుటచే శత్రుకృతమైన అభిచార క్రియయందు ఉద్దేశించఁబడిన ఈ యజమానుఁడు అభిచార కర్తయైన శత్రువును సమస్తమైన ఇంద్రియ సామర్థ్యముచేతను అతిక్రమించి స్వయముగ అనుష్ఠించును. ఇచట పరకీయాభిచార నివృత్తికై ప్రకారాంతరము విధించఁబడినది.

9. అర్థము: "సరస్వత్యభి నో నేషి వస్యః" ఇతి పురోరుచమ్=సరస్వత్యభీత్యాదికమైన సోమరసగ్రహణమునకు పూర్వము పఠించవల-సిన ఋక్కును, కుర్యాత్=చేయవలెను (పఠించవలెను). సరస్వతీ=ఈ మంత్రోక్తయైన సరస్వతి, వాక్ వై=వాగ్దేవతయే. [అతః=ఈ పఠనమువలన, ఏషః=ఈ యజమానుఁడు,], వాచైవ=వాగ్దేవతచేతనే, ఏనమ్=ఈ అభిచార కర్తయైన శత్రువును, అతి=అతిక్రమించి, ప్రయుఙ్క్తే=స్వయముగ అనుష్ఠించును.

తాత్పర్యము: శత్రుకృతమైన అభిచారక్రియయందు ఉద్దేశించఁబడిన యజమానుఁడు సోమరస గ్రహణమువంటె పూర్వము "సరస్వత్యభీ"త్యాదికమైన ఋక్కును పఠించవలెను. ఈ ఋక్కునందలి సరస్వతి వాగ్దేవతయే. కనుక ఈ విధముగ పఠించిన ఈ యాగకర్త అభిచార కర్తయైన శత్రువును వాగ్దేవతచేతనే అతిక్రమించి స్వయముగ అనుష్ఠించును. మంత్రపాఠము:- "సరస్వత్యభి నో నేషి వస్యః మా పస్ఫరీః పయసా మా న ఆధక్। జుషస్వ నః సఖ్యా వేశ్యా చ। మా త్వత్ క్షేత్రాణ్యరణాని॥" మంత్రార్థము:- హే సరస్వతి!=ఓ సరస్వతీ దేవీ!, నః=మమ్ము, వస్యః=శ్రేష్ఠ(వరిష్ఠ)మైన ప్రాణధారణ రూప జీవనమును, అభినేషి=అభిముఖముగ పొందించుము. నః మా పస్ఫరీః=మమ్ము హింసించకుము. మా ఆధక్=భయపెట్టకుము. నః=మమ్ము, సఖ్యా=సఖ్యముచేతను, వేశ్యా చ=ప్రవేశింపఁజేయుటచేతను, జుషస్వ=సంతోషపఱచుము. (నీవు మా యందు ప్రవేశించి సఖ్యము చేయుమని యర్థము). త్వత్=నీ యనుగ్రహమువలన, అరణాని క్షేత్రాణి=రమణీయములు కాని స్థలములను, మా గన్మ=పొందము గాక. [ఈ ఋక్కు బ్రాహ్మణమునందలి ద్వితీయకాండములోని ఉపహోమాఖ్య ప్రపాఠకమునందు కలదు. ఇది సోమరస గ్రహణమునకంటె పూర్వము పఠించఁదగినది].

10. అర్థము: "మా త్వత్ క్షేత్రాణ్యరణాని గన్మ" ఇతి ఆహ= "మా త్వత్ క్షేత్రాణ్యరణాని గన్మ" అని మంత్రము చెప్పినది. (అర్థము పూర్వోక్తము.) మృత్యోః=మృత్యుసంబంధములైన, యాని అరణాని క్షేత్రాణి వై=రమణీయములు కాని యే

స్థానములైతే కలవో, మృత్యోః క్షేత్రాణి=మృత్యు సంబంధములైన యా స్థానములను, తేనైవ=ఆ మంత్రపాఠముచేతనే, న గచ్ఛతి=యజమానుఁడు పొందఁడు.

తాత్పర్యము: "మా త్వత్ క్షేత్రాణ్యరణాని గన్మ" అను మంత్రపాఠముచేతనే ఈ యజమానుఁడు మృత్యు స్థానములను పొందఁడు. మరణించఁడని భావము. పూర్వోక్త మంత్ర చతుర్థపాదము ననువదించి ఈ బ్రాహ్మణభాగము వ్యాఖ్యానించినది.

11. అర్థము: ఆమయావినః=రోగియైన యజమానుని నిమిత్తము, పూర్ణాన్ గ్రహాన్=సోమరస పూర్ణములైన గ్రహములను, గృహ్ణీయాత్=గ్రహించవలెను. యస్య=ఏ యజమానునకు, ఆమయతి=రోగము కలిగినదో, ఏతస్య=ఇతనియొక్క, ప్రాణాన్=ప్రాణములను, శుక్=శోకము (ఉపద్రవము), ఋచ్ఛతి వై=తప్పక పొందును. గ్రహాః=సోమరస పూర్ణములైన గ్రహములు, ప్రాణాః=ప్రాణ స్వరూపములు. [ఏవం కృతే సతి=ఈ విధముగ సోమ పూర్ణ గ్రహ గ్రహణము చేయఁబడుచుండఁగా], అస్య=ఈ యజమానునియొక్క, ప్రాణాన్=ప్రాణములను, శుచః=శోకమునుండి, ముఞ్చతి=విడిపింపఁజేయును. ఇతాసుః భవతి యది=ముహూర్తమాత్రము గతప్రాణుఁడైనను, జీవత్యేవ=మఱల తప్పక జీవించును.

తాత్పర్యము: యజమానునియొక్క రోగనివృత్తికై అధ్వర్యుఁడు ఐంద్రవాయవాది గ్రహములను సోమరసముతో నింపి వానిని గ్రహింపవలెను. రోగగ్రస్తుని ప్రాణములకు శోకము (ఉపద్రవము) కలుగును. సోమరస పూర్ణములైన గ్రహములు ప్రాణరూపములు కనుక అట్టి గ్రహములను గ్రహించిన యధ్వర్యుఁడు యజమానుని ప్రాణములను శోకము (ఉపద్రవము) నుండి విడిపించినవాఁ డగును. ఒకవేళ యజమానుఁడు ముహూర్తకాలము మాత్రము గతప్రాణుఁడైనను తప్పక మఱల జీవించును. రోగపరిహారమునకై ఇచట ప్రకారాంతరము విధించఁబడినది.

12. అర్థము: యర్హి=ఏ సమయమునందు, పర్జన్యః=మేఘము, న వర్షేత్=వర్షించదో, తర్హి=ఆ సమయమున, పూర్ణాన్ గ్రహాన్=సోమరస పూర్ణములైన ఐంద్రవాయవాది గ్రహములను, గృహ్ణీయాత్=గ్రహించవలెను. యర్హి=ఎప్పుడు, పర్జన్యః=మేఘము, న వర్షతి=వర్షించదో, ఏతర్హి=ఈ వర్షాభావ సమయమునందు, ప్రజానామ్=ప్రజలయొక్క, ప్రాణాన్=ప్రాణములను, శుక్=ఉపద్రవము, ఋచ్ఛతి వై=నిశ్చయముగ పొందును. గ్రహాః=సోమరస పూర్ణ గ్రహములు, ప్రాణాః=ప్రాణ స్వరూపములు. [తథా సతి=అట్లు కాఁగా, అధ్వర్యుః=అధ్వర్యుఁడు], ప్రజానామ్=ప్రజలయొక్క, ప్రాణాన్ ఏవ=ప్రాణములనే, శుచః=ఉపద్రవమునుండి, ముఞ్చతి=విడిపించును. తాజక్=అప్పుడే, ప్రవర్షతి=బాగుగా మేఘము వర్షించును.

తాత్పర్యము: వర్షించవలసిన సమయమున మేఘము వర్షించనిచో, యజమానుని ద్వాదశ రాత్రక్రతువునందు అధ్వర్యుఁడు వృష్టి నిమిత్తము ఐంద్రవాయవాది గ్రహములను సోమరస పూర్ణములను చేసి గ్రహించవలెను. వర్షాభావమువలన అన్నము ఉండదు కనుక ఆ సమయమున ప్రజల ప్రాణములకు ఉపద్రవము కలుగును. వర్షము నిమిత్తము సోమరస పూర్ణములయిన గ్రహములను గ్రహించిన యధ్వర్యుఁడు ప్రజల ప్రాణములను ఉపద్రవమునుండి విడిపించును. అప్పుడే మేఘము వర్షించును. వృష్టినిమిత్తము కూడ ఇచట పూర్వోక్త ప్రకారమే విధించఁబడినది.

సప్తమానువాకము సమాప్తము.

అథ సప్తమకాణ్డే ద్వితీయ ప్రపాఠకే ఽష్టమోఽనువాకః

మూలము: [1]గాయత్రో వా ఐన్ద్రవాయవో గాయత్రం ప్రాయణీయమహ స్తస్మాత్ప్రాయణీయే ఽహన్నైన్ద్రవాయవో గృహ్యతే స్వ ఏవైన మాయతనే గృహ్ణాతి [2]త్రైష్టుభో వై శుక్రస్త్రైష్టుభం ద్వితీయమహ స్తస్మా ద్ద్వితీయేఽహ ఞ్ఛుక్రో గృహ్యతే స్వ ఏవైన మాయతనే గృహ్ణాతి [3]జాగతో వా ఆగ్రయణో జాగతం తృతీయమహ స్తస్మాత్తృతీయే ఽహన్నాగ్రయణో గృహ్యతే స్వ ఏవైన మాయతనే గృహ్ణా[4]త్యేతద్వై (౧)యజ్ఞమాపద్య చ్ఛన్దాగ్ంస్యాప్నోతి యదాగ్రయణః శ్వో గృహ్యతే యత్రైవ యజ్ఞమదృశన్తత ఏవైనం పునః ప్రయుఙ్క్తే [5]జగన్ముఖో వై ద్వితీయ స్త్రిరాత్రో జాగత ఆగ్రయణో యచ్చతుర్థేఽహన్నాగ్రయణో గృహ్యతే స్వ ఏవైన మాయతనే గృహ్ణాత్యథో స్వమేవ ఛన్దోఽను పర్యావర్తన్తే [6]రాథన్తరో వా ఐన్ద్రవాయవో రాథన్తరం పఞ్చమమహ స్తస్మాత్పఞ్చమేఽహన్ (౨)ఐన్ద్రవాయవో గృహ్యతే స్వ ఏవైన మాయతనే గృహ్ణాతి [7]బార్హతో వై శుక్రో బార్హతగ్ం షష్ఠమహ స్తస్మాత్షష్ఠే ఽహఞ్ఛుక్రో గృహ్యతే స్వ ఏవైన మాయతనే గృహ్ణా[8]త్యేతద్వై ద్వితీయం యజ్ఞమాపద్య చ్ఛన్దాగ్ంస్యాప్నోతి యచ్ఛుక్రః శ్వో గృహ్యతే యత్రైవ యజ్ఞ మదృశన్తత ఏవైనం పునః ప్రయుఙ్క్తే [9]త్రిష్టుఙ్ముఖో వై తృతీయ స్త్రిరాత్ర స్త్రైష్టుభః (3)శుక్రో యత్సప్తమేఽహఞ్ఛుక్రో గృహ్యతే స్వ ఏవైన మాయతనే గృహ్ణాత్యథో స్వమేవ ఛన్దోఽను పర్యావర్తన్తే [10]వాగ్వా ఆగ్రయణో వాగష్టమమహ స్తస్మాదష్టమే ఽహన్నాగ్రయణో గృహ్యతే స్వ ఏవైన మాయతనే గృహ్ణాతి [11]ప్రాణో వా ఐన్ద్రవాయవః ప్రాణో నవమమహ స్తస్మాన్నవమేఽహన్నైన్ద్రవాయవో గృహ్యతే

స్వ ఏవైన మాయతనే గృహ్ణా[12]త్యేతత్ (౪)వై తృతీయం యజ్ఞమాపద్య ఛన్దాగ్ం స్యాప్నోతి

యదైన్ద్రవాయవః శ్వో గృహ్యతే యత్రైవ యజ్ఞ మదృశన్తత ఏవైనం పునః ప్రయుఙ్క్తేఽథో స్వమేవ

ఛన్దోఽను పర్యావర్తన్తే [13]పథో వా ఏతేఽధ్యపథేన యన్తి యేఽన్యేనైన్ద్రవాయవా త్ప్రతిపద్యన్తేఽన్తః

ఖలు వా ఏష యజ్ఞస్య యద్దశమమహ ర్దశమేఽహన్నైన్ద్రవాయవో గృహ్యతే యజ్ఞస్య (౫)ఏవాన్తం

గత్వా పథాత్పన్థామపి యన్త్యథో యథా వహీయసా ప్రతిసారం వహన్తి తాదృగేవ త[14]చ్ఛన్దాగ్ం

స్యన్యోఽన్యస్య లోక మభ్యధ్యాయ న్తాన్యే తేనైవ దేవా వ్యవాహయ న్నైన్ద్రవాయవస్య వా ఏతదాయతనం

యచ్చతుర్థమహ స్తస్మిన్నాగ్రయణో గృహ్యతే [15]తస్మాదాగ్రయణస్యాఽఽయతనే నవమేఽహన్నైన్ద్రవాయవో

గృహ్యతే [16]శుక్రస్య వా ఏ తదాయతనం యత్పఞ్చమమ్ (౬)అహ స్తస్మిన్నైన్ద్రవాయవో గృహ్యతే

తస్మాదైన్ద్రవాయవస్యాఽఽయతనే సప్తమేఽహఞ్ఛుక్రో గృహ్యత [17]ఆగ్రయణస్య వా ఏతదాయతనం

యత్షష్ఠమహ స్తస్మిఞ్ఛుక్రో గృహ్యతే తస్మాచ్ఛుక్రస్యాఽఽయతనేఽష్టమేఽహ న్నాగ్రయణో గృహ్యతే

[18]ఛన్దాగ్ంస్యేవ తద్వి వాహయతి ప్ర వస్యసో వివాహ మాప్నోతి య ఏవం వేదాథో దేవతాభ్య ఏవ

యజ్ఞే సంవిదం దధాతి తస్మాదిద మన్యోఽన్యస్మై దదాతి (౭)॥

[ఏ తద్వై పఞ్చమేఽహన్త్రైష్టుభ ఏతద్గృహ్యతే యజ్ఞస్య పఞ్చమ మన్యస్మా ఏకం చ]

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం సప్తమాష్టకే ద్వితీయ ప్రపాఠకే ఽష్టమోఽనువాకః॥౮॥

వేదార్థదీపిక

అవతారిక: సప్తమానువాకమునందు ద్వాదశాహక్రతువునందలి కామ్య గ్రహ ప్రకారములు చెప్పఁబడినవి. ఈ ద్వాదశాహ క్రతువు 'సమూఢము' 'వ్యూఢము' అని రెండు విధములుగా నున్నది. ఈ రెండు విధములు సూత్రకారునిచే ఈ విధముగ

ప్రదర్శించఁబడినవి. ద్వాదశాహక్రతువుయొక్క ప్రథమాహస్సు ప్రాయణీయాహస్సనియు, ద్వాదశాహస్సు ఉదయనీయాహస్సనియు అర్థము. ఐంద్రవాయవాగ్రము శుక్రాగ్రము ఆగ్రయణాగ్రము అను పదములు సప్తమానువాకమునందు వివరించఁబడినవి. యజ్ఞమునందు సోమరసపూర్ణములైన ఐంద్రవాయవగ్రహము, శుక్రగ్రహము ఆగ్రయణగ్రహము మొదలగునవి గ్రహించఁబడును. వానిలో ఏ అహస్సునందు ఐంద్రవాయవగ్రహమును ప్రథమమున గ్రహించి మిగిలిన గ్రహములను అనంతరము గ్రహింతురో, ఆ అహస్సు ఐంద్రవాయవాగ్రమని వైదిక వ్యవహారము. శుక్రాగ్రము ఆగ్రయణాగ్రము మున్నగునవి కూడ ఈ విధముగానే గ్రహింపఁదగినవి.

"త్ర్యనీకాం వ్యాఖ్యాస్యామ ఐన్ద్రవాయవాగ్రౌ ప్రాయణీయోదయనీయౌ దశమం చాహః అథేతరేషాం నవానామైన్ద్రవాయవాగ్రం ప్రథమమహః।అథ శుక్రాగ్ర మథాఽఽగ్రయణాగ్రమేవం విహితా త్రిత్ర్యనీకా పరివర్తతే యద్వ్యూఢః" అని సూత్రకారులు సమూఢ ప్రకారమును త్ర్యనీకముగా నిరూపించిరి. త్రీణి అనీకాని అగ్రత్వాని ఐన్ద్రవాయవాగ్రత్వ శుక్రాగ్రత్వాగ్రయణాగ్రత్వ రూపాణి యస్యాం క్రియాయాం సా క్రియా త్ర్యనీకా. ఇచట అనీక మనఁగా అగ్రత్వము. అనఁగా:-ఐంద్రవాయవాగ్రత్వము శుక్రాగ్రత్వము ఆగ్రయణాగ్రత్వము అనునవి. ఈ ద్వాదశాహములో ప్రాయణీయాహస్సు ఉదయనీయము దశమాహస్సు ఐంద్రవాయవాగ్రములు. మిగిలిన నవాహస్సులు మూఁడు త్ర్యనీకములుగా విభజించఁబడినవి. ఈ తొమ్మిదింటిలో ప్రథమాహస్సు ఐంద్రవాయవాగ్రము. ద్వితీయాహస్సు శుక్రాగ్రము. తృతీయాహస్సు ఆగ్రయణాగ్రము. ఇది ఒక త్ర్యనీకము. ఇట్లే మిగిలిన రెండు త్ర్యనీకములు కూడ. ఇది సమూఢ ప్రకారము.

"వ్యూఢే త్వైన్ద్రవాయవాగ్రౌ ప్రాయణీయోదయనీయా వథేతరేషాం దశానా మైన్ద్రవాయవాగ్రం ప్రథమమహః అథ శుక్రాగ్ర మథ ద్వే ఆగ్రయణాగ్రే అథైన్ద్రవాయవాగ్ర మథ ద్వే శుక్రాగ్రే అథాఽఽగ్రయణాగ్ర మథ ద్వే ఐన్ద్రవాయవాగ్రే" ఇతి. ఆద్యంతములైన ప్రాయణీయోదయనీయాహస్సులు ఐంద్రవాయవాగ్రములు. మధ్యమములైన దశాహస్సులలో ప్రథమాహస్సు ఐంద్రవాయవాగ్రము. పిమ్మట ఒకటహస్సు శుక్రాగ్రము అనంతరము రెండు అహస్సులు ఆగ్రయణాగ్రములు. అటుపిమ్మట ఒక అహస్సు ఐంద్రవాయవాగ్రము. తరువాత రెండు అహస్సులు శుక్రాగ్రములు. అనంతరము ఒక అహస్సు ఆగ్రయణాగ్రము. పిమ్మట రెండు అహస్సులు ఐంద్రవాయవాగ్రములు. ఈ యనువాకమున వ్యూఢప్రకారము చెప్పఁబడుచున్నది.

1. అర్థము: ఐన్ద్రవాయవః=ఐంద్రవాయవగ్రహము, గాయత్రః వై=గాయత్రీ ఛందోదేవతా సంబంధియే. ప్రాయణీయమ్ అహః=ప్రాయణీయాహస్సు, గాయత్రమ్=గాయత్రీచ్ఛందస్సంబంధి. తస్మాత్=ఆ కారణమువలన, ప్రాయణీయే అహన్=నిరూపణీయములైన దశాహస్సులలోని ప్రాయణీయాహస్సు(ప్రథమాహస్సు)నందు, ఐన్ద్రవాయవః=ఐంద్రవాయవ గ్రహము, గృహ్యతే=(ప్రథమమున)గ్రహింపఁబడవలెను. తథా కృతవాన్=ఆ విధముగ చేసిన . యతఁడు, స్వే ఆయతనే ఏవ=స్వసంబంధియే అయిన (ప్రథమాహ స్స్వరూప) స్థానమునందు, గృహ్ణీతి=గ్రహించినవాఁడగును.

తాత్పర్యము: ముఖ్యములైన గాయత్రీ త్రిష్టుప్ జగతీ ఛందస్సులలో గాయత్రి ప్రథమ మైనది. ఐంద్రవాయవ శుక్రాగ్రయణములు అగ్రత్వము (ప్రాథమ్యము) విషయమున వికల్పితములు. వానిలో ఐంద్రవాయవము ప్రకృతియందు ప్రథమమైనదిగా గ్రహించఁబడినది. కనుక ప్రాథమ్య సామ్యమువలన ఐంద్రవాయవ గ్రహము గాయత్రమైనది. ద్వాదశాహస్సులలో ప్రథమాహస్సు ప్రాయణీయము. ద్వాదశాహస్సు ఉదయనీయము. ఇఁక నిరూపణీయములైన మధ్యాహస్సుల పదింటిలో ప్రాయణీయాహస్సు (ప్రథమాహస్సు)నందు (ప్రథమమున) ఐంద్రవాయవ గ్రహమును గ్రహించవలెను. ఇట్లు గ్రహించిన యతఁడు ఐంద్రవాయవ గ్రహమును స్వసంబంధియైన ప్రథమాహ స్స్వరూప స్థానమునందే గ్రహించిన వాఁ డగును. ఆద్యంతములైన ప్రాయణీయోదయనీయాహస్సులను పరిత్యజించి మధ్యవర్తులైన దశాహస్సులలో ప్రథమాహస్సునందు ఐంద్రవాయవాగ్రత్వము ఇచట విధించఁబడినది.

2. అర్థము: శుక్రః=శుక్రగ్రహము, త్రైష్టుభః వై=త్రిష్టుప్ ఛందస్సంబంధియే. ద్వితీయమ్ అహః=రెండవ అహస్సు, త్రైష్టుభమ్=ద్వితీయత్వ సామ్యముచే త్రిష్టుప్ ఛందస్సంబంధి. తస్మాత్=ఆ కారణమువలన, ద్వితీయే అహన్=ద్వితీయాహస్సునందు, శుక్రః=శుక్రగ్రహము, గృహ్యతే=(ప్రథమమున)గ్రహించఁబడవలెను. (తథా సతి=అట్లు కాఁగా), స్వే ఆయతనే ఏవ=స్వసంబంధియే అయిన ద్వితీయాహస్స్వరూప స్థానమునందే, గృహ్ణాతి=గ్రహించినవాఁడగును.

తాత్పర్యము: ముఖ్యములైన ఛందస్సులలో త్రిష్టుప్ ఛందస్సు రెండవది. శుక్రగ్రహము రెండవది. నిరూపణీయములైన దశాహస్సులలో ద్వితీయాహస్సునకు త్రిష్టుప్పునకు శుక్రగ్రహమునకు ద్వితీయత్వ సామ్యము కలదు కనుక, శుక్రగ్రహము, ద్వితీయాహస్సు త్రైష్టుభములుగా చెప్పఁబడినవి. కావున ద్వితీయాహస్సునందు (ప్రథమమున) శుక్రగ్రహమును గ్రహించవలెను. ఇట్లు గ్రహించినచో శుక్రగ్రహమును స్వసంబంధియైన ద్వితీయాహస్స్వరూప స్థానమునందే గ్రహించిన ట్లగును. దశాహస్సులలో ద్వితీయాహస్సునందు శుక్రాగ్రత్వము విధించఁబడినది.

3. అర్థము: ఆగ్రయణః=ఆగ్రయణ గ్రహము, జాగతః వై=జగతీ చ్ఛందస్సంబంధియే. తృతీయమ్ అహః=తృతీయాహస్సు, జాగతమ్=జగతీ చ్ఛందస్సంబంధి, తస్మాత్=ఆ కారణమువలన, తృతీయే అహన్=దశాహస్సులలోని తృతీయాహస్సునందు, ఆగ్రయణః=ఆగ్రయణ గ్రహము, గృహ్యతే=(ప్రథమమున)గ్రహించఁబడవలెను. (ఏవం సతి=ఇట్లు కాఁగా), ఏనమ్=ఈ ఆగ్రయణ గ్రహమును, స్వే ఏవ ఆయతనే=స్వ సంబంధియే అయిన తృతీయాహ స్స్వరూప స్థానమునందే, గృహ్ణాతి=గ్రహించవలెను.

తాత్పర్యము: ముఖ్యములైన ఛందస్సులలో జగతి తృతీయము. ఆగ్రయణ గ్రహము మూఁడవది. దశమాహస్సులలోని తృతీయాహస్సునకు, జగతీ చ్ఛందస్సునకు, ఆగ్రయణ గ్రహమునకు తృతీయత్వ సామ్యము కలదు కనుక తృతీయాహస్సునందు ఆగ్రయణ గ్రహమును ప్రథమమున గ్రహించవలెను. ఇట్లు చేసినచో ఆగ్రయణ గ్రహమును స్వసంబంధియైన తృతీయాహస్స్వరూప స్థానమునందే గ్రహించిన ట్లగును. తృతీయాహస్సునందు ఆగ్రయణాగ్రత్వము విధించఁబడినది.

4. అర్థము: యత్=ఏ ఆగ్రయణాగ్రత్వము, ఛన్దాంసి=గాయత్ర్యాది ఛందోరూపములైన మూఁడు అహస్సులను, ఆప్నోతి=వ్యాపించుచున్నదో, ఏతత్ వై=ఈ ఆగ్రయణాగ్రత్వమే, యజ్ఞమ్=త్ర్యనీకారూపమైన త్రిరాత్ర యజ్ఞమును, ఆపత్=పొందుచున్నది. ఆగ్రయణః=ఆగ్రయణ గ్రహము, శ్వః=ఉత్తర దినమునందు, గృహ్యతే యత్=గ్రహించఁబడుటవలన, యత్రైవ=ఏ ఆగ్రయణాగ్రత్వమునందే, యజ్ఞమ్=త్రిరాత్ర యజ్ఞ సమాప్తిని, అదృశన్=చూచిరో, తతః ఏవ=ఆ ఆగ్రయణాగ్రత్వమునుండియే, ఏనమ్=ఈ యజ్ఞమును, పునః=మఱల, ప్రయుజ్జే=ప్రయోగించినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: ఆద్యంతములైన ప్రాయణీయోదయనీయములయొక్క మధ్యమునఁగల దశమాహస్సులలో తృతీయ చతుర్థాహస్సులు, అష్టమాహస్సు ఆగ్రయణాగ్రత్వము కలవి. అనఁగా ఈ మూఁడు దినములలో ప్రథమమున ఆగ్రయణ గ్రహము, అనంతరము ఇతర గ్రహములు గ్రహించఁబడును. పూర్వోక్త దశాహస్సులలో తృతీయాహస్సుతో ఒక త్రిరాత్ర యజ్ఞము సమాప్త మగును. అనఁగా:-ఆ తృతీయాహస్సునందు ప్రథమమున ఆగ్రయణగ్రహము గ్రహించఁబడును కనుక, ఆ ఆగ్రయణాగ్రత్వముతో త్రిరాత్ర యజ్ఞము సమాప్తమగును. దశాహస్సులలో మొత్తము తృతీయ చతుర్థాష్టమములైన మూఁడు అహస్సులు ఆగ్రయణాగ్రత్వము కలవి. ఆ మూఁడు అహస్సులలో గాయత్ర్యాది చ్ఛందోయుక్త మంత్రములు ప్రయుక్తము లగును కనుక, ఆ మూఁడు గాయత్ర్యాది రూపములైన అహస్సులందును ఆగ్రయణాగ్రత్వము కలదు. మఱియు త్రిరాత్ర యజ్ఞ సమాప్త్యనంతరము చతుర్థాహస్సునందు ఆగ్రయణాగ్రత్వముతో మఱల త్రిరాత్ర యజ్ఞము ఆరంభించఁబడును. ఆ కారణమువలన ఈ ఆగ్రయణాగ్రత్వము ప్రశస్తమైనదని భావము. ఇచట ఆగ్రయణాగ్రత్వము ప్రశంసించఁబడినది.

5. అర్థము: ద్వితీయః త్రిరాత్రః=రెండవ త్రిరాత్రము, జగన్ముఖః వై=జగతీ చ్ఛందస్సు ఉపక్రమముగాఁ గలదియే. ఆగ్రయణః=ఆగ్రయణ గ్రహము, జాగతః=జగతీచ్ఛందస్సంబంధి. చతుర్థే అహన్=చతుర్థాహస్సునందు, ఆగ్రయణః గృహ్యతే యత్=ఆగ్రయణ గ్రహము ప్రథమమున గ్రహించఁబడినచో, స్వ ఏవ ఆయతనే=స్వకీయ స్థానమునందే,

గృహ్ణాతి=గ్రహించినవాఁ డగును. అథో=మఱియు, స్వమేవ ఛన్దః అను=స్వకీయమైన జగతీచ్ఛందస్సు ననుసరించియే, పర్యావర్తన్తే=పునరావృత్తము చేసినవా రగుచున్నారు.

తాత్పర్యము: దశాహస్సులలో ద్వితీయ త్రిరాత్రము జగతీ ఛందస్సుతో ప్రారంభమగుచున్నది. "జాగతో వా ఆగ్రయణః" అని తృతీయ మంత్రమునందు ఆమ్నాతమైనది కనుక, ఆగ్రయణ గ్రహము జాగతము. జగతీచ్ఛందస్క మంత్రపఠనము చేయుచు ఆగ్రయణ గ్రహమును గ్రహించవలెను. ఈ విధముగ చతుర్థాహస్సునందు (ద్వితీయ త్రిరాత్రారంభ దినమునందు) ఆగ్రయణ గ్రహమును గ్రహించవలెను కనుక, ఆ యాగ్రయణమును స్వకీయ స్థానమునందే గ్రహించిన ట్లగును. మఱియు స్వీయమైన జగతీ ఛందస్క మంత్రపఠనముతోనే ద్వితీయ త్రిరాత్ర మారంభ మగును. (చతుర్థాహస్సునందు ఆగ్రయణాగ్రత్వము విధించఁబడినది).

6. అర్థము: ఐన్ద్రవాయవః=ఐంద్రవాయవ గ్రహము, రాథంతరః వై=రథంతరసామ సంబంధియే. పఞ్చమమ్ అహః=పంచమాహస్సు, రాథంతరమ్=రథంతరసామ సంబంధి. తస్మాత్=ఆ కారణమువలన, పఞ్చమే అహన్=పంచమాహస్సునందు, ఐన్ద్రవాయవః=(ప్రథమమున)ఐంద్రవాయవ గ్రహము గ్రహించఁబడవలెను. (ఏవం సతి=ఇట్లు కాఁగా), స్వే ఏవ ఆయతనే=స్వకీయ పంచమాహస్స్వరూప స్థానమునందే, ఏనమ్=ఈ ఐంద్రవాయవ గ్రహమును, గృహ్ణాతి=గ్రహించినవాఁ డగును.

తాత్పర్యము: ప్రకృతిరూప జ్యోతిష్టోమమునందు ఐంద్రవాయవ గ్రహమును గూర్చి రథంతర సామము నిమిత్తముగా చెప్పఁబడుట వలన ఐంద్రవాయవ గ్రహము రథంతర సంబంధి యగుచున్నది. పంచమాహస్సునకు రథంతరసామ సంబంధము శాఖాంతరమునందు ప్రసిద్ధమై యున్నందున పంచమాహస్సు రాథంతర మగుచున్నది. ఐంద్రవాయవ గ్రహమునకు, పంచమాహస్సునకు రాథంతరత్వ సామ్య ముండుటవలన పంచమాహస్సునందు ఐంద్రవాయవ గ్రహమును ప్రథమమున గ్రహించవలెను. ఇట్లు చేయుటవలన ఐంద్రవాయవ గ్రహమును స్వకీయమైన పంచమాహ స్స్వరూప స్థానమునందే గ్రహించిన ట్లగును. ఇచట పంచమాహస్సునందు ఐంద్రవాయవాగ్రత్వము విధించఁబడినది.

7. అర్థము : శుక్రః=శుక్రగ్రహము, బార్హతః వై=బృహత్సామ సంబంధియే. షష్ఠమ్ అహః=షష్ఠాహస్సు, బార్హతమ్=బృహత్సామ సంబంధి. తస్మాత్=ఆ కారణమువలన, షష్ఠే అహన్=షష్ఠాహస్సునందు, శుక్రః=శుక్రగ్రహము, గృహ్యతే=(ప్రథమమున) గ్రహించఁబడవలెను. (తదా=అప్పుడు), ఏనమ్=ఈ శుక్రగ్రహమును, స్వే ఏవ ఆయతనే=స్వకీయ షష్ఠాహస్స్వరూప స్థానమునందే, గృహ్ణాతి=గ్రహించినవాఁడగును.

తాత్పర్యము: శుక్రగ్రహమునకు, షష్ఠాహస్సునకు బృహత్సామ సంబంధము శాఖాంతరమునందు ప్రసిద్ధమైనది. కావున శుక్రగ్రహము, షష్ఠాహస్సు బృహత్సామ సంబంధులు. ఈ విధముగ శుక్రగ్రహమునకు, షష్ఠాహస్సునకు బార్హతత్వ సామ్య ముండుట వలన షష్ఠాహస్సుందు శుక్రగ్రహమును ప్రథమమున గ్రహించవలెను. ఇట్లు చేయుటవలన శుక్రగ్రహమును స్వకీయ షష్ఠాహస్స్వరూప స్థానమునందే గ్రహించిన ట్లగును. ఇచట షష్ఠాహస్సునందు శుక్రాగ్రత్వము విధించఁబడినది.

8. అర్థము: యత్=ఏ శుక్రాగ్రత్వము, ఛన్దాంసి=గాయత్ర్యాది ఛందోరూపములైన మూఁడు అహస్సులను, ఆప్నోతి=వ్యాపించు చున్నదో, ఏతత్ వై=ఈ శుక్రాగ్రత్వమే, ద్వితీయం యజ్ఞమ్=రెండవదియైన త్ర్యనీకారూప త్రిరాత్ర యజ్ఞమును, ఆపత్= పొందుచున్నది. శుక్రః=శుక్రగ్రహము, శ్వః=ఉత్తర దినమునందు, గృహ్యతే యత్= గ్రహించఁబడుటవలన, యత్రైవ=ఏ శుక్రాగ్రత్వమునందే, యజ్ఞమ్=త్రిరాత్ర యజ్ఞ సమాప్తిని, అదృశన్=చూచిరో, తతః ఏవ=ఆ శుక్రాగ్రత్వమునుండియే, ఏనమ్=ఈ యజ్ఞమును, పునః=మఱల, ప్రయుజ్జే=ప్రయోగించినవాఁడగుచున్నాఁడు.

తాత్పర్యము: ద్వాదశాహక్రతువునందలి దశాహస్సులలో ద్వితీయ షష్ఠ సప్తమాహస్సులలో గాయత్ర్యాది ఛందోయుక్త మంత్రపఠనముతో శుక్రగ్రహము ప్రథమమున గ్రహించఁబడును. కావున ఈ శుక్రాగ్రత్వము త్రిరాత్రరూప ద్వితీయ యజ్ఞాహమును పొందుచున్నది. అనఁగా ద్వితీయ త్రిరాత్ర యజ్ఞము యొక్క సమాప్తి కల తృతీయాహస్సునందు శుక్రగ్రహము ప్రథ

మమున గ్రహించఁబడుచున్నది. కనుక శుక్రాగ్రత్వముతో ద్వితీయ త్రిరాత్ర యజ్ఞము సమాప్త మగుచున్నది. తృతీయ త్రిరాత్ర యజ్ఞపారంభమున (సప్తమాహస్సున)కూడ శుక్రాగ్రత్వము కలదు. ఇచట శుక్రాగ్రత్వము ప్రశంసించఁబడినది.

9. అర్థము: తృతీయః త్రిరాత్రః=తృతీయ త్రిరాత్ర యజ్ఞము, త్రిష్టుబ్ముఖః=త్రిష్టుప్ ఛందస్క మంత్రోపక్రమము కలదిగా, భవతి=కావలెను. శుక్రః=శుక్రగ్రహము, త్రైష్టుభః=త్రిష్టుప్ఛందస్సంబంధి. సప్తమే అహన్=సప్తమాహస్సునందు, శుక్రః గృహ్యతే యత్=శుక్రగ్రహము ప్రథమమున గ్రహించఁ(బడవలెను)బడినచో, ఏనమ్=ఈ శుక్రగ్రహమును, స్వే ఏవ ఆయతనే=స్వకీయ సప్తమాహ స్వరూప స్థానమునందే, గృహ్ణాతి=గ్రహించినవాఁ డగును. అథో=మఱియు, స్వమ్ ఛన్దః ఏవ అను=స్వకీయమైన త్రిష్టుప్ ఛందస్సు ననుసరించియే, పర్యావర్తన్తే=పునరావృత్తము చేసినవా రగుచున్నారు.

తాత్పర్యము: తృతీయ త్రిరాత్ర యజ్ఞపారంభమున శుక్రగ్రహమును త్రిష్టుప్ ఛందస్కమైన మంత్రమును పఠించుచు ప్రథమమున గ్రహించవలెను. కావున శుక్రగ్రహము త్రైష్టుభ మగుచున్నది. తృతీయ త్రిరాత్రయజ్ఞ ప్రారంభదినమనఁగా సప్తమాహస్సు అగును. ఆ సప్తమాహస్సునందు ప్రథమమున శుక్రగ్రహమును గ్రహించినచో ఆ శుక్రగ్రహమును తదీయ సప్తమాహ స్వరూప స్థానమునందే గ్రహించిన ట్లగును. మఱియు తదీయ త్రిష్టుప్ ఛందస్సుతోనే తృతీయ త్రిరాత్ర యజ్ఞమును పునరావృత్తము చేసినవా రగుదురు. ఇచట సప్తమాహస్సునందు శుక్రాగ్రత్వమే విధించఁబడినది.

10. అర్థము: ఆగ్రయణః=ఆగ్రయణగ్రహము, వాక్ వై=వాగ్రూపమే. అష్టమమ్ అహః=అష్టమాహస్సు, వాక్=వాగ్రూపము. తస్మాత్=ఆ కారణమువలన, అష్టమే అహన్=అష్టమాహస్సునందు, ఆగ్రయణః=ఆగ్రయణగ్రహము, గృహ్యతే=[ప్రథమమున] గ్రహించఁబడవలెను. [ఏవం సతి=ఇట్లు కాఁగా], ఏనమ్=ఈ ఆగ్రయణగ్రహమును, స్వే ఏవ ఆయతనే=స్వకీయ అష్టమాహ స్వరూప స్థానమునందే, గృహ్ణాతి=గ్రహించినవాఁడగును.

తాత్పర్యము: షష్ఠకాండమునందలి ఆగ్రయణగ్రహ బ్రాహ్మణమునందు "వాగ్వై దేవేభ్యోఽపాక్రామత్" అని ఉపక్రమించి, "సాఽఽగ్రయణం ప్రత్యాగచ్ఛత్" అని చెప్పఁబడుటచే ఆగ్రయణ గ్రహము వాగ్రూపమని స్పష్ట మగుచున్నది. అష్టమాహస్సునకు వాగ్రూపత్వము అర్థవాదాంతరమునందు ప్రసిద్ధము. ఆగ్రయణగ్రహమునకు అష్టమాహస్సునకు వాగ్రూపత్వ సామ్యమువలన ఆగ్రయణగ్రహమును అష్టమాహస్సునందు ప్రథమమున గ్రహించవలెను. ఇట్లు గ్రహించుట వలన ఆగ్రయణగ్రహమును స్వకీయమైన అష్టమాహ స్వరూప స్థానమునందే గ్రహించిన ట్లగును. ఇచట అష్టమాహస్సునందు గ్రహగ్రహణమున ఆగ్రయణాగ్రత్వము విధించఁబడినది.

11. అర్థము: ఐన్ద్రవాయవః=ఐంద్రవాయవగ్రహము, ప్రాణః వై=ప్రాణ స్వరూపమే. నవమమ్ అహః=నవమాహస్సు, ప్రాణః=ప్రాణ స్వరూపము. తస్మాత్=ఆ కారణమువలన, నవమే అహన్=నవమాహస్సునందు, ఐన్ద్రవాయవః=ఐంద్రవాయవ గ్రహము, గృహ్యతే=గ్రహించఁబడవలెను. (తథా సతి=అట్లు కాఁగా,) ఏనమ్=ఈ ఐంద్రవాయవగ్రహమును, స్వే ఏవ ఆయతనే=స్వకీయమైన నవమాహస్స్వరూప స్థానమునందే, గృహ్ణాతి=గ్రహించినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: ప్రకృతియందు గృహబ్రాహ్మణమున "వాగ్వా ఏషా యదైన్ద్రవాయవః" అని చెప్పఁబడుటవలనను, వాగింద్రియము ప్రాణావాంతరభేద మగుటవలనను ఐంద్రవాయవ గ్రహము ప్రాణస్వరూపముగా వర్ణించఁబడినది. నవమాహస్సు ప్రాణస్వరూపముగా శాఖాంతరమున స్తుతించఁబడినది. ఐంద్రవాయవగ్రహ నవమాహస్సులకు ప్రాణత్వ సామ్యమువలన ఐంద్రవాయవగ్రహమును నవమాహస్సునందు ప్రథమమున గ్రహించవలెను. ఇట్లు గ్రహించిన యధ్వర్యుఁడు ఈ ఐంద్రవాయవ గ్రహమును స్వకీయ నవమాహ స్వరూప స్థానమునందే గ్రహించినవాఁ డగును. ఇచట నవమాహస్సునందు ఐంద్రవాయవాగ్రత్వము విధించఁబడినది.

12. అర్థము: యత్=ఏ ఐంద్రవాయవాగ్రత్వము, ఛన్దాంసి=గాయత్ర్యాది ఛందో రూపములైన మూఁడు అహస్సులను, ఆప్నోతి=వ్యాపించుచున్నదో, ఏతత్ వై=ఈ ఐంద్రవాయవాగ్రత్వమే, తృతీయం యజ్ఞమ్=మూఁడవదియైన త్ర్యనీకారూప త్రిరాత్ర యజ్ఞమును, ఆపత్=పొందుచున్నది. ఐన్ద్రవాయవః=ఐంద్రవాయవ గ్రహము, శ్వః=ఉత్తర దినమునందు, గృహ్యతే యత్=గ్రహించఁబడుటవలన, యత్రైవ=ఏ ఐంద్రవాయవాగ్రత్వమునందే, యజ్ఞమ్=త్రిరాత్ర

యజ్ఞ సమాప్తిని, అదృశన్=చూచిరో, తతః ఏవ=ఆ ఐంద్రవాయవాగ్రత్వమునుండియే, ఏనమ్=ఈ యజ్ఞమును, పునః=మఱల, ప్రయుజ్జే=ప్రయోగించినవాఁడగుచున్నాఁడు. అథో=మఱియు, స్వమేవ ఛన్దః అను=స్వకీయమైన గాయత్రీ ఛందస్సు ననుసరించియే, పర్యావర్తన్తే=పునరావృత్తము చేసినవా రగుచున్నారు.

తాత్పర్యము: ఒక్కొక్క త్రిరాత్ర యజ్ఞము మూఁడేసి దినములలో సంపూర్ణ మగును కనుక, మూఁడవ త్రిరాత్ర యజ్ఞము ద్వాదశాహ క్రతువునందలి దశాహస్సులలో తొమ్మిదవ దినమున పూర్తిచేయఁబడును. ఆ దినమున గాయత్రీ ఛందస్సుతో కూడిన ఋక్కులను పఠించుచు ఐంద్రవాయవ గ్రహమును ప్రథమమున గ్రహించవలెను. తదుత్తర దినమునఁ గూడ ఐంద్రవాయవ గ్రహమును ప్రథమమున గ్రహించవలెను. ఆ నాఁడే మఱల త్రిరాత్ర యజ్ఞము ప్రారంభ మగును. మఱియు ఆ నాఁడు గాయత్రీ ఛందస్సుతోనే యజ్ఞము పునరావృత్త మగును. ఇచట ఐంద్రవాయవాగ్రత్వము ప్రశంసించఁబడినది.

13. అర్థము: యే=ఏ యజమానులు, ఐన్ద్రవాయవాత్=ఐంద్రవాయవాగ్రత్వముకంటె, అన్యేన=ఇతరమైన శుక్రాగ్రత్వాదికముచే, ప్రతిపద్యన్తే=దశరాత్రమును, ప్రారంభించుదురో, ఏతే=వీరు, పథః=సరియైన మార్గముకంటె, అధిపథేన వై=అధికమైన అపమార్గముచేతనే, యన్తి=పోవువా రగుదురు. దశమమ్ అహః యత్=దశమాహస్సు ఏది కలదో, ఏషః=ఇది, యజ్ఞస్య=ఐంద్రవాయవాగ్రత్వముగా ఉపక్రాంతమైన దశరాత్రాఖ్య యజ్ఞమునకు, అన్తః ఖలు వై=సమాప్తి భూమియే. దశమే అహన్=దశమాహస్సునందు, ఐన్ద్రవాయవః=ఐంద్రవాయవ గ్రహము, గృహ్యతే యత్=ప్రథమమున గ్రహించఁబడినచో, యజ్ఞస్య=యజ్ఞముయొక్క, అన్తమ్=సమాప్తిని, గత్వా=పొంది, అపథాత్=అపమార్గమునుండి, పన్థామ్ అపి=సన్మార్గమునే, యన్తి=పొందుదురు. యథా=ఏవిధముగ, వణిజః=వ్యాపారస్థులు, వహీయసా=ప్రౌఢ భారమును వహించుచున్న బలీవర్ద సమూహముతో, యుక్తాః=కూడినవారై, ప్రతిసారమ్=ప్రసిద్ధమైన రాజమార్గమును, వహన్తి=పొందుచున్నారో, తత్=అది, తాదృగేవ=అటువంటిదే.

తాత్పర్యము: ద్వాదశాహక్రతువుయొక్క ప్రాయణీయోదయనీయముల మధ్యమునఁ గల దశరాత్రమును, ఏ యజమానులు ఐంద్రవాయవాగ్రత్వముకంటె ఇతరమైన శుక్రాగ్రత్వాదికముచే ప్రారంభించుధురో, ఆ యజమానులు సన్మార్గమునుండి భ్రష్టులై ఇతరమైన దుష్టమార్గముచే పోవువా రగుదురు. దశమాహస్సునందు ఐంద్రవాయవ గ్రహమును ప్రథమమున గ్రహించవలెను. ఇట్లు చేసిన యజమానులు యజ్ఞముయొక్క పరిసమాప్తి పర్యంతము అపమార్గమును పరిత్యజించి సన్మార్గమునే పొందినవా రగుదురు. లోకమునందు ఎక్కువ బరువును మోయుచున్న బలీవర్దముల సమూహముతో కూడినవారై, వ్యాపారులు ఇరుప్రక్కలఁ గల క్షుద్రమార్గములను పరిత్యజించి ప్రసిద్ధమైన రాజమార్గమునందే యా బలీవర్దములు పంక్త్యాకారముగా అగునట్లు చేసి ఏ విధముగ పోవుదురో, ఇదియు అటువంటిదియే. బలీవర్దములు=ఎద్దులు. ఇచట దశమాహస్సునందు ఐంద్రవాయవాగ్రత్వము విధించఁబడినది.

14. అర్థము: ఛన్దాంసి దేవాః=గాయత్ర్యాది ఛందోఽభిమాని దేవతలు, అన్యోఽన్యస్య లోకమ్=స్వకీయములైన ఐంద్రవాయవాగ్రత్వాదుల స్థానమును, అభ్యధ్యాయన్=అంతటను విచారించిరి. తాని=ఆ సమస్తములైన ఐంద్రవాయవత్వాదులను, ఏతేనైవ=ఈ పూర్వోక్త ప్రకారముచేతనే, వ్యవాహయన్=స్థానవిపర్యాసమును పొందించిరి.

తాత్పర్యము: లోకమునందు కాశ్యపగోత్రోత్పన్నులైన పురుషులు భారద్వాజగోత్రోత్పన్నయైన కన్యను అంతటను ఏ విధముగ విచారించుచుందురో, అనఁగా ఒక గోత్రమునందలి పురుషులు మఱియొక గోత్రమునకు చెందిన కన్యను గూర్చి ఏవిధముగ విచారింతురో, ఆ విధముగనే ఇచటఁ గూడ ఛందోభిమాన దేవతలు స్వకీయములైన ఐంద్రవాయవాగ్రత్వాదులయొక్క అన్యోన్యస్థానమును అంతటను విచారించుచున్నవారై ఆ సమస్తములైన ఐంద్రవాయవత్వాదులను ఈ పూర్వోక్త విధముగ వివాహమును చేయించుచున్నారు. స్థానవిపర్యాసమును కలిగించుచున్నారని భావము. ఇంతవఱకు చెప్పఁబడిన ఐంద్రవాయవత్వాది రూప వ్యూఢప్రకారము లోకప్రసిద్ధ వివాహ సామ్యముచే ప్రశంసించఁబడినది.

15\. అర్థము: చతుర్థమ్ అహః యత్=చతుర్థాహస్సు ఏది కలదో, ఏతత్=ఇది, ఐన్ద్రవాయవస్య=ఐంద్రవాయవ గ్రహమునకు, ఆయతనం వై=స్థానమే. తస్మిన్=ఆ చతుర్థాహస్సునందు, ఆగ్రయణః=ఆగ్రయణ గ్రహము, గృహ్యతే=గ్రహించఁబడుచున్నది. తస్మాత్=ఆ కారణమువలన, ఆగ్రయణస్య=ఆగ్రయణ గ్రహమునకు, ఆయతనే=స్థానమైన, నవమే అహన్=నవమాహస్సునందు, ఐన్ద్రవాయవః=ఐంద్రవాయవ గ్రహము, గృహ్యతే=గ్రహించఁబడుచున్నది.

తాత్పర్యము: ద్వాదశాహ క్రతువు సమూఢము వ్యూఢము అని రెండు విధములుగా ఉన్నదని ఈ యనువాకారంభమున చెప్పఁబడినది. సమూఢము వ్యూఢమునకు ప్రకృతి. సమూఢమునందు ప్రాయణీయోదయనీయ దశమాహస్సులను పరిత్యజించఁగా మిగిలిన నవాహస్సులలో త్ర్యనీకమైన త్రిరాత్ర యజ్ఞము త్రిరావృత్త మగును. ద్వితీయ త్ర్యనీక రూపమైన త్రిరాత్ర యజ్ఞము నవరాత్రముయొక్క చతుర్థాహస్సునందు ఉపక్రాంత (ప్రారంభ)మగును. ఆ చతుర్థాహస్సు సమూఢమునందు ఐంద్రవాయవమునకు స్థానము. పూర్వోక్త వ్యూఢప్రకారముగ ఆ చతుర్థాహస్సునందు రెండవ ఆగ్రయణగ్రహము గ్రహించఁబడినది. సమూఢమునందు నవమాహస్సు ఆగ్రయణగ్రహమునకు స్థానము. వ్యూఢ ప్రకారముగ ఆ నవమాహస్సునందు రెండవ ఐంద్రవాయవగ్రహము గ్రహించఁబడినది. ఐద్రవాయవాగ్రయణములకు పరస్పరము వివాహము ఈ విధముగ వర్ణించఁబడినది. ఇచట ఐంద్రవాయవాగ్రయణములకు అన్యోన్యస్థానవిపర్యాసము చూపఁబడినది. ఈ స్థానవిపర్యాసమే వివాహముగ వర్ణించఁబడినది.

16\. అర్థము: పఞ్చమమ్ అహః యత్=సమూఢగత నవరాత్రమునందు పంచమాహస్సు ఏది కలదో, ఏతత్=ఈ పంచమాహస్సు, శుక్రస్య=శుక్రగ్రహమునకు, ఆయతనం వై=స్థానమే. తస్మిన్ అహన్=ఆ పంచమాహస్సునందు, ఐన్ద్రవాయవః గృహ్యతే=వ్యూఢప్రకారముగ ఐంద్రవాయవగ్రహము గ్రహించఁబడుచున్నది. తస్మాత్=సప్తమాహస్సు తృతీయ త్ర్యనీక రూప త్రిరాత్ర యజ్ఞమునకు ప్రథమ దిన మగుటవలన, ఐన్ద్రవాయవస్య=ఐంద్రవా యవగ్రహమునకు, ఆయతనే=స్థానమైన, సప్తమే అహన్=సప్తమాహస్సునందు, శుక్రః గృహ్యతే=ద్వితీయ పర్యాయము ఆవృత్తమైన శుక్రగ్రహము గ్రహించఁబడుచున్నది.

తాత్పర్యము: సమూఢప్రకారముగ పంచమాహస్సు శుక్రగ్రహమునకు స్థానము. వ్యూఢప్రకారముగ ఆ పంచమాహస్సు ఐంద్రవాయవగ్రహమునకు స్థానము. సప్తమాహస్సునందు మూడవ పర్యాయము త్ర్యనీక రూపమైన త్రిరాత్ర యజ్ఞము ప్రారంభ మగును. ఆ సప్తమాహస్సు సమూఢ ప్రకారముగ ఐంద్రవాయవ గ్రహమునకు స్థానము. ఆ సప్తమాహస్సు వ్యూఢ ప్రకారముగ శుక్రగ్రహమునకు స్థానము. ఇది శుక్రైంద్రవాయవ గ్రహములకు పరస్పర వివాహము. ఇచట శుక్రైంద్రవాయవములకు పరస్పరము వివాహము ప్రదర్శించఁబడినది.

17\. అర్థము: షష్ఠమ్ అహః యత్=నవరాత్రగత షష్ఠాహస్సు ఏది కలదో, ఏతత్=ఇది, ఆగ్రయణస్య ఆ యతనం వై=సమూఢ ప్రకారముగ ఆగ్రయణ గ్రహమునకు స్థానమే. తస్మిన్=ఆ షష్ఠాహస్సునందు, శుక్రః గృహ్యతే=వ్యూఢప్రకారముగ శుక్రగ్రహము గ్రహించఁబడుచున్నది. తస్మాత్=ఆ కారణమువలన, (ఆ సమూఢపద్ధతివలన), శుక్రస్య ఆయతనే=శుక్ర గ్రహమునకు స్థానమైన, అష్టమే అహన్=అష్టమాహస్సునందు, ఆగ్రయణః గృహ్యతే=వ్యూఢప్రకారముగ ఆగ్రయణ గ్రహము గ్రహించఁబడుచున్నది.

తాత్పర్యము: నవరాత్రగత షష్ఠాహస్సు సమూఢ ప్రకారముగ త్ర్యనీక రూపమైన త్రిరాత్ర యజ్ఞమునకు అన్తిమ మగుటవలన ఆగ్రయణమునకు స్థానము. ఆ షష్ఠాహస్సునందు వ్యూఢప్రకారముగ ప్రథమ పర్యాయము శుక్రగ్రహము ప్రథమమున గ్రహించఁబడును. సమూఢ ప్రకారముగ శుక్రగ్రహమునకు స్థానమైన అష్టమాహస్సునందు వ్యూఢప్రకారముగ ఆగ్రయణ గ్రహము గ్రహించఁబడును. ఇది శుక్రాగ్రయణ గ్రహముల పరస్పర వివాహము. ఇచట శుక్రాగ్రయణ గ్రహములకు పరస్పరము వివాహము ప్రదర్శించఁబడినది.

18\. అర్థము: యః=ఏ పురుషుఁడు, ఏవమ్=ఈ పూర్వోక్తవిధముగ, వేద=ఐంద్రవాయవాగ్రత్యాదుల వివాహమును తెలిసికొనుచున్నాఁడో, సః=అతఁడు, తత్=ఆ తెలిసికొనుటచేత, ఛన్దాంస్యేవ=ఛందో దేవతలనే, వివాహయతి=వివాహితులను

చేసినవాఁ డగుచున్నాఁడు. [స్వయమ్=స్వయముగ], ప్రవస్యసః=అత్యంత ధనవంతుని కులమునుండి, వివాహమ్=వివాహమును, ఆప్నోతి=పొందుచున్నాఁడు. అథో=మఱియు, యజ్ఞే=యజ్ఞానుష్ఠాన కాలమునందు, దేవతాభ్యః ఏవ=దేవతలకొఱకే, సంవిదమ్=అభిజ్ఞానమును, దధాతి=ధారణ చేసినవాఁ డగును. తస్మాత్=ఆ కారణము వలన, ఇదమ్=ఈ కన్యకా రూపమైన అపత్యము (సంతానము)ను, అన్యః=ఇతరుఁడైన తండ్రి, అన్యస్మై=ఇతరుఁడైన జామాతకొఱకు, దదాతి=ఇచ్చుచున్నాడు.

తాత్పర్యము: పూర్వోక్త ప్రకారముగ ఐంద్రవాయవాగ్రత్వాదుల వివాహమును తెలిసికొనిన యతఁడు ఆ వేదనము(తెలిసికొనుట)చే ఛందోదేవతలకే వివాహమును చేసినవాఁ డగును. తాను స్వయముగ అధికధనవంతుని కులమునుండి వివాహమును పొందును. మఱియు నతఁడు యజ్ఞానుష్ఠాన కాలమునందు దేవతావిషయమైన అభిజ్ఞానమును కలిగియుండును. ఈ విధముగ ఛందోదేవతల వివాహము ప్రవృత్తమైనది కావున, లోకమునందు కూడ తండ్రి తన కుమార్తెను (కన్యకను) ఇతరుఁడైన జామాతకు ఇచ్చుచున్నాఁడు. ఇచట వేదనము ప్రశంసించఁబడినది.

అష్టమానువాకము సమాప్తము.

అథ సప్తమకాణ్డే ద్వితీయ ప్రపాఠకే నవమోఽనువాకః

మూలము: [1]ప్రజాపతి రకామయత ప్ర జాయేయేతి స ఏతం ద్వాదశరాత్ర మపశ్య త్తమాఽహర త్తేనాయజత
తతో వై స ప్రాజాయత యః కామయేత ప్ర జాయేయేతి స ద్వాదశరాత్రేణ యజేత ప్రైవ జాయతే
[2]బ్రహ్మవాదినో వదన్త్యగ్నిష్టోమప్రాయణా యజ్ఞా అథ కస్మాదతిరాత్రః పూర్వః ప్ర యుజ్యత ఇతి చక్షుషీ
వా ఏతే యజ్ఞస్య యదతిరాత్రౌ కనీనికే అగ్నిష్టోమౌ యత్ (౧)అగ్నిష్టోమం పూర్వం ప్రయుఞ్జీర న్బహిర్ధా
కనీనికే దధ్యు స్తస్మాదతిరాత్రః పూర్వః ప్ర యుజ్యతే చక్షుషీ ఏవ యజ్ఞే ధిత్వా మధ్యతః కనీనికే
ప్రతి దధతి [3]యో వై గాయత్రీం జ్యోతిఃపక్షాం వేద జ్యోతిషా భాసా సువర్గం లోకమేతి యావగ్నిష్టోమౌ
తౌ పక్షౌ యేఽన్తరేఽష్టావుక్థ్యాః స ఆత్మైషా వై గాయత్రీ జ్యోతిఃపక్షా య ఏవం వేద జ్యోతిషా భాసా
సువర్గం లోకమ్ (౨) ఏతి [4]ప్రజాపతిర్వా ఏష ద్వాదశధా విహితో యద్ద్వాదశరాత్రో యావతిరాత్రౌ
తౌ పక్షౌ యేఽన్తరేఽష్టావుక్థ్యాః స ఆత్మా ప్రజాపతిర్వావైష సన్త్సద్ధ వై సత్రేణ స్పృణోతి [5]ప్రాణా వై
సత్ప్రాణానేవ స్పృణోతి సర్వాసాం వా ఏతే ప్రజానాం ప్రాణై రాసతే యే సత్రమాసతే తస్మాత్పృచ్ఛన్తి
కిమేతే సత్రిణ ఇతి [6]ప్రియః ప్రజానా ముత్థితో భవతి య ఏవం వేద (3)॥

[అగ్నిష్టోమౌ యత్సువర్గం లోకం ప్రియః ప్రజానాం పఞ్చ చ]

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం సప్తమాష్టకే ద్వితీయ ప్రపాఠకే నవమోఽ నువాకః॥౯॥

వేదార్థదీపిక

అవతారిక: ద్వాదశాహస్సుయొక్క సమూఢ వ్యూఢ భేదములలో వ్యూఢప్రకారము అష్టమానువాకమునందు నిరూపించఁబడినది. ఈ నవమానువాకమునందు ద్వాదశాహస్సుయొక్క అహర్విశేషములు చెప్పఁబడుచున్నవి.

1. అర్థము: ప్రజాయేత ఇతి=ప్రకృష్టముగ ప్రజోత్పత్తిని కలుగఁజేయుదునని, ప్రజాపతిః=ప్రజాపతి, అకామయత=కోరెను. సః=ఆ ప్రజాపతి, ఏతం ద్వాదశరాత్రమ్= ఈ ద్వాదశరాత్రక్రతువును, అపశ్యత్=ప్రజోత్పాదన సాధనముగా, చూచెను (తెలిసికొనెను.) తమ్=ఆ ద్వాదశరాత్ర క్రతు సామగ్రిని, ఆహరత్=సంపాదించెను. తేన అయజత=ఆ సామగ్రిచే ద్వాదశాహ క్రతువు నాచరించెను. తతః వై=ఆ ద్వాదశాహ క్రత్వనుష్ఠానమువలననే, సః=ఆ ప్రజాపతి, ప్రాజాయత=అధికముగ ప్రజోత్పత్తిని చేసెను. ప్రజాయేత ఇతి=అధికముగ సంతానోత్పత్తిని చేయవలెనని, యః=ఏ పురుషుఁడు, కామయేత=కోరునో, సః=అతఁడు, ద్వాదశరాత్రేణ యజేత=ద్వాదశాహ క్రతువును చేయవలెను. ప్రజాయతే ఏవ=(అతఁడు) నిశ్చయముగ అధిక సంతానోత్పత్తిని కలుగఁజేయును.

తాత్పర్యము: ప్రజాపతి యధికముగ ప్రజోత్పత్తిని కలుగఁజేయవలెనని సంకల్పించి తత్సాధనముగ ద్వాదశాహ క్రతువును తెలిసికొని తత్క్రతు సామగ్రిని సేకరించి ఆ ద్వాదశాహ క్రతువు ననుష్ఠించెను. తదనుష్ఠానమువలననే అతఁడు ప్రకృష్టముగ ప్రజలను పుట్టించెను. అధికముగ సంతానోత్పత్తిని కలుగఁజేయవలెనని సంకల్పించిన యతఁడు ద్వాదశాహ క్రతువు ననుష్ఠించవలెను. అప్పు డతఁడు నిశ్చయముగ అధికముగ సంతానోత్పత్తిని కలుగఁజేయును. ఇచట ద్వాదశాహక్రతువు విధించఁబడినది.

2. అర్థము: యజ్ఞాః=సోమయాగములు, అగ్నిష్టోమ ప్రాయణాః= ప్రథమమున అగ్నిష్టోమము కలవి. అథ=అట్టితఱి, కస్మాత్=ఏ కారణమువలన, అతిరాత్రః= ద్వాదశాహస్సుయొక్క ప్రథమాహస్సునందు అతిరాత్ర క్రతువు, పూర్వః ప్రయుజ్యతే=ప్రథమ మైనదిగా ప్రయోగించఁబడుచున్నది?, ఇతి=అని, బ్రహ్మవాదినః=మంత్రజ్ఞులు, వదన్తి=చెప్పు(ప్రశ్నించు)చున్నారు. అతిరాత్రౌ యత్=అతిరాత్రయాగములు ఏవి కలవో, ఏతే= ఇవి, యజ్ఞస్య=యజ్ఞమునకు, చక్షుషీ వై=చక్షుస్స్థానీయములే. అగ్నిష్టోమౌ=అగ్నిష్టోమ యాగములు, కనీనికే=కనీనిక స్థానీయములు. అగ్నిష్టోమమ్=అగ్నిష్టోమమును, పూర్వం ప్రయుఞ్జీరన్ యత్=ప్రథమమున ప్రయోగించినచో, బహిర్ధా=చక్షువులకు బహిఃప్రదేశమున, కనీనికే=కనీనికలను [కంటి నల్లగుడ్డులోని మిక్కిలి నల్లని భాగములను], దధ్యుః=స్థాపించినవారగుదురు. తస్మాత్=ఆ కారణమువలన, అతిరాత్రః=అతిరాత్ర యాగము, పూర్వః ప్రయుజ్యతే= ద్వాదశరాత్రమునందు ప్రథమ మైనదిగా, ప్రయోగించఁబడుచున్నది. (ఏవం కృతవాన్=ఈ విధముగఁ జేసిన యజమానః=యజమానుఁడు), యజ్ఞే=(పురుష రూప ద్వాదశాహ) యజ్ఞమునందు, చక్షుషీ ఏవ=చక్షువులనే (గోళకద్వయమునే), ధిత్వా=స్థాపించి, మధ్యతః=ఆ గోళకద్వయముయొక్క మధ్యమందు, కనీనికే=కనీనికలను, ప్రతి దధతి=స్థాపించినవా రగుచున్నారు. కనీనిక=కంటి నల్లగుడ్డుయొక్క మధ్యమునఁగల అతికృష్ణమైన భాగము. ఇదియే దర్శన శక్తి కల స్థానము.

తాత్పర్యము: సాధారణముగ సోమయాగములందు ప్రథమ దివసమున అగ్నిష్టోమము అనుష్ఠించఁబడుచుండును. కనుక యజ్ఞములు అగ్నిష్టోమ ప్రాయణములుగా నున్నవి. కావుననే 'తస్మా జ్జ్యేష్ఠ యజ్ఞః' అని ఈ కాండముయొక్క ప్రథమానువాకమునందు చెప్పఁబడినది. కాని ద్వాదశాహరాత్ర క్రతువునందు ప్రథమ దివసమున అతిరాత్ర యజ్ఞము ఎందుకు చేయఁబడుచున్నది? అని బ్రహ్మవాదులు ప్రశ్నించుచున్నారు. ఇందుకు సమాధానము:- ద్వాదశాహరాత్ర క్రతు వనెడి పురుషునకు అతిరాత్ర యాగములు చక్షుర్గోళములవంటివి. అగ్నిష్టోమములు కనీనికలవంటివి. యజమానులు ద్వాదశాహరాత్రముయొక్క ప్రథమాహస్సునందు అగ్నిష్టోమము ననుష్ఠించినచో, కనీనికలవంటి అగ్నిష్టోమములకు స్థానమైన నేత్రగోళము వంటి అతిరాత్రము లేనిచోట కనీనికలను (అగ్నిష్టోమములను) స్థాపించినవా రగుదురు. కనుక యజమానులు ద్వాదశాహరాత్రముయొక్క ప్రథమాహస్సునందు అతిరాత్రము ననుష్ఠించవలెను. ఇట్లు చేసిన

యజమానులు ద్వాదశరాత్ర యజ్ఞ పురుషునకు ప్రథమమున అతిరాత్రము లనెడి నేత్రగోళముల నుంచి ఆ గోళముల మధ్యమున అగ్నిష్టోమము లనెడి కనీనికలను స్థాపించినవా రగుదురు. ఇచట ప్రశ్నోత్తర ముఖమున ద్వాదశరాత్రముయొక్క ప్రథమాహస్సు విధించఁబడినది. అతిరాత్ర శబ్దము పుంలింగమైనను విధేయమైన చక్షుశ్శబ్దము నపుంసకలింగము కావున, విధేయ ప్రాధాన్యముచే తద్విశేషణముగా ఏతచ్ఛబ్దము 'ఏతే' అని నపుంసకలింగముగా ప్రయుక్తమైనది.

3. అర్థము: యః వై=ఏ యజమానుఁడైతే, గాయత్రీమ్=గాయత్రిని, జ్యోతిః పక్షామ్=జ్యోతీరూపములైన పక్షములు (ఱెక్కలు) కలదానినిగా, వేద=తెలిసికొనునో, (సః=ఆ యజమానుఁడు), జ్యోతిషా భాసా=భాసకమైన పక్షరూప జ్యోతిస్సుచేత, సువర్గం లోకమ్= స్వర్గలోకమును, ఏతి=పొందుచున్నాఁడు. అగ్నిష్టోమౌ యౌ=ద్వాదశరాత్ర క్రతువుయొక్క ద్వితీయై కాదశాహస్సులందు అనుష్ఠేయములైన ఏ యగ్నిష్టోమములు కలవో, తౌ=ఆ యగ్నిష్టోమములు, పక్షౌ=పక్షిరూప గాయత్రియొక్క తెక్కలు. అన్తరే=ద్వాదశరాత్రముయొక్క మధ్యమందు, యే అష్టౌ ఉక్థ్యాః (సన్తి)=ఏ ఉక్థ్యయాగ ములు కలవో, సః=ఆ ఉక్థ్యసంఘము, ఆత్మా=పక్షిరూప గాయత్రియొక్క శరీరము. ఏషా వై=ఇదియే, జ్యోతిఃపక్షా గాయత్రీ=జ్యోతీరూప పక్షములు కల పక్షిరూప గాయత్రి. యః=ఏ యజమానుఁడు, ఏవమ్=ఈ విధముగ, వేద= తెలిసికొనుచున్నాఁడో, (సః=అతఁడు), జ్యోతిషా భాసా, సువర్గం లోకమ్, ఏతి.

తాత్పర్యము: ఎనిమిదేసి అక్షరముల పాదములు కల గాయత్రిని, అష్టసంఖ్యోపేతము, ఉక్థ్యరూపమునైన ద్వాదశరాత్రమునందలి అహరష్టకమును పక్షిరూపముగా కల్పించి తద్రూపయైన గాయత్రి యిచట చెప్పఁబడుచున్నది. గాయత్రిని జ్యోతీరూప పక్షములు కలదానినిగా తెలిసికొనిన యజమానుఁడు భాసకమైన పక్షరూప జ్యోతిస్సుచే స్వర్గమును పొందును. అనఁగా పక్షరూప జ్యోతిస్సునే స్వర్గమార్గప్రకాశకముగాఁ జేసికొని స్వర్గమును పొందునని భావము. ఆ పక్షములు (తెక్కలు) ఏవి? పక్షిరూప గాయత్రియొక్క స్వరూపము ఎట్టిది? అనఁగా:- ద్వాదశరాత్ర క్రతువుయొక్క ప్రాయణీయోదయనీయ రూపములైన ప్రథమోత్తమాహస్సులను విడిచి మధ్యవర్తియైన దశరాత్రముయొక్క ఆద్యంత దినములందు అనుష్ఠేయ ములైన అగ్నిష్టోమ యాగములు పక్షిరూప గాయత్రికి పక్ష(తెక్కల)స్థానీయములు. ఇఁక ద్వాదశరాత్రమునందు మిగిలిన ఎనిమిది దినములందు అనుష్ఠించఁబడునట్టి ఉక్థ్యయాగముల సంఘము పక్షిరూప గాయత్రికి శరీరము. ఆ పక్షములు జ్యోతిస్స్వరూపములు. ఈ విధముగ తెలిసికొని ద్వాదశరాత్ర క్రతువు ననుష్ఠించిన యజమానుఁడు గాయత్రియొక్క పక్షరూప జ్యోతిస్సునే స్వర్గమార్గ ప్రకాశముగాఁ జేసికొని స్వర్గమునకుఁ బోవును. "య ఏవం వేద జ్యోతిషా భాసా సువర్గం లోకమేతి" అనుపునరుక్తి ముగింపునకు సూచకము.

4. అర్థము: ద్వాదశరాత్రః యత్=ద్వాదశరాత్ర క్రతువు ఏది కలదో, ఏషః=ఇది, ద్వాదశధా విహితః=పంద్రెండు విధములుగా ఆవిర్భూతుఁడైన, ప్రజాపతిః వై=ప్రజాపతియే. యౌ అతిరాత్రౌ=ద్వాదశరాత్రముయొక్క ఆద్యంత దినములందు అనుష్ఠేయములైన ప్రాయణీయోదయనీయాఖ్యములైన అతిరాత్ర యాగములు ఏవి కలవో, తౌ=అవి, పక్షౌ=పక్షి రూప ప్రజాపతికి పక్షములు (తెక్కలు). అన్తరే=ద్వాదశరాత్రముయొక్క మధ్యమమైన అహరష్టకమునందు, యే ఉక్థ్యాః=అనుష్ఠేయములైన ఉక్థ్య యాగములు ఏవి కలవో, సః=ఆ ఉక్థ్యయాగ సంఘము, ఆత్మా=పక్షిరూప ప్రజాపతియొక్క శరీరము. ప్రజాపతిః వావ=ప్రజాపతియే, ఏషః సన్=ఇటువంటి ద్వాదశవిధ ద్వాదశరాత్రరూపుఁ డగుచు, సత్=సచ్ఛబ్దవాచ్యమును, సత్రేణ=స్వకీయ సత్రరూప ప్రయోగముచే, స్పృణోతి వై హ=నిశ్చయముగ సంతోషపఱచుచున్నాఁడు కదా! ప్రాణాః వై=ప్రాణములే, సత్=సచ్ఛబ్దవాచ్యములు. ప్రాణానేవ=ప్రజల ప్రాణములనే, స్పృణోతి=సంతోషపఱచుచున్నాఁడు.

తాత్పర్యము: సత్రరూపము, అహీనరూపము అను భేదములచే ద్వాదశరాత్ర క్రతువు రెండు విధములుగా నున్నది. సత్రరూప ద్వాదశరాత్ర క్రతువును విధించుటకు ముందు ఇచట తత్స్తుతి చేయఁబడుచున్నది. ద్వాదశరాత్ర క్రతువు ద్వాదశ విధములచే ఆవిర్భవించిన ప్రజాపతియే. ఆ ప్రజాపతికి ఇచట పక్షిరూపత్వము కల్పించఁబడుచున్నది. ఎట్లనఁగా?-

ద్వాదశరాత్రముయొక్క ఆద్యంత దినములందు అనుష్ఠేయములైన ప్రాయణీయోదయనీ యాఖ్యములైన అతిరాత్రములు పూర్వము పక్షములుగా నిరూపించఁబడిన అగ్నిష్టోమములకు సమీపవర్తు లగుటచే పక్షాగ్రస్థానీయము లగుటవలన పక్షిరూప ప్రజాపతికి పక్షములే (ఱెక్కలే). అగ్నిష్టోమ సహితములైన అతిరాత్రరూప పక్షముల మధ్యమందుఁగల ఎనిమిది ఉక్థ్యయాగముల సంఘము పక్షిరూప ప్రజాపతియొక్క శరీరము. ఇటువంటి ద్వాదశవిధ ద్వాదశరాత్రరూప ప్రజాపతియే 'సత్' అను శబ్దముచే వాచ్యమైన అర్థమును స్వకీయ సత్రరూప ప్రయోగముచే సంతోషపఱచుచున్నాఁడు. జన్మాంతరమందుఁ గూడ అనాయాసముగా నుండుటవలన ప్రాణములే సచ్ఛబ్ద వాచ్యములు కనుక, ప్రజలయొక్క ప్రాణములనే సంతోషపఱచుచున్నాఁడు.

5. అర్థము: యే=ఏ యజమానులు, సత్రమ్ ఆసతే=ద్వాదశాహరూప సత్రయాగము ననుష్ఠించుచున్నారో, ఏతే=వీరు, సర్వాసాం ప్రజానామ్=సర్వ ప్రజలయొక్క, ప్రాణైః వై=నిమిత్తభూత ప్రాణములచేతనే, ఆసతే=అనుష్ఠించుచున్నారు. తస్మాత్=అ కారణమువలన, ఏతే=వీరు, సత్రిణః కిమ్?=సత్రయాగకర్తలా?, ఇతి=అని, పృచ్ఛన్తి= సర్వజనులు ప్రశ్నించుచున్నారు.

తాత్పర్యము: ద్వాదశాహరూప సత్రయాగము ననుష్ఠించుచున్న యజమానులు నిమిత్తకారణములైన ప్రజలయొక్క ప్రాణములచేతనే సత్రయాగము ననుష్ఠించుచున్నవా రగుచున్నారు. సత్రయాగానుష్ఠానము ప్రజల ప్రాణముల ప్రీతికి హేతు వగుటవలననే సర్వ ప్రజలు సత్రయాగానుష్ఠాతలను చూచి వీరు సత్రయాగకర్తలా?, అని ఆదరముతో ఆశ్చర్యముగ ప్రశ్నించుచున్నారు. కావున ప్రశస్తమైన ఈ సత్రయాగము అనుష్ఠేయము. పూర్వమంత్రమున ప్రస్తుతించఁబడిన సత్రయాగము ఈ మంత్రముచే విధించఁబడినది. ఇచట 'ఆసి' ధాతువు సత్రయాగ విషయమున అనుష్ఠానమును ఉపలక్షింపఁజేయుచున్నది.

6. అర్థము: యః=ఏ యజమానుఁడు, ఏవమ్=ఈ విధముగ, వేద= తెలిసికొనునో, సః=అతఁడు, ప్రజానామ్=ప్రజలకు, ప్రియః=ఇష్టుఁడై, ఉత్థితః=ఉత్కృష్టుఁడుగా, భవతి=ఉండును.

తాత్పర్యము: ఈ పూర్వోక్త విధమును తెలిసికొనిన యతఁడు ప్రజలకు ఇష్టుఁడై జగత్తునందు ఉత్కృష్టుఁడుగా నుండును. ఇచట వేదనము ప్రశంసించఁబడినది.

నవమానువాకము సమాప్తము.

అథ సప్తమకాణ్డే ద్వితీయ ప్రపాఠకే దశమోఽనువాకః

మూలము: [1]వ వా ఏషోఽన్యతోవైశ్వానరః సువర్గాయ లోకాయ ప్రాభవదూర్ధ్వో హ వా ఏష ఆతత ఆసీత్తే దేవా ఏతం వైశ్వానరం పర్యౌహన్త్సువర్గస్య లోకస్య ప్రభూత్యా [2]ఋతవో వా ఏతేవ ప్రజాపతి మయాజయ న్త్వేష్వార్ధ్నోదధి తదృధ్నోతి హ వా ఋత్విక్షు య ఏవం విద్వాన్ద్వాదశాహేన యజతే [3]తేఽస్మిన్నైచ్ఛన్త స రసమహ వసన్తాయ ప్రాయచ్ఛత్ (౧) యవం గ్రీష్మాయౌషధీ ర్వర్షాభ్యో వ్రీహీఞ్ఛరదే మాషతిలా హేమన్తశిశిరాభ్యాం [4]తేనేన్ద్రం ప్రజాపతి రయాజయత్తతో వా ఇన్ద్ర ఇన్ద్రోఽభవ త్తస్మాదాహు రానుజావరస్య యజ్ఞ ఇతి స హ్యేతేనాగ్రేఽయజత [5]ఏష హ వై కుణపమత్తి యః సత్రే ప్రతిగృహ్ణాతి పురుషకుణప మశ్వకుణపం గౌర్వా అన్నం యేన పాత్రేణాన్నం బిభ్రతి యత్తన్న నిర్ణేనిజతి తతోఽధి (౨) మలం జాయత [6]ఏక ఏవ యజేతైకో హి ప్రజాపతి రార్ధ్నో [7]ద్ద్వాదశ రాత్రీ ర్దీక్షితః స్యాద్ద్వాదశ మాసాః సంవత్సరః సంవత్సరః ప్రజాపతిః ప్రజాపతిర్వావైష ఏష హ త్వై జాయతే యస్తపసోఽధి జాయతే [8]చతుర్ధా వా ఏతాస్తిస్రస్తిస్రో రాత్రయో యద్ద్వాదశోపసదో యాః ప్రథమా యజ్ఞం తాభిః సం భరతి యా ద్వితీయా యజ్ఞం తాభిరా రభతే (3)యా స్తృతీయాః పాత్రాణి తాభి ర్నిర్ణేనిక్తే యా శ్చతుర్థీరపి తాభి రాత్మాన మన్తరతః శున్ధతే [9]యో వా అస్య పశుమత్తి మాగ్ం సగ్ం సోఽత్తి యః పురోడాశం మస్తిష్కగ్ం స యః పరివాపం పురీషగ్ం స య ఆజ్యం మజ్జానగ్ం స యః సోమగ్ం స్వేదగ్ం సోఽపి హ వా అస్య శీర్‍ష్ణ్యా నిష్పదః ప్రతి గృహ్ణాతి యో ద్వాదశాహే ప్రతిగృహ్ణాతి తస్మాద్ద్వాదశాహేన న యాజ్యం

ప్రా॒ప్మనో॒ వ్యావృ॑త్త్యై (౪)॥

[అయచ్ఛ్రదధి రమతే ద్వాదశా॒హేన చ॒త్వారి॑ చ।]

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం సప్తమాష్టకే ద్వితీయ ప్రపాఠకే దశమోఽనువాకః॥౧౦॥

వేదార్థదీపిక

అవతారిక: నవమానువాకమునందు ద్వాదశాహ గతములైన ఏకాదశాహస్సులు విహితము లైనవి. ఈ దశమానువాకమునందు ద్వాదశాహగత ద్వాదశాహస్సు విధించఁబడుచున్నది.

1. అర్థము: ఏషః అన్యతోవైశ్వానరః=ఒక భాగమునందే వైశ్వానరశబ్ద వాచ్యమైన అతిరాత్రము కల ఈ ద్వాదశాహ క్రతువు, సువర్గాయ లోకాయ=స్వర్గలోకముకొఱకు, న ప్రాభవత్ వై=సమర్థమే కాలేదు. ఏషః=ఈ అన్యతోవైశ్వానరమైన ద్వాదశాహక్రతువు, ఊర్ధ్వః=ఊర్ధ్వాభిముఖముగా, ఆతతః ఆసీత్ హ వై=విస్తృతమే అయి ఉండెనఁట. తే దేవాః=ఆ దేవతలు, ఏతం వైశ్వానరమ్=వైశ్వానరశబ్ద వాచ్యమైన యీ అతిరాత్రమును, సువర్గస్య లోకస్య=స్వర్గలోకముయొక్క ప్రభూత్యై=ప్రభూతికొఱకు, పర్యూహన్=అంతటను అవసానస్థానమునందు నియామకముగ స్థాపించిరి.

తాత్పర్యము: వైశ్వానరాగ్నిచే దృష్టమగుటవలన అతిరాత్రయాగము వైశ్వానరశబ్ద వాచ్యమైనది. ద్వాదశాహక్రతువుయొక్క ఆదియందే అతిరాత్ర మనుష్ఠించఁబడినచో ఆ ద్వాదశాహము అన్యతోవైశ్వానర మనఁబడును. అనఁగా ద్వాదశాహక్రతువు ఊర్ధ్వాభిముఖముగ అతి విస్తృతమై యుండుటచే దానికి అవసాన నియామకము లేకుండుటవలన ప్రథమాహస్సునందే అతిరాత్ర మనుష్ఠించఁబడినచో ఆ ద్వాదశాహక్రతువు స్వర్గలోకమును సంపాదించుటకు సమర్థము కాదు. అందువలన దేవతలు అతివిస్తృతమై, అవసాన నియమము లేనటువంటి ఈ ద్వాదశాహక్రతువునకు నియామకముగ అవసానమునందు అతిరాత్రమును స్థాపించిరి. అనఁగా ద్వాదశాహక్రతువుయొక్క ద్వాదశాహస్సునందు అతిరాత్రయాగము చేయవలెనని నిర్ణయించిరి. అతిరాత్రముచే నియమిత మగుటవలన ద్వాదశాహము 'ఈ మాత్రము పరిమాణము కలది' అని తత్పరిమాణము పర్యవసిత మగుటచే, ఈ పరిమితి కల ద్వాదశాహక్రతువు స్వర్గలోకమును సంపాదించుటకు సమర్థ మగుచున్నది. దీనిచే ద్వాదశాహముయొక్క ఉపరిభాగమునందు అతిరాత్రయాగము చేయవలెననెడి విధి ఊహించఁబడుచున్నది.

2. అర్థము: ఋతవః=ఋతుదేవతలు, ప్రజాపతిమ్=ప్రజాపతిని, ఏతేన అయాజయన్ వై=ఈ ద్వాదశాహక్రతువునే చేయించిరి. (సః=ఆ ప్రజాపతి), తేషు=ఆ ఋతువులలో, ఆర్ధ్నోత్=అధికముగ సమృద్ధిని పొందెను. తత్=ఆ విధముగ, యః=ఏ యజమానుఁడు, ఏవమ్=ఈ విధముగ, విద్వాన్=తెలిసికొనినవాఁడై, ద్వాదశాహేన యజతే=ద్వాదశాహ యజ్ఞమును చేయునో, (సః=అతఁడు), ఋత్విక్షు అధి=వసంతాది ఋతువుల మధ్యమందు, ఋధ్నోతి హ వై=నిశ్చయముగ అధికముగ సమృద్ధి నొందును.

తాత్పర్యము: పూర్వ మొకప్పుడు ఋతుదేవతలు ఋత్విజులుగా నుండి ప్రజాపతిచే ద్వాదశాహ క్రతువును చేయించఁగా ఆ ప్రజాపతి వసంతాది ఋతుదేవతల మధ్యమందు అధిక సమృద్ధిని పొందెను. ఆ విధముగానే ఇతర యజమానుఁడు కూడ ఈ పూర్వోక్తవిధముగ తెలిసికొనినవాఁడై ద్వాదశాహక్రతువును అనుష్ఠించినచో వసంతాది ఋతువుల మధ్యమందు అధిక సమృద్ధిని పొందును. ఇచట ద్వాదశాహక్రతువుయొక్క అహీనరూపము విధించఁబడినది. నవమానువాకమునందు ద్వాదశాహము సత్రము, అహీనము -- అను భేదములచే రెండు విధములుగా నున్నదని చెప్పఁబడినది. తరువాత ఆ యనువాకమునందలి పంచమ మంత్రము ద్వాదశాహముయొక్క సత్రరూప భేదమును విధించినది. అచట

ద్వాదశాహక్రతువు బహుకర్తృకము, 'ఆసి' చోదనా విహితము నగుటచే అది సత్రరూప ద్వాదశాహక్రతు వైనది. ఇచట ఏక కర్తృకము, 'యజతి' చోదనా విహితము నగుటచే ఇది అహీనరూప ద్వాదశాహ క్రతువైనది. చోదన యనఁగా విధివాక్యమునందలి క్రియాపదమని పూర్వమీమాంసా నిర్ణయము. "ఆస=ఉపవేశనే" అను ధాతువునుండి 'ఆసతే' అని యేర్పడినది. "యజ=దేవపూజే" అను ధాతువునుండి 'యజతే' అని యేర్పడినది.

3. అర్థము: తే=ఆ వసంతాది ఋతువులు, అస్మిన్=సమృద్ధుఁడైన ఈ ప్రజాపతియందు, ఐచ్ఛన్త=భాగమును కోరిరి. సః=ఆ ప్రజాపతి, వసన్తాయ=వసంతఋతువుకొఱకు, రసమహ=సమస్త భోగ్యవస్తు సారమును, ప్రాయచ్ఛత్=ఇచ్చెను. గ్రీష్మాయ=గ్రీష్మర్తువుకొఱకు, యవమ్=యవధాన్యవిశేషమును, వర్షాభ్యః=వర్షర్తువుకొఱకు, ('వర్షా' శబ్దము నిత్యబహు వచనాంతము). ఓషధీః=ఓషధులను, శరదే=శరదృతువుకొఱకు, వ్రీహీన్= వ్రీహి(వరి)ధాన్యములను, హేమన్త శిశిరాభ్యామ్=హేమంత శిశిరర్తువులకొఱకు, మాషతిలౌ= మినుము నువ్వులు అను ధాన్యములను, ప్రాయచ్ఛత్=ఒసఁగెను. (రసమ్ అహ రసమహ).

తాత్పర్యము: వసంతాది ఋతువులు సమృద్ధిమంతుఁడైన ప్రజాపతినుండి తమకు భాగము కావలెనని కోరిరి. అప్పుడా ప్రజాపతి సమస్తమైన భోగ్యపదార్థ సారమును వసంతర్తువున కొసఁగెను. కనుకనే వసంతకాలమునందు భోగము అతిశయముగ ఉండునను విషయము ప్రసిద్ధము. ఇట్లే గ్రీష్మర్తువునకు యవధాన్యమును, వర్షర్తువునకు ఓషధులను, శరదృతువునకు వ్రీహి (వరి) ధాన్యమును, హేమంత శిశిరర్తువులకు మాష తిల ధాన్యములను ఒసఁగెను. కనుకనే గ్రీష్మాది ఋతువులలో యవాది ధాన్యవిశేషములు సమృద్ధములుగా నుండును. ద్వాదశ రాత్రమును ప్రశంసించుటకై పూర్వోక్తమయిన ప్రజాపతి సమృద్ధి ఇచట విపులీకరించఁబడినది.

4. అర్థము: ప్రజాపతిః=ప్రజాపతి, ఇన్ద్రమ్=ఇంద్రుని, తేన అయాజయత్=ఆ ద్వాదశరాత్ర యాగమును చేయింపఁజేసెను. తతః వై=ఆ ద్వాదశాహ యాగానుష్ఠానమువలననే, ఇన్ద్రః=ఇంద్రుఁడు, ఇన్ద్రః=స్వకీయ పరమైశ్వర్య లక్షణమైన ఇంద్రత్వము కలవాఁడుగా, అభవత్=ఆయెను. తస్మాత్=ఆ కారణమువలన, అనుజావరస్య=అనుజావరునియొక్క, యజ్ఞః ఇతి=యజ్ఞమని, ఆహుః=చెప్పుచున్నారు. సః=ఆ యింద్రుఁడు, అగ్రే=ప్రథమమున (అనుజావరుఁడుగా ఉన్నసమయమున), ఏతేన అయజత హి=ఈ ద్వాదశాహ యాగమున చేసెను కదా!

తాత్పర్యము: "ఇంద్రుఁడు ఉత్తముఁడుగా జ్యేష్ఠసోదరునివలె పూజ్యుఁడై యున్నను, పూర్వము ఒకప్పుడు అనుజునివలె అవరుఁడై సర్వదేవతలచే తిరస్కృతుఁడగుటచే ఆ తిరస్కార పరిహారోపాయమును తెలిసికొనుటకై ప్రజాపతిని సేవించెను (పొందెను). కనుకనే ఈ విషయము వేదమునందు మఱియొకచోట "ఇన్ద్రో వై దేవానామానుజావర ఆసీత్స ప్రజాపతి ముపాధావత్" అని ఆమ్నాత మైనది." ఈ పూర్వగాథ ఇచట గ్రాహ్యము. సోదరులలో అగ్రజుఁడు పూజ్యుఁడుగా నుండుట అనుజులు తక్కువవారుగా చూడఁబడుట లోకమునందు ప్రసిద్ధము. అనుజవత్ అవరః=అనుజావరః అనుజావరః ఏవ 'ఆనుజావరః' అని వ్యుత్పత్తి. అనుజావర దోష పరిహారమునకై ప్రజాపతి ఇంద్రునిచే ద్వాదశాహ యజ్ఞమును చేయించెను. ఆ యజ్ఞానుష్ఠానమువలననే ఇంద్రుఁడు ["ఇది=పరమైశ్వర్యే" అను ధాతువునుండి ఇంద్ర శబ్దము పుట్టుటచే] స్వకీయమైన పరమైశ్వర్య లక్షణమైన ఇంద్రత్వమును పొందెను. ఇంద్రుఁ డనఁగా పరమైశ్వర్యము కలవాఁడని అర్థము. ఆ ఐశ్వర్యము ఈ యాగానుష్ఠానమువలననే లభించినది. ఇంద్రుఁడు ఆనుజావరుఁడుగా నున్న సమయమున ద్వాదశాహ యజ్ఞము ననుష్ఠించి యింద్రుఁడగుటవలన ఈ యజ్ఞమును ఆనుజావరుని యజ్ఞమని అనుచున్నారు. ద్వాదశాహక్రతువు పూర్వము ఉత్కర్షహేతువుగా ప్రశంసించఁబడినది. ఇచట అపకర్ష నివారకముగా ప్రశంసించఁబడినది.

5. అర్థము: యః=ఏ ఋత్విజుఁడు, సత్రే=సత్రయాగమునందు, ప్రతిగృహ్ణాతి=దక్షిణను స్వీకరించుచున్నాఁడో, ఏషః=ఇతఁడు, కుణపమ్=శవభక్షణముచే ప్రాప్తించు పాపమును, అత్తి హ వై=నిశ్చయముగ అనుభవించును. న కేవలం పఞ్చనఖ శవభక్షణ ప్రత్యవాయః=కేవలము పంచనఖ శవ భక్షణ జన్యపాపమే కాదు; పురుషకుణపమ్=పురుషశవ భక్షణజన్య

పాపమును, అశ్వకుణపమ్=అశ్వశవ భక్షణ జన్యపాపమును, అత్తి=అనుభవించును. అన్నమ్=ఇతనిచే తినఁబడిన అన్నము, గౌః వై=గోవే, భవేత్=అగును. (గోమాంస భక్షణ సమ పాపము కలుగును). యేన పాత్రేణ=ఏ పాత్రముచే, అన్నం బిభర్తి=(ఇతనికొఱకు) అన్నమును ధరింపఁజేయుదురో, తత్=ఆ అన్నమును, న నిర్ణేనిజతి యత్=శాస్త్రోక్తవిధముగ శోధింపఁబడనిచో, తతః=శోధనాభావమువలన, అధి మలం జాయతే=అతఁడు ఉన్నట్టి గృహమునందు అధికమైన మలము పుట్టును.

తాత్పర్యము: సత్రయాగమునందలి యజమానులు ఋత్విజులుగా కూడ వ్యవహరించఁబడుచున్నారు. ఏ పురుషుఁడు యాగాంతర మందువలె ఈ సత్రయాగమునందు ఋత్విక్త్వబుద్ధితో దక్షిణను స్వీకరించునో, అతఁడు పంచనఖశవ భక్షణ సమ పాపమునే కాక, పురుషశవ భక్షణ సమ పాపమును, అశ్వశవ భక్షణ సమ పాపమును పొందును. అతఁడు భక్షించిన అన్నము గో మాంసమువంటి దగును. అతఁడు గో మాంసభక్షణ సమాన పాపమును పొందునని భావము. అతనికై పాత్రమునందు ఉంచిన యన్నము శాస్త్రోక్త విధముగ శోధించఁబడనిచో, అతఁడు నివసించుచున్న గృహమునందు అధికముగ మలము పుట్టును. ఆ పాత్రముతో వ్యవహరించువారికి అధికమైన ప్రత్యవాయము కలుగునని భావము. ఇచట ద్వాదశాహ ప్రయోగమునందు దక్షిణానిషేధము నిందారూపమున వ్యక్తము చేయఁబడినది.

6. అర్థము: ఏకః ఏవ=ఒక్క యజమానుఁడే, యజేత=ద్వాదశరాత్ర క్రతువును చేయవలెను. ఏకః ప్రజాపతిః=ఒక్క ప్రజాపతి (యాగకర్తగా), ఆర్ధ్నోత్ హి=సమృద్ధిని పొందెను కదా!

తాత్పర్యము: ప్రజాపతి ఒక్కఁడే ద్వాదశరాత్ర క్రతువును చేసి సమృద్ధిని పొందెను. కనుక ఒక్కఁడే ద్వాదశరాత్ర క్రతువు ననుష్ఠించవలెను. పూర్వమంత్రమున దక్షిణానిషేధముచే సత్రప్రయోగము దృఢీకృతమైనది. యజమానైకత్వముచే అహీనప్రయోగ మిచట దృఢీకృత మైనది. ఋతుదేవత లనేకులు యాజకులుగా నుండి ఒక్క ప్రజాపతిచే అహీన ద్వాదశాహ క్రతువును చేయించఁగా యాగకర్త ఒక్కఁడే సమృద్ధి నొందెనని రెండవ మంత్రమున చెప్పఁబడినది. కనుక అహీన ద్వాదశాహ క్రతువునకు యజ్వ ఒక్కఁడే ఉండవలెనని భావము.

7. అర్థము: ద్వాదశ రాత్రీః=పంౘ్రెండు రాత్రులు, దీక్షితః స్యాత్=ద్వాదశరాత్ర యజ్ఞకర్త దీక్షను వహించినవాఁడు కావలెను. ద్వాదశ మాసాః=పంౘ్రెండు మాసములు, సంవత్సరః=సంవత్సరము. ప్రజాపతిః=(ప్రజాపతి సృష్ట మగుటచే) ప్రజాపతి స్వరూపము. (అతః=ఈ కారణమువలన), ఏషః=పంౘ్రెండు రాత్రులు దీక్షితుఁడైన ఈ ద్వాదశాహ యజ్ఞకర్త, ప్రజాపతిః వావ=ప్రజాపతియే అగును. యః=ఏ యజమానుఁడు, తపసః అధిజాయతే=దీక్షారూప తపస్సువలన పుట్టునో, ఏషః వై=ఈ యజమానుఁడే, జాయతే=ముఖ్యజన్మ కలవాఁ డగును.

తాత్పర్యము: ద్వాదశాహ యజ్ఞకర్త పంౘ్రెండు రాత్రులు యజ్ఞదీక్షను వహించవలెను. పండ్రెండు మాసములు ఒక సంవత్సర మగుచున్నది. సంవత్సరము ప్రజాపతి సృష్ట మగుటవలన ఆ సంవత్సరము ప్రజాపతి స్వరూప మగుచున్నది. పంౘ్రెండు రాత్రులు దీక్షవహించుటవలన ద్వాదశ సంఖ్యా సామ్యముచే ఈ యజ్ఞకర్త ప్రజాపతి యగును. ఇతనికి ఈ ప్రజాపతి జన్మ దీక్షారూప తపస్సువలన లభించినది. సాధారణముగ మాతాపితరులనుండి లభించిన జన్మముకంటె దీక్షారూప తపస్సువలన లభించిన జన్మమే ముఖ్యజన్మము. ఇచట దీక్షావిశేషము విధించఁబడినది.

8. అర్థము: ద్వాదశ ఉపసదః యత్=ద్వాదశదిన సాధ్యములైన (అనుష్ఠేయములైన) ఉపసద్హోమము లేవి కలవో, ఏతాః=ఇవి, తిస్రః తిస్రః రాత్రయః=మూఁడేసి మూఁడేసి రాత్రులుగా, చతుర్ధా=నాలుగు రాశులుగా (నాలుగుగా), (విభజ్యన్తే=విభ జింపఁబడుచున్నవి). యాః ప్రథమాః=ప్రథమరాశిగతములైన ఏ మూఁడు ఉపసత్తులు కలవో, తాభిః=ఆ మూఁడు ఉపసత్తులచే, యజ్ఞం సంభరతి=యజ్ఞసాధన సంపాదన మగును. యాః ద్వితీయాః=ద్వితీయరాశి గతములైన ఏ మూఁడు ఉపసత్తులు కలవో, తాభిః=ఆ మూఁడింటిచేత, యజ్ఞమ్ ఆరభతే=యజ్ఞ ముపక్రమించఁబడును. యాః తృతీయాః=మూఁడవరాశి గతములైన ఏ మూఁడు ఉపసత్తులు కలవో, తాభిః=ఆ మూఁడింటిచేత, పాత్రాణి=యజ్ఞ పాత్రములను, నిర్ణేనిక్తే=శోధించిన ట్లగును. యాః చతుర్థీః=నాల్గవరాశి గతములైన ఏ మూఁడు ఉపసత్తులు కలవో,

తాభిః=ఆ మూఁడింటిచేత, ఆత్మానమ్ అపి=స్వాత్మను కూడ, అన్తరతః శున్ధతే=అంతశ్శుద్ధిని చేయును.

తాత్పర్యము: ఈ ద్వాదశరాత్ర క్రతువునందు పంద్రెండు దినములలో 'ఉపసత్తులు' అనెడి హోమములను చేయవలెను. ద్వాదశరాత్రమునందలి పంద్రెండు రాత్రులలో మూఁడేసి రాత్రులను ఒక్కొక్కరాశిచొప్పున నాలుగు భాగములు చేయవలెను. అందు మొదటి మూఁడు రాత్రులందు అనుష్ఠేయములైన ఉపసద్ధోమములచే యజ్వ యజ్ఞసాధన సంపాదనము చేసినవాఁ డగును. రెండవనాటి హోమములచే యజ్ఞము నుపక్రమించినవాఁ డగును. మూఁడవనాటి హోమములచే యజ్ఞపాత్రములను శోధించినవాఁడగును. నాల్గవనాటి హోమములచే యజ్వ స్వాత్మకు అంతశ్శుద్ధి చేసినవాఁ డగును. ఇచట ఉపసద్విశేషము విధింపఁబడినది.

9. అర్థము: యః వై=ఏ ఋత్విజుఁడైనను, అస్య=అహీనరూప ద్వాదశాహ క్రతువుయొక్క, పశుమ్=పశుహవిశ్శేషమును, అత్తి=భక్షించునో, సః=ఆ ఋత్విజుఁడు [అస్య=ఈ యజ్ఞకర్తయొక్క], మాంసమ్ అత్తి=మాంసమునే తినిన వాడగును. యః=ఏ ఋత్విజుఁడు, పురోడాశమ్ అత్తి=అహీనరూప ద్వాదశాహ క్రతు సంబంధమైన పురోడాశమును భక్షించునో, సః=అతఁడు, మస్తిష్కమ్=యజమాన శిరోగత మాంసమును, అత్తి=భక్షించినవాఁ డగును. యః=ఏ ఋత్విజుఁడు, పరివాపమ్=లాజరూప హవిశ్శేషమును, అత్తి=భక్షించునో, సః=అతఁడు, పురీషమ్=పురీషమునే, అత్తి=భక్షించినవాఁడగును. యః=ఏ ఋత్విజుఁడు, ఆజ్యమ్=తదీయ యాగమునందలి ఆజ్యేడాభాగమును, అత్తి=భక్షించునో, సః=అతఁడు, మజ్జానమ్=యజ్వయొక్క ఎముకలయందలి నేతివంటి ద్రవవిశేషమును, అత్తి=భక్షించినవాఁ డగును. యః=ఏ ఋత్విజుఁడు, సోమమ్=తదీయ యాగమునందలి సోమవిశేషమును, అత్తి=భక్షించునో, సః=అతఁడు, స్వేదమ్=యజ్వయొక్క చెమటను, అత్తి=భక్షించినవాఁ డగును.

యః=ఏ ఋత్విజుఁడు, ద్వాదశాహే=అహీన రూప ద్వాదశాహ క్రతువునందు, ప్రతిగృహ్ణాతి=దక్షిణను స్వీకరించునో, సః అపి=అతఁడు కూడ, అస్య=ఈ యజమానునియొక్క, శీర్షణ్యాః=శిరస్సుయొక్క ద్వారములనుండి, విప్రుషః=స్రవించుచున్న మలిన పదార్థములను, ప్రతిగృహ్ణాతి=స్వీకరించినవాఁ డగును. తస్మాత్=ఆ కారణమువలన, ద్వాదశాహేన న యాజ్యమ్=యజమానునిచే అహీన ద్వాదశాహమును చేయించరాదు. ఏతత్=ఈ యజింపఁజేయకుండుట, పాప్మనః వ్యావృత్త్యై=పాపనివృత్తికొఱకు, భవతి=అగు(చున్నది)ను.

తాత్పర్యము: అర్థమునందే తాత్పర్యము వివరింపఁబడినది. పూర్వము పంచమ మంత్రమున సత్రరూప ద్వాదశాహ క్రతు ప్రయోగమునందు దక్షిణాప్రతిగ్రహము నిషేధింపఁబడినది. ఇచట అహీనరూప ద్వాదశరాత్రమునందు కూడ దక్షిణాదికము నిషేధింపఁబడినది. కనుక ఋత్విజుఁడుగా ఉండి యజమానునిచే ద్వాదశాహమును చేయించరాదు. మీమాంసాదర్శనమున దశమాధ్యాయ షష్ఠపాదమునందలి షోడశాధికరణమునందు ద్వాదశాహముయొక్క అహీనత్వ సత్రత్వ భేదములను గూర్చి ఈ విధముగ వివరింపఁబడినది:-

అహీనత్వ సత్రత్వ భేదములచే ద్వాదశాహక్రతువు రెండు విధములుగా నున్నది. ఆ అహీన, సత్రములకు లక్షణభేదము ఉన్నదా? లేదా? అను ప్రశ్న కలుగుచున్నది. జ్యోతిష్టోమావృత్తి రెండింటికి సమానమే కనుక లక్షణభేదము లేదని పూర్వపక్షము. "ఆసీరన్" "ఉపేయుః" అనెడి చోదనాద్వయము, యజమాన బహుత్వమును సత్రలక్షణము. "యజతి"చోదన, యజమాన బహుత్వ చోదనాభావమును అహీనలక్షణము. కనుక రెండింటికి లక్షణభేదము కలదని సిద్ధాంతము.

దశమానువాకము సమాప్తము.

అథ సప్తమకాణ్డే ద్వితీయ ప్రపాఠకే ఏకాదశోఽనువాకః

మూలము: [1]ఏకస్మై స్వాహా ద్వాభ్యాగ్ం స్వాహా త్రిభ్యః స్వాహా చతుర్భ్యః స్వాహా పఞ్చభ్యః స్వాహా షడ్భ్యః స్వాహా సప్తభ్యః స్వాహాఽష్టాభ్యః స్వాహా నవభ్యః స్వాహా దశభ్యః స్వాహైకాదశభ్యః స్వాహా ద్వాదశభ్యః స్వాహా త్రయోదశభ్యః స్వాహా చతుర్దశభ్యః స్వాహా పఞ్చదశభ్యః స్వాహా షోడశభ్యః స్వాహా సప్తదశభ్యః స్వాహాఽష్టాదశభ్యః స్వాహైకాన్న విగ్ంశత్యై స్వాహా నవవిగ్ంశత్యై స్వాహైకాన్న చత్వారిగ్ంశతే స్వాహా నవ చత్వారిగ్ంశతే స్వాహైకాన్న షష్ట్యై స్వాహా నవషష్ట్యై స్వాహైకాన్నాశీత్యై స్వాహా నవాశీత్యై స్వాహైకాన్న శతాయ స్వాహా శతాయ స్వాహా ద్వాభ్యాగ్ం శతాభ్యాగ్ంస్వాహా సర్వస్మై స్వాహా (౧)॥

[నవచత్వారిగ్ంశతే స్వాహైకాన్నైకవిగ్ంశతిశ్చ]

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం సప్తమాష్టకే ద్వితీయ ప్రపాఠకే ఏకాదశోఽనువాకః॥౧౧॥

వేదార్థదీపిక

అవతారిక: దశమానువాకమునందు ద్వాదశరాత్ర క్రతువుయొక్క అంతిమ దివసము దీక్షావిశేషము చెప్పఁబడినవి. ఈ యేకాదశానువాకమునందు, మిగిలిన తొమ్మిది అనువాకములందును అశ్వమేధ మంత్రములు చెప్పఁబడుచున్నవి. పగటియందు ఆహవనీయాగ్నికి నలువైపులందు రావిచెట్టు కఱ్ఱతోఁ జేయఁబడిన ముప్పదియాఱు ఉపతల్పములను నిర్మించి, సూర్యుఁడు అస్తమించఁగానే అధ్వర్యులు ఆ ముప్పదియాఱు ఉపతల్పముల నధిష్ఠించి చంద్రకఱ్ఱతోఁ జేయఁబడిన స్రువములతో ఆ రాత్రియంతయు "ఏకస్మై స్వాహా" ఇత్యాది మంత్రములచే అన్నమును, ఆజ్యమును, మధువుతోఁ గూడిన తండులములను, అటుకులను, పేలాలను, మిశ్రితపదార్థములను, వేఁపుడు బియ్యమును, పిండిని, కొఱ్ఱలను హోమము చేయవలెను. ఈ యేకాదశానువాకమునుండి ఇరువదవ యనువాకమువఱకుఁగల అనువాకములలో 11,13,15,17,19 అనువాకగత మంత్రములచే ఆజ్యముతోఁడను, 12,14,16,18,20 అనువాకగత మంత్రములచే అన్నముతోడను, అంతటను ఆజ్యముతోడను హోమముచేయవలెనని కల్పసూత్రము చెప్పినది.

1. అర్థము: ఏకస్మై=ఏకశబ్దవాచ్యుఁడైన (సర్వాత్మకుఁడైన) ప్రజాపతికొఱకు, స్వాహా=ఈ హవిస్సు హుత మగుఁగాక. "ఏకస్మై స్వాహేత్యాహ। ప్రజాపతిర్వా ఏకః తమేవాఽఽప్నోతి" అని బ్రాహ్మణమునందు చెప్పఁబడినది. ప్రజాపతియే ఏకశబ్ద వాచ్యుఁడు. (సర్వాత్మకుఁడు). "ఏకస్మై స్వాహా" ఇత్యాది మంత్రములచే హోమము చేసిన యతఁడు ఆ ప్రజాపతినే పొందునని ఆ బ్రాహ్మణమున కర్థము. ద్వాభ్యామ్=ద్విత్వ సంఖ్యావిశిష్ట పదార్థ స్వరూపుఁడైన ప్రజాపతి కొఱకు,

స్వాహా=ఈ హవిస్సు హుత మగుఁగాక. ఇట్లే త్రిభ్యః చతుర్భ్యః ఇత్యాది పదములకు త్రిత్వ సంఖ్యావిశిష్ట పదార్థ స్వరూపుఁడైన ప్రజాపతి కొఱకు, చతుష్ట్వ సంఖ్యావిశిష్ట పదార్థ స్వరూపుఁడైన ప్రజాపతికొఱకు అని యర్థము చెప్పుకొనవలెను. ఇవి ముప్పది మంత్రములు. ఈ ముప్పది మంత్రములచే ముప్పది యాహుతులను హోమము చేయవలెను. అనువాకాంతమున "సర్వస్మై స్వాహా" అని యున్నది. అనుక్త పదార్థ సంగ్రహమునకై సర్వశబ్దము ఉపాత్త మైనది. 'స్వాహా' వఱకుఁ గల భాగమును ఒక్కొక్క మంత్రముగా గ్రహించవలెను. తాత్పర్యము స్పష్టము. వినియోగము అవతారికయందే విపులీకరించఁబడినది.

ఏకాదశానువాకము సమాప్తము.

అథ సప్తమకాణ్డే ద్వితీయ ప్రపాఠకే ద్వాదశోఽనువాకః

మూలము: [1]ఏకస్మై స్వాహా త్రిభ్యః స్వాహా పఞ్చభ్యః స్వాహా సప్తభ్యః స్వాహా నవభ్యః స్వాహైకాదశభ్యః స్వాహా త్రయోదశభ్యః స్వాహా పఞ్చదశభ్యః స్వాహా సప్తదశభ్యః స్వాహైకాన్న విగ్ంశత్యై స్వాహా నవవిగ్ంశత్యై స్వాహైకాన్న చత్వారిగ్ంశతే స్వాహా నవ చత్వారిగ్ంశతే స్వాహైకాన్న షష్ట్యై స్వాహా నవషష్ట్యై స్వాహైకాన్నాశీత్యై స్వాహా నవాశీత్యై స్వాహైకాన్న శతాయ స్వాహా శతాయ స్వాహా సర్వస్మై స్వాహా (౧)॥

[ఏకస్మై పఞ్చాశత్ ।]

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం సప్తమాష్టకే ద్వితీయప్రపాఠకే ద్వాదశోఽనువాకః॥౧౨॥

వేదార్థదీపిక

అవతారిక: ఏకాదశానువాకమునందు ఏకత్వాది సంఖ్యావిశిష్ట పదార్థ స్వరూపుఁడైన ప్రజాపతి నుద్దేశించి చేయఁదగిన ముప్పదియాఱు హోమములు విధించఁబడినవి. ఈ ద్వాదశానువాకమునందు కేవలము ఏకత్వ త్రిత్వాదిరూపములైన అయుక్సంఖ్యా విశిష్ట పదార్థ రూపుఁడైన ప్రజాపతి నుద్దేశించి యిరువది హోమములు విధించఁబడినవి. అయుక్సంఖ్యా=బేసిసంఖ్య ఏకత్వ త్రిత్వ పంచత్వాదులు అయుక్సంఖ్యలు.

1. అర్థము: ఏకాన్నవింశతిః=పందొమ్మిది (19). నవవింశతిః=ఇరువది తొమ్మిది (29). ఏకాన్నచత్వారింశతిః=ముప్పదితొమ్మిది (39). నవచత్వారింశతిః=నలువదితొమ్మిది (49). ఏకాన్నషష్టిః=ఏఁబది తొమ్మిది (59). నవషష్టిః=అరువదితొమ్మిది (69). ఏకాన్నాశీతిః=డెబ్బదితొమ్మిది (79). నవాశీతిః=ఎనుబదితొమ్మిది (89). ఏకాన్నశతమ్=తొంబదితొమ్మిది (99). శేషము సుగమము. ఏకాదశానువాకమునందువలెనే సమన్వయము చేసికొనవలెను. ఏకాదశానువాకోక్తములైన ఏకత్వాదులు మఱల ఈ యనువాకమునందు చెప్పఁబడుటవలన పునరుక్తి దోషము కలుగదా? అని శంకించ నవసరము లేదు. వేదోక్త మగుటచే పునరుక్తి దోషశంకకు తావు లేదు. అథవా అనంతములైన ప్రజాపత్యవయములందు తమతమ బుద్ధుల ననుసరించి విషయభేదమును కల్పించుకొనవచ్చును.

ద్వాదశానువాకము సమాప్తము.

అథ సప్తమకాణ్డే ద్వితీయ ప్రపాఠకే త్రయోదశోఽనువాకః

మూలము: [1]ద్వాభ్యాగ్ం స్వాహా చతుర్భ్యః స్వాహా షడ్భ్యః స్వాహాఽష్టాభ్యః స్వాహా దశభ్యః స్వాహా ద్వాదశభ్యః స్వాహా చతుర్దశభ్యః స్వాహా షోడశభ్యః స్వాహాఽష్టాదశభ్యః స్వాహా విగ్ంశత్యై స్వాహాఽష్టానవత్యై స్వాహా శతాయ స్వాహా సర్వస్మై స్వాహా (౧) ॥

[ద్వాభ్యామష్టానవత్యై షడ్విగ్ం శతిః]

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం సప్తమాష్టకే ద్వితీయ ప్రపాఠకే త్రయోదశోఽనువాకః॥౧౩॥

వేదార్థదీపిక

అవతారిక: ఈ పదుమూఁడు మంత్రములచే పదుమూఁడు ఆజ్యాహుతులను హోమము చేయవలెను. ఇచట యుగ్మ సంఖ్యా సంఘము చెప్పఁబడినది. యుగ్మసంఖ్యా=ద్వాభ్యాం (2) చతుర్భ్యః (4) ఇత్యాదులైన సమసంఖ్యలు. అష్టానవతిః=తొంబదియెనిమిది (98). అర్థ తాత్పర్యములు, సమన్వయము పూర్వానువాకమునందువలెనే చూచుకొనవలెను.

త్రయోదశానువాకము సమాప్తము.

అథ సప్తమకాణ్డే ద్వితీయ ప్రపాఠకే చతుర్దశోఽనువాకః

మూలము: [1]త్రిభ్యః స్వాహా పఞ్చభ్యః స్వాహా సప్తభ్యః స్వాహా నవభ్యః స్వాహైకాదశభ్యః స్వాహా త్రయోదశభ్యః స్వాహా పఞ్చదశభ్యః స్వాహా సప్తదశభ్యః స్వాహైకాన్న విగ్ంశత్యై స్వాహా నవవిగ్ంశత్యై స్వాహైకాన్న చత్వారిగ్ంశతే స్వాహా నవచత్వారిగ్ంశతే స్వాహైకాన్న షష్ట్యై స్వాహా నవషష్ట్యై స్వాహైకాన్నాశీత్యై స్వాహా నవాశీత్యై స్వాహైకాన్న శతాయ స్వాహా శతాయ స్వాహా సర్వస్మై స్వాహా (౧)॥

[త్రిభ్యోఽష్టాచత్వారిగ్ంశత్]

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం సప్తమాష్టకే ద్వితీయప్రపాఠకే చతుర్దశోఽనువాకః॥౧౪॥

వేదార్థదీపిక

అవతారిక: త్రిసంఖ్య నారంభించి విషమ సంఖ్యల సంఘము ఇచట చెప్పఁబడినది. అర్థతాత్పర్యములు, సమన్వయము పూర్వానువాకమునందువలెనే చూచుకొనవలెను. ఇవి పందొమ్మిది మంత్రములు. ఈ మంత్రములచే ఆహుతులను హోమము చేయవలెను.

చతుర్దశానువాకము సమాప్తము.

అథ సప్తమకాణ్డే ద్వితీయ ప్రపాఠకే పఞ్చదశోఽనువాకః

మూలము: [1]చతుర్భ్యః స్వాహాఽష్టాభ్యః స్వాహా ద్వాదశభ్యః స్వాహా షోడశభ్యః స్వాహా విగ్ంశత్యై స్వాహా షణ్ణవత్యై స్వాహా శతాయ స్వాహా సర్వస్మై స్వాహా (౧)॥

[చతుర్భ్యః షణ్ణవత్యై షోడశ॥]

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం సప్తమాష్టకే ద్వితీయ ప్రపాఠకే పఞ్చదశోఽనువాకః॥౧౫॥

వేదార్థదీపిక

ఆవతారిక: ఇచట చతుస్సంఖ్య నారంభించి చతురుత్తర సమసంఖ్యల సంఘము చెప్పఁబడినది. ఇవి యెనిమిది మంత్రములు. ఈ యెనిమిది మంత్రములచేత ఎనిమిది ఆహుతులను హోమము చేయవలెను. షణ్ణవతిః=తొంబదియాఱు (96). అర్థతాత్పర్యములు, సమన్వయము పూర్వానువాకమునందువలెనే ద్రష్టవ్యములు.

పంచదశానువాకము సమాప్తము.

అథ సప్తమకాణ్డే ద్వితీయ ప్రపాఠకే షోడశో౽నువాకః

మూలము: [1]పఞ్చభ్యః స్వాహా దశభ్యః స్వాహా పఞ్చదశభ్యః స్వాహా విꣳశత్యై స్వాహా పఞ్చనవత్యై స్వాహా శతాయ స్వాహా సర్వస్మై స్వాహా (౧) ॥

[పఞ్చభ్యః పఞ్చనవత్యై చతుర్దశ।]

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం సప్తమాష్టకే ద్వితీయ ప్రపాఠకే షోడశో౽నువాకః॥౧౬॥

వేదార్థదీపిక

అవతారిక: ఇచట పంచసంఖ్య నారంభించి పంచోత్తర సమ విషమ సంఖ్యా సంఘము చెప్పఁబడినది. ఇవి యేఁడు మంత్రములు. ఈ యేఁడు మంత్రములచే ఏఁడు ఆహుతులను హోమము చేయవలెను. పఞ్చనవతిః=తొంబదియైదు (95). అర్థతాత్పర్యములు, సమన్వయము పూర్వానువాకమునందువలెనే ద్రష్టవ్యములు.

షోడశానువాకము సమాప్తము.

అథ సప్తమకాణ్డే ద్వితీయ ప్రపాఠకే సప్తదశోఽనువాకః

మూలము: [1]దశభ్యః స్వాహా వింశత్యై స్వాహా త్రింశతే స్వాహా చత్వారింశతే స్వాహా పఞ్చాశతే స్వాహా షష్ట్యై స్వాహా సప్తత్యై స్వాహాఽశీత్యై స్వాహా నవత్యై స్వాహా శతాయ స్వాహా సర్వస్మై స్వాహా (౧) ॥

[దశభ్యో ద్వావింశతిః]

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం సప్తమాష్టకే ద్వితీయ ప్రపాఠకే సప్తదశోఽనువాకః॥౧౭॥

వేదార్థదీపిక

అవతారిక: ఇచట దశసంఖ్య నారంభించి దశోత్తర సంఖ్యా సంఘము చూపఁబడినది.

అర్థము: వింశతిః=ఇరువది (20). త్రింశతిః=ముప్పది (30). చత్వారింశతిః=నలువది (40). పఞ్చాశత్=ఏఁబది (50). షష్టిః=అరువది (60). సప్తతిః=డెబ్బది (70). అశీతిః=ఎనుబది (80). నవతిః=తొంబది (90). శతమ్=నూఱు (100). పూర్వానువాకమునందువలెనే దశత్వ సంఖ్యావిశిష్ట పదార్థస్వరూపుఁడైన ప్రజాపతికొఱకు, అని అర్థము చెప్పకొనవలెను. శేషము సుగమము. తాత్పర్యము సుగ్రాహ్యము. ఈ యేకాదశ మంత్రములచేత ఏకాదశ ఆహుతులను హోమము చేయవలెను.

సప్తదశానువాకము సమాప్తము.

అథ సప్తమకాణ్డే ద్వితీయ ప్రపాఠకే ఽష్టాదశోఽనువాకః

మూలము: [1]వి॒గ్ం॒ శ॒త్యై స్వాహా॑ చత్వారి॒గ్ం॒శ॒తే స్వాహా॑ ష॒ష్ట్యై స్వాహా॑ ఽశీ॒త్యై స్వాహా॑ శ॒తా॒య స్వాహా॑ సర్వ॑స్మై॒ స్వాహా॑ (౧)॥

[వి॒గ్ం॒ శ॒త్యై ద్వాద॑శ]

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం సప్తమాష్టకే ద్వితీయ ప్రపాఠకే ఽష్టాదశోఽనువాకః॥౧౮॥

వేదార్థదీపిక

అవతారిక: ఈ యనువాకమునందు వింశతిసంఖ్య నారంభించి వింశత్యుత్తర సంఖ్యా సంఘము చెప్పఁబడినది. ఇవి ఆఱు మంత్రములు. ఈ యాఱు మంత్రములచే ఆఱు ఆహుతులను హోమము చేయవలెను. అర్థతాత్పర్యములు, సమన్వయము పూర్వమువలెనే ద్రష్టవ్యములు.

అష్టాదశానువాకము సమాప్తము.

అథ సప్తమకాణ్డే ద్వితీయ ప్రపాఠకే ఏకోనవింశోఽనువాకః

మూలము: [1]పఞ్చాశతే స్వాహా శతాయ స్వాహా ద్వాభ్యాగ్ం శతాభ్యాగ్ం స్వాహా త్రిభ్యః శతేభ్యః స్వాహా చతుర్భ్యః శతేభ్యః స్వాహా పఞ్చభ్యః శతేభ్యః స్వాహా షడ్భ్యః శతేభ్యః స్వాహా సప్తభ్యః శతేభ్యః స్వాహాఽష్టాభ్యః శతేభ్యః స్వాహా నవభ్యః శతేభ్యః స్వాహా సహస్రాయ స్వాహా సర్వస్మై స్వాహా (౧)॥

[పఞ్చాశతే ద్వాత్రిగ్ం శత్।]

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం సప్తమాష్టకే ద్వితీయ ప్రపాఠకే ఏకోనవింశోఽనువాకః॥౧౯॥

వేదార్థదీపిక

అవతారిక: ఈ అనువాకమునందు పంచాశత్సంఖ్య నారంభించి పంచాశదుత్తర శతోత్తర సంఖ్యాసంఘము చూపఁబడినది.

అర్థము: పఞ్చాశతే=పంచాశత్త్వ సంఖ్యావిశిష్ట పదార్థ స్వరూపుఁడైన ప్రజాపతికొఱకు, స్వాహా=ఈ హవిస్సు హుత మగుఁగాక. శతాయ=శతత్వ సంఖ్యావిశిష్ట పదార్థ స్వరూపుఁడైన ప్రజాపతికొఱకు, స్వాహా. ద్వాభ్యాం శతాభ్యామ్=ద్విశతత్వ సంఖ్యావిశిష్ట పదార్థ స్వరూపుఁడైన ప్రజాపతికొఱకు, స్వాహా. శేషము ఈ విధముగనే గ్రహించఁదగినది. ఇవి ద్వాదశ మంత్రములు. ఈ ద్వాదశ మంత్రములచే ద్వాదశాహుతులను హోమము చేయవలెను.

ఏకోనవింశానువాకము సమాప్తము.

అథ సప్తమకాణ్డే ద్వితీయ ప్రపాఠకే వింశోఽనువాకః

మూలము: [1]శతాయ స్వాహా సహస్రాయ స్వాహాఽయుతాయ స్వాహా నియుతాయ స్వాహా ప్రయుతాయ స్వాహాఽ ర్బుదాయ స్వాహా న్యర్బుదాయ స్వాహా సముద్రాయ స్వాహా మధ్యాయ స్వాహాఽన్తాయ స్వాహా పరార్ధాయ స్వాహోషసే స్వాహా వ్యుష్ట్యై స్వాహోదేష్యతే స్వాహోద్యతే స్వాహోదితాయ స్వాహా సువర్గాయ స్వాహా లోకాయ స్వాహా సర్వస్మై స్వాహా (౧) ॥

[శతాయాష్టాత్రిగ్ంశత్।]

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం సప్తమాష్టకే ద్వితీయ ప్రపాఠకే వింశోఽ నువాకః॥౨౦ ॥

సాధ్యాః షడ్రాత్రం కుసురువిన్దః సప్తరాత్రం బృహస్పతి రష్టరాత్రం ప్రజాపతిః క్షుధం నవరాత్రం ప్రజాపతి ర్దశహోతారమృతవ ఐన్ద్రావాయవాగ్రా న్గాయత్రో వై ప్రజాపతిః స ద్వాదశరాత్రం న వా ఏకస్మా ఏకస్మై ద్వాభ్యాం త్రిభ్యశ్చతుర్భ్యః పఞ్చభ్యో దశభ్యో విగ్ంశత్యై పఞ్చాశతే శతాయ విగ్ంశతిః ॥౨౦ ॥

సాధ్యా అస్మా ఇమే లోకా గాయత్రం వై తృతీయమేకస్మై పఞ్చాశత్॥౫౦॥

హరిః ఓమ్

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం సప్తమాష్టకే ద్వితీయః ప్రపాఠకః॥౨॥

వేదార్థదీపిక

1. అర్థము: శతాయ=శతత్వ సంఖ్యా విశిష్ట పదార్థ స్వరూపుఁడగు ప్రజాపతికొఱకు, స్వాహా=ఈ హవిస్సు హుతమగుఁగాక. సహస్రాయ=సహస్రత్వ సంఖ్యా విశిష్ట పదార్థ స్వరూపుఁడగు ప్రజాపతికొఱకు, స్వాహా. ఈ విధముగానే 'అయుతాయ'

ఇత్యాది పదములను సమన్వించుకొనవలెను. అయుతమ్=పదివేలు. నియుతమ్=నూఱువేలు (లక్ష). ప్రయుతమ్=పది లక్షలు. అర్బుదమ్=నూఱు లక్షలు (కోటి). న్యర్బుదమ్=పది కోట్లు. సముద్రమ్=నూఱు కోట్లు. మధ్యమ్=వేయి కోట్లు. అన్తమ్=పదివేల కోట్లు. పరార్ధమ్=లక్షకోట్లు. పరార్ధాయ=పరార్ధత్వ సంఖ్యా విశిష్ట పదార్థ స్వరూపుఁడగు ప్రజాపతికొఱకు, స్వాహా=ఈ హవిస్సు హుత మగుఁగాక. సంఖ్యావాచక పదములలో 'పరార్ధ' శబ్దమే చరమ సంఖ్యావాచకము. ఇంకను సంఖ్యను పెంచవలెనన్నచో 'పరార్ధద్వయము' అని వ్యవహరించవలెను.

ఉషసే=ప్రభాతోపక్రమ స్వరూపుఁడైన ప్రజాపతికొఱకు, స్వాహా=ఈ హవిస్సు హుత మగుఁగాక. వ్యుష్ట్యై=వ్యుష్టి స్వరూపుఁడైన ప్రజాపతికొఱకు, స్వాహా. వ్యుష్టిః=సమ్యక్ ప్రభాతదశ. ఉదేష్యత్=సూర్యోదయమునకు ప్రాచీన సమీపదశ. ఉద్యత్=ఉదయకాలీనదశ. ఉదితః=ఉదయానంతరభావి స్వరూపుఁడైన ప్రజాపతి. సువర్గాయ=ద్యులోక స్వరూపుఁడైన ప్రజాపతికొఱకు. లోకాయ=ప్రకాశయుక్త భూతస్వరూపుఁడగు ప్రజాపతికొఱకు. సర్వశబ్దము అనుక్త సర్వవిశేష సంగ్రహార్థము ప్రయుక్తమైనది. ఉదేష్యతే=సూర్యోదయ ప్రాచీన సమీపదశా స్వరూపుఁడైన ప్రజాపతికొఱకు, అని అర్థము చెప్పవలెను. ఇట్లే ఉద్యతే, ఉదిత శబ్దములకు కూడ అర్థమును చెప్పుకొనవలెను. తాత్పర్యము అర్థమునందే వివరించఁబడినది.

వింశానువాకము సమాప్తము.

సప్తమకాండమునందు ద్వితీయ ప్రపాఠకము సమాప్తము.

అథ సప్తమకాణ్డే తృతీయః ప్రపాఠకః

తత్ర ప్రథమోఽనువాకః

హరిః ఓమ్ ।

మూలము: [1]ప్రజవం వా ఏతేన యన్తి యద్దశమమహః పాపావహీయం వా ఏతేన భవన్తి యద్దశమమహర్యో వై ప్రజవం యుతామపథేన ప్రతిపద్యతే యః స్థాణుగ్ం హన్తి యో భ్రేషం న్యేతి స హీయతే స యో వై దశమేహన్నవివాక్య ఉపహన్యతే స హీయతే తస్మై య ఉపహతాయ వ్యాహ తమేవాన్వారభ్య సమశ్నుతేఽథ యో వ్యాహ సః (౧) హీయతే తస్మాద్దశమేఽహన్నవివాక్య ఉపహతాయ న వ్యుచ్య [2]మథో ఖల్వాహుర్యజ్ఞస్య వై సమృద్ధేన దేవాః సువర్గం లోకమాయ న్యజ్ఞస్య వ్యృద్ధేనాసురా న్పరాఽభావయన్నితి యత్ఖలు వై యజ్ఞస్య సమృద్ధం తద్యజమానస్య యద్వ్యృద్ధం తద్భ్రాతృవ్యస్య స యో వై దశమేఽహన్నవివాక్య ఉపహన్యతే స ఏవాతి రేచయతి తే యే బాహ్యా దృశీకవః (౨) స్యుస్తే వి బ్రూయు [3]ర్యది తత్ర న విన్దేయురన్తః సదసాద్వ్యుచ్యం [4]యది తత్ర న విన్దేయు ర్గృహపతినా వ్యుచ్యం [5]తద్వ్యుచ్యమేవా [6]థవా ఏతత్సర్పరాజ్ఞియా ఋగ్భిః స్తువన్తీయం వై సర్పతో రాజ్ఞీ యద్వా అస్యాం కిం చార్చన్తి యదానృచు స్తేనేయగ్ం సర్పరాజ్ఞీ తే యదేవ కిం చ వాచాఽఽనృచుర్యదతోఽధ్యర్చితారః (౩)తదుభయమాప్త్వాఽవరుధ్యోత్తిష్ఠామేతి [7]తాభిర్మనసా స్తువతే న వా ఇమామశ్వరథో నాశ్వతరీరథః సద్యః పర్యాప్తు మర్హతి మనో వా ఇమాగ్ం సద్యః పర్యాప్తు మర్హతి మనః పరిభవితు [8]మథ బ్రహ్మ వదన్తి

పరిమితా వా ఋచః పరిమితాని సామాని పరిమితాని యజూగ్ంష్యథైతస్యైవాన్తో నాస్తి యద్బ్రహ్మ

తత్ప్రతిగృణత ఆ చక్షీత స ప్రతిగరః ॥(४)॥

[వ్యాహ స దృశీకవో ఽర్చితార్ః స ఏకం చ]

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం సప్తమాష్టకే తృతీయ ప్రపాఠకే ప్రథమోఽనువాకః॥౧॥

వేదార్థదీపిక

అవతారిక: ద్వితీయప్రపాఠకమునందు షడ్రాత్రమునుండి ద్వాదశరాత్ర పర్యంతము కల యాగవిశేషములు వర్ణించఁబడినవి. ఈ తృతీయ ప్రపాఠకమునందు సత్రయాగసముదాయము చెప్పఁ బడుచున్నది.

1. అర్థము: దశమమ్ అహః యత్=దశమాహస్సు ఏది కలదో, ఏతేన=దీనిచేత, ప్రజవం యన్తి వై=శీఘ్రముగనే అనుష్ఠానము చేయుచున్నారు (చేయవలెను). ఏతేన=ఈ దశమాహస్సుచేత, పాపావహీయమ్=పాపక్షయమును, భవన్తి వై=నిశ్చయముగ పొందుచున్నారు. యః వై=ఏ పురుషుఁడైతే, ప్రజవం యతామ్=శీఘ్రముగ పోవుచున్నవారిలో, అపథేన=అపమార్గముచే పోవుచున్నాఁడో, యః=ఏ పురుషుఁడు, స్థాణుమ్=ఆటాతిని, హన్తి=తన్నుచున్నాఁడో, యః=ఏ పురుషుఁడు, భ్రేషమ్=గమనభ్రంశమును, న్యేతి=అధికముగ పొందుచున్నాఁడో, సః=అతఁడు, హీయతే=(సహాయకము రక్షాహేతువునైన) పురుష సంఘమునుండి హీనుఁ డగుచున్నాఁడు. సః యః వై=అట్టివాఁడు ఏ ఋత్విజుఁడైనను, అవివాక్యే=వికలాంగమును గూర్చి చెప్పనట్టి వాక్యములేని, దశమే అహని=ద్వాదశరాత్ర దశమాహస్సునందు, ఉపహన్యతే=అనుష్ఠాన విస్మృతి లక్షణమైన ఉపఘాతమును పొందుచున్నాఁడు. సః=ఆ ఋత్విజుఁడు, హీయతే=బాగుగ అనుష్ఠించుచున్న ఋత్విజుల నుండి హీనుఁ డగుచున్నాఁడు. ఉపహతాయ తస్మై=యజ్ఞాంగానుష్ఠానమును విస్మరించిన యా ఋత్విజునికొఱకు, యః=యజ్ఞాంగానుష్ఠానమును తెలిసిన యే ఋత్విజుఁడు, వ్యాహ='నీవు ఈ యజ్ఞాంగమును మఱచితివి' అని చెప్పనో, తమేవ అన్వారభ్య=ఆ చెప్పిన యతని నవలంబించియే, సమశ్నుతే=యజ్ఞాంగానుష్ఠానమును విస్మరించిన యతఁడు బాగుగ అనుష్ఠించుచున్నాఁడు. అథ=అనంతరము, యః=ఏ యితరుఁడు, వ్యాహ=విస్మృతాంగమును చెప్పెనో, సః=అతఁడు, హీయతే=బాగుగ అనుష్ఠించుచున్న ఋత్విజులనుండి హీనుఁ డగుచున్నాఁడు. తస్మాత్=ఆ కారణము వలన, అవివాక్యే దశమే అహని=విస్మృతాంగమునుగూర్చి చెప్పనట్టి వాక్యములేని దశమాహస్సునందు, ఉపహతాయ=అనుష్ఠాన విస్మృతి లక్షణమైన ఉపఘాతమును పొందిన ఋత్విజునికొఱకు, న వ్యుచ్యమ్='నీవు ఈ యజ్ఞాంగానుష్ఠానమును విస్మరించితివి' అని చెప్పరాదు.

తాత్పర్యము: ద్వాదశరాత్రముయొక్క దశమాహస్సునందు చేయునట్టి యనుష్ఠానముచేత యజ్ఞకర్త్రాదులు పాపక్షయమును పొందుదురు కనుక ఆ నాఁడు శీఘ్రముగ అనుష్ఠానము చేయవలెను. శీఘ్రముగ అనుష్ఠానము చేయువానికి పొరపాటు కలుగవచ్చును. ఎట్లనఁగా:-చోరవ్యాఘ్రాది భయాకులమైన అరణ్యమునందు ప్రయాణము చేయుచున్న బాటసారులలో పండితమ్మన్యుఁడో, మందబుద్ధియో అయిన ఒకానొక పురుషుఁడు వారికి ముందు శీఘ్రముగ పోవుచు పొరపాటువలన రాజమార్గమును విడిచి ఏదియేని ఒక అపమార్గమున పోవును. మఱియొకఁడు వేగముగ పోవుచు ఎదుటనున్న ఆటాతిని చూడక కాలితో తన్నును. ఇంకొకఁడు కంటకాదికముచేతఁగాని, రోగాదికముచేతఁ గాని బాధితుఁడై నడవలేకపోవును. ఈ మూఁడు విధములైన పురుషులు తమకు రక్షకముగా తమతో వచ్చుచున్న జనసంఘమునుండి తొలఁగిపోవుదురు.

ఆ విధముగనే ద్వాదశరాత్రముయొక్క దశమాహస్సునందుకూడ యజ్ఞాంగముల ననుష్ఠించుచున్న ఋత్విజులలో ఒకానొకఁడు ఏదియేని ఒక యజ్ఞాంగమును విస్మరించినచో అతఁడు ఆ ఋత్విజులనుండి హీనుఁ డగును. ఎట్లనఁగా:- దశమాహస్సునందు శీఘ్రముగ అనుష్ఠానము చేయుచుండుటవలన ఒకానొక ఋత్విజుఁడు ఏదియేని యజ్ఞాంగమును విస్మరించును. విస్మరించుటయే అతనికి కలిగిన ఉపఘాతము. ఆ యుపఘాతమువలన అతఁడు ఆ ఋత్విక్సంఘము నుండి హీనుఁడగును. అతఁడు ఆ యజ్ఞాంగమును మఱచినపుడు త దనుష్ఠానమును తెలిసిన మఱియొకఁడు 'ఓయీ! నీవు ఈ యజ్ఞాంగమును విస్మరించితివి' అని చెప్పుటవలన విస్మరించిన యతఁడు అన్యుని ప్రబోధమువలన బాగుగ ననుష్ఠించును. ఈ చెప్పిన ఋత్విజుఁడు మాత్రము వివేచన రూపమైన అపరాధముచే బాగుగ అనుష్ఠించుచున్న ఋత్విజులనుండి హీనుఁ డగును. ఆ కారణమువలన అవివాక్యమైన ఈ దశమాహస్సునందు స్ఖలితానుష్ఠానముచే ఉపహతుఁడైన ఋత్విజునకు మఱియొక ఋత్విజుఁడు వికలాంగమును (విస్మృతాంగమును) చెప్పరాదు. ఇతర యాగములందు ప్రమాదవశమున ఒకఁడు విస్మరించిన యజ్ఞాంగమును మఱియొక తెలిసినయతఁడు అతనికి గుర్తుచేయుట యుండును. ఈ దశమాహస్సునందలి యజ్ఞమునందు మాత్రము విస్మృతమైన యజ్ఞాంగమును గుర్తింపఁజేయరాదు. వికలం చ తత్ వాక్యం వక్తవ్యం చేతి వివాక్యమ్. న విద్యతే వివాక్యం యస్మిన్ అహని, తత్ అహః అవివాక్యమ్. ఒక ఋత్విజుఁడు మఱచిన యజ్ఞాంగమును తెలిసిన మఱియొక ఋత్విజుఁడు గుర్తింపఁజేయరాదను ప్రతిషేధము ఈ మంత్రముచే విధించఁబడినది. పయనించుచున్న పురుషసంఘమునుండి విడిపోయిన పురుషుఁడు దృష్టాంతము. యజ్ఞాంగమును గుర్తింపఁజేసిన ఋత్విజుఁడు దార్ష్టాంతికుఁడు.

2. అర్థము: అథో=మఱియు, యజ్ఞస్య=యజ్ఞముయొక్క, సమృద్ధేన వై=సమృద్ధిచేతనే, దేవాః=దేవతలు, సువర్గం లోకమ్=స్వర్గలోకమును, ఆయన్=పొందిరి. యజ్ఞస్య=యజ్ఞముయొక్క, వ్యృద్ధేన=వైకల్యముచేత, అసురాన్=రాక్షసులను, పరాభావయన్=పరాభవమును పొందించిరి. ఇతి=అని, ఆహుః ఖలు=అభిజ్ఞులు చెప్పిరి కదా!. యజ్ఞస్య=యజ్ఞముయొక్క, సమృద్ధమ్=సమృద్ధి, యత్ వై ఖలు=ఏది అయితే కలదో, తత్=అది, యజమానస్య=యజమానునకు సంబంధించినది. వ్యృద్ధం యత్=వికల మైనదేది కలదో, తత్=అది, భ్రాతృవ్యస్య=శత్రువునకు సంబంధించినది. అవివాక్యే=అవివాక్యమైన, దశమే అహన్=ద్వాదశరాత్ర దశమాహస్సునందు, సః యః వై=ఏ యొక యజమానుఁడైనను, ఉపహన్యతే=అనుష్ఠాన లోపముచే ఉపఘాతమును పొందుచున్నాఁడో, సః ఏవ=అతఁడే, అతిరేచయతి=శాస్త్రీయానుష్ఠానము నతిక్రమించుచున్నాఁడు. బాహ్యాః=ఋత్విజులకంటె వెలుపల నున్నవారును, దృశీకవః=యజ్ఞమును చూచుటకు వచ్చినవారునగు, యే తే స్యుః=ఎవరైతే కలరో, తే=వారు, వి బ్రూయుః=వికలాంగమును గూర్చి చెప్పవలయును.

తాత్పర్యము: "పూర్వము దేవతలు యజ్ఞమును నిర్దుష్టముగ సమృద్ధముగ అనుష్ఠించి స్వర్గమును పొందిరి. యజ్ఞమును వికలముగ (వ్యృద్ధముగ) అనుష్ఠించిన రాక్షసులను పరాభవింపఁజేసిరి." అని యభిజ్ఞులు చెప్పిరి. కావున యజ్ఞసమృద్ధి వలన కలుగు ఫలము యజమానునకు చెందును. యజ్ఞముయొక్క వైకల్యమువలన కలుగు అల్పఫలము శత్రువునకు చెందును. అవివాక్యమైన దశమాహస్సునందు యజ్ఞానుష్ఠాన లోపమువలన ఉపహతుఁడైన యజమానుఁడే శాస్త్రీయానుష్ఠానము నతిక్రమించినవాఁడగును. అప్పుడుకూడ పూర్వోక్తవిధముగ వికలాంగమును స్మరింపఁజేసిన ఋత్విజునకు ప్రత్యవాయము కలుగును. కనుక ఆ ప్రత్యవాయము కలుగకుండుటకై ఋత్విజులు కాక, యజ్ఞమును చూచుటకు వచ్చినవారు యజ్ఞాంగానుష్ఠానమును మఱచిన యజమానునకు ఆ వికలాగమును గూర్చి చెప్పవలయును ఇట్లు చేసినచో ఋత్విజునకు ప్రత్యవాయము కలుగదు. వికలమైన యజ్ఞాంగము సమాహితము నగును. ఇచట పక్షాంతరము చెప్పఁబడినది.

3. అర్థము: తత్ర=యజ్ఞమును చూచుటకు వచ్చినవారిలో, న విన్దేయుః యది= ఋత్విగ్యజమానులు స్ఖలిత ప్రయోగాభిజ్ఞులు లభించనిచో, అన్తః సదసాత్=యజ్ఞభూమియొక్క మధ్యమందు కల ఋత్విక్కులచే, వ్యుచ్యమ్=వికలాంగము స్మరింపఁజేయఁదగినది.

తాత్పర్యము: ఋత్విగ్యజమానులకు యజ్ఞమును చూచుటకు వచ్చినవారిలో స్ఖలితప్రయోగమును (యజ్ఞాంగ వైకల్యమును) తెలిపినవారు లభించనిచో, యజ్ఞశాలలో ఉన్న ఇతర ఋత్విజులు యజ్ఞాంగ వైకల్యమును గూర్చి చెప్పవలయును. ఇది మఱియొక పక్షము.

4. అర్థము: తత్ర=యజ్ఞశాలలోని ఇతర ఋత్విజులలో, న విన్దేయుః యదీ=యజ్ఞాంగ వైకల్యమును తెలిసినవారిని పొందనిచో, గృహపతినా=యజమానునిచేత, వ్యృద్ధమ్=వికలాంగము స్మరింపఁజేయఁదగినది.

తాత్పర్యము: యజ్ఞశాలలో కూడ యజ్ఞాంగ వైకల్యమును తెలిసినవారు లభించనిచో అప్పుడు యజమానుఁడు యజ్ఞాంగ వైకల్యమును గుర్తింపఁజేయువలెను. ఇది ఇంకొక పక్షము.

5. అర్థము: తత్ వ్యృద్ధమేవ=ఆ యజ్ఞవికలాంగము అవశ్యము చెప్పఁదగినదియే (గుర్తింపఁజేయఁదగినదియే).

తాత్పర్యము: వేయేల! యజ్ఞమును చూచుటకు వచ్చినవారు కాని, యజ్ఞశాలలోని ఇతర ఋత్విజులు కాని, యజమానుఁడు కాని విస్మృతమైన యజ్ఞాంగమును తప్పక గుర్తింపఁజేయవలయును. వికలాంగము అవశ్యము వక్తవ్యమైనచో, దశమాహస్సు అవివాక్య మెట్లగును? అను ప్రశ్న కలుగుచున్నది. దశమాహస్సు వికలాంగ వచనము లేనిదని కదా 'అవివాక్య' పదమున కర్థము? వివాక్యము (వికలాంగవచనము) ప్రసక్తము కాని విధముగ దశమాహోనుష్ఠానము సావధాన బుద్ధితో చేయఁదగినదని యర్థము చెప్పవలయును. 'వివాక్యం వికలాంగవచనం యథా ప్రసక్తం న భవతి తథా సావధానై రనుష్ఠేయత్వాత్ ఇదమ్ అహః అవివాక్యమ్.' ద్వాదశరాత్రముయొక్క ఇతరాహస్సులందు వైకల్యము కలిగినచో అనాయాసముగ సమాధానము చెప్పవచ్చును. ఈ దశమాహస్సునందు సమాధానము దుశ్శకము కావున, అనుష్ఠాతలైన ఋత్విగ్యజమానులు అవశ్యము అప్రమత్తులై యుండవలయునని భావము. పూర్వోక్తములైన సర్వపక్షముల తాత్పర్యము ఇచట సంగృహీత మైనది.

6. అర్థము: అథ వా=అనంతరమే (మానసగ్రహ కాలమునందు), ఏతత్=ఈ దశమాహస్సునందు, సర్పరాజ్ఞియాః=సంచరించుచున్న ప్రాణిసముదాయమునకు రాజ్ఞియైన భూమికి సంబంధించిన, "ఋగ్భిః=భూమి ర్భూమ్నా" ఇత్యాది ఋక్కులచేత, స్తువన్తి=భూమిని స్తోత్రము చేయువలెను. ఇయం వై=ఈ భూమియే, సర్పతః=సంచరించుచున్న ప్రాణిజాతమునకు, రాజ్ఞీ=రాజ్ఞి. అస్యామ్=ఈ భూమియందు, యత్ కిం చ=ఏదియో కొంత ప్రాణిజాతమును, అర్చన్తి=ఇతర పురుషులు పూజించుచున్నారు. అన్వచః యత్=ఎవరు పూజించిరో, తేన=ఆ అర్చనీయార్చయితృ ప్రాణిస్వరూపముచేత ఇయమ్=ఈ భూమి, సర్పరాజ్ఞీ=(సర్పతః=సంచారం కుర్వతః సర్వస్య ప్రాణినః) సర్పరాజ్ఞి, భవతి=అగుచున్నది.
యదేవ కిం చ=ఏదియో కొంత ప్రాణికోటిని, తే=వారు, వాచా=వాక్కుచేత, అన్వచుః=(ఈ భూమియందు)పూజించిరో, అతోధి=ఈ భూమిపైని, అర్చితారః యత్=పూజింపువారు ఎవరు కలరో, తత్ ఉభయమ్=ఆ ఉభయ స్వరూపమును, (స్తోతారః వయమ్=స్తోతలమైన మేము), ఆప్త్వా=పొంది, అవరుధ్య=స్వాధీనము చేసికొని, ఉత్తిష్ఠామ=లేచెదము; ఇతి=అని, [ఏతాభిః ఋగ్భిః స్తోతౄణా మయ మభిప్రాయః=ఈ ఋక్కులచే స్తోత్రము చేయువారియొక్క అభిప్రాయము ఇది.]

తాత్పర్యము: అనంతరమే అనఁగా:-మానసగ్రహ కాలమునందు ఋత్విగ్యజమానులు భూమిని సర్పరాజ్ఞియైన భూమికి సంబంధించిన "భూమిర్భూమ్నా" ఇత్యాది ఋక్కులచేత స్తోత్రము చేయువలెను. ఈ భూమియే తనపైని సంచరించుచున్న ప్రాణికోటికి రాజ్ఞి యని వ్యవహరించఁబడుచున్నది. ఈ భూమియందు కొంత ప్రాణి సముదాయమును కొందఱు పురుషులు పూజించుచున్నారు. ఈ విధముగ ఈ భూమియందు పూజించువారు, పూజించఁబడువారును కలరు. కావున అంతటను అర్చనాది వ్యవహారమును చేయుచున్న ప్రాణికోటికి ఆధార మగుటచే ఈ భూమి సర్పరాజ్ఞి యని చెప్పఁబడుచున్నది. "భూమిర్భూమ్నా" ఇత్యాది ఋక్కులు సర్పరాజ్ఞియైన భూమికి సంబంధించినవి. ఈ మంత్రములు ప్రథమకాండమునందు పునరాధాన ప్రకరణమున సమామ్నాతము లైనవి. అచటఁ గల బ్రాహ్మణమునందు ఈ పేరుతో 'సర్పరాజ్ఞియా ఋగ్భి ర్గార్హపత్య మాదధాతి' అని వ్యవహరించఁబడినవి. కావున "భూమిర్భూమ్నా" ఇత్యాది ఋక్కులచే స్తుతించవలెను.

'ఈ భూమియందు కొంత ప్రాణి సమూహమును కొందఱు పురుషులు పూజించుచున్నారు. కనుక ఆ అర్చనీయులను అర్చకులను పొంది స్వాధీనము చేసికొని లేచెదము' అని ఈ ఋక్కులచే స్తోత్రము చేయువారి అభిప్రాయము. ఈ ద్వాదశాహస్సునందు మానసగ్రహ కాలమున స్తోత్రవిశేషము ఈ మంత్రమున విధించఁబడినది.

7. అర్థము: తాభిః=ఆ "భూమిర్భూమ్నా" అను ఋక్కులచే, మనసా=మనస్సుచే, స్తువతే=స్తోత్రము చేయవలెను. అశ్వరథః=అశ్వరథము, ఇమామ్=ఈ భూమిని, సద్యః=వెంటనే (ఒక దినమునందు), పర్యాప్తుమ్=అంతటను వ్యాపించుటకు, నార్హతి=సమర్థ మగుట లేదు. వా=లేదా, అశ్వతరీరథః=అశ్వతరీరథము, నార్హతి=సమర్థమగుట లేదు. మనః వై=మనస్సే, ఇమామ్=ఈ భూమిని, సద్యః=వెంటనే (ఒక్కదినమునందే), పర్యాప్తుమ్=అంతటను వ్యాపించుటకు, అర్హతి=సమర్థమగుచున్నది. మనః=మనస్సు, పరిభవితుమ్=అనిష్టమును సర్వమును తిరస్కరించుటకు, అర్హతి=సమర్థ మగుచున్నది.

తాత్పర్యము: పూర్వమంత్రమునందు చెప్పఁబడిన స్తోత్రము మానసిక స్తోత్రము. దశమాహస్సునందు మానసగ్రహము ప్రవృత్త మగుటవలన "భూమిర్భూమ్నా" ఇత్యాది ఋక్కులచే మనస్సుచే స్తోత్రము చేయవలెను. అశ్వరథము కాని, అశ్వతరీరథము కాని ఒక్కదినమున ఈ సమస్తభూమిని అంతటను వ్యాపించుటకు సమర్థము కాదు. మనస్సుమాత్రమే ఒక్కదినమున ఈ సమస్తభూమి నంతటను వ్యాపించుటకు సమర్థ మగును. మఱియు సర్వానిష్టమును తిరస్కరించుటకు మనస్సే సమర్థ మగును. మిక్కిలి బలము కలిగియున్న అశ్వములతో కూడియున్న రథము అశ్వరథము అనఁబడును. సంకీర్ణజాతులు అత్యంత బలయుక్తములునైన అశ్వములు అశ్వతరము లనఁబడును. అట్టి అశ్వతరములతో కూడియున్న రథము అశ్వతరీరథము అనఁబడును. ఇచట స్తోత్రాంతరములచే ఒకానొక విశేషము విధిచఁబడినది.

8. అర్థము: అథ=అనంతరము, (హోతా=హోత) బ్రహ్మ=బ్రహ్మశబ్దాభిధేయమైన చతుర్హోతృమంత్రమును వదన్తి=పలుకవలెను. ఋచః=ప్రయోక్తవ్యములైన ఋక్కులు, పరిమితాః వై=పరిమితములే. సామాని=సామములు, పరిమితాని=పరిమితములు. యజూంషి=యజుస్సులు, పరిమితాని=పరిమితములు. అథ=కాని, ఏతస్యైవ=ఈ బ్రహ్మశబ్దాభిధేయమైన హోతృమంత్రజాతమునకే, అన్తః=అంతము(పరిమితి), నాస్తి=లేదు. తత్=ఆ కారణమువలన, బ్రహ్మ=బ్రహ్మ శబ్దాభిధేయమైన హోతృమంత్ర సంఘమును, ప్రతిగృణతే=ప్రతిగరము చేయుటకు ఉద్యుక్తుఁడైన అధ్వర్యునికొఱకు, ఆచక్షీత=పలుకవలెననుట యేది కలదో, సః=అది, ప్రతిగరః=ప్రతిగరము.

తాత్పర్యము: ప్రతిగర మనఁగా:- స్తోత్రము చేయువానికి ప్రోత్సాహమును కలుగఁజేయుట. అధ్వర్యుఁడు ప్రతిగరము చెప్పు సమయమున హోత "పృథివీ హోతా ద్యౌ రధ్వర్యుః" ఇత్యాదికమైన (ఇది ఆరణ్యకాండామ్నాతము.)చతుర్హోత్ర మంత్రసంఘమును పలుకవలెను. ఈ చతుర్హోతృ మంత్ర సంఘముచే హోతృమంత్రము లన్నియు ఉపలక్షితము లైనవి. అందువలన ప్రతిగర విషయములుగా ఆరణ్యకాండమునందు ఆమ్నాతములైన దశహోత్రాది మంత్రము లనన్నింటిని హోత చెప్పవలయును. అది యంతయు ఇచట "బ్రహ్మ వదన్తి" అను వాక్యముచే విధించఁబడినది. మంత్రాంతరములను పరిత్యజించి బ్రహ్మ శబ్దాభిధేయమైన మంత్రసంఘమునే చెప్పుటలో హేతువు ఏమనఁగా:- ఋగ్రూపములైన మంత్రములు కొన్నిచోట్ల మాత్రమే ప్రయోక్తవ్యము లగుటచే అవి పరిమితములు. ఇట్లే సామములు యజుస్సులుకూడ క్వచిత్ ప్రయోక్తవ్యము లగుచచే పరిమితములు. బ్రహ్మ శబ్దాభిధేయమైన హోతృమంత్ర సంఘము బహుప్రదేశములందు ప్రయోక్తవ్య మగుటచే దీనికి అంతము(పరిమితి) లేదు. అందువలన బ్రహ్మ శబ్దాభిధేయమైన మంత్రజాతముయొక్క ప్రతిగరము కొఱకు ఉద్యుక్తుఁడైన అధ్వర్యుని కొఱకు హోత ఏ మంత్రసంఘమును పలుకునో ఆ మంత్రసంఘము ప్రతిగరము. ఇది అధ్వర్యుకర్తృక ప్రతిగరణక్రియకు కర్మభూతము. సూత్రకారుఁడు చెప్పిన "హోతా చతుర్హోతౄన్ వ్యాచష్టే" అను విషయము ఇచట విధించబడినది.

ప్రథమానువాకము సమాప్తము.

అథ సప్తమకాణ్డే తృతీయప్రపాఠకే ద్వితీయోఽనువాకః

మూలము: [1]బ్రహ్మవాదినో వదన్తి కిం ద్వాదశాహస్య ప్రథమేనాహ్నర్త్విజాం యజమానో వృఙ్క్త ఇతి తేజ ఇన్ద్రియమితి కిం ద్వితీయేనేతి ప్రాణానన్నాద్యమితి కిం తృతీయేనేతి త్రీనిమాల్లోకానితి కిం చతుర్థేనేతి చతుష్పదః పశూనితి కిం పఞ్చమేనేతి పఞ్చాక్షరాం పఙ్క్తిమితి కిగ్ం షష్ఠేనేతి షడృతూనితి కిగ్ం సప్తమేనేతి సప్తపదాగ్ం శక్వరీమితి (౧) కిమష్టమేనేత్యష్టాక్షరాం గాయత్రీమితి కిం నవమేనేతి త్రివృతగ్ం స్తోమమితి కిం దశమేనేతి దశాక్షరాం విరాజమితి కిమేకాదశేనేత్యేకాదశాక్షరాం త్రిష్టుభమితి కిం ద్వాదశేనేతి ద్వాదశాక్షరాం జగతీ మిత్యేతావద్వా అస్తి యావదేత ద్యావదేవాస్తి తదేషాం వృఙ్క్తే ॥(౨)॥

[శక్వరీమిత్యేకచత్వారిగ్ంశచ్చ॥]

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం సప్తమాష్టకే తృతీయ ప్రపాఠకే ద్వితీయోఽనువాకః॥౨॥

వేదార్థదీపిక

అవతారిక : ప్రథమానువాకమునందు ద్వాదశాహమునందలి అవివాక్య దశమాహస్సును గూర్చి వివరించఁబడినది. ఈ ద్వితీయానువాకమునందు ప్రశ్నోత్తరముల మూలమున అహీన ద్వాదశాహమునందలి ఆర్త్విజ్యమును నిందించుటద్వారా యాగకర్తయైన యజమానుని శ్రుతి ప్రశంసించుచున్నది.

1. అర్థము : ద్వాదశాహస్య=అహీన ద్వాదశాహ క్రతువుయొక్క, [అనుష్ఠాతా= అనుష్ఠానకర్తయైన] యజమానః=యజమానుఁడు, ఋత్విజామ్=ఋత్విజుల సంబంధియైన సర్వమును, వృఙ్క్తే=గ్రహించుచున్నాఁడు. ప్రథమేన అహ్నా=ద్వాదశాహము యొక్క ప్రథమాహానుష్ఠానముచేత, కిమ్=ఏ ఫలవిశేషమును గ్రహించును?, ఇతి=అని, బ్రహ్మవాదినః=, మంత్రజ్ఞులు, వదన్తి=అడుగుచున్నారు [అడిగిరి]. తేజః ఇన్ద్రియమ్=తేజస్సును, ఇంద్రియ సామర్థ్యమును, వృఙ్క్తే=గ్రహించును, ఇతి=అని, అభిజ్ఞః=అభిజ్ఞుఁడు, బ్రూయాత్= సమాధానము చెప్పవలెను. ద్వితీయేన=రెండవ అహస్సుచేత, కిమ్?=ఏ ఫలవిశేమును గ్రహించును? ఇతి బ్రహ్మవాదినః, వదన్తి. ప్రాణాన్=ప్రాణములను, అన్నాద్యమ్=శ్రేష్ఠమైన అన్నమును, వృఙ్క్తే ఇతి= గ్రహించునని, బ్రూయాత్. తృతీయేన కిమ్ ఇతి=తృతీయాహస్సుచే ఏ ఫలవిశేషమును గ్రహించునని, బ్రహ్మవాదినః వదన్తి. ఇమాన్ త్రీన్ లోకాన్ ఇతి=ఈ మూఁడు లోకములను, వృఙ్క్తే, ఇతి బ్రూయాత్. చతుర్థేన కిమ్ ఇతి=నాల్గవ అహస్సుచేత ఏ ఫలవిశేషమును గ్రహించునని, బ్రహ్మవాదినః, వదన్తి. చతుష్పదః పశూన్

వృఞ్జే ఇతి=నాలుగు పాదములు గల పశువులను గ్రహించుననీ, బ్రూయాత్. పఞ్చమేన కిమితి?=పంచమాహస్సుచే ఏ ఫలవిశేషమును గ్రహించుననీ బ్రహ్మవాదినః, వదన్తి. పఞ్చాక్షరాం పఙ్క్తిమ్ ఇతి=పంచాక్షర పాదాన్వితమైన పంక్తిచ్ఛందస్సుచే సాధ్యమైన ఫలమును గ్రహించుననీ, బ్రూయాత్. షష్ఠేన కిమితి!=షష్ఠాహస్సుచే ఏ ఫలవిశేషమును గ్రహించుననీ, బ్రహ్మవాదినః, వదన్తి. షట్ ఋతూన్ ఇతి=ఆరు ఋతువుల (ఫలముల)ను గ్రహించుననీ, బ్రూయాత్. సప్తమేన కిమితి?=సప్తమాహస్సుచే ఏ ఫలవిశేషమును గ్రహించుననీ, బ్రహ్మవాదినః, వదన్తి. సప్తపదాం శక్వరీమ్ ఇతి=సప్తాక్షర పాదాన్వితమైన శక్వరీ ఛ్ఛందస్సుచే సాధ్యమైన ఫలమును గ్రహిమననీ, బ్రూయాత్. అష్టమేన కిమితి?=అష్టమాహస్సుచే ఏ ఫలవిశేషమును గ్రహించుననీ, బ్రహ్మవాదినః వదన్తి. అష్టాక్షరాం గాయత్రీమ్ ఇతి=అష్టాక్షర పాదాన్విత గాయత్రీచ్ఛందస్సుచే సాధ్యమైన ఫలమును గ్రహించుననీ, బ్రూయాత్. నవమేన, కి మితి? బ్రహ్మవాదినః వదన్తి. త్రివృతం స్తోమమ్ ఇతి=త్రివృత్ స్తోమసాధ్యమైన ఫలమును గ్రహించుననీ, బ్రూయాత్. దశమేన, కిమితి, బ్రహ్మవాదినః, వదన్తి. దశాక్షరాం విరాజమ్ ఇతి=దశాక్షర పాదాన్విత విరాట్ ఛందస్సుచే సాధ్యమైన ఫలమును గ్రహించుననీ, బ్రూయాత్. ఏకాదశేన కిమితి?, బ్రహ్మవాదినః, వదన్తి. ఏకాదశాక్షరాం త్రిష్టుభమ్ ఇతి=ఏకాదశాక్షర పాదాన్విత త్రిష్టుప్ ఛందస్సుచే సాధ్యమైన ఫలమును గ్రహించుననీ, బ్రూయాత్. ద్వాదశేన, కిమితి, బ్రహ్మవాదినః, వదన్తి. ద్వాదశాక్షరాం జగతీమ్ ఇతి=ద్వాదశాక్షర పాదాన్విత జగతీ ఛ్ఛందస్సుచే సాధ్యమైన ఫలమును గ్రహించుననీ, బ్రూయాత్. యావత్ ఏతత్=ఈ ద్వాదశ వాక్యములచే చెప్పఁబడిన శ్రేయస్సు ఎంతయో, ఏతావత్ వై అస్తి=ఋత్విజులకు ఈ మాత్రము శ్రేయస్సే కలదు. ఏషామ్=ఈ ఋత్విజులకు, యావదేవ అస్తి=ఎంత పరిమితమైన శ్రేయస్సే కలదో, తత్=ఆ శ్రేయస్సును, యజమానః=యజమానుఁడు, వృఞ్జే=గ్రహించు(ను.)చున్నాఁడు.

తాత్పర్యము : తాత్పర్యము అర్థమునందే వివరించఁబడినది. సుగమము.

ద్వితీయానువాకము సమాప్తము.

అథ సప్తమకాణ్డే తృతీయప్రపాఠకే తృతీయోఽనువాకః

మూలము: [1]ఏష వా ఆప్తో ద్వాదశాహో యత్త్రయోదశరాత్రః సమానగ్ం హ్యేతదహ ర్యత్ప్రాయణీయ శ్చోదయ
నీయశ్చ [2]త్ర్యతిరాత్రో భవతి త్రయ ఇమే లోకా ఏషాం లోకానామాప్త్యై [3]ప్రాణో వై ప్రథమోఽతిరాత్రో
వ్యానో ద్వితీయోఽపానస్తృతీయః ప్రాణాపానోదానేష్వేవాన్నాద్యే ప్రతి తిష్ఠన్తి సర్వమాయుర్యన్తి య
ఏవం విద్వాగ్ంస త్రయోదశరాత్ర మాసతే [4]తదాహుర్వాగ్వా ఏషా వితతా (౧) యద్ద్వాదశాహస్తాం
వి చ్ఛిన్ద్యుర్యన్మధ్యేఽతిరాత్రం కుర్యురుపదాసుకా గృహపతే ర్వాక్స్యాదుపరిష్టా చ్ఛన్దోమానాం మహావ్రతం
కుర్వన్తి సంతతామేవ వాచమవ రున్ధతేఽనుపదాసుకా గృహపతే ర్వాగ్భవతి [5]పశవో వై ఛన్దోమా అన్నం
మహావ్రతం యదుపరిష్టా చ్ఛన్దోమానాం మహావ్రతం కుర్వన్తి పశుషు చైవాన్నాద్యే చ ప్రతి తిష్ఠన్తి ॥(౨)॥
[వి తతా త్రిచత్వారిగ్ంశచ్చ।]

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం సప్తమాష్టకే తృతీయ ప్రపాఠకే తృతీయోఽనువాకః ।3।

వేదార్థదీపిక

అవతారిక : ద్వితీయానువాకమునందు ద్వాదశాహయాజియొక్క ప్రశంస చేయఁబడినది. ఈ తృతీయానువాకమునందు త్రయోదశ రాత్ర క్రతువు చెప్పఁబడుచున్నది.

1. అర్థము : త్రయోదశరాత్రః యత్=విధాస్యమాన త్రయోదశరాత్ర క్రతువేది కలదో, ఏషః వై=ఇదియే, ఆప్తః ద్వాదశాహః=సంపూర్ణమైన ద్వాదశాహ క్రతువు. ప్రాయణీయః చ=ప్రాయణీయము, ఉదయనీయః చ=ఉదయనీయమును, సమానమే ఏతత్ - అహః హి=ద్వాదశాహస్సుతో సమానమైనదియే.

తాత్పర్యము : ఈ తృతీయానువాకమునందు విధించఁబడఁబోవు త్రయోదశరాత్రము ఇదియే సంపూర్ణమైన ద్వాదశాహము. పూర్వోక్త ద్వాదశాహముకంటె ఇది ఒక అహస్సు అధికముగ కలది, ఫలాధిక్యము కలదియు. కనుక ఈ త్రయోదశరాత్రము సంపూర్ణ ద్వాదశాహ మెట్లు అగును? అనఁగా:- ప్రాయణీయము ఉదయనీయము అను ఉభయము ద్వాదశాహము నందు వలె దీనియందును సమానము కనుక ఈ త్రయోదశరాత్రము సంపూర్ణ ద్వాదశరాత్రముగా ఉపచారము చేయఁబడినది.

2. అర్థము : త్ర్యతిరాత్రః భవతి=త్రయోదశరాత్ర క్రతువు మూఁడు అతిరాత్ర యాగములు కలది. ఇమే లోకాః=ఈ పృథివ్యాది లోకములు త్రయః=త్రిసంఖ్యాకములు. (ఏతత్=ఇది) ఏషాం లోకానామ్=ఈ ముల్లోకములయొక్క, ఆప్త్యై=ప్రాప్తికొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : ద్వాదశాహమునందు ప్రాయణీయము ఉదయనీయము అను రెండు యాగములు మాత్రము కలవు. ఈ త్రయోదశరాత్రమునందు మధ్యమున ఒకానొక అతిరాత్ర యాగము కలదు. ఈ పృథివ్యాది లోకములు మూఁడు కనుక త్రిత్వసంఖ్యాసామ్యముచే ఈ త్రయోదశరాత్రమువలన ముల్లోకముల ప్రాప్తి కలుగును. ఇచట ద్వాదశరాత్రమునందు లేని విశేషము ఈ త్రయోదశరాత్రమునందు కలదని చెప్పఁబడినది. "అతిరాత్రః పృష్ఠ్యః షడహః సర్వస్తోమోఽతిరాత్ర శ్చత్వార శ్ఛన్దో మా అతిరాత్రః ఇతి" అని సూత్రకారుఁడు అహఃక్లృప్తిని చూపించెను. చతుర్వింశ, చతుశ్చత్వారింశా, ష్టాచత్వారింశ రూపములైన మూఁడు ఛందోమములే కలవు కాని, అష్టాచత్వారింశము నావృత్తి చేసినచో నాలుగు ఛందోమములు సిద్ధించును],

3. అర్థము : ప్రథమః అతిరాత్రః=మొదటి అతిరాత్రము, ప్రాణః వై=ప్రాణ స్వరూపమే. ద్వితీయః=రెండవ అతిరాత్రము, వ్యానః=వ్యాన స్వరూపము. తృతీయః=మూఁడవ అతిరాత్రము, అపానః=అపాన స్వరూపము. యే=ఏ యజమానులు, ఏవమ్=ఈ విధముగ విద్వాంసః= తెలిసికొనినవారై త్రయోదశరాత్రమ్ ఆసతే=త్రయోదశరాత్ర క్రతువు ననుష్ఠించుచున్నారో, (తే=వారు), ప్రాణాపానోదానేషు ఏవ=ప్రాణాపానవ్యానోదాన సమానములందే, అన్నాద్యే=శ్రేష్ఠమైన అన్నమునందు, ప్రతితిష్ఠన్తి=ప్రతిష్ఠితు లగుచున్నారు. సర్వమ్ ఆయుః యన్తి=సంపూర్ణాయువును పొందుచున్నారు.

తాత్పర్యము : త్రయోదశరాత్రమునందలి ప్రథమాతిరాత్రము ప్రాణస్వరూపము. ద్వితీయాతిరాత్రము వ్యానస్వరూపము. తృతీయాతిరాత్రము అపానస్వరూపము. ఈ విధముగ తెలిసికొని త్రయోదశరాత్రము ననుష్ఠించినవారు ప్రాణాపానాదులందు, శ్రేష్ఠమైన అన్నమునందును ప్రతిష్ఠితు లగుదురు. త్రయోదశరాత్రము ననుష్ఠించవలెనని విధి. వ్యాన శబ్దముచే ఉదానాదులు ఉపలక్షితములు.

4. అర్థము : ద్వాదశాహః యత్=ద్వాదశరాత్రము ఏది కలదో, ఏషా వితతా వాక్ వై=ఇది విస్తీర్ణమైన వాక్స్వరూపమే. మధ్యే=షడహమునకు ఛందోమములకు మధ్యమందు, అతిరాత్రమ్=మఱియొక సర్వస్తోమాత్మకమైన అతిరాత్ర యాగమును, కుర్యుః యత్=చేయునెడల, తామ్=ఆ ద్వాదశరాత్రగతమైన క్లప్తమైన సంతత వాక్కును, విచ్ఛిన్ద్యుః=అనుష్ఠాతలు విచ్ఛిన్నము చేయువా రగుదురు. గృహపతేః=యజమానునియొక్క, వాక్=వాక్కు, ఉపదాసుకా=ఉపక్షయము కలదిగా, స్యాత్=అగును. [తద్దోష పరిహారాయ=ఆ దోషము పోవుటకై], ఛన్దోమానామ్ ఉపరిష్టాత్=ఛందోమములకు పిమ్మట, మహావ్రతమ్=సర్వస్తోమాతిరాత్ర రూపమైన మహావ్రతమును, కుర్వన్తి=చేయవలెను. [తదా=అప్పుడు, అనుష్ఠాతారః=అనుష్ఠాతలు], సంతతాం వాచమేవ=సంతతమైన వాక్కునే, అవరున్ధతే=పొందుదురు. గృహపతేః=యజమానునియొక్క, వాక్=వాక్కు, అనుపదాసుకా= ఉపక్షయము లేనిది, భవతి=అగును. తత్ ఆహుః=అని చెప్పుచున్నారు.

తాత్పర్యము : [సూత్రకారుఁడు శాఖాంతరము ననుసరించి మధ్యమమైన అతిరాత్రమునకు ఛందోమములకు అధోభాగమున స్థానమును నిర్దేశించెను. దానిని దూషించుచు శ్రుతి ఛందోమములకు పైని స్థానమును విధించుచున్నది.] ద్వాదశాహమునందలి అహస్సులందు కల స్తోత్ర శస్త్రములు ద్వాదశాహమునందు క్లప్తములై యుండుటచే ద్వాదశాహము విస్తీర్ణ వాక్స్వరూపమగుచున్నది. ఇట్లుండఁగా షడహమునకు ఛందోమములకు మధ్యమున అనుష్ఠాతము ఒక సర్వస్తోమరూపమైన అతిరాత్రము ననుష్ఠించినచో, ద్వాదశాహగత సంతతవాక్కును (విస్తీర్ణ వాక్స్వరూపమును)విచ్ఛిన్నము చేసినవారగుదురు. అప్పుడు యజమాని వాక్కు క్షీణించును. ఆ దోషము లేకుండుటకై ఛందోమములకు పైని ద్వాదశాహమునందలి అవివాక్యరూప దశమాహస్సునందు సర్వస్తోమరూపమైన అతిరాత్రము ననుష్ఠించవలెను. దీనియందు మహావ్రత ధర్మము అతిదేశించఁబడినదను అభిప్రాయముచే ఈ సర్వస్తోమాతిరాత్రము 'మహావ్రత' శబ్దముచే పేర్కొనఁబడినది. ఈ విధముగ అనుష్ఠించినవారు పూర్వోక్తమైన సంతతవాక్కునే పొందుదురు. యజమాని వాక్కు క్షీణించదు.

5. అర్థము : ఛన్దోమాః=ఛందోమములు, పశవః వై=పశుస్వరూపములే. మహావ్రతమ్=మహావ్రత శబ్దా భిహితమైన సర్వస్తోత్రాత్మకమైన అతిరాత్రము, అన్నమ్=అన్నస్వరూపము. ఛన్దోమానమ్ ఉపరిష్టాత్=ఛందోమములకు పైని, మహావ్రతం కుర్వన్తి యత్=సర్వస్తోమాతిరాత్ర రూపమైన మహావ్రతమును చేయునెడల, పశుషు చ=పశువులయందును, అన్నాద్యే చ=శ్రేష్ఠమైన అన్నమునందును, ప్రతితిష్ఠన్తి ఏవ=తప్పక ప్రతిష్ఠితు లగుదురు.

తాత్పర్యము : ఛందోమములు పశు స్వరూపములే. మహావ్రతము అన్నస్వరూపము. పశువులు ఉన్నప్పుడే అనంతరము ఘృతక్షీరాది రూపమైన అన్నద్యము యుక్తమగును. కావున అన్నరూపమైన మహావ్రత ధర్మక మగు అతిరాత్రమునకు ఉపరిభాగముననే అనుష్ఠానము న్యాయము. ఇచట ఉపరిష్టా దనుష్ఠానము ప్రకారాంతరముగ ప్రశంసితమైనది.

తృతీయానువాకము సమాప్తము.

అథ సప్తమకాణ్డే తృతీయప్రపాఠకే చతుర్థోఽనువాకః।

మూలము: [1]ఆదిత్యా అకామయన్తోభయో ర్లోకయో రృధ్నుయామేతి త ఏతం చతుర్దశరాత్ర మపశ్య న్తమాఽహర
న్తేనాయజన్త తతో వై త ఉభయో ర్లోకయో రార్ధ్నువ న్నస్మిగ్ంశ్చాముష్మిగ్ంశ్చ య ఏవం విద్వాగ్ంస
శ్చతుర్దశరాత్ర మాసత ఉభయోరేవ లోకయో రృధ్నువన్త్యస్మిగ్ం శ్చాముష్మిగ్ంశ్చ [2]చతుర్దశరాత్రో
భవతి సప్త గ్రామ్యా ఓషధయః సప్తాఽఽరణ్యా ఉభయీషా మవరుద్ధ్యై [3] యత్పరాచీనాని పృష్ఠాని
(౧)భవన్త్యముమేవ తై ర్లోకమభి జయన్తి యత్ప్రతీచీనాని పృష్ఠాని భవన్తీమమేవ తై ర్లోకమభి జయన్తి
[4]త్రయస్త్రిగ్ంశౌ మధ్యతఃస్తోమౌ భవతః సామ్రాజ్యమేవ గచ్ఛన్త్యధిరాజౌ భవతోఽధిరాజా ఏవ సమానానాం
భవన్త్యతిరాత్రావభితో భవతః పరిగృహీత్యై ॥(౨)॥

[పృష్ఠాని చతుస్త్రిగ్ంశచ్చ]

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం సప్తమాష్టకే తృతీయ ప్రపాఠకే చతుర్థోఽనువాకః ॥౪॥

వేదార్థదీపిక

అవతారిక: తృతీయానువాకమునందు త్రయోదశరాత్ర క్రతువు చెప్పఁబడినది. ఈ చతుర్థానువాకమునందు చతుర్దశరాత్ర క్రతువు చెప్పఁబడుచున్నది.

1. అర్థము : ఉభయోః లోకయోః=పృథివీ ద్యులోకములందు, ఋధ్నుయామ ఇతి=సమృద్ధి నొందుదుమని, ఆదిత్యాః=ఆదిత్యులు, అకామయన్త=కోరుకొనిరి. తే=వారు, ఏతం చతుర్దశరాత్రమ్=ఈ చతుర్దశరాత్ర క్రతువును, అపశ్యన్=సమృద్ధిప్రాప్తి సాధనముగఁ జూచిరి (తెలిసికొనిరి). తమ్ ఆహరన్=ఆ చతుర్దశరాత్ర సామగ్రిని సంపాదించిరి. తేన అయజన్త=ఆ చతుర్దశరాత్ర యాగము ననుష్ఠించిరి. తతః వై=ఆ చతుర్దశరాత్రానుష్ఠానమువలననే, తే=ఆ యాదిత్యులు, అస్మిన్ చ=ఈ భూలోకమునందును, అముష్మిన్ చ=ద్యులోకమునందును, ఉభయోః లోకయోః=రెండు లోకములందు, ఆర్ధ్నువన్=సమృద్ధి నొందిరి. యే=ఏ యజమానులు, ఏవమ్=ఈ విధముగ విద్వాంసః=తెలిసికొనినవారై, చతుర్దశరాత్రమ్ ఆ సత=చతుర్దశరాత్రము ననుష్ఠింతురో, తే=వారు, అస్మిన్ చ అముష్మిన్ చ=ఈ పృథివీ ద్యులోకములందును, ఉభయోః లోకయోః=ఉభయ లోకములందు, ఋధ్నువన్తి ఏవ=తప్పక సమృద్ధిని పొందుదురు.

తాత్పర్యము : పూర్వము ఆదిత్యులు ఈ భూలోకమునందు ద్యులోకమునందును సమృద్ధిని పొందవలెనని సంకల్పించి తత్సాధనముగ చతుర్దశరాత్రమును కనుఁగొనిరి. పిమ్మట ఆ యాదిత్యులు ఆ క్రతుసామగ్రిని సంపాదించి ఆ చతుర్దశరాత్రము ననుష్ఠించి ఆ యనుష్ఠానమువలననే భూలోక ద్యులోకములందు సమృద్ధిని సాధించిరి. ఇతరులుకూడ ఈ విధముగ తెలిసికొనినవారై ఈ చతుర్దశరాత్రము ననుష్ఠించినచో, నిశ్చయముగ ఈ యుభయలోకములందును సమృద్ధిని పొందుదురు. సమృద్ధిప్రాప్తికై చతుర్దశరాత్రము ననుష్ఠించవలెననెడి విధి ఇచట చెప్పఁబడినది.

2. అర్థము : చతుర్దశరాత్రః భవతి=చతుర్దశరాత్రక్రతువు పదునాలుగు అహస్సులు కలది అగుచున్నది. సప్త గ్రామ్యాః ఓషధయః=గ్రామ్యములైన ఓషధులు సప్త సంఖ్యాకములు. సప్త ఆరణ్యాః=అరణ్యములైన ఓషధులు సప్త సంఖ్యాకములు. ఉభయీషామ్=ఈ రెండువిధములైన ఓషధులయొక్క, అవరుద్ధ్యై=ప్రాప్తికొఱకు, ఏషః=ఈ చతుర్దశరాత్రము, భవతి=సంపన్నమగుచున్నది.

తాత్పర్యము : చతుర్దశరాత్ర క్రతువు పదునాలుగు అహస్సులందు అనుష్ఠించఁదగినది. ఓషధులు గ్రామ్యములు ఏఁడు విధములుగాను, ఆరణ్యములు ఏఁడు విధములుగాను ఉన్నవి. ఈ పదునాలుగు అహస్సులందు అనుష్ఠించఁబడిన క్రతువు వలన యజమానుఁడు చతుర్దశవిధములైన యోషధులను పొందును. ఇచట చతుర్దశరాత్ర గతాహస్సుల సంఖ్య ప్రశంసించఁబడినది.

3. అర్థము : పరాచీనాని=పరాచీనములైన, పృష్ఠాని యత్ భవన్తి=ఏ పృష్ఠ స్తోత్రములు కలవో, తైః=ఆ పృష్ఠస్తోత్రములచేత, అముం లోకమ్ ఏవ=స్వర్గలోకమునే, అభిజయన్తి=అంతటను జయించుదురు (పొందుదురు). ప్రతీ చీనాని=ప్రతీచీనములైన, పృష్ఠాని యత్ భవన్తి=పృష్ఠస్తోత్రములు ఏవి కలవో, తైః=ఆ స్తోత్రములచే, ఇమం లోకమ్ ఏవ=ఈ భూలోకమునే, అభిజయన్తి=అంతటను పొందుదురు.

తాత్పర్యము : రథంతర బృహత్ వైరూప వైరాజ శాక్వర రైవతము లనెడి సామములచే నిష్పన్నములైన స్తోత్రములు పృష్ఠస్తోత్రము లనఁబడును. చతుర్దశరాత్రమునందలి పదునాలుగు అహస్సులలో ఆద్యంతాహస్సులందు ప్రాయణీయోదయనీయ క్రతువిశేషములు అనుష్ఠించఁబడును. మిగిలిన పండ్రెండు అహస్సులలో మొదటి ఆఱు అహస్సులందు అనుక్రమముగ రథంతరాది నిష్పన్నములైన పృష్ఠస్తోత్రముల ననుష్ఠించవలెను. ఈ క్రమమున అనుష్ఠించఁబడిన పృష్ఠస్తోత్రములు పరాచీనము లనఁబడును. ఈ యనుష్ఠానముచే యజమానులు స్వర్గలోకమును జయింతురు. ఈ పూర్వోక్తానుక్రమమునకు విపరీతక్రమముగ అనఁగా రైవత శాక్వర వైరాజ వైరూప బృహత్ రథంతర సామములచే నిష్పన్నములైన పృష్ఠస్తోత్రములను మిగిలిన ఆఱురాత్రములందు అనుష్ఠించవలెను. ఈ యనుక్రమమున ననుష్ఠించఁబడిన పృష్ఠస్తోత్రములు ప్రతీచీనము లనఁబడును. ఏతదనుష్ఠానముచే యజమానులు భూలోకమును పొందుదురు. ప్రాయణీయోదయనీయముల మధ్యమున నుండెడి అహస్సులందు పరాచీన ప్రతీచీన పృష్ఠస్తోత్రముల ననుష్ఠించవలె ననెడి విధి యిచట చెప్పఁబడినది.

4. అర్థము : మధ్యతః=ద్వాదశాహస్సుల మధ్యమందు (షష్ఠ సప్తమాహస్సులందు), త్రయస్త్రింశౌ స్తోమౌ భవతః=నిరంతరముగ త్రయస్త్రింశ స్తోమములు సంపన్నము లగుచున్నవి. [తేన=దానిచే,] సామ్రాజ్యమునే, గచ్ఛన్తి=పొందుదురు. అధిరాజౌ భవతః=ఈ స్తోమములు ఇతర స్తోమములకు అధిరాజము లగుచున్నవి. (అతః=ఈ కారణమువలన యజమానాః=యజమానులు), సమానానామ్=సమానులలో, అధిరాజాః భవన్తి=అధిరాజులు అగుదురు.

తాత్పర్యము : ఈ చతుర్దశరాత్రమునే ఆరోహావరోహప్రకారముగ శ్రుతి ప్రశంసించుచున్నది. త్రివృత్ పంచదశ సప్తదశ ఏకవింశ త్రిణవ త్రయస్త్రింశ స్తోమములకు ఈ అనుక్రమము ఆరోహక్రమ మనఁబడును. త్రయస్త్రింశ త్రిణవ ఏకవింశ సప్తదశ పంచదశ త్రివృత్ అని యీవిధముగ నుండెడి క్రమము అవరోహక్రమ మనఁబడును. ద్వాదశాహస్సులలో ప్రథమాహస్సున త్రివృత్ స్తోమము ననుష్ఠించవలెను. ద్వితీయాహస్సునందు పంచదశ స్తోమము ననుష్ఠించవలెను. ఈ విధముగ తృతీయ చతుర్థ పంచమ షష్ఠాహస్సులందు వరుసగా సప్తదశ ఏకవింశ త్రిణవ త్రయస్త్రింశ

స్తోమముల ననుష్ఠించవలెను. ఈ క్రమమున అనుష్ఠించుటవలన షష్ఠాహస్సునందు త్రయస్త్రింశ స్తోమానుష్ఠానము ప్రాప్తమగుచున్నది. పిమ్మట అవరోహ క్రమమున సప్తమాది ద్వాదశాంతాద్యహస్సులందు త్రయస్త్రింశాది త్రివృదంత స్తోమము లనుష్ఠించఁబడుటవలన సప్తమాహస్సునందు త్రయస్త్రింశ స్తోమానుష్ఠానము ప్రాప్తమైనది. కనుక షష్ఠ సప్తమాహస్సులందు త్రయస్త్రింశ స్తోమము లనుష్ఠించఁబడును. ఏతదనుష్ఠానముచే యజమానులు సామ్రాజ్యమునే పొందుదురు. మఱియు ఈ షష్ఠ సప్తమాహస్సులందలి త్రయస్త్రింశ స్తోమములు ఇతర స్తోమములకు అధిరాజము లగును. అందువలన యజమానులు కూడ సాటివారిలో అధిరాజు లగుదురు.

5. అర్థము : పరిగృహీత్యై=అంతటను గ్రహించుటకై, అభితః=చతుర్దశరాత్రముయొక్క (అంతటను)ఆద్యంతములైన ప్రాయణీయోదయనీయాహస్సులందు, అతిరాత్రౌ=అతిరాత్ర యాగములు, భవతః=అనుష్ఠేయములు కావలెను.

తాత్పర్యము : చతుర్దశరాత్రము సంపూర్ణముగ గ్రహించఁబడుటకై ఆద్యంతములైన ప్రాయణీయోదయనీయాహస్సులందు అతిరాత్ర యాగముల ననుష్ఠించవలెను. ఇచట ప్రాయణీయోదయాహస్సులందు అతిరాత్ర యాగములు విహితము లైనవి.

చతుర్థానువాకము సమాప్తము.

అథ సప్తమకాణ్డే తృతీయప్రపాఠకే పఞ్చమోఽనువాకః

మూలము: [1]ప్రజాపతిః సువర్గం లోకమైత్తం దేవా అన్వాయన్తానాదిత్యాశ్చ పశవశ్చాన్వాయన్తే దేవా అబ్రువన్యాన్పశూ
నుపాజీవిష్మ త ఇమేఽన్వాగ్మన్నితి తేభ్య ఏతం చతుర్దశరాత్రం ప్రత్యౌహన్త ఆదిత్యాః పృష్ఠైః సువర్గం
లోకమాఽరోహ త్ర్యహాభ్యా మస్మిల్లోకే పశూన్ప్రత్యౌహ న్పృష్ఠైరాదిత్యా అముష్మిల్లోక ఆర్ధ్నువ
న్త్ర్యహాభ్యామస్మిన్(౧) లోకే పశవో [2] య ఏవం విద్వాగ్ంస శ్చతుర్దశరాత్ర మాసత ఉభయోరేవ
లోకయో రృధ్నువన్త్యస్మిగ్ం శ్చాముష్మిగ్ంశ్చ పృష్ఠై రేవాముష్మిల్లోక ఋధ్నువన్తి త్ర్యహాభ్యా మస్మిల్లోకే
[3]జ్యోతిర్గౌరా యురితి త్ర్యహో భవతీయం వావ జ్యోతిరన్తరిక్షం గౌరసావాయు రిమానేవ లోకాన
భ్యారోహన్తి [4] యదన్యతః పృష్ఠాని స్యుర్వివివథగ్ం స్యాన్మధ్యే పృష్ఠాని భవన్తి సవివధత్వాయ (౨)
ఓజో వై వీర్యం పృష్ఠాన్యోజ ఏవ వీర్యం మధ్యతో దధతే [5] బృహద్రథంతరాభ్యాం యన్తీయం వావ
రథం తరమసౌ బృహదాభ్యామేవ యన్త్యథో అనయోరేవ ప్రతి తిష్ఠన్త్యేతే వై యజ్ఞస్యాఞ్జసాయనీ స్రుతీ
తాభ్యామేవ సువర్గం లోకం యన్తి [6]పరాఞ్చో వా ఏతే సువర్గం లోక మభ్యారోహన్తి యే పరాచీనాని
పృష్ఠాన్యుపయన్తి ప్రత్యఙ్త్ర్యహో భవతి ప్రత్యవరూఢ్యా అథో ప్రతిష్ఠిత్యా ఉభయో ర్లోకయో రృద్ధ్వోత్తిష్ఠన్తి
[7]చతుర్దశైతాస్తాసాం యా దశ దశాక్షరా విరాడన్నం విరాడ్విరాజై వాన్నాద్యమవ రున్ధతే యా శ్చతస్ర
శ్చతస్రో దిశో దిక్ష్వేవ ప్రతి తిష్ఠన్త్య [8]తిరాత్రావభితో భవతః పరిగృహీత్యై ॥(౩)॥

[ఆర్ధ్నువన్త్ర్యహాభ్యా మస్మిన్త్సవివధత్వాయ ప్రతిష్ఠిత్యా ఏకత్రిగ్ంశచ్చ।]

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం సప్తమాష్టకే తృతీయ ప్రపాఠకే పఞ్చమోఽనువాకః ॥౫॥

వేదార్థదీపిక

అవతారిక : చతుర్థానువాకమునందు ఒక చతుర్దశరాత్రకతువు చెప్పఁబడినది. ఈ పంచమానువాకమునందు మఱియొక చతుర్దశరాత్ర క్రతువు చెప్పఁబడుచున్నది.

I. అర్థము : ప్రజాపతిః=ప్రజాపతి, సువర్గం లోకమ్=స్వర్గలోకమును, ఐత్=పొందెను. దేవాః=దేవతలు, తమ్ అను=ఆ ప్రజాపతి ననుసరించి, ఆయన్=వెళ్లిరి. తాన్ అను=ఆ దేవతల ననుసరించి, ఆదిత్యాః చ=ఆదిత్యులును, పశవశ్చ=పశువులును, ఆయన్=వెళ్లిరి. "యాన్ పశూన్ ఉప=ఏ పశువులను పొంది, (వయమ్=మనము), అజీవిష్మ=జీవించితిమో, తే ఇమే=ఆ యీ పశువులు. అను ఆగ్మన్=అనుసరించి వచ్చినవి." ఇతి=అని, తే దేవాః=ఆ దేవతలు, అబ్రువన్=సంభాషించుకొనిరి. తేభ్యః=ఆ పశువులకొఱకు, ఏతం చతుర్దశరాత్రమ్=ఈ చతుర్దశరాత్ర క్రతువును, ప్రత్యోహన్=ప్రత్యావృత్తి గుణ యుక్తమునుగ ననుష్ఠించిరి. తే ఆదిత్యాః=ఆ యాదిత్యులు, పృష్ఠైః=పృష్ఠ శబ్దాభిధేయములైన ఆఱు అహస్సులచేత, సువర్గం లోకమ్=స్వర్గలోకమును, ఆరోహన్=ఆరోహించిరి. త్ర్యహాభ్యామ్=ఆరోహావరోహ రూపములైన రెండు త్ర్యహ ములచే, దేవాః=దేవతలు, పశూన్=పశువులను, అస్మిన్ లోకే=ఈ భూలోకమునందు, ప్రత్యోహన్=ప్రతినివర్తములనుగా చేసిరి. ఆదిత్యాః=ఆదిత్యులు, పృష్ఠైః=పృష్ఠ శబ్దాభిధేయములైన అహస్సులచే, అముష్మిన్ లోకే=స్వర్గలోకమునందు, ఆర్ధ్నువన్=సమృద్ధిని పొందిరి. పశవః=పశువులు, త్ర్యహాభ్యామ్=త్ర్యహస్సులచే, అస్మిన్ లోకే=ఈ లోకమునందు, ఆర్ధ్నువన్=సమృద్ధి నొందినవి.

తాత్పర్యము : ప్రజాపతి స్వర్గమునకు వెళ్లఁగా దేవతలు కూడ వెంట వెళ్లిరి. వారి ననుసరించి ఆదిత్యులు పశువులు కూడ వెళ్లిరి. అప్పుడు దేవతలు "మనుష్యులతో కూడిన వారమై మనము పశువులను పొంది జీవించితిమి. ఆ పశువులు ఇప్పుడు మనతోఁగూడ స్వర్గమునకు వచ్చినవి. ఇక్కడకు వచ్చిన యాదిత్యులలోను పశువులలోను ఆదిత్యులు స్వర్గమునందు ఉందురు గాక. పశువులు వెనుకకు మఱలినవై భూలోకమునకు పోవలెను. అవి భూలోకమునకు మఱలి పోవుటకు ఏమి యుపాయము? అని" ఆలోచించి యా పశువులు మఱలి పోవుటకై ప్రత్యావృత్తి గుణ యుక్తమైన ఈ చతుర్దశరాత్ర క్రతువు ననుష్ఠించిరి. ఆదిత్యులు పృష్ఠాభిధేయములైన యాఱు అహస్సుల యనుష్ఠానముచేత స్వర్గమును పొంది అచట సమృద్ధి కలవారై యుండిరి. ఆరోహావరోహ రూపములైన రెండు త్ర్యహస్సుల యనుష్ఠానముచే దేవతలా పశువుల నీ భూలోకమునకు మఱలిపోవునట్లు చేసిరి. అవి భూలోకమును పొంది ఇచట సమృద్ధిమంతములై యున్నవి.

చతుర్దశరాత్ర క్రత్వనుష్ఠాన పద్ధతి:- మూఁడు అహస్సుల సమూహము త్ర్యహము. జ్యోతిష్టోమము గోష్టోమము ఆయుష్టోమము అను అహర్విశేషములు కలిసి త్ర్యహ మగును. ఇది ఆరోహక్రమముగ ఏర్పడిన త్ర్యహము. ఆయుష్టోమము గోష్టోమము జ్యోతిష్టోమము అను అహర్విశేషములు కలసి త్ర్యహ మగును. ఇది అవరోహ క్రమముగ నేర్పడిన త్ర్యహము. చతుర్దశరాత్రమునందలి పదునాలుగు అహస్సులలో ప్రథమాహస్సునందు అతిరాత్ర యాగము ననుష్ఠించవలెను. పిమ్మట మూఁడుఅహస్సులందు ఆరోహరూపమైన త్రిరాత్రము ననుష్ఠించవలెను. అనంతరము పృష్ఠ్యషడహమును ఆఱు అహస్సులందు అనుష్ఠించవలెను. పృష్ఠ్యషడహ మనఁగా:- ఆఱు అహస్సులందు పృష్ఠస్తోత్రముల ననుష్ఠించుటచే ఆ షడహమునకు పృష్ఠ్యషడహమని వైదిక వ్యవహారమేర్పడినది. పృష్ఠ్య షడహా నుష్ఠానానంతరము అవరోహ రూపమైన త్ర్యహము ననుష్ఠించవలెను. అటుపిమ్మట పదునాల్గవ యహస్సునందు అతిరాత్రము ననుష్ఠించవలెను. ఈ చతుర్దశరాత్రము ఈ విధముగ ప్రత్యావృత్తిగుణ యుక్తమైనది. దేవతలు ఈ విధముగ చతుర్దశరాత్రము ననుష్ఠించి పృష్ఠ్య షడహముచే ఆదిత్యులను స్వర్గమునం దుంచిరి. ఆరోహావరోహ రూప త్ర్యహానుష్ఠానముచే పశువులను భూలోకమునకు నివర్తింపఁజేసిరి.

2. అర్థము : యే=ఏ యజమానులు, ఏవమ్=ఈ విధముగ, విద్వాంసః=తెలిసికొనినవారై, చతుర్దశరాత్రమ్ ఆసత్=చతుర్దశరాత్ర క్రతువు ననుష్ఠింతురో, [అనుష్ఠించవలెనని విధి] అస్మిన్ చ=ఈ భూలోకమునందును, అముష్మిన్ చ=స్వర్గ లోకమునందును, ఉభయోః లోకయోః=రెండు లోకములందును ఋధ్నువన్తి ఏవ=నిశ్చయముగ సమృద్ధి కలవా రగుదురు. పృష్ఠైరేవ=పృష్ఠాభిధేయములైన అహస్సులచేతనే, అముష్మిన్ లోకే=స్వర్గలోకమునందు, ఋధ్నువన్తి=స మృద్ధు లగుదురు. త్ర్యహాభ్యామ్=ఆరోహావరోహ రూపములైన త్ర్యహములచేత, అస్మిన్ లోకే=ఈ భూలోకమునందు, ఋధ్నువన్తి=సమృద్ధు లగుదురు.

తాత్పర్యము : పూర్వోక్తవిధముగ తెలిసికొని యజమానులు చతుర్దశరాత్రము ననుష్ఠించవలెను. ఏతదష్ఠానముచే ఆ యజమానులు పృష్ఠ్య షడహముచే స్వర్గమునందును, ఆరోహావరోహరూపములైన త్ర్యహములచే ఈ భూలోకమునందును నిశ్చయముగ సమృద్ధి కలవారగుదురు. ఇచట అన్య చతుర్దశరాత్ర క్రతువు విధించఁబడినది.

3. అర్థము : జ్యోతిః=జ్యోతిష్టోమము; గౌః=గోష్టోమము, ఆయుః= ఆయుష్టోమము, ఇతి=అని, త్ర్యహః=(మొదటి)త్ర్యహము, భవతి= అగును. ఇయం వావ=ఈ భూమియే, జ్యోతి=జ్యోతిస్స్వరూపము. అన్తరిక్షమ్=అంతరిక్షము, గౌః=గోస్వరూపము. అసౌ= ద్యులోకము, ఆయుః=అయుస్స్వరూపము. [అనేన=ఈ త్ర్యహానుష్ఠానముచే, యజమానాః=ఈ యాగకర్తలు], ఇమాన్ లోకానేవ=ఈ పృథివ్యంతరిక్ష ద్యులోకములనే, అభ్యారోహన్తి=అంతటను ఆరోహింతురు (పొందుదురు).

తాత్పర్యము : ఇచట ఆరోహ రూపమైన ప్రథమ త్ర్యహము విధించఁబడినది. జ్యోతిష్టోమము గోష్టోమము ఆయుష్టోమము అను అహర్విశేషములు కలసి ప్రథమ త్ర్యహ మగును. ఈ భూమి జ్యోతిస్స్వరూపము. అంతరిక్షము గోస్వరూపము ద్యులోకము ఆయుస్స్వరూపము. ఈ త్ర్యహము ననుష్ఠించిన యజమానులు త్రిత్వసామ్యముచే ఈ ముల్లోకములను నిశ్చయముగ పొందుదురు.

4. అర్థము : అన్యతః పృష్ఠాని స్యుః యత్=చతుర్దశరాత్ర క్రతువునందు ఆదియందుఁగాని, అంతమునందుఁగాని పృష్ఠాఖ్యములైన అహస్సు లున్నచో, వివివధం స్యాత్=ఆ కర్మ వివివధ లక్షణ మగును. సవివధత్వాయ=వివధ సాదృశ్యముకొఱకు, మధ్యే=చతుర్దశరాత్ర క్రతు మధ్యమందు, పృష్ఠాని భవన్తి=పృష్ఠాఖ్యములైన అహస్సు లుండవలెను. పృష్ఠాని=పృష్ఠాఖ్య ములైన అహస్సులు, ఓజః వీర్యం వై=శరీరబల రూపములు, ఇంద్రియ సామర్థ్య రూపములును. [తత్=పృష్ఠములను మధ్యమం దనుష్ఠించుటవలన, యజమానాః=యజమానులు], ఓజః=శరీర బలమును, వీర్యమ్=ఇంద్రియ సామర్థ్యమును, మధ్యే=శరీర మధ్యమందు, దధతే ఏవ=నిశ్చయముగ ధరింతురు.

తాత్పర్యము : షడహగతములైన అహస్సులు ఇచట విధించఁబడినవి. వివధ మనఁగా ఇరువైపులందు సమాన క్షీరాజ్యాది భారముతో రెండు ఉట్టులు కలిగియున్న కావడిబద్ద యని యర్థము. ఆ కావడిబద్దకు ఏ ఒకవైపున అధిక భారము ఉన్నను ఆ కావడిని కొనిపోవుట అసాధ్యము. ఆ విధముగనే చతుర్దశరాత్ర క్రతువునందు పృష్ఠాఖ్యములైన అహస్సులు ఆ క్రతువునకు మధ్యభాగమునందే ఉండవలెను. ఆదియందుఁగాని, అంతమునందుఁగాని ఆ యాఱు అహస్సులు ఉన్నచో అది ఒకవైపున అధికభారము కలిగిన కావడిబద్దవంటి దగును. ఈ పృష్ఠాహస్సులు ఆఱును శరీర బలమునకు ఇంద్రియ సామర్థ్యమునకును హేతువు లగుటచే ఓజస్స్వరూపములు వీర్యస్వరూపములు నగును. కావున యజమానులు క్రతుమధ్యమునందలి ఆఱు (5, 6, 7, 8, 9, 10) అహస్సులను పృష్ఠాహస్సులుగ ననుష్ఠించినచో వారు శరీరమధ్యమున ఓజస్సును వీర్యమును తప్పక ధరింతురు.

5. అర్థము : బృహద్రథంతరాభ్యామ్=బృహద్రథంతర సామములచే, యన్తి=పృష్ఠస్తోత్రములను నిష్పన్నములు చేయవలెను. ఇయం వావ=ఈ భూమియే, రథంతరమ్=రథంతర సామ స్వరూపము. అసౌ=ద్యులోకము, బృహత్=బృహత్సామ స్వరూపము. (తదా=అప్పుడు,) ఆభ్యామేవ=ఈ భూ ద్యులోకములచేతనే, యన్తి=నిష్పన్నములు చేసినవా రగుదురు. అథో=మఱియు,

అనయోః=ఈ భూలోక ద్యులోకములందు, ప్రతితిష్ఠన్తి=ప్రతిష్ఠితు లగుదురు. ఏతే వై=ఈ బృహద్రథంతర సామములే, యజ్ఞస్య=యజ్ఞమునకు, అక్షుసాయనీ=చక్కఁగా సమాప్తిని పొందించునట్టి, స్రుతీ=మార్గములు. తాభ్యామేవ=ఆ బృహద్రథంతర సామముల చేతనే, సువర్గం లోకమ్=స్వర్గలోకమును, యన్తి=పొందుదురు.

తాత్పర్యము : పృష్ఠ్య షడహమునందు అనుష్ఠేయములైన త్రివృదాది స్తోత్రములు రథంతర బృహత్ వైరూప వైరాజ శాక్వర రైవత సామములచే నిష్పాద్యములని పూర్వము చోదకప్రాప్తమై యున్నది. దాని నపవదించి యిచట అన్య చతుర్దశరాత్ర గత పృష్ఠ్య షడహమునందలి పృష్ఠస్తోత్రములు బృహద్రథంతర సామములచేతనే నిష్పాద్యములు కావలెనని విధింపఁబడినది. పృష్ఠ్య షడహమునందలి ప్రథమ తృతీయ పంచమాహస్సులందు రథంతర సామముచే పృష్ఠస్తోత్రము నిష్పాదనీయము. ద్వితీయ చతుర్థ షష్ఠాహస్సులందు బృహత్సామముచే పృష్ఠస్తోత్రము నిష్పాదనీయమని వివేకము. వ్యాకరణశాస్త్రము ననుసరించి "బృహద్రథంతరాభ్యామ్" అని బృహచ్ఛబ్దము ప్రథమమున నిపతిత మైనది. రథంతర సామమే ప్రథమానుష్ఠేయము. ఇచట రథంతర బృహత్సామములు భూలోక ద్యులోక రూపములుగా వర్ణింపఁబడినవి. ఇట్లు చెప్పుటచే ఈ లోక ద్వయముచేతనే అనుష్ఠానము చేసినట్లగును. మఱియు నీ విధముగ అనుష్ఠించినవారు ఈ లోక ద్వయమునందు ప్రతిష్ఠితు లగుదురు. ఈ బృహద్రథంతర సామములే చక్కఁగా యజ్ఞమునకు సమాప్తిని పొందించు మార్గములు. ఆ సామములచేతనే అనుష్ఠాతలు స్వర్గలోకమును పొందుదురు.

65.అర్థము : యే=ఏ యజమానులు, పరాచీనాని పృష్ఠాని=అనుక్రమ గతములైన పృష్ఠాఖ్యములగు అహస్సులను, ఉపయన్తి=అనుష్ఠించుదురో, ఏతే=వీరు, పరాఞ్చః వై=ప్రత్యావృత్తి రహితులేయై, సువర్గం లోకమ్=స్వర్గలోకమును, అభ్యారోహన్తి=సంపూర్ణముగ నధిరోహింతురు. ప్రత్యవరూఢ్యై=ప్రత్యావృత్తికొఱకు, ప్రత్యఙ్ త్ర్యహః=ప్రత్యావృత్తి యుక్తమైన జ్యోతిష్టోమ గోష్టోమ ఆయుష్టోమాత్మక త్ర్యహము, భవతి=చేయఁదగినది కావలెను. అథో=మఱియు, ప్రతిష్ఠిత్యై=ప్రతిష్ఠకొఱకు, భవతి=అగును. ఉభయోః లోకయోః=భూలోక స్వర్గలోకములందు, ఋద్ధ్వా=సమృద్ధిని పొంది, ఉత్తిష్ఠన్తి=ఉత్కర్షముతో నుందురు.

తాత్పర్యము : దేవతలు చతుర్దశరాత్ర క్రతువు ననుష్ఠించినపుడు స్వర్గలోకమునందు ఆదిత్యుల స్థిరనివాసమునకై (ప్రత్యావృత్తి నివృత్తికై) పరాచీన పృష్ఠాభిధేయములైన షడహస్సులను అనుష్ఠించిరి. స్వర్గలోకమునుండి పశువులు భూలోకమునకు వచ్చుటకై (ప్రత్యావృత్తికై) ఆయుష్టోమ గోష్టోమ జ్యోతిష్టోమాత్మక త్ర్యహము ననుష్ఠించిరి. అందువలన ఆదిత్యులు స్వర్గలోకమున నుండిరి. పశువులు భూలోకమునకు వచ్చినవి. ఈ విషయము ఈ అనువాకమునందలి 1, 2, 3 వాక్యముల వ్యాఖ్యానమున వివరింపఁబడినది. ఈ త్ర్యహము ప్రత్యవరోహ రూప మైనది. కనుక స్వర్గలోకము నధిరోహింపఁగోరు యజమానులు పరాచీన రూప పృష్ఠాభిధేయములైన షడహముల ననుష్ఠింపవలెను. స్వర్గమునుండి ప్రత్యావృత్తిని గోరువారు పూర్వోక్తమైన త్ర్యహము ననుష్ఠింపవలెను.

చతుర్దశరాత్ర క్రతువును పదునాలుగు అహస్సులలో అనుష్ఠింపవలెను. ప్రథమాహస్సునందు అతిరాత్రమును, పిమ్మట వరుసగా ద్వితీయ తృతీయ చతుర్థాహస్సులందు జ్యోతిష్టోమ గోష్టోమ ఆయుష్టోమాత్మకమైన ఆరోహరూప త్ర్యహమును, అనంతరము వరుసగా ఆఱు దినములందు అనుష్ఠింపఁదగిన పృష్ఠ్యహమును, పిమ్మట వరుసగా మూఁడు దినములందు ఆయుష్టోమ గోష్టోమ జ్యోతిష్టోమాత్మక ప్రత్యవరోహరూప త్ర్యహమును, అంతమున చతుర్దశాహస్సునందు అతిరాత్రమును అనుష్ఠింపవలెను.

అర్థము : ఏతాః=ఈ చతుర్దశరాత్ర క్రతువునందలి రాత్రులు, చతుర్దశ=చతుర్దశ (14) సంఖ్యాకములు. తాసామ్=వానిలో, యాః దశ=ఏ రాత్రులు దశసంఖ్యాకములో, తాః= అవి, విరాట్=విరాట్ ఛందోరూపములు. విరాట్=విరాట్ ఛందస్సు, దశాక్షరా=పది అక్షరములు కలది. అన్నమ్=అన్నము, విరాట్=విరాట్ ఛందోరూపము. తత్=ఆ సంఖ్యా

సామ్యమువలన, విరాజైవ=విరాట్ ఛందస్సుచేతనే, అన్నాద్యమ్=శ్రేష్ఠమైన యన్నమును, అవరున్ధతే=పొందుదురు. యాః చతస్రః=మిగిలిన నాలుగురాత్రులు ఏవి కలవో, తాః=అవి, చతస్రః దిశః=సంఖ్యాసామ్యముచే చతుస్సంఖ్యాకములైన దిక్స్వరూపములు. అతః=ఈ కారణమువలన, దిక్ష్వేవ=నాలుగు దిక్కులందే, ప్రతితిష్ఠన్తి=ప్రతిష్ఠితు లగుదురు.

తాత్పర్యము : చతుర్దశరాత్ర క్రతుగతములైన మొదటి దశరాత్రులు సంఖ్యాసామ్యముచే దశాక్షరాత్మక విరాట్ ఛందస్స్వరూపములు. కనుక ఈ క్రతువు ననుష్ఠించిన యజమానులు విరాట్ ఛందస్సుచేతనే శ్రేష్ఠమైన అన్నమును పొందుదురు. మిగిలిన నాలుగు రాత్రులు నాలుగు దిక్కుల స్వరూపములు. చతుస్సంఖ్యా సామ్యమున యజమానులు నాలుగు దిక్కులందే ప్రతిష్ఠ కలవా రగుదురు. ఇచట అహర్గత సంఖ్య ప్రశంసించఁబడినది.

8. అర్థము : పరిగృహీత్యై=యజ్ఞఫల పరిగ్రహమునకై అభితః=చతుర్దశరాత్ర క్రతువుయొక్క ఆద్యంత దినములందు, అతిరాత్రౌ=అతి రాత్రములనెడి ప్రాయణీయో దయనీయ యాగములు, భవతః=అనుష్ఠించవలసినవి కావలెను.

తాత్పర్యము : యజ్ఞఫల పరిగ్రహమునకై చతుర్దశరాత్ర క్రతువుయొక్క ఆద్యంత దినములందు అతిరాత్ర యాగములను (ప్రాయణీయోదయనీయములను)అనుష్ఠించవలెను. ఇచట ప్రాయణీయోదయనీయములు విధించఁబడినవి.

పంచమానువాకము సమాప్తము.

అథ సప్తమకాణ్డే తృతీయప్రపాఠకే షష్ఠోఽనువాకః

మూలము: [1] ఇన్ద్రో వై సదృఙ్దేవతాభి రాసీత్స న వ్యావృత మగచ్ఛత్స ప్రజాపతి ముపాధావత్తస్మా ఏతం పఞ్చదశరాత్రం ప్రాయచ్ఛ త్తమాఽహర త్తేనాయజత తతో వై సోఽన్యాభి ర్దేవతాభి ర్వ్యావృత మగచ్ఛద్య ఏవం విద్వాగ్ంసః పఞ్చదశరాత్ర మాసతే వ్యావృతమేవ పాప్మనా భ్రాతృవ్యేణ గచ్ఛన్తి [2] జ్యోతిర్గౌరాయురితి త్ర్యహో భవతీయం వావ జ్యోతిరన్తరిక్షమ్ (౧) గౌరసావాయురేష్వేవ లోకేషు ప్రతితిష్ఠ [3] న్త్యసత్రం వా ఏతద్యదచ్ఛన్దోమం యచ్ఛన్దోమా భవన్తి తేన సత్రం దేవతా ఏవ పృష్ఠైరవ రున్ధతే పశూఞ్ఛన్దోమైః రోజో వై వీర్యం పృష్ఠాని పశవ శ్ఛన్దోమా ఓజస్యేవ వీర్యే పశుషు ప్రతి తిష్ఠన్తి [4] పఞ్చ దశరాత్రో భవతి పఞ్చదశో వజ్రో వజ్రమేవ భ్రాతృవ్యేభ్యః ప్ర హర [5] న్త్యతి రాత్రావభితో భవత ఇన్ద్రియస్య పరిగృహీత్యై ॥(౨)॥

[అన్తరిక్ష మిన్ద్రియస్యైకం చ ।]

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం సప్తమాష్టకే తృతీయ ప్రపాఠకే షష్ఠోఽనువాకః ।౬।

వేదార్థదీపిక

అవతారిక : పంచమానువాకమునందు ద్వితీయ చతుర్దశరాత్ర క్రతువు విధించఁబడినది. ఈ షష్ఠానువాకమునందు పంచదశరాత్ర క్రతువు విధించఁబడుచున్నది.

1. అర్థము: ఇన్ద్రః=ఇంద్రుఁడు, దేవతాభిః=ఇతర దేవతలతో, సదృఙ్ ఏవ=సమానుఁడుగానే, ఆసీత్=ఉండెను. వ్యావృతమ్=భేదమును (వ్యావృత్తిని), న అగచ్ఛత్=పొందలేదు. సః=ఆ యింద్రుఁడు, ప్రజాపతిమ్=ప్రజాపతిని, ఉపాధావత్=సేవించెను (పొందెను). తస్మై=ఆ యింద్రునికొఱకు, ఏతం పఞ్చదశరాత్రమ్=ఈ పంచదశరాత్ర క్రతువును, సః=ఆ ప్రజాపతి, ప్రాయచ్ఛత్=ఇచ్చెను (ఉపదేశించెను). ఇన్ద్రః=ఇంద్రుఁడు, తమ్=ఆ పంచదశరాత్ర సామగ్రిని, ఆహరత్=సంపాదించెను. తేన అయజత=ఆ పంచదశరాత్రము ననుష్ఠించెను. తతః వై=ఆ పంచదశరాత్రానుష్ఠానమువలననే, సః=ఆ యింద్రుఁడు, అన్యాభిః దేవతాభిః=ఇతరదేవతలతో, వ్యావృతమ్=వ్యావృత్తిని, అగచ్ఛత్=పొందెను. యే=ఏ యజమానులు, ఏవమ్=ఈ విధముగ, విద్వాంసః=తెలిసికొనినవారై, పఞ్చదశరాత్రమ్

ఆసతే=పంచదశరాత్ర యాగము ననుష్ఠింతురో, తే=వారు, పాప్మనా=పాపముతోడను, భ్రాతృవ్యేణ=శత్రువుతోడను, వ్యావృతమ్=వ్యావృత్తిని, గచ్ఛన్తి ఏవ=నిశ్చయముగ పొందుదురు.

తాత్పర్యము : పూర్వము ఇంద్రుఁడు దేవస్వామిత్వమున వర్తుఁడైనను స్వామిత్వమును పొందనివాఁడై ఇతర దేవతలతో సమానుఁడుగానే ఉండెను. అప్పుడతఁడు ప్రజాపతియొద్దకు పోయి ఆ ప్రజాపతియొక్క ఉపదేశము ననుసరించి పంచదశరాత్ర క్రతు సామగ్రిని సంపాదించి ఆ పంచదశరాత్ర యాగము-ననుష్ఠించెను. అతఁడు తదనుష్ఠానమువలననే ఇతర దేవతలచే భేదమును (దేవస్వామిత్వమును) పొందెను. ఈ విధముగ ఇతరులుకూడ పంచదశరాత్రరూప సత్రయాగము ననుష్ఠించి పాపముచేతను శత్రువుచేతను వ్యావృత్తులు కావలెను. బహు యజమాన కర్తృకము 'ఆసి' (ఆసతే) చోదనా విహితమునైన ద్వాదశరాత్రము సత్రయాగమని, ఏక యజమాన కర్తృకము 'యజతి' (యజతే) చోదనా విహితమునైన ద్వాదశరాత్రము అహీనమని (7.కా. 2.ప్ర. అ.10) పూర్వము వివరింపఁబడినది. ఇచట కూడ "య ఏవం విద్వాగ్ంసః పఞ్చదశరాత్ర మాసతే" అని బహుయజమానకర్తృక పంచదశరాత్రము 'ఆసి'చోదనా విహితము కనుక ఇది పంచదశరాత్ర రూప సత్రయాగము అగుచున్నది. ఇచట పంచదశరాత్రము విహితమైనది.

2\. అర్థము: తత్ర=ఆ పంచదశరాత్ర క్రతువునందు, జ్యోతిః గౌః ఆయుః ఇతి=జ్యోతిష్టోమము గోష్టోమము ఆయుష్టోమములని, త్ర్యహః=ఒక త్ర్యహము, భవతి=అనుష్ఠేయము కావలెను. ఇయం వావ=ఈ భూమియే, జ్యోతిః=జ్యోతిష్టోమము. అన్తరిక్షమ్=అంతరిక్షము, గౌః=గోష్టోమము, అసౌ=ద్యులోకము, ఆయుః=ఆయుష్టోమము. (తత్=ఆ త్ర్యహము ననుష్ఠించుటవలన, తే=ఆ యజమానులు. ఏషు లోకేషు ఏవ=ఈ పృథివ్యంతరిక్ష ద్యులోకములందే, ప్రతితిష్ఠన్తి=ప్రతిష్ఠితు లగుదురు.

తాత్పర్యము: ఈ పంచదశరాత్ర క్రతువునందు మూఁడు అహస్సులందు జ్యోతిష్టోమమును గోష్టోమమును ఆయుష్టోమమును అనుష్ఠించవలెను. ఈ మూఁడు అహస్సులకు త్ర్యహమని వ్యవహారము. ఏతదనుష్ఠానమువలన యజమానులు ఈ ముల్లోకములందు ప్రతిష్ఠితు లగుదురు. ఇచట ఒక త్ర్యహము విధింపఁబడినది.

3\. అర్థము: అచ్ఛన్దోమం యత్=ఏ పంచదశరాత్రము ఛందోమ (స్తోత్ర)రహితమగునో, ఏతత్=ఇది, అసత్రం వై=సత్రయాగమే కానిది, (భవేత్=అగును). ఛన్దోమాః భవన్తి యత్=ఈ పంచదశరాత్రమునందు ఛందోమము లున్నచో, తేన=దానిచే, సత్రం (భవతి)=ప్రశస్త సత్రయాగ మగును. పృష్ఠైః=పృష్ఠసంజ్ఞకములైన అహస్సులచే, దేవతాః ఏవ=దేవతలనే, అవరున్ధతే=పొందుదురు. చన్దోమైః=చందోమములచే, పశూన్=పశువులను, అవరున్ధతే=పొందుదురు, పృష్ఠాని=పృష్ఠసంజ్ఞకములైన అహస్సులు, ఓజః వీర్యం వై=ఓ జోరూపములు వీర్యరూపములే. ఛన్దోమాః=స్తోత్రములు, పశవః=పశురూపములు. (ఏతేన=ఏతదనుష్ఠానముచేత), ఓజసి=ఓజస్సునందు, వీర్యే=సామర్థ్యమునందు, పశుషు=పశువులందు, ప్రతితిష్ఠన్త్యేవ=నిశ్చయముగ ప్రతిష్ఠితు లగుదురు.

తాత్పర్యము: స్తోత్రములు లేని పంచదశరాత్రము అసత్ర యాగ మగును. స్తోత్రము లున్నచో ఆ యాగము ప్రశస్త సత్రయాగ మగును. పృష్ఠసంజ్ఞకములైన అహస్సులచే దేవతలను, స్తోత్రములచే పశువులను యాగకర్తలు నిశ్చయముగ పొందుదురు. పృష్ఠ్యషడహము ఓజోవీర్య రూపము. ఛందోమములు పశురూపములు. కనుక ఈ పంచదశరాత్రమునందు పృష్ఠ్యషడహమును, స్తోత్రములు కల నాలుగు అహస్సులను అనుష్ఠించిన యజమానులు నిశ్చయముగ ఓజస్సునందు సామర్థ్యమునందు పశువులందును ప్రతిష్ఠితు లగుదురు. కనుక నాలుగు అహస్సులందు స్తోత్రములను పృష్ఠ్యషడహమును అనుష్ఠించవలెనని ఇచట పృష్ఠ్యషడహము చతుస్స్తోత్రానుష్ఠానము విధించఁబడినవి. ఛందోమములను గూర్చి మూఁడవ సంపుటములోని 8 వ పుటయందు వివరించఁబడినది. పృష్ఠ్యషడహము ఈ కాండముననే పలుతావులందు వివరింపఁబడినది.

4. అర్థము: పఞ్చదశరాత్రః భవతి=పంచదశరాత్ర క్రతువు పదునైదు అహస్సులు కలది అగుచున్నది. పఞ్చదశస్తోమః=పంచదశస్తోమము, వజ్రః=వజ్రరూపము. [అనేన=ఈ సంఖ్యాసామ్యముచేత, ఏతదనుష్ఠాతారః=దీనిని అనుష్ఠించిన యజమానులు,] భ్రాతృవ్యేభ్యః=శత్రువులకొఱకు, వజ్రమేవ=వజ్రాయుధమునే, ప్రహరన్తి=ప్రహరించిన(ప్రయోగించిన)వా రగుదురు.

తాత్పర్యము: పంచదశరాత్ర క్రతువు పదునైదు అహస్సులలో అనుష్ఠేయ మగుచున్నది. పంచదశ స్తోమము హింసాహేతు వగుటచే వజ్రాయుధరూప మగుచున్నది. ఈ పంచదశ సంఖ్యాసామ్యముచే పంచదశరాత్రముకూడ వజ్రరూప మగుటచే దీని ననుష్ఠించిన యజమానులు తమశత్రువులపైని వజ్రప్రహారమునే చేసినవా రగుదురు. ఇచట క్రతుగతమైన అహస్సంఖ్య ప్రశంసించబడినది.

5. అర్థము: అభితః=పంచదశరాత్రముయొక్క ఆద్యంత దినములందు, అతిరాత్రౌ=అతిరాత్ర యాగములు (ప్రాయణీయోదయనీయములు) భవతః=అనుష్ఠేయములు కావలెను. (ఏతత్=ఈ అతిరాత్రానుష్ఠానము), ఇన్ద్రియస్య=ఇంద్రియ సామర్థ్యముయొక్క, పరిగృహీత్యై=పరిగ్రహమునకై, భవతి=అగుచున్నది.

తాత్పర్యము: ఈ పంచదశరాత్ర క్రతువుయొక్క ప్రథమ పంచదశాహస్సులందు అతిరాత్రయాగములను (ప్రాయణీయోదయనీయములను) అనుష్ఠించవలెను. ఏతదనుష్ఠానమువలన ఇంద్రియ సామర్థ్యము ప్రాప్తించును. ఇచట ప్రాయణీయోదయములు విధించబడినవి.

షష్ఠానువాకము సమాప్తము.

అథ సప్తమకాణ్డే తృతీయ ప్రపాఠకే సప్తమోఽనువాకః

మూలము: [1]ఇన్ద్రో వై శిథిల ఇవాప్రతిష్ఠిత ఆసీత్సోఽసురేభ్యోఽబిభేత్స ప్రజాపతి ముపాధావత్తస్మా ఏతం పఞ్చదశ
రాత్రం వజ్రం ప్రాయచ్ఛ త్తేనాసురా న్పరాభావ్య విజిత్య శ్రియమగచ్ఛ దగ్నిష్టుతా పాప్మానం నిరదహత
పఞ్చదశరాత్రేణౌజో బలమిన్ద్రియం వీర్య మాత్మన్నధత్త [2] య ఏవం విద్వాగ్ంసః పఞ్చదశరాత్ర మాసతే
భ్రాతృవ్యానేవ పరాభావ్య విజిత్య శ్రియం గచ్ఛన్త్యగ్నిష్టుతా పాప్మానం నిః (౧)దహన్తే పఞ్చదశరాత్రేణౌజో
బలమిన్ద్రియం వీర్య మాత్మన్దధత [3] ఏతా ఏవ పశవ్యాః పఞ్చదశ వా అర్ధమాసస్య రాత్రయోఽర్ధమాసశః
సంవత్సర ఆప్యతే సంవత్సరం పశవోఽనుప్ర జాయన్తే తస్మాత్పశవ్యా [4] ఏతా ఏవ సువర్గ్యాః పఞ్చదశ
వా అర్ధమాసస్య రాత్రయో ఽర్ధమాసశః సంవత్సర ఆప్యతే సంవత్సరః సువర్గో లోకస్తస్మా త్సువర్గ్యా
[5] జ్యోతిర్గౌరాయురితి త్ర్యహో భవతీయం వావ జ్యోతిరన్తరిక్షమ్ (౨) గౌరసావాయు రిమానేవ
లోకానభ్యారోహన్తి [6]యదన్యతః పృష్ఠాని స్యుర్వివివధగ్ం స్యాన్మధ్యే పృష్ఠాని భవన్తి సవివధత్వాయౌజో వై
వీర్యం పృష్ఠాన్యోజ ఏవ వీర్యం మధ్యతో దధతే బృహద్రథంతరాభ్యాం యన్తీయం వావ రథంతరమసౌ
బృహదాభ్యామేవ యన్త్యథో అనయోరేవ ప్రతి తిష్ఠన్త్యేతే వై యజ్ఞస్యాఞ్జసాయనీ స్రుతీ తాభ్యామేవ
సువర్గం లోకమ్ (3) యన్తి [7]పరాఞ్చో వా ఏతే సువర్గం లోక మభ్యారోహన్తి యే పరాచీనాని
పృష్ఠాన్యుపయన్తి ప్రత్యఙ్త్ర్యహో భవతి ప్రత్యవరూఢ్యా అథో ప్రతిష్ఠిత్యా ఉభయో ర్లోకయో రృద్ధ్వోత్తిష్ఠన్తి
[8]పఞ్చదశైతా స్తాసాం యా దశ దశాక్షరా విరాడన్నం విరాడ్విరాజైవాన్నాద్యమవ రున్ధతే యాః పఞ్చ

పఞ్చ దిశో దిక్ష్వేవ ప్రతి తిష్ఠన్త్యతిరాత్రా వభితో భవత ఇన్ద్రియస్య వీర్యస్య ప్రజాత్యై పశూనాం పరిగృహీత్యై ॥(४)॥

[గచ్ఛన్త్యగ్నిష్టుతా పాప్మానం నిరన్తరిక్షం లోకం ప్రజాత్యై ద్వే చ]

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం సప్తమాష్టకే తృతీయ ప్రపాఠకే సప్తమోఽనువాకః ॥౭॥

వేదార్థదీపిక

అవతారిక: షష్ఠానువాకమునందు ప్రథమ పంచదశరాత్ర మభిహిత మైనది. ఈ సప్తమానువాకమునందు ద్వితీయ పంచదశరాత్రము విధించఁబడుచున్నది.

1.అర్థము: ఇన్ద్రః వై=ఇంద్రుఁడే, శిథిలః ఇవ=యుద్ధము చేయుట కసమర్థుఁడైన దరిద్రునివలె, అప్రతిష్ఠితః=స్థానరహితుఁడై, ఆసీత్=ఉండెను. సః=ఆ యింద్రుఁడు, అసురేభ్యః=అసురుల వలన, అబిభేత్=భయపడెను. సః=ఆ యింద్రుఁడు, ప్రజాపతిమ్=ప్రజాపతిని, ఉపాధావత్=పొందెను (సేవించెను). ప్రజాపతిః=ప్రజాపతి, తస్మై=ఆ యింద్రునికొఱకు, ఏతం పఞ్చదశరాత్రమ్=ఈ ద్వితీయ పంచదశరాత్ర క్రతువును, వజ్రమ్=వజ్రతుల్యమును, ప్రాయచ్ఛత్=ఒసఁగెను (ఉపదేశించెను). తేన=ఆ ద్వితీయ పంచదశరాత్రముచేత, అసురాన్=రాక్షసులను, పరాభావ్య=తిరస్కరించి, విజిత్య=జయించి, శ్రియమ్=సంపదను, అగచ్ఛత్=పొందెను. అగ్నిష్టుతా=ద్వితీయ పంచదశరాత్ర క్రతువునందలి అగ్నిష్టుత్ అను పేరు గల ద్వితీయాహస్సుచేత, పాప్మానమ్=స్వశైథిల్య హేతువైన పాపమును, నిరదహత=దగ్ధము చేసెను. పఞ్చదశరాత్రేణ=అవశిష్టమైన పంచదశరాత్ర క్రతుభాగముచేత, ఓజః=బలహేతువైన ఓజోరూప సప్తమధాతు విశేషమును, బలమ్=శారీర బలమును, ఇన్ద్రియమ్=ఇంద్రియ పాటవమును, వీర్యమ్=యుద్ధమునందు విజయోత్సాహమును, ఆత్మన్=తనయందు, అధత్త=ధరించెను.

తాత్పర్యము: ఒకానొకప్పుడు ఇంద్రుఁడు యుద్ధము చేయుట కసమర్థుఁడు, సేనారహితుఁడు, ఏకాకియునగు దరిద్రునివలె ఒకచోట నుండుటకు అసురోపద్రవ రహితమైన స్థానము లభించనివాఁడై యుండెను. అప్పుడతఁడు ప్రజాపతియొద్దకు పోయి అతనిని సేవించెను. ప్రజాపతి ఆ యింద్రునకు వజ్రసమానమైన ద్వితీయ పంచదశరాత్ర క్రతువు నుపదేశించెను. అనంతర మా యింద్రుఁ డా పంచదశరాత్ర క్రతువు ననుష్ఠించి తదనుష్ఠానముచేత రాక్షసులను పరాభవించి జయించి సంపదను పొందెను. మఱియు నతఁడు పంచదశరాత్ర క్రతువునందలి అగ్నిష్టుత్ అను ద్వితీయాహస్సుచేత తన శైథిల్యమునకు హేతువైన పాపమును దహింపఁజేసెను. మిగిలిన పంచదశరాత్ర క్రతుభాగముచేత ఓజో బలేంద్రియ వీర్యములను తనయందు ధరించెను. ఇచట ద్వితీయ పంచదశరాత్రము చెప్పఁబడినది.

2. అర్థము: యే=ఏ యజమానులు, ఏవమ్=ఈ విధముగ విద్వాంసః=తెలిసికొనినవారై, పఞ్చదశరాత్రమ్ ఆసతే=పంచదశరాత్ర సత్రయాగము ననుష్ఠింతురో, (తే=వారు), భ్రాతృవ్యాన్=శత్రువులను, పరాభావ్య=పరిభవించి, విజిత్య=జయించి, శ్రియమ్=సంపదను, గచ్ఛన్తి ఏవ=నిశ్చయముగ పొందుదురు. అగ్నిష్టుతా=అగ్నిష్టుదాఖ్యమైన ద్వితీయాహస్సుచేత, పాప్మానమ్=దారిద్ర్య హేతువైన పాపమును, నిర్దహన్తే=నిశ్శేషముగ దహింపఁజేయుదురు. పఞ్చదశరాత్రేణ=అవశిష్టమైన పంచదశరాత్ర క్రతుభాగముచేత, ఓజః బలమ్ ఇన్ద్రియమ్ వీర్యమ్=ఓజో బలాదులను, ఆత్మన్=తమయందు, దధతే=ధరింతురు.

తాత్పర్యము: ఇంద్రునివలె ఇతర యజమానులు కూడ ఫలమును పొందుదురు. శేషము సుగమము. ఇచట వేదనము ప్రశంసించఁబడినది.

3. అర్థము: ఏతాః ఏవ=ఈ క్రతువునందలి పంచదశరాత్రులే, పశవ్యాః=పశువులకు హితములు. అర్ధమాసస్య=అర్ధమాసమునకు, రాత్రయః=రాత్రులు, పఞ్చదశ వై=పదునైదే. అర్ధమాసశః=అర్ధమాసము ద్వారా, సంవత్సరః=సంవత్సరము, ఆప్యతే=పొందఁబడుచున్నది. సంవత్సరమ్ అను=సంవత్సరము ననుసరించి, పశవః=పశువులు, ప్రజాయన్తే=ప్రకర్షముగా పుట్టుచున్నవి. తస్మాత్=ఆ కారణమువలన, పశవ్యాః=ఆ పంచదశ రాత్రులు సంఖ్యామూలమున పశుహేతువులైనవి.

తాత్పర్యము: ఈ పంచదశరాత్ర క్రతువునందలి పదునైదురాత్రులు పసుప్రాప్తి హేతువు లగుటచే పశుహితము లగుచున్నవి. ఎట్లనఁగా:- ఒక అర్ధమాసమునందు పదునైదు రాత్రు లుండును. ఆ అర్ధమాసము క్రమముగ ఉంటున్నదై (ఆవృత్తమగుచు) సంవత్సర మగుచున్నది. పసువులు సంవత్సరమాత్రము మాతృగర్భమునందుండి బాగుగ పుట్టుచున్నవి. కావున ఆ పంచదశ రాత్రులు సంఖ్యామూలమున పశుహేతువు లైనవి. ఇచట ఈ పంచదశరాత్ర క్రతువునందలి పంచదశ రాత్రులు ప్రశంసించఁబడినవి.

4.అర్థము: ఏతాః ఏవ=ఈ పంచదశరాత్ర క్రతుగత పంచదశరాత్రులే, సువర్గ్యాః=స్వర్గప్రాప్తి హేతువు లగుటచే స్వర్గహితములు. అర్ధమాసస్య, రాత్రయః, పఞ్చదశ వై అర్ధమాసశః, సంవత్సరః, ఆప్యతే. (అర్థము పూర్వోక్తము.) సంవత్సరః=సంవత్సరము, సువర్గః లోకః=వసంతకాలీన జ్యోతిష్టోమానుష్ఠానము ద్వారా స్వర్గలోక ప్రాప్తి హేతువు. తస్మాత్=ఆ కారణమువలన, సువర్గ్యాః=పంచదశరాత్రులు స్వర్గహితములు.

తాత్పర్యము: ఈ మంత్రభాగమునకు అర్థతాత్పర్యములు మూఁడవ మంత్రభాగమునకు వలెనే తెలిసికొనఁదగినవి. సంవత్సరమునందలి వసంత ఋతువునందు జ్యోతిష్టోమ యాగము ననుష్ఠింతురు. ఆ యనుష్ఠానముచే స్వర్గము లభించును. కావున సంవత్సరము వసంతకాలీన జ్యోతిష్టోమానుష్ఠానము మూలమున స్వర్గలోక ప్రాప్తిహేతు వగుచున్నది. కావున ఈ క్రతువునందలి పంచదశ రాత్రులు సంఖ్యాద్వారా స్వర్గలోక హితము లగుచున్నవి. ఇచట క్రతుగత రాత్రులు ప్రకారాంతరముగ ప్రశంసించఁబడినవి.

5. అర్థము: జ్యోతిః, గౌః, ఆయుః, ఇతి, త్ర్యహః, భవతి. ఇయం వావ, జ్యోతిః. అన్తరిక్షమ్, గౌః. అసౌ, ఆయుః. ఇమాన్ లోకానేవ, అభ్యారోహతి. [ఈ మంత్రము పంచమానువాకమునందు వ్యాఖ్యానించఁబడినది. అర్థతాత్పర్యములు అవియే.]

వివరణము: ఇఁక ద్వితీయ పంచదశరాత్ర క్రతుగతములైన అహర్విశేషములు విధింపఁదగియున్నవి. వానిలో 'అగ్నిష్టుత్' అనెడి అహస్సు రెండవ మంత్రభాగమున స్తుతిరూపమున విధించఁబడినది. అందు "అగ్నిష్టుతా పాప్మానం నిరదహత" అని స్తుతించఁబడినది. ఈ అయిదవ మంత్రభాగమున ఒక త్ర్యహము విధించఁబడినది. ఇది ఆరోహరూప త్ర్యహము.

6. అర్థము: అన్యతః పృష్ఠాని స్యుః యత్, వివివధం స్యాత్. సవివధత్వాయ, మధ్యే, పృష్ఠాని, భవన్తి. పృష్ఠాని, ఓజః వీర్యం వై, తత్, ఓజః, వీర్యమ్, మధ్యే, దధతే ఏవ. బృహద్రథంతరాభ్యామ్, యన్తి. ఇయం వావ, రథంతరమ్. అసౌ, బృహత్. తదా, ఆభ్యామేవ, యన్తి. అథో, అనయోః, ప్రతి తిష్ఠన్తి. ఏతే వై, యజ్ఞస్య, అఞ్జసాయనీ, స్రుతీ. తాభ్యామేవ, సువర్గం లోకమ్, యన్తి. ఈ మంత్రమునకు అర్థసమన్వయము (ఖండాన్వయము)మాత్రము చూపఁబడినది. అర్థతాత్పర్యములను పంచమానువాకమునందలి చతుర్థ పంచమ మంత్రముల వ్యాఖ్యానమునందు చూడవలెను. ఇచట పృష్ఠ్య షడహగతములైన అహస్సులు విధించఁబడినవి.

7. అర్థము: యే, ప్రతీచీనాని పృష్ఠాని, ఉపయన్తి, ఏతే, పరాఞ్చః వై. సువర్గం లోకమ్, అభ్యారోహన్తి. ప్రత్యవరూఢ్యై, ప్రత్యఙ్ త్ర్యహః, భవతి. అథో, ప్రతిష్ఠిత్యై, భవతి. ఉభయోః లోకయోః, ఋద్ధ్వా, ఉత్తిష్ఠన్తి. దీని యర్థతాత్పర్యములను పంచమానువాకమునందలి 6 వ మంత్ర వ్యాఖ్యానమునందు చూడవలెను. పూర్వము 5 వ మంత్రమున ఆరోహ రూప త్ర్యహము విధించఁబడినది. ఇచట అవరోహ రూప త్ర్యహము విధించఁబడినది.

8. అర్థము: ఏతాః=ఈ పంచదశరాత్ర క్రతువునందలి రాత్రులు, పఞ్చదశ=పంచదశ (15) సంఖ్యాకములు. తాసామ్, యాః దశ, తాః, విరాట్. విరాట్, దశాక్షరా. అన్నమ్, విరాట్. తత్, విరాజైవ, అన్నాద్యమ్, అవరున్ధతే. యాః పఞ్చ=మిగిలిన అయిదు రాత్రులు ఏవి కలవో, తాః=అవి, పఞ్చ దిశః=సంఖ్యాసామ్యముచే పంచసంఖ్యాకములైన దిక్స్వరూపములు. అతః, దిక్ష్వేవ=అయిదు దిక్కులందే, ప్రతి తిష్ఠన్తి=ప్రతిష్ఠితు లగుదురు. ఈ మంత్రభాగమునకు అర్థతాత్పర్యములను పంచమానువాకమునందలి ఏడవ (7) మంత్రవ్యాఖ్యానమునందు చూడవలెను. అచట నాలుగు దిక్కులు చూపఁబడినవి. ఇచట అయిదు దిక్కులు చూపఁబడినవి. అనఁగా:- ప్రాచ్యాది దిక్కులు నాలుగు. ఊర్ధ్వదిక్కు అయిదవదిగా గ్రహించవలెను. ఇచట క్రతుగత రాత్రి సంఖ్య ప్రశంసించఁబడినది.

9. అర్థము: ఇన్ద్రియస్య=ఇంద్రియ పాటవముయొక్క, వీర్యస్య=ఉత్సాహముయొక్క, ప్రజాయై=సంతానముయొక్క, పశూనామ్=పశువులయొక్క, పరిగృహీత్యై=పరిగ్రహము (ప్రాప్తి)కొఱకు, అభితః=పంచదశరాత్ర క్రతువుయొక్క ఆద్యంతములైన అహస్సులందు, అతిరాత్రౌ=అతిరాత్ర యాగములు, భవతః=అనుష్ఠేయములు కావలెను.

తాత్పర్యము: ఈ పంచదశరాత్ర క్రతువుయొక్క ఆద్యంతాహస్సులందు అతిరాత్ర యాగములను (ప్రాయణీయోదయనీయములను) అనుష్ఠించవలెను. ఏతదనుష్ఠానమువలన ఇంద్రియ పాటవము, ఉత్సాహము, సంతానము, పసువులు లభించును. ఇచట ప్రాయణీయోదయనీయములు విహితము లైనవి. ఈ పంచదశరాత్ర క్రతువునందు ఆద్యంతాహస్సులు రెండును ప్రాయణీయోదయనీయములు. ద్వితీయాహస్సు అగ్నిష్టుత్తు. తృతీయ చతుర్థ పంచమాహస్సులు మూఁడును ఆరోహ త్ర్యహము. షష్ఠ సప్తమ అష్టమ నవమ దశమ ఏకాదశాహస్సులు ఆఱును పృష్ఠ్యషడహము. ద్వాదశ త్రయోదశ చతుర్దశాహస్సులు మూఁడును ప్రత్యవరోహ త్ర్యహము.

సప్తమానువాకము సమాప్తము.

అథ సప్తమకాణ్డే తృతీయ ప్రపాఠకేఽష్టమోఽనువాకః

మూలము: [1]ప్రజాపతి రకామయతాన్నాదః స్యామితి స ఏతగ్ం సప్తదశరాత్ర మపశ్య త్తమాహర త్తేనాయజత తతోవై సోఽన్నాదోఽభవద్య ఏవం విద్వాగ్ంసః సప్తదశరాత్ర మాసతేఽన్నాదా ఏవ భవన్తి [2]పఞ్చాహో భవతి పఞ్చ వా ఋతవః సంవత్సర ఋతుష్వేవ సంవత్సరే ప్రతి తిష్ఠన్త్యథో పఞ్చాక్షరా పఙ్క్తిః పాఙ్క్తో యజ్ఞో యజ్ఞమేవావ రున్ధతే[3] ఽసత్త్రం వా ఏతత్ (౧) యదచ్ఛన్దోమం యచ్ఛన్దోమా భవన్తి తేన సత్త్రం దేవతా ఏవ పృష్ఠైరవ రున్ధతే పశూఞ్ఛన్దోమై రోజో వై వీర్యం పృష్ఠాని పశవ శ్ఛన్దోమా ఓజస్యేవ వీర్యే పశుషు ప్రతి తిష్ఠన్తి [4] సప్తదశరాత్రో భవతి సప్తదశః ప్రజాపతిః ప్రజాపతేరాప్త్యై [5] అతిరాత్రావభితో భవతోఽన్నాద్యస్య పరిగృహీత్యై (౨)॥

[ఏతత్సప్తత్రిగ్ంశచ్చ]

ఇతికృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం సప్తమాష్టకే తృతీయ ప్రపాఠకేఽష్టమోఽనువాకః ॥౮॥

వేదార్థదీపిక

అవతారిక: సప్తమానువాకమునందు ద్వితీయ పంచదశరాత్ర మభిహిత మైనది. ఈ యష్టమానువాకమునందు సప్తదశరాత్ర క్రతువు విధించఁబడుచున్నది.

1.అర్థము :- అన్నాదః స్యామితి=అన్నము తినువాఁడను(అన్నసమృద్ధి కలవాఁడను) కావలెనని, ప్రజాపతిః=ప్రజాపతి, అకామయత=తలఁచెను. సః=ఆ ప్రజాపతి, ఏతం సప్తదశరాత్రమ్=ఈ సప్తదశరాత్ర క్రతువును, అపశ్యత్=[అన్నసమృద్ధి ప్రాప్తి సాధనముగా] చూచెను (తెలిసికొనెను). తమ్=ఆ సప్తదశరాత్ర క్రతు సామగ్రిని, ఆహరత్=సంపాదించెను. తేన అయజత=ఆ సప్తదశరాత్ర క్రతువు ననుష్ఠించెను. తతః వై=ఆ క్రత్వనుష్ఠానమువలననే, సః=ఆ ప్రజాపతి, అన్నాదః=అన్నాదుఁడు, అభవత్=ఆయెను. యే=ఏ యజమానులు, ఏవమ్=ఈ విధముగ, విద్వాంసః=తెలిసికొనినవారై, సప్తదశరాత్రమ్ ఆసతే=సప్తదశరాత్ర క్రతువును అనుష్ఠింతురో, [తే=వారు,] అన్నాదాః=అన్నసమృద్ధులు, భవన్తి ఏవ=నిశ్చయముగ నగుదురు.

తాత్పర్యము : ప్రజాపతి తాను అన్నసమృద్ధి కలవాఁడను కావలెనని తలఁచి అన్నసమృద్ధి ప్రాప్తి సాధనముగ సప్తదశరాత్ర క్రతువును తెలిసికొని తత్సామగ్రిని సేకరించి ఆ సప్తదశరాత్ర క్రతువు ననుష్ఠించి దానివలననే అతఁ డన్నాదుఁ డయ్యెను. ఈ విధముగ ఇతర యజమానులు కూడ తెలిసికొని సప్తదశరాత్రక్రతువు ననుష్ఠించవలెను. త దనుష్ఠానమువలన వారు నిశ్చయముగ అన్నాదు లగుదురు. అన్నమ్ అత్తీతి అన్నాదః=అన్నభక్షకుఁడు. అన్నసమృద్ధి కలవాఁడని భావము. ఇచట సప్తదశరాత్ర క్రతువు విధించఁబడినది.

2\. అర్థము : పఞ్చాహః భవతి=సప్తదశరాత్రము జ్యోతిష్టోమాది పంచాహస్సులు కలది కావలెను. పఞ్చ ఋతవః=వసన్తాదులైన అయిదు ఋతువులు, సంవత్సరః వై=సంవత్సరమే. ఋతుషు సంవత్సరే ఏవ=పంచఋత్వాత్మకమైన సంవత్సరమునందే, ప్రతితిష్ఠన్తి=యజ్వులు ప్రతిష్ఠితు లగుదురు. అథో=మఱియు, పఙ్క్తిః=పంక్తిచ్ఛందస్సు, పఞ్చాక్షరా=అయిదక్షరముల పాదములు కలది. యజ్ఞః=యజ్ఞము, పాఙ్క్తః=పంచద్రవ్య సాధ్యమైనది. యజ్ఞమేవ=యజ్ఞఫలమునే, అవరున్ధతే=యజ్వులు పొందుదురు.

తాత్పర్యము: పూర్వము చెప్పఁబడిన త్ర్యహము ఈ సప్తదశరాత్రమునందు ఆవృత్తము చేయవలెను. ఆవృత్తమైన త్ర్యహమునందు జ్యోతిష్టోమమును విడిచినచో పంచాహ మగును. అయిదుఋతువులు ఒక సంవత్సర మగును. కనుక పంచత్వ సంఖ్యా సామ్యముచే సప్తదశరాత్రమునందు ఈ పంచాహము ననుష్ఠించిన యజమానులు సంవత్సర మంతయు ప్రతిష్ఠితు లగుదురు. మఱియు పంక్తిచ్ఛందస్సు పంచాక్షరాత్మక పాదములు కలది. యజ్ఞము పురోడాశాది పంచద్రవ్య సాధ్యమైనది. కనుక ఈ యజమానులు యజ్ఞఫలమును నిశ్చయముగ పొందుదురు. హేమంత శిశిర ఋతువులను రెండింటిని ఒకటిగా పరిగణించి అయిదు ఋతువులు ఒక సంవత్సరమని యిచట చెప్పఁబడినది. వేదమునందు పలుచోట్ల ఈ విధముగనే చెప్పఁబడినది. ఇచట సప్తదశరాత్ర క్రతువునందలి జ్యోతిర్గ్గారాదికమైన అహఃపంచకము విధించఁబడినది.

3\. అర్థము : అచ్ఛన్దోమం యత్=ఏ క్రతువు ఛందోమ(స్తోత్ర) రహితమైనదో, ఏతత్=ఇది, అసత్రం వై=సత్రయాగభిన్నమే, భవేత్=అగును. ఛన్దోమాః=ఛందోమములు, భవన్తి యత్=ఉన్నచో, తేన=దానిచే, సత్రం భవతి=ప్రశస్త సత్రయాగ మగును. పృష్ఠైః=పృష్ఠాహస్సులచే, దేవతాః ఏవ=దేవతలనే, అవరున్ధతే ఏవ=యజమానులు పొందుదురు. ఛన్దోమైః=అనుష్ఠితములైన స్తోత్రములచే, పశూన్=పశువులను, అవరున్ధతే=పొందుదురు. పృష్ఠాని=పృష్ఠాహస్సులు, ఓజః=బలహేతువైన సప్తమ ధాతుస్వరూపములు వీర్యం వై=సామర్థ్య స్వరూపములు కూడ ఛన్దోమాఃఛందోమములు, పశవః=పశు స్వరూపములు. తత్=ఆ కారణమువలన, ఏతే=ఈ పృష్ఠాహస్సులను, ఛందోమములను అనుష్ఠించిన యజమానులు, ఓజసి=ఓజస్సునందు, వీర్యే=సామర్థ్యమునందు, పశుషు=పశువులయందు, ప్రతి తిష్ఠన్త్యేవ=నిశ్చయముగ ప్రతిష్ఠితు లగుదురు.

తాత్పర్యము : "య ఏవం విద్వాగ్ంసః సప్తదశరాత్ర మాసతే" అని శ్రుతి 'అసి' చోదనచే బహుయజమాన కర్తృకమైన సప్తదశరాత్ర రూప సత్రయాగమును విధించినది. సత్రయాగమునందు నాలుగు ఛందోమములు (స్తోత్రవిశేషములు) ఉండవలెను. ఛందోమములు లేని సప్తదశరాత్రము సత్రయాగము కానేరదు. అవి ఉన్నచో ప్రశస్త సత్రయాగ మగును. యాగకర్తలు పృష్ఠ సంజ్ఞకములైన షడహస్సులచే దేవతలను, నాలుగు ఛందోమములచే పశువులను పొందుదురు. పృష్ఠ్య షడహము ఓజో వీర్య ప్రాప్తి హేతు వగుటచే ఓజో వీర్యరూప మగును. ఛందోమములు పశుప్రాప్తి హేతువు లగుటచే పశురూపము లగును. కనుక నాలుగు స్తోత్రములు కల నాలుగు అహస్సులను, పృష్ఠ్య షడహమును అనుష్ఠించిన యజమానులు ఓజస్సునందు సామర్థ్యమునందు పశువులయందు నిశ్చయముగ ప్రతిష్ఠితు లగుదురు. తత్సమృద్ధి కలవా రగుదురని భావము. ఛందోమములు మూఁడవ సంపుటములోని 8 వ పుటయందు వివరించఁబడినవి. ఇచట పృష్ఠ్యషడహము ఛందోమ చతుష్టయము విధించబడినవి.

4. అర్థము : సప్తదశరాత్రః భవతి=ఈ క్రతువు సప్తదశరాత్రులు కలది కావలెను. ప్రజాపతిః=ప్రజాపతి, సప్తదశః="ఆశ్రావయే" త్యాది సప్తదశాక్షరాత్మకుఁడు. [తత్=ఆ కారణముచే, ఏతత్=ఈ సప్తదశరాత్ర క్రత్వనుష్ఠానము,] ప్రజాపతేః=ప్రజాపతి యొక్క, ఆప్త్యై=ప్రాప్తికొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : ఈ సప్తదశరాత్ర క్రతువు సప్తదశరాత్రులు కలదిగా నుండవలెను. ప్రజాపతి సప్తదశాక్షర స్వరూపుఁడు. "ఆశ్రావయ, అస్తుశ్రౌషట్, యజ, యే యజామహే, వౌషట్." ఈ అయిదు మంత్రములలోని అక్షరముల సంఖ్య సప్తదశ. ప్రజాపతి ఈ సప్తదశాక్షర స్వరూపుఁడుగా ఇచట వర్ణించఁబడెను. ఈ విషయము ప్రథమ(సంపుటము) కాండమునందు వివరించఁబడినది. కనుక సప్తదశసంఖ్యా సామ్యముచే ఈ సప్తదశరాత్ర క్రతువు ప్రజాపతి స్వరూప మగుటచే దీని ననుష్ఠించిన యజ్వులు ప్రజాపతిని పొందుదురు. ఇచట క్రతుగత రాత్రిసంఖ్య ప్రశంసించఁబడినది.

5. అర్థము : అన్నాద్యస్య పరిగృహీత్యై=శ్రేష్ఠమైన అన్నమును పొందుటకై, అభితః=సప్తదశరాత్ర క్రతువుయొక్క ఆద్యంత దినము లందు, అతిరాత్రౌ=అతిరాత్ర యాగములు (ప్రాయణీయోదయనీయములు), భవతః=అనుష్ఠేయములు కావలెను.

తాత్పర్యము : స్పష్టము. ఈ సప్తదశరాత్రానుష్ఠానమువలన కలుగు ఫలము అన్నాద్యమని విధివాక్యమునందు కూడ స్పష్టమైనది. ఇచట ప్రాయణీయోదయనీయములు విహితము లైనవి. ఈ సప్తదశరాత్రమునందు ప్రథమాహస్సు ప్రాయణీయము. 2, 3, 4, 5, 6 అహస్సులు పంచాహము. పిమ్మట పృష్ఠసంజ్ఞకమైన షడహము. తరువాత నాలుగు స్తోత్రములు వరుసఁగా నాలుగు అహస్సులం దనుష్ఠేయములు. 17 వ అహస్సు ఉదయనీయమని వివేకము. (1+5+6+4+1=17.) త్ర్యహము ఆవృత్తము చేయఁగా ఆ యావృత్తమైన త్ర్యహములో జ్యోతిష్టోమమును వర్జించవలెను. అప్పుడది పంచాహ మగును.

అష్టమానువాకము సమాప్తము.

అథ సప్తమకాణ్డే తృతీయప్రపాఠకే నవమోఽనువాకః

మూలము: [1]సా విరాడ్విక్రమ్యాతిష్ఠద్బ్రహ్మణా దేవేష్వన్నేనాసురేషు తే దేవా అకామయన్తోభయగ్ం సం వృఞ్జీమహి బ్రహ్మ చాన్నం చేతి త ఏతా విగ్ంశతిగ్ం రాత్రీ రపశ్యన్తతో వై త ఉభయగ్ం సమవృఞ్జత బ్రహ్మ చాన్నం చ బ్రహ్మవర్చసినో ఽన్నాదా అభవన్య ఏవం విద్వాగ్ంస ఏతా ఆసత ఉభయమేవ సం వృఞ్జతే బ్రహ్మ చాన్నం చ (౧) బ్రహ్మవర్చసినోఽన్నాదా భవన్తి [2] ద్వే వా ఏతే విరాజౌ తయోరేవ నానా ప్రతి తిష్ఠన్తి విగ్ంశో వై పురుషో దశ హస్త్యా అఙ్గుల్యో దశ పద్యా యావానేవ పురుష స్తమాప్త్వోత్తిష్ఠన్తి [3] జ్యోతిర్గౌరాయురితి త్ర్యహా భవన్తీయం వావ జ్యోతి రన్తరిక్షం గౌరసావాయు రిమానేవ లోకా నభ్యారోహన్త్యభిపూర్వం త్ర్యహా భవన్త్యభిపూర్వమేవ సువర్గమ్ (౨) లోక మభ్యారోహన్తి [4] యదన్యతః పృష్ఠాని స్యుర్వివివధగ్ం స్యాన్మధ్యే పృష్ఠాని భవన్తి సవివధత్వాయౌజో వై వీర్యం పృష్ఠాన్యోజ ఏవ వీర్యం మధ్యతో దధతే బృహద్రథన్తరాభ్యాం యన్తీయం వావ రథన్తరమసౌ బృహదాభ్యామేవ యన్త్యథో అనయోరేవ ప్రతి తిష్ఠన్త్యేతే వై యజ్ఞస్యాఞ్జసాయనీ స్రుతీ తాభ్యామేవ సువర్గం లోకం యన్తి [5]పరాఞ్చో వా ఏతే సువర్గం లోక మభ్యారోహన్తి యే పరాచీనాని పృష్ఠాన్యుపయన్తి ప్రత్యఙ్త్ర్యహో భవతి ప్రత్యవరూఢ్యా అథో ప్రతిష్ఠిత్యా ఉభయో ర్లోకయో రృద్ధ్వోత్తిష్ఠ[6]న్త్యతిరాత్రా వభితో భవతో బ్రహ్మవర్చసస్యాన్నాద్యస్య పరిగృహీత్యై (3)॥

[వృఞ్జతే బ్రహ్మ చాన్నం చ సువర్గమేతే సువర్గం త్రయోవిగ్ంశతిశ్చ]

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం సప్తమాష్టకే తృతీయ ప్రపాఠకే నవమోఽనువాకః ॥౯॥

వేదార్థదీపిక

అవతారిక : అష్టమానువాకమునందు సప్తదశరాత్ర క్రతువు విహితమైనది. ఈ నవమానువాకమునందు వింశతిరాత్ర క్రతువు చెప్పఁబడుచున్నది.

1. అర్థము : సా విరాట్=దశరాత్రాభిమానియగు ప్రసిద్ధ విరాట్ దేవత, దేవేషు=దేవతలందు, బ్రహ్మణా=బ్రహ్మవర్చసరూపముతోడను, అసురేషు=రాక్షసులయందు, అన్నేన=అన్నరూపముతోడను, విక్రమ్య=విభజించి, అతిష్ఠత్=ఉండెను. దేవాః=దేవతలు, బ్రహ్మ చ=బ్రహ్మవర్చసమును, చ=మఱియు, అన్నమ్=అన్నమును, ఉభయమ్=ఉభయమును, సంవృక్షీమహి=పొందెదము, ఇతి=అని, అకామయన్త=కోరిరి. తే=ఆ దేవతలు, ఏతాః వింశతిం రాత్రీః=వింశతి రాత్ర, క్రతువును, అపశ్యన్=ఏ తదుభయ ప్రాప్తిసాధనముగ చూచిరి (తెలిసికొనిరి). తతః వై=ఆ వింశతిరాత్ర క్రత్వనుష్ఠానము వలననే, తే=ఆ దేవతలు, బ్రహ్మ చ అన్నం చ ఉభయమ్=బ్రహ్మవర్చసము అన్నము అను నుభయమును, సమవృఞ్జత=పొందిరి. [తదా=అప్పుడు, తే=ఆ దేవతలు,] బ్రహ్మవర్చసినః=బ్రహ్మవర్చసము కలవారు, అన్నాదాః=అన్నము కలవారును, అభవన్=అయిరి. యే=ఏ యజమానులు, ఏవమ్=ఈ విధముగ, విద్వాంసః=తెలిసికొనినవారై, ఏతాః ఆసతే=ఈ వింశతిరాత్ర క్రతువును అనుష్ఠింతురో, తే=వారు, బ్రహ్మ చ=బ్రహ్మవర్చసమును, అన్నం చ=అన్నమును, ఉభయమ్=రెండింటిని, సంవృఞ్జతే ఏవ=నిశ్చయముగ పొందుదురు. బ్రహ్మవర్చసినః=బ్రహ్మవర్చసము కలవారు, అన్నాదాః=అన్నవంతులు, భవన్తి=అగుదురు.

తాత్పర్యము: దశరాత్రాభిమానియైన ఒకానొక విరాట్‌దేవత దేవతలయందు బ్రహ్మవర్చస రూపముతోను, అసురులయందు అన్నరూపముతోను రూపద్వయముచే విభజించియుండెను. అప్పుడు దేవతలు అసురులనుండి అన్నమును తొలఁగించి ఆ యుభయమును తామే పొందవలెనని తలఁచిరి. ఆ యుభయమును పొందుటకు సాధనముగా వింశతిరాత్ర క్రతువును తెలిసికొని దాని ననుష్ఠించి ఆ యుభయమును పొంది బ్రహ్మవర్చసులు, అన్నాదులును అయిరి. ఈ దేవతలవలె ఇతర యజమానులు కూడ తెలిసికొని వింశతిరాత్ర క్రతువు ననుష్ఠించవలెను. అప్పు డా యజమానులు తదనుష్ఠానముచేత బ్రహ్మవర్చసమును, అన్నమును పొంది నిశ్చయముగ బ్రహ్మవర్చసులు, అన్నాదులు నగుదురు. ఇచట వింశతిరాత్ర క్రతువు విహిత మైనది. పూర్వము అహస్సంఘ ప్రాధాన్యముచే సప్తదశరాత్రము పంచదశరాత్రము, అని ఏకవచన నిర్దేశము చేయఁబడినది. ఇచట క్రత్వవయవభూత రాత్రిప్రాధాన్యముచే బహువచనము నిర్దేశించఁబడినది.

2. అర్థము : ఏతే విరాజౌ=ఈ విరాట్‌దేవతా లభ్యములైన ఫలములు, ద్వే వై=రెండే. తయోః ఏవ=వానియందే, నానా=అనేకవిధములుగా, ప్రతి తిష్ఠన్తి=ప్రతిష్ఠితు లగుచున్నారు. పురుషః=పురుషుఁడు, వింశః వై=వింశతి సంఖ్యాయుతవములైన అవయవ విశేషములు కలవాఁడే. హస్త్యాః=హస్తములకు సంబంధించిన, అఙ్గులయః=వ్రేళ్లు, దశ=దశ సంఖ్యాకములు. పద్యాః=పాదములకు సంబంధించిన వ్రేళ్లు, దశ=దశ సంఖ్యాకములు. పురుషః=పురుషుఁడు, యావాన్ ఏవ=ఏ మాత్రము పరిమితి కలవాఁడో, తమ్=ఆ యవయవ పరిమితిని, ఆప్త్వా=పొంది, ఉత్తిష్ఠన్తి=నిలుచుంటున్నారు.

తాత్పర్యము : దశసంఖ్యచే విభజించఁబడిన విరాట్ దేవతా లభ్యములైన ఫలములు రెండే. అవి బ్రహ్మవర్చసము. అన్నము. ఆ బ్రహ్మవర్చసాన్న సాధనములందు వేర్వేఱుగానే ప్రతిష్ఠితు లగుచున్నారు. ఇతర నిరపేక్షతో ఒక్కొక్క ఫలమును సంపూర్ణముగ పొందుచున్నారు. లేదా:- బ్రహ్మవర్చసము విద్వత్సభయందు ఉపయుక్త మగును. అన్నసమృద్ధి ధనిక సభయందు ఉపయుక్తమగును. ఈ విధముగ నానావిధ ప్రతిష్ఠ లభించుచున్నది. మఱియు పురుషునియందు హస్త పాదగతమైన అంగులి సంఖ్యాసామ్యమువలన ఎంతటి గుణసంఘము సంభావిత మగునో, ఆ సమస్తమును పొందును. ఇచట వింశతిరాత్రి సంఖ్య ప్రశంసించఁబడినది.

3. అర్థము: జ్యోతిః గౌః ఆయుః ఇతి త్ర్యహాః భవన్తి=జ్యోతిరాది రూపములయిన త్ర్యహములు త్రిసంఖ్యాకములు, అనుష్ఠేయములు కావలెను. ఇయం వావ=ఈ భూమియే, జ్యోతిః=జ్యోతిష్టోమ స్వరూపము. అన్తరిక్షమ్=అంతరిక్షము,

గౌః=గోష్టోమ స్వరూపము. అసౌ=ద్యులోకము, ఆయుః=ఆయుష్టోమ స్వరూపము. యజమానాః=ఈ మూఁడు త్ర్యహముల ననుష్ఠించిన యజమానులు ఇమాన్ లోకాన్=ఈ పృథివ్యాది లోకములను, అభ్యారోహన్తి ఏవ=నిశ్చయముగ అనుక్రమముగ ఆరోహింతురు. త్ర్యహాః=త్ర్యహములు, అభిపూర్వమ్ అనుక్రమముగ, భవన్తి=ఉండవలెను. అభిపూర్వమేవ=అనుక్రమముగనే, సువర్గం లోకమ్=స్వర్గలోకమును, అభ్యారోహన్తి=పొందుదురు.

తాత్పర్యము : పూర్వము జ్యోతిష్టోమాది రూపములైన త్ర్యహములు చెప్పఁబడినవి. ఈ వింశతిరాత్ర క్రతువునందు వరుసగా జ్యోతిష్టోమాదికమైన త్ర్యహమును మూఁడు మారులు అనుష్ఠించవలెను. అనఁగా ద్వితీయాహస్సునుండి దశమాహస్సువఱకు ఇట్టి మూఁడు త్ర్యహముల ననుష్ఠించవలెను. ఈ మూఁడును జ్యోతిరాదికములే కాని, ఆయురాదికములు కాదు. అనఁగా ఆరోహరూప త్ర్యహములని యర్థము. ఈ త్ర్యహముల ననుష్ఠించిన యజమానులు వరుసగా పృథివ్యాది లోకములను మూఁడింటిని ఆరోహింతురు. అనుక్రమముగ అనుష్ఠించుటవలన అనుక్రమముగ స్వర్గము నారోహింతురు. ఇచట వింశతిరాత్రమునందలి మూఁడు త్ర్యహములు (నవాహస్సులు) విధింపఁబడినవి.

4. అర్థము : అన్యతః, పృష్ఠాని, స్యుః యది, వివివధమ్, స్యాత్. మధ్యే, పృష్ఠాని, భవన్తి. ఏతత్, సవివధత్వాయ, భవతి. పృష్ఠాని, ఓజః, వీర్యం వై. ఓజః, వీర్యమ్, మధ్యతః, దధతే ఏవ. బృహద్రథంతరాభ్యామ్, యన్తి. ఇయం వావ, రథంతరమ్. అసౌ, బృహత్. ఆభ్యామేవ, యన్తి. అథో, అనయోః ఏవ, ప్రతి తిష్ఠన్తి. ఏతే వై, యజ్ఞస్య అఞ్జసాయనీ, స్రుతీ. తాభ్యామేవ, సువర్గం లోకమ్, యన్తి.

ఈ మంత్రమునకు అర్థతాత్పర్యములను పంచమానువాకమునందలి చతుర్థ పంచమ మంత్ర వ్యాఖ్యానములందు చూడవలెను. ఇచట అర్థక్రమము ననుసరించి ఖండాన్వయము మాత్రము చూపఁబడినది. తృతీయ మంత్ర విహితములైన మూఁడు త్ర్యహముల ననుష్ఠించిన యనంతరము పృష్ఠ్యషడహము ననుష్ఠించవలెనని యచట పృష్ఠ్యషడహము విధించఁబడినది.

5. అర్థము : యే, పరాచీనాని, పృష్ఠాని, ఉపయన్తి; ఏతే, పరాఞ్చః వై, సువర్గం లోకమ్, అభ్యారోహన్తి. ప్రత్యవరూఢ్యై, ప్రత్యఙ్ త్ర్యహః, భవతి. అథో, ప్రతిష్ఠిత్యై, భవతి. ఉభయోః లోకయోః, ఋద్ధ్వా, ఉత్తిష్ఠన్తి.

ఈ మంత్రమున కర్థతాత్పర్యములను పంచమానువాకమునందలి షష్ఠ మంత్ర వ్యాఖ్యానమునందు చూడవలెను. ఇచట ఖండాన్వయము మాత్రము చూపఁబడినది. ఈ మంత్రమున ప్రత్యవరోహరూపమైన త్రయహము ఒకటి విధించఁబడినది. ఈ త్ర్యహము ఆయురాదికముగా నుండునని పూర్వము చెప్పఁబడినది.

6. అర్థము : బ్రహ్మవర్చసస్య=బ్రహ్మవర్చసముయొక్క, అన్నాద్యస్య=అన్న సమృద్ధియొక్క, పరిగృహీత్యై=పరిగ్రహము (ప్రాప్తి) కొఱకు, అభితః, అతిరాత్రౌ, భవతః. (అర్థము పూర్వము చెప్పఁబడినది.)

తాత్పర్యము : బ్రహ్మవర్చసమును, అన్నసమృద్ధిని పొందుటకై వింశతిరాత్ర క్రతువుయొక్క ఆ ద్యంతాహస్సులందు అతిరాత్ర యాగములను [ప్రాయణీయోదయనీయములను] అనుష్ఠించవలెను. ఇచట అతిరాత్ర యాగములు (ప్రాయణీయోదయనీయములు) విహితము లైనవి. వింశతిరాత్ర క్రతువునందలి అహస్సులు ఈ విధముగా నుండును. 1. ప్రథమాహస్సు ప్రాయణీయము. 2,3,4, అహస్సులు జ్యోతిష్టోమము; గోష్టోమము, ఆయుష్టోమము. 5,6,7, అహస్సులు ఇదేవిధముగ జ్యోతిష్టోమాదులు. 8,9,10 అహస్సులు ఈ విధముగనే జ్యోతిష్టోమాదులు. 11 నుండి, 16 వఱకు పృష్ఠ సంజ్ఞకములైన అహస్సులు. 17,18,19, అహస్సులు వరుసగా ఆయుష్టోమము, గోష్టోమము, జ్యోతిష్టోమము, అనెడి ప్రత్యవరోహ రూపమైన త్ర్యహము. 20 అహస్సు ఉదయనీయము.

నవమానువాకము సమాప్తము.

అథ సప్తమకాణ్డే తృతీయప్రపాఠకే దశమోఽనువాకః

మూలము: [1] అపావాద్రిత్యోఽస్మిల్లోక ఆసీత్తం దేవాః పృష్ఠైః పరిగృహ్య సువర్గం లోక మగమయ వ్పరైరవస్తా త్పర్యగృహ్ణ న్దివాకీర్త్యేన సువర్గే లోకే ప్రత్యస్థాపయన్పరైః పరస్తా త్పర్యగృహ్ణ న్పృష్ఠై రుపావారోహన్స వా అపావాద్రిత్యోఽముష్మిల్లోకే పరైరుభయతః పరిగృహీతో [2] యత్పృష్ఠాని భవన్తి సువర్గమేవ తైర్లోకం యజమానా యన్తి పరైరవస్తా త్పరిగృహ్ణన్తి దివాకీర్త్యేన (౧) సువర్గే లోకే ప్రతి తిష్ఠన్తి పరైః పరస్తాత్పరి గృహ్ణన్తి పృష్ఠైరుపావరోహన్తి (3) యత్పరే పరస్తాన్న స్యుః పరాఞ్చః సువర్గా ల్లోకా న్నిష్పద్యేర న్యదవస్తాన్నః స్యుః ప్రజా నిర్దహేయు రభితో దివాకీర్త్యం పరఃసామానో భవన్తి సువర్గ ఏవైనాల్లోక ఉభయతః పరి గృహ్ణన్తి [4] యజమానా వై దివాకీర్త్యగ్ం సంవత్సరః పరఃసామానోఽభితో దివాకీర్త్యం పరఃసామానో భవన్తి సంవత్సర ఏవోభయతః (౨) ప్రతి తిష్ఠన్తి [5] పృష్ఠం వై దివాకీర్త్యం పార్శ్వే పరఃసామానోఽభితో దివాకీర్త్యం పరఃసామానో భవన్తి తస్మాదభితః పృష్ఠం పార్శ్వే భూయిష్ఠా గ్రహా గృహ్యన్తే భూయిష్ఠగ్ం శస్యతే యజ్ఞస్యైవ తన్మధ్యతో గ్రన్థిం గ్రథ్నన్త్య విస్రగ్ంసాయ [6] సప్త గృహ్యన్తే సప్త వై శీర్షణ్యాః ప్రాణాః ప్రాణానేవ యజమానేషు దధతి [7] యత్పరాచీనాని పృష్ఠాని భవన్త్యముమేవ తైర్లోక మభ్యారోహన్తి యదిమం లోకం న (3) ప్రత్యవరోహేయురుద్వా మాద్యేయు ర్యజమానాః ప్ర వా మీయేరన్యత్ప్రతీచీనాని పృష్ఠాని భవన్తీమమేవ తైర్లోకం ప్రత్యవరోహన్త్యథో అస్మిన్నేవ లోకే ప్రతి తిష్ఠన్త్యనున్మాదాయే [8] న్ద్రో వా అప్రతిష్ఠిత ఆసీత్స ప్రజాపతి ముపాధావత్తస్మా ఏతమేక

వి॒గ్ంశతిరా॒త్రం ప్రాయ॑చ్ఛ త్తమా॑ఽహర॒త్తేనా॑యజత తతో॒ వై స ప్రత్య॑తిష్ఠ॒ద్యే బ॑హు యా॒జినో॒ఽప్ర॑తిష్ఠితాః

(४) స్యుస్త ఏ॑కవిగ్ంశతిరా॒త్ర మా॑సీర॒ న్ద్వాద॑శ॒ మాసాః॒ పఞ్చ॒ర్తవ॒ స్త్రయ॑ ఇ॒మే లో॒కా అ॒సావా॑ది॒త్య

ఏ॑కవి॒గ్ంశ ఏ॒తావ॑న్తో॒ వై దే॑వలో॒కా స్తే॒ష్వేవ య॑థాపూ॒ర్వం ప్రతి॑ తిష్ఠ[9]న్త్యసావా॑ది॒త్యో న వ్య॑రోచత॒

స ప్ర॒జాప॑తి॒ ముపా॑ధావ॒త్తస్మా॑ ఏ॒త మే॑కవిగ్ం శతిరా॒త్రం ప్రాయ॑చ్ఛ త్తమా॑ఽహర॒ త్తేనా॑యజత॒ తతో॒

వై సో॑ఽరోచత॒ య ఏ॒వం వి॒ద్వాగ్ంస॑ ఏకవిగ్ంశతిరా॒త్ర మాస॑తే॒ రోచ॑న్త ఏ॒వైక॑విగ్ంశతిరా॒త్రో భ॑వతి॒

రుగ్వా॑ ఏకవి॒గ్ంశో రుచ॑మే॒వ గ॑చ్ఛ॒న్త్యథో॑ ప్రతి॒ష్ఠామే॒వ ప్ర॑తి॒ష్ఠా హ్యే॑కవి॒గ్ంశో॑[10]ఽతిరా॒త్రావ॒భితో॑ భవతో

బ్రహ్మవర్చ॒సస్య॒ పరి॑గృహీత్యై (౫)॥

[గృహ్ణన్తి॒ దివా॑కీర్త్యేనై॒వోభ॒యతో॑ నాప్ర॑తిష్ఠితా॒ ఆస॑త ఏ॒కవి॒గ్ంశతి॑శ్చ|]

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం సప్తమాష్టకే తృతీయ ప్రపాఠకే దశమోఽనువాకః ॥౧౦॥

వేదార్థదీపిక

అవతారిక : నవమానువాకమునందు వింశతిరాత్ర క్రతువు అభిహితమైనది. ఈ దశమానువాకమునందు ఏకవింశతిరాత్ర క్రతువు చెప్పఁబడుచున్నది. ఈ యేకవింశతి రాత్ర క్రతువునందు అహస్సంఖ్య యీ విధముగ నుండును. ఆదియందు అతిరాత్రము. పిమ్మట పృష్ఠ్యషడహము. అనంతరము స్వరసామము లనెడి మూఁడు అహర్విశేషములు. తరువాత దివాకీర్త్య మనెడి ఒక అహస్సు. మఱల స్వరసామము లనెడి మూఁడు అహస్సులు. మఱల పృష్ఠ్యషడహము. అనంతరము అతిరాత్రము.

౬. అర్థము : అసౌ ఆదిత్యః=ఈ సూర్యుఁడు, అస్మిన్ లోకే=ఈ భూలోకమునందు, ఆసీత్=ఉండెను. దేవాః=దేవతలు, తమ్=ఆ సూర్యుని, పృష్ఠైః=పృష్ఠ సంజ్ఞకములైన షడహస్సులచేత, పరిగృహ్య=గ్రహించి, సువర్గం లోకమ్=స్వర్గలోకమును, అగమయన్=పొందించిరి. పరైః=స్వరసామ సంజ్ఞకములైన అహస్సులచేత, అవస్తాత్ పర్యగృహ్ణన్=క్రిందికి పడకుం డునట్లు వ్యవధానమును చేసిరి. దివాకీర్త్యేన=దివాకీర్త్య నామకమైన అహస్సుచేత, సువర్గే లోకే=స్వర్గలోకమునందు, ప్రత్యస్థాపయన్=ప్రతిష్ఠింపఁజేసిరి. పరస్తాత్=అనంతరము, పరైః=స్వరసామ నామకములైన అహస్సులచేత, పర్య గృహ్ణన్=స్వర్గమునుండి ఊర్ధ్వ భాగమునకు పోకుండునట్లు, గ్రహించిరి. పృష్ఠైః=పృష్ఠ సంజ్ఞకములైన అహస్సులచేత, ఉపావారోహన్=స్వర్గము నారోహింపఁజేసిరి. సః అసౌ ఆదిత్యః వై=స్వర్గమునందు కనఁబడుచున్న ఆ యీ సూర్యుఁడే, అముష్మిన్ లోకే=స్వర్గలోకమునందు, ఉభయతః పరిగృహీతః=ఇరువైపులనుండి పరిగ్రహించఁబడెను.

తాత్పర్యము : 'పర' శబ్దముచేతను, 'స్వరసామ' శబ్దముచేతను ఈ ఏకవింశతిరాత్ర క్రతువునందు అనుష్ఠించఁబడు మూఁడు అహస్సులు చెప్పఁబడుచున్నవి. 'పర' శబ్దాభిధేయమైన ఒకానొక 'సామ' విశేషముచేత నిష్పాద్యమానములైన అహర్విశేషములని యర్థము. దివాభాగమునందే కీర్తనీయమైన ఒకానొక సామవిశేషము దివాకీర్త్యమని మనఁబడును. ఆ దివాకీర్త్య సామముచే నిష్పాద్యమైన అహస్సు కూడ దివాకీర్త్యమని చెప్పఁబడుచున్నది.

ఇప్పుడు ద్యులోకమునందు కనఁబడుచున్న సూర్యుఁడు పూర్వము ఈ భూలోకమునం దుండెను. దేవతలా సూర్యుని గ్రహించి పృష్ఠ సంజ్ఞకములైన ఆఱు అహస్సులచే స్వర్గలోకమునకు పంపిరి. వారు స్వరసామ సంజ్ఞకములైన మూఁడు అహస్సులచే సూర్యుఁడు స్వర్గమునుండి క్రిందిభాగమునకు రాకుండునట్లు చేసిరి. పిమ్మట దివాకీర్త్య సంజ్ఞకమైన అహస్సుచే ఆ సూర్యుని స్వర్గమునందు ప్రతిష్ఠించిరి. అనంతరము స్వరసామ సంజ్ఞకములైన మూఁడు అహస్సుల ననుష్ఠించి సూర్యుని స్వర్గముకంటె పైభాగమునకు పోకుండునట్లు చేసిరి. పిమ్మట దేవతలు పృష్ఠ సంజ్ఞకములైన ఆఱు అహస్సుల ననుష్ఠించి సూర్యుని స్వర్గసమీపమున ఆరోహింపఁజేసిరి. స్వర్గమున కనఁబడుచున్న ఆ యీ సూర్యుఁడు స్వరసామ నామకాహస్సులచే స్వర్గమున కుభయ భాగములందు నియమితుఁడగుటచే నతఁడు స్వర్గమునుండి అధోభాగమునకు ఊర్ధ్వభాగమునకు పోవుటలేదు. ఏకవింశతిరాత్రమును విధించుటకు పూర్వము ఇచట తత్స్తుతి చేయఁబడినది.

2. అర్థము : పృష్ఠాని భవన్తి యత్=ఏకవింశతిరాత్ర క్రతువునందు ప్రథమమున పృష్ఠ సంజ్ఞకములైన ఆఱు అహస్సులు అను ష్ఠించఁబడినవైనచో, యజమానాః=తదనుష్ఠానము చేసిన యజమానులు, తైః=ఆ పృష్ఠసంజ్ఞకాహస్సులచే, సువర్గం లోకమేవ=స్వర్గలోకమునే, యన్తి=పొందుదురు. పరైః=పరశబ్దాభిధేయములైన స్వరసామ సంజ్ఞకములగు మూఁడు అహస్సులచే, అవస్తాత్ పరిగృహ్ణన్తి=క్రిందికి పడకుండునట్లు స్వర్గమును పరిగ్రహింతురు. దివాకీర్త్యేన=దివాకీర్త్య నామకాహస్సుచేత, సువర్గే లోకే=స్వర్గలోకమునందు, ప్రతి తిష్ఠన్తి=ప్రతిష్ఠితు లగుదురు. పరైః=పిమ్మట పరశబ్దా భిధేయములైన మూఁడు స్వరసామ నామకాహస్సులచేత, పరస్తాత్ పరిగృహ్ణన్తి=ఊర్ధ్వభాగమునకు పోకుండునట్లు స్వర్గమును పరిగ్రహింతురు. పృష్ఠైః=అనంతరము పృష్ఠ సంజ్ఞక షడహములచేత, ఉపావరోహన్తి=స్వర్గము సమీపమునే అవరోహింతురు.

తాత్పర్యము : 1వ వాక్యము ఆదిత్యవాక్యము. ఇది యజమానవాక్యము. పూర్వోక్తమైన ఆదిత్యవాక్యమువలెనే ఈ యజమానవాక్య మునకు కూడ తాత్పర్యమును గ్రహించవలెను. ఇచట ఏకవింశతిరాత్రమునందు అహస్సులు విధించఁబడినవి. అనఁగా ప్రాయణీ యోదయనీయాహస్సులు రెండు గాక, మిగిలిన 19 అహస్సు లిచట విహితములైనవి. ఆదిత్యవాక్య మనఁగా ఆదిత్యశబ్దఘటితవాక్యము. యజమానశబ్ద ఘటితవాక్యము యజమానవాక్యమని భావము.

3. అర్థము : పరస్తాత్ పరే న స్యుః యత్=ఉపరితనములైన పరనామ కాహర్విశేషములు అనుష్ఠించఁబడనిచో, [యజమానాః=స్వర్గ మును పొందిన యజమానులు], సువర్గాత్ లోకాత్=స్వర్గలోకమునుండి, పరాఞ్చః నిష్పద్యేయుః=ఊర్ధ్వాభిముఖులై పోవుదురు. అవస్తాత్ న స్యుః యత్=అధస్తనములైన పరాఖ్యాహస్సులు అనుష్ఠించఁబడనిచో, ప్రజాః=భూలోకమునందలి ప్రజలను, నిర్దహేయుః=దహింపఁజేయుదురు. [తత్=ఆ కారణమువలన,] దివాకీర్త్యమ్ అభితః=దివాకీర్త్యాహస్సున కంతటను (పూర్వపరములందు), పరః సామానః=పర సంజ్ఞకములు స్వరసామ సంజ్ఞకములునైన అహస్సులు, భవన్తి=అనుష్ఠేయములు కావలెను. [తదా=అప్పుడు, ఏతే=ఈ పరస్సామములు], ఏనాన్=ఈ యజమానులను, సువర్గే లోకే ఏవ=స్వర్గలోకమునందే, ఉభయతః పరిగృహ్ణన్తి=ఊర్ధ్వాధోభాగములందు పడకుండునట్లు పరిగ్రహించును.

తాత్పర్యము : దివాకీర్త్యాహస్సునకు అనంతరము పరసంజ్ఞకాహస్సుల ననుష్ఠించనిచో, స్వర్గమునకు వెళ్లిన యజమానులు స్వర్గముకంటె ఊర్ధ్వభాగమునకు పోవుటకు నివారకము లేనందున వారు ఊర్ధ్వమునకు పోవుదురు. దివాకీర్త్యమునకు పూర్వము స్వరసామ నామకాహస్సుల ననుష్ఠించనిచో, అప్పుడు వ్యవధాయకము లేనందున ఆదిత్యాత్మకులైన సర్వ యజమానులు భూమియందలి సర్వ ప్రజలను నిమిషము(ఱెప్పపాటు)చే దహింపఁజేయుదురు. కావున దివాకీర్త్యా హస్సునకు

పూర్వమునందు, పరమునందును పరసంజ్ఞకములైన అహస్సుల ననుష్ఠించవలెను. అప్పు డీ పరసంజ్ఞకాహస్సులు స్వర్గత యజమానులను స్వర్గమునకు ఊర్ధ్వాదోభాగముందు పడకుండునట్లు స్వర్గలోకమునందే పరిగ్రహించును. ఇచట దివాకీర్త్యమునకు పూర్వాపరములం దనుష్ఠేయములైన పరసంజ్ఞకాహస్సులు వ్యతిరేకముఖముగ ప్రశంసించఁబడినవి.

4. అర్థము : యజమానాః వై=యజమానులే, దివాకీర్త్యమ్=దివాకీర్త్యము. సంవత్సరః=సంవత్సరము, పరఃసామానః=పరస్సామ రూపము. [తత్=ఆ కారణము వలన], దివాకీర్త్యమ్ అభితః=దివాకీర్త్యమున కంతటను, పరః సామానః=పరస్సామాహస్సులు, భవన్తి=అనుష్ఠేయము లగుచున్నవి. సంవత్సరే =వ=సంవత్సర దేవతయందే, ఉభయతః=ఊర్ధ్వాధోభాగములందు, [యజమానాః=యజమానులు], ప్రతి తిష్ఠన్తి=ప్రతిష్ఠితు లగుచున్నారు.

తాత్పర్యము : దివాకీర్త్యము యజమాన స్థానీయము, పరస్సామములు సంవత్సర స్థానీయములు. కావున దివాకీర్త్యమునకు పూర్వ పరములందు పరస్సామము లనుష్ఠేయములు కావలెను. తదనుష్ఠానముచేత యజమానులు సంవత్సరదేవతయందే పూర్వపరములందు ప్రతిష్ఠితు లగుదురు. ఇచట దివాకీర్త్యము పరస్సామములు ప్రకారాంతరముగ ప్రశంసించఁబడినవి.

5. అర్థము : దివాకీర్త్యమ్=దివాకీర్త్యము. పృష్ఠం వై=పృష్ఠభాగమువంటిదే. పరః సామానః=పరస్సామములు, పార్శ్వే=పార్శ్వస్థానీయములు. దివాకీర్త్యమ్ అభితః=దివాకీర్త్యమున కంతటను (పూర్వపరములందు), పరః సామానః=పరస్సామములు (పార్శ్వస్థానీయములు), భవన్తి=ఉండవలెను. తస్మాత్=ఆ కారణము వలన, పృష్ఠమ్ అభితః=పృష్ఠస్థానీయమైన దివాకీర్త్యమున కంతటను, పార్శ్వే=పార్శ్వ స్థానీయములైన పరస్సామాహస్సులందు, భూయిష్ఠాః గ్రహాః=అధికములైన అతిగ్రాహ్య గ్రహములు, గృహ్యన్తే=గ్రహించఁబడుచున్నవి. భూయిష్ఠం శస్యతే=శస్త్రము అధికముగా చెప్పఁబడుచున్నది. తత్=ఆ అధికానుష్ఠానముచేత, యజ్ఞస్యైవ=ఏకవింశతిరాత్ర యజ్ఞమునకే, మధ్యతః=మధ్యమందు, అవిస్రంసాయ=విడిపోకుండుటకై, గ్రన్థి గ్రథ్నన్తి=దృఢబంధనమును చేయువా రగుచున్నారు.

తాత్పర్యము : ఏవిధముగ లోకమునందు పురుషునకు పృష్ఠభాగము మధ్యవర్తిగాను, పార్శ్వభాగములు దాని కిరువైపులందు ఉండునో, ఆ విధముగనే దివాకీర్త్యము యజ్ఞమునకు మధ్యభాగ స్థానీయము. పరస్సామములు ఆ దివాకీర్త్యమునకు పార్శ్వ స్థానీయములు. మఱియు ఈ దివాకీర్త్యాహస్సునందే పరస్సామముల ననుసరించి అతిగ్రాహ్య గ్రహములు గ్రహించఁబడుచున్నవి. ఎట్లనఁగా:- దివాకీర్త్యము, పరస్సామములు 'గవామయన' యాగమునందు ఉత్పన్నము లైనవి. ఆ గవామ యనమునందు చోదక ప్రాప్తములైన అతిగ్రాహ్యములకంటె అధికముగ మూఁడు అతిగ్రాహ్య గ్రహములు తృతీయకాండోక్తములు "అద్భ్యస్త్వౌషధీభ్యః" ఇత్యాది మంత్ర సాధ్యములు విహితములై యున్నవి. ఈ ఏకవింశతిరాత్ర క్రతువు వికృతి యాగము. గవామయనము ప్రకృతి యాగము. "ప్రకృతివత్ వికృతిః కర్తవ్యా" కనుక ఆ యధిక గ్రహము లిచట కూడ గ్రహించఁబడును. అందువలననే శస్త్రముకూడ అధికముగ ననుష్ఠించఁబడును. ఈ విధమైన అధికానుష్ఠానముచే యజమానులు ఏకవింశతిరాత్ర రూపమైన యజ్ఞమునకు మధ్యభాగమున విడదీయరాని దృఢబంధనమును చేసినవా రగుదురు. ఇచట మఱియొక విధముగ మఱల ప్రశంస చేయఁబడినది.

6. అర్థము : సప్త గృహ్యన్తే=దివాకీర్త్యాహస్సునందు ఏడు అతిగ్రాహ్య గ్రహములు గ్రహించఁబడుచున్నవి. శీర్షణ్యాః ప్రాణాః=పురుషునియొక్క శిరస్సునందలి ఛిద్రములందు వర్తించునట్టి ప్రాణములు, సప్త వై=సప్త సంఖ్యాకములే. [తదనుష్ఠానే సతి=ఆ దివాకీర్త్యము అనుష్ఠించఁబడిన దగుచుండఁగా, తే=ఆ గ్రహములు], యజమానేషు=యజమానులందు, ప్రాణానేవ=ప్రాణములనే, దధతి=స్థాపించిన వగును.

తాత్పర్యము : దివాకీర్త్యాహస్సునకు మూఁడవ పూర్వాహస్సులందు అనుక్రమముగ ఒక్కొక్కటి చొప్పున మూఁడు అతిగ్రాహ్య గ్రహములు గ్రహించఁబడును. ఆ విధముగనే దివాకీర్త్యమునకు మూఁడు పరదినములందుఁ గూడ మూఁడు అతిగ్రాహ్య గ్రహములు గ్రహించఁబడును. ఆ యాఱు గ్రహములు కూడ ఈ దివాకీర్త్యాహస్సునందు గ్రహించఁబడును. మఱియు ఆ యాఱు గ్రహములకు మధ్యమున ఏడవదియైన మఱియొక అతిగ్రాహ్య గ్రహము గ్రహించఁబడును. ఈ విధముగ దివాకీర్త్యాహస్సునందు ఏడు అతిగ్రాహ్య గ్రహములు గ్రహించఁబడుచున్నవి. మానవుని శిరస్సునం

దలి ఏడు రంధ్రములందు ప్రాణములు సంచరించుచుండుటచే శీర్షణ్యములైన ప్రాణములు సప్తసంఖ్యాకములుగా వ్యవహరించఁబడుచున్నవి. దివాకీర్త్యమునందు సప్తగ్రహములు గ్రహింపఁబడుటచే సంఖ్యా సామ్యము ననుసరించి ఈ సప్తగ్రహములు యజమానులందు ప్రాణములనే స్థాపించిన వగుచున్నవి. ఇచట మఱల దివాకీర్త్యమునందు విశేషాంశము ప్రశంసించఁబడినది.

7. అర్థము : పరాచీనాని పృష్ఠాని భవన్తి యత్=ఆరోహరూప పరాచీనములైన పృష్ఠ సామములు కల పృష్ఠసంజ్ఞకాహస్సులు అనుష్ఠించఁబడిన వైనచో, తైః=ఆ పృష్ఠాహస్సులచే, [యజమానాః=యజమానులు], అముం లోకమ్ ఏవ=స్వర్గలోకమునే, అభ్యారోహన్తి=అధిష్ఠింతురు. ఇమం లోకం న ప్రత్యవరోహేయుః యత్=ఈ లోకమును గూర్చి అవరోహ సాధనములైన కొన్ని అహస్సుల ననుష్ఠించినచో, యజమానాః=స్వర్గత యజమానులు ఉన్మాద్యేయుః=ఉన్మత్తు లగుదురు. వా=లేదా, ప్రమీయేయుః=మరణింతురు. ప్రతీచీనాని పృష్ఠాని=అవరోహ రూపములైన ప్రతీచీన పృష్ఠాహస్సులు, భవన్తి యత్=అనుష్ఠించఁబడినవగుచున్నచో, తైః=ఆ ప్రత్యవరోహ పృష్ఠాహస్సులచే, ఇమం లోకం ప్రత్యవరోహన్త్యేవ=ఈ లోకమును గూర్చి నిశ్చయముగ వ్యవహరింతురు. అథో=మఱియు, అస్మిన్ లోకే ఏవ=ఈ లోకమునందే, ప్రతితిష్ఠన్తి=ప్రతిష్ఠితు లగుదురు. ఏతత్=ఈ ప్రతీచీన పృష్ఠాహ రనుష్ఠానము, అనున్మాదాయ=ఉన్మాదము లేకుండుటకై, భవతి=అగును.

తాత్పర్యము : దివాకీర్త్య సదృశములైన పరస్సామములకు పూర్వము అనుష్ఠించఁబడిన పరాచీన పృష్ఠ సామ రూపములైన అహస్సులచే యజమానులు స్వర్గము నారోహింతురు. కాని తదనంతరము ఈ లోకమునుగూర్చి అవరోహ సాధనములైన కొన్ని అహస్సుల ననుష్ఠించినచో ఆ స్వర్గతులైన యజమానులు ఈ లోకవ్యవహార క్రమమును విస్మరించి ఉన్మత్తు లగుదురు. లేదా మరణింతురు. అందువలన ప్రతీచీనములైన అవరోహరూప పృష్ఠసంజ్ఞక షడహస్సుల ననుష్ఠించవలెను. ఆ అవరోహరూప పృష్ఠసంజ్ఞకాహస్సుల ననుష్ఠించుటచే స్వర్గత యజమానులు ఈ భూలోకమునకు వత్తురు. మఱియు ఈ లోకమునందే ప్రతిష్ఠితు లగుదురు. ఈ యనుష్ఠానము ఉన్మాదము కలుగకుండుటకు సాధన మగును. ఇచట ప్రత్యవరోహరూప పృష్ఠ్యషడహము విధించఁబడినది.

8. అర్థము : ఇన్ద్రః=ఇంద్రుఁడు, అప్రతిష్ఠితః వై=అప్రతిష్ఠితుఁడే, ఆసీత్ వై=అయెను. సః=ఆ యింద్రుఁడు, ప్రజాపతిమ్=ప్రజాపతిని, ఉపాధావత్=చేరెను (పొందెను). తస్మై=ఆ యింద్రునికొఱకు, ఏతమ్ ఏకవింశతిరాత్రమ్=ఈ ఏకవింశతిరాత్ర క్రతువును, ప్రాయచ్ఛత్=ఒసఁగెను. తమ్=ఆ క్రతు సామగ్రిని, ఆహరత్=సంపాదించెను. తేన అయజత=ఇంద్రుఁడు ఆ క్రతువు ననుష్ఠించెను. తతః వై=ఆ క్రతువు వలననే, సః=ఆ యింద్రుఁడు, ప్రత్యతిష్ఠత్=ప్రతిష్ఠితుఁ డయ్యెను. యే బహు యాజినః=బహుయాగములు చేసిన ఏ యజమానులు, అప్రతిష్ఠితాః స్యుః=అప్రతిష్ఠితు లైరో, తే=వారు, ఏకవింశతిరాత్రమ్ ఆసీరన్=ఏకవింశతిరాత్ర క్రతువు ననుష్ఠించవలెను. ద్వాదశ మాసాః=పండ్రెండు మాసములు, షట్ ఋతవః=ఆఱు ఋతువులు, త్రయః ఇమే లోకాః=ఈ మూఁడు లోకములు, అసౌ ఆదిత్యః=ఈ కనఁబడుచున్న సూర్యుఁడు, ఏకవింశః=ఏకవింశతి సంఖ్యాకులు. దేవలోకాః=దేవలోకములు, ఏతావన్తః వై=ఇవియే. తేష్వేవ=అహర్గత ఏకవింశతి సంఖ్యా సామ్యము ననుసరించి ఆ ద్వాదశమా సాభిమాని దేవ స్థానములందు, పంచ ఋత్వభిమాని దేవ స్థానములందు, పృథివ్యాది లోకత్రయమునందు, ఆదిత్యలోకమునందును, యథాపూర్వమ్=పూర్వమువలె, ప్రతితిష్ఠన్తి=ప్రతిష్ఠితు లగుదురు.

తాత్పర్యము : పూర్వము "సువర్గమేవ తైర్లోకం యజమానా యన్తి" త్యాదికముచే ఏకవింశతిరాత్ర క్రత్వవయవములైన అహర్విశేషము లకు ఫలమును చెప్పుటమూలమున స్వర్గముకొఱకు ఈ క్రతువు అభిహితమైనదని స్పష్ట మైనది. ఇచట ప్రతిష్ఠకొఱకు ఈ క్రతువు విధించఁబడుచున్నది.

పూర్వము అప్రతిష్ఠితుఁడైన యింద్రుఁడు ప్రజాపత్యుపదేశమువలన ఈ యేకవింశతిరాత్ర క్రతువు నాచరించి ప్రతిష్ఠితుఁ డయ్యెను. ఈ విధముగనే బహుయాగములు చేసియు ప్రతిష్ఠితులు కాని యజమానులు ఈ యేకవింశతి

రాత్ర క్రతువు ననుష్ఠించవలెను. ఆ యనుష్ఠానమువలన వారు క్రత్వహర్గతై కవింశతి సంఖ్యా సామ్యమువలన, ద్వాదశ మాసాభిమాని దేవస్థానములందు, పంచ ఋత్వభిమాని దేవస్థానములందును, పృథివ్యాది లోకత్రయమునందు, ఆదిత్యలోకమునందును ఈ (ఏకవింశతిస్థానములందు) పూర్వమువలె ప్రతిష్ఠితు లగుదురు. యథాపూర్వ మనఁగా:- ఆ యేకవింశతి లోకములందలి సర్వప్రాణులు ఏవిధముగ ప్రతిష్ఠితులైరో, ఆ విధముగనే యీ యజమానులు కూడ ఆ స్థానములందు ప్రతిష్ఠితు లగుదురని భావము.

9. అర్థము : అసౌ ఆదిత్యః=ఈ కనఁబడుచున్న సూర్యుఁడు, న వ్యరోచత=ప్రకాశించలేదు. సః=ఆ సూర్యుఁడు, ప్రజాపతిమ్, ఉపాధావత్. తస్మై, ఏతమ్, ఏకవింశతిరాత్రమ్, ప్రాయచ్ఛత్. తమ్, ఆహరత్. తేన అయజత. తతః వై, (ఈ పదముల కర్థము పూర్వోక్తమే.) సః=ఆ సూర్యుఁడు, అరోచత=ప్రకాశించెను. యే=ఏ యజమానులు, ఏవమ్=ఈ పూర్వోక్తవిధముగ, విద్వాంసః=తెలిసికొనినవారై, ఏకవింశతిరాత్రమ్ ఆసతే=ఏకవింశతిరాత్ర క్రతువును అనుష్ఠింతురో, తే=వారు, రోచన్తే ఏవ=నిశ్చయముగ ప్రకాశింతురు. ఏకవింశః=ఏకవింశతిరాత్ర క్రతువునం దనుష్ఠించఁబడునట్టి ఏకవింశ స్తోమము, రుక్ వై=ప్రకాశరూపమే. [అతః=ఈ కారణమువలన, ఏతే=ఈ యజమానులు,] రుచమ్=ప్రకాశమును, గచ్ఛన్త్యేవ=నిశ్చయముగ పొందుదురు. అథో=మఱియు, ప్రతిష్ఠామ్=ప్రతిష్ఠను, గచ్ఛన్త్యేవ. ప్రతిష్ఠా=ప్రతిష్ఠ, ఏకవింశః హి=ఏకవింశస్తోమ రూపము కదా!

తాత్పర్యము : పూర్వమంత్రమున ప్రతిష్ఠకొఱకు ఏకవింశతిరాత్ర క్రతువు విధించఁబడినది. ఈ మంత్రమున ఫలాంతరముకొఱకు ఈ క్రతువు విధించఁబడుచున్నది.

పూర్వ మొకప్పుడు ఆదిత్యుఁడు తమోరూపుఁడైన స్వర్భాను వనెడి అసురునిచేఁగాని, మేఘ హిమాదికముచేఁగాని ఆవరించఁబడినవాఁడై ప్రకాశించలేదు. అప్పు డతఁడు ప్రజాపతియొక్క ఉపదేశము ననుసరించి ఏకవింశతిరాత్ర క్రతువు ననుష్ఠించి ప్రకాశించెను. ఆ విధముగనే ఇతర యజమానులు కూడ మనుష్యులలో పూర్వము విద్యాధనాదులచే ప్రకాశించనివారైనచో, వారు ఈ యేకవింశతిరాత్ర క్రతువు ననుష్ఠించవలెను. అప్పుడు వారు ప్రకాశింతురు. ఇచట రుక్ అనఁగా బ్రహ్మవర్చస రూపము. ఏకవింశతిరాత్రమునందు ఏకవింశాహస్సులుండుటచేతను, ఆ క్రతువునందు అనుష్ఠేయమైన ఏకవింశ స్తోమము బుద్ధి హేతు వగుటచేతను, బ్రహ్మవర్చసరూప ప్రకాశము ఏకవింశ స్తోమరూపముగా వర్ణించఁబడినది. ఆ యేకవింశ స్తోమము త్రివృదాది స్తోమముకంటె ప్రౌఢ మగుటచే ప్రకాశించునదియే యగును. ఈ కారణమువలన ఈ క్రతువు ననుష్ఠించినవారు కూడ ఏకవింశ స్తోమము ఇతర ప్రతిష్ఠాధార మగుటచే ప్రకాశమును పొందుదురు.

10. అర్థము : అభితః=ఏకవింశతిరాత్ర క్రతువున కంతటను, [ఆద్యంత దినములందు] అతిరాత్రౌ భవతః=అతిరాత్ర (ప్రాయణీ యోదయనీయ) యాగములు అనుష్ఠేయములు కావలెను. [ఏతత్=ఈ అతిరాత్రానుష్ఠానము,] బ్రహ్మవర్చసస్య పరిగృహీత్యై=బ్రహ్మవర్చసమును గ్రహించుటకై, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : ఏకవింశతిరాత్ర క్రతువుయొక్క ఆద్యంత దినములందు అతిరాత్ర యాగముల ననుష్ఠించవలెను. ఈ అతిరాత్రానుష్ఠానము వలన విద్యాది ప్రకాశ హేతువైన బ్రహ్మవర్చసము పరిగృహీత మగును.

దశమానువాకము సమాప్తము.

అథ సప్తమకాణ్డే తృతీయప్రపాఠకే ఏకాదశోఽనువాకః

మూలము. [1]అర్వాఙ్యజ్ఞః సం క్రామత్వముష్మాదధి మామభి। ఋషీణాం యః పురోహితః। [2]నిర్దేవం నిర్వీరం కృత్వా విష్కన్ధం తస్మిన్హీయతాం యోఽస్మాన్ద్వేష్టి। శరీరం యజ్ఞశమలం కుసీదం తస్మిన్త్సీదతు యోఽస్మాన్ద్వేష్టి।
[3] యజ్ఞ యజ్ఞస్య యత్తేజస్తేన సం క్రామమామభి। బ్రాహ్మణానృత్విజో దేవాన్యజ్ఞస్య తపసా తే సవాహమా హువే। [4] ఇష్టేన పక్వముప (౧) తే హువే సవాహమ్। సం తే వృఞ్జ సుకృతగ్ం సం ప్రజాం పశూన్।
[5] ప్రైషాన్త్సామిధేనీ రాఘారా వాజ్యభాగా వాశ్రుతం ప్రత్యాశ్రుతమా వృణామి తే। ప్రయాజా నూయాజా న్త్స్విష్టకృత మిడా మాశిష ఆ వృఞ్జే సువః। [6] అగ్నినేన్ద్రేణ సోమేన సరస్వత్యా విష్ణునా దేవతాభిః। యాజ్యానువాక్యాభ్యాముప తే హువే సవాహం యజ్ఞమా దదే తే వషట్కృతమ్। [7] స్తుతగ్ం శస్త్రం ప్రతిగరం గ్రహ మిడా మాశిషః (౨) ఆ వృఞ్జే సువః। పత్నీసంయాజానుప తే హువే సవాహగ్ం సమిష్టయజురా దదే తవ। [8] పశూన్త్సుతం పురోడాశా న్త్సవనాన్యేతి యజ్ఞమ్। దేవాన్త్సేన్ద్రానుప తే హువే సవాహ మగ్నిముఖా న్త్సోమవతో యే చ విశ్వే (3)॥

[ఉప గ్రహమిడామాశిషో ద్వాత్రిగ్ంశచ్చ।]

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం సప్తమాష్టకే తృతీయ ప్రపాఠక ఏకాదశోఽనువాకః ॥౧౧ ॥

వేదార్థదీపిక

అవతారిక : దశమానువాకమునందు ఏకరాత్ర క్రతువు అభిహిత మైనది. ఈ యేకాదశానువాకమునందు అశ్వమేధ మంత్రములు చెప్పఁబడుచున్నవి. వానిలో 'ఆప్తి' అను ఎనిమిది ఆహుతులకు మంత్రములు ఈ అనువాకమునందు చెప్పఁబడుచున్నవి.

1. అర్థము : యః=ఏ అశ్వమేధ యజ్ఞము, ఋషీణామ్=జ్ఞానవంతులైన పూర్వపు యజమానులయొక్క, పురోహితః=సర్వార్థసాధన భావముచే ఎదుట ఉంచఁబడినదో, సః యజ్ఞః=ఆ యశ్వమేధ యజ్ఞము, అముష్మాత్=నాకంటె ఇతరుఁడైన యజమానుని నుండి, [అపక్రమ్య=తొలఁగి,] మామ్ అభి=నన్ను ఉద్దేశించి, అర్వాఙ్=అభిముఖ మగుచు, అధి సం క్రామతు=అధికమైన ఆదరాతిశయముతో వచ్చుఁగాక.

తాత్పర్యము : అశ్వమేధ మనెడి యజ్ఞము జ్ఞానవంతులైన పూర్వపు యజమానుల యెదుట సర్వార్థ సాధన భావముతో ఉంచఁబడినది. ఆ యశ్వమేధ యజ్ఞము నాకు వ్యతిరిక్తుఁడైన ఇతర యజమానుని నుండి తొలఁగి నన్ను ఉద్దేశించి ఆదరాతిశయముతో నా కభిముఖముగ వచ్చుఁగాక. ఈ మంత్రము నుచ్చరించుచు అశ్వమేధ యజ్ఞము ననుష్ఠించు యజమానుఁడు హోమము చేయవలెను. ఇవి ఎనిమిది 'ఆప్తి' అను హోమమంత్రములు. వానిలో ఇది మొదటిది.

2. అర్థము : యః=ఏ పురుషుఁడు, అస్మాన్=మమ్ము, ద్వేష్టి=ద్వేషించుచున్నాఁడో, తస్మిన్=ఆ పురుషునియందు, శరీరమ్=అతని శరీరము, నిర్దేవమ్=యజ్ఞాంగభూత దేవతా రహితముగాను, నిర్వీరమ్=వీరులయిన పుత్ర భృత్య రహితముగాను, విష్కన్ధమ్=స్కంధాద్యవయవ రహితముగాను, హీయతామ్=ఉంచఁబడుఁగాక. యః=ఏ పురుషుఁడు, అస్మాన్=మమ్ము, ద్వేష్టి=ద్వేషించుచున్నాఁడో, తస్మిన్=ఆ పురుషునియందు, శరీరమ్=అతని శరీరము, యజ్ఞశమలమ్=యజ్ఞానుష్ఠానమునందు మలిన మైనదిగాను, కుసీదమ్=ధనార్జనాదికముచే కేవలము వ్యాపారము కలదిగానే, సీదతు=ఉండుఁగాక.

తాత్పర్యము : మమ్ము ద్వేషించునట్టి పురుషునియొక్క శరీరము దేవతా భక్తిరహితముగాను, పుత్ర భృత్యాది వీరులు లేనిదిగాను, స్కంధా ద్యవయవ రహితముగాను ఉండుఁగాక. మఱియు మమ్ము ద్వేషించువాని శరీరము ఒకప్పుడును యజ్ఞానుష్ఠానము లేనిదై, అతఁడు యజ్ఞమునందు విముఖుఁడై కేవలము ధనాదికము నార్జించుట యందు కేవలము వ్యాపారిగానే ఉండుఁగాక. ఇది రెండవ ఆహుతి మంత్రము.

3. అర్థము : హే యజ్ఞ!=ఓ అశ్వమేధ యజ్ఞమా!, యజ్ఞస్య=బాగుగ అనుష్ఠించఁబడిన యజ్ఞమైన నీయొక్క, తేజః యత్=తేజస్సు (ఫలము) ఏది - కలదో, తేన=ఆ ఫలముతో కూడ, మామ్ అభి సం క్రామ=అభిముఖముగా నన్ను ప్రవేశించుము. హే సవ!=అభిషేక యుక్తమైన ఓ యజ్ఞమా!, యజ్ఞస్య తే=బాగుగ అనుష్ఠించఁబడిన యజ్ఞమైన నీయొక్క, తపసా=సామర్థ్యముచే (అనుగ్రహముచే), అహమ్=అనుగృహీతుఁడనైన నేను, బ్రాహ్మణాన్=సదస్యులైన బ్రాహ్మణులను, ఋత్విజః=అధ్వర్యు ప్రభృతులైన ఋత్విజులను, దేవాన్=యష్టవ్యులైన దేవతలను, ఆ హువే=ఈ యజ్ఞకర్మయందు ఆహ్వానించుచున్నాను.

తాత్పర్యము : ఓ అశ్వమేధ యజ్ఞమా! బాగుగ ననుష్ఠించఁబడిన నీ యొక్క ఫలముతో కూడ అబిముఖముగా వచ్చి నన్ను ప్రవేశించుము. అభిషేక యుక్తమైన ఓ యజ్ఞమా! బాగుగ అనుష్ఠించఁబడిన నీయొక్క అనుగ్రహరూప సామర్థ్యముచే అనుగ్రహించఁబడినవాఁడనై నేను బ్రాహ్మణులైన సదస్యులను, అధ్వర్యు ప్రభృతులైన ఋత్విజులను, యాగోద్దిష్టులైన దేవతలను ఈ యజ్ఞకర్మయందు ఆహ్వానించుచున్నాను. ఇది మూఁడవ ఆహుతి మంత్రము. సూయతే అభిషిచ్యతే అత్రేతి అభిషేకయుక్తో యజ్ఞః సవః ఇతి సవ శబ్దస్య వ్యుత్పత్తిః.

4. అర్థము : హే సవ!=ఓ యజ్ఞమా!, తే=నీదియైన, ఇష్టేన=యజనముచేత, అహమ్=నేను, పక్వమ్=పక్వమైన, అన్నమును, ఉప హువే=సమీపమునందు ఆహ్వానించుచున్నాను. తే=నీ యొక్క, [అనుగ్రహాత్=అనుగ్రహమువలన,] సుకృతమ్=పుణ్యమును, సంవృక్షే=బాగుగ స్వాధీనమైనదిగా చేయుచున్నాను [సంపాదించుచున్నాను]. ప్రజామ్=సంతానమును, పశూన్=పశువులను, సంవృక్షే=బాగుగ సంపాదించుచున్నాను.

తాత్పర్యము : ఓ యజ్ఞమా! నీ యజనముచేత నేను పక్వమైన అన్నమును సమీపమునందు ఆహ్వానించుచున్నాను. నీ యనుగ్రహమువలన నేను పుణ్యమును, సంతానమును, పశువులను సంపాదించుచున్నాను. ఇది నాల్గవ మంత్రము.

5. అర్థము : హే యజ్ఞ!=ఓ యజ్ఞమా!, తే=నీకొఱకు, ప్రైషాన్=ప్రైషలను, సామిధేనీః=సామిధేని ఋక్కులను, ఆఘారౌ=ఆఘార హోమములను, ఆజ్యభాగౌ=ఆజ్యభాగములను, ఆశ్రుతం ప్రత్యాశ్రుతమ్=శాస్త్రముఖమున అంతటను విని,

ఆ శృణామి=అంతటను సంపాదించుచున్నాను. ప్రయాజానూయాజౌ=ప్రయాజానుయాజ హోమములను, స్విష్టకృతమ్=స్విష్టకృత్తును, ఇడామ్=ఇడను, ఆశిషః=ఆశిస్సులను, సువః=స్వర్గమును, ఆ వృఙ్క్షే=అంతటను సంపాదించుచున్నాను.

తాత్పర్యము : ఓ యశ్వమేధ యజ్ఞమా!, నీయొక్క సిద్ధికొఱకు ప్రసిద్ధములైన ప్రైషాది యజ్ఞాంగములను శాస్త్రముఖమున విని సంపాదించుచున్నాను. ఆ విధముగనే ప్రయాజాదులను కూడ సంపాదించుచున్నాను. ఇది పంచమ మంత్రము. ప్రైషాదులు పూర్వము ఆ యా ప్రకరణములలో వివరించఁబడినది. ఈ ప్రైషాదులు యజ్ఞమునందు అనుష్ఠించఁబడును కావున, అవి యన్నియు యజ్ఞాంగములుగా వ్యవహరించఁబడుచున్నవి.

6. అర్థము : హే సవ!=ఓ యజ్ఞమా!, అగ్నినా=అగ్నిచేత, ఇన్ద్రేణ=ఇంద్రునిచేత, సోమేన=సోమదేవతచేత, సరస్వత్యా=సరస్వతిచేత, విష్ణునా=విష్ణువుచేత, దేవతాభిః=ఇతరదేవతలచేతను, యాజ్యానువాక్యాభ్యామ్=ఆ యా దేవతల సంబంధములైన యాజ్యానువాక్యలచేతను, సహితః=కూడినవాఁడనై, అహమ్=నేను, తే=నీయొక్క సిద్ధికై, ఉపహువే=అనుష్ఠాతలైన అధ్వర్యు ప్రభృతులను సమీపమునందు ఆహ్వానించుచున్నాను. తే=నీయొక్క సిద్ధికై, వషట్కృతమ్=వషట్కార సహితమైన యజ్ఞమును (కృత్స్నప్రయోగమును), ఆ దదే=స్వీకరించుచున్నాను.

తాత్పర్యము : ఓ యజ్ఞమా! ఈ మంత్రమునందు చెప్పఁబడిన అగ్న్యాది దేవతలచేతను, ఇచట చెప్పఁబడని యితర దేవతలచేతను, ఆ యా దేవతల సంబంధములైన యాజ్యానువాక్యల చేతను కూడినవాఁడనై నేను అనుష్ఠాతలగు అధ్వర్యు ప్రభృతులను ఆహ్వానించుచున్నాను. ఆ విధముగనే నీయొక్క సిద్ధికై వషట్కార సహితమైన యజ్ఞమును (కృత్స్నప్రయోగమును) స్వీకరించుచున్నాను. ఇది ఆఱవ మంత్రము.

7. అర్థము : స్తుతమ్=స్తోత్రమును, శస్త్రమ్=శస్త్రమును, ప్రతిగరమ్=ప్రతిగరమును, గ్రహమ్=గ్రహమును, ఇడామ్=ఇడను, ఆశిషః=ఆసీస్సులను, సువః=యజ్ఞఫలమైన స్వర్గమును, హే సవ!=ఓ యజ్ఞమా!, ఆవృఙ్క్షే=అంతటను సంపాదించుచున్నాను. తే=నీయొక్క సిద్ధికొఱకు, అహమ్=నేను, పత్నీసంయాజాదీన్=పత్నీసంయాజముల నుద్దేశించి, ఉపహువే=ఋత్విజులను ఆహ్వానించుచున్నాను. తవ=నీయొక్క సిద్ధికొఱకు, సమిష్టయజుః=సమిష్టయజుస్సును, ఆ దదే=స్వీకరించుచున్నాను.

తాత్పర్యము : ఓ యజ్ఞమా! యజ్ఞాంగములైన స్తోత్ర శస్త్రాదులను సంపాదించుచున్నాను. నీయొక్క సిద్ధికొఱకు పత్నీసంయాజముల నుద్దేశించి ఋత్విజులను ఆహ్వానించుచున్నాను. సమిష్టయజుస్సును స్వీకరించుచున్నాను. ఇది సప్తమ హోమ మంత్రము.

8. అర్థము : పశూన్=అగ్నీషోమీయ పశువులను, సుతమ్=అభిషుతమైన సోమమును, పురోడాశాన్=సవనీయ పురోడాశములను, సవనాని=ప్రాతఃసవనాదులను, యజ్ఞమ్=పశు సోమాదులచే నిష్పాద్యమైన సమస్త యజ్ఞమును, ఆ వృఙ్క్షే=అంతటను సంపాదించుచున్నాను. హే సవ!=ఓ యజ్ఞమా!, అహమ్=నేను, తే=నీయొక్క సిద్ధికొఱకు, సేన్ద్రాన్=ఇంద్ర సహితులును, అగ్నిముఖాన్=అగ్నిముఖులును, సోమవతః=సోమము కలవారునగు, దేవాన్=దేవతలను, ఉప హువే=సమీపమునందు ఆహ్వానించుచున్నాను. చ=మఱియు, యే విశ్వే=ఇతరులైన ఏ విశ్వేదేవతలు కలరో, తాన్ సర్వాన్=వారి నందఱిని, ఉప హువే=సమీపమునందు ఆహ్వానించుచున్నాను.

తాత్పర్యము : అగ్నీషోమీయ పశ్వాదులను సంపాదించుచున్నాను. ఓ యజ్ఞమా!, నీయొక్క సిద్ధికొఱకు ఇంద్రసహితులును, అగ్నిప్రభృతులును, సోమవంతులునగు దేవతలను, ఇతర విశ్వేదేవతలను సమీపమునందు ఆహ్వానించుచున్నాను. ఇది అష్టమ హోమ మంత్రము.

ఏకాదశానువాకము సమాప్తము.

అథ సప్తమకాణ్డే తృతీయప్రపాఠకే ద్వాదశోఽనువాకః

మూలము: [1]భూతం భవ్యం భవిష్య ద్వషట్స్వాహా నమ [2] ఋక్సామ యజుర్వషట్స్వాహా నమో గాయత్రీ త్రిష్టుబ్జగతీ వషట్స్వాహా నమః పృథివ్యన్తరిక్షం ద్యౌర్వషట్స్వాహా నమోఽగ్నిర్వాయుః సూర్యో వషట్స్వాహా నమః ప్రాణో వ్యానోఽపానో వషట్స్వాహా నమోఽన్నం కృషిర్వృష్టి ర్వషట్స్వాహా నమః పితా పుత్రః పౌత్రో వషట్స్వాహా నమో భూర్భువః సువర్వషట్స్వాహా నమః

[భు వశ్చత్వారి చ ।]

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం సప్తమాష్టకే తృతీయప్రపాఠకే ద్వాదశోఽనువాకః ॥౧౨॥

వేదార్థదీపిక

అవతారిక : ఏకాదశానువాకమునందు 'ఆప్తి' నామకములైన యెనిమిది హోమ మంత్రము లభిహితము లైనవి. ఈ ద్వాదశానువాకమునందు 'పర్యాప్తి' సంజ్ఞకములైన తొమ్మిది హోమ మంత్రములు చెప్పఁబడుచున్నవి. ఈ తొమ్మిది మంత్రముల నుచ్చరించుచు తొమ్మిది ఆహుతులను హోమము చేయవలెను.

1. అర్థము : వషట్=బ్రహ్మము, భూతమ్=భూతకాలికము, భవ్యమ్=వర్తమానకాలికము, భవిష్యత్=భవిష్యత్కాలికమును, (భవతి=అగుచున్నది. తస్మై=ఆ బ్రహ్మముకొఱకు), స్వాహా=ఈ హవిస్సు హుతమగుఁగాక. నమః=నమస్కారము.

తాత్పర్యము : వషట్కారాదులు బ్రహ్మయొక్క నామములు. ఆ బ్రహ్మము భూత భవ్య భవిష్యత్కాలము లనెడి మూఁడు కాలములందు నుండును కనుక ఆ బ్రహ్మము సత్యమని స్పష్ట మగుచున్నది. అట్టి సత్యస్వరూపమైన బ్రహ్మము కొఱకు ఈ హవిస్సు హుతమగుఁగాక. ఆ బ్రహ్మముకొఱకు నమస్కారము. ఈ మంత్రమును పఠించుచు హోమము చేయవలెను.

2. అర్థము : వషట్=వషట్ శబ్దవాచ్యమైన బ్రహ్మము, ఋక్=ఋక్స్వరూపము. సామ=సామ స్వరూపము. యజుః=యజుస్స్వరూపము. స్వాహా=అట్టి ఋక్సామ యజుస్స్వరూపమైన పరబ్రహ్మముకొఱకు ఈ హవిస్సు హుతమగుఁగాక. నమః=ఆ బ్రహ్మముకొఱకు నమస్కారము. వషట్, గాయత్రీ త్రిష్టుప్ జగతీ=గాయత్రీ త్రిష్టుబ్జగతీ ఛందోరూపము. స్వాహా. నమః. (అర్థము పూర్వోక్తమే.) వషట్, పృథివీ అన్తరిక్షం ద్యౌః=పృథివ్యంతరిక్ష ద్యులోక స్వరూపము. స్వాహా.

నమః. వషట్, అగ్నిః వాయుః సూర్యః=అగ్ని వాయు సూర్య స్వరూపము. స్వాహా. నమః. వషట్, ప్రాణః వ్యానః అపానః=ప్రాణ వ్యానాపాన స్వరూపము. స్వాహా. నమః వషట్, అన్నం కృషిః వృష్టిః=అన్న కృషి వృష్టి స్వరూపము. స్వాహా. నమః. వషట్, పితా పుత్రః పౌత్రః=పితృ పుత్ర పౌత్ర స్వరూపము. స్వాహా. నమః. వషట్, భూః భువః సువః=భూర్భువ స్సువో రూప వ్యాహృతుల స్వరూపము. స్వాహా. నమః.

తాత్పర్యము :- వేద,ఛందో,లోక, దేవ, ప్రాణాన్న, పితృ వ్యాహృతి రూపమైన బ్రహ్మముకొఱకు ఈ యాహుతులు హుతము లగుంగాక. అట్టి బ్రహ్మముకొఱకు నమస్కారము. ఇచట ఎనిమిది మంత్రములు, పూర్వవాక్యమున ఒక మంత్రము కలసి మొత్తము తొమ్మిది మంత్రములచేతను పర్యాప్తి సంజ్ఞకములైన ఆహుతులను హోమము చేయవలెను.

ద్వాదశానువాకము సమాప్తము.

అథ సప్తమకాణ్డే తృతీయప్రపాఠకే త్రయోదశోఽనువాకః

మూలము: [1]ఆ మే గృహో భవన్త్వా ప్రజా మ ఆ మా యజ్ఞో విశతు వీర్యావాన్ । ఆపో దేవీర్యజ్ఞియా మాఽఽవిశన్తు సహస్రస్య మా భూమా మా ప్ర హాసీత్ [2] ఆ మే గ్రహో భవత్వా పురోరుక్స్తుతశస్త్రే మాఽఽవిశతాగ్ం సమీచీ ఆదిత్యా రుద్రా వసవో మే సదస్యాః సహస్రస్య మా భూమా మా ప్ర హాసీత్ । [3] ఆ మాఽగ్నిష్టోమో విశతూక్థ్యశ్చాతిరాత్రో మాఽఽవిశత్వాపిశర్వరః । తిరోఅహ్నియా మా సుహుతా ఆ విశన్తు సహస్రస్య మా భూమా మా ప్ర హాసీత్ (౧)॥

[అగ్నిష్టోమో విశత్వష్టాదశ చ]

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం సప్తమాష్టకే తృతీయ ప్రపాఠకే త్రయోదశోఽనువాకః॥౧౩॥

వేదార్థదీపిక

అవతారిక : ద్వాదశానువాకమునందు 'పర్యాప్తి' నామక హోమ మంత్రము లభిహితములైనవి. ఈ త్రయోదశానువాకమునందు 'అభూ' నామక హోమ మంత్రములు చెప్పఁబడుచున్నవి. ఇవి మూఁడు మంత్రములు. ఈ మూఁడు మంత్రముల నుచ్చరించుచు మూఁడు హోమములు చేయవలెను.

1. అర్థము : మే=నాకొఱకు, గృహాః=గృహములు, ఆ భవన్తు=సమీచీనములై యంతటను సంపన్నము లగుఁగాక. ప్రజా=పుత్రాది రూప ప్రజ, మే=నాకొఱకు, ఆ భవతు=సంపన్నమగుఁగాక. వీర్యావాన్=ఫలోపేతమైన, యజ్ఞః=యజ్ఞము, మా=నన్ను, ఆ విశతు=ప్రవేశించుఁగాక. యజ్ఞియాః=యజ్ఞార్హులైన, ఆపః దేవీః=జలదేవతలు, మా=నన్ను, ఆ విశన్తు=ప్రవేశించుదురు గాక. సహస్రస్య=సహస్ర సంఖ్యాక ధనము యొక్క, భూమా=బాహుళ్యము, మా=నన్ను, మా ప్ర హాసీత్=విడువకుండుఁగాక.

తాత్పర్యము : నా కొఱకు గృహములు సమీచీనములై యంతటను సంపన్నము లగుఁగాక. పుత్రాదిరూప ప్రజలు సమీచీనులై నాకు కలుగుదురుగాక. ఫలోపేతమైన యజ్ఞము నన్ను ఆవేశించుఁగాక. యజ్ఞార్హులైన జలదేవతలు నన్ను ఆవేశింతురు గాక. నాకు ధనము సహస్రసంఖ్యాకముగ కలుగుఁగాక, అని యజమానుఁడు కోరుకొనుచు ఈ మంత్రముచే హోమము చేయవలెను. ఇది ప్రథమ మంత్రము.

2. అర్థము : మే=నాకొఱకు, గ్రహః=ఐంద్రవాయవాది గ్రహము, ఆ భవతు=సంపన్న మగుఁగాక. పురోరుక్=గ్రహమును గ్రహించుటకు ఎదుట పఠించఁబడుచున్న మంత్రము, ఆ భవతు=అంతటను సంపన్న మగుఁగాక. స్తు తశస్త్రే=స్తోత్ర శస్త్రములు,

సమీచీ=సమీచీనములై (అనుకూలములై), మా=నన్ను, ఆ విశతామ్=ప్రవేశించుగాక. ఆదిత్యాః=ఆదిత్యదేవతలు, రుద్రాః=రుద్రదేవతలు వసవః=వసుదేవతలు, సదస్యాః=బ్రాహ్మణులు, మే=నాకొఱకు, ఆ భవన్తు=అనుకూలు రగుదురుగాక. సహస్రస్య, భూమా, మా, మా ప్ర హాసీత్. (అర్థము పూర్వోక్తము.)

తాత్పర్యము : ఐంద్రవాయువాది గ్రహము, ఆ గ్రహమును గ్రహించుటకై ఎదుట పఠించబడుచున్న మంత్రము నా కొఱకు అంతటను సంపన్నము లగుగాక. ఆదిత్యాది దేవతలు, సదస్యులైన బ్రాహ్మణులు నాకొఱకు సమీచీను లగుదురు గాక, స్తోత్ర శస్త్రములు అనుకూలములై నాయందు ప్రవేశించుగాక. సహస్ర సంఖ్యాక ధనబాహుళ్యము ఒకప్పుడును నన్ను విడువకుండుగాక. ఇది యజమానుని ప్రార్థన. ఈ మంత్రమును పఠించుచు యజమానుడు హోమము చేయవలెను. ఇది ద్వితీయ మంత్రము.

3. అర్థము : అగ్నిష్టోమః=సోమ యాగములలో ప్రథమ సంస్థా రూపమైన అగ్నిష్టోమము, మా=నన్ను, ఆ విశతు=ప్రవేశించుగాక. ఉక్థ్యః=ద్వితీయ సంస్థా రూపమైన ఉక్థ్య యాగము, మా=నన్ను, ఆ విశతు=ప్రవేశించుగాక. అపిశర్వరః=రాత్రి యందు పఠింపదగిన స్తోత్రములు కల, అతిరాత్రః=చతుర్థ సంస్థా రూపమైన అతిరాత్ర యాగము, మా=నన్ను ఆ విశతు=ప్రవేశించుగాక. తిరోఅహ్నియాః=అహస్సును తిరస్కరించి రాత్రియందు ప్రయోక్తవ్యములైన అతిరాత్రగత సోమ విశేషములు, సుహుతాః=బాగుగ హుతములై, మా=నన్ను, ఆ విశన్తు=ప్రవేశించుగాక. సహస్రస్య, భూమా, మా, మా ప్రహాసీత్. (దీని యర్థము పూర్వోక్తమే.)

తాత్పర్యము : ప్రథమ సంస్థారూపమైన అగ్నిష్టోమము, ద్వితీయ సంస్థారూపమైన ఉక్థ్యము, చతుర్థ సంస్థారూపమైన అతిరాత్ర యాగము పూర్వము వివరించబడినవి. అవి యజమానుని యందు ప్రవేశించుగాక, అని యజమానుని ప్రార్థన. అతిరాత్ర యాగమునందు కొన్ని సోమవిశేషములు రాత్రియందు హోమము చేయబడును. అవియు బాగుగ హుతములై ప్రవేశించుగాక. శేషము పూర్వోక్తము. ఈ మంత్రమును చెప్పుచు హోమము చేయవలెను. ఇది మూడవ మంత్రము.

త్రయోదశానువాకము సమాప్తము.

అథ సప్తమకాణ్డే తృతీయప్రపాఠకే చతుర్దశోఽనువాకః

మూలము: [1]అగ్నినా తపోఽన్వభవద్వాచా బ్రహ్మ మణినా రూపాణీన్ద్రేణ దేవాన్వాతేన ప్రాణాన్థ్సూర్యేణ ద్యాం చన్ద్రమసా నక్షత్రాణి యమేన పితౄన్రాజ్ఞా మనుష్యాన్ఫలేన నాదేయానజగరేణ సర్పాన్వ్యాఘ్రేణాఽఽరణ్యాన్ పశూఞ్ఛ్యేనేన పతత్రిణో వృష్ణాఽశ్వానృషభేణ గా బస్తేనాజా వృష్ణినాఽవీ ర్వ్రీహిణాఽన్నాని యవేనౌషధీ ర్న్యగ్రోధేన వనస్పతీ నుదుమ్బరేణోర్జం గాయత్రియా ఛన్దాగ్ంసి త్రివృతా స్తోమా న్బ్రాహ్మణేన వాచమ్ (౧) ॥

[బ్రాహ్మణేనైకం చ]

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం సప్తమాష్టకే తృతీయ ప్రపాఠకే చతుర్దశోఽనువాకః॥౧౪॥

వేదార్థదీపిక

అవతారిక : త్రయోదశానువాకమునందు 'ఆభూ' నామక హోమ మంత్రము లభిహితము లైనవి. ఈ చతుర్దశానువాకమునందు 'అనుభూ' నామక మంత్రములు ఇరువది నాలుగు చెప్పఁబడుచున్నవి.

1 మంత్రము : [అయం యజమానః ఈ యజమానుఁడు], అగ్నినా=అగ్నిరూపముతో, తపః=సర్వ తపస్సును, అన్వభవత్=వ్యాపించెను. [ఈ యజమానుఁడు అగ్నిరూపుఁడై తత్సామర్థ్యముచే సర్వ తపస్సును వ్యాపించెనని భావము. ఉత్తర మంత్రములందు కూడ ఈ విధముగనే అర్థము చెప్పుకొనవలెను. తృతీయాంత పదములచేత తత్తదాత్మకత్వము, ద్వితీయాంతముచేత వ్యాప్యమైన వస్తువు అర్థములుగా గ్రహించవలెను. 'అన్వభవత్' అను క్రియాపదము అన్ని మంత్రము (వాక్యము)లందు అను వర్తించును.] వాకుచా=వాక్కుతో, బ్రహ్మ=మంత్రజాతమును, అన్వభవత్=వ్యాపించెను. మణినా=ణితో, రూపాణి=ప్రతిబింబములను, అన్వభవత్, ఇన్ద్రేణ=ఇంద్రరూపముతో, దేవాన్=దేవతలను, అన్వభవత్. వాతేన=వాయురూపముతో, ప్రాణాన్=ప్రాణాపానాదులను, అన్వభవత్. సూర్యేణ=సూర్యరూపముతో, ద్యామ్=దివిని, అన్వభవత్. చన్ద్రమసా=చంద్రరూపముతో, నక్షత్రాణి, అన్వభవత్. యమేన=యము నిరూపముతో, పితౄన్=పితృదేవతలను, అన్వభవత్. రాజ్ఞా=రాజు రూపముతో (రాజగా), మన్యుషాన్=మనుష్యులను, అన్వభవత్. ఫలేన=వృక్షగత పక్వ ఫలరూపముతో, నాదేయాన్=నదివలె సంపూర్ణరసములను, అన్వభవత్. అజగరేణ=మనుష్యులను మ్రింగునంతటి అజగర మనెడి సర్పవిశేష రూపముతో, సర్పాన్, అన్వభవత్. వ్యాఘ్రేణ=వ్యాఘ్ర (పెద్దపులి) రూపముతో, ఆరణ్యాన్ పశూన్=అరణ్యమున సంచరించునట్టి పశువులను, అన్వభవత్. శ్యేనేన=డేగ రూపముతో, పతత్రిణః=పక్షులను,

అన్వభవత్. వృష్ణా=ప్రౌఢమైన అశ్వరూపముతో, అశ్వాన్=అశ్వములను, అన్వభవత్. ఋషభేణ=వృషభ రూపముతో, గాః=గోవులను, అన్వభవత్. బస్తేన=మేఁకపోతు రూపముతో, అజాః=మేఁకలను, అన్వభవత్. వృష్ణినా=పొట్టేలు రూపముతో, అవీః=గొఱ్ఱెలను, అన్వభవత్. వ్రీహిణా=ధాన్య(వడ్ల) రూపముతో, అన్నాని=అన్నములను, అన్వభవత్. యవేన=యవలు అనెడి ధాన్యవిశేష రూపముతో, ఓషధీః=ఓషధులను, అన్వభవత్. న్యగ్రోధేన=మఱ్ఱిచెట్టు రూపముతో, వనస్పతీన్=పూయక కాచెడి చెట్లను, లేదా-చెట్లను, అన్వభవత్. ఉదుమ్బరేణ=మేడిచెట్టు రూపముతో, ఊర్జమ్=సమును లేదా శరీర బలమును, అన్వభవత్. గాయత్రియా=గాయత్రీచ్ఛందో రూపముతో, ఛన్దాంసి=త్రిష్టుబాది ఛందస్సులను, అన్వభవత్. త్రివృతా=త్రివృత్‌స్తోమ రూపముతో, స్తోమాన్=ఇతర స్తోమములను, అన్వభవత్. బ్రాహ్మణేన=బ్రాహ్మణ రూపముతో, వాచమ్=వేదరూప వాక్కును, అన్వభవత్.

తాత్పర్యము : ఈ యజమానుఁడు అగ్నిరూపుఁడై తత్సామర్థ్యముచే సర్వతపస్సును వ్యాపించెను. వాక్స్వరూపుఁడై మంత్ర సముదాయమును వ్యాపించెను. మణిరూపుఁడై ప్రతిబింబములను వ్యాపించెను. [మణి యందు రూపము ప్రతిఫలంచుట స్పష్టము.] ఇంద్రరూపుఁడై సర్వదేవతలను వ్యాపించెను. ఇట్లే వాయురూపుఁడై ప్రాణాపానాదులను, సూర్యరూపుఁడై దివిని, చంద్రరూపుఁడై నక్షత్రములను, యమధర్మరాజ రూపుఁడై పితృదేవతలను, రాజై మనుష్యులను, వృక్షగత పక్వఫల రూపుఁడై నదివలె సంపూర్ణ రసములను, అజగర రూపుఁడై సర్పములను, వ్యాఘ్రరూపుఁడై ఆరణ్య పశువులను, డేగరూపుఁడై పక్షులను, ప్రౌఢాశ్వ రూపుఁడై అశ్వమును, ఋషభ(ఎద్దు)రూపుఁడై గోవులను, మేఁకపోతు రూపుఁడై మేఁకలను, పొట్టేలురూపుఁడై గొఱ్ఱెలను, వ్రీహ్యాదిరూపుఁడై అన్నాదికమును వ్యాపించెనని భావము. యజమానుఁడు ఈ ఇరువది మంత్రముల నుచ్చరించుచు హోమములు చేయవలెను.

చతుర్దశానువాకము సమాప్తము.

అథ సప్తమకాణ్డే తృతీయప్రపాఠకే పఞ్చదశోఽనువాకః

మూలము: [1]స్వాహాఽఽధిమాధీతాయ స్వాహా స్వాహాఽఽధీతం మనసే స్వాహా స్వాహా మనః ప్రజాపతయే స్వాహా

[2]కాయ స్వాహా కస్మై స్వాహా కతమస్మై స్వాహా [3]ఽదిత్యై స్వాహాఽదిత్యై మహ్యై స్వాహా ఽదిత్యై

సుమృడీకాయై స్వాహా [4] సరస్వత్యై స్వాహా సరస్వత్యై బృహత్యై స్వాహా సరస్వత్యై పావకాయై స్వాహా

[5] పూష్ణే స్వాహా పూష్ణే ప్రపథ్యాయ స్వాహా పూష్ణే నరన్ధిషాయ స్వాహా [6] త్వష్ట్రే స్వాహా త్వష్ట్రే

తురీపాయ స్వాహా త్వష్ట్రే పురురూపాయ స్వాహా [7] విష్ణవే స్వాహా విష్ణవే నిఖుర్యపాయ స్వాహా విష్ణవే

నిభూయపాయ స్వాహా [8] సర్వస్మై స్వాహా (౧)॥

[పురురూపాయ స్వాహా దశ చ ।]

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం సప్తమాష్టకే తృతీయ ప్రపాఠకే పఞ్చదశోఽనువాకః॥౧౫॥

వేదార్థదీపిక

అవతారిక : చతుర్దశానువాకమునందు 'అనుభూ' నామక హోమ మంత్రము లభిహితము లైనవి. ఈ పంచమానువాకమునందు వైశ్వదేవాఖ్యములైన ఆహుతి మంత్రములు చెప్పఁబడినవి.

1. అర్థము : ఆధిమ్=మంత్రాద్యనుష్ఠాన నిర్ణయము కల బుద్ధిని, స్వాహా=సంపాదించుచున్నాను. ఆధీతాయ=ఆ బుద్ధియందు ప్రతిష్ఠించఁబడిన మంత్రాభిమానిదేవతకొఱకు, స్వాహా=ఈ యాహుతి హుతమగుఁగాక. ఆధీతమ్=బుద్ధియందు బాగుగ సంగ్రహించఁబడిన దానిని, స్వాహా=విస్మరణము లేకుండ ధరించున్నాను. మనసే=తద్ధారణ సమర్థమైన అంతఃకరణముకొఱకు, స్వాహా=ఈ యాహుతి హుతమగుఁగాక. మనః=అటువంటి అంతఃకరణమును, స్వాహా=సంపాదించినవాఁడనగుచున్నాను. ప్రజాపతయే=ఆ మనస్సునకు ప్రేరకుఁడైన ప్రజాపతికొఱకు, స్వాహా=ఈ ఆహుతి హుతమగుఁగాక.

తాత్పర్యము : ఈ మంత్రములకు ఆద్యంతములందు 'స్వాహా' అను పదము కలదు. అందు మొదటి 'స్వాహా 'పదము నిపాతము కావున, "నిపాతాః అనేకార్థాః" అను న్యాయము ననుసరించి సమయోచితమైన అర్థము చెప్పవచ్చును. అందువలన ఇచట (సంపాదయామి) 'సంపాదించుచున్నాను' అను అర్థము చెప్పఁబడినది. అంతిమ 'స్వాహా' పదమునకు ["ఇదం స్వాహుతమస్తు."] ఈ ఆహుతి బాగుగ హుత మగుఁగాక, అని యర్థము. ఆ సమన్తాత్ ధీయతే స్థాప్యతే

మన్త్రాద్యనుష్ఠాన నిర్ణయః అస్యాం బుద్ధౌ ఇతి, ఆధిః=బుద్ధిః, అని వ్యుత్పత్త్యర్థము. అట్టి బుద్ధిని సంపాదించుచున్నాను, అని భావము. 'ఆధీత' శబ్దమునకు ఆ బుద్ధియందు స్థాపించఁబడిన మంత్రాభిమానిదేవత, అని యర్థము. ఆ దేవతకు ఈ సమర్పింపఁబడిన ఆహుతి బాగుగ హుత మగుఁగాక, అని భావము. ఆధీత మనఁగా- బుద్ధియందు గ్రహింపఁబడిన విషయమని యర్థము. బుద్ధి యందు గ్రహింపఁబడిన విషయమును విస్మరించకుండ సంపాదించుచున్నానని భావము. ఈ విధముగనే మనః ప్రజాపతి శబ్దములకు ప్రతిపదార్థమునందు వ్రాయఁబడిన యర్థమును గ్రహింపవలెను. ఈ మంత్రముచేత మంత్రాభిమానిదేవతకు ధారణ సమర్థమైన అంతఃకరణమునకు, అంతఃకరణ ప్రేరకుండగు ప్రజాపతికి హవిస్సు అర్పింపఁబడినది.

అశ్వమేధ క్రతువునందు సప్తాహస్సులందు ఔద్గ్రిహణ హోమములు, వైశ్వదేవ హోమములు చేయవలెను. "ఆకూత్యై ప్రయుజేఽగ్నయే స్వాహా" ఇత్యాది మంత్రములచే హోమములు చేయవలెను. ఆ మంత్రములు ప్రథమకాండము నందు ఆమ్నాతము లైనవి. అచటనే వ్యాఖ్యానింపఁబడినవి కూడ. వైష్ణవ హోమ మంత్రములు ఈ "స్వాహాఽధిమాధీతాయ స్వాహా" ఇత్యాదులు. ఒక్కొక్క అహస్సునందు మూఁడేసి మంత్రములతో మూఁడేసి వైష్ణవ హోమములు చేయవలెను. ఇవి ప్రథమ దినమంత్రములు. ఔద్గ్రిహణ మంత్రములు ఒక్కొక్క అహస్సునందు నాలుగేసి చొప్పున నాలుగేసి హోమములు చేయవలెను.

2. అర్థము : కాయ=ప్రజాపతికొఱకు, స్వాహా=ఈ ఆహుతి బాగుగ హుతమగుఁగాక. కస్మై=ప్రశస్తమైన దేవతకొఱకు, స్వాహా. కతమస్మై=సర్వదేవతలందు శాస్త్రవివరణ నిర్ధారణీయ స్వరూపదేవతకొఱకు, స్వాహా.

తాత్పర్యము : ప్రజాపత్యాది దేవతలకు ఈ హవిస్సు బాగుగ హుతమగుఁగాక. రెండవ అహస్సునందు ఈ మంత్రములను పఠించుచు హోమము చేయవలెను.

3. అర్థము : అదిత్యై=భూ దేవతకొఱకు, స్వాహా=ఈ యాహుతి బాగుగ హుతమగుఁగాక. మహ్యై=విస్తీర్ణమైన, అదిత్యై=భూ దేవతకొఱకు, స్వాహా. సుమృడీకాయై=సుఖప్రదయైన, అదిత్యై=భూదేవతకొఱకు, స్వాహా.

తాత్పర్యము : భూ దేవతకు, విస్తీర్ణయైన భూదేవతకు, సుఖప్రదయైన భూదేవతకు ఈ సమర్పింపఁబడిన యాహుతి బాగుగ హుత మగుఁగాక. ఈ మూఁడు మంత్రములు తృతీయాహస్సునందు పఠించఁదగినవి.

4. అర్థము : సరస్వత్యై=సరస్వతీ దేవతకొఱకు, స్వాహా. బృహత్యై=గొప్పదియగు, సరస్వత్యై, స్వాహా. పావకాయై=శోధయిత్రియగు, సరస్వత్యై, స్వాహా.

తాత్పర్యము : సరస్వతికి, గొప్పదియగు సరస్వతికి, శోధయిత్రియగు సరస్వతికి ఈ యాహుతి బాగుగ హుతమగుఁగాక. చతుర్థాహస్సునందు ఈ మూఁడు మంత్రములను పఠించుచు హోమము చేయవలెను.

5. అర్థము : పూష్ణే=పూష(సూర్య)దేవునికొఱకు, స్వాహా. ప్రపథ్యాయ=శ్రౌతస్మార్త మార్గముకొఱకు హితుఁడైన, పూష్ణే=పూష దేవునికొఱకు, స్వాహా. నరంధిషాయ=నరులను ధరింపఁజేయునట్టి పూష్ణే=పూష దేవునికొఱకు, స్వాహా.

తాత్పర్యము : పూషుఁ డనఁగా సూర్యుఁడు. ఆ సూర్యుఁడు ఉదయించి ప్రకాశించుచుండగా కర్మిష్ఠులు శ్రౌతస్మార్తాది కర్మల నాచరింతురు. కనుక సూర్యుఁడు శ్రౌతస్మార్త కర్మమార్గమునకు హితుఁడు. సూర్యుఁడు సర్వనరుల ఉనికికి ఆధారభూతుఁడు కనుక నరంధిషుఁడు. 'నరాణాం ధారయితా నరంధిషః' అని వ్యుత్పత్తి. అట్టి విశేషణ విశిష్టుఁడైన సూర్యునకు ఈ యాహుతి బాగుగ హుత మగుఁగాక. పంచమాహస్సునందు ఈ మూఁడు మంత్రములను పఠించుచు హోమము చేయవలెను.

6. అర్థము : త్వష్ట్రే=త్వష్టృదేవునికొఱకు, స్వాహా. తురీపాయ=వడి గల, త్వష్ట్రే=త్వష్టృదేవునికొఱకు, స్వాహా. పురురూపాయ=బహు మూర్తి విశేషములతో కూడిన, త్వష్ట్రే=త్వష్టృదేవునికొఱకు, స్వాహా.

తాత్పర్యము : తూర్ణం శీఘ్రం ప్రాప్తః=తురీపః, అని వ్యుత్పత్తి. ఏతద్విశేషణత్రయ విశిష్టుఁడైన త్వష్టృదేవునకు ఈ హవిస్సు బాగుగ హుత మగుఁగాక.

7వ అర్థము : విష్ణవే=విష్ణువుకొఱకు, స్వాహా. నిఖుర్యపాయ=పాపరోగాది బాధలకు గుఱియైన వారిని రక్షించునట్టి, విష్ణవే=విష్ణువుకొఱకు, స్వాహా. నిభూయపాయ=విద్యై శ్వర్యాదుల లేమిచే అధోగతులైన వారిని రక్షించునట్టి, విష్ణవే=విష్ణువుకొఱకు, స్వాహా.

తాత్పర్యము : విష్ణువునకు, నిఖుర్యపాది విశేషణ విశిష్టుఁడగు విష్ణువునకు ఈ యాహుతి బాగుగ హుతమగుఁగాక. నితరాం ఖురం పాపరోగాది బాధమ్ అర్హన్తీతి నిఖుర్యాః. నిఖుర్యాణాం పాతా నిఖుర్యపః, అని వ్యుత్పత్త్యర్థము. విద్యైశ్వర్యాది రాహిత్యేన న్యగ్భావయోగ్యాః నిభూయాః. నిభూయానాం పాతా నిభూయపః, అని వ్యుత్పత్త్యర్థము. ఈ మూఁడు మంత్రములను సప్తమాహస్సునందు పఠించుచు హోమములు చేయవలెను.

8వ అర్థము : సర్వస్మై=సర్వప్రకారములుగ పాలకుఁడైన దేవునికొఱకు, స్వాహా.

తాత్పర్యము : సర్వవిధములుగ పాలకుఁడైన దేవునికొఱకు ఈ యాహుతి హుతమగుఁగాక. ఈ సప్తాహస్సులలో ప్రతిదినము నాలుగేసి ఔద్గ్రహణ మంత్రములచే నాలుగు ఔద్గ్రహణ హోమములను, ఈ యనువాకమునందు చెప్పఁబడిన విధముగ మూఁడేసి వైష్ణవ మంత్రములచే మూఁడు వైష్ణవ హోమములు షష్ఠాహస్సువఱకు చేయవలెను. అనఁగా ఒక్కొక్క అహస్సునందు నాలుగు ఔద్గ్రహణ హోమములు, మూఁడు వైష్ణవ హోమములు చొప్పున మొత్తము ఏడు హోమములు చేయవలెను. సప్తమాహస్సునందు మాత్రము ఆఱు ఔద్గ్రహణ హోమములను, "సర్వస్మై స్వాహా" అనెడి ఈ మంత్రముచే పూర్ణాహుతిని చేయవలెను. ఈ విధానము "ఆకూత్యై ప్రయుజేఽగ్నయే స్వాహేతి చత్వార్యౌద్గ్రహణాని జుహోతి స్వాహాఽఽధిమాధీతాయ స్వాహేతి త్రీణి వైశ్వదేవాని, ...షడుత్తమేఽహన్యౌద్గ్రహణాని జుహోతి సర్వస్మై స్వాహేతి పూర్ణాహుతి ముత్తమామ్" అని కల్పసూత్రమునందు వివరించఁబడినది.

పంచదశానువాకము సమాప్తము.

అథ సప్తమకాణ్డే తృతీయప్రపాఠకే షోడశోఽనువాకః

మూలము: [1]దద్భ్యః స్వాహా హనూభ్యాగ్ం స్వాహౌష్ఠాభ్యాగ్ం స్వాహా ముఖాయ స్వాహా నాసికాభ్యాగ్ం స్వాహా
ఽక్షీభ్యాగ్ం స్వాహా కర్ణాభ్యాగ్ం స్వాహా పార ఇక్షవోఽవార్యేభ్యః పక్ష్మభ్యః స్వాహాఽవార ఇక్షవః పార్యేభ్యః
పక్ష్మభ్యః స్వాహా శీర్ష్ణే స్వాహా భ్రూభ్యాగ్ం స్వాహా లలాటాయ స్వాహా మూర్ధ్నే స్వాహా మస్తిష్కాయ
స్వాహా కేశేభ్యః స్వాహా వహాయ స్వాహా గ్రీవాభ్యః స్వాహా స్కన్ధేభ్యః స్వాహా కీకసాభ్యః స్వాహా పృష్టిభ్యః
స్వాహా పాజస్యాయ స్వాహా పార్శ్వాభ్యాగ్ం స్వాహా (౧) అగ్ంసాభ్యాగ్ం స్వాహా దోషాభ్యాగ్ం స్వాహా
బాహుభ్యాగ్ం స్వాహా జఙ్ఘాభ్యాగ్ం స్వాహా శ్రోణీభ్యాగ్ం స్వాహోరుభ్యాగ్ం స్వాహాఽష్ఠీవద్భ్యాగ్ం స్వాహా
జఙ్ఘాభ్యాగ్ం స్వాహా భసదే స్వాహా శిఖణ్డేభ్యః స్వాహా బాలధానాయ స్వాహాఽణ్డాభ్యాగ్ం స్వాహా శేపాయ
స్వాహా రేతసే స్వాహా ప్రజాభ్యః స్వాహా ప్రజననాయ స్వాహా పద్భ్యః స్వాహా శఫేభ్యః స్వాహా లోమభ్యః
స్వాహా త్వచే స్వాహా లోహితాయ స్వాహా మాగ్ంసాయ స్వాహా స్నావభ్యః స్వాహాఽస్థభ్యః స్వాహా మజ్జభ్యః
స్వాహాఽఙ్గేభ్యః స్వాహాఽఽత్మనే స్వాహా సర్వస్మై స్వాహా (౨)॥

[పార్శ్వాభ్యాగం స్వాహా మజ్జభ్యః స్వాహా షట్చ ।]

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం సప్తమాష్టకే తృతీయ ప్రపాఠకే షోడశోఽనువాకః ॥౧౬॥

వేదార్థదీపిక

అవతారిక : పంచదశానువాకమునందు వైశ్వదేవాహుతి మంత్రము లభిహితము లైనవి. ఈ షోడశానువాకమునందు అశ్వమేధీయ పశ్వంగ హోమ మంత్రములు చెప్పబడుచున్నవి. "దద్భ్యః స్వాహా హనూభ్యాగ్ం స్వాహేత్యఙ్గ హోమాఞ్జుహోతీ"తివి

కల్పసూత్రము. అశ్వమేధీయ పశువైన అశ్వముయొక్క అవయవములు దంత హన్వాదులు. ఆ యవయవముల నుద్దేశించి యీ మంత్రముల నుచ్చరించుచు హోమములు చేయవలెను.

1. అర్థము : దద్భ్యః=అశ్వమేధీయమైన అశ్వముయొక్క దంతములకొఱకు, స్వాహా=ఈ యాహుతి బాగుగ హుతమగుఁగాక. స్వాహాంతము వఱకు గల భాగము ఒక మంత్రము. హనుభ్యామ్=కన్నులక్రింది చెక్కిలిమీదిభాగముల కొఱకు, స్వాహా. [ఈ విధముగనే ప్రతి చతుర్థ్యంతమునకు పిమ్మట 'స్వాహా' పదమును చేర్చి అర్థసమన్వయము చేసికొనవలెను. ఇచట చతుర్థ్యంతములకు మాత్రము అర్థము వ్రాయఁబడుచున్నది.] ఓష్ఠాభ్యామ్=పెదవులకొఱకు. ముఖాయ=మొగము (నోరు) కొఱకు. నాసికాభ్యామ్=ముక్కుల కొఱకు. అక్షీభ్యామ్=కన్నులకొఱకు. కర్ణాభ్యామ్=చెవులకొఱకు. పారే ఇక్షవః=కన్నుల ఱెప్పల వెంట్రుకలకు పైనికల రోమములు. తేభ్యః=ఆ రోమములకొఱకు, స్వాహా; అని సమన్వయము. అవార్యేభ్యః పక్ష్మభ్యః=అధోభాగమునందలి కన్నుల ఱెప్పల వెంట్రుకల కొఱకు. పార్యేభ్యః పక్ష్మభ్యః పారే ఇక్షవః=పైని కల ఱెప్పలకు అథోభాగమునందు కల రోమములు. తేభ్యః స్వాహా. శీర్ష్ణే=లలాటాధోభాగము కొఱకు. భ్రూభ్యామ్=కనుబొమలకొఱకు. లలాటాయ=నొసలుకొఱకు. మూర్ధ్నే=లలాటమునకు ఉపరిభాగమైన తలకొఱకు. మస్తిష్కాయ=మూర్ధమునందలి మాంసముకొఱకు. వహాయ=బండికాడిని వహించు ప్రదేశముకొఱకు. గ్రీవాభ్యః=కుత్తుకయందలి నాడులకొఱకు. స్కన్ధేభ్యః=కుత్తుకకుపైనికల అవయవములకొఱకు. కీకసాభ్యః=పృష్ఠమునందలి ఎముకలోని గుళికలకొఱకు. పృష్టీభ్యః=ఉభయపార్శ్వములందలి అస్థివిశేషములకొఱకు. పాజస్యాయ=బలమునకు స్థానమైన హృదయముకొఱకు పార్శ్వాభ్యామ్=ఇరుపార్శ్వముల కొఱకు. అంసాభ్యామ్=మూఁపుల కొఱకు. పార్శ్వాభ్యామ్=ఇరుపార్శ్వముల కొఱకు. అంసాభ్యామ్=మూఁపులకొఱకు. దోషాభ్యామ్=పూర్వపాదములయొక్క ఉత్తరభాగములకొఱకు. బాహుభ్యామ్=పూర్వపాదములయొక్క అధర భాగములకొఱకు. జఙ్ఘాభ్యామ్=మధ్యభాగములకొఱకు. శ్రోణీభ్యాం ఊరుభ్యాం అష్ఠీవద్భ్యాం జఙ్ఘాభ్యామ్=అశ్వముయొక్క వెనుక పాదములయొక్క ఊర్ధ్వాధోభాగముల కొఱకు. భసదే=అపాన ప్రదేశముకొఱకు, శిఖణ్డేభ్యః=ఊర్ధ్వ కేశములకొఱకు. బాలధానాయ=పుచ్ఛదండము కొఱకు. అణ్డాభ్యామ్=వృషణములకొఱకు. శేపాయ=మగ గుఱికొఱకు. రేతసే=రేతస్సు(వీర్యము)కొఱకు. ప్రజాభ్యః=సంతానములకొఱకు. ప్రజననాయ=ప్రజనన సామర్థ్యము కొఱకు. పద్భ్యః=పాదములకొఱకు. శఫేభ్యః=అశ్వముయొక్క గొరిసెల కొఱకు. లోమభ్యః= రోమములకొఱకు. త్వచే=చర్మముకొఱకు. లోహితాయ=నెత్తురుకొఱకు. మాంసాయ=మాంసముకొఱకు. స్రావభ్యః=రక్తముయొక్క కారుటలకొఱకు. అస్థభ్యః=ఎముకలకొఱకు. మజ్జభ్యః=ఎముకల యందలి నేతికొఱకు. అఙ్గేభ్యః=(వెనుక చెప్పఁబడని) అనుక్తములైన అవయవములకొఱకు. ఆత్మనే=అశ్వమునందలి జీవముకొఱకు. సర్వస్మై=సర్వ శరీరముకొఱకు, స్వాహా=ఈ హవిస్సు బాగుగ హుతమగుఁగాక.

తాత్పర్యము : అశ్వమేధమునందు ఒక యశ్వము నాలంభనము చేసి దాని యవ యవములను హోమము చేయుదురు. ఈ మంత్ర భాగమునందు స్వాహాంతమువఱకుఁ గల వాక్యము ఒక్కొక్క మంత్రము. అట్టి మంత్రములు ఇందు ఏఁబడి కలవు. ఈ పంచాశన్మంత్రముల నుచ్చరించుచు అంగహోమములను చేయవలెను. అంగవాచకములైన ఆ యా పదములకు అర్థమునందే వివరణ మీయఁబడినది.

షోడశానువాకము సమాప్తము.

అథ సప్తమకాణ్డే తృతీయప్రపాఠకే సప్తదశోఽనువాకః

మూలము: [1] అశ్యేతాయ స్వాహాఽఞ్జి సక్థాయ స్వాహా శితిపదే స్వాహా శితికకుదే స్వాహా శితిరన్ధ్రాయ స్వాహా శితిపృష్ఠాయ స్వాహా శిత్యగ్ంసాయ స్వాహా పుష్పకర్ణాయ స్వాహా శిత్యోష్ఠాయ స్వాహా శితిభ్రవే స్వాహా శితిభసదే స్వాహా శ్వేతానూకాశాయ స్వాహాఽఞ్జయే స్వాహా లలామాయ స్వాహాఽసితజ్ఞవే స్వాహా కృష్ణైతాయ స్వాహా రోహితైతాయ స్వాహాఽరుణైతాయ స్వాహేదృశాయ స్వాహా కీదృశాయ స్వాహా తాదృశాయ స్వాహా సదృశాయ స్వాహా విసదృశాయ స్వాహా సుసదృశాయ స్వాహా రూపాయ స్వాహా సర్వస్మై స్వాహా (౧)॥

[రూపాయ స్వాహా ద్వే చ ।]

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం సప్తమాష్టకే తృతీయ ప్రపాఠకే సప్తదశోఽనువాకః ॥౧౭॥

వేదార్థదీపిక

అవతారిక : షోడశానువాకమునందు అంగహోమములు చెప్పబడినవి. సప్తదశాష్టాదశానువాకములందు రూపహోమములు చెప్పఁబడు చున్నవి. అశ్వముయొక్క వివిధములైన శ్వేతాది వర్ణములు ఇందు చెప్పఁబడినవి. ఆ రూపముల నుద్దేశించి ఆహుతులు సమర్పించఁబడునని భావము.

1. అర్థము : అశ్యేతాయ=శుక్ల సాంధ్య వర్ణములయొక్క మిశ్రమ వర్ణముకొఱకు, స్వాహా=ఈ యాహుతి బాగుగ హుతమగుఁ గాక. [అఞ్జిశ్చాసౌ ఏతశ్చ అశ్యేతః. అఞ్జిః=శుక్లవర్ణః. ఏతః=సాంధ్య వర్ణః. మిశ్రవర్ణ ఇత్యర్థః; ఇతి విద్యారణ్యమ్.] అఞ్జిసక్థాయ=శ్వేతారుణవర్ణముకొఱకు, శితిపదే=తెల్లని పాదముతో కూడిన అశ్వముకొఱకు, (ఇచట పాదమునందలి శ్వేతవర్ణమునకే ప్రాధాన్యము. శితికకుదాది పదములకు ఇట్లే అర్థము చెప్పవలెను.) శితికకుదే=తెల్లని పిఱుదు కల అశ్వము కొఱకు, శితిరన్ధ్రాయ=తెల్లని కర్ణాది ఛిద్రములతోఁ గూడిన అశ్వముకొఱకు, శితి పృష్ఠాయ=తెల్లని

పృష్ఠభాగము కల అశ్వముకొఱకు, శిత్యంసాయ=తెల్లని మూఁపుకొఱకు, పుష్పకర్ణాయ=కర్ణములందు పుష్పాకార లక్షణము కల అశ్వముకొఱకు, శిత్యోష్ఠాయ=తెల్లని పెదవులు కల అశ్వముకొఱకు, శితిభ్రవే=తెల్లని కనుబొమలు కల అశ్వముకొఱకు, శితిభసదే= తెల్లని అపానప్రదేశము కల అశ్వముకొఱకు, శ్వేతానూకాశాయ=తెల్లని చక్షుష్ప్రదేశముకొఱకు, అఞ్జయే=తెల్లని సర్వశరీరముకొఱకు, లలామాయ= తెల్లని లలాటముకొఱకు, (శ్వైత్యయుక్తః లలాటః=లలామః.) అసితజ్ఞవే=నల్లని మోకాళ్లతోఁ గూడిన అశ్వముకొఱకు, (సితజ్ఞుః ఇతి ప్రథమాంతమ్.) కృష్ణైతాయ= కృష్ణమిశ్రిత సాంధ్యవర్ణ యుక్తమైన అశ్వముకొఱకు,. రోహితైతాయ= జపాకుసుమమువలె మిక్కిలి యెఱ్ఱని వర్ణముతోఁ గూడిన సాంధ్యవర్ణముకొఱకు, అరుణైతాయ=కొంచ మెఱ్ఱని వర్ణముతోఁ గూడిన సంధ్యావర్ణము కొఱకు. ఈదృశాయ='ఇటువంటిది' అని స్పష్టముగ భాసించునట్టి ఆకారముకొఱకు, కీదృశాయ= 'ఏటువంటిది ఏమి?' అని నిశ్చయము లేనివిధముగ భాసించు నాకారముకొఱకు, తాదృశాయ= దూరస్థ దృష్టాంతముచే ఉపమింపఁదగిన ఆకారముకొఱకు, సదృశాయ=సమీపస్థ దృష్టాంతముచే ఉపమింపఁ దగిన ఆకారముకొఱకు, రూపాయ=ఆకార సామాన్యముకొఱకు, సర్వస్మై=అనుక్త సర్వరూపముకొఱకు, స్వాహా=ఈ హవిస్సు బాగుగ హుత మగుఁగాక.

తాత్పర్యము : ఇచట ఇరువదియాఱు మంత్రము లామ్నాతము లైనవి. ఇందు అశ్వముయొక్క వివిధభాగములందలి వర్ణములు, ఆకారములు చెప్పఁబడినవి. ఆ సమస్తములైన రూపములకొఱకు ఈ హవిస్సు బాగుగ హుత మగుఁగాక, యని సంగ్రహార్థము. ఈ యిరువదియాఱు మంత్రములచేతను అశ్వముయొక్క ఆ యా రూపముల నుద్దేశించి హోమము చేయవలెను.

సప్తదశానువాకము సమాప్తము.

అథ సప్తమకాణ్డే తృతీయప్రపాఠకే ఽష్టాదశోఽనువాకః

మూలము: [1]కృష్ణాయ స్వాహా శ్వేతాయ స్వాహా పిశఙ్గాయ స్వాహా సారఙ్గాయ స్వాహాఽరుణాయ స్వాహా గౌరాయ స్వాహా బభ్రవే స్వాహా నకులాయ స్వాహా రోహితాయ స్వాహా శోణాయ స్వాహా శ్యావాయ స్వాహా శ్యామాయ స్వాహా పాకలాయ స్వాహా సురూపాయ స్వాహాఽనురూపాయ స్వాహా విరూపాయ స్వాహా సరూపాయ స్వాహా ప్రతిరూపాయ స్వాహా శబలాయ స్వాహా కమలాయ స్వాహా పృశ్నయే స్వాహా పృశ్నిసక్థాయ స్వాహా సర్వస్మై స్వాహా (౧)॥

[కృష్ణాయ షట్చత్వారిగ్ం శత్।]

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం సప్తమాష్టకే తృతీయ ప్రపాఠకే ఽష్టాదశోఽనువాకః ॥౧౮॥

వేదార్థదీపిక

అవతారిక : సప్తదశానువాకమునందు అశ్వావయవరూప మంత్రములు ఆమ్నాతములైనవి. ఈ యష్టాదశానువాకమునందు అవయవిరూప మంత్రములు చెప్పఁబడుచున్నవి. ఇవి యిరువదిమూఁడు మంత్రములు.

1. అర్థము : కృష్ణాయ=సర్వశరీరమునందలి నల్లని రూపముకొఱకు, స్వాహా=ఈ హవిస్సు హుత మగుఁగాక. [మిగిలిన ఇరువది మంత్రములకు ఈ విధముగనే సమన్వయము చెప్పుకొనవలెను.] శ్వేతః=తెల్లని రూపము. పిశఙ్గః=గోరోచన వర్ణము. సారఙ్గః=చాతక వర్ణము. అరుణః=కొంచెము ఎఱ్ఱనిది. గౌరః=అత్యంత శ్వేతము. బభ్రుః=కపిలవర్ణము. నకులః=నకుల(ముంగిస)వర్ణము. రోహితః=మిక్కిలి ఎఱుపు. శోణః=పీతలోహితము. శ్యావః=పీతకృష్ణము. శ్యామః=నీలము. పాకలః=అత్యంతకృష్ణవర్ణము. సురూపః=శోభనరూపము. అనురూపః=అనుకూల రూపము. విరూపః=వివిధ రూపము. సరూపః=సమాన రూపము. (అత్యంతము సురూపము కాదు, అత్యంతము కురూపము కాదు). ప్రతిరూపః=ప్రతికూల రూపము. శబలః=మిశ్రవర్ణము. కమలః=కమల వర్ణము. పృశ్నిః=చిత్రవర్ణము. పృశ్నిసక్థః=చిత్రవర్ణము కల తొడలతో కూడిన అశ్వము. సర్వస్మై=అనుక్త సర్వవర్ణముకొఱకు, స్వాహా=ఈ హవిస్సు బాగుగ హుత మగుఁగాక.

తాత్పర్యము : కృష్ణాది శబ్ద వాచ్యములైన అశ్వీయ వర్ణములకొఱకు ఈ హవిస్సు బాగుగ హుత మగుఁగాక; అని సారాంశము. ఈ యిరువది మూఁడు మంత్రములచేత అశ్వముయొక్క రూపముల నుద్దేశించి హోమము చేయవలెను.

అష్టావింశానువాకము సమాప్తము.

అథ సప్తమకాణ్డే తృతీయప్రపాఠకే ఏకోనవింశోఽనువాకః

మూలము: [1]ఓషధీభ్యః స్వాహా మూలేభ్యః స్వాహా తూలేభ్యః స్వాహా కాణ్డేభ్యః స్వాహా వల్శేభ్యః స్వాహా పుష్పేభ్యః స్వాహా ఫలేభ్యః స్వాహా గృహీతేభ్యః స్వాహాఽగృహీతేభ్యః స్వాహాఽవపన్నేభ్యః స్వాహా శయానేభ్యః స్వాహా సర్వస్మై స్వాహా (౧)॥

[ఓషధీభ్యశ్చతుర్విగ్ంశతిః।]

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం తృతీయ ప్రపాఠక ఏకోనవింశోఽనువాకః ॥౧౯॥

వేదార్థదీపిక

అవతారిక : అష్టాదశానువాకమునందు అవయవిరూప మంత్రము లభిహితము లైనవి. ఈ యేకోనవింశానువాకమునందు ఓషధి మంత్రములు చెప్పఁబడుచున్నవి.

1. అర్థము : ఓషధీభ్యః=ఓషధులకొఱకు, స్వాహా=ఈ హవిస్సు బాగుగ హుత మగుఁగాక. [ఫలించినతోడనే నశించెడి అరఁటి మొదలగునవి ఓషధు లనఁ బడును.] మూలాని=మొదటి భాగములు. తూలాని= అగ్రభాగములు. కాణ్డాని=దండ సదృశభాగములు. వల్శాని=ద్వైధీభావ సంధులు. పుష్పాణి=పూలు. ఫలాని=పండ్లు. గృహీతాని=ప్రాణులు ఉపయోగించునవి. అగృహీతాని=ప్రాణులు ఉపయోగించనివి. అవపన్నాని=దండసదృశ భాగములనుండి విడివడి భూమియందు పడినవి. శయానానిఁ స్తంబసదృశ భాగములతో కూడ భూమియందు పడినవి. సర్వస్మై=అనుక్త సర్వౌషధి జాతముకొఱకు, స్వాహా=ఈ హవిస్సు బాగుగ హుత మగుఁ గాక.

తాత్పర్యము : ఓషధులకు తద్విశేషములకు ఈ హవిస్సు బాగుగ హుతమగుఁ గాక; అని సారాంశము. ఈ పదమూఁ డు మంత్రములచేత ఓషదుల నుద్దేశించి హోమము చేయవలెను.

ఏకోనవింశానువాకము సమాప్తము.

అథ సప్తమకాణ్డే తృతీయప్రపాఠకే వింశోఽనువాకః

మూలము: [1]వనస్పతిభ్యః స్వాహా మూలేభ్యః స్వాహా తూలేభ్యః స్వాహా స్కన్ధోభ్యః స్వాహా శాఖాభ్యః స్వాహా పర్ణేభ్యః స్వాహా పుష్పేభ్యః స్వాహా ఫలేభ్యః స్వాహా గృహీతేభ్యః స్వాహాఽగృహీతేభ్యః స్వాహా ఽవపన్నేభ్యః స్వాహా శయానేభ్యః స్వాహా శిష్టాయ స్వాహాఽతిశిష్టాయ స్వాహా పరిశిష్టాయ స్వాహా సగ్ంశిష్టాయ స్వాహోచ్ఛిష్టాయ స్వాహా రిక్తాయ స్వాహా ఽరిక్తాయ స్వాహా ప్రరిక్తాయ స్వాహా సగ్ంరిక్తాయ స్వాహోద్రిక్తాయ స్వాహా సర్వస్మై స్వాహా (౧)॥

[వనస్పతిభ్యః షట్చత్వారిగ్ంశత్।]

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం సప్తమాష్టకే తృతీయ ప్రపాఠకే వింశోఽనువాకః ॥౨౦॥

ప్రజవం బ్రహ్మవాదినః కిమేష వా ఆప్త ఆదిత్యా ఉభయోః ప్రజాపతి రన్వాయ న్విన్ద్రో వై సదృఙ్జిన్ద్రో వై శిథిలః ప్రజాపతి రకామయతాన్నాదః సా విరాడసా వాదిత్యోఽర్వాఙ్బుతమా మేఽగ్నినా తపః స్వాహాఽఽధిం దద్భ్యోఽజ్ఞ్యైతాయ కృష్ణాయౌషధీభ్యో వనస్పతిభ్యో విగ్ంశతిః ॥(౨౦)॥

ప్రజవం ప్రజాపతి ర్యదచ్ఛన్దోమం తే హువే సవాహమోషధీభ్యో ద్విచత్వారిగ్ంశత్ ॥(౪౨)॥

హరిః ఓమ్

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం సప్తమాష్టకే తృతీయః ప్రపాఠకః ॥(3)॥

వేదార్థదీపిక

అవతారిక : ఓషధి హోమమంత్రములు ఏకోనవింశానువాకమునం దభిహితము లైనవి. ఈ వింశానువాకమునందు వృక్షమంత్రములు

చెప్పఁ బడుచున్నవి. ఇవి ఇరువది మూఁ డు మంత్రములు. ఈ యనువాకమునందలి మూల తూలేత్యాది పదములకు ఏకోనవింశానువాకముందు అర్థము వ్రాయఁబడినది. అనుక్త పదములకే యిచట అర్థము వ్రాయఁ బడుచున్నది.

1. అర్థము : వనస్పతిభ్యః=వృక్షములకొఱకు, స్వాహా=ఈ హవిస్సు బాగుగ హుత మగుఁగాక. స్కన్ధోభ్యః=చెట్లబోదెల కొఱకు (మ్రానుల మొదటిభాగముల కొఱకు), శాఖాభ్యః=కొమ్మలకొఱకు, పర్ణేభ్యః=ఆకులకొఱకు, శిష్టః=ఇప్పుడు ఒక కర్మయందు ఉపయోగించఁ గా మిగిలినదియు, కాలాంతరమున ఉపయోగింపఁ బడునదియునగు పదార్థము. అతిశిష్టః=కాలాంతరమునఁ గూడ ఆ కర్మయందు ఉపయోగించఁ గా మిగిలినది. పరిశిష్టః=కర్మాంతరమందు ఉపయోగించఁ గా మిగిలినది. సంశిష్టః=లోకవ్యవహారమునందు కూడ ఉపయోగించఁ గా మిగిలినది. ఉచ్ఛిష్టః=ఉపయోగించి విడిచిపెట్టఁ బడినది. రిక్తః=ఇప్పుడు పూర్వఫలములచే విడువఁ బడినది. అరిక్తః=ఇప్పుడు పూర్వఫలములతో కూడియున్నది. ప్రరిక్తః=ఎల్లప్పుడు ఆ ఫలములచే విడువఁ బడినది. సంరిక్తః=ఆకులచే కూడ విడువఁ బడినది. (ఆకులు కూడ రాలినది) ఉద్రిక్తః=అన్నిటిచే ఎల్లప్పుడు సమృద్ధమైనది. ఇవి యన్నియు వృక్ష విశేషములు. సర్వస్మై=అనుక్తమైన వృక్షసర్వస్వముకొఱకు, స్వాహా=ఈ యాహుతి బాగుగ హుత మగుఁ గాక.

తాత్పర్యము : వృక్షములకొఱకు తద్విశేషములకొఱకు తదవయవములకొఱకు ఈ యాహుతులు హుతము లగుఁ గాక; అని సారాంశము. మూల తూలేత్యాది పదములు పూర్వానువాక వ్యాఖ్యానమున వివరించఁ బడినవి. కనుక, మఱల వానిని ఇచట వ్యాఖ్యానించలేదు. ఈ విధముగ నీ యిరువదిమూఁ డు మంత్రములచేత వృక్షాదుల నుద్దేశించి హోమములు చేయవలెను.

వింశానువాకము సమాప్తము.

సప్తమాష్టకమునందు తృతీయప్రపాఠకము సమాప్తము.

అథ సప్తమకాణ్డే చతుర్థః ప్రపాఠకః

తత్ర ప్రథమోఽనువాకః

హరిః ఓమ్ ।

మూలము: [1]బృహస్పతి రకామయత శ్రన్మే దేవా దధీర న్గచ్ఛేయం పురోధామితి స ఏతం చతుర్విగ్ంశతిరాత్ర మపశ్య
త్తమాఽహర త్తేనాయజత తతో వై తస్మై శ్రద్దేవా అదధతాగచ్ఛ త్పురోధాం య ఏవం విద్వాగ్ంస
శ్చతుర్వింశతిరాత్ర మాసతే శ్రదేభ్యో మనుష్యా దధతే గచ్ఛన్తి పురోధాం [2]జ్యోతి ర్గౌరాయురితి త్ర్యహో
భవన్తీయం వావ జ్యోతి రన్తరిక్షం గౌరసావాయుః (౧)ఇమానేవ లోకా నభ్యారోహ[3]న్త్యభిపూర్వం త్ర్యహో
భవన్త్యభిపూర్వమేవ సువర్గం లోక మభ్యారోహన్త్యసత్రం వా ఏతద్యదచ్ఛన్దోమం యచ్ఛన్దోమా భవన్తి తేన
సత్రం దేవతా ఏవ పృష్ఠైరవ రున్ధతే పశూఞ్ఛన్దోమై రోజో వై వీర్యం పృష్ఠాని పశవ శ్ఛన్దోమా ఓజస్యేవ
వీర్యే పశుషు ప్రతి తిష్ఠన్తి బృహద్రథంతరాభ్యాం యన్తీయం వావ రథంతర మసౌ బృహదాభ్యామేవ (౨)
యన్త్యథో అనయోరేవ ప్రతి తిష్ఠన్త్యేతే వై యజ్ఞస్యాఞ్జసాఽయనీ స్రుతీ తాభ్యామేవ సువర్గం లోకం యన్తి
[4]చతుర్విగ్ంశతిరాత్రో భవతి చతుర్విగ్ంశతి రర్ధమాసాః సంవత్సరః సంవత్సరః సువర్గో లోకః సంవత్సర
ఏవ సువర్గే లోకే ప్రతి తిష్ఠన్త్యథో చతుర్విగ్ంశత్యక్షరా గాయత్రీ గాయత్రీ బ్రహ్మవర్చసం గాయత్రియైవ
బ్రహ్మవర్చసమవ రున్ధతేఽ[5]తిరాత్రా వభితో భవతో బ్రహ్మవర్చసస్య పరిగృహీత్యై (౩)॥

[అన్తరిక్షం గౌ రసావాయు రాభ్యామేవ పఞ్చచత్వారిగ్ం శచ్చ ।]

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం చతుర్థాష్టకే చతుర్థప్రపాఠకే ప్రథమోఽనువాకః॥౧॥

వేదార్థదీపిక

అవతారిక: తృతీయ ప్రపాఠకమునందు ఏకవింశతిరాత్రాంతమైన సత్ర(యాగ)ము చెప్పఁబడినది. ఈ చతుర్థ ప్రపాఠకమునందు చతుర్వింశతిరాత్రాదికము చెప్పఁబడుచున్నది. చతుర్వింశతిరాత్రములు రెండు కలవు. వానిలో ప్రథమ చతుర్వింశతి రాత్రము ఈ ప్రథమానువాకమున చెప్పఁబడుచున్నది.

1. అర్థము: 'దేవాః=దేవతలు, మే=నా కొఱకు, శ్రద్దధీరన్=విశ్వాసము కలవారు కావలెను. (అహమ్=నేను,) పురోధామ్=ఆచార్యత్వ రూప పౌరోహిత్యమును, లేదా, ముఖ్యత్వమును, గచ్ఛేయమ్=పొందెదను' ఇతి=అని, బృహస్పతిః=బృహస్పతి, అకామయత=కోరెను. సః=ఆ బృహస్పతి, ఏతమ్=ఈ, చతుర్వింశతిరాత్రమ్=చతుర్వింశతిరాత్ర రూపమైన యాగమును, అపశ్యత్=పౌరోహిత్య ప్రాప్తి సాధనముగ తెలిసికొనెను. తమ్=ఆ చతుర్వింశతి రాత్ర యాగ సంభారమును, ఆహరత్=సంపాదించెను. తేన=ఆ యాగ సంభారముతో, అయజత=యాగము ననుష్ఠించెను. తతః వై=ఆ యాగము ననుష్ఠించుటవలననే, దేవాః=దేవతలు, తస్మై=ఆ బృహస్పతి కొఱకు,శ్రదదధత=విశ్వాసము కలిగియుండిరి. సః=ఆ బృహస్పతి, పురోధామ్=ముఖ్యత్వమును, లేదా, ఆచార్యత్వ రూప పౌరోహిత్యమును, అగచ్ఛత్=పొందెను. యే=ఎవరు, ఏవమ్=ఈ విధముగ, విద్వాంసః=తెలిసికొనినవారై, చతుర్వింశతి రాత్రమ్=చతుర్వింశతి రాత్రమును, ఆసతే=అనుష్ఠించుచున్నారో, ఏభ్యః=ఈ యాగానుష్ఠానము చేసిన వీరికొఱకు, మనుష్యాః=మనుష్యులు, శ్రద్దధతే =విశ్వాసము కలిగియుందురు. పురోధామ్=పౌరోహిత్యమును, లేక, ముఖ్యత్వమును, గచ్ఛన్తి=పొందుచున్నారు.

తాత్పర్యము : పూర్వము ఒకప్పుడు బృహస్పతి ఇంద్రాది దేవతల విశ్వాసమును కోల్పోయి, "ఈ దేవత లందఱు నాయందు విశ్వాసము కలిగి యుండవలెను. దానివలన నేను ఆచార్యత్వ రూప పౌరోహిత్యమును, లేదా, ముఖ్యత్వమును పొందెదను" అని మనస్సునందు అనుకొనెను. అనంతరము దానికి ఉపాయము నాలోచించి చతుర్వింశతిరాత్ర యాగమును తత్సాధనముగ శాస్త్రముఖమున నిశ్చయించి యాగ సంభారమును సంపాదించి ఆ యాగము ననుష్ఠించెను. తద్యాగానుష్ఠానము వలన ఆ బృహస్పతి ఇంద్రాది దేవతల విశ్వాసమును పొందుటయే కాక ఆచార్యత్వ రూప పౌరోహిత్యమును, లేదా, ముఖ్యమును కూడ పొందెను. కనుక ఈ విధముగ తెలిసికొని యాగము ననుష్ఠించిన యజమానులు మనుష్యులచే విశ్వసనీయు లగుదురు. ముఖ్యత్వమును కూడ పొందుదురు. ఇచట చతుర్వింశతిరాత్ర క్రతువు విధించఁబడినది. (యాగము ననుష్ఠించవలెనని విధి.)

2. అర్థము : జ్యోతిః=జ్యోతిష్టోమము, గౌః=గోష్టోమము, ఆయుః=ఆయుష్టోమము, ఇతి=అని, త్ర్యహాః=(నాలుగు) అహస్సులు, భవన్తి=అనుష్ఠింపవలసినవై యున్నవి. ఇయం వావ=ఈ భూమియే, జ్యోతిః=జ్యోతి స్స్వరూపము. అన్తరిక్షమ్=అంతరిక్షము, గౌః=గో స్వరూపము. అసౌ=ద్యులోకము, ఆయుః=ఆయు స్స్వరూపము. [అనేన=ఈ నాలుగు త్ర్యహముల యనుష్ఠానముచేత, యజమానాః=యజమానులు,] ఇమాన్ లోకాన్=ఈ పృథివ్యంతరిక్ష ద్యులోకములను, అభ్యారోహన్తి వై=అంతటను నిశ్చయముగ అధిరోహింతురు(పొందుదురు).

తాత్పర్యము : జ్యోతిష్టోమము, గోష్టోమము, ఆయుష్టోమము అను మూఁడు త్ర్యహ మగును. అట్టి నాలుగు త్ర్యహములు చతుర్వింశతిరాత్రమునందు అనుష్ఠింపఁదగినవై ఉన్నవి. అనఁగా మొదటి దినమున జ్యోతిష్టోమ మనెడి కర్మను, రెండవ దినమున గోష్టోమ మనెడి కర్మను, మూఁడవ దినమున ఆయుష్టోమ మనెడి కర్మను వరుసగా అనుష్ఠించవలెను. ఈ మూఁడు కర్మలు కల మూఁడు అహస్సులు కలసి ఒక త్ర్యహ మగును. ఇట్టి త్ర్యహములను నాల్గింటిని చతుర్వింశతి రాత్ర క్రతువునందు అనుష్ఠించవలెను. ఈ పృథివి జ్యోతి స్స్వరూపము. అంతరిక్షము గో స్వరూపము. ద్యులోకము ఆయు స్స్వరూపము. కావున ఈ త్ర్యహముల ననుష్ఠించిన యజమానులు త్రిత్వ సామ్యముచే ఈ ముల్లోకములను నిశ్చయముగ పొందుదురు. ఇచట చతుర్వింశతిరాత్ర క్రతువునందు నాలుగు త్ర్యహములు విహితము లైనవి. 'అత్ర చత్వారస్త్ర్యహాః విజ్ఞేయాః' ఇతి విద్యారణ్యమ్.

3. అర్థము : అభిపూర్వమ్=అనుక్రమముగ, త్ర్యహాః=పూర్వోక్తములైన నాలుగు త్ర్యహములు, భవన్తి=అనుష్ఠేయములు కావలెను. [అనేన=ఈ నాలుగు త్ర్యహముల యనుష్ఠానముచేత, యజమానాః=యజమానులు,] అభిపూర్వమేవ=అనుక్రమముగనే, సువర్గం లోకమ్=స్వర్గలోకమును, అభ్యారోహన్తి=అంతటను ఆరోహింతురు (పొందుదురు.)

తాత్పర్యము : పూర్వమంత్రోక్తములైన నాలుగుత్ర్యహములను చతుర్వింశతిరాత్ర క్రతువునందు వరుసగా ననుష్ఠించవలెను. ఈ యనుష్ఠానము చేసిన యజమానులు క్రమముగనే స్వర్గలోకమును పొందుదురు. ఇచట నాలుగుత్ర్యహములకు అనుపూర్వ్యము విహితమైనది.

4. అర్థము : అఛన్దోమం యత్=చతుర్వింశతిరాత్ర క్రతువు ఛందోమానుష్ఠాన రహిత మైనచో, ఏతత్=ఈ చతుర్వింశతి రాత్రము, అసత్రం వై=సత్ర(యాగ)మే కానిదగును. ఛన్దోమాః=ఛందోమములు, భవన్తి యత్=చతుర్వింశతిరాత్రము నందు అనుష్ఠింపఁబడినవైనచో, తేన=ఆ యనుష్ఠానముచేత, పృష్ఠైః=పృష్ఠ స్తోత్రములచే, సత్రమ్=ఈ చతుర్వింశతి రాత్ర క్రతువును (క్రతుఫలమును), దేవతాః=దేవతలను, అవరున్ధతే ఏవ=నిశ్చయముగ పొందుదురు. ఛన్దోమైః= ఛందోమములచేత, పశూన్=పశువులను, అవరున్ధతే=పొందుదురు. పృష్ఠాని= పృష్ఠస్తోత్రములు, ఓజః వీర్యం వై=శరీర బలరూపములు, ఇంద్రియ సామర్థ్య రూపములును. ఛన్దోమాః=ఛందోమములు, పశవః=పశురూపములు. [ఏతే=ఈ అనుష్ఠానము చేసిన యజమానులు,] ఓజసి=శరీర బలమునందు, వీర్యే=ఇంద్రియ సామర్థ్యమునందు, పశుషు=పశువులందును, ప్రతితిష్ఠన్త్యేవ=నిశ్చయముగ ప్రతిష్ఠితు లగుదురు.

బృహద్రథంతరాభ్యామ్=బృహద్రథంతర సామములచే, యన్తి= పృష్ఠ స్తోత్రములను నిష్పన్నములు చేయవలెను. ఇయం వావ=ఈ భూమియే, రథంతరమ్=రథంతర సామ స్వరూపము. అసౌ=ద్యులోకము, బృహత్= బృహత్సామ స్వరూపము. (తదా=అప్పుడు,) ఆభ్యామేవ=ఈ భూ ద్యు లోకములచేతనే, యన్తి=నిష్పన్నములు చేసినవా రగుదురు. అథో=మఱియు, అనయోరేవ= ఈ భూలోక ద్యులోకములందే, ప్రతితిష్ఠన్తి=ప్రతిష్ఠితు లగుదురు. ఏతే వై=ఈ బృహద్రథంతర సామములే, యజ్ఞస్య=యజ్ఞమునకు, అఞ్జసాయనీ=చక్కఁగా సమాప్తిని పొందించునట్టి, స్రుతీ=మార్గ ములు. తాభ్యామేవ=ఆ బృహద్రథంతర సామములచేతనే, సువర్గం లోకమ్=స్వర్గలోకమును, యన్తి=పొందుదురు. ఛన్దోమములు=గాయత్రీ త్రిష్టుప్ జగతీ ఛ్ఛందస్సులచే ఉపమింపఁదగిన స్తోమములు. త్రివృత్ పంచదశ సప్తదశ స్తోమాదులు ఇవి స్తోత్ర విశేషములు.

తాత్పర్యము : ఛందోమములు లేని క్రతువు క్రతువే కాదు. ఛందోమముల ననుష్ఠించినచో, ఆ యజమానులు క్రతువును, దేవతలను పృష్ఠ స్తోత్రములచేతను, పశువులను ఛందోమములచేతను పొందుదురు. పృష్ఠ స్తోత్రములు ఓజో వీర్య స్వరూపములు. ఛందోమములు పశుస్వరూపములు. కనుక యజమానులు ఓజో వీర్య పశువులందు ప్రతిష్ఠితు లగుదురు. ఈ చతుర్వింశతిరాత్ర క్రతువునందు కూడ ఆఱు అహస్సులందు పృష్ఠస్తోత్రముల ననుష్ఠించవలెను. పృష్ఠస్తోత్రానుష్ఠానము కల ఆఱు అహస్సుల సముదాయమునకు పృష్ఠ్య షడహమని వ్యవహారము. ఈ పృష్ఠ్య షడహమునందలి ప్రథమ తృతీయ పంచమాహస్సులందు రథంతర సామముచే పృష్ఠస్తోత్రములు (త్రివృదాది స్తోత్రములు) నిష్పాదనీయములు. ద్వితీయ చతుర్థ షష్ఠాహస్సులందు బృహత్సామముచే పృష్ఠ స్తోత్రములు నిష్పాదనీయములు. రథంతర సామము ప్రథమానుష్ఠేయము కనుక 'రథంతర బృహత్సామాభ్యామ్' అని ఉండవలెను. కాని ఆ ప్రయోగము వ్యాకరణ విరుద్ధ మగుటచే 'బృహద్రథంతరాభ్యామ్' అని ప్రయుక్తమైనది. ఇచట రథంతర సామము భూలోక రూపముగాను, బృహత్సామము ద్యులోక రూపముగాను వర్ణింపఁబడినవి. అందువలన ఈ రెండు లోకములచేతనే యనుష్ఠానము చేసిన ట్లగును. మఱియు నీ విధముగ ననుష్ఠించినవారు ఈ లోక ద్వయమునందు ప్రతిష్ఠితు లగుదురు. ఈ బృహద్రథంతర సామములే చక్కఁగా యజ్ఞమునకు సమాప్తిని పొందించు మార్గములు. ఈ సామములచేతనే యాగకర్తలు స్వర్గమును పొందుదురు. ఇచట చతుర్వింశతిరాత్రగత దశాహస్సులు విహితములైనవి.

5\. అర్థము: చతుర్వింశతి రాత్రః=ఈ క్రతువు ఇరువదినాలుగు రాత్రులు కలది, భవతి=అగుచున్నది. చతుర్వింశతిః అర్ధమాసాః=ఇరువది నాలుగు అర్ధమాసములు, సంవత్సరః=సంవత్సరము, భవతి=అగుచున్నది. సంవత్సరః=సంవత్సరము, సువర్గః లోకః=స్వర్గలోక స్వరూపము. సంవత్సరే ఏవ=సంవత్సరమే అయిన, సువర్గే లోకే=స్వర్గలోకమునందు, ప్రతితిష్ఠన్తి=ప్రతిష్ఠితు లగుచున్నారు. అథో=మఱియు, గాయత్రీ=గాయత్రీ ఛ్ఛందస్సు, చతుర్వింశత్యక్షరా=ఇరువది నాలుగు అక్షరములు కలది. గాయత్రీ=గాయత్రీ ఛ్ఛందస్సు, బ్రహ్మవర్చసమ్=బ్రహ్మవర్చస స్వరూపము. గాయత్రియైవ=గాయత్రీ ఛ్ఛందస్సు చేతనే, బ్రహ్మవర్చసమ్=బ్రహ్మవర్చస్సును, అవరున్ధతే=పొందుచున్నారు.

తాత్పర్యము: చతుర్వింశతిరాత్రక్రతువు ఇరువదినాలుగు రాత్రులు కలది. అనఁగా ఇరువదినాలుగు దినములందు అనుష్ఠింపఁదగినది. ఇరువదినాలుగు అర్ధమాసములు ఒక సంవత్సర మగును. సంవత్సరము స్వర్గలోక స్వరూపము. ఇరువది నాలుగు దినములందు ఈ క్రతువు ననుష్ఠించిన యజమానులు సంఖ్యాసామ్యము ననుసరించి సంవత్సర స్వరూపమే అయిన స్వర్గలోకమునందు ప్రతిష్ఠితులగుదురు. మఱియు గాయత్రీ ఛ్ఛందస్సు ఇరువది నాలుగు అక్షరములు కలది. గాయత్రి బ్రహ్మవర్చస స్వరూపము. కనుక ఈ యిరువదినాలుగు దినముల క్రతువు ననుష్ఠించిన యజమానులు సంఖ్యాసామ్యముచే గాయత్రిచేతనే బ్రహ్మవర్చస్సును పొందుచున్నారు. సంఖ్యా సామ్యము ననుసరించి అర్ధమాసముల ద్వారా సంవత్సరమును పొంది తత్కాలీన కర్మానుష్ఠానముచే స్వర్గమునందు ప్రతిష్ఠితు లగుదు రనియు, ఆ విధముగానే గాయత్రిద్వారా బ్రహ్మవర్చసమును పొందుదు రనియు భావము. ఇచట క్రతువునందలి -అహస్సంఖ్య ప్రశంసించఁబడినది.

6\. అర్థము : అభితః=చతుర్వింశతిరాత్ర క్రతువునకు ఆద్యంతములందు, అతిరాత్రౌ= ప్రాయణీయోదయనీయ యాగములు, బ్రహ్మవర్చసస్య=బ్రహ్మవర్చస్సుయొక్క, పరిగృహీత్యై=ప్రాప్తికొఱకు, భవతః=అనుష్ఠేయములు కావలెను.

తాత్పర్యము : ఈ చతుర్వింశతిరాత్ర క్రతువునకు ఆద్యంత దినములందు వరుసగా ప్రాయణీయము, ఉదయనీయము అను యాగముల ననుష్ఠించవలెను. ఈ యనుష్ఠానమువలన బ్రహ్మవర్చసము కలుగును. చతుర్వింశతిరాత్ర క్రత్వనుష్ఠాన పద్ధతి:- మొత్తము ఇరువదినాలుగు అహస్సులలో ప్రథమాహస్సునందు ప్రాయణీయ యాగము ననుష్ఠించవలెను. పిమ్మట నాలుగుత్ర్యహములను, అనంతరము పృష్ఠ్యషడహమును, తరువాత నాలుగు ఛందోమములను అంత్యమునందుదయనీయ యాగమును అనుష్ఠించవలెను. అనఁగా ఆద్యంతములైన ప్రాయణీయోదయనీయములకు రెండు అహస్సులు, నాలుగు త్ర్యహముల అనుష్ఠానమునకు పండ్రెండు అహస్సులు, పృష్ఠ్య షడహమునకు ఆఱు అహస్సులు, నాలుగు ఛందోమముల అనుష్ఠానమునకు నాలుగు అహస్సులు కాఁగా, చతుర్వింశతిరాత్ర క్రతువు సమాప్త మగును. ఇచట ప్రాయణీయోదయనీయములు విహితము లైనవి.

ప్రథమామ వాకము సమాప్తము.

అథ సప్తమకాణ్డే చతుర్థప్రపాఠకే ద్వితీయోఽనువాకః

మూలము: [1] యథా వై మనుష్యా ఏవం దేవా అగ్ర ఆసన్తేఽకామయన్తావర్తిం పాప్మానం మృత్యుమపహత్య
దైవీగ్ం సగ్ంసదం గచ్ఛేమేతి త ఏతం చతుర్విగ్ంశతిరాత్ర మపశ్య న్తమాఽహర న్తేనాయజన్త తతో వై
తేఽవర్తిం పాప్మానం మృత్యుమపహత్య దైవీగ్ం సగ్ంసద మగచ్ఛన్య ఏవం విద్వాగ్ంస శ్చతుర్విగ్ంశతిరాత్ర
మాసతేఽవర్తిమేవ పాప్మాన మపహత్య శ్రియం గచ్ఛన్తి శ్రీర్హి మనుష్యస్య (౧) దైవీ సగ్ంస[2] జ్యోతి
రతిరాత్రో భవతి సువర్గస్య లోకస్యానుఖ్యాత్యై [3] పృష్ఠ్యః షడహో భవతి షడ్వా ఋతవః సంవత్సరస్తం
మాసా అర్ధమాసా ఋతవః ప్రవిశ్య దైవీగ్ం సగ్ంసద మగచ్ఛన్య ఏవం విద్వాగ్ంస శ్చతుర్విగ్ంశతిరాత్ర
మాసతే సంవత్సరమేవ ప్రవిశ్య వస్యసీగ్ం సగ్ంసదం గచ్ఛన్తి [4] త్రయస్త్రిగ్ంశా అవస్తా ద్భవన్తి
త్రయస్త్రయస్త్రిగ్ంశాః పరస్తా త్త్రియస్త్రిగ్ంశై రేవోభయతోఽవర్తిం పాప్మాన మపహత్య దైవీగ్ం సగ్ంసదం
మధ్యతః (౨) గచ్ఛన్తి పృష్ఠాని హి దైవీ సగ్ంస [5] జ్జామి వా ఏతత్కుర్వన్తి యత్త్రియస్త్రయస్త్రిగ్ంశా
అన్వఞ్చో మధ్యేఽనిరుక్తో భవతి తేనాజా[6]మ్యూర్ధ్వాని పృష్ఠాని భవన్త్యూర్ధ్వా శ్ఛన్దోమా ఉభాభ్యాగ్ం
రూపాభ్యాగ్ం సువర్గం లోకం యన్త్య[7]సత్త్రం వా ఏతద్యదఛన్దోమం యచ్ఛన్దోమా భవన్తి తేన సత్త్రం
దేవతా ఏవ పృష్ఠైరవ రున్ధతే పశూఞ్ఛన్దోమైరోజో వై వీర్యం పృష్ఠాని పశవః (౩) ఛన్దోమా ఓజస్యేవ
వీర్యే పశుషు ప్రతి తిష్ఠన్తి [8] త్రయస్త్రయస్త్రిగ్ంశా అవస్తాద్భవన్తి త్రయస్త్రయస్త్రిగ్ంశాః పరస్తాన్మధ్యే
పృష్ఠాన్యురో వై త్రయస్త్రిగ్ంశా ఆత్మా పృష్ఠాన్యాత్మన ఏవ తద్యజమానాః శర్మ నహ్యన్తేఽనార్త్యై

9 బృహద్రథంతరాభ్యాం యన్తీయం వావ రథంతరమసౌ బృహదాభ్యామేవ యన్త్యథో అనయోరేవ ప్రతి తిష్ఠన్త్యేతే వై యజ్ఞస్యాఞ్జసాయనీ స్రుతీ తాభ్యామేవ (४) సువర్గం లోకం యన్తి పరాఞ్చో వా ఏతే సువర్గం లోక మభ్యారోహన్తి యే పరాచీనాని పృష్ఠాన్యుపయన్తి ప్రత్యఙ్షడహో భవతి ప్రత్యవరూఢ్యా అథో ప్రతిష్ఠిత్యా ఉభయో ర్లోకయో రృద్ధ్వోత్తిష్ఠన్తి 10 త్రివృతోఽధి త్రివృతముప యన్తి స్తోమానాగ్ం సంపత్త్యై ప్రభవాయ జ్యోతి రగ్నిష్టోమో భవత్యయం వావ స క్షయోఽస్మాదేవ తేన క్షయాన్న యన్తి 11 చతుర్విగ్ంశతిరాత్రో భవతి చతుర్విగ్ంశతి రర్ధమాసాః సంవత్సరః సంవత్సరః సువర్గో లోకః సంవత్సర ఏవ సువర్గే లోకే ప్రతి తిష్ఠన్త్యథో చతుర్విగ్ంశత్యక్షరా గాయత్రీ గాయత్రీ బ్రహ్మవర్చసం గాయత్రియైవ బ్రహ్మవర్చసమవ రున్ధతే 12 ఽతిరాత్రా వభితో భవతో బ్రహ్మవర్చసస్య పరిగృహీత్యై (౫) ॥

[మనుష్యస్య మధ్యతః పశవ స్తాభ్యామేవ సంవత్సర శ్చతుర్విగ్ంశతిశ్చ ।]

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం సప్తమాష్టకే చతుర్థప్రపాఠకే ద్వితీయోఽనువాకః ॥౨॥

వేదార్థదీపిక

అవతారిక : ప్రథమానువాకమునందు ఒకానొక చతుర్వింశతిరాత్ర క్రతువు అభిహితమైనది. ఈ ద్వితీయానువాకమునందు రెండవ చతుర్వింశతిరాత్ర క్రతువు చెప్పఁబడుచున్నది.

1. అర్థము : మనుష్యాః=మనుష్యులు, యథా వై=ఏ విధముగ దారిద్ర్య హేతుభూత పాపయుక్తులుగానే, ఆసన్=ఉండిరో, అగ్రే=పూర్వము, దేవాః=దేవతలు, ఏవమ్=ఈ విధముగ, ఆసన్=ఉండిరి. అవర్తిమ్=దారిద్ర్య హేతువైన, పాప్మానమ్=పాప రూపమైన, మృత్యుమ్=మృత్యువును, అపహత్య=పోఁగొట్టి, దైవీం సంసదమ్=దేవ సంబంధినియైన సంపదను, గచ్ఛేమ ఇతి=పొందుదమని, తే=ఆ దేవతలు, అకామయన్త=కోరిరి (అనుకొనిరి). తే=ఆ దేవతలు, ఏతం చతుర్వింశతి రాత్రమ్=ఈ చతుర్వింశతిరాత్ర క్రతువును, అపశ్యన్=కనుఁగొనిరి. తమ్ ఆహరన్=ఆ క్రతువునకు సంబంధించిన సంభారమును సంపాదించిరి. తేన=ఆ యాగ సామగ్రిచేత, అయజన్త=యాగము చేసిరి. తతః వై=ఆ యాగము ననుష్ఠించుట వలననే, తే=ఆ దేవతలు, అవర్తిం పాప్మానం మృత్యుమ్=దారిద్ర్య హేతుభూత పాపరూప మృత్యువును, అపహత్య=పోఁగొట్టి, దైవీం సంసదమ్=దేవసంబంధినియైన సంపదను, అగచ్ఛన్=పొందిరి. యే=ఏ యజమానులు, ఏవమ్=ఈ విధముగ, విద్వాంసః=తెలిసికొనినవారై, చతుర్వింశతిరాత్రమ్=చతుర్వింశతిరాత్ర క్రతువును, ఆసతే=అను

ష్ఠింతురో, (తే=ఆ యజమానులు,) అవర్తిమ్=దారిద్ర్య హేతువైన, పాప్మానమ్=పాపమును, అపహత్య=పోఁగొట్టి, శ్రియమ్=సంపదను, గచ్ఛన్త్యేవ=నిశ్చయముగ పొందుదురు. శ్రీః=సంపద, మనుష్యస్య=మనుష్యునకు, దైవీ సంసత్ హి=దేవ సంబంధినియైన సభ కదా!

తాత్పర్యము : మనుష్యులు దారిద్ర్య హేతువైన పాపము కలిగియున్న విధముగ దేవతలు పూర్వము దారిద్ర్యముతో కూడియుండిరి. అది జన్మాంతర కృత పాప విశేషము. అది క్లేశహేతు వగుటచే మృత్యువువంటిది. వృత్తి యనఁగా జీవనోపాయమైన ధనసంపద. తదభావము అవృత్తి. అనఁగా దారిద్ర్యము. దేవతలు తమకు సంభవించిన దారిద్ర్య హేతుభూత పాపరూపమైన మృత్యువును పోఁగొట్టి దేవసంబంధినియైన సంపదను పొందవలెనని అనుకొని తత్సాధనముగా చతుర్వింశతిరాత్ర క్రతువును కనుఁగొనిరి. ఆ క్రతువు ననుష్ఠించుటకు అవసరమైన సంభారమును సంపాదించి దానిచే చతుర్వింశతిరాత్ర క్రతువు ననుష్ఠించి, ఆ యనుష్ఠానమువలననే దారిద్ర్య హేతుభూత పాపరూప మృత్యువును పోఁగొట్టుకొని దేవసంపదను పొందిరి. ఈ విధముగ తెలిసికొని యీ చతుర్వింశతిరాత్ర క్రతువు ననుష్ఠించిన యజమానులు దారిద్ర్య హేతుభూత పాపరూప మృత్యువును పోఁగొట్టి సంపదను పొందుదురు. మనుష్యులు సంపదనే దేవసభనుగా తలంతురు కదా! సమ్యక్ సీదన్తి=సుఖేన అవతిష్ఠన్తే యస్యాం శ్రియాం సా శ్రీరేవ దైవీ సంసత్. ఇచట మఱియొక చతుర్వింశతిరాత్ర క్రతువు విధించఁబడినది.

2. అర్థము : జ్యోతిః=జ్యోతిష్టోమ విశేషమైన, అతిరాత్రః=అతిరాత్రము, భవతి= ప్రథమాహస్సు అగును. సః=ఆ జ్యోతిష్టోమము, సువర్గస్య లోకస్య=స్వర్గలోకముయొక్క, అనుఖ్యాత్యై= ప్రకాశముకొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : ఈ చతుర్వింశతిరాత్రముయొక్క ప్రథమాహస్సునందు జ్యోతిష్టోమ విశేషమైన అతిరాత్ర యాగము ననుష్ఠించవలెను. ఆ జ్యోతిష్టోమముచేత స్వర్గలోకము ప్రకాశింపఁజేయఁబడుచున్నది. ఇచట ప్రథమాహస్సు విహిత మైనది.

3. అర్థము : పృష్ఠ్యః షడహః భవతి=ఆఱు విధములైన పృష్ఠ స్తోత్రములచే ఆఱుఅహస్సుల సముదాయము అనుష్ఠేయము కావలెను. ఋతవః=ఋతువులు, షట్ వై=ఆఱే, సంవత్సరః=సంవత్సరము. తమ్=ఆ సంవత్సరమును, మాసాః=పండ్రెండు మాసములు, అర్ధమాసాః=ఇరువదినాలుగు అర్ధమాసములు, ఋతవః=ఆఱు ఋతువులు, ప్రవిశ్య=అవయవములుగా ప్రవేశించి, దైవీం సంసదమ్=అతిశయముగ ధనసమృద్ధమైన సభను, అగచ్ఛన్=పొందినవి. యే=ఏ యజమానులు, ఏవమ్=ఈ విధముగ, విద్వాంసః=తెలిసికొనినవారై, చతుర్వింశతి రాత్రమ్=చతుర్వింశతిరాత్ర క్రతువును, ఆసతే=అనుష్ఠింతురో, (అనుష్ఠించవలెను.) (తే=వారు,) సంవత్సరమేవ=సంవత్సరమునే, ప్రవిశ్య=ప్రవేశించి, వస్యసీమ్=ధన సమృద్ధమైన, సంసదమ్=దేవసభను, గచ్ఛన్తి=పొందుదురు.

తాత్పర్యము : చతుర్వింశతిరాత్రమునందు ఆఱు అహస్సులందు పృష్ఠ స్తోత్రముల ననుష్ఠించవలెను. ఇది పృష్ఠ్య షడహ మనఁబడును. ఆఱుఋతువులు సంవత్సర మగును. ఆ సంవత్సరమును పండ్రెండు మాసములు, ఇరువదినాలుగు అర్ధమాసములు, ఆఱుఋతువులు అవయవములుగా ప్రవేశించి ధనసమృద్ధమైన దేవసభను పొందినవి. ఈ విధముగ తెలిసికొనిన విద్వాంసులు పృష్ఠ్యషడహ యుక్తమైన చతుర్వింశతిరాత్ర క్రుతువు ననుష్ఠించుటచే ధనసమృద్ధమైన దేవసభను పొందుదురు. ఇచట పృష్ఠ్యషడహము విధించఁబడినది.

4. అర్థము : త్రయః=త్రిసంఖ్యాకములైన, త్రయస్త్రింశాః=త్రయస్త్రింశ స్తోమములు, అవస్తాత్=అధోభాగమునందు, భవన్తి=అనుష్ఠేయములు కావలెను. పరస్తాత్=ఊర్ధ్వభాగమునందు, త్రయః త్రయస్త్రింశాః=మూఁడు త్రయస్త్రింశ స్తోమములు, భవన్తి=అనుష్ఠేయములు కావలెను. ఉభయతః=మధ్యమములైన ఏకాదశాది చతుర్దశాంత దినములకు, (పూర్వోత్తర ములైన) త్రయస్త్రింశైః ఏవ=త్రయస్త్రింశ స్తోత్రములచేతనే, అవర్తిం పాప్మానమ్=దారిద్ర్య హేతువైన పాపమును, అపహత్య=పోఁగొట్టి, మధ్యతః=మధ్యవర్తులైన నాలుగు పృష్ఠాహస్సులనుండి, దైవీం సంసదమ్=దేవసంబంధినియైన సభను, గచ్ఛన్తి=పొందుదురు. పృష్ఠాని హి=మధ్యవర్తులైన నాలుగు పృష్ఠాహస్సులే, దైవీ సంసత్=దేవసంబంధినియైన సభ.

తాత్పర్యము : చతుర్వింశతి రాత్రమునందలి ఇరువదినాలుగు అహస్సులలో మధ్యమునఁ గల ఏకాదశాది చతుర్దశాంతములైన అహస్సులకు పూర్వమునఁ గల మూఁడు అహస్సులలో త్రయస్త్రింశ స్తోత్రములను గానము చేయవలెను. ఆ విధముగ పరమునందుఁ గల మూఁడు అహస్సులందు కూడ త్రయస్త్రింశ స్తోత్రములను గానము చేయవలెను. మధ్యమున అనఁగా ఏకాదశాది చతుర్దశాంతములైన అహస్సులందు నాలుగు పృష్ఠస్తోత్రములను గానము చేయవలెను. మధ్యాహస్సులకు పూర్వభాగమునఁ గల మూఁడు త్రయస్త్రింశ స్తోత్రములచేతను, ఉత్తరభాగమునఁ గల మూఁడు త్రయస్త్రింశ స్తోత్రములచేతను, దారిద్ర్య హేతుభూత పాపమును పోఁగొట్టి, మధ్యమునఁ గల నాలుగు పృష్ఠస్తోత్రములచేత దేవసంబంధినియైన సభను పొందుదురు. మధ్యమునఁ గల నాలుగు పృష్ఠస్తోత్రములే దేవసంబంధినియైన సభయని చెప్పఁబడుచున్నది.

కల్పసూత్రకారులు చతుర్వింశరాత్రమునందు అహఃక్లృప్తిని ఈ క్రిందివిధముగ ప్రదర్శించినారు:-"సంసదా చతుర్వింశతి రాత్రేణ స్వర్గే లోకే సీదన్త్యతిరాత్ర శ్చతుర్వింశ ఉక్థ్య ఆరమ్భణీయ స్త్రివృద్వా పృష్ఠ్యస్తోమః షడహ స్త్రయస్త్రింశ మహరనిరుక్తం త్రయస్త్రింశం (నిరుక్తం) త్రిణవం ద్వే ఏకవింశే త్రిణవం త్రయస్త్రింశ మహర్నిరుక్తం త్రయస్త్రింశ మనిరుక్తం పృష్ఠ్యస్తోమః షడహః ప్రత్యఙ్ త్రివృదహ రనిరుక్తం జ్యోతిష్టోమో వైశ్వానరోఽతిరాత్రః" ఇతి.

నిరుక్తము అనిరుక్తము అని త్రయస్త్రింశ స్తోమము రెండు విధములుగ నున్నది. స్పష్టములైన చిహ్నములు కల మంత్రములచే గానము నిరుక్త మనఁబడును. తద్విపరీతమైనది అనిరుక్త మగును. సూత్రమునందు చెప్పఁబడిన అతిరాత్ర రూప ప్రథమాహస్సు "జ్యోతి రతిరాత్రో భవతి" అను మంత్రము(వాక్యము)చే చెప్పఁబడినదియే. ఆరంభణీయ రూపమైన ద్వితీయాహస్సు శాఖాంతర గతము.

చతుర్వింశతి రాత్రమునందలి ప్రథమాహస్సునందు జ్యోతిష్టోమము ననుష్ఠించవలెను. కనుక జ్యోతిష్టోమ రూపమైన అతిరాత్రాహస్సు. ద్వితీయాహస్సు ఆరంభణీయము. ఈ యహస్సునందు త్రివృత్ స్తోమము ననుష్ఠించవలెను. తృతీయాహస్సునుండి అష్టమాహస్సు వఱకుఁ గల ఆఱు అహస్సులందు పృష్ఠస్తోత్రముల ననుష్ఠించవలెను. కనుక ఈ యాఱు అహస్సులు పృష్ఠ్య షడహ మగును. ఈ యాఱవ అహస్సునందు త్రయస్త్రింశ స్తోత్రము ననుష్ఠించవలెను. ప్రథమాహస్సునుండి ఈ యహస్సు అష్టమ మగును. నవమాహస్సునందు అనిరుక్త త్రయస్త్రింశ స్తోత్రము ననుష్ఠించవలెను. దశమాహస్సునందు నిరుక్త త్రయస్త్రింశము ననుష్ఠించవలెను. కనుక ఈ యష్టమ నవమ దశమములైన అహర్విశేషములు మూఁడును అధోభాగమున ఉన్నటువంటి త్రయస్త్రింశములని యర్థము. అనంతరము ఏకాదశ ద్వాదశ త్రయోదశ చతుర్దశాహస్సులు వరుసగా త్రిణవ ఏకవింశ ద్వయ త్రిణవ రూపములు. అనఁగా ఏకాదశాహస్సునందు త్రిణవ స్తోత్రమును, ద్వాదశ త్రయోదశాహస్సులందు ఏకవింశ స్తోత్రమును (స్తోమమును), చతుర్దశాహస్సునందు త్రిణవ స్తోమమును అనుష్ఠించవలెను. ఈ నాలుగు అహస్సులు పృష్ఠము లనఁబడుచున్నవి. ఇవి చతుర్వింశతి రాత్రమునందలి మధ్యాహస్సులు.

పంచదశ షోడశ సప్తదశాహస్సులు మూఁడును ఊర్ధ్వభాగమున ఉంటున్న త్రయస్త్రింశము లగును. అనఁగా ఈ మూఁడు అహస్సులందు త్రయస్త్రింశ స్తోత్రముల ననుష్ఠించవలెను. వీనిలో మధ్యమము నిరుక్త త్రయస్త్రింశము. దీనికి ఉపరిభాగమునఁగల త్రయస్త్రింశము అనిరుక్తము. సప్తదశాహస్సునుండి ద్వావింశాహస్సువఱకుఁగల ఆఱు అహస్సులందు మఱల పృష్ఠ స్తోత్రముల ననుష్ఠించవలెను. కనుక ఈ యాఱు అహస్సుల సముదాయము ఆవృత్త పృష్ఠ్య షడహ మనఁబడును. కనుకనే ఇది 'ప్రత్యఙ్' అని నిర్దేశించఁబడినది. అటుపైని ఉపాంతిమాహస్సు (త్రయోవింశాహస్సు) నందు అనిరుక్త త్రివృత్ స్తోమము ననుష్ఠించవలెను. ఇది జ్యోతిష్టోమ రూపమైనది. అంతిమాహస్సు (చతుర్వింశాహస్సు) నందు అతిరాత్రము ననుష్ఠించవలెను. చతుర్వింశతిరాత్ర మధ్యమములైన ఏకాదశ ద్వాదశ త్రయోదశ చతుర్దశాహస్సులకు పూర్వోత్తర భాగములందు మూఁడు త్రయస్త్రింశ యుక్తములైన అహస్సులను చేయవలెననెడి విధి ఇచట ఉన్నేయ మగుచున్నది. ఇచట అధోభాగ మనఁగా పూర్వభాగ మనియు, ఊర్ధ్వభాగ మనఁగా ఉత్తర భాగ మనియు నర్థము.

5\. అర్థము : అన్వఞ్చః=అనుక్రమ గతములైన, త్రయః త్రయస్త్రింశాః=మూఁడు త్రయస్త్రింశ స్తోమములు, యత్ (ఏకవిధాః స్యుః)=ఒక విధములుగా ఉన్నచో, ఏతత్ జామి కుర్వన్తి వై=అనుష్ఠాతలు దీనిని ఆలస్యముగా చేయుదురు. (తత్=ఆ కారణమువలన,) మధ్యే=మూఁడు అహస్సులలో మధ్యమమైన అహర్విశేషము, అనిరుక్తః=అనిరుక్త త్రయస్త్రింశము కలది, భవతి=కావలెను. తేన=దానిచే, అజామి=ఆలస్యము లేనిది, భవతి=అగును.

తాత్పర్యము : అనుక్రమ గతములైన అన్ని త్రయస్త్రింశములు ఒక విధముగానే అయినచో, అనుష్ఠాతలు ఆలస్యము చేయుదురు. అందువలన మధ్యమమైన అహర్విశేషమును ఇతర నిరుక్తముకంటె విలక్షణముగా చేయవలెను. ఆ వైలక్షణ్యముచే అలస్యము పరిహృత మగును. ఇచట మధ్యమమునకు అనిరుక్తము విధించఁబడినది.

6\. అర్థము : పృష్ఠాని ఊర్ధ్వాని భవన్తి=రథంతర బృహదాద్యనుక్రమ గతములైన పృష్ఠస్తోత్రములు నిష్పాదనీయములు కావలెను. ఛన్దోమాః ఊర్ధ్వాః భవన్తి=చతుర్వింశ చతుశ్చత్వారింశాద్యనుక్రమ గతములైన ఛందోమములు నిష్పాదనీయములు కావలెను. (ఏవం సతి=ఇట్లు కాఁగా,) ఉభాభ్యాం రూపాభ్యామ్=పృష్ఠ్య ఛందోమ రూపములైన రెండింటిచేత, సువర్గం లోకమ్=స్వర్గ లోకమును, యన్తి=పొందుచున్నారు.

తాత్పర్యము : రథంతర బృహదాద్యనుక్రమ గత పృష్ఠ స్తోత్రములను, చతుర్వింశ చతుశ్చత్వారింశాద్యనుక్రమ గత ఛందోమములా ననుష్ఠించవలెను. ఏకాదశాదులైన నాలుగు అహస్సులు త్రిణవైకాదశద్వయ త్రిణవ స్తోమములచే నిష్పాద్యములని శాఖాంతరానుసారముగ కల్పసూత్రమునందు అభిహితమైనది. అయినను ఇచట వచన బలమువలన, కొన్ని పవమానాది స్తోత్రములందు చతుర్వింశాదులైన ఛందోమములను ప్రయోగించవలెను. కనుక యజ్వలు రెండు పృష్ఠ్య చ్ఛందోమ రూపములచే స్వర్గమును పొందుచున్నారు. ఉభయభాగములందలి త్రయస్త్రింశముల మధ్యమమున ఉన్నటువంటి నాలుగు అహస్సులందు ఒకానొక విశేషము ఇచట చెప్పఁబడినది.

7\. అర్థము : అఛన్దోమం యత్=మధ్యగతమైన పృష్ఠ్యము. ఛందోమ రహిత మైనచో, ఏతత్=ఇది, అసత్రం వై=సత్రము (యాగము) కానిదియే. ఛన్దోమాః భవన్తి యత్=మధ్యమమైన పృష్ఠ్యమునందు ఛందోమము లున్నచో, తేన=దానిచే, (యజమానాః=యజమానులు,) పృష్ఠైః=ఛందోమ సహిత పృష్ఠస్తోత్రములచేత, సత్రమ్=యాగమును, దేవతాః=దేవతలను, అవరున్ధతే ఏవ=నిశ్చయముగ పొందుచున్నారు.. ఛన్దోమైః=ఛందోమములచేత, పశూన్=పశువులను, అవరున్ధతే=పొందుచున్నారు. పృష్ఠాని=పృష్ఠస్తోత్రములు, ఓజః వీర్యం వై=ఓజో వీర్య రూపములే. ఛన్దోమాః=ఛందోమములు, పశవః=పశుప్రాప్తి హేతువు లగుటచే పశు స్వరూపములు. [తత్=ఆ కారణమువలన, తే=అ యనుష్ఠాతలు,] ఓజసి=శరీర బలమునందు, వీర్యే=ఇంద్రియ సామర్థ్యమునందు, పశుషు=పశువులందు, ప్రతితిష్ఠన్త్యేవ=తప్పక ప్రతిష్ఠితు లగుచున్నారు.

తాత్పర్యము : ఛందోమ రహిత పృష్ఠ్య చతురహము కల చతుర్వింశతిరాత్ర సత్రము(క్రతువు) సత్రమే కాదు. పృష్ఠస్తోత్రములు ఛందోమ సహితము లైనచో ఆ యనుష్ఠానముచే యజమానులు పృష్ఠ స్తోత్రములచే సత్రమును, దేవతలను, ఛందోమములచే పశువులను పొందుదురు. పృష్ఠస్తోత్రములు ఓజో వీర్య ప్రాప్తి హేతువు లగుటచే ఓజో వీర్య రూపములు. ఛందోమములు పశు ప్రాప్తి హేతువు లగుటచే పశు స్వరూపములు. కనుక ఈ విధముగ ననుష్ఠించిన యజమానులు ఓజో వీర్యములందు, పశువులందును ప్రతిష్ఠితు లగుదురు. పృష్ఠ్య చ్ఛందోమ విధి ఇచట ప్రశంసించఁబడినది.

8\. అర్థము : యే త్రయః త్రయస్త్రింశాః=ఏ మూఁడు త్రయస్త్రింశ స్తోమములు, అవస్తాత్=మధ్యమ పృష్ఠ్యాహ శ్చతుష్టయమునకు పూర్వభాగమున, భవన్తి=కలవో, యే త్రయః త్రయస్త్రింశాః=ఏ మూఁడు త్రయస్త్రింశ స్తోమములు, పరస్తాత్=ఉత్తరభాగమున, భవన్తి=ఉంటున్నవో, మధ్యే=ఉభయ త్రయస్త్రింశ స్తోమముల మధ్యమందు, యాని పృష్ఠాని=ఏ పృష్ఠ స్తోత్రములు, భవన్తి=ఉంటున్నవో, తే త్రయస్త్రింశాః=ఆ యన్ని త్రయస్త్రింశ స్తోమములు, ఉరః వై=పురుష శరీర రూపమునకు పక్షస్సల స్థానీయములు. పృష్ఠాని=పృష్ఠ స్తోత్రములు, ఆత్మా=జీవాత్మ స్థానీయములు తత్=ఆ యుభయవిధానుష్ఠానముచేత, యజమానాః=యజమానులు, ఆత్మ నే ఏవ=జీవాత్మకొఱకే (స్వార్థమే), శర్మ=సుఖమును, నహ్యన్తే=బంధించుచున్నారు, (సంపాదించుచున్నారు). తత్=అది, అనార్త్యై=దుఃఖ వినాశముకొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : మధ్యమున ఉన్నట్టి పృష్ఠ్యాహ శ్చతుష్టయమునకు పూర్వోత్తర భాగములందలి త్రయస్త్రింశ స్తోమములు పురుష శరీర రూపమునకు పక్షస్థల స్థానీయములును, మధ్యమునఁ గల ఆ పృష్ఠ స్తోత్రములు జీవాత్మ స్థానీయములును అగుచున్నవి. ఆ యుభయవిధానుష్ఠానముచేత యజమానులు స్వార్థమై (జీవాత్మకొఱకు) సుఖమును సంపాదించుచున్నారు. అది దుఃఖ వినాశముకొఱ కగుచున్నది. మధ్యమున ఉన్నటువంటి పృష్ఠస్తోత్రములు, తదుభయ భాగములందలి త్రయస్త్రింశ స్తోమములు ఇచట ప్రకారాంతరమున ప్రశంసించఁబడినవి.

9. అర్థము : బృహద్రథంతరాభ్యామ్=బృహద్రథంతర సామములచే, యన్తి=పృష్ఠ స్తోత్రములను నిష్పన్నములు చేయవలెను. ఇయం వావ=ఈ భూమియే, రథంతరమ్=రథంతరసామస్వరూపము. అసౌ=ద్యులోకము, బృహత్=బృహత్సామ స్వరూపము. (తదా=అప్పుడు,) ఆభ్యామేవ=ఈ భూ ద్యు లోకములచేతనే, యన్తి=నిష్పన్నములు చేసినవా రగుదురు. అథో=మఱియు, అనయోరేవ=ఈ భూలోక ద్యులోకములందే, ప్రతితిష్ఠన్తి=ప్రతిష్ఠితు లగుదురు. ఏతే వై=ఈ బృహద్రథంతర సామములే, యజ్ఞస్య=యజ్ఞమునకు, అఞ్జసాయనీ=బాగుగ సమాప్తిని పొందించునట్టి, స్రుతీ=మార్గములు. తాభ్యామేవ=ఆ బృహద్రథంతర సామములచేతనే, సువర్గం లోకం యన్తి=స్వర్గలోకమును పొందుదురు.

యే=ఏ యజమానులు, పరాచీనాని పృష్ఠాని=అనుక్రమ గతములైన పృష్ఠాఖ్యములగు అహస్సులను, ఉపయన్తి=అనుష్ఠించుదురో, ఏతే=వీరు, పరాఞ్చః వై=ప్రత్యావృత్తి రహితులేయై, సువర్గం లోకమ్=స్వర్గలోకమును, అభ్యారోహన్తి=సంపూర్ణముగ నధిరోహింతురు. ప్రత్యవరూఢ్యై=ప్రత్యావృత్తికొఱకు, ప్రత్యఙ్ షడహః= ప్రత్యావృత్తి యుక్తమైన పృష్ఠ్య షడహము, భవతి=చేయఁదగినది కావలెను. అథో=మఱియు, ప్రతిష్ఠిత్యై= ప్రతిష్ఠకొఱకు, భవతి=అగును. ఉభయోః లోకయోః= భూలోక స్వర్గలోకములందు, ఋద్ధ్వా=సమృద్ధిని పొంది, ఉత్తిష్ఠన్తి=ఉత్కర్షముతో నుందురు.

తాత్పర్యము : పృష్ఠ్య షడహమునం దనుష్ఠేయములైన త్రివృదాది స్తోత్రములు రథంతర బృహత్ వైరూప వైరాజ శాక్వర రైవత సామములచే నిష్పాద్యములని పూర్వము చోదక ప్రాప్తమై యున్నది. దాని నపవదించి యిచట ద్వితీయ చతుర్వింశతిరాత్ర గత పృష్ఠ్య షడహమునందలి పృష్ఠ స్తోత్రములు బృహద్రథంతర సామములచేతనే నిష్పాద్యములు కావలెనని విధించఁబడినది. పృష్ఠ్య షడహమునందలి ప్రథమ తృతీయ పంచమాహస్సులందు రథంతర సామముచే పృష్ఠస్తోత్రము నిష్పాదనీయము. ద్వితీయ చతుర్థ షష్ఠాహస్సులందు బృహత్సామముచే పృష్ఠస్తోత్రము నిష్పాదనీయమని వివేకము. ఇచట రథంతర సామము భూలోకముగాను, బృహత్సామము ద్యులోకముగాను వర్ణించఁబడినవి. ఇట్లు చెప్పుటచే ఈ లోక ద్వయముచేతనే ననుష్ఠానము చేసిన ట్లగును. మఱియు నీ విధముగ ననుష్ఠించినవారు ఈ లోక ద్వయమునందు ప్రతిష్ఠితు లగుదురు. ఈ బృహద్రథంతర సామములే బాగుగ యజ్ఞమునకు సమాప్తిని పొందించు మార్గములు. అనుష్ఠాతలు ఆ సామములచేతనే స్వర్గలోకమును పొందుదురు.

అనుక్రమగతములైన పృష్ఠాఖ్యాహస్సులను అనుష్ఠించు యజమానులు ప్రత్యావృత్తి రహితయై స్వర్గలోకమును సంపూర్ణముగ నధిరోహింతురు. ప్రత్యావృత్తికొఱకు ప్రత్యావృత్తియుక్తమైన పృష్ఠ్య షడహమును అనుష్ఠించవలెను. అది ప్రతిష్ఠకొఱ కగును. వారు భూలోక స్వర్గలోకములందు సమృద్ధిని పొంది ఉత్కర్షముతో నుందురు. ఉక్తములైన పృష్ఠస్తోత్రములందు ఇచట ఆవృత్తిచే సామద్వయమే విధించఁబడినది.

10. అర్థము : త్రివృతః అధి=త్రివృత్ స్తోమ యుక్తమైన అహస్సునకు ఊర్ధ్వమున (త్రయోవింశ దినమున), త్రివృతమ్=త్రివృత్ స్తోమమును, ఉపయన్తి=యజమాను లనుష్ఠించవలెను. (ఏతత్=ఈ యనుష్ఠానము,) స్తోమానాం సంపత్త్యై=స్తోమముల సంపత్తికొఱకు, ప్రభవాయ=పుత్రాది ప్రభవముకొఱకు, (భవతి=అగుచున్నది.) జ్యోతిః అగ్నిష్టోమః భవతి=సప్త సంస్థా రూపమైన అగ్నిష్టోమమునందు ప్రథమ సంస్థారూపమైన జ్యోతిష్టోమము అనుష్ఠేయము కావలెను. అయం వావ=ఈ మనుష్య లోకమే, సః క్షయః=ఆ యగ్నిష్టోమ రూపమైన నివాసార్థమగు గృహవిశేషము. తేన=ఆ యగ్నిష్టోమానుష్ఠానముచేత, క్షయాత్=భూలోకవర్తియైన గృహమునుండి, న యన్తి=నశించరు (తొలఁగిపోరు).

తాత్పర్యము : ఈ చతుర్వింశతిరాత్రమునందలి అవృత్త పృష్ఠ్య షడహము త్రయస్త్రింశ స్తోమముతో ప్రారంభమై త్రివృత్ స్తోమముతో అంత మగును. అనఁగా సప్తదశాహస్సునందు త్రయస్త్రింశ స్తోమముతో ఆరంభమైన అవృత్త పృష్ఠ్య షడహము ద్వావింశాహస్సునందు త్రివృత్ స్తోమముతో అంత మగునని యర్థము. కనుక ద్వావింశాహస్సునందు త్రివృత్ స్తోమానుష్ఠాన ముండును. తదనంతరమైన త్రయోవింశాహస్సునందు త్రివృత్ స్తోమము ననుష్ఠించవలెనని ఇచ్చట విహితమైనది. దీనివలన త్రివృత్ స్తోమ సాంతత్య మేర్పడుచున్నది. దీనివలన స్తోమ సంపత్తి సిద్ధించును. ఆ స్తోమసంపత్తి యజమానునకు పుత్రాద్యుత్పత్తికి కారణ మగును. ఆ త్రివృత్ స్తోమయుక్తమైన అహర్విశేషమునందు (త్రయోవింశాహస్సునందు) సప్త సంస్థా రూపమైన అగ్నిష్టోమమునందలి ప్రథమ సంస్థా రూపమైన జ్యోతిష్టోమ యాగము ననుష్ఠించవలెను. ఈ మనుష్య లోకమే ఆ యగ్నిష్టోమ రూప గృహము. ఈ యగ్నిష్టోమానుష్ఠానముచే భూలోకమునందలి గృహమునుండి తొలఁగిపోరు (నశించరు).

11\. అర్థము : చతుర్వింశతిరాత్రః భవతి=చతుర్వింశతిరాత్ర క్రతువు ఇరువదినాలుగు అహస్సులు కలది అగును. చతుర్వింశతిః అర్ధమాసాః=ఇరువది నాలుగు అర్ధమాసములు, సంవత్సరః=సంవత్సరము, భవతి=అగుచున్నది. సంవత్సరః=సంవత్సరము, సువర్గః లోకః=స్వర్గలోక స్వరూపము, భవతి=అగుచున్నది. సంవత్సరే ఏవ=సంవత్సర రూపమే అయిన, సువర్గే లోకే=స్వర్గ లోకమునందు, ప్రతితిష్ఠన్తి=(ఇరువది నాలుగు దినములందు ఈ చతుర్వింశతిరాత్రము ననుష్ఠించిన యజమానులు) ప్రతిష్ఠితు లగుచున్నారు. అథో=మఱియు, చతుర్వింశత్యక్షరా గాయత్రీ=గాయత్రీ ఛ్ఛందస్సు ఇరువది నాలుగు అక్షరములు కలది. గాయత్రీ=గాయత్రి, బ్రహ్మవర్చసమ్=బ్రహ్మవర్చస రూపమైనది. (అతః=ఇందువలన,) బ్రహ్మవర్చసమేవ=బ్రహ్మవర్చస్సునే, అవరున్ధతే=పొందుచున్నారు.

తాత్పర్యము : ఈ క్రతువు ఇరువది నాలుగుదినములు కల దగుచున్నది. ఇరువదినాలుగు అర్ధమాసములు ఒక సంవత్సర మగును. సంవత్సరము స్వర్గలోక స్వరూపము. ఇరువది నాలుగు అహస్సులందు ఈ క్రతువు ననుష్ఠించిన యజమానులు సంఖ్యా సామ్యముచే సంవత్సర రూపమైన స్వర్గలోకమునందు ప్రతిష్ఠితు లగుదురు. మఱియు గాయత్రీ ఛ్ఛందస్సు ఇరువది నాలు గక్షరములు కలది. గాయత్రి బ్రహ్మవర్చస స్వరూపము. ఈ యజమానులు సంఖ్యా సామ్యముచే గాయత్రిచేతనే బ్రహ్మవర్చసమును పొందుదురు. ఇచట క్రతుగ తమైన అహస్సంఖ్య ప్రశంసించఁబడినది.

12\. అర్థము : బ్రహ్మవర్చసస్య=బ్రహ్మవర్చసముయొక్క, పరిగృహీత్యై=ప్రాప్తికొఱకు (స్వీకారముకొఱకు), అభితః=చతుర్వింశతిరాత్రమునకు ఆద్యంతాహస్సులందు, అతిరాత్రౌ=ప్రాయణీయోదయ రూపములైన జ్యోతిష్టోమాతిరాత్ర యాగములు, భవతః=ఆచరణీయములు కావలెను.

తాత్పర్యము : చతుర్వింశతిరాత్ర క్రతువుయొక్క ఆద్యంత దినములందు జ్యోతిష్టోమాతిరాత్ర రూపములైన ప్రాయణీ యోదయనీయ యాగముల ననుష్ఠించవలెను. దీనివలన బ్రహ్మవర్చసము ప్రాప్తించును.

ద్వితీయానువాకము సమాప్తము.

అథ సప్తమకాణ్డే చతుర్థప్రపాఠకే తృతీయోఽనువాకః

మూలము: [1] ఋక్షా వా ఇయ మలోమకాఽఽసీత్సా ఽకామయతౌషధీభి ర్వనస్పతిభిః ప్ర జాయేయేతి సైతాస్త్రిగ్ంశతగ్ం రాత్రీ రపశ్యత్తతో వా ఇయ మోషధీభి ర్వనస్పతిభిః ప్రాజాయత
యే ప్రజాకామాః పశుకామాః స్యుస్త ఏతా ఆసీరన్ప్రైవ జాయన్తే ప్రజయా పశుభి
[2]రియం వా అక్షుధ్యత్సైతాం విరాజ మపశ్య త్తామాత్మ న్ధిత్వాఽన్నాద్య మవారున్ధౌషధీః
(౧) వనస్పతీ న్ప్రజాం పశూ న్తేనావర్ధత సా జేమానం మహిమాన మగచ్ఛద్య ఏవం విద్వాగ్ంస ఏతా
ఆసతే విరాజమేవాఽఽత్మన్ధిత్వాఽన్నాద్యమవ రున్ధతే వర్ధన్తే ప్రజయా పశుభి ర్జేమానం మహిమానం గచ్ఛన్తి
[3]జ్యోతిరతిరాత్రో భవతి సువర్గస్య లోకస్యానుఖ్యాత్యై [4]పృష్ఠ్యః షడహో భవతి షడ్వా ఋతవః షట్పృష్ఠాని
పృష్ఠైరేవర్తూ నన్వారోహన్త్యృతుభిః సంవత్సరం తే సంవత్సర ఏవ (౨) ప్రతి తిష్ఠన్తి [5]త్రయస్త్రిగ్ంశా
త్త్రయస్త్రిగ్ంశముప యన్తి యజ్ఞస్య సంతత్యా అథో ప్రజాపతిర్వై త్రయస్త్రిగ్ంశః ప్రజాపతిమేవాఽఽరభన్తే
ప్రతిష్ఠిత్యై [6]త్రిణవో భవతి విజిత్యా [7]ఏకవిగ్ంశో భవతి ప్రతిష్ఠిత్యా అథో రుచమేవాఽఽత్మ న్దధతే
[8]త్రివృదగ్నిష్టుద్భవతి పాప్మానమేవ తేన నిర్దహన్తేఽథో తేజో వై త్రివృత్తేజ ఏవాఽఽత్మ న్దధతే [9]పఞ్చదశ
ఇన్ద్రస్తోమో భవతీన్ద్రియమేవావ (౩) రున్ధతే [10]సప్తదశో భవత్యన్నాద్యస్యావరుద్ధ్యా అథో ప్రైవ తేన
జాయన్త [11]ఏకవిగ్ంశో భవతి ప్రతిష్ఠిత్యా అథో రుచమేవాఽఽత్మ న్దధతే [12]చతుర్విగ్ంశో భవతి
చతుర్విగ్ంశతి రర్ధమాసాః సంవత్సరః సంవత్సరః సువర్గో లోకః సంవత్సర ఏవ సువర్గే లోకే ప్రతి

తిష్ఠన్త్యథో ఏష వై విషూవా న్విషూవన్తో భవన్తి య ఏవం విద్వాగ్ంస ఏతా ఆసతే [13] చతుర్విగ్ంశా త్ర్యృష్ట్యాన్యుప యన్తి సంవత్సర ఏవ ప్రతిష్ఠాయ (౪) దేవతా అభ్యారోహన్తి [14] త్రయస్త్రిగ్ంశా త్త్రియస్త్రిగ్ంశముప యన్తి త్రయస్త్రిగ్ంశద్వై దేవతా దేవతాస్వేవ ప్రతి తిష్ఠన్తి [15] త్రిణవో భవతీమే వై లోకా స్త్రిణవ ఏష్వేవ లోకేషు ప్రతి తిష్ఠన్తి [16] ద్వావేకవిగ్ంశౌ భవతః ప్రతిష్ఠిత్యా అథో రుచమేవాఽఽత్మ న్దధతే [17] బహవః షోడశినో భవన్తి తస్మాద్బహవః ప్రజాసు వృషాణో [18] యదేతే స్తోమా వ్యతిషక్తా భవన్తి తస్మాదియ మోషధీభి ర్వనస్పతిభి ర్వ్యతిషక్తా (౫) [19] వ్యతిషజ్యన్తే ప్రజయా పశుభిర్య ఏవం విద్వాగ్ంస ఏతా ఆసతేఽ [20] క్లప్తా వా ఏతే సువర్గం లోకం యన్త్యుచ్చావచాన్హి స్తోమా నుపయన్తి యదేత ఊర్ధ్వాః క్లప్తాః స్తోమా భవన్తి క్లప్తా ఏవ సువర్గం లోకం యన్త్యుభయో రేభ్యో లోకయోః కల్పతే [21] త్రిగ్ంశ దేతా స్త్రిగ్ంశదక్షరా విరాడన్నం విరాడ్విరాజైవాన్నాద్యమవ రున్ధతేఽ [22] తిరాత్రా వభితో భవతోఽన్నాద్యస్య పరిగృహీత్యై (౬) ॥

[ఓషధీః సంవత్సర ఏవావ ప్రతిష్ఠాయ వ్యతిషక్తైకాన్న పఞ్చాశచ్చ॥]

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం సప్తమాష్టకే చతుర్థప్రపాఠకే తృతీయోఽనువాకః ॥3॥

వేదార్థదీపిక

అవతారిక : ద్వితీయానువాకమునందు ద్వితీయ చతుర్వింశతిరాత్ర మభిహిత మైనది. ఈ తృతీయానువాకమునందు త్రింశద్రాత్ర క్రతువు చెప్పఁబడుచున్నది. (ఓషధులు, వనస్పతులు పృథివికి లోమములు.)

1. అర్థము : ఇయమ్=ఈ పృథివి, [పురా కదాచిత్=పూర్వము ఒకప్పుడు,] అలోమకా=లోమరహితయై, ఋక్షా వై=పరుషముగానే, ఆసీత్=అయినది. సా=ఆ భూమి, ఓషధీభిః=ఓషధులతోడను, వనస్పతిభిః=వనస్పతుల తోడను, ప్రజాయేయ=ప్రకృష్టముగ పుట్టెదను, ఇతి=అని, అకామయత=కోరెను (సంకల్పించెను). సా=ఆ భూమి, ఏతాః త్రింశతం రాత్రీః=త్రింశద్రాత్ర మును, అపశ్యత్=కనుఁగొనెను. తతః వై=ఆ త్రింశద్రాత్రానుష్ఠానమువలననే, ఇయమ్=ఈ భూమి,

ఓషధీభిః=ఓషధులతోడను, వనస్పతిభిః=వనస్పతులతోడను, ప్రాజాయత=ప్రకృష్టముగ పుట్టెను. యే=ఎవరు, ప్రజాకామాః=సంతానమును కోరువారును, పశుకామాః=పశువులను కోరువారును, స్యుః=అగుదురో, తే=వారు, ఏతాః=ఈ త్రింశత్ రాత్రులను (త్రింశద్రాత్ర క్రతువును), ఆసీరన్=అనుష్ఠించవలెను. (తత్=ఆ త్రింశదనుష్ఠానమువలన,) ప్రజయా=సంతానముతోను, పశుభిః=పశువులతోను, ప్ర జాయన్తే ఏవ=తప్పక పుట్టుదురు.

తాత్పర్యము : పూర్వము ఒకప్పుడు భూమి లోమరహితయై ఉండుటవలన పరుషము(కఠినము)గా నుండెను. అప్పు డా భూదేవి ఓషధుల తోడను, వనస్పతులతోడను కూడి పుట్టెదనని సంకల్పించి తత్సాధనముగ త్రింశద్రాత్ర క్రతువును కనుఁగొనెను. పిమ్మట ఆ త్రింశద్రాత్ర క్రతువు ననుష్ఠించి ఆ యనుష్ఠానమువలన ఓషధులతోను, వనస్పతులతోను పుట్టెను. సంతానమును, పశువులను కోరునట్టి యజమానులు త్రింశద్రాత్ర క్రతువు నాచరించవలెను. దానివలన వారు సంతానముతోను, పశువులతోను పుట్టుదురు. సముదాయ ప్రాధాన్యమును పరిత్యజించి ప్రత్యేక ప్రాధాన్య వివక్షచే 'రాత్రీః' అని బహువచన నిర్దేశము చేయఁబడినది. వనస్పతి=పూవక కాచెడు చెట్టు. ఇచట త్రింశద్రాత్ర క్రతువు విహితమైనది.

2. అర్థము : ఇయమ్=ఈ భూమి, అక్షుధ్యత్ వై=ఆఁకలి గొనినదఁట. సా=ఆ భూదేవి, ఏతాం విరాజమ్=ఈ త్రింశద్రాత్రిరూపవిరాట్ఛందస్సును, అపశ్యత్=అన్నాద్య ప్రాప్తి సాధనముగా కనుఁగొనెను. తామ్=ఆ విరాట్ఛందస్సును, ఆత్మన్=మనస్సునందు, ధిత్వా=ధరించి, (తదనుష్ఠానముచే,) అన్నాద్యమ్=శ్రేష్ఠమైన అన్నమును, అవారున్ధ=పొందెను. తేన=ఆ యన్నముచే, వనస్పతీన్=చెట్లను, ఓషధీః=ఓషధులను, ప్రజామ్=ప్రజను, పశూన్=పశువులను, అవర్ధత=వృద్ధి నొందించెను. సా=ఆ భూమి, జేమానమ్=పూజ్యత్వ లక్షణమైన, మహిమానమ్=మహిమను, అగచ్ఛత్=పొందెను. యే=ఎవరు, ఏవమ్=ఈ విధముగ, విద్వాంసః=తెలిసికొనినవారై, ఏతాః=ఈ త్రింశద్రాత్రులను (త్రింశద్రాత్రమును), ఆసతే=అనుష్ఠింతురో, తే=వారు, విరాజమేవ=త్రింశద్రాత్రరూపమైన విరాజమునే, ఆత్మన్=మనస్సునందు, ధిత్వా=స్థాపించి, అన్నాద్యమ్=శ్రేష్ఠమైన యన్నమును, అవరున్ధతే=పొందుదురు. ప్రజయా=ప్రజతోను, పశుభిః=పశువులతోను, వర్ధన్తే=వృద్ధి నొందుదురు. జేమానమ్=పూజ్యత్వలక్షణమైన, మహిమానమ్=మహత్త్వమును, గచ్ఛన్తి=పొందుదురు.

తాత్పర్యము : ఈ భూమి ఒకప్పుడు అన్నము లేకుండుటచే ఆఁకలి గొనినదఁట. అప్పుడు తత్పరిహారము నాలోచించి ఈ త్రింశద్రాత్రిరూపమైన విరాట్ఛందస్సును అన్నాద్యప్రాప్తి సాధనముగా కనుఁగొని, ఆ విరాజమును మనస్సునందు స్థాపించి తదనుష్ఠానముచే అన్నాద్యమును పొందెను. ఉదక తృణౌదన రూపమున బహువిధమైన యా యన్నముచే ఓషధులను, చెట్లను, పశువులను వృద్ధి నొందించెను. పూజ్యత్వ లక్షణమైన మహత్త్వమును కూడ పొందెను. ఈ విధముగ తెలిసికొని యీ త్రింశద్రాత్రము ననుష్ఠించిన యితరులు కూడ అన్నాద్యమును పొందుదురు. ప్రజతోను, పశువులతోను వృద్ధి నొందుదురు. పూజ్యత్వ లక్షణమైన మహత్త్వమును పొందుదురు. ఇచట అన్నాద్య ప్రాప్తికై ఆ త్రింశద్రాత్ర క్రతువే విధించఁబడినది.

3. అర్థము : సువర్గస్య లోకస్య=స్వర్గ లోకముయొక్క, అనుఖ్యాత్యై=ప్రకాశముకొఱకు, (ప్రథమః=ప్రథమాహస్సు,) జ్యోతిః అతిరాత్రః=జ్యోతిష్టోమ మనెడి అతిరాత్ర యాగము కలది, భవతి=కావలెను.

తాత్పర్యము: త్రింశద్రాత్రమునందలి ప్రథమాహస్సునందు జ్యోతిష్టోమమనెడి అతిరాత్రయాగము ననుష్ఠించవలెను. ఈ యతిరాత్రానుష్ఠానము స్వర్గలోక ప్రకాశముకొఱ కగును. ఇచట త్రింశద్రాత్రమునందలి ప్రథమాహస్సు విధించఁబడినది.

4. అర్థము : పృష్ఠ్యః షడహః=ప్రథమ దినానంతర భావులైన ఆఱు అహస్సుల సముదాయము, పృష్ఠ్యః=పృష్ఠస్తోత్రములు కలది, భవతి=కావలెను. ఋతవః=ఋతువులు, షట్ వై=ఆఱే. పృష్ఠాని=పృష్ఠ స్తోత్రములు, షట్=ఆఱు. పృష్ఠైః=పృష్ఠ స్తోత్రములచే, ఋతూనేవ=ఋతువులనే, అన్వారోహన్తి=అనుక్రమముగ పొందుదురు. ఋతుభిః=ఋతువులచే, సంవత్సరమ్=సంవత్సరమును, అన్వారోహన్తి. తే=ఆ యజమానులు, సంవత్సరే ఏవ=సంవత్సరమునందే, ప్రతితిష్ఠన్తి=ప్రతిష్ఠితు లగుదురు.

తాత్పర్యము : త్రింశద్రాత్రమునందలి ద్వితీయాది షడహమునందు పృష్ఠస్తోత్రముల ననుష్ఠించవలెను. ఋతువులు ఆఱే. పృష్ఠ స్తోత్రములు ఆఱు. యజమానులు పృష్ఠస్తోత్రముల ననుష్ఠించుటచే సంఖ్యా సామ్యముచే ఋతువులనే అనుక్రమముగ

పొందుదురు. ఋతువులచే సంవత్సరమును పొందుదురు. వారు సంవత్సరమునందే ప్రతిష్ఠితు లగుదురు. ఇచట పృష్ఠ్య షడహము విహితమైనది.

5. అర్థము : త్రయస్త్రింశాత్=పృష్ఠ్య షడహమునందలి అంతిమమైన త్రయస్త్రింశాహస్సుకంటె అనంతరము, త్రయస్త్రింశమ్=త్రయస్త్రింశ స్తోమమును, ఉపయన్తి=అనుష్ఠించవలెను. [ఏతత్=ఈ యనుష్ఠానము,] యజ్ఞస్య=యజ్ఞముయొక్క, సంతత్యై=సాంతత్యము కొఱకు, [భవతి=అగుచున్నది.] అథో=మఱియు, త్రయస్త్రింశః=త్రయస్త్రింశ స్తోమము, ప్రజాపతిః వై=ప్రజాపతియే. తతః=అందువలన, ప్రజాపతిమేవ=ప్రజాపతినే, ఆరభన్తే=అనుష్ఠించినవా రగుదురు. ఏతత్=ఇది, ప్రతిష్ఠిత్యై=ప్రతిష్ఠకొఱకు, భవతి= అగుచున్నది.

తాత్పర్యము : పూర్వోక్తమైన పృష్ఠ్య షడహమునందలి అంతిమాహస్సునందు త్రయస్త్రింశస్తోమము ననుష్ఠింతురు కనుక అది త్రయస్త్రింశాహస్సు అగును. ఆ మఱునాఁడు అనఁగా అష్టమాహస్సునందు కూడ త్రయస్త్రింశ స్తోమము ననుష్ఠించవలెను. సప్తమాష్టమాహస్సులందు రెండింటియందు వరుసగా త్రయస్త్రింశ స్తోమానుష్ఠానముచే యజ్ఞమునకు సాంతత్యము (అవిచ్ఛిత్తి) ఏర్పడును. మఱియు త్రయస్త్రింశము ప్రజాపతి సృష్ట మగుటచే ప్రజాపతి స్వరూప మగుచున్నది. కావున ప్రజాపతినే యనుష్ఠించినవా రగుదురు. ఈ యనుష్ఠానము ప్రతిష్ఠకొఱ కగును. ఇచట త్రింశద్రాత్రమునందు అష్టమాహస్సు విధించఁబడినది.

6. అర్థము : త్రిణవః=త్రిణవ స్తోమము, భవతి=నవమాహస్సునందు అనుష్ఠేయము కావలెను. ఏతత్=ఈ త్రిణవ స్తోమానుష్ఠానము, విజిత్యై=జయము కొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : త్రింశద్రాత్రమునందలి నవమాహస్సునందు త్రిణవస్తోమము ననుష్ఠించవలెను. ఈ యనుష్ఠానము విజయ హేతువగుచున్నది. "త్రిణవేనైభ్యో లోకేభ్యోఽసురా న్ప్రాణుదన్త"="దేవతలు త్రిణవ స్తోమముచే అసురులను పోఁదోలిరి" అను శ్రుతి ఈ యర్థమునే చెప్పుచున్నది. ఇచట నవమాహస్సు విహితమైనది.

7. అర్థము : ఏకవింశః=ఏకవింశ స్తోమము, భవతి=దశమాహస్సునందు అనుష్ఠేయము కావలెను. ఏతత్=ఈ యనుష్ఠానము, ప్రతిష్ఠిత్యై=ప్రతిష్ఠకొఱకు, భవతి=అగుచున్నది. అథో=మఱియు, రుచమ్=కాంతిని, ఆత్మన్=ఆత్మయందు, దధతే=ధరింతురు.

తాత్పర్యము : దశమాహస్సునందు ఏకవింశ స్తోమము ననుష్ఠించవలెను. దీనివలన ప్రతిష్ఠ సిద్ధించును. ఇంకను కాంతిమంతులగుదురు. "ప్రతిష్ఠా వా ఏకవిగ్ంశః" "రుగ్వా ఏకవిగ్ంశః" అను శ్రుతి వాక్యములు ఈ విషయమునే చెప్పుచున్నవి. ఇచట దశమాహస్సు విధించఁబడినది.

8. అర్థము : (ఏకాదశమ్ అహః=ఏకాదశాహస్సు,) అగ్నిష్టుత్=అగ్నిస్తుతి కలదియగు, త్రివృత్=త్రివృత్ స్తోమము కలది, భవతి=కావలెను. తేన=ఆ యగ్నిష్టుత్యనుష్ఠానముచేత, పాప్మానమ్ ఏవ=పాపమునే, నిర్దహన్తే=నిశ్శేషముగ దగ్ధము చేయుదురు. అథో=మఱియు, త్రివృత్=త్రివృత్స్తోమము, తేజః వై=తేజోరూపమే. తేన=ఆ త్రివృత్ స్తోమముచేత, తేజః ఏవ=కాంతినే, ఆత్మన్=తమయందు, దధతే=ధరితురు.

తాత్పర్యము : త్రింశద్రాత్రమునందలి యేకాదశాహస్సునందు అగ్నిస్తుతి కలదగు త్రివృత్ స్తోమము ననుష్ఠించవలెను. యజమానులు అగ్నిష్టుత్యనుష్ఠానముచేత పాపమును దహింపఁజేయుదురు. త్రివృత్తు తేజస్స్వరూపము కనుక, దానిచేత కాంతిని పొందుదురు. అగ్నిరేవ యత్ర స్తూయతే సః అగ్నిష్టుత్. అగ్నిసామర్థ్యమువలన పాపదాహము సిద్ధించునని భావము. ఇచట ఏకాదశాహస్సు విధించఁబడినది.

9. అర్థము : ఇన్ద్రస్తోమః=ఇంద్రస్తుతి కల, పఞ్చదశః=పఞ్చదశ స్తోమము, భవతి=ద్వాదశాహస్సునందు అనుష్ఠేయము కావలెను. తేన=తదనుష్ఠానముచేత, ఇన్ద్రియమేవ=ఇంద్రియ సామర్థ్యమునే, అవరున్ధతే=పొందుదురు. ఇన్ద్రః ఏవ స్తూయతే యత్ర, సః ఇన్ద్రస్తోమః.

తాత్పర్యము : ఇంద్రుఁడు స్తుతింపఁబడునట్టి పంచదశస్తోమమును ద్వాదశాహస్సునం దనుష్ఠించవలెను. దానిచే ఇంద్రియ సామర్థ్యమును పొందుదురు. ఇచట ద్వాదశాహస్సు విధించఁబడినది.

10. అర్థము : అన్నాద్యస్య=శ్రేష్ఠమైన అన్నముయొక్క, అవరుద్ధ్యై=ప్రాప్తికొఱకు, సప్తదశః=సప్తదశ స్తోమము, భవతి=త్రయోదశాహస్సునం దనుష్ఠేయము కావలెను. అథో=మఱియు, తేన=ఆ సప్తదశ స్తోమానుష్ఠానముచేత, ప్రజాయన్తే ఏవ=తప్పక ప్రకృష్టముగ ప్రజలు పుట్టుదురు.

తాత్పర్యము : త్రింశద్రాత్రమునందలి త్రయోదశాహస్సునందు సప్తదశ స్తోమము ననుష్ఠించవలెను. ఏతదనుష్ఠానముచేత అన్నాద్య ప్రాప్తి, సంతానోత్పత్తియు కలుగును. ఇచట త్రయోదశాహస్సు విధించఁబడినది.

11. అర్థము : దీని యర్థతాత్పర్యములు సప్తమవాక్య వ్యాఖ్యానమున వివరించఁబడినవి. అచట దశమాహస్సు విధించఁబడినది. ఇచట చతుర్దశాహస్సు విధించఁబడినది.

12. అర్థము : చతుర్వింశః=పంచదశాహస్సు చతుర్వింశ స్తోమము కలది, భవతి=కావలెను, చతుర్వింశతిః అర్ధమాసాః=ఇరువది నాలుగు అర్ధమాసములు, సంవత్సరః భవతి=సంవత్సర మగుచున్నది. సంవత్సరః=సంవత్సరము, సువర్గః లోకః=స్వర్గలోక స్వరూపము. సంవత్సరే సువర్గే లోకే ఏవ=పంచదశాహస్సునందు చతుర్వింశ స్తోమము ననుష్ఠించిన యజమానులు, స్వర్గలోక స్వరూపమే అయిన సంవత్సరమునందు, ప్రతితిష్ఠన్తి=ప్రతిష్ఠితులగుదురు. అథో=మఱియు, ఏషః వై=ఈ పంచదశాహర్విశేషము, విషూవాన్=వివిధ ఫలోత్పత్తి కలది. యే=ఏ యజమానులు, ఏవమ్=ఈ విధముగ, విద్వాంసః= తెలిసికొనినవారై, ఏతాః=ఈ త్రింశద్రాత్రములను (త్రింశద్రాత్ర క్రతువును), ఆసతే=అనుష్ఠింతురో, తే=వారు, విషూవన్తః=వివిధ ఫలోత్పత్తి కలవారు, భవన్తి=అగుదురు.

తాత్పర్యము : త్రింశద్రాత్రమునందలి పంచదశాహస్సునందు చతుర్వింశస్తోమము ననుష్ఠించవలెను. చతుర్వింశ సంఖ్యా సామ్యము ననుసరించి పంచదశాహస్సునందు చతుర్వింశస్తోమము ననుష్ఠించిన యజమానులు అర్ధమాస సంవత్సరము ద్వారా స్వర్గమునందు ప్రతిష్ఠితు లగుదురు మఱియు ఈ పంచదశాహర్విశేషము వివిధ ఫలోత్పత్తి కల దగుటచే, ఈ విధముగ తెలిసికొని యనుష్ఠించిన యజమానులుకూడ వివిధ ఫలోత్పత్తి కలవా రగుదురు. ఇచట పంచదశాహస్సు విధించఁబడినది.

13. అర్థము : చతుర్వింశాత్=చతుర్వింశ స్తోమముకల పంచదశాహస్సుకంటె అనంతరము, పృష్ఠాని=పృష్ఠ స్తోత్రములు కల ఆఱు అహస్సులను, ఉపయన్తి=అనుష్ఠించవలెను. సంవత్సరే=సంవత్సరమునందు, ప్రతిష్ఠాయైవ=ప్రతిష్ఠను పొందియే, దేవతాః=దేవతలను, అభ్యారోహన్తి=పొందుదురు.

తాత్పర్యము : పంచదశాహస్సునందు చతుర్వింశ స్తోమము ననుష్ఠించిన యనంతరము షోడశాహస్సునుండి వరుసగా ఆఱు అహస్సులందు ఆఱు పృష్ఠ స్తోత్రముల ననుష్ఠించవలెను. ఆ విధముగ ననుష్ఠించిన యజమానులు ప్రథమ సంవత్సరమునందు ప్రతిష్ఠను పొంది పిమ్మట పృష్ఠషడహము నారంభించి దేవతలను పొందుదురు. ఇచట షోడశాహస్సు నారంభించి యేకవింశతి పర్యంతములైన ఆఱు అహస్సులు విధించఁబడినవి.

14. అర్థము : త్రయస్త్రింశాత్=పృష్ఠ్య షడహమునందలి అంతిమ త్రయస్త్రింశాహస్సుకంటె అనంతరము (ద్వావింశాహస్సునందు), త్రయస్త్రింశమ్=త్రయస్త్రింశ స్తోమమును, ఉపయన్తి=అనుష్ఠించవలెను. త్రయస్త్రింశత్=త్రయస్త్రింశ స్తోమము కల అహస్సు, దేవతైవ=దేవతా స్వరూపమే. దేవతాస్వేవ=దేవతలందే, ప్రతితిష్ఠన్తి=ప్రతిష్ఠితు లగుదురు.

తాత్పర్యము : పృష్ఠ్య షడహమునందు అంతిమమైన షష్ఠాహస్సునందు త్రయస్త్రింశ స్తోమ మనుష్ఠించఁబడును. పూర్వోక్త ప్రకారము అది త్రింశద్రాత్రమునందు ఏకవింశాహస్సు అగును. తదనంతరము ద్వావింశాహస్సునందు కూడ త్రయస్త్రింశ స్తోమము ననుష్ఠించవలెను. త్రయస్త్రింశ స్తోమము కల అహస్సు దేవతాస్వరూపమే కనుక, ద్వావింశాహస్సునందు త్రయస్త్రింశ స్తోమానుష్ఠానము చేసిన యజమానులు "యే దేవా దివ్యేకాదశ స్థ" త్యాది మంత్రోక్త దేవతలయందే ప్రతిష్ఠితు లగుదురు. ఇచట ద్వావింశాహస్సు విధించఁబడినది.

15. అర్థము : త్రిణవః భవతి=త్రింశద్రాత్ర గత త్రయోవింశాహస్సు త్రిణవ స్తోమము కలది కావలెను. ఇమే లోకాః=ఈ మూఁడు లోకములు, త్రిణవః వై=త్రిణవ రూపములే. (అతః=ఈ కారణమువలన,) ఏషు లోకేష్వేవ=ఈ మూఁడు లోకములందే, ప్రతితిష్ఠన్తి=ప్రతిష్ఠితు లగుదురు.

తాత్పర్యము : త్రింశద్రాత్రమునందలి త్రయోవింశాహస్సునందు త్రిణవ స్తోమము ననుష్ఠించవలెను. ఈ లోకములు మూఁడు త్రిణవ స్వరూపములు. త్రిణవమునందు నవసంఖ్య కలదు. నవ సంఖ్యలో త్రిసంఖ్య విషయమగుచున్నది. ఆ త్రిసంఖ్యతో సమాన మగుటచే లోకత్రయము త్రిణవస్వరూపముగ వర్ణించఁబడినది. కనుక త్రయోవింశాహస్సునందు త్రిణవ స్తోమము ననుష్ఠించిన యజమానులు ఈ లోకత్రయమునందే ప్రతిష్ఠితు లగుదురు. ఇచట త్రింశద్రాత్రమునందలి త్రయోవింశాహస్సు విధించఁబడినది.

16. అర్థము : ద్వౌ ఏకవింశౌ=రెండు ఏకవింశ స్తోమములు, భవతః=త్రయోవింశ చతుర్వింశాహస్సులందు అనుష్ఠేయములు కావలెను. ఏతత్=ఈ యేకవింశ స్తోమ ద్వయానుష్ఠానము, ప్రతిష్ఠిత్యై=ప్రతిష్ఠ కొఱకు, భవతి=అగుచున్నది. అథో=మఱియు, రుచమేవ=కాంతినే, ఆత్మన్=ఆత్మయందు, దధతే=ధరింతురు.

తాత్పర్యము : త్రయోవింశాహస్సునందు ఏకవింశ స్తోమమును కూడ అనుష్ఠించవలెను. అనఁగా త్రిణవస్తోమమును, ఏకవింశ స్తోమమును అనుష్ఠించవలెనని యర్థము. చతుర్వింశాహస్సునందును ఏకవింశ స్తోమమును అనుష్ఠించవలెను. ఈ యనుష్ఠానము చేసిన యజమానులకు ప్రతిష్ఠ సిద్ధించును. మఱియు వారు ఆత్మయందు కాంతిని కూడ ధరింతురు. ఇచట త్రయోవింశ చతుర్వింశ దినములు ఏకవింశ స్తోమవంతములుగా విధించఁబడినవి.

17. అర్థము : బహవః=అనేకములైన, షోడశినః=షోడశ స్తోత్ర యుక్తములైన అహర్విశేషములు, భవన్తి=అనుష్ఠేయములు కావలెను. తస్మాత్=ఆ కారణమువలన, ప్రజాసు=ప్రజలలో, బహవః వృషాణః=పుంస్త్వ ధర్మయుక్తులు అనేకులు, భవన్తి=ఉంటున్నారు.

తాత్పర్యము : షోడశ స్తోత్రములతో కూడిన అహర్విశేషములు షోడశు లనఁబడును. ఆ షోడశ స్తోత్రములు అయిదు మాత్రమే అయిదుదినములందు అనుష్ఠేయములు కావలెను. తావన్మాత్రముచే ఇచట అపేక్షిత సంఖ్య పూరింపఁబడినది కనుక ఇచట అయిదు మాత్రమే అనుష్ఠేయములని చెప్పఁబడినది. ప్రజోత్పత్తి హేతువులైన షోడశ స్తోత్రములు బహుసంఖ్యాకములుగ అనుష్ఠింపఁబడుటవలన లోకమునందు ప్రజలలో పుంస్త్వధర్మ యుక్తులు (పురుషులు) అనేకులు ఉంటున్నారు. ఇచట షోడశ స్తోత్ర యుక్తములైన అయిదు అహస్సులు (పంచవింశ దినము నారంభించి ఏకోనత్రింశ పర్యంతములైనవి) విధించఁబడినవి.

18. అర్థము : యత్=ఏ కారణమువలన, ఏతే స్తోమాః=ఈ స్తోమములు, వ్యతిషక్తాః= న్యూనాధిక భావముచే సంకీర్ణములు, భవన్తి= అగుచున్నవో, తస్మాత్=ఆ కారణమువలన, ఇయమ్=ఈ భూమి, ఓషధీభిః=ఓషధులతోడను, వనస్పతిభిః=చెట్లతోడను, వ్యతిషక్తా=సంకీర్ణమై, (దృశ్యతే=కనఁబడుచున్నది.)

తాత్పర్యము : ఈ షోడశి దినములకంటె ఊర్ధ్వదినములం దనుష్ఠితములైన స్తోమములు న్యూనాధికభావముచే సంకీర్ణము లగుటవలన ఈ భూమి కూడ వ్యవస్థ లేకుండ ఓషధులతోడను, చెట్లతోడను సంకీర్ణమై కనఁబడుచున్నది. ఇచట షోడశ స్తోత్రయుక్త దినములకంటె ఊర్ధ్వదినములందు అనుష్ఠితములైన స్తోమములు ప్రశంసించఁబడినవి.

19. అర్థము : యే=ఏ యజమానులు, ఏవమ్=ఈ విధముగ, విద్వాంసః=తెలిసికొనినవారై, ఏతాః=ఈ త్రింశద్రాత్రులను (త్రింశద్రాత్ర క్రతువును), ఆసతే=అనుష్ఠించుచున్నారో, తే=ఆ యజమానులు, ప్రజయా=సంతానముచేతను, పశుభిః=పశువులచేతను, వ్యతిషజ్యన్తే=సంకీర్ణు లగుచున్నారు.

తాత్పర్యము : పూర్వోక్తవిధముగ స్తోమవ్యతిషంగమును తెలిసికొని యీ త్రింశద్రాత్ర క్రతువు ననుష్ఠించిన యజమానులు ప్రజచేతను, పశువులచేతను సంకీర్ణు లగుచున్నారు. అనఁగా ఈ త్రింశద్రాత్రము ననుష్ఠించిన వారిలో ఒకనికి సంతానము, మఱొకనికి పశువులు కలుగు ననెడి వ్యవస్థ (నియమము) లేదు. అందఱికి ప్రజయు, పశువులును కలుగునని భావము.

20. అర్థము : యే=ఏ యజమానులు, ఉచ్చావచాన్ స్తోమాన్=పరస్పర విలక్షణములైన స్తోమములను, ఉపయన్తి=అనుష్ఠించుచున్నారో, ఏతే=ఈ యజమానులు అక్లృప్తాః వై=నిశ్చయ రహితులే యై, సువర్గం లోకమ్=స్వర్గ లోకమును, యన్తి హి=పొందుచున్నారు కదా!. ఏతే ఊర్ధ్వాః స్తోమాః=ఈ ఊర్ధ్వములైన షోడశ స్తోమములు, క్లృప్తాః యత్=ఒక

విధము లగుటచే, క్షప్తాః ఏవ=నిశ్చయము కలవారే యై, సువర్గం లోకమ్=స్వర్గలోకమును, యన్తి=పొందుచున్నారు. ఏభ్యః=ఈ ఉభయవిధ స్తోమానుష్ఠానము చేసిన యజమానులకొఱకు, ఉభయోః లోకయోః=ఉభయ లోకములందు, కల్పతే=భోగ్యము క్లప్తము (నియమితము) అగుచున్నది.

తాత్పర్యము : పంచవింశ దినములకు పూర్వదినములందు పరస్పర విలక్షణములైన స్తోమముల ననుష్ఠించిన యజమానులు "ఇది యీ మాత్రము నీకు భోగ్యము" అని యీ విధముగ నిశ్చయము లేనివ రే యై స్వర్గమును పొందుదురు. ఊర్ధ్వదినములందు ఒకేవిధమైన షోడశస్తోమముల ననుష్ఠించిన యజమానులు "ఇది యీ మాత్రము నీకు భోగ్యము" అని యీ విధముగ నిశ్చయము కలవారై స్వర్గమును పొందుదురు. ఉభయవిధ స్తోమానుష్ఠానము చేసినవారికొఱకు ఈ ఉభయ లోకములందు భోగ్యము నియమితమై యుండును. ఇచట ఏకవిధములైన షోడశ స్తోమములు ప్రశంసించఁబడినవి.

21. అర్థము : ఏతాః=ఈ త్రింశద్రాత్రమునందలి రాత్రులు, త్రింశత్=ముప్పది. విరాట్=విరాట్ ఛందస్సు, త్రింశదక్షరా=ముప్పది అక్షరములు కలది. అన్నమ్=అన్నము, విరాట్=విరాట్స్వరూపము. విరాజైవ=విరాట్టుచేతనే, అన్నాద్యమ్=శ్రేష్ఠమైన యన్నమును, అవరున్ధతే=పొందుదురు.

తాత్పర్యము : ఈ త్రింశద్రాత్ర క్రతువునందలి రాత్రులు ముప్పది. విరాట్ ఛందస్సు ముప్పదిఅక్షరములు కలది. అన్నము విరాట్స్వరూప మైనది. విరాట్ఛందస్సునకు త్రింశద్రాత్రమునకు త్రింశత్వ సంఖ్యాసామ్యముండుటచే ఈ త్రింశద్రాత్రము ననుష్ఠించిన యజమానులు విరాట్టుచేతనే అన్నాద్యమును పొందుదురు. ఇచట త్రింశద్రాత్ర గత త్రింశత్సంఖ్య ప్రశంసించఁబడినది.

22. అర్థము : అభితః=త్రింశద్రాత్రముయొక్క ఆద్యంత దినములందు, అతిరాత్రౌ=ప్రాయణీయోదయనీయ రూపములైన అతిరాత్ర యాగములు, భవతః=అనుష్ఠేయములు కావలెను. ఏతత్=ఈ అతిరాత్రానుష్ఠానము, అన్నాద్యస్య=అన్నాద్యముయొక్క, పరిగృహీత్యై=ప్రాప్తికై, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : ప్రాయణీయముతో కూడ నిర్దేశము చేయుటవలన "అతిరాత్రౌ" అని ద్వివచనము ప్రయుక్త మైనది. త్రింశద్రాత్ర విధివాక్యమునందు అన్నాద్యము ఫలముగా చెప్పఁబడుటచే ఇచట అన్నాద్య పరిగ్రహమని చెప్పఁబడినది. త్రింశద్రాత్ర క్రతువునకు ఆద్యంత దినములందు క్రమముగ ప్రాయణీయో దయనీయ రూపములైన అతిరాత్ర యాగముల ననుష్ఠించవలెను. "జ్యోతిరతిరాత్రో భవతి" అను శ్రుతివాక్యముచే ప్రథమాహస్సునందు జ్యోతిష్టోమ రూపమైన అతిరాత్ర యాగము విహితమైనది. ఇచట తదనువాద పూర్వకముగ అంత్యాహస్సునందు అతిరాత్రము విధించఁబడినదని గ్రహించవలెను.

తృతీయానువాకము సమాప్తము.

అథ సప్తమకాణ్డే చతుర్థప్రపాఠకే చతుర్థోఽనువాకః

మూలము: [1] ప్రజాపతిః సువర్గం లోకమైత్తం దేవా యేనయేన ఛన్దసాఽను ప్రాయుఞ్జత తేన నాఽఽప్నువన్త

ఏతా ద్వాత్రిగ్ంశతగ్ం రాత్రీ రపశ్య న్ద్వాత్రిగ్ంశదక్షరా ఽనుష్టు గానుష్టుభః ప్రజాపతిః స్వేనైవ ఛన్దసా

ప్రజాపతిమాప్త్వాఽభ్యారుహ్య సువర్గం లోక మాయన్య ఏవం విద్వాగ్ంస ఏతా ఆసతే ద్వాత్రిగ్ంశదేతా

ద్వాత్రిగ్ంశదక్షరాఽనుష్టు గానుష్టుభః ప్రజాపతిః స్వేనైవ ఛన్దసా ప్రజాపతిమాప్త్వా శ్రియం గచ్ఛన్తి (గ)శ్రీర్హి

మనుష్యస్య సువర్గో లోకో [2] ద్వాత్రిగ్ంశదేతా ద్వాత్రిగ్ంశదక్షరాఽనుష్టు గ్వాగనుష్టు ప్సర్వామేవ వాచ

మాప్నువన్తి సర్వే వాచో వదితారో భవన్తి సర్వే హి శ్రియం గచ్ఛన్తి [3]జ్యోతి ర్గౌ రాయురితి త్ర్యహో

భవన్తీయం వావ జ్యోతి రన్తరిక్షం గౌ రసావాయు రిమానేవ లోకా నభ్యారోహన్త్యభిపూర్వం త్ర్యహో

భవన్త్యభిపూర్వమేవ సువర్గం లోక మభ్యారోహన్తి [4]బృహద్రథంతరాభ్యాం యన్తి (౧) ఇయం వావ

రథంతర మసౌ బృహదాభ్యామేవ యన్త్యథో అనయోరేవ ప్రతి తిష్ఠన్త్యేతే వై యజ్ఞస్యాఞ్జసాయ నీ స్రుతీ

తాభ్యామేవ సువర్గం లోకం యన్తి [5]పరాఞ్చో వా ఏతే సువర్గం లోక మభ్యారోహన్తి యే పరాచ

స్త్ర్యహా నుపయన్తి ప్రత్యఙ్త్ర్యహో భవతి ప్రత్యవరూఢ్యా అథో ప్రతిష్ఠిత్యా ఉభయో ర్లోకయో ర్ఋద్ధ్వోత్తిష్ఠన్తి

[6]ద్వాత్రిగ్ంశ దేతా స్తాసాం యా స్త్రిగ్ంశ త్రిగ్ంశదక్షరా విరాడన్నం విరాడ్విరాజైవాన్నాద్యమవ రున్ధతే

యే ద్వే అహోరాత్రే ఏవ తే ఉభాభ్యాగ్ం రూపాభ్యాగ్ం సువర్గం లోకం యన్త్య[7]తిరాత్రా వభితో భవతః

పరిగృహీత్యై (౩) ॥

[గచ్ఛన్తి . యన్తి త్రిగ్ంశదక్షరా ద్వావిగ్ంశతిశ్చ]

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం సప్తమాష్టకే చతుర్థప్రపాఠకే చతుర్థోఽనువాకః ॥౪॥

వేదార్థదీపిక

అవతారిక : తృతీయానువాకమునందు త్రింశద్రాత్ర క్రతు వభిహిత మైనది. ఈ చతుర్థానువాకమునందు ద్వాత్రింశద్రాత్ర క్రతువు చెప్పఁబడుచున్నది.

1. అర్థము : ప్రజాపతిః=ప్రజాపతి, సువర్గం లోకమ్=స్వర్గలోకమును, ఐత్=పొందెను. దేవాః=దేవతలు, యేన యేన ఛన్దసా=ఏ యే ఛందస్సుతో, అను ప్రాయుఞ్జత=అనుసరించియున్న యజ్ఞమును అనుష్ఠించిరో, తేన=ఆ ఛందస్సుచే, తమ్=ఆ ప్రజాపతిని, నాప్నువన్=పొందలేకపోయిరి. తే=ఆ దేవతలు, ఏతాః ద్వాత్రింశతం రాత్రీః=ఈ ద్వాద్వాత్రింశద్రాత్రులను (ద్వాత్రింశద్రాత్ర క్రతువును), అపశ్యన్=తత్సాధనముగ కనుఁగొనిరి. అనుష్టుక్=అనుష్టుప్ ఛందస్సు, ద్వాత్రింశదక్షరా= ముప్పదిరెండు అక్షరములు కలది. ప్రజాపతిః=ప్రజాపతి, ఆనుష్టుభః=అనుష్టు ప్ఛందస్సంబంధి. స్వేనైవ ఛన్దసా=ప్రజాపతి సంబంధియైన అనుష్టుప్ ఛందస్సుచేతనే, ప్రజాపతిమ్=ప్రజాపతిని, ఆప్త్వా=పొంది, సువర్గం లోకమ్=స్వర్గలోకమును, అభ్యారుహ్య=అధిష్ఠించి, ఆయన్=భోగములను పొందిరి.

యే=ఏ యజమానులు, ఏవమ్=ఈ విధముగ, విద్వాంసః=తెలిసికొనినవారై, ఏతాః=ఈ ద్వాత్రింశద్రాత్రులను, ఆసతే= అనుష్ఠింతురో, ఏతాః=క్రతు గతములైన యీ రాత్రులు, ద్వాత్రింశత్=ముప్పదిరెండు. అనుష్టుక్=అనుష్టుప్ఛందస్సు, ద్వాత్రింశదక్షరా=ముప్పదిరెండు అక్షరములు కలది. ప్రజాపతిః=ప్రజాపతి, ఆనుష్టుభః=అనుష్టు ప్ఛందస్సంబంధి. స్వేనైవ ఛన్దసా=ప్రజాపతి సంబంధియైన ఛందస్సుచేతనే, ప్రజాపతిమ్=ప్రజాపతిని, ఆప్త్వా=పొంది, శ్రియమ్=శ్రీని (సంపదను), గచ్ఛన్తి=పొందుదురు. మనుష్యస్య=మనుష్యునకు, శ్రీః=సంపద, సువర్గః లోకః హి=స్వర్గ లోకము కదా!

తాత్పర్యము : పూర్వము ప్రజాపతి స్వర్గమును పొందినపుడు స్వర్గమును పొందుచున్న ప్రజాపతిని తాము పొందవలెనని తలఁచి దేవతలు తత్సాధనముగ ద్వాత్రింశద్రాత్ర క్రతువును కనుఁగొనిరి. అనంతరము వారు ఏ యే ఛందస్సుతో కూడిన యజ్ఞమును అనుష్ఠించిరో, ఆ ఛందస్సుచే ప్రజాపతిని పొందలేకపోయిరి. అనుష్టుప్ ఛందస్సు ముప్పదిరెండు అక్షరములు కలది. దానిని ప్రజాపతి సృష్టించెను కనుక ప్రజాపతి అనుష్టు ప్ఛందస్సంబంధి యగుచున్నాఁడు. అనఁగా ప్రజాపతి మంత్రరాజమైన అనుష్టుప్పుచే సర్వజగత్తును సృష్టించెనని శ్రుతి చెప్పుచున్నది కనుక ప్రజాపతి అనుష్టుప్సంబంధియని భావము. దేవత లీ విధముగ తెలిసికొని ప్రజాపతి సంబంధియే అయిన అనుష్టుప్ఛందస్సుచేత ప్రజాపతిని పొంది స్వర్గము నధిరోహించి యచట సకలభోగములను పొందిరి. ఈ విధముగ తెలిసికొని అనుష్టుప్ ఛందస్సుచే ద్వాత్రింశద్రాత్రము ననుష్ఠించినవారు ప్రజాపతిని పొంది స్వర్గము నధిరోహించి యచట సర్వభోగములను పొందుదురు. ఇచట ద్వాత్రింశద్రాత్ర క్రతువు విధించఁబడినది.

2. అర్థము : ఏతాః=ఈ ద్వాత్రింశద్రాత్ర గత రాత్రులు, ద్వాత్రింశత్=ముప్పదిరెండు. అనుష్టుక్=అనుష్టుప్ ఛందస్సు, ద్వాత్రింశ దక్షరా= ముప్పదిరెండు అక్షరములు కలది. అనుష్టుక్=అనుష్టుక్కు, వాక్=వాక్స్వరూప మైనది. [తస్మాత్=ఆ కారణమువలన, ఏతదనుష్ఠానేన=ఈ ద్వాత్రింశద్రాత్రానుష్ఠానముచేత, యజమానాః=యజమానులు,] సర్వామేవ వాచమ్=వేదశాస్త్రాది రూపమైన సర్వవాక్కును, ఆప్నువన్తి=పొందుదురు. సర్వే=యజమాను లందఱు, వాచః వదితారః=సభారంజనమునకై వాక్కును పలుకుటకు సమర్థులు, భవన్తి=అగుదురు. సర్వే హి=అందఱును, శ్రియమ్=వక్తృత్వముచే పూజ్యత్వ లక్షణమైన సంపదను, గచ్ఛన్తి=పొందుదురు.

తాత్పర్యము : ఈ క్రతువునందలి రాత్రులు ముప్పదిరెండు. అనుష్టు ప్ఛందస్సు ముప్పది రెండక్షరములు కలది. అనుష్టుక్కు వాగ్విశేష రూపమగుటచే వాక్కే యగుచున్నది. కనుక ఈ క్రతువు ననుష్ఠించిన యజమానులందఱు సభారంజనమునకై మాటలాడఁగల సమర్థు లగుదురు. ఆ వక్తృత్వముచే పూజ్యత్వలక్షణమైన సంపదనుకూడ పొందుదురు. ఇచట క్రతు గతమైన అహస్సంఖ్య ప్రశంసించఁబడినది.

3. అర్థము : జ్యోతిః గౌః ఆయుః ఇతి=జ్యోతిష్టోమము, గోష్టోమము, ఆయుష్టోమము అను, త్ర్యహాః=త్ర్యహములు, భవన్తి=ఈ క్రతువునందు అనుష్ఠేయము లగును. ఇయం వావ=ఈ భూమియే, జ్యోతిః=జ్యోతిస్స్వరూపము. అన్తరిక్షమ్= అంతరిక్షము, గౌః=గో రూపము. అసౌ=ద్యులోకము, ఆయుః=ఆయూరూపము. అనేన=ఈ త్ర్యహానుష్ఠానముచేత, ఇమానేవ లోకాన్=ఈ భూరాది లోకములనే, అభ్యారోహన్తి=అంతటను పొందుదురు. అభిపూర్వమ్=అనుక్రమముగ, త్ర్యహాః=తొమ్మిది త్ర్యహములు, భవన్తి=అనుష్ఠేయములు కావలెను. అభిపూర్వమేవ=అనుక్రమముగనే, సువర్గం లోకమ్=స్వర్గ లోకమును, అభ్యారోహన్తి=అంతటను పొందుదురు.

తాత్పర్యము : ఈ ద్వాత్రింశద్రాత్ర క్రతువునందు జ్యోతిష్టోమము, గోష్టోమము, ఆయుష్టోమము అనెడి త్ర్యహములను అనుష్ఠించవలెను. ఈ భూమ్యాదులు జ్యోతిరాది స్వరూపములు. కనుక ఈ జ్యోతిష్టోమాది త్ర్యహముల యనుష్ఠానముచేత యజమానులు పృథివ్యంతరిక్ష ద్యులోకములను పొందుదురు. ఇచట 'త్ర్యహాః' అని బహువచనము నిర్దేశింపఁబడుటచే అపేక్షితములైన త్ర్యహముల ననుష్ఠించవలెను. ఈ క్రతువునందు అపేక్షితము నవసంఖ్య కనుక తొమ్మిది త్ర్యహములను వరుసగా ననుష్ఠించవలెను. ఆ యనుష్ఠానముచేత యజమానులు క్రమముగ స్వర్గమును పొందుదురు. తొమ్మిది త్ర్యహము లనఁగా ఇరువదియేడు అహస్సు లగును. ఇచట క్రతువునందు అహస్సులు విధించఁబడినవి.

4. అర్థము : బృహద్రథంతరాభ్యామ్=బృహద్రథంతర సామములచే, యన్తి=పృష్ఠ స్తోత్రములను నిష్పన్నములు చేయవలెను. ఇయం వావ=ఈ భూమియే, రథంతరమ్=రథంతర సామస్వరూపము. అసౌ=ద్యులోకము, బృహత్=బృహత్సామ స్వరూపము. (తదా=అప్పుడు,) ఆభ్యామేవ=ఈ భూలోక ద్యులోకములచేతనే, యన్తి=నిష్పన్నములు చేసినవా రగుదురు. అథో=మఱియు, అనయోరేవ=ఈ భూలోక ద్యులోకములందే, ప్రతితిష్ఠన్తి=ప్రతిష్ఠితు లగుదురు. ఏతే వై=ఈ బృహద్రథంతర సామములే, యజ్ఞస్య=యజ్ఞమునకు, అఞ్జసాయనీ=బాగుగ సమాప్తిని పొందించునట్టి, స్రుతీ=మార్గములు. తాభ్యామేవ=ఆ బృహద్రథంతర సామములచేతనే, సువర్గం లోకమ్=స్వర్గ లోకమును, యన్తి=పొందుదురు.

తాత్పర్యము : ఈ పూర్వోక్త సప్తవింశతి దినములందు బృహద్రథంతర సామములచేతనే పృష్ఠస్తోత్రము నిష్పాదనీయము కావలెను. ఇచట రథంతర సామము భూలోకముగాను, బృహత్సామము ద్యులోకముగాను వర్ణించఁబడినవి. ఇట్లు చెప్పుటచే ఈ లోకద్వయముచేతనే యనుష్ఠానము చేసినట్లగును. మఱియు నీ విధముగ ననుష్ఠించినవారు ఈ లోక ద్వయమునందు ప్రతిష్ఠితు లగుదురు. ఈ బృహద్రథంతర సామములే బాగుగ యజ్ఞమునకు సమాప్తిని పొందించు మార్గములు. అనుష్ఠాతలు ఆ సామములచేతనే స్వర్గలోకమును పొందుదురు. పూర్వోక్తములైన సప్తవింశతి దినములందు పృష్ఠస్తోత్రమునకై సామద్వయమే యిచట విధించఁబడినది.

5. అర్థము : యే=ఏ యజమానులు, పరాచః త్ర్యహాన్=అనుక్రమ గతములైన జ్యోతిష్టోమ గోష్టో మాయుష్టోమము లనెడి త్ర్యహములను, ఉపయన్తి=అనుష్ఠింతురో, ఏతే=వీరు, పరాఞ్చః వై= ప్రత్యావృత్తి రహితులేయై, సువర్గం లోకమ్=స్వర్గ లోకమును, అభ్యారోహన్తి=సంపూర్ణము అధిరోహింతురు. ప్రత్యవరూఢ్యై=ప్రత్యావృత్తికొఱకు, ప్రత్యఙ్ త్ర్యహః=ప్రత్యావృత్తియుక్తమైన త్ర్యహము, భవతి=అనుష్ఠేయము కావలెను. అథో=మఱియు, ప్రతిష్ఠిత్యై=ప్రతిష్ఠకొఱకు, భవతి=అగును. ఉభయోః లోకయోః=భూలోక స్వర్గలోకములందు, ఋద్ధ్వా=సమృద్ధిని పొంది, ఉత్తిష్ఠన్తి=ఉత్కర్షముతో నుందురు.

తాత్పర్యము : అనుక్రమ గతములైన జ్యోతిష్టోమ గోష్టోమాది త్ర్యహముల ననుష్ఠించు యజమానులు ప్రత్యావృత్తి రహితులేయై స్వర్గ లోకమును సంపూర్ణముగ నధిరోహింతురు. ప్రత్యావృత్తి యుక్తమైన త్ర్యహము ననుష్ఠించవలెను. అది ప్రతిష్ఠకొఱ కగును. వారు భూలోక స్వర్గలోకములందు సమృద్ధిని పొంది ఉత్కర్షముతో నుందురు. ఇచట ప్రాతిలోమ్య విధముగ ఒక త్ర్యహము విధించఁబడినది.

6. అర్థము : ఏతాః=ఈ క్రతువునందలి రాత్రులు, ద్వాత్రింశత్=ముప్పదిరెండు. తాసామ్=ఆ ముప్పదిరెండు రాత్రులలో, యాః త్రింశత్=ఏ ముప్పది రాత్రులు, సన్తి=కలవో, విరాట్=విరాట్ ఛందస్సు, త్రింశదక్షరా=ముప్పది అక్షరములు కలది. అన్నమ్=అన్నము, విరాట్=విరాట్స్వరూపము. ఏతదనుష్ఠానేన=ఈ త్రింశద్రాత్రముల యనుష్ఠానముచే, విరాజైవ=విరాట్టుచేతనే, అన్నాద్యమ్=శ్రేష్ఠమైన యన్నమును, అవరున్ధతే= పొందుచున్నారు. యే ద్వే=ద్వాత్రింశద్రాత్ర క్రతువునందు మిగిలిన యే రెండు దినములు, స్తః=కలవో, తే=ఆ రెండు దినములు, అహోరాత్రే ఏవ=అహోరాత్రుల స్వరూపములే. ఏతదనుష్ఠానేన=ఈ మిగిలిన అహర్ద్వయానుష్ఠానముచేత, ఉభాభ్యాం రూపాభ్యామ్=అహోరాత్ర రూపములైన రెండు దినములచేత, సువర్గం లోకమ్=స్వర్గ లోకమును, యన్తి=పొందుచున్నారు.

తాత్పర్యము : ద్వాత్రింశద్రాత్రాత్మకమైన క్రతువునందలి త్రింశద్రాత్రులు సంఖ్యాసామ్యముచే త్రింశదక్ష రాత్మకమైన విరాట్ఛందో రూపములు. అన్నము విరాట్ఛందోరూపము. కనుక ఈ త్రింశద్రాత్రానుష్ఠానముచేత అనుష్ఠాతలు శ్రేష్ఠమైన యన్నమును పొందుదురు. మిగిలిన రెండుదినములు అహోరాత్రముల స్వరూపములు. కనుక ఈ మిగిలిన రెండు దినముల ననుష్ఠించుటవలన అహోరాత్ర రూపములైన ఆ రెండు దినములచేత స్వర్గమును పొందుదురు. క్రతు గత దిన సంఖ్య పూర్వము సమూహరూపమున ప్రశంసించఁబడినది. ఇచట ఆ క్రతుగత దినసంఖ్యను విభజించి శ్రుతి ప్రశంసించినది.

7. అర్థము : అభితః=ద్వాత్రింశద్రాత్ర క్రతువుయొక్క ఆద్యంత దినములందు, అతిరాత్రౌ=యథాక్రమముగ ప్రాయణీయోదయనీయ రూపములైన అతిరాత్ర యాగములు, భవతః=అనుష్ఠేయములు కావలెను. ఏతత్=ఈ యతిరాత్ర ద్వయానుష్ఠానము, పరిగృహీత్యై=శ్రీ పరిగ్రహముకొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : ద్వాత్రింశద్రాత్ర క్రతువుయొక్క ప్రథమాహస్సునందు ప్రాయణీయ రూపమైన యతిరాత్ర యాగమును, ద్వాత్రింశాహస్సునందు (ముప్పదిరెండవ దినమునందు) ఉదయనీయ రూపమైన అతిరాత్ర యాగమును అనుష్ఠించవలెను. ఈ యతిరాత్ర ద్వయానుష్ఠానమువలన యజమానునకు శ్రీ ప్రాప్తి కలుగును.

చతుర్థానువాకము సమాప్తము.

అథ సప్తమకాణ్డే చతుర్థప్రపాఠకే పఞ్చమోఽనువాకః

మూలము: [1] ద్వే వావ దేవసత్రే ద్వాదశాహశ్చైవ త్రయస్త్రింశదహశ్చ య ఏవం విద్వాగ్ంస స్త్రయస్త్రిగ్ంశదహ

మాసతే సాక్షాదేవ దేవతా అభ్యారోహన్తి యథా ఖలు వై శ్రేయా నభ్యారూఢః కామయతే తథా

కరోతి యద్యవవిధ్యతి పాపీయా న్భవతి యది నావవిధ్యతి సదృఙ్య ఏవం విద్వాగ్ంస స్త్రయస్త్రిగ్ం

శదహ మాసతే వి పాప్మనా భ్రాతృవ్యేణాఽఽవర్తన్తేఽ [2] హర్భాజో వా ఏతా దేవా అగ్ర ఆఽహరన్

(౧) అహరేకోఽభజతాహరేక స్తాభిర్వైతే ప్రబాహుగార్ధ్నువన్య ఏవం విద్వాగ్ంస స్త్రయస్త్రిగ్ంశదహ

మాసతే సర్వ ఏవ ప్రబాహు గృధ్నువన్తి సర్వే గ్రామణీయం ప్రాప్నువన్తి [3] పఞ్చాహో భవన్తి పఞ్చ వా ఋతవః

సంవత్సర ఋతుష్వేవ సంవత్సరే ప్రతి తిష్ఠన్త్యథో పఞ్చాక్షరా పఙ్క్తిః పాఙ్క్తో యజ్ఞో యజ్ఞమేవావ

రున్ధతే [4] త్రీణ్యాశ్వినాని భవన్తి త్రయ ఇమే లోకా ఏషు (౨) ఏవ లోకేషు ప్రతి తిష్ఠన్త్యథో త్రీణి వై

యజ్ఞస్యేన్ద్రియాణి తాన్యేవావ రున్ధతే [5] విశ్వజి ద్భవత్యన్నాద్యస్యావరుద్ధ్యై [6] సర్వపృష్ఠో భవతి సర్వస్యాభిజిత్యై

[7] వాగ్వై ద్వాదశాహో యత్పురస్తా ద్ద్వాదశాహ ముపేయు రనాప్తాం వాచ ముపేయు రుపదాసు కైషాం

వాక్స్యా దుపరిష్టా ద్ద్వాదశాహముప యన్త్యాప్తామేవ వాచముప యన్తి తస్మా దుపరిష్టాద్వాచా వదామో

[8] ఽవాన్తరమ్ (౩) వై దశరాత్రేణ ప్రజాపతిః ప్రజా అసృజత యద్దశరాత్రో భవతి ప్రజా ఏవ తద్యజమానాః

సృజన్త [9] ఏతాగ్ం హ వా ఉదఙ్కః శౌల్బాయనః సత్రస్యర్ధి మువాచ యద్దశరాత్రో యద్దశరాత్రో భవతి

సత్రస్యర్ధ్యా అథో యదేవ పూర్వేష్వహస్సు విలోమ క్రియతే తస్యైవైషా శాన్తి [10] ర్ద్వ్యనీకా వా ఏతా

రాత్రయో యజమానా విశ్వజిత్సహాతిరాత్రేణ పూర్వాః షోడశ సహాతిరాత్రేణోత్తరాః షోడశ య ఏవం

విద్వాగ్ం స త్రయస్త్రిగ్ంశదహ మాసత ఐషాం ద్వ్యనీకా ప్రజా జాయతే[11] ఽతిరాత్రా వభితో భవతః

పరిగృహీత్యై (౪) ॥

[అహరన్వేష్వవాన్తరగ్ం షోడశ సహ సప్తదశ చ ।]

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం సప్తమాష్టకే చతుర్థప్రపాఠకే పఞ్చమోఽనువాకః ॥౫॥

వేదార్థదీపిక

అవతారిక : చతుర్థానువాకమునందు ద్వాత్రింశద్రాత్ర క్రతు వభిహితమైనది. ఈ పంచమానువాకమునందు త్రయస్త్రింశద్రాత్ర క్రతువు చెప్పఁబడుచున్నది.

ప.అర్థము : ద్వాదశాహశ్చ=ద్వాదశాహ క్రతువు, త్రయస్త్రింశత్ అహశ్చ ఏవ=త్రయస్త్రింశద్రాత్ర క్రతువులే అయిన, ద్వే వావ=రెండే, దేవసత్రే=దేవతలకు ప్రియములైన క్రతువులు. యే=ఎవరు, ఏవమ్=ఈ విధముగ, విద్వాంసః=తెలిసికొనినవారై, త్రయస్త్రింశ దహమ్=త్రయస్త్రింశాహ క్రతువును, ఆసతే=అనుష్ఠింతురో, తే=వారు, సాక్షాదేవ=సాక్షాత్తుగానే ఆలస్యము (లేకుండనే) , దేవతాః=దేవతలను, అభ్యారోహతే=పొందుదురు. యథా ఖలు వై=ఏ విధముగనైతే, శ్రేయాన్=రాజామాత్యాది రూపుఁడైన ప్రశస్తపురుషుఁడు, అభ్యారూఢః=రాజ్యము నధిష్ఠించినవాఁడై, కామయతే=ఇంకను అధిక రాజ్యమును కోరుచున్నాఁడో, తథా కరోతి=ఆ రాజ్యాంతరము సిద్ధించుటకై సామదాన భేదాద్యుపాయముచేత తగునట్లుగా చేయుచున్నాఁడు. యది అవ విధ్యతి=ఆ ఉపాయమునందు ప్రమాద యుక్తుఁడైనచో, పాపీయాన్ భవతి=పూర్వరాజ్యమునుకూడ కోల్పోయి దరిద్రుఁడగును. న అవవిధ్యతి యది=ప్రమాద యుక్తుఁడు కానిచో, సదృజ్ భవతి=పూర్వపు రాజువంటివాఁడే యగును. యే=ఎవరు, ఏవమ్=ఈ విధముగ, విద్వాంసః=తెలిసికొనినవారై, త్రయస్త్రింశ దహమ్=త్రయస్త్రింశాహ క్రతువును, ఆసతే=అనుష్ఠించుచున్నారో, తే=వారు, పాప్మనా భ్రాతృవ్యేణ=పాపరూప శత్రువుచే, అవవర్తన్తే=వియుక్తు లగుచున్నారు.

తాత్పర్యము : ద్వాదశాహ క్రతువు, త్రయస్త్రింశదహక్రతువు అను రెండుక్రతువులే దేవతలకు ప్రియము లైనవి. ఈ విధముగ తెలిసికొని త్రయస్త్రింశదహ క్రతువు ననుష్ఠించిన యజమానులు విలంబము (ఆలస్యము) లేకుండనే దేవతలను పొందుదురు. లోకమునందు రాజామాత్యాది రూపుఁడైన ప్రశస్త పురుషుఁడు ఒక రాజ్యము నధిష్ఠించియు రాజ్యాంతరమును కోరుచున్నవాఁడై యా రాజ్యాంతరమును పొందుటకు సామ దాన భేదాద్యుపాయములచే తగు విధముగ ప్రయత్నించును. ఆ ప్రయత్నము ఫలించనిచో అతఁడు పూర్వపు రాజ్యమును కూడ కోల్పోయి దరిద్రుఁడగును. ఆ ప్రయత్నము ఫలించినచో అతఁడు వెనుకటి వానివలెనే ఉండును. అనఁగా పూర్వము అతనిని రాజుగా వ్యవహరించు ప్రజలు ఇప్పుడు కూడ రాజనియే వ్యవహరింతురు. అంతకంటె ఉత్కృష్టుఁడని మాత్రము వ్యవహరించరు. ఇది వ్యతిరేక దృష్టాంతము.

ఇచట విద్యైశ్వర్యాది సంపన్నులైన యజమానులు కూడ త్రయస్త్రింశద్రాత్ర క్రతువుయొక్క మహిమను తెలిసికొనినవారై యీ క్రతువు ననుష్ఠించినచో, దేవత్వ ప్రాప్తికి ప్రతిబంధకమైన పాప రూప శత్రువుచే వియుక్తులగుచు పూర్వము

కల మనుష్యత్వముకంటెను అధికమైన దేవత్వమును పొందుదురను విషయము విశేషము. ఇచట త్రయస్త్రింశద్రాత్ర క్రతువు విధించఁబడినది.

2. అర్థము : అహర్భాజః=అహస్సుల ననుష్ఠించి యుంటున్న, దేవాః=దేవతలు, అగ్రే= ప్రథమమున (పూర్వము), ఏతాః=ఈ త్రయస్త్రింశద్రాత్రులను, ఆహరన్=సంపాదించిరి. ఏకః=ఒక దేవుఁడు, అహః=ఒక అహస్సును, అభాజత=పొందెను. ఏకః=ఒక దేవుఁడు, అహః=ఒక అహస్సును, అభాజత=పొందెను. తాభిః వై=ఆ రాత్రులచేతనే , ఏతే=ఈ దేవతలు, ప్రబాహుక్=సమానముగ, ఆర్ధ్నువన్=(సమృద్ధిని పొందిరి) సమృద్ధులైరి. యే=ఏ యజమానులు, ఏవమ్=ఈ విధముగ, విద్వాంసః=తెలిసికొనినవారై, త్రయస్త్రింశదహమ్=త్రయస్త్రింశద్రాత్ర క్రతువును, ఆసతే=అనుష్ఠింతురో, తే సర్వే=వా రందఱు, ప్రబాహుక్=సమానముగ, ఋధ్నువన్తి=సమృద్ధిని పొందుదురు. సర్వే=అందఱు, గ్రామణీయమ్=గ్రామస్వామి త్వమును, ఆప్నువన్తి=పొందుదురు.

తాత్పర్యము : దేవతలు అహస్సుల ననుష్ఠించువారు. వారు పూర్వము ఈ త్రయస్త్రింశద్రాత్రులను సంపాదించిరి. దేవతలలో ముఖ్యులు ముప్పదిముగ్గురు . ఈ క్రతువునందలి అహస్సులు ముప్పదిమూఁడు. ఒక్కొక్క దేవత ఒక్కొక్క అహస్సు ననుష్ఠించి, యందఱును సమానముగ సమృద్ధిని పొందిరి. ఈ విధముగ తెలిసికొని, యనుష్ఠించిన యజమాను లందఱు సమానముగ సమృద్ధిని పొందుదురు. అనఁగా అందఱు గ్రామస్వామిత్వమును పొందుదురు. ఇచట త్రయస్త్రింశద్రాతుల మహిమ ప్రకారాంతరమున ప్రశంసించఁబడినది.

3. అర్థము : పఞ్చాహాః=నాలుగు పంచాహస్సులు, భవన్తి=అనుష్ఠేయములు కావలెను. ఋతవః=ఋతువులు, పఞ్చ=అయిదు, సంవత్సరః వై=సంవత్సరమే. ఋతుషు సంవత్సరే ఏవ ప్రతితిష్ఠన్తి=ఋతువులద్వారా సంవత్సరమునందే ప్రతి ష్ఠితు లగుదురు. అథో=మఱియు, పఙ్క్తిః=పంక్తి ఛ్ఛందస్సు, పఞ్చాక్షరా=అయిదుఅక్షరములు కలది. యజ్ఞః= యజ్ఞము, పాఙ్క్తః=పంచవిధ హవిర్ద్రవ్యములు కలదగుటచే పంచత్వ సంఖ్యోపేత మైనది. (తతః=అందువలన) యజ్ఞమేవ=యజ్ఞమునే, అవరున్ధతే=పొందుదురు.

తాత్పర్యము : జ్యోతి ర్గౌ రాయు రాత్మకమైన త్ర్యహమును ఆవృత్తము చేసినచో ఆఱు అహస్సు లగును. ఆవృత్తమైన త్ర్యహమునందలి జ్యోతిరహస్సును విడువవలెను. ఈ విధముగ జ్యోతిరాది త్ర్యహమును ఆవృత్తము చేయఁగా పంచాహ మగును. అట్టి పంచాహములు ఈ క్రతువునందు అపేక్షితము లగుటచే నాలుగుపంచాహములను ఈ క్రతువునందు అనుష్ఠించవలెను. హేమంత శిశిర ఋతువుల నొకటిగా పరిగణించినచో అయిదు ఋతువులే సంవత్సరమగును. ఈ విధముగ హేమంత శిశిర ఋతువుల నొకటిగా పరిగణించి అయిదుఋతువులు ఒకసంవత్సర మగునని వేదము అనేకస్థలములందు ప్రతిపాదించినది. ఈ నాలుగుపంచాహముల ననుష్ఠించినవారు ఋతువుల ద్వారా సంవత్సరమునందే ప్రతిష్ఠితు లగుదురు.

మఱియు పంక్తి ఛ్ఛందస్సు అయిదు అక్షరములు కలది. యజ్ఞమునందు పంచవిధములైన హవిర్ద్రవ్యముల నుపయో గింతురు కనుక, యజ్ఞము పాంక్త (పంచత్వ సంఖ్యోపేత) మగును. ఈ పంచాహస్సుల ననుష్ఠించినవారు పంచ సంఖ్యచే పంక్తిద్వారా యజ్ఞమును పొందుదురు. ఇచట త్రయస్త్రింశాహ క్రతువునందు నాలుగు పంచాహములు (ఇరువది అహస్సులు) విధించఁబడినవి.

4. అర్థము : త్రీణి ఆశ్వినాని=ఆశ్విన శస్త్రముచే ఉపలక్షితములైన మూఁడు అహస్సులు, భవన్తి=అనుష్ఠేయములు కావలెను. ఇమే లోకాః=ఈ పృథివ్యాది లోకములు త్రయః=త్రిసంఖ్యాకములు. ఏషు లోకేష్వేవ=ఈ లోకత్రయమునందే, ప్రతితిష్ఠన్తి=ఈ మూఁడు అహస్సుల ననుష్ఠించినవారు ప్రతిష్ఠితు లగుదురు. అథో=మఱియు, యజ్ఞస్య=యజ్ఞమునకు, ఇన్ద్రియాణి=ఇం ద్రియ స్థానీయములైన సవనములు, త్రీణి వై=త్రిసంఖ్యాకములే. తాన్యేవ=ఆ సవనములనే, అవరున్ధతే=ఏతదనుష్ఠాతలు పొందుదురు. హోతచే గానము చేయఁబడు స్తోత్రములు శస్త్రము లనఁబడును. సవనములు=ప్రాతస్సవన, మాధ్యందిన సవన, సాయంసవనములు.

తాత్పర్యము : ప్రాయణీయోదయనీయాతిరాత్రముల మధ్యమందుఁగల అతిరాత్రమునందలి మూఁడు అహస్సులందు మూఁడు శస్త్రముల ననుష్ఠించవలెను. ఈ అహస్సులు మూఁడు. పృథివ్యాది లోకములు మూఁడు. ఈ మూఁడు అహస్సుల ననుష్ఠించినవారు సంఖ్యాసాదృశ్యముచే మూఁడులోకములందు ప్రతిష్ఠితు లగుదురు. మఱియు యజ్ఞమునకు ఇంద్రియ స్థానీయములైన సవనములు మూఁడు కలవు. త్రిత్వ సంఖ్యా సామ్యముచే ఏతదనుష్ఠాతలు ఆ ప్రాతరాది సవనములను మూఁడింటిని పొందుదురు. ఇచట ప్రాయణీయోదయనీయాతిరాత్రముల మధ్యమమైన అతిరాత్రమునందలి మూఁడు అహస్సులందు మూఁడు శస్త్రములు విధించఁబడినవి.

5. అర్థము : అన్నాద్యస్య=అన్నాద్యముయొక్క, అవరుద్ధ్యై=ప్రాప్తికై, విశ్వజిత్='విశ్వజిత్' అను యాగము, భవతి=అనుష్ఠేయము కావలెను.

తాత్పర్యము : త్రయస్త్రింశద్రాత్రమునందలి నాలుగు త్ర్యహములకు అనంతరాహస్సునందు విశ్వజిద్యాగము ననుష్ఠించవలెను. ఈ విశ్వజిత్తు విశ్వజయ హేతువు కనుక, ఏతదనుష్ఠానమువలన అన్నాద్యప్రాప్తి కలుగును. ఇచట మఱియొక అహస్సు విధించఁబడినది.

6. అర్థము : సర్వస్య అభిజిత్యై=సర్వఫల ప్రాప్తికై, సర్వపృష్ఠః భవతి=విశ్వజిత్ యాగము సర్వ(షట్సంఖ్యాక)పృష్ఠ స్తోత్రములు కలది అగును.

తాత్పర్యము : పూర్వవిహిత విశ్వజిద్యాగమునందు రథంతర బృహదాదులైన షట్సంఖ్యాక పృష్ఠస్తోత్రములను అనుష్ఠించవలెను. ఏతదనుష్ఠానమువలన సర్వఫలములు సిద్ధించును. ఇచట విశ్వజిద్యాగము వివరించఁబడినది.

7. అర్థము : ద్వాదశాహః=ద్వాదశాహము, వాక్ వై=వాక్స్వరూపమే. పురస్తాత్= పూర్వోక్తములైన అహస్సులకు పూర్వము, ద్వాదశాహమ్=ద్వాదశాహమును, ఉపేయుః యత్=అనుష్ఠించునెడల, అనాప్తాం వాచమ్=అసంపూర్ణమైన వాక్కును, ఉపేయుః=పొందుదురు. ఏషామ్=ఈ యనుష్ఠించిన యజమానులయొక్క, వాక్=వాక్కు, ఉపదాసుకా=ఉపక్షయ శీలము కలది, స్యాత్=అగును. ఉపరిష్టాత్=పూర్వోక్తములైన అహస్సుల కనంతరము, ద్వాదశాహమ్=ద్వాదశాహమును, ఉపయన్తి=అనుష్ఠించవలెను. ఆప్తాం వాచమేవ=సంపూర్ణ వాక్కునే, ఉపయన్తి=పొందుదురు. తస్మాత్=ఆ కారణమువలన, ఉపరిష్టాత్=నాభికి ఉపరిభాగమైన ముఖముచే, వాచా వదామః=వాగింద్రియముచే మాట్లాడుచున్నాము.

తాత్పర్యము : బహువిధ స్తోత్ర శస్త్రములు కలదగుటచే ద్వాదశాహము వాగ్రూపమైనది. ఇట్టి ద్వాదశాహమును పూర్వోక్తములైన ఏకవింశాహస్సులకు పూర్వమందు అనుష్ఠించినచో అప్పుడు ఆ ద్వాదశాహమునందుఁ గల స్తోత్ర శస్త్రములు అనుక్తములు కనుక, వారు అసంపూర్ణమైన వాక్కునే పొందుదురు. వారి వాక్కు క్షీణించునది అగును. అందువలన పూర్వోక్తాహస్సుల కనంతరము ద్వాదశాహము ననుష్ఠించవలెను. ఈ యనుష్ఠానమువలన యజమానులు సంపూర్ణ వాక్కునే పొందుదురు. పూర్వోక్తాహస్సుకు ఊర్ధ్వభాగమునందు వాగ్రూపమైన ద్వాదశాహము ననుష్ఠించుట వలననే మనము నాభికి ఊర్ధ్వభాగమునఁగల ముఖముచే మాట్లాడుచున్నాము. ఇచట ఇతరములైన యహస్సులు విధించఁబడినవి.

8. అర్థము : ప్రజాపతిః=ప్రజాపతి, అవాంతరం వై=ద్వాదశాహమున కవయవమేయైన, దశరాత్రేణ=దశరాత్రముచేత, ప్రజాః=ప్రజలను, అసృజత=సృజించెను. (అతః=ఈ కారణమువలన, అత్ర=ఈ త్రయస్త్రింశద్రాత్రమునందు) దశరాత్రః=దశరాత్రము, భవతి యత్=అనుష్ఠించఁబడిన దగునెడల, తేన=ఆ దశరాత్రానుష్ఠానముచేత, యజమానాః=యజమానులు, ప్రజాః=ప్రజలను, సృజన్తే=సృజింతురు.

తాత్పర్యము : ద్వాదశాహమునకు అవయవమేయైన దశరాత్రము (ననుష్ఠించుట)చే ప్రజాపతి ప్రజలను సృజించెను. కనుక దశరాత్రము ఈ త్రయస్త్రింశద్రాత్రమునం దనుష్ఠించఁబడుచో ఆ యనుష్ఠానముచే యజమానులు ప్రజలను సృజింతురు. పూర్వ మంత్రమునందలి ద్వాదశాహ శబ్దముచే ప్రాయణీయోదయనీయములను విడిచి మిగిలిన దశరాత్రము వివక్ష చేయఁబడిన దనెడి అర్థ మిచట వివరించఁబడినది.

9. అర్థము : దశరాత్రః యత్=దశరాత్ర మనునది ఏది కలదో, ఏతం వై=దీనినే, శౌల్బాయనః= శుల్బుని కుమారుఁడైన, ఉదఙ్కః=ఉదంకుఁడు, సత్రస్య=సర్వ క్రతువునకు, ఋద్ధిమ్=ఫలమునుగా, ఉవాచ హ= చెప్పెనఁట! దశరాత్రః భవతి యత్=దశరాత్రము అనుష్ఠింపఁబడుచో, ఏతత్=ఈ దశరాత్రానుష్ఠానము, సత్రస్య= క్రతువుయొక్క, ఋద్ధ్యై=సమృద్ధి (ఫలము) కొఱకు, భవేత్=అగును. అథో=మఱియు, పూర్వేషు అహస్సు= పూర్వాహస్సులందు, యదేవ=ఏదియేని, విలోమ=వైకల్యము, క్రియతే=చేయఁబడుచున్నదో, తస్య=ఆ సర్వ వైకల్యమునకు, ఏషా=ఈ దశరాత్రానుష్ఠితి, శాన్తిః=ఉపశమ హేతువు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : ఈ సర్వక్రతువునకు అంగమైన దశరాత్రమునే శుల్బుని కుమారుఁడైన ఉదంకుఁడు సర్వక్రతువునకు ఫలముగా చెప్పెనఁట! కనుక దశరాత్ర మనుష్ఠింపఁబడుచో ఆ యనుష్ఠానముచే సర్వసమృద్ధి కలుగును. మఱియు నీ దశరాత్రమునకు పూర్వాహస్సులందు ఏదేని వైకల్యము కలిగినచో ఆ సర్వవైకల్యమునకు ఈ దశరాత్రానుష్ఠానము ఉపశమ హేతువగుచున్నది.

10. అర్థము : ఏతాః రాత్రయః=ఈ త్రయస్త్రింశద్రాత్ర క్రతువునందలి రాత్రులు, ద్వ్యనీకాః వై=సేనాద్వయ సమానములే. విశ్వజిత్=ఈ క్రతువునందలి విశ్వజిదహము, యజమానాః=యజమాన సదృశము. అతిరాత్రేణ సహ ప్రాయణీయాతిరాత్రముతో కూడ, పూర్వాః షోడశ=పూర్వపు పదునాఱు రాత్రులు, ఏకా సేనా=ఒకసేన. అతిరాత్రేణ సహ=ఉదయనీయాతిరాత్రముతో కూడ, ఉత్తరాః షోడశ=ఉత్తరపు పదునాఱు రాత్రులు, ఏకా సేనా=ఒకసేన. యే=ఎవరు, ఏవమ్=ఈ విధముగ, విద్వాంసః=తెలిసికొనినవారై, త్రయస్త్రింశదహమ్=త్రయస్త్రింశద్రాత్ర క్రతువును, ఆసతే=అనుష్ఠింతురో, ఏషామ్=వీరికి, ద్వ్యనీకా=బహుపుత్రరూపము, బహుపుత్రికా రూపము అను రెండువిధములైన, ప్రజా=సంతానము, జాయతే=కలుగును.

తాత్పర్యము : ఈ త్రయస్త్రింశద్రాత్ర క్రతువునందు రెండు సేనా రూపములైన రాత్రులు కలవు. మొత్తము ముప్పదిమూఁడు రాత్రములలో మధ్యమాహస్సు విశ్వజిదహస్సు యజమాన సదృశము. విశ్వజిదహస్సునకు పూర్వమున ప్రాయణీయాతి రాత్రముతో కూడిన పదునాఱు రాత్రులు ఒక సేన. విశ్వజిదహస్సునకు పరమున ఉదయనీయాతిరాత్రముతో కూడిన పదునాఱు రాత్రులు ఒక సేన. విశ్వజిత్తు యజమాన స్థానీయము కావున, ఆ విశ్వజిత్తు ఉభయ సేనల మధ్యమునఁ గల రాజువలె సప్తదశ సంఖ్యాపూరకమైన మధ్యమదినమునందు ప్రయోగించఁదగినది. ఈ విధముగ తెలిసికొని యనుష్ఠించిన యజమానులకు బహుపుత్ర రూపము, బహుపుత్రికా రూపమునైన రెండు విధముల సంతానము కలుగును. ఇచట సర్వ పృష్ఠ స్తోత్రములు కల విశ్వజిద్యాగమునకు స్థానవిశేషము విధించఁబడినది.

11. అర్థము : అభితః=త్రయస్త్రింశద్రాత్రముయొక్క ఆద్యంత దినములందు, అతిరాత్రౌ=ప్రాయణీయోదయనీయాతిరాత్రములు, భవతః=అనుష్ఠేయములు కావలెను. ఏతత్=ఈ అతిరాత్ర ద్వయానుష్ఠానము,పరిగృహీత్యై=సర్వ సమృద్ధి ప్రాప్తికొఱకు, లేదా పాపనివృత్తిరూప ఫలప్రాప్తి పూర్వక దేవత్వ ప్రాప్తి కొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : త్రయస్త్రింశద్రాత్ర క్రతువున కాదియందు ప్రాయణీయాతిరాత్రమును, అంత్యమునందు ఉదయనీయాతిరాత్రమును అనుష్ఠించవలెను. ఏతదనుష్ఠానమువలన పాపనివృత్తి పూర్వక దేవత్వప్రాప్తి, లేదా, గ్రామస్వామిత్వ రూప సమృద్ధి కలుగును. ఇచట ప్రాయణీయోదయనీయములు విధించఁబడినవి.

పంచమానువాకము సమాప్తము.

అథ సప్తమకాణ్డే చతుర్థప్రపాఠకే షష్ఠోఽనువాకః

మూలము: [1]ఆదిత్యా అకామయన్త సువర్గం లోకమియామేతి తే సువర్గం లోకం న ప్రాజానన్న సువర్గం లోకమాయన్త ఏతగ్ం షట్త్రిగ్ంశద్రాత్ర మపశ్యన్త మాఽహరన్తేనాయజన్త తతో వై తే సువర్గం లోకం ప్రాజాన న్త్సువర్గం లోక మాయన్య ఏవం విద్వాగ్ంసః షట్త్రిగ్ంశద్రాత్ర మాసతే సువర్గమేవ లోకం ప్రజానన్తి సువర్గం లోకం యన్తి [2]జ్యోతిరతిరాత్రః (౧) భవతి జ్యోతిరేవ పురస్తా ద్దధతే సువర్గస్య లోకస్యానుఖ్యాత్యై [3]షడహా భవన్తి షడ్వా ఋతవ ఋతుష్వేవ ప్రతి తిష్ఠన్తి [4]చత్వారో భవన్తి చతస్రో దిశో దిక్ష్వేవ ప్రతి తిష్ఠ[5]న్త్యసత్రం వా ఏతద్యదఛన్దోమం యచ్ఛన్దోమా భవన్తి తేన సత్రం దేవతా ఏవ పృష్ఠైరవ రున్ధతే పశూఞ్ఛన్దోమై రోజో వై వీర్యం పృష్ఠాని పశవ శ్ఛన్దోమా ఓజస్యేవ (౨) వీర్యే పశుషు ప్రతి తిష్ఠన్తి [6] షట్త్రిగ్ంశద్రాత్రో భవతి షట్త్రిగ్ంశదక్షరా బృహతీ బార్హతాః పశవో బృహత్యైవ పశూనవ రున్ధతే బృహతీ ఛన్దసాగ్ం స్వారాజ్య మాశ్నుతాశ్నువతే స్వారాజ్యం య ఏవం విద్వాగ్ంసః షట్త్రిగ్ంశద్రాత్ర మాసతే సువర్గమేవ లోకం య[7]న్త్యతిరాత్రా వభితో భవతః సువర్గస్య లోకస్య పరిగృహీత్యై (౩) ॥

[అతిరాత్ర ఓజస్యేవ షట్త్రిగ్ంశచ్చ ।]

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం సప్తమాష్టకే చతుర్థప్రపాఠకే షష్ఠోఽనువాకః ॥౬॥

వేదార్థదీపిక

అవతారిక : పంచమానువాకమునందు త్రయస్త్రింశద్రాత్ర క్రతువు అభిహితమైనది. ఈ షష్ఠానువాకమునందు షట్త్రింశద్రాత్ర క్రతువు చెప్పఁబడుచున్నది.

1\. అర్థము : ఆదిత్యాః=ఆదిత్య దేవతలు, సువర్గం లోకమ్=స్వర్గ లోకమును, ఇయామేతి=పొందుదుమని, అకామయన్త=కోరిరి. తే=ఆ యాదిత్యులు సువర్గం లోకమ్=స్వర్గ లోకమును, న ప్రాజానన్=బాగుగ తెలిసికొన లేకపోయిరి. సువర్గం లోకమ్=స్వర్గ లోకమును, న ఆయన్=పొందలేకపోయిరి. తే=వారు, ఏతం షట్త్రింశద్రాత్రమ్=ఈ షట్త్రింశద్రాత్ర క్రతువును, అపశ్యన్=స్వర్గమన సాధనముగా కనుఁగొనిరి. తమ్ ఆహరన్=ఆ క్రతు సంభారమును సంపాదించిరి. తేన అయజన్త=ఆ క్రతు సంభారముచే క్రతువు ననుష్ఠించిరి. తతః వై=ఆ క్రత్వనుష్ఠానమువలననే, తే=ఆ యాదిత్యులు, సువర్గం లోకమ్=స్వర్గ లోకమును, ప్రాజానన్=బాగుగ తెలిసికొనిరి. సువర్గం లోకమ్=స్వర్గ లోకమును, ఆయన్=పొందిరి. యే=ఏ యజమానులు, ఏవమ్=ఈ విధముగ, విద్వాంసః=తెలిసికొనినవారై, షట్త్రింశద్రాత్రమ్=షట్త్రింశద్రాత్ర క్రతువును, ఆసతే=అనుష్ఠింతురో, తే=వారు, సువర్గం లోకమ్=స్వర్గ లోకమును, ప్రజానన్తి=తెలిసికొందురు. సువర్గం లోకమ్=స్వర్గలోకమును, యన్తి=పొందుదురు.

తాత్పర్యము : పూర్వము ఒకప్పుడు ఆదిత్యులు స్వర్గమునకు పోవలెనని సంకల్పించిరి. కాని స్వర్గమార్గముననే తెలిసికొనలేకపోయిరి. స్వర్గమును పొందలేకపోయిరి. అప్పుడు వారు షట్త్రింశద్రాత్ర సత్రమును స్వర్గ ప్రాప్తి సాధనముగ తెలిసికొని ఆ సత్రము ననుష్ఠించుట కవసరమైన సంభారమును సంపాదించి దానిచే ఆ షట్త్రింశద్రాత్ర సత్రము ననుష్ఠించిరి. తదనుష్ఠానమువలననే స్వర్గమార్గమును తెలిసికొని యనంతరము స్వర్గమును పొందిరి. ఈ విధముగ తెలిసికొని యీ షట్త్రింశద్రాత్రము ననుష్ఠించిన యితరులుకూడ స్వర్గమార్గమును తెలిసికొని స్వర్గమును పొందుదురు. ఇచట షట్త్రింశద్రాత్ర సత్రము విధించబడినది.

2\. అర్థము : జ్యోతిః అతిరాత్రః=జ్యోతిష్టోమ మనెడి అతిరాత్రము (ప్రాయణీయము), భవతి=ప్రథమాహస్సునందు అనుష్ఠేయము కావలెను. యజమానాః=యజమానులు, పురస్తాత్=ప్రథమమున, జ్యోతిరేవ=ప్రకాశమునే, దధతే=ధరింతురు. ఏతత్=ఈ జ్యోతిష్టోమానుష్ఠానము, సువర్గస్య లోకస్య=స్వర్గలోకముయొక్క, అనుఖ్యాత్యై=ప్రకాశముకొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : షట్త్రింశద్రాత్రముయొక్క ప్రథమాహస్సునందు జ్యోతిష్టోమమనెడి ప్రాయణీయాతిరాత్రము ననుష్ఠించవలెను. దీని నాచరించిన యజమానులు ప్రథమమున ప్రకాశమునే ధరింతురు. దీని ననుష్ఠించుటవలన స్వర్గలోకము ప్రకాశితమగును. ఇచట ప్రథమాహస్సునందు ప్రాయణీయము విధించఁబడినది.

3\. అర్థము : షడహాః=షడహములు, భవన్తి=ద్వితీయా ద్యహస్సులందు ఆచరణీయములు కావలెను. ఋతవః=ఋతువులు, షట్ వై=షట్ సంఖ్యాకములే. ఋతుష్వేవ=ఋతువులందే, ప్రతిష్ఠన్తి=ప్రతిష్ఠితులగుదురు.

తాత్పర్యము : జ్యోతిష్టోమము, గోష్టోమము, ఆయుష్టోమము, గోష్టోమము, జ్యోతిష్టోమము అను ఈ అభిప్లవము ఒక షడహము. అనఁగా జ్యోతిష్టోమాది త్రయమును వ్యుత్క్రమముగ ఆవృత్తము చేసినచో (ఆయుష్టోమము, గోష్టోమము, జ్యోతిష్టోమము అని ఈ క్రమమున ఆ వృత్తము చేసినచో) ఒక షడహ మగును. ఇట్టి షడహములను ద్వితీయాద్యహస్సులందు అపేక్షితములైన కొన్నింటిని అనుష్ఠించవలెను. ఋతువులు ఆఱు. షట్సంఖ్యా సామ్యముచే ఈ షడహముల ననుష్ఠించిన యజమానులు ఋతువులందు ప్రతిష్ఠితులగుదురు. ఇచట ప్రథమ దినానంతరమున కొన్ని అహస్సులు విధించఁబడినవి.

4\. అర్థము : చత్వారః=నాలుగు షడహములు, భవన్తి=అనుష్ఠేయములు కావలెను. దిశః= దిక్కులు, చతస్రః=నాలుగు. దిక్ష్వేవ=దిక్కులందే, ప్రతితిష్ఠన్తి=ప్రతిష్ఠితులగుదురు.

తాత్పర్యము : పూర్వోక్తములైన షడహములను నాల్గింటిని ప్రథమ దినానంతర దినములం దనుష్ఠించవలెను. దిక్కులు నాలుగు. ఈ నాలుగు షడహముల ననుష్ఠించిన యజమానులు చతుస్సంఖ్యా సామ్యముచే నాలుగు దిక్కులందే ప్రతిష్ఠితులగుదురు. ఇచట షడహములందు సంఖ్య విధించఁబడినది.

5\. అర్థము : అఛన్దోమం యత్=షట్త్రింశద్రాత్ర సత్రము ఛందోమరహితమైనచో, ఏతత్=ఇది, అసత్రం వై=సత్రమే కానేరదు. ఛన్దోమాః=ఛందోమములు, భవన్తి యత్=అనుష్ఠితములైనచో, తేన=ఆ ఛందోమానుష్ఠానముచే, సత్రమ్=సత్రమును,

దేవతాః=దేవతలను, పృష్ఠైః=పృష్ఠ స్తోత్రములచేతను, పశూన్=పశువులను, ఛన్దోమైః=ఛందోమములచేతను, అవరున్ధతే ఏవ=తప్పక పొందుదురు. ఓజః=శరీర బలము, వీర్యమ్=ఇంద్రియ సామర్థ్యము, పృష్ఠాని వై=పృష్ఠ స్తోత్రరూపములే. పశవః=పశువులు, ఛన్దోమాః=ఛందోమ రూపములు. అనేన=ఏతదుభయానుష్ఠానముచేత, యజమానాః=యజమానులు, ఓజసి=శరీర బలమునందు, వీర్యే=ఇంద్రియ సామర్థ్యమునందు, పశుషు=పశువులందును, ప్రతితిష్ఠన్త్యేవ=తప్పక ప్రతిష్ఠితు లగుదురు.

తాత్పర్యము : ఛందోమ రహితముగ షట్త్రింశద్రాత్ర సత్రము ననుష్ఠించినచో అది సత్రమే కాదు. ఈ సత్రమునందు ఛందోమములు న్నచో దానిచే పృష్ఠ స్తోత్రములచే సత్రమును, దేవతలను, ఛందోమములచే పశువులను యజమానులు పొందుదురు. ఓజస్సు, వీర్యము పృష్ఠ స్తోత్రముల రూపములు. పశువులు ఛందోమ రూపములు. కనుక పృష్ఠ్య షడహమును నాలుగు ఛందోమములను వరుసగా పదిదినములందు అనుష్ఠించుటవలన యజమానులు ఓజో, వీర్య, పశువులందు ప్రతిష్ఠితు లగుదురు. ఇచట పృష్ఠ్య షడహము నాలుగు ఛందోమములు విహితములైనవి.

6. అర్థము : షట్త్రింశద్రాత్రః భవతి=ఈ సత్రము ముప్పదియాఱురాత్రులు కల దగుచున్నది. బృహతీ=బృహతీ ఛ్ఛందస్సు, షట్త్రింశదక్షరా=ముప్పదియాఱుఅక్షరములు కలది. పశవః=పశువులు, బార్హతాః=బృహతీ ఛ్ఛందః ప్రాప్యములు. బృహత్యా=బృహతీఛ్ఛందస్సుచే, పశూన్=పశువులను, అవరున్ధతే ఏవ=నిశ్చయముగ పొందుదురు. బృహతీ=బృహతి, ఛన్దసామ్=ఛంధస్సులలో, స్వారాజ్యమ్=స్వారాజ్యమును, అశ్నుత=పొందెను. యే=ఏ యజమానులు, ఏవమ్=ఈ విధ ముగ, విద్వాంసః=తెలిసికొనినవారై, షట్త్రింశద్రాత్రమ్=షట్త్రింశద్రాత్ర సత్రమును, ఆసతే=అనుష్ఠింతురో, తే=వారు, స్వారాజ్యమ్ ఆసతే=ఇచట స్వారాజ్యమును పొందుదురు. సువర్గం లోకం యన్త్యేవ=పరమందు తప్పక స్వర్గలోకమును పొందుదురు.

తాత్పర్యము : ఈ క్రతువునందు ముప్పదియాఱు రాత్రులు కలవు. బహతీ ఛ్ఛందస్సు ముప్పది యాఱు అక్షరములు కలది. "ఛన్దాఁసి పశుష్వాజిమయు స్తాన్బృహత్యుదజయ త్తస్మాద్బార్హతాః పశవ ఉచ్యన్తే" అని చయన బ్రాహ్మణమునందు చెప్పఁబడుటవలన పశువులు బార్హతములు.అనఁగా బృహతీ ఛ్ఛందస్సు పశువులను జయించినది కనుక అవి బృహతికి సంబంధించిన వగుచున్నవి. కనుక బృహతీఛ్ఛందస్సుచే పశువులను తప్పక పొందుదురు. షట్త్రింశ త్సంఖ్యా సామ్యముచే షట్త్రింశద్రాత్రము బృహతీరూపము కనుక తదనుష్ఠానముచే పశువులను పొందుదురని భావము. బృహతి ఛందస్సులలో స్వారాజ్యమును పొందినది. ఈ విధముగ తెలిసికొని యనుష్ఠించిన యజమాను లిచట స్వారాజ్యమును పొంది, పరమున స్వర్గమును పొందుదురు. ఇచట క్రతుగతమైన అహస్సంఖ్య ప్రశంసించఁబడినది.

7. అర్థము : అభితః=(ఆద్యంత దినములందు) అంతటను, అతిరాత్రౌ=ప్రాయణీయోదయాతిరాత్రములు, భవతః=అనుష్ఠేయములు కావలెను. ఏతత్=ఈ అతిరాత్రానుష్ఠానము, సువర్గస్య లోకస్య=స్వర్గలోకముయొక్క, పరిగృహీత్యై=స్వీకారము (ప్రాప్తి) కొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : "జ్యోతి రతిరాత్రో భవతి" అను రెండవ వాక్యమున జ్యోతి రతి రాత్రరూప ప్రాయణీయము విధించఁబడినది. ఆ ప్రాయణీయముతో కూడ నిర్దేశించుటకై ఇచట 'అతిరాత్రౌ' అని ద్వివచనము ప్రయుక్తమైనది. షట్త్రింశదతిరాత్ర సత్రము యొక్క అంతిమ దినమునందు ఉదయనీయాతిరాత్రము ననుష్ఠించవలెను. ఏతదతిరాత్రానుష్ఠానమువలన స్వర్గప్రాప్తి కలుగును. విధివాక్యమునందు ఈ సత్రమునకు స్వర్గహేతుత్వము స్పష్టముగ చెప్పఁబడినది.

షష్ఠానువాకము సమాప్తము.

అథ సప్తమకాణ్డే చతుర్థప్రపాఠకే సప్తమోఽనువాకః

మూలము: [1]వసిష్ఠో హతపుత్రోఽకామయత విన్దేయ ప్రజామభి సౌదాసా న్భవేయమితి స ఏత మేకస్మాన్నపఞ్చాశ
మపశ్య త్తమాఽహర త్తేనాయజత తతో వై సోఽవిన్దత ప్రజామభి సౌదాసా నభవద్య ఏవం విద్వాగ్ంస
ఏకస్మాన్నపఞ్చాశ మాసతే విన్దన్తే ప్రజామభి భ్రాతృవ్యా న్భవన్తి [2]త్రయస్త్రివృతోఽగ్నిష్టోమా భవన్తి వజ్రస్యైవ
ముఖగ్ం సగ్ంశ్యన్తి [3]దశ పఞ్చదశా భవన్తి పఞ్చదశో వజ్రః (౧) వజ్రమేవ భ్రాతృవ్యేభ్యః ప్ర హరన్తి
[4]షోడశిమ ద్దశమ మహర్భవతి వజ్ర ఏవ వీర్యం దధతి [5]ద్వాదశ సప్తదశా భవన్త్యన్నాద్యస్యావరుద్ధ్యా అథో
ప్రైవ తైర్జాయన్తే [6]పృష్ఠ్యః షడహో భవతి షడ్వా ఋతవః షట్పృష్ఠాని పృష్ఠైరేవర్తూ నన్వారోహన్త్యృతుభిః
సంవత్సరం తే సంవత్సర ఏవ ప్రతి తిష్ఠన్తి [7]ద్వాదశైకవిగ్ంశా భవన్తి ప్రతిష్ఠిత్యా అథో రుచమేవాఽఽత్మన్
(౨) దధతే [8]బహవః షోడశినో భవన్తి విజిత్యై [9]షడాశ్వినాని భవన్తి షడ్వా ఋతవ ఋతుష్వేవ
ప్రతి తిష్ఠ[10]న్త్యూనాతిరిక్తా వా ఏతా రాత్రయ ఊనా స్తద్యదేకస్యై న పఞ్చాశదతిరిక్తా స్తద్యదూర్ధ్వాయసీ
రష్టాచత్వారిగ్ంశత ఊనాచ్చ ఖలు వా అతిరిక్తాచ్చ ప్రజాపతిః ప్రాజాయత [11]యే ప్రజాకామాః పశుకామాః
స్యుస్త ఏతా ఆసీరన్ప్రైవ జాయన్తే ప్రజయా పశుభి [12]ర్వైరాజో వా ఏష యజ్ఞో యదేకస్మాన్న పఞ్చాశో
య ఏవం విద్వాగ్ంస ఏకస్మాన్నపఞ్చాశ మాసతే విరాజమేవ గచ్ఛన్త్యన్నాదా భవ[13]న్త్యతిరాత్రా వభితో
భవతోఽన్నాద్యస్య పరిగృహీత్యై (౩) ॥ [వజ్ర ఆత్మన్ప్రజయా ద్వావిగ్ంశతిశ్చ ।]

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం సప్తమాష్టకే చతుర్థప్రపాఠకే సప్తమోఽనువాకః ॥౭॥

వేదార్థదీపిక

అవతారిక : షష్ఠానువాకమునందు షట్త్రింశద్రాత్ర మభిహితమైనది. ఈ సప్తమానువాకమునందు ఏకోనపంచాశద్రాత్రము విధించఁబడుచున్నది.

1. అర్థము : హతపుత్రః=పుత్రులను కోల్పోయిన, వసిష్ఠః=వసిష్ఠుఁడు, "ప్రజామ్= ప్రజను, విన్దేయ=పొందెదను. సౌదాసాన్=సుదాస కుమారులను, అభిభవేయమ్=తిరస్కరించెదను." ఇతి=అని, అకామయత=కోరెను (తలఁచెను). సః=ఆ వసిష్ఠుఁడు, ఏతమ్=ఈ, ఏకస్మాన్నపఞ్చాశమ్= ఏకోనపంచాశద్రాత్రమును, అపశ్యత్=తన కామన ఫలించుటకు సాధనముగ కనుఁగొనెను. తమ్=ఆ క్రతు సంభారమును, ఆహరత్=సంపాదించెను. తేన=ఆ సంభారముచే, అయజత=ఏకోనపం చాశద్రాత్రము ననుష్ఠించెను. తతః వై=తదనుష్ఠానమువలననే, సః=ఆ వసిష్ఠుఁడు, ప్రజామ్=ప్రజను (సంతానమును), అవిన్దత=పొందెను. సౌదాసాన్=సుదాస కుమారులను, అభ్యభవత్=తిరస్కరించెను.

యే=ఏ యజమానులు, ఏవమ్=ఈ విధముగ, విద్వాంసః=తెలిసికొనినవారై, ఏకస్మాన్నపఞ్చాశమ్=ఏకోనపంచాశద్రాత్రమును, ఆసతే=అనుష్ఠింతురో, తే=వారు, ప్రజామ్=సంతానరూప ప్రజను, విన్దన్తే=పొందుదురు. భ్రాతృవ్యాన్=శత్రువులను, అభిభవన్తి=తిరస్కరింతురు.

తాత్పర్యము : పూర్వము విశ్వామిత్రుని శాపమువలన వసిష్ఠుని పుత్రులు చనిపోయిరి. అప్పుడా వసిష్ఠుఁడు తాను ప్రజను పొందెదనని, సుదాసుని పుత్రులను అభిభవింతునని తలఁచి తత్సాధనముగ ఏకోనపంచాశద్రాత్ర క్రతువును కనుఁగొనెను. పిమ్మట ఆ క్రతువు ననుష్ఠించుట కవసరమైన సంభారమును సంపాదించి దానిచే ఏకోనపంచాశద్రాత్రము ననుష్ఠించెను. తదనుష్ఠానమువలననే వసిష్ఠుఁడు సంతానమును పొంది సుదాసుని పుత్రులను తిరస్కరించెను. ఈ విధముగ తెలిసికొని యీ యేకోనపంచాశద్రాత్ర క్రతువు ననుష్ఠించిన యజమానులు వసిష్ఠునివలె సంతానమును పొందుటయే గాక, శత్రువుల నభిభవింతురు కూడ. ఇచట ఏకోనపంచాశద్రాత్రము విధించఁబడినది.

2. అర్థము : త్రివృతః=త్రివృత్ స్తోమములతో కూడిన, అగ్నిష్టోమాః=అగ్నిష్టోమ రూపములైన, త్రయః=మూఁడు అహర్విశేషములు, భవన్తి=అనుష్ఠేయములు కావలెను. తేన=తదనుష్ఠానముచేత, వజ్రస్య=త్రివృద్రూప వజ్రముయొక్క, ముఖమేవ=ముఖమునే, సంశ్యన్తి=బాగుగ పదను పెట్టినవా రగుదురు.

తాత్పర్యము : ఏకోనపంచాశద్రాత్రమునందు ప్రథమమున ద్వితీయాహస్సునుండి త్రివృత్‌స్తోమ యుక్తములైన అగ్నిష్టోమములను మూఁడు అహస్సులందు అనుష్ఠించవలెను. ఈ విధముగ ననుష్ఠించిన యజమానులు త్రివృద్రూప వజ్రముయొక్క అంచునే పదను పెట్టినవా రగుదురు. ఇచట మూఁడు అహస్సులు విధించఁబడినవి. "త్రివృతమేవ వజ్రగ్ం సంభృత్య భ్రాతృవ్యాయ ప్రహరతి" "త్రివృతమునే వజ్రముగాఁ జేసి శత్రువుమీఁద ప్రయోగించవలెను" అను శ్రుత్యంతరమువలన ఈ యర్థము స్పష్టమగుచున్నది.

3. అర్థము : పఞ్చదశాః=పంచదశ స్తోమ యుక్తములైన, దశ=పది అహస్సులు, భవన్తి=అనుష్ఠేయములు కావలెను. పఞ్చదశః=పంచదశ స్తోమము, వజ్రః=వజ్ర స్వరూపము. వజ్రమేవ=పంచదశ స్తోమరూప వజ్రమునే, భ్రాతృవ్యేభ్యః=శత్రువులకొఱకు, ప్రహరన్తి=ప్రయోగించినవా రగుదురు.

తాత్పర్యము : అగ్నిష్టోమాహస్త్రయమున కనంతరము పది దినములందు పంచదశ స్తోమముల ననుష్ఠించవలెను. పంచదశ స్తోమము వజ్రరూపము. "తం పఞ్చదశ స్తోమో మధ్యత ఉదతృణత్" అను శ్రుతి పంచదశ స్తోమమును హింసా హేతువుగా వర్ణించుటచే పది దినములందు పంచదశ స్తోమముల ననుష్ఠించిన యజమానులు పంచదశరూప వజ్రమునే శత్రువులమీఁద ప్రయోగించినవారగుదురు ఇచట మఱికొన్ని అహస్సులు విధించఁబడినవి.

4. అర్థము : దశమమ్ అహః=దశరాత్రముయొక్క దశమాహస్సు, షోడశిమత్=షోడశి స్తోత్రయుక్తము, భవతి=కావలెను. వజ్రే=పూర్వోక్త వజ్రమునందు, వీర్యమేవ=వీర్యమునే (సామర్థ్యమునే), దధతి=స్థాపించిన వా రగుదురు.

తాత్పర్యము : పూర్వోక్త దశరాత్రమునకు పిమ్మట ఒక అహస్సును షోడశి స్తోత్ర యుక్తముగ చేయవలెను. ఈ యేకాహమునందు షోడశిస్తోత్రము ననుష్ఠించినవారు పూర్వోక్త పంచదశరూప వజ్రమునందు సామర్థ్యమును స్థాపించినవా రగుదురు. ఇచట మఱియొక అహస్సు విధించఁబడినది.

5. అర్థము : సప్తదశాః=సప్తదశ స్తోమయుక్తములైన, ద్వాదశ=పండ్రెండు అహస్సులు, భవన్తి=అనుష్ఠేయములు కావలెను. ఏతత్=ఏ తదనుష్ఠాన ము, అన్నాద్యస్య=శ్రేష్ఠమైన అన్నముయొక్క, అవరుద్ధ్యై= ప్రాప్తికొఱకు, భవతి=అగును. అథో=మఱియు, తైః=ఆ సప్తదశ స్తోమములచేత, ప్ర జాయన్తే ఏవ=తప్పక ప్రకృష్టముగ ప్రజలు (సంతానము) కలుగుదురు.

తాత్పర్యము : పూర్వోక్తమైన ఏకాహమునకు పరమున పండ్రెండు అహస్సులందు సప్తదశస్తోమముల ననుష్ఠించవలెను. ఏ తదనుష్ఠానమువలన శ్రేష్ఠమైన అన్నము ప్రాప్తించును. మఱియు ప్రకృష్టముగ సంతానము కలుగును. ఇచట పండ్రెండు సప్తదశ స్తోమయుక్తములైన అహస్సులు విధించఁబడినవి.

6. అర్థము : పృష్ఠ్యః షడహః=పృష్ఠస్తోత్రయుక్తమైన షడహము, భవతి=అనుష్ఠేయము కావలెను. ఋతవః, షట్, వై. పృష్ఠాని=పృష్ఠ స్తోత్రములు, షట్=ఆఱు. పృష్ఠైరేవ=పృష్ఠ స్తోత్రములచేతనే, ఋతూన్=ఋతువులను, అన్వారోహన్తి=అధిష్ఠింతురు. ఋతుభిః=ఋతువులచే, సంవత్సరమ్=సంవత్సరమును, అన్వారోహన్తి. తే=ఆ పృష్ఠ స్తోత్రానుష్ఠాతలు, సంవత్సరే ఏవ=సంవత్సరమునందే, ప్రతి తిష్ఠన్తి=ప్రతిష్ఠితు లగుదురు.

తాత్పర్యము : పూర్వోక్త ద్వాదశదినములకు పిమ్మట ఆఱుదినములందు పృష్ఠస్తోత్రముల ననుష్ఠించవలెను. ఋతువులు షట్సం ఖ్యాకములే. పృష్ఠ స్తోత్రములు ఆఱు. ఈ పృష్ఠ్య షడహము ననుష్ఠించిన యజమానులు షట్సంఖ్యా సామ్యముచే ఆరుఋతువుల నధిరోహింతురు. ఋతువులచే సంవత్సరము నధిరోహింతురు. వారు సంవత్సరమునందే ప్రతిష్ఠితులగుదురు. ఇచట పృష్ఠ్యషడహము విధించఁబడినది.

7. అర్థము : ఏకవింశాః=ఏకవింశ స్తోమ యుక్తములైన, ద్వాదశ=పండ్రెండుఅహస్సులు, భవన్తి=అనుష్ఠేయములు కావలెను. ఏతత్=ఏ తదనుష్ఠానము, ప్రతిష్ఠిత్యై=ప్రతిష్ఠకొఱకు, భవతి=అగును. అథో= మఱియు, రుచమ్=కాంతిని, ఆత్మన్=తమయందు, దధతే ఏవ=తప్పక ధరింతురు.

తాత్పర్యము : పృష్ఠ్య షడహమున కనంతరము ఏకవింశ స్తోమ యుక్తములైన పండ్రెండు అహస్సుల ననుష్ఠించవలెను. ఈ ద్వాదశ రాత్రానుష్ఠానము చేసిన యజమానులు ప్రతిష్ఠితులు, కాంతిమంతులు నగుదురు. ఇచట ఏకవింశ స్తోమయుక్తములైన ద్వాదశాహస్సులు విధించఁబడినవి.

8. అర్థము : బహవః=అనేకములైన (అపేక్షితములైన), షోడశినః=షోడశి స్తోత్రయుక్తములైన అహర్విశేషములు, భవన్తి=అనుష్ఠేయ ములు కావలెను. ఏతత్=ఈ షోడశి స్తోత్రానుష్ఠానము, విజిత్యై=విజయముకొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : ఇచట అపేక్షితమైన అహస్సంఖ్య మూఁడు. కనుక ద్వాదశరాత్రమునకు పిమ్మట మూఁడు అహస్సులందు షోడశి స్తోత్రముల ననుష్ఠించవలెను. ఈ యనుష్ఠానమువలన విజయము లభించును. ఇచట షోడశిస్తోత్రయుక్తమైన అహస్త్రయము విధించఁబడినది.

9. అర్థము : షట్ ఆశ్వినాని=ఆఱు ఆశ్విన శస్త్రములు, భవన్తి=అనుష్ఠేయములు కావలెను. ఋతవః, షట్ వై. ఋతుష్వేవ, ప్రతి తిష్ఠన్తి. (అర్థము పూర్వోక్తమే.)

తాత్పర్యము : ఈ యేకోనపంచాశద్రాత్ర క్రతువునందలి ఆఱు అహస్సులందు ఆశ్విన శస్త్రముల ననుష్ఠించవలెను. ఈ యనుష్ఠానము చేసిన యజమానులు ఆఱు ఋతువులందు ప్రతిష్ఠితులగుదురు. ఇచట ఆశ్విన శస్త్రానుష్ఠానము విహితమైనది.

10. అర్థము : ఏతాః రాత్రయః=ఈ ఏకోనపంచాశద్రాత్ర క్రతువునందలి రాత్రులు, ఊనాతిరిక్తాః=ఊనములు, అతిరిక్తములును, భవన్తి=అగుచున్నవి. యత్=ఏ కారణమువలన, ఏకోనపఞ్చాశత్=ఏకోన పంచాశత్ సంఖ్య (నలువది తొమ్మిది సంఖ్య), ఏకస్మై న=ఒక రాత్రిచే విడువఁబడిన, పఞ్చాశత్=పంచాశత్ సంఖ్యయో, తత్=ఆ కారణమువలన, ఏతాః రాత్రయః=ఈ క్రతువునందలి రాత్రులు ఊనాః=ఊనములు. యత్=ఏ కారణమువలన, అష్టాచత్వారింశతః=అష్టాచత్వారింశత్సంఖ్య

కంటె (నలువది యెనిమిది సంఖ్యకంటె) భూయసీః=అధికములో, తత్=ఆ కారణమువలన, అతిరిక్తాః=అతిరిక్తములు. ప్రజాపతిః=ప్రజాపతి, ఊనాత్=అల్పమైన వీర్యమునుండి, ప్రజాశ్చ=ప్రౌఢ శరీరరూప ప్రజలను, అతిరిక్తాత్=అధికమైన ఆకాశాదినుండి, ఉత్తరోత్తర న్యూనాన్=ఉత్తరోత్తరము అల్పములైన వాయ్వాదులను, ప్రాజాయత ఖలు వై=నిశ్చయముగ ప్రకృష్టముగ పుట్టించెనట!

తాత్పర్యము : ఈ క్రతువునందలి రాత్రులు అల్పములుగాను, అతిరిక్తములుగాను ఉన్నవి. నలువదితొమ్మిది రాత్రుల సంఖ్య ఒక రాత్రిచే విడువఁబడిన పంచాశత్సంఖ్య కనుక ఈ రాత్రులు ఊనము(అల్పము)లైనవి. నలువదియెనిమిది రాత్రుల కంటె నలువదితొమ్మిది రాత్రులు అధికములు కావున అతిరిక్తములు నైనవి. పూర్వము ప్రజాపతి అల్పవీర్యమునుండి ప్రౌఢ శరీర రూప ప్రజలను, అధికమైన ఆకాశాదికమునుండి ఉత్తరోత్తరము అల్పములైన వాయ్వాదులను ప్రకర్షముగా నిశ్చయముగ పుట్టించెనట. ఇచట దృష్టాంతాలంకారము కలదు. ఇచట ఏకోనపంచాశద్రూపము ప్రశంసింపఁబడినది. "ఆకాశాద్వాయుః వాయోరగ్నిః అగ్నేరాపః అద్భ్యః పృథివీ" అని శ్రుతి చెప్పుచున్నది.

11. అర్థము : యే=ఏ యజమానులు, ప్రజాకామాః=సంతానమును కోరువారును, పశుకామాః=పశువులను కోరువారును, స్యుః=అగుదురో, తే=వారు, ఏతాః=ఈ యేకోనపంచాశద్రాత్రులను, ఆసీరన్=అనుష్ఠించవలెను. తే=అ యనుష్ఠానము చేసినవారు, ప్రజయా=సంతానముతోను, పశుభిః=పశువులతోను, ప్రజాయన్తే ఏవ=తప్పక పుట్టుదురు.

తాత్పర్యము : సంతానమును, పశువులను కోరునట్టి యజమానులు ఈ యేకోనపంచాశద్రాత్రుల ననుష్ఠించవలెను. అప్పుడు వారు ప్రజలతోను, పశువులతోను ప్రకర్షముగ పుట్టుదురు. విధివాక్యమునం దభిహితమైన ఫలమిచట ఉపసంహరించఁబడినది.

12. అర్థము : ఏకాన్నపఞ్చాశః యత్=ఏకోనపంచాశద్రాత్ర క్రతువు ఏది కలదో, ఏషః యజ్ఞః=ఈ యజ్ఞము, వైరాజః వై=విరాట్ఛందస్సంబధియే. యే=ఏ యజమానులు, ఏవమ్=ఈ విధముగ తెలిసికొనినవారై, ఏకస్మాన్నపఞ్చాశమ్=ఏకోనపంచాశద్రాత్రమును, ఆసతే=అనుష్ఠింతురో, తే=వారు, విరాజమేవ=విరాట్ఛందస్సునే, గచ్ఛన్తి=పొందుదురు. అన్నదాః=అన్నము తినువారు (అన్న సమృద్ధి కలవారు), భవన్తి=అగుదురు.

తాత్పర్యము : విరాట్ ఛందస్సునందు పది అక్షరములు కలవు. ఏకోనపంచాశద్రాత్రమునందలి నలువది తొమ్మిది సంఖ్యలోని నాలుగు దశకములందు దశసంఖ్య కలదు. ఒకటి తక్కువగా నున్నటువంటి ఐదవదశకమునందుకూడ దశసంఖ్య ఉన్నదనియే భావించవలెను. "న వా ఏకేనాక్షరేణ ఛన్దాగ్ంసి వియన్తి న ద్వాభ్యామ్" ఛందస్సులు ఒకటి రెండక్షరములచే న్యూనత్వమును పొంద వనెడి శ్రుతి ననుసరించి ఇచట ఐదవ దశకమునకు ఒక యక్షరము తక్కువైనను వైరాజత్వమును చెప్పవచ్చును. ఈ క్రతువునకు ముఖ్యమైన వైరాజత్వము సిద్ధించుచున్నది. అన్నము విరాట్స్వరూపముగా శ్రుతియందు అనేక సన్నివేశములందు ప్రతిపాదించఁబడినది. కావున ఈ యజ్ఞము ముఖ్యమైన వైరాజము (విరాట్సంబంధి), అగుటచే దీని ననుష్ఠించిన యజమానులు అన్న సమృద్ధి కలవారగుదురు. ఇచట క్రతుగతమైన అహస్సంఖ్య ప్రశంసించఁబడినది.

13. అర్థము : అభితః=ఏకోనపంచాశద్రాత్ర క్రతువుయొక్క ఆద్యంత దినములందు, అన్నాద్యస్య=శ్రేష్ఠమైన యన్నముయొక్క, పరిగృహీత్యై=స్వీకారమునకై, అతిరాత్రౌ=ప్రాయణీయోదయనీయాతిరాత్ర యాగములు, భవతః=అనుష్ఠేయములు కావలెను.

తాత్పర్యము : ఏ కోనపంచాశద్రాత్రముయొక్క ప్రథమాహస్సునందు ప్రాయణీయాతి రాత్ర యాగమును, అంతిమాహస్సునందు ఉదయనీయాతిరాత్ర యాగము ననుష్ఠించవలెను. ఏతదనుష్ఠానము అన్నాద్య పరిగ్రహము (ప్రాప్తి)కొఱకు కగును. ఈ క్రతువు వైరాజ మగుననియు, వైరాజత్వమువలన అన్నప్రాప్తి కలుగుననియు పూర్వమంత్రమున చెప్పఁబడుటచే ఇచట అన్నాద్య ప్రాప్తికి హేతువులుగా ప్రాయణీయోదయనీయములు చెప్పఁబడినవి. ఇచట ప్రాయణీయోదయనీయములు విధించఁబడినవి.

సప్తమానువాకము సమాప్తము.

అథ సప్తమకాణ్డే చతుర్థప్రపాఠకే ఽష్టమోఽనువాకః

మూలము: [1]సంవత్సరాయ దీక్షిష్యమాణా ఏకాష్టకాయాం దీక్షేరన్నేషా వై సంవత్సరస్య పత్నీ యదేకాష్టకైతస్యాం వా ఏష ఏతాగ్ం రాత్రిం వసతి సాక్షాదేవ సంవత్సర మారభ్య దీక్షన్త [2]ఆర్తం వా ఏతే సంవత్సరస్యాభి దీక్షన్తే య ఏకాష్టకాయాం దీక్షన్తేఽన్తనామానావృతూ భవతో వ్యస్తం వా ఏతే సంవత్సరస్యాభి దీక్షన్తే య ఏకాష్టకాయాం దీక్షన్తేఽన్తనామానావృతూ భవతః ఫల్గునీపూర్ణమాసే దీక్షేరన్ముఖం వా ఏతత్ (౧) సంవత్సరస్య యత్ఫల్గునీపూర్ణమాసో ముఖత ఏవ సంవత్సర మారభ్య దీక్షన్తే [3]తస్యైకైవ నిర్యా యత్సాంమేఘ్యే విషూవాన్త్సం పద్యతే చిత్రాపూర్ణమాసే దీక్షేరన్ముఖం వా ఏతత్సంవత్సరస్య యచ్చిత్రా పూర్ణమాసో ముఖత ఏవ సంవత్సర మారభ్య దీక్షన్తే తస్య న కా చన నిర్యా భవతి [4]చతురహే పురస్తా త్పౌర్ణమాస్యై దీక్షేర న్తేషా మేకాష్టకాయాం క్రయః సం పద్యతే తేనైకాష్టకాం న ఛమ్బట్కుర్వన్తి [5]తేషామ్ (౨) పూర్వపక్షే సుత్యా సం పద్యతే పూర్వపక్షం మాసా అభి సం పద్యన్తే తే పూర్వపక్ష ఉత్తిష్ఠన్తి తానుత్తిష్ఠత ఓషధయో వనస్పతయోఽనూత్తిష్ఠన్తి తాన్కల్యాణీ కీర్తి రనూత్తిష్ఠత్యరాత్సు రిమే యజమానా ఇతి తదను సర్వే రాధ్నువన్తి (౩) ॥

[ఏతచ్ఛమ్బట్కుర్వన్తి తేషాం చతుస్త్రిగ్ంశచ్చ ।]

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం సప్తమాష్టకే చతుర్థప్రపాఠకేఽష్టమోఽనువాకః ॥౮॥

వేదార్థదీపిక

అవతారిక : సప్తమానువాకమునందు ఏకోనపంచాశద్రాత్ర క్రతు వభిహితమైనది. ఈ యష్టమ నవమ దశమైకాదశానువాకము లందు నాల్గింటియందు సంవత్సర సత్రము చెప్పఁబడుచున్నది. ప్రథమమున ఈ యష్టమానువాకమునందు సంవత్సర సత్రమునకు దీక్షాకాలము విధించఁబడుచున్నది.

1. అర్థము : సంవత్సరాయ=సంవత్సరసత్రముకొఱకు, దీక్షిష్యమాణాః=దీక్షను వహించఁబోవు యజమానులు, ఏకాష్టకాయామ్=మాఘ కృష్ణాష్టమియందు, దీక్షేరన్=దీక్షను వహించవలెను. ఏకాష్టకా యత్=ఏకాష్టకాభిమాని దేవత యేది కలదో, ఏషా వై=ఈ దేవతయే, సంవత్సరస్య=సంవత్సరాభిమాని దేవునియొక్క, పత్నీ=భార్య. ఏషః=ఈ సంవత్సరాభిమాని దేవుఁడు, ఏతస్యాం వై=ఈ ఏకాష్టకాభిమాని దేవతయందే, ఏతాం రాత్రిమ్=ఈ మాఘ కృష్ణాష్టమీ రాత్రి నంతయు వసతి=ఉంటున్నాడు. [అతః=ఈ కారణమువలన, తే=ఆ మాఘ కృష్ణాష్టమియందు దీక్ష వహించిన యజమానులు,] సాక్షాత్ సంవత్సరమేవ=ముఖ్య సంవత్సరమునే, ఆరభ్య=ఆరంభించి, దీక్షన్తే=దీక్ష వహించినవా రగుదురు.

తాత్పర్యము : సంవత్సర సత్రమ ననుష్ఠించుటకై ప్రథమమున దీక్ష వహించవలెను. సంవత్సరసత్రదీక్ష వహించఁబోవు యజమానులు మాఘ కృష్ణాష్టమియందు దీక్షను వహించవలెను. ఏకాష్టక అనఁగా మాఘ కృష్ణాష్టమి. ఆ యేకాష్టకాభిమానిని యగు దేవత సంవత్సరాభిమానియగు దేవునకు భార్యయే. ఈ సంవత్సరాభిమానియగు దేవుఁడు ఏకాష్టకయందే రాత్రియంతయు ఉంటున్నాఁడు. కనుక ఈ యేకాష్టకయందు దీక్ష వహించిన యజమానులు ముఖ్యమైన సంవత్సరమునే యారంభించి దీక్ష వహించినవా రగుదురు. "ఏకాష్టకా తపసా తప్యమానా జజాన గర్భం మహిమాన మిన్ద్రమ్" అను శ్రుతివలన ఏకాష్టకకు అభిమాని దేవతారూపత్వము కలదని స్పష్టమగుచున్నది. "ఏకాష్టకా తపసా తప్యమానా సంవత్సరస్య యా పత్నీ దుదుహే ప్రపీనా" అను శ్రుతివలన సంవత్సరమునకు పతిత్వము కలదని తెలియుచున్నది. ఇచట సంవత్సర సత్ర దీక్షా ప్రారంభ కాలము విధించఁబడినది.

2. అర్థము : యే=ఏ యజమానులు, ఏకాష్టకాయామ్=మాఘ కృష్ణాష్టమియందు, దీక్షన్తే=దీక్ష వహించుచున్నారు, ఏతే=వీరు, సంవత్సరస్య=సంవత్సర సత్రము యొక్క, ఆర్తమ్ అభివై=వినాశము నభిలక్షించియే, దీక్షన్తే=దీక్ష వహించినవా రగుదురు. ఋతూ=పుష్య (పౌష) మాఘ రూపములైన ఋత్వవయవములు, అన్తనామానౌ='సంవత్సరాంతములు' అను పేరు కలవి, భవతః=అగుచున్నవి. (కించ=మఱియు), యే=ఏ యజమానులు, ఏకాష్టకాయామ్=మాఘ కృష్ణాష్టమియందు, దీక్షన్తే=దీక్ష వహించుచున్నారో, ఏతే=వీరు, సంవత్సరస్య=సంవత్సరముయొక్క, వ్యస్తమ్ అభి=విపర్యాసము నభిలక్షించి, దీక్షన్తే=దీక్ష వహించినవా రగుచున్నారు. ఋతూ=పుష్య మాఘ రూప ఋత్వవయవములు, అన్త నామానౌ=సంవత్సరాంతము లనెడి పేరు కలవి, భవతః=అగుచున్నవి.

ఫల్గునీ పూర్ణమాసే=ఉత్తరఫల్గునీ నక్షత్రయుక్త పూర్ణిమ యందు, దీక్షేరన్=దీక్ష వహించవలెను. ఫల్గునీ పూర్ణమాసః యత్=ఉత్తర ఫల్గునీ నక్షత్రయుక్త పూర్ణమాస పూర్ణిమ యేది కలదో, ఏతత్=ఇది, సంవత్సరస్య= సంవత్సరముయొక్క, ముఖం వై=ప్రారంభ (దిన)మే. [అతః=ఈ కారణమువలన తత్ర దీక్షాం కుర్వన్తః యజమానాః=ఆ ఫాల్గున పూర్ణిమ యందు దీక్ష వహించుచున్న యజమానులు,] ముఖతః ఏవ= ప్రారంభమునుండియే, సంవత్సరమ్ ఆరభ్య=సంవత్సరము నారంభించి, దీక్షన్తే=దీక్ష వహించినవా రగుచున్నారు.

తాత్పర్యము : మాఘ కృష్ణాష్టమియందు దీక్ష వహించిన యజమానులు సంవత్సర సత్రముయొక్క వినాశము నభిలక్షించియే దీక్ష వహించినవారగుదురు. కారణ మేమనఁగా:- శిశిర ఋత్వవయవములైన పుష్య మాఘ మాసములు సంవత్సరాంతము లనెడి పేరుకలిగియున్నవి శిశిరఋతువుతో సంవత్సరము సమాప్తమగును కనుక, పుష్య పూర్ణిమనుండి ఫాల్గున పూర్ణిమవఱకుఁ గల కాలము సంవత్సరాంత మగును. దీక్ష ఆదియందు చేయవలెను. కాని అంతమందు చేయరాదు. కనుక మాఘ కృష్ణాష్టమియందు దీక్ష నవలంబించినచో సంవత్సరమునకు విపర్యాసము నభిలక్షించి దీక్ష నవలంబించినవా

రగుదురు. అందువలన ఉత్తరఫల్గునీ నక్షత్రయుక్తమైన ఫాల్గున పూర్ణిమయందు దీక్ష వహించవలెను. ఫాల్గున పూర్ణిమ భావి సంవత్సరమునకు ఉపక్రమ మగును. ఇట్లు దీక్ష వహించిన సంవత్సరోపక్రమమునందే దీక్ష వహించినవా రగుదురు. ఈ విషయమే "ఉత్తరయో రాదధీత । ఏషా వై ప్రథమా రాత్రిః సంవత్సరస్య । యదుత్తరే ఫల్గునీ" అని ఆధాన బ్రాహ్మణమునం దామ్నాత మైనది. ఇచట సంవత్సరసత్ర దీక్షాకాల విషయమున పూర్వమంత్రమునందు చెప్పఁబడిన పక్షమును దూషించి పక్షాంతరము విధించఁబడినది.

3. అర్థము : సాంమేఘ్యే=వర్షర్తువునకు ప్రత్యాసన్నకాలమందు, విషూవాన్=విషువద్దినము, సంపద్యతే యత్=సంపన్న మగుచున్నదనుట యేది కలదో, ఏషా ఏకైవ=ఇది యొక్కటియే, తస్య=ఆ ఫల్గునీ పూర్ణమాస దీక్షా పక్షమునకు, నిర్యా=దోషము. (అతః=ఈ కారణమువలన,) చిత్రా పూర్ణమాసే=చిత్రా నక్షత్రయుక్త పౌర్ణమాసియందు, దీక్షేరన్=దీక్ష వహించవలెను. చిత్రాపూర్ణమాసః యత్=చిత్రా నక్షత్ర యుక్త పూర్ణమాసము (పూర్ణిమ) ఏది కలదో, ఏతత్=ఇది, సంవత్సరస్య=సంవత్సరమునకు, ముఖం వై=ఉపక్రమమే. [ఏవం కృతవన్తః=ఈ విధముగ దీక్ష వహించిన యజమానులు,] ముఖతః ఏవ సంవత్సరమ్=సంవత్సరము ప్రారంభము నుండియే, ఆరభ్య=ఆరంభించి, దీక్షన్తే=దీక్ష వహించినవా రగుచున్నారు. తస్య=ఆ చిత్రా పూర్ణమాస దీక్షా పక్షమునకు, కా చన నిర్యా=ఒక దోషము కూడ, న భవతి=కలుగుట లేదు.

తాత్పర్యము : ద్వితీయ మంత్రమున చెప్పఁబడిన ఫల్గునీ పూర్ణమాస దీక్షా పక్షమునకు ప్రథమ పక్షమునందలి ఆర్తత్వ వ్యస్తత్వ దోషములు లేవు. కాని మఱియొక దోషము ఒక్కటి మాత్రము కలదు. అదేదనఁగా:- వర్షర్తువునకు అతి సమీపమునందు విషువద్దినము ఒకటి యుండును. ఆ విషువద్దినము సంవత్సర మధ్యమందు సంభవించును. ఇది ముఖ్యమైన అహర్విశేషము. ఈ విషువద్దినమునకు పూర్వమందు ఆఱు మాసములు, పరమందు ఆఱు మాసములు ఉండును. కనుక ఈ పూర్వాపర మాసషట్కముల మధ్యమునఁగల విషువద్దినమనెడి అహర్విశేషమునందు చేయవలసిన కర్మకలాపము కలదు. అనఁగా ఆశ్వయుజ శుద్ధాష్టమి యందు మాసషట్కమును సమాప్తి చేసి నవమియందు విషువద్దినమును చేయవలెను. భాద్రపద పౌర్ణమాసియందు వర్షర్తువు సమాప్త మగును. ఆశ్వయుజము భాద్రపద మాసానంతర మాసము కనుక ఇది వర్షర్తువునకు ప్రత్యాసన్న మైనది. అందువలన ఈ పక్షమున ఈ యొక్క దోషము కలదు. కనుక వర్షర్తు సమీపమున విషువద్దిన సంపత్తి పరిహారమునకై చిత్రా నక్షత్రయుక్త పౌర్ణమాసియందు దీక్ష నవలంబించవలెను.

చిత్రా నక్షత్రయుక్త పౌర్ణమాసి (చైత్ర పూర్ణిమ) కూడ వసంత ఋతు మధ్యమున నుండును కనుక అది సంవత్సరమునకు ముఖమే యగును. అందువలన సంవత్సర ముఖమునుండియే దీక్షారంభమును చేసిన ట్లగును. ఈ పక్షమున కార్తిక శుద్ధ నవమియందు విషువత్కృత్యము సంపన్నమగును. ఈ కార్తిక శుద్ధ నవమి వర్షఋతువునకు దూరవర్తి యగుచున్నది. ఈ పక్షమున వర్షశంక యుండదు. కావున సావకాశముగ ననుష్ఠానము చేయుటకు వీలు కలుగుచుండుటచే ఈ పక్షమున ఏ యొక దోషమును సంభవించుట లేదు. సమీచీనాః=అతివర్షణక్షమాః మేఘాః యస్మిన్ వర్షర్తౌ సః అయం సంమేఘః=వర్షర్తుః. తస్య సంబన్ధీ ప్రత్యాసన్నః కాలః సాంమేఘ్యః, సమీచీనము లనఁగా అతివర్షణ క్షమములు. అట్టి అతివర్షణ క్షమములైన మేఘములు కలది సంమేఘ మనఁబడును. అనఁగా వర్షర్తువు. ఆ వర్షర్తువునకు సంబంధించిన (ప్రత్యాసన్న) కాలము సాంమేఘ్య మని వ్యుత్పత్త్యర్థము. ఇచట ఫల్గునీ పూర్ణమాస దీక్షా పక్షమున దోషమును జూపి పక్షాంతరము విధించఁబడినది.

4. అర్థము : పౌర్ణమాస్యై (స్యాః)=మాఘశుద్ధ, పౌర్ణమాసికంటె (పూర్ణిమకంటె), పురస్తాత్=పూర్వము, చతురహే=నాల్గవ దినము నందు (ఏకాదశియందు), దీక్షేరన్=సంవత్సర సత్ర దీక్షను వహించవలెను. తేషామ్=ఆ విధముగ దీక్షను వహించిన యజమానులకు, ఏకాష్టకాయామ్=మాఘ కృష్ణాష్టమియందు, క్రయః=సోమక్రయము, సంపద్యతే=సంపన్నమగుచున్నది. తేన=ఆ సోమక్రయముచేత, ఏకాష్టకామ్=సంవత్సర పత్నిగా ముఖ్యమైన యా యేకాష్టకను, న ఛమ్బట్ కుర్వన్తి=నిష్ప్రయోజనముగ చేసినవారగుట లేదు.

తాత్పర్యము : మాఘశుద్ధ పూర్ణిమకు పూర్వము నాల్గవదినమైన శుద్ధైకాదశియందు సంవత్సర సత్రదీక్ష నవలంబించవలెను. ఈ యేకాదశియందు దీక్ష నారంభించినచో మాఘ బహుళ సప్తమితో ద్వాదశ దీక్షలు సంపూర్ణము లగును. ఆ మఱునాడు అనఁగా మాఘ కృష్ణాష్టమియందు సోమక్రయము (సోమమును కొనుఁగోలు చేయుట) సంపన్న మగుచున్నది. ఈ విధముగ చేయుటచే ఏకాష్టక కూడ ఉపయోగింపఁబడుచున్నది. ఏకాష్టక సంవత్సర పత్ని. సంవత్సర పత్నిగ ముఖ్యమైన ఈ యేకాష్టకను నిష్ప్రయోజనముగ చేసినవా రగుట లేదు. అందువలన ఇది సంవత్సర పత్నికి సత్కార రూపమైన గుణము ఒకటి యీ పక్షమున సిద్ధించుచున్నది. ఇచట గుణవిశేషము నవలోకించి మాఘ పూర్ణిమయందు సంవత్సర సత్ర దీక్ష నవలంబించవలె ననెడి పక్షాంతరము విధించఁబడినది.

5. అర్థము : తేషామ్=ఏకాష్టకయందు సోమక్రయము ననుష్ఠించిన ఆ యజమానులకు, పూర్వపక్షే=శుక్లపక్షమందు, సుత్యా సంపద్యతే='సుత్య' యనెడి అహస్సు ఉపక్రాంత మగుచున్నది. పూర్వపక్షమ్ అభి=శుక్లపక్షము నభిలక్షించి, మాసాః=సర్వ మాసములు, సంపద్యన్తే=సంపన్నములగుచున్నవి. తే=ఆ యజమానులు, పూర్వపక్షే=శుక్లపక్షమునందు, ఉత్తిష్ఠన్తి=క్రతు సమాప్తిని చేసి లేచుచున్నారు. ఉత్తిష్ఠతః తాన్ అను=క్రతు సమాప్త్యనంతరము క్రతువునుండి లేచుచున్న ఆ యజమానుల ననుసరించి, ఓషధయః=ఓషధులు, వనస్పతయః=వనస్పతులు, ఉత్తిష్ఠన్తి=ఉద్భవించుచున్నవి. తాన్ అను=ఆ యజమానుల ననుసరించి, "ఇమే యజమానాః=ఈ యజమానులు, అరాత్సుః=సమృద్ధిని పొందిరి." ఇతి=అనెడి, కల్యాణీ కీర్తిః=పుణ్య కీర్తి, ఉత్తిష్ఠతి=ఉద్భవించుచున్నది. తదను=ఆ సత్కీర్త్యుత్థానము ననుసరించి, సర్వే=సర్వ ప్రాణులు, రాధ్నువన్తి=సమృద్ధు లగుచున్నారు.

తాత్పర్యము : మాఘ కృష్ణాష్టమియందు (ఏకాష్టకయందు) సోమక్రయము ననుష్ఠించిన యజమానులకు ఆ దినము నారంభించి అనుష్ఠించఁబడుచున్న ఉపసత్తులు (ఉపసద్ధోమములు) చైత్ర శుద్ధ చతుర్థియందు సంపన్నము లగుచున్నవి. ఆ మఱునాడు చేయఁబడునట్టి సుత్యాహస్సు శుక్లపక్షమునందే ఉపక్రాంత మగుచున్నది. ఆనాడు ఆరంభించి సర్వమాసములును శుక్లపక్షమునే అభిలక్షించి సమాప్తములు చేయఁబడుచున్నవి. ఆ మాసములు శుక్లపక్షమునందు సమాప్తము లగుచుండఁగా సత్రము ననుష్ఠించిన సత్రులు కూడ శుక్లపక్షమునందే సత్రమును (క్రతువును) పూర్తిచేసి దానినుండి లేచుచున్నారు. ఆ విధముగ సత్రమును శుక్ల పక్షమున ముగించి లేచుచున్న యజమానుల ననుసరించి భూమియందు ఓషధులు, వనస్పతులు సత్కర్మానుష్ఠాన సామర్థ్యమువలన ఉద్భవించుచున్నవి. ఆ విధముగ ఓషధులయు, వనస్పతులయు ఉద్భవము కలుగుచుండఁగా, "ఈ యజమానులు సమృద్ధిని పొందిరి" అనెడి సత్కీర్తి వ్యాపించుచున్నది. ఆ సత్కీర్తి ననుసరించి అనఁగా వీరి సత్కర్మానుష్ఠానముచేత భూమియందు సర్వసస్య సమృద్ధి కలుగుటవలన సర్వప్రాణులు సమృద్ధులగుచున్నారు. కావున ఇటువంటి గుణసంఘము నపేక్షించి మాఘ శుక్లైకాదశియందు సంవత్సర సత్ర దీక్ష నారంభించవలెననెడి ఈ పక్షము ముఖ్య పక్షము. ఇచట మాఘ శుక్లైకాదశి సంవత్సర సత్ర దీక్షాకాలమని సిద్ధాంతీకరించఁబడినది.

అష్టమానువాకము సమాప్తము.

అథ సప్తమకాణ్డే చతుర్థప్రపాఠకే నవమోఽనువాకః

మూలము: [1]సువర్గం వా ఏతే లోకం యన్తి యే సత్ర ముపయన్త్యభీన్ధత ఏవ దీక్షాభి రాత్మానగ్ం శ్రపయన్త ఉపసద్భి

[2]ర్ద్వాభ్యాం లోమావ ద్యన్తి ద్వాభ్యాం త్వచం ద్వాభ్యా మసృగ్ద్వాభ్యాం మాగ్ంసం ద్వాభ్యామస్థి ద్వాభ్యాం

మజ్జావ మాత్మదక్షిణం వై సత్ర మాత్మానమేవ దక్షిణాం నీత్వా సువర్గం లోకం యన్తి [3] శిఖామను ప్ర

వపన్త ఋద్ధ్యై అథో రధీయాగ్ంసః సువర్గం లోక మయామేతి (౧)॥

[సువర్గం పఞ్చాశత్].

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం సప్తమాష్టకే చతుర్థప్రపాఠకే నవమోఽనువాకః ॥౯॥

వేదార్థదీపిక

అవతారిక : అష్టమానువాకమునందు సంవత్సర సత్రమునకు (క్రతువునకు) దీక్షాకాల మభిహిత మైనది. ఈ నవమానువాకమునందు దీక్ష, ఉపసత్తులు విధించఁబడుచున్నవి.

1. అర్థము : యే=ఏ యుజమానులు, సత్రమ్ ఉపయన్తి=సంవత్సర సత్రమును (క్రతువును). అనుష్ఠింతురో, ఏతే=వీరు, సువర్గం లోకమ్=స్వర్గలోకమును, ఉపయన్తి వై=నిశ్చయముగ పొందుదురు. [అతః=ఇందువలన, తద్యోగ్యతాయై=తత్సత్రానుష్ఠాన యోగ్యతకై,] దీక్షాభిః=దీక్షలచేత, ఆత్మానమ్ =స్వ శరీరమును, అభీన్ధతే ఏవ=అంతటను నిశ్చయముగ జ్వలింపఁజేయ వలెను. ఉపసద్భిః=ఉపసద్ధోమములచేత, శ్రపయన్తే=స్వ దేహమును పచనము చేయవలెను.

తాత్పర్యము : సంవత్సర సత్రము ననుష్ఠించిన యజమానులు తప్పక స్వర్గలోకమును పొందుదురు. కనుక స్వర్గమును కోరునట్టి యజమానులు తత్సత్రానుష్ఠాన యోగ్యత సిద్ధించుటకై సత్రదీక్షలను ఉపసద్ధోమములను అనుష్ఠించవలెను. 'దీక్షలచే స్వ శరీరమును తప్పక జ్వలింపఁజేయవలెను. ఉపసత్తులచే స్వ శరీరమును పచనము చేయవలెను' అని చెప్పుటచే ఇచట దీక్షలు ఉపసత్తులును అనుష్ఠేయములని విధి ఉన్నేయమైనది. ఇచట దీక్షలు ఉపసత్తులు విధించఁబడినవి.

2. అర్థము : ద్వాభ్యామ్=రెండు దినములం దనుష్ఠేయములైన దీక్షలచేత, ఉపసత్తులచేతను, లోమ=రోమమును, అవద్యన్తి=అవదానము చేసినవా రగుచున్నారు. ద్వాభ్యామ్=రెండు దినములం దనుష్ఠేయములైన దీక్షలచేత, ఉపసత్తులచేతను, త్వచమ్=స్వ శరీర చర్మమును, అవద్యన్తి=అవదానము చేసినవా రగుచున్నారు. ద్వాభ్యామ్=రెండు దినములం దనుష్ఠేయములైన దీక్షలచేత, ఉపసత్తులచేతను, అసృక్=రక్తమును, అవద్యన్తి=అవదానము చేసినవా రగుచున్నారు. ద్వాభ్యామ్=రెండు దినములం దనుష్ఠేయములైన దీక్షలచేత, ఉపసత్తుల చేతను, మాంసమ్=మాంసమును, అవద్యన్తి. ద్వాభ్యామ్, అస్థి=ఎముకను, అవద్యన్తి. ద్వాభ్యామ్, మజ్జానమ్=ఎముకలయందలి నేతిని, అవద్యన్తి. సత్రమ్=సంవత్సర

క్రతువు, ఆత్మదక్షిణం వై=స్వ శరీరమే దక్షిణగాఁ గలది. ఆత్మానమేవ=తన శరీరమునే, దక్షిణామ్=దక్షిణగా, నీత్వా=పొందించి, సువర్గం లోకమ్=స్వర్గలోకమును, యన్తి=పొందుచున్నారు.

తాత్పర్యము : సంవత్సర సత్రమునకు ఆ యజ్వుల శరీరమే దక్షిణకనుక, ఆ సత్రము ననుష్ఠించు యజమానులు మొదటి ఆఱు దినములందు దినమునకు ఒక దీక్షయు, ఉపసత్తును చొప్పున రెండేసి దినములందు అనుష్ఠించఁబడు దీక్షలచేతను, ఉపసత్తులచేతను తమ శరీరములందలి లోమ, త్వక్, రక్త, మాంసాస్థి, మజ్జలను హవిస్సు కొఱకు అవదానము చేసినవా రగుదురు. ఈ విధముగ యజమానులు సంవత్సర సత్రమునందు తమ శరీరములనే దక్షిణగా సమర్పించుకొని స్వర్గలోకమునకు పోవుదురు. ఇచట దీక్షోపసత్తులను విభజించి ప్రశంసను చేయుచు ఉభయ విధములైన దీక్షోపసత్తులయొక్క ద్వాదశత్వము తెలియఁజేయఁబడినది.

తె.ప.అర్థము : ఋద్ధ్యై=సమృద్ధికొఱకు, శిఖామను=శిఖను అనులక్షించి, ప్రవపన్తే=ప్రకర్షముగా వపనము చేయించుకొనవలెను. అథో= మఱియు, రఘీయాంసః=లఘుతరులై, సువర్గం లోకమ్=స్వర్గలోకమును, అయామ ఇతి=పొందుదుమని, (అభిప్రాయ ముతో వపనము చేయించుకొనవలెను).

తాత్పర్యము : సంవత్సర సత్రము ననుష్ఠించునట్టి యజమానులు శిఖతో సహా వపనము చేయించుకొనవలెను. అచట మృత త్వగ్రూప కేశములను తొలఁగించుటవలన సమృద్ధి కలుగును. మఱియు సత్రకర్తలు కేశభార రహితులై మిక్కిలి తేలికగా ఉన్నవా రగుచు స్వర్గమును పొందుదు మనెడి అభిప్రాయముతో శిఖా సహితముగ వపనము చేయించుకొనవలెను. క్రతువు సత్రమైనచో వపన సమయమున సత్రకర్తలు శిఖాసహితముగ వపనము (క్షురకర్మ) చేయించుకొనవలెనని యిచట చెప్పఁబడినది.

నవమానువాకము సమాప్తము.

అథ సప్తమకాణ్డే చతుర్థప్రపాఠకే దశమోఽనువాకః

మూలము: [1]బ్రహ్మవాదినో వదన్త్యతిరాత్రః పరమో యజ్ఞక్రతూనాం కస్మాత్తం ప్రథమముప యన్తీత్యేతద్వా అగ్నిష్టోమం ప్రథమముప యన్త్యథోక్థ్యమథ షోడశిన మథాతిరాత్ర మనుపూర్వ మేవైతద్యజ్ఞక్రతూ నుపేత్య తావాలభ్య పరిగృహ్య సోమమేవైత త్పిబన్త ఆసతే జ్యోతిష్టోమం ప్రథమముప యన్తి జ్యోతిష్టోమో వై స్తోమానాం ముఖం ముఖత ఏవ స్తోమాన్ప్ర యుఙ్క్తే [2]తే (౧)సగ్ంస్తుతా విరాజమభి సం పద్యన్తే ద్వే చర్చావతి రిచ్యేతే ఏకయా గౌరతిరిక్త ఏకయాఽఽయురూనః సువర్గో వై లోకో జ్యోతి రూర్గ్విరా ట్సువర్గమేవ తేన లోకం యన్తి [3]రథంతరం దివా భవతి రథంతరం నక్త మిత్యాహు ర్బ్రహ్మవాదినః కేన తదజామీతి సౌభరం తృతీయసవనే బ్రహ్మసామం బృహత్తన్మధ్యతో దధతి విధృత్యై తేనాజామి (౨) ॥

[త ఏకాన్న పఞ్చాశచ్చ ।]

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం సప్తమాష్టకే చతుర్థప్రపాఠకే దశమోఽనువాకః ॥౧౦॥

వేదార్థదీపిక

అవతారిక : నవమానువాకమునందు దీక్షలు, ఉపసత్తులును చెప్పఁబడినవి. ఈ దశమానువాకమునందు ప్రాయణీయమనెడి ప్రథమాహస్సు విధించఁబడుచున్నది.

అర్థము : యజ్ఞక్రతూనామ్=సోమయాగ రూపములైన క్రతువులలో, అతిరాత్రః=అతిరాత్ర క్రతువు, పరమః=చరమమైనది. కస్మాత్=ఏ కారణమువలన, తమ్=ఆ యతిరాత్ర క్రతువును, ప్రథమమ్=సత్ర యాగమునందు ప్రథమమున, ఉప యన్తి?=అనుష్ఠించుచున్నారు?, ఇతి=అని, బ్రహ్మవాదినః=మంత్రజ్ఞులు, వదన్తి=చెప్పుచున్నారు (అడుగుచున్నారు) అగ్నిష్టోమమ్=అగ్నిష్టోమమును, ప్రథమమ్=ప్రథమమున, ఉపయన్తి=అనుష్ఠించుచున్నారు. అథ=అనంతరము, ఉక్థ్యమ్=ఉక్థ్య నామక క్రతువును, అథ=పిమ్మట, షోడశినమ్=షోడశి నామక క్రతువును, అథ=తరువాత, అతిరాత్రమ్=అతిరాత్ర క్రుతువును, ఉపయన్తి=అనుష్ఠించుచున్నారు. ఏతత్ వై=ఇదియే, అనుష్ఠానమ్=అతిరాత్రానుష్ఠానము. ఏతత్ అను పూర్వమేవ=ఈ అనుక్రమముగనే, యజ్ఞ క్రతూన్=సోమయాగ రూపములైన క్రతువులను, ఉపేత్య=అనుష్ఠించుటచే

నిశ్చయించి, తాన్=ఆ క్రతువులను, ఆలభ్య=ఉపక్రమించి, పరిగృహ్య=అంతటను స్వీకరించి, సోమమేవ=సోమరసమునే, ఏతత్ పిబన్తః=అంతటను త్రాగుచున్నవారై, ఆసతే=ఉంటున్నారు.

[తస్మాత్=ఈ పూర్వోక్త క్రమమునందు అగ్నిష్టోమమును పరిత్యజించకపోవుటవలన,] జ్యోతిష్టోమమ్=అతిరాత్ర రూపమైన జ్యోతిష్టోమమును, ప్రథమమ్=ప్రథమమున, ఉపయన్తి=అనుష్ఠించవలెను. జ్యోతిష్టోమః వై=జ్యోతిష్టోమమే, స్తోమానామ్=క్రతువులకు, ముఖమ్=ముఖ సదృశమైనది. [తస్మాత్=ఆ కారణమువలన, సత్రిణః=సత్రయాగ కర్తలు,] ముఖతః ఏవ=ముఖమునుండియే, స్తోమాన్=క్రతువులను, ప్రయుఞ్జతే=అనుష్ఠించుచున్నవా రగుచున్నారు.

తాత్పర్యము : అనుష్ఠించఁదగిన సోమయాగరూప క్రతువులలో 'అగ్నిష్టోమము, ఉక్థ్యము, షోడశి, అతిరాత్రము' అను క్రమము ననుసరించి ప్రథమమున అగ్నిష్టోమము ననుష్ఠించవలసియుండఁగా చివరిదైన అతిరాత్రము నెందు కనుష్ఠించుచున్నారని బ్రహ్మవాదులు ప్రశ్నించుచున్నారు. అభిజ్ఞులా ప్రశ్నకీ విధముగ సమాధానము చెప్పుచున్నారు:- ఇచట అగ్నిష్టోమోక్థ్య షోడశ్యతిరాత్రములలో ఉత్తరోత్తరము పూర్వపూర్వగర్భితమై యుండును. ద్వాదశస్తోత్రమైన అగ్నిష్టోమము నంతర్భవింపఁజేసికొని మఱల స్తోత్రత్రయాధిక్యముచేత ఉక్థ్యము సంపన్న మగుచున్నది. ఆ ఉక్థ్యము నంతర్భవింపఁజేసికొని మఱల ఏకస్తోత్రాధిక్యముచే షోడశి సంపన్నమగుచున్నది. ఆ షోడశి నంతర్భవింపఁజేసికొని మఱల త్రయోదశ స్తోత్రాధిక్యముచేత అతిరాత్రము సంపన్న మగుచున్నది. కనుక సత్రయాగానుష్ఠాతలు అతిరాత్రము ననుష్ఠించుచున్నారనఁగా ఈ సోమానుష్ఠానమునందు అగ్నిష్టోమమును ప్రథమమున అనుష్ఠించుచున్నారని యర్థము. అనంతరము ఉక్థ్య షోడశ్యతిరాత్రముల ననుష్ఠించుచున్నారు.

ఈ క్రమము ననుసరించియే సత్రయాగానుష్ఠాతలు యజ్ఞక్రతువుల ననుష్ఠించుటకు నిశ్చయించి ఆ క్రతువుల నుపక్రమించి అంతటను స్వీకరించి పిమ్మట అంతటను సోమమునే త్రాగుచున్నవారై ఉంటున్నారు. ఆ కారణమువలన అగ్నిష్టోమ పరిత్యాగము లేకుండుటచే సత్రయాగకర్తలు అతిరాత్రరూపమైన జ్యోతిష్టోమమును ప్రథమమున ననుష్ఠించవలెను. ఆ జ్యోతిష్టోమము 'జ్యోతిష్టోమము, గోష్టోమము, ఆయుష్టోమము' అను పేరు కల క్రతువులకు ముఖ సదృశమైనది. అందువలన సత్రయాగ కర్తలు ముఖమునుండియే ఆరంభించి క్రతువులను అనుష్ఠించుచున్నారు. సత్రమనెడి యాగము, సత్ర యాగము అని యర్థము. యాగపదము సామాన్య వాచకము. సత్రపదము విశేషవాచకము. చూతవృక్షము మున్నగు సమాసములవంటిది. ఇచట ప్రాయణీయ మనెడి మొదటి యహస్సు విధించఁబడినది.

2. అర్థము : తే=జ్యోతిష్టోమ స్తోత్ర గతములైన యా ఋగ్విశేషములు, సంస్తుతాః=బాగుగ స్తుతము లగుచు, విరాజమ్=దశ సంఖ్యను, అభిసంపద్యన్తే=పొందుచున్నవి. చ=గోష్టోమాయుష్టోమములందైనచో, ద్వే ఋచౌ=రెండు ఋక్కులు, అతిరిచ్యేతే=దశ సంఖ్యకంటె అతిరిక్తము లగుచున్నవి. ఏకయా=ఒక ఋక్కుచేత, గౌః=గోష్టోమము, అతిరిక్తః=అధికమైనది. ఏకయా=ఒక ఋక్కుచేత, ఆయుః=ఆయుష్టోమము, ఊనః=తక్కువైనది. ఊర్క్=భాసకమైన, జ్యోతిః=జ్యోతిష్టోమము, సువర్గః లోకః వై=స్వర్గలోకాత్మకమే అయిన, విరాట్=విరాట్స్వరూపము. తేన=ఆ జ్యోతిష్టోమముచేత, సువర్గం లోకమ్ ఏవ=స్వర్గలోకమునే, యన్తి= పొందుచున్నారు.

తాత్పర్యము : జ్యోతిష్టోమమునందుఁ గల స్తోత్రములందలి ఋగ్విశేషములు సంస్తుతము లగుచు దశసంఖ్యను పొందుచున్నవి. విరాట్ ఛందస్సు దశాక్షరము కనుక దశసంఖ్యనే పొందుచున్నవి. విరాట్టుకంటె అధికములు కాని, న్యూనములు కాని కావు. జ్యోతిష్టోమముకంటె ఇతరములైన గోష్టోమాయుష్టోమములందు రెండు ఋక్కులచే అతిరిక్తము లగుచున్నవి. ఎట్లనఁగా:- గోష్టోమము ఒక ఋక్కుచే దశసంఖ్యకంటె అధికమైనది. ఆయుష్టోమము ఒక ఋక్కుచే దశసంఖ్యకంటె న్యూనమైనది. అందువలన జ్యోతిష్టోమమునకుఁగల విరాడ్రూపత్వము జ్యోతిష్టోమముయొక్క ప్రాశస్త్యమునందు హేతువు. మఱియు జ్యోతిష్టోమము భాసకమగుటచే స్వర్గలోకాత్మకమైన విరాడ్రూపమైనది. కనుక సత్రయాగ కర్తలు ఆ జ్యోతిష్టోమముచే స్వర్గలోకమునే పొందుదురు. ఇచట గోష్టోమాయుష్టోమములకంటె జ్యోతిష్టోమమునకుఁ గల పూర్వభావిత్వము ప్రకారాంతముగ ప్రశంసించఁబడినది.

3. అర్థము : రథంతరమ్=రథంతర సామము, దివా=పగటియందు, భవతి=గానము చేయఁబడిన దగుచున్నది. రథంతరమ్=రథంతర సామము, నక్తమ్=రాత్రియందు, భవతి=గానము చేయఁబడినదగుచున్నది. తత్=అప్పుడు, కేన=ఏ ఇతర సామముచే, అజామి=ఆలస్య పరిహారము, భవతి=అగుచున్నది? ఇతి=అని, బ్రహ్మవాదినః=మంత్రజ్ఞులు, ఆహుః=పలుకుచున్నారు (ప్రశ్నించుచున్నారు). సౌభరమ్=సౌభర నామకమైన సామము, తృతీయ సవనే=తృతీయ సవనమునందు, బ్రహ్మసామం=బ్రహ్మసామముగా, గేయమ్=గానము చేయఁదగినది. బృహత్=ప్రౌఢమైన, తత్=ఆ సౌభర సామమును, విధృత్యై=యజ్ఞముయొక్క విశేష ధృతికొఱకు, మధ్యతః=బృహద్రథంతర సామముల మధ్యమున, దధతి=స్థాపించుచున్నారు. తేన=ఆ విజాతీయ సామము చేత, అజామి=ఆలస్య పరిహారము, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : అతిరాత్ర సంస్థయందలి జ్యోతిష్టోమమునందు పగలు రాత్రి కూడ రథంతర సామము గానము చేయఁబడుచుండుటచే ఆలస్య దోషము సంభవించుచున్నది. ఈ యాలస్య దోషము ఏ యితర సామముచే పరిహృతమగును? అని బ్రహ్మవాదులు ప్రశ్నించుచున్నారు. అభిజ్ఞు లీ విధముగ సమాధానము చెప్పుచున్నారు. తృతీయ సవనమునందు 'సౌభర' నామకమైన సామమును బ్రహ్మసామముగా గానము చేయవలెను. ఆ సామమును బృహద్రథంతర సామముల మధ్యమున స్థాపించుచున్నారు. ఇది యజ్ఞముయొక్క విశేష ధారణము కొఱ కగును. ఆ విజాతీయ సామముచేత ఆలస్య పరిహార మగును. ఇచట అతిరాత్ర సంస్థయందలి జ్యోతిష్టోమమునందు సామవిశేషము విధించఁబడినది.

దశమానువాకము సమాప్తము.

అథ సప్తమకాణ్డే చతుర్థప్రపాఠకే ఏకాదశోఽనువాకః

మూలము: [1]జ్యోతిష్టోమం ప్రథమముప యన్త్యస్మిన్నేవ తేన లోకే ప్రతి తిష్ఠన్తి గోష్టోమం ద్వితీయముప యన్త్యన్తరిక్ష
ఏవ తేన ప్రతి తిష్ఠన్త్యాయుష్టోమం తృతీయముప యన్త్యముష్మిన్నేవ తేన లోకే ప్రతి తిష్ఠన్తీయం
వావ జ్యోతిరన్తరిక్షం గౌరసావాయు ర్యదేతా న్త్స్తోమా నుపయన్త్యేష్వేవ తల్లోకేషు సత్రిణః ప్రతితిష్ఠన్తో
యన్తి [2]తే సగ్ంస్తుతా విరాజమ్ (౧) అభి సం పద్యన్తే ద్వే చర్చావతి రిచ్యేతే ఏకయా గౌరతిరిక్త
ఏకయాఽఽయురూనః సువర్గో వై లోకో జ్యోతి రూర్గ్విరాడూర్జ మేవావ రున్ధతే తే న క్షుధాఽఽర్తి
మార్చ్ఛన్త్యక్షోధుకా భవన్తి క్షుత్సంబాధా ఇవ హి సత్రిణోఽ[3]గ్నిష్టోమావభితః ప్రధీ తావుక్థ్యా మధ్యే నభ్యం
తత్తదేత త్పరియద్దేవచక్రం యదేతేన (౨) షడహేన యన్తి దేవచక్ర మేవ సమారోహన్త్యరిష్ట్యై తే స్వస్తి
సమశ్నువతే [4]షడహేన యన్తి షడ్వా ఋతవ ఋతుష్వేవ ప్రతి తిష్ఠన్త్యు[5]భయతోజ్యోతిషా యన్త్యుభయత
ఏవ సువర్గే లోకే ప్రతితిష్ఠన్తో యన్తి [6]ద్వౌ షడహౌ భవతస్తాని ద్వాదశాహాని సం పద్యన్తే ద్వాదశో వై
పురుషో ద్వే సక్థ్యౌ ద్వౌ బాహూ ఆత్మా చ శిరశ్చ చత్వార్యఙ్గాని స్తనౌ ద్వాదశౌ (౩) తత్పురుషమను
పర్యావర్తన్తే [7]త్రయః షడహా భవన్తి తాన్యష్టాదశాహాని సం పద్యన్తే నవాన్యాని నవాన్యాని నవ వై పురుషే
ప్రాణా స్తత్ప్రాణానను పర్యావర్తన్తే [8]చత్వారః షడహా భవన్తి తాని చతుర్విగ్ంశతి రహాని సం పద్యన్తే
చతుర్విగ్ంశతి రర్ధమాసాః సంవత్సర స్తత్సంవత్సరమను పర్యావర్తన్తేఽ[9]ప్రతిష్ఠితః సంవత్సర ఇతి ఖలు

వా ఆహుర్వర్షీయా న్ప్రతిష్ఠాయా ఇత్యేతావద్వై సంవత్సరస్య బ్రాహ్మణం యావన్మాసో మాసిమాస్యేవ ప్రతితిష్ఠన్తో యన్తి (౪) ।

[విరాజ మేతేన ద్వాదశా వేతావద్వా అష్టౌ చ ।]

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం సప్తమాష్టకే చతుర్థప్రపాఠకే ఏకాదశోఽనువాకః ॥౧౧॥

వేదార్థదీపిక

అవతారిక : దశమానువాకమునందు ప్రాయణీయ మభిహితమైనది. ఈ యేకాదశానువాకమునందు మాసమునందలి అహస్సులు విధించఁబడుచున్నవి. ప్రథమమున ఈ మంత్రముచేత మూఁడు అహస్సులు విధించఁబడుచున్నవి.

1\. అర్థము : జ్యోతిష్టోమమ్=జ్యోతిష్టోమ యాగమును, ప్రథమమ్=జ్యోతిష్టోమ, గోష్టోమాయుష్టోమములలో ప్రథమముగా, ఉపయన్తి=సత్రయాగకర్త లనుష్ఠించవలెను. తేన=ప్రథమమున ఆ జ్యోతిష్టోమానుష్ఠానముచేత, అస్మిన్నేవ లోకే=ఈ భూలోకమునందే, ప్రతితిష్ఠన్తి=సత్రయాగ కర్తలు ప్రతిష్ఠితు లగుదురు. గోష్టోమమ్=గోష్టోమమును, ద్వితీయమ్=రెండవదానినిగా (రెండవదినమున), ఉపయన్తి=అనుష్ఠించవలెను. తేన=ఆ గోష్టోమానుష్ఠానముచేత, అన్తరిక్షే ఏవ=అంతరిక్షమునందే, ప్రతితిష్ఠన్తి=ప్రతిష్ఠితులగుదురు. ఆయుష్టోమమ్=ఆయుష్టోమ యాగమును, తృతీయమ్=మూఁడవదిగా (మూఁడవదినమున), ఉపయన్తి=అనుష్ఠానము చేయవలెను. తేన=ఆ ఆయుష్టోమానుష్ఠానముచేత, అముష్మిన్ లోకే ఏవ=ద్యులోకమునందే, ప్రతితిష్ఠన్తి=ప్రతిష్ఠితులగుదురు. ఇయం వావ=ఈ భూమియే, జ్యోతిః=జ్యోతిష్టోమము. అన్తరిక్షమ్=అంతరిక్షము, గౌః=గోష్టోమము. అసౌ=దివి, ఆయుః=ఆయుష్టోమము. ఏతాన్ స్తోమాన్=ఈ జ్యోతిష్టోమాదులను, ఉపయన్తి యత్=అనుష్ఠించినచో, తత్=ఆ జ్యోతిష్టోమాదుల యనుష్ఠానముచేత, ఏషు లోకేష్వేవ=ఈ పృథివ్యంతరిక్ష ద్యులోకములందే, ప్రతితిష్ఠన్తః=ప్రతిష్ఠితులై, యన్తి=సుఖముగ వ్యవహరించుచుందురు.

తాత్పర్యము : జ్యోతిష్టోమము, గోష్టోమము, ఆయుష్టోమము అను యాగములు ఒక్కొక్క దినమున అనుష్ఠించఁదగిన యాగవిశేషములు. అనఁగా ఏకాహ విశేషములు. ఈ మూఁడింటినే అనులోమముగాను, ప్రతిలోమముగాను అనుష్ఠించినచో షడహము సంపన్నమగును. ఆ షడహమునందు పూర్వభాగమునఁ గల అనఁగా-- అనులోమ గతములైన ఈ జ్యోతి ర్గౌ రాయుష్టోమములను వరుసగా మూఁడు దినములందు అనుష్ఠించవలెను. జ్యోతిష్టోమాదులు వరుసగా భూలోకాది స్వరూపములు. కనుక సంవత్సర సత్రమునందు వీని నీ విధముగ క్రమముగ ప్రథమ ద్వితీయ తృతీయాహస్సులం దనుష్ఠించిన సత్రయాగ కర్తలు పృథివ్యాదులైన మూఁడులోకములందు ప్రతిష్ఠితులై యచట సుఖముగ వ్యవహరించుచుందురు. ఇచట మూఁడు అహస్సులు విధించఁబడినవి.

2\. అర్థము : తే=జ్యోతిష్టోమ స్తోత్ర గతములైన యా ఋగ్విశేషములు, సంస్తుతాః=బాగుగ స్తుతము లగుచు, విరాజమ్=దశసంఖ్యను, అభిసంపద్యన్తే=పొందుచున్నవి. చ=గోష్టోమాయుష్టోమములం దైనచో, ద్వే ఋచౌ=రెండు ఋక్కులు, అతిరిచ్యేతే=దశ సంఖ్యకంటె అతిరిక్తము లగుచున్నవి. ఏకయా=ఒక ఋక్కుచేత, గౌః=గోష్టోమము, అతిరిక్తః=అధికమైనది. ఏకయా=ఒక ఋక్కుచేత, ఆయుః=ఆయుష్టోమము, ఊనః=తక్కువైనది. జ్యోతిః=జ్యోతిష్టోమము, సువర్గః లోకః వై=స్వర్గలోకాత్మకమే. విరాట్=విరాట్టు, ఊర్క్=రసరూపము. [తత్=ఆ కారణమువలన, తే=జ్యోతిష్టోమము ననుష్ఠించిన ఆ యజమానులు,] ఊర్జమేవ=ఊర్క్కునే, అవరున్ధతే=పొందుచున్నారు. తే=ఆ సత్రయాగానుష్ఠాతలు, క్షుధా=ఆఁకలిచే,

ఆర్తిమ్=బాధను, నార్ఛన్తి=పొందరు. అక్షోధుకాః=ఆఁకలిలేనివారు, భవన్తి=అగుదురు. సత్రిణః=సత్రయాగానుష్ఠాతలు, క్షుత్సంబాధాః ఇవ హి=ఆఁకలిచే కలిగిన బాధ కలవారివలె ఉంటున్నారు కదా!

తాత్పర్యము : జ్యోతి ష్టోమమునందలి స్తోత్రములందుఁగల ఋక్కులు దశ సంఖ్యాకము లగుటచే విరాట్ రూపమును పొందుచున్నవి. మిగిలిన గోష్టోమాయుష్టోమములలోని గోష్టోమము ఒక ఋక్కుచే అధికమగుచున్నది. అనఁగా గోష్టోమములోని స్తోత్రములందలి ఋక్కులు ఏకాదశ సంఖ్యాకము లగుటచే దశసంఖ్యకంటె ఒకసంఖ్య అధికముగా నున్నదని భావము. ఆయుష్టోమము ఒక సంఖ్యచే తక్కువైనది. అనఁగా ఆయుష్టోమ గతస్తోత్రీయ ఋక్కులు నవసంఖ్యాకము లగుటచే దశసంఖ్యకంటె ఒకసంఖ్య తక్కువైనది. కనుక జ్యోతిష్టోమము స్వర్గలోకాత్మకమే యగుచున్నది. విరాట్టు బలరూపము. అందువలన ప్రథమమున జ్యోతిష్టోమము ననుష్ఠించిన సత్రయజ్వలు నిశ్చయముగ బలమును పొందుదురు. అప్పుడు వారు ఆఁకలిచే కలుగునట్టి బాధను పొందరు. సంవత్సర క్రతువు ననుష్ఠించు యజ్వలు అనుష్ఠాన ప్రయాస బాహుళ్యముచే సాధారణముగ ఆఁకలిచే బాధకలిగినవారివలె నుందురు కదా! ఇచట అగ్నిష్టోమరూపమైన జ్యోతిష్టోమముయొక్క ప్రాథమ్యము ప్రశంసించఁబడినది.

3. అర్థము : అభితః=చక్రరూపమైన అభిప్లవ షడహమున కంతటను ఉంటున్న (ఆద్యంత దినములం దనుష్ఠేయములైన), తౌ అగ్నిష్టోమౌ=జ్యోతిశ్శబ్దాభిధేయములైన ఆ యగ్నిష్టోమములు, ప్రధీ=ప్రధీ శబ్ద వాచ్యములైన రెండు ఫలకముల వంటివి. ఉక్థ్యాః=ఉక్థ్య రూపములైన, తత్=ఆ నాలుగు క్రతువుల సముదాయము, మధ్యే=చక్రరూపమైన అభిప్లవ షడహముయొక్క మధ్యమందు, నభ్యమ్=నాభిస్థానీయ మైనది. తత్ ఏతత్=ఆ యీ అభిప్లవ షడహ రూపము, పరియత్=పునః ప్రవర్తమానమై, దేవచక్రమ్=దేవచక్రముగా, ఉచ్యతే=చెప్పఁబడుచున్నది. ఏతేన షడహేన యన్తి యత్=ఈ దేవచక్రరూపమైన షడహముచేత యజమానులు అనుష్ఠానమును చేయునెడల, దేవచక్రమేవ=దేవచక్రమునే, సమారోహన్తి=బాగుగ నారోహింతురు. (తత్=ఆ యారోహణము,) అరిష్ట్యై=హింసా రాహిత్యముకొఱకు, భవతి=అగుచున్నది. తే=హింసారహితులైన ఆ యజమానులు, స్వస్తి=క్షేమమును, సమశ్నుతే=పొందుచున్నారు.

తాత్పర్యము : జ్యోతిష్టోమ గోష్టోమాయుష్టోమాహస్సులు అనులోమ ప్రతిలోమ విధానముచే అభిప్లవ షడహ మగును. అనఁగా అనులోమ విధమున ప్రథమ ద్వితీయ తృతీయాహస్సులందు వరుసగా జ్యోతిష్టోమము, గోష్టోమము, ఆయుష్టోమము, అను క్రతువులు అనుష్ఠించఁబడును. ప్రతిలోమవిధముగ చతుర్థపంచమ షష్ఠాహస్సులందు వరుసగా ఆయుష్టోమ గోష్టోమ జ్యోతిష్టోమము అనుష్ఠించఁబడును. ఈ యాఱు అహస్సులకు అభిప్లవ షడహమని పేరు. ఈ షడహము రథచక్రము వంటిది. రథచక్రము మూఁడు ఫలకములచే ఏర్పడును. ఈ చక్రమునకు ఉభయపార్శ్వములందుఁగల రెండు ఫలకములు ప్రధు లనఁబడును. మధ్యఫలకము నాభి స్థానీయమైనది. రథచక్రమువంటి అభిప్లవ షడహము యొక్క ఆద్యంతములందు (ఉభయ పార్శ్వములందు) అనుష్ఠించఁబడునట్టి జ్యోతిష్టోమాభిధేయములైన అగ్నిష్టోమములు రెండు ప్రధులవంటివి. షడహముయొక్క మధ్యమున అనుష్ఠించఁబడునట్టి గోష్టోమాయుష్టోమములు, ఆయుష్టోమ గోష్టోమములనెడి ఉక్థ్యరూపక్రతువులు నాలుగును రథచక్ర రూప షడహమునకు నాభిస్థానీయము లగును. ఇటువంటి అభిప్లవ షడహ రూపము పునః ప్రవర్తమానమై దేవచక్ర మనఁబడుచున్నది.

యజమానులు ఈ దేవచక్రరూపమైన షడహముచే అనుష్ఠానమును చేయునెడల వారు దేవచక్రమునే యధిరోహించినవారగుదురు. ఆ దేవచక్రారోహణము హింసారాహిత్యమునకు కారణమగును. హింసారహితులైన ఆ యజమానులు బాగుగ క్షేమము నొందుదురు. ఇచట అనులోమ ప్రతిలోమ గతములైన జ్యోతిష్టోమ గోష్టోమాదులచే ఏర్పడిన యభిప్లవ షడహము రథచక్రముగా విధించఁబడినది.

4. అర్థము : షడహేన=పూర్వోక్త షడహముచే, (యే=ఏ యజమానులు,) యన్తి=అనుష్ఠానము చేయుచున్నారో, ఋతవః=ఋతువులు, షట్ వై=షట్సంఖ్యాకములే కనుక, తే=వారు, ఋతుషు=ఋతువులందు, ప్రతితిష్ఠన్త్యేవ=నిశ్చయముగ ప్రతిష్ఠితు లగుచున్నారు.

తాత్పర్యము : ఋతువులు షట్సంఖ్యాకములే కనుక, పూర్వోక్త షడహముచే అనుష్ఠానము చేయు యజమానులు ఆఱు ఋతువులందు నిశ్చయముగ ప్రతిష్ఠితు లగుదురు. ఆ యా ఋతుఫలముల ననుభవించుచుందురని భావము. మఱల ఇచట షడహము ప్రశంసించఁబడినది.

5. అర్థము : ఉభయతో జ్యోతిషా=ఆనులోమ్య ప్రాతిలోమ్యముల ననుసరించి యాద్యంతములం దుభయములందును జ్యోతిష్టోమము కల షడహముచే, యన్తి=అనుష్ఠానము చేయవలెను. [ఏవం కృతే సతి=ఈ విధముగ షడహముచే ననుష్ఠానము చేయఁబడినది కాఁగా, తే=ఆ యజమానులు, సువర్గే లోకే=స్వర్గలోకమునందు, ఉభయతః ఏవ=ప్రవేశకాలమందు, ఫలావసాన కాలమందును, ప్రతితిష్ఠన్తః=అవజ్ఞ లేనివారై, యన్తి=సంచరించుచుందురు.]

తాత్పర్యము : జ్యోతి ర్గౌ రాయు రిత్యాది విధముగ ఆనులోమ్యమునందు షడహముయొక్క ఆదియందు జ్యోతిష్టోమ ముండును. ఆయు ర్గౌర్జ్యోతి రిత్యాది విధముగ ప్రాతిలోమ్యమునందు షడహముయొక్క అంతమునందు జ్యోతిష్టోమ ముండును. ఈ విధముగ నాద్యంతములైన యుభయములందును జ్యోతిష్టోమము కల షడహముచే అనుష్ఠించిన యజమానులు స్వర్గ ప్రవేశ సమయమునందు, ఫలావసానమునందును అవజ్ఞారహితులై సంచరించుచుందురు. ఇచట షడహమునకు అనులోమ ప్రతిలోమ రూప త్ర్యహాత్మకత్వము విధించఁబడినది.

6. అర్థము : ద్వౌ షడహౌ=రెండు షడహములు, భవతః=అనుష్ఠేయములు కావలెను. తాని=ఆ రెండు షడహములందలి అహస్సులు, ద్వాదశ అహాని=పంద్రెండు అహస్సులు, సంపద్యన్తే=సంపన్నము లగుచున్నవి. పురుషః=పురుషుఁడు, ద్వాదశః వై=పంద్రెండు అవయవ విశేషములు కలవాఁడే. (కథమితి చేత్=ఎట్లనఁగా:-) ద్వౌ సక్థ్యౌ=రెండు శ్రోణులు. ద్వౌ బాహూ=రెండు బాహువులు. ఆత్మా చ=మధ్య దేహమును. శిరశ్చ= శిరస్సును. చత్వారి అఙ్గాని=హస్తములు పాదములు కలసి నాలుగు అంగములు. స్తనౌ=స్తనములు రెండు, ద్వాదశౌ=ద్వాదశ సంఖ్యాపూరకములు. తత్=ఆ ద్వాదశాహములు, పురుషమ్ అను=పురుషు ననుసరించి, పర్యావర్తన్తే=పర్యావృత్తము లగుచున్నవి. సక్థ్యౌ=తొడలు. బాహూ=భుజములు.

తాత్పర్యము : సంవత్సర సత్రయాగమునందు రెండు షడహముల ననుష్ఠించవలెను. రెండు షడహములు పంద్రెండు అహస్సు లగును. పురుషుఁడు రెండు తొడలు, రెండు బాహువులు, రెండు హస్తములు, రెండు పాదములు, రెండు స్తనములు అనెడి పంద్రెండు అవయవ విశేషములు కలవాఁడు: కనుక ఈ ద్వాదశాహములు పురుషు ననుసరించి పర్యావృత్తములగుచుండును. ఇచట స్తనములు ద్వాదశ సంఖ్యా పూరకములుగా చెప్పఁబడినవి. ఇచట షడహమునకు ద్విరావృత్తి విధించఁబడినది.

7. అర్థము : త్రయః షడహాః=మూఁడు షడహములు, భవన్తి=అనుష్ఠేయములు కావలెను. తాని=ఆ మూఁడు షడహములు, ద్వాదశాహాని=పదునెనిమిది అహస్సులుగా, సంపద్యన్తే=ఏర్పడుచున్నవి. [ద్వేధా విభాగే సతి=ఆ పదునెనిమిది అహస్సులను రెండుగా విభజించగా,] అన్యాని=ఒక విభాగమునందలి అహస్సులు, నవ=నవ సంఖ్యాకములుగాను, అన్యాని=మఱియొక విభాగమునందలి ఇతరములైన యహస్సులు, నవ=నవ సంఖ్యాకములుగాను, భవన్తి=అగుచున్నవి. పురుషే=పురుషునియందు, ప్రాణాః=ప్రాణములు, నవ వై=నవ సంఖ్యాకములే. తత్ప్రాణాన్ అను=ఆ నవ సంఖ్యాక ప్రాణముల ననుసరించి, పర్యావర్తన్తే=మూఁడు షడహములు పర్యావర్తము లగుచుండును.

తాత్పర్యము : సంవత్సర సత్రయాగమునందు మూఁడు షడహముల ననుష్ఠించవలెను. ఆ మూఁడు షడహములు పదునెనిమిది అహస్సులుగా నేర్పడుచున్నవి. ఆ పదునెనిమిది అహస్సులను రెండుగా విభజించినచో ఒక భాగమునందు తొమ్మిది అహస్సులు, ఇంకొక భాగమునందు తొమ్మిది అహస్సులు ఉండును. పురుషునియందు ప్రాణములు నవచ్ఛిద్రములందు సంచరించుచుండుటచే నవసంఖ్యాకము లగుచున్నవి. ఈ నవసంఖ్యచేత నవచ్ఛిద్రగత ప్రాణముల ననుసరించి మూఁడు షడహములు పర్యావృత్తము లగుచున్నవి. పూర్వోక్త షడహమునకు నిచట తృతీయావృత్తి విధించఁబడినది.

8. అర్థము : చత్వారః=నాలుగు, షడహాః=షడహములు, భవన్తి=అనుష్ఠేయములు కావలెను. తాని=అవి, చతుర్వింశతిః=ఇరువది నాలుగు, అహాని=అహస్సులు, సంపద్యన్తే=అగుచున్నవి. చతుర్వింశతిః అర్ధమాసాః=ఇరువది నాలుగు అర్ధమాసములు, సంవత్సరః=సంవత్సరము. సంవత్సరమ్ అను=సంవత్సరము ననుసరించి, పర్యావర్తన్తే=నాలుగు షడహములు పర్యావృత్తము లగుచున్నవి.

తాత్పర్యము : సంవత్సర సత్రయాగమునందు నాలుగు షడహములు అనుష్ఠేయములు కావలెను. ఆ నాలుగు షడహములు ఇరువది నాలుగు అహస్సు లగుచున్నవి. ఇరువది నాలుగు అర్ధమాసములు సంవత్సర మగును. ఆ సంవత్సరము ననుసరించి నాలుగు షడహములు పర్యావృత్తము లగుచున్నవి. మాసపూరణమునకై యీ నాలుగు షడహములతో కూడ పృష్ఠ్య షడహమును అధ్యాహారము చేసి చేర్చవలెను. అప్పుడు అయిదు షడహములు మాస మగును. ఇచట సర్వమాసానుష్ఠానము విధించఁబడినది.

9. అర్థము : ప్రతిష్ఠాయాః=ప్రతిష్ఠా హేతువైన మాసముకంటె, వర్షీయాన్=అత్యధికమైన, సంవత్సరః=సంవత్సరము, ప్రతిష్ఠితః ఇతి ఖలు వై ఆహుః=ప్రతిష్ఠితమని కదా! కొందఱు చెప్పుచున్నారు. మాసః బ్రాహ్మణమ్=మాస ప్రతిపాదకమైన బ్రాహ్మణ వాక్యము, యావత్ అస్తి=ఎంత మాత్రము కలదో, ఏతావదేవ=ఇదియే, సంవత్సరస్య బ్రాహ్మణమ్=సంవత్సరమునకు ప్రతిష్ఠా ప్రతిపాదకమైన బ్రాహ్మణ వాక్యము. మాసి మాసి=ప్రతిమాసమునందు, (అనుతిష్ఠన్తః యజమానాః=అనుష్ఠించుచున్న యజమానులు,) ప్రతితిష్ఠన్తః=ఆ యా మాసమునందు ప్రతిష్ఠితులగుచున్నవారై, యన్తి=క్రమముగ సంవత్సరమును పొందుచున్నారు.

తాత్పర్యము : పూర్వోక్తన్యాయముచే మాసము ఒకటియే ప్రతిష్ఠితము. సంవత్సరము ప్రతిష్ఠా హేతువైన మాసముకంటె అత్యధికమైనది కనుక, ప్రతిష్ఠితము కాదని కదా! కొందఱు చోద్యముగ చెప్పుచున్నారు. మాసము ప్రతిష్ఠా హేతువని చెప్పిన బ్రాహ్మణ వాక్యమే సంవత్సరమునకును ప్రతిష్ఠా ప్రతిపాదక మగుచున్నది. కనుక ప్రతిమాసము అనుష్ఠించుచున్న యజమానులు ఆ యా మాసమునందు ప్రతిష్ఠితులై క్రమముగ సంవత్సరమును పొందుదురు (సంవత్సరమునందు ప్రతిష్ఠితు లగుదురు). ఇచట పూర్వోక్తములైన మూఁడు ఆవృత్తులతో కూడ షడహమునకు చతుర్థావృత్తి విధించఁబడినది.

ఏకాదశానువాకము సమాప్తము.

అథ సప్తమకాణ్డే చతుర్థ ప్రపాఠకే ద్వాదశోఽనువాకః

మూలము: [1]మేషస్త్వా పచతైరవతు లోహితగ్రీవశ్ఛాగైః శల్మలిర్వృద్ధ్యా పర్ణో బ్రహ్మణా ప్లక్షో మేధేన న్యగ్రోధశ్చమసై

రుదుమ్బర ఊర్జా గాయత్రీ ఛన్దోభి స్త్రివృత్స్తోమై [2]రవన్తీః స్థావన్తీస్త్వాఽవన్తు ప్రియం త్వా ప్రియాణాం

వర్షిష్ఠ మాప్యానాం నిధీనాం త్వా నిధిపతిగ్ం హవామహే వసో మమ (౧) ॥

[మేషః షట్త్రిగ్ంశత్ ।]

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం సప్తమాష్టకే చతుర్థప్రపాఠకే ద్వాదశోఽనువాకః ॥౧౨॥

వేదార్థదీపిక

అవతారిక : ఏకాదశానువాకమునందు సంవత్సర గతములైన సర్వమాసములందును అనుష్ఠేయములైన అహస్సులు విహితములైనవి. ఈ ద్వాదశాద్యనువాకములందు అశ్వమేధాంగ మంత్రములు చెప్పఁబడుచున్నవి.

1. అర్థము : [హే అశ్వ!=ఓ యశ్వమా!,] మేషః=పొట్టేలు, పచతైః=హవిస్సుగా పచనీయములైన అల్పములైన హవిర్విశేషములచే, త్వా=నిన్ను, అవతు=రక్షించుఁగాక. లోహితగ్రీవః=లోహిత వర్ణపు కంఠము కల మేఁకపోతు, ఛాగైః=ఇతరములైన మేఁకలతో కూడ. త్వా, అవతు. శల్మలిః=శల్మలి అనెడి అత్యున్నత వృక్షవిశేషము, వృద్ధ్యా=స్వకీయ వృద్ధితో కూడ, త్వా, అవతు. పర్ణః=మోదుగు చెట్టు (పలాశ వృక్షము), బ్రహ్మణా=స్వాభిమానియైన, బ్రహ్మ తో కూడ, లేదా - మంత్రముతో కూడ, త్వా అవతు. ప్లక్షః=జువ్విచెట్టు లేదా - రావిచెట్టు, (ఇది యజ్ఞియములైన సాధనములలో ముఖ్యమైనది.) మేధేన=యజ్ఞముతో కూడ, త్వా, అవతు. న్యగ్రోధః= మఱ్ఱిచెట్టు, లేదా - జమ్మిచెట్టు, చమసైః=స్వకార్యములైన చమస పాత్రములతో కూడ, త్వా, అవతు. ఉదుమ్బరః=మేడిచెట్టు, ఊర్జా=స్వకీయ ఫలముతోకూడ, త్వా, అవతు. గాయత్రీ=గాయత్రీ ఛందస్సు, ఛన్దోభిః= ఇతరములైన త్రిష్టుభాది ఛందస్సులతో కూడ, త్వా, అవతు త్రివృత్=త్రివృత్ స్తోమము, స్తోమైః=ఇతరములైన పంచదశాది స్తోమములతో కూడ, త్వా, అవతు.

తాత్పర్యము : అశ్వమేధ యాగమునందు ఒక యశ్వము ఆలంభనము చేయఁబడును. ఆలంభితమైన ఆ యశ్వ మిచట సంబోధించఁబడినది. ఓ యశ్వమా! మేషాదులు ఆ యా పదార్థములచే నిన్ను రక్షించుఁగాక. శేషము అర్థమునందు వివరించఁబడినది. ఇచట చెప్పఁబడిన వన్నియు యజ్ఞమునం దుపయోగించఁబడు నట్టివి. ఈ మంత్రములను పఠించుచు నగ్నికి ప్రదక్షిణము చేయుచుండఁగా అయాన్యము లనెడి హోమములు చేయవలెను. హోమమంత్రములు 13,14 అనువాకములందు చెప్పఁబడును.

2. అర్థము : [హే రాజపత్న్యః=ఓ రాజపత్నులారా!, యూయమ్=మీరు,] అవన్తీః=అశ్వమును పాలించువారుగా, స్థ=ఉండుఁడు. [హే అశ్వ!=ఓ యశ్వమా!], త్వా=నిన్ను, అవన్తీః=పాలించునట్టి రాజపత్నులు, అవన్తు=రక్షింతురు గాక. మమ=నన్ను, వసో=నివసింపఁజేయునట్టి ఓ యశ్వమా!, ప్రియాణామ్=ఇష్టములైన వానిలో, ప్రియమ్=మిక్కిలి ఇష్టమైన,

త్వా=నిన్ను, హవామహే=ఆహ్వానించుచున్నాము. ఆప్యానామ్=కామ్య ప్రాప్తి హేతువులలో, వరిష్ఠమ్=మిక్కిలి వృద్ధమైన, త్వా=నిన్ను, హవామహే. నిధీనామ్=శంఖ పద్మాది నిధులలో, నిధిపతిమ్=అత్యధికమైన నిధికి పాలయితవైన, త్వా=నిన్ను, హవామహే.

తాత్పర్యము : ఓ రాజపత్నులారా మీరు ఆలంభితమైన ఈ యశ్వమేధాశ్వమునకు పాలకురాండ్రుగా ఉండుఁడు. ఓ యశ్వమా! నిన్ను పాలించునట్టి రాజపత్నులు నిన్ను రక్షింతురు గాక. మమ్ము నివసింపఁజేయునట్టి ఓ యశ్వమా! నీవు ప్రియములైన వానిలో మిక్కిలి ప్రియమైన దానవు. కామ్యములను పొందుటలో హేతువులైన వానిలో నీవు మిక్కిలి వృద్ధమవు. శంఖ పద్మాది నిధులలో అత్యంతము అధికమైన నిధికి పాలయితవు. అటువంటి నిన్ను ఆహ్వానించుచున్నాము. రాజపత్నులు అశ్వమేధమందు ఆలంభితమై యున్న అశ్వమునకు ఉపచారము చేయవలెను. ఉపచార పద్ధతి కల్పసూత్రమునందు వివరించఁబడినది.

ద్వాదశానువాకము సమాప్తము

అథ సప్తమకాణ్డే చతుర్థప్రపాఠకే త్రయోదశోఽనువాకః

మూలము: [1] కూప్యాభ్యః స్వాహా కూల్యాభ్యః స్వాహా వికర్యాభ్యః స్వాహాఽవట్యాభ్యః స్వాహా ఖన్యాభ్యః స్వాహా హ్రద్యాభ్యః స్వాహా సూద్యాభ్యః స్వాహా సరస్యాభ్యః స్వాహా వైశన్తీభ్యః స్వాహా పల్వల్యాభ్యః స్వాహా వర్ష్యాభ్యః స్వాహాఽవర్ష్యాభ్యః స్వాహా హ్రాదునీభ్యః స్వాహా పృష్వాభ్యః స్వాహా స్యన్దమానాభ్యః స్వాహా స్థావరాభ్యః స్వాహా నాదేయీభ్యః స్వాహా సైన్ధవీభ్యః స్వాహా సముద్రియాభ్యః స్వాహా సర్వాభ్యః స్వాహా (౧)॥

[కూప్యాభ్యశ్చత్వారిగ్ంశత్ ।]

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం సప్తమాష్టకే చతుర్థప్రపాఠకే త్రయోదశోఽనువాకః ॥౧౩॥

వేదార్థదీపిక

1. అర్థము : కూప్యాభ్యః=నూతియందలి ఉదకములకొఱకు, స్వాహా=ఈ యన్నరూప హవిస్సు హుతమగుఁగాక (అర్పింపఁబడిన దగుఁగాక). కూల్యాభ్యః=నదుల ఒడ్డులందలి ఉదకములకొఱకు, స్వాహా. వికర్యాభ్యః=భూ వివరమునందలి ఉదకములకొఱకు, స్వాహా. అవట్యాభ్యః=గర్తమునందలి (గుంటయందలి) ఉదకములకొఱకు, స్వాహా. ఖన్యాభ్యః=ఖననముచేత (త్రవ్వుటచేత) ఏర్పడిన ఉదకములకొఱకు, స్వాహా. హ్రదాభ్యః=మడుగునందలి యుదకములకొఱకు, స్వాహా. సూద్యాభ్యః=బురదయందలి (పంకమునందలి) ఉదకములకొఱకు, స్వాహా. సరస్యాభ్యః=సరస్సు (కొలను) నందలి యుదకములకొఱకు, స్వాహా. వైశన్తీభ్యః=నదుల దరులందు మాటిమాటికి ప్రవేశించినట్టి యుదకములకొఱకు, స్వాహా. పల్వల్యాభ్యః=పడియయందలి (చిన్న పల్లమునందలి) యుదకములకొఱకు, స్వాహా. వర్ష్యాభ్యః=వర్షమువలన కలిగిన ఉదకముల కొఱకు, స్వాహా. అవర్ష్యాభ్యః=వర్షాపేక్ష లేకయే భూమియందు ఉన్నటువంటి యుదకములకొఱకు, స్వాహా. పృష్వాభ్యః=అవశ్యాయ జన్యములైన యుదకములకొఱకు, స్వాహా. స్యన్దమానాభ్యః=ప్రవాహరూపములైన ఉదకముల కొఱకు, స్వాహా. స్థావరాభ్యః=ఒకచోట నిలకడగ నుండునట్టి యుదకములకొఱకు, స్వాహా. నాదేయీభ్యః=నదులందలి యుదకములకొఱకు, స్వాహా. సైన్ధవీభ్యః=పుంనదమునందలి యుదకములకొఱకు, స్వాహా. సముద్రియాభ్యః=సముద్రోదకములకొఱకు, స్వాహా. సర్వాభ్యః=అనుక్తములైన సర్వోదకములకొఱకు, స్వాహా=ఈ అన్నరూప హవిస్సు హుతమగుఁగాక.

తాత్పర్యము : ఇవి యిరువది మంత్రములు. 'స్వాహా' వఱకుఁగల భాగము ఒక మంత్రము. ఈ మంత్రములను పఠించుచు అన్న హోమములు చేయవలెను. తాత్పర్యము స్పష్టము.

త్రయోదశానువాకము సమాప్తము.

అథ సప్తమకాణ్డే చతుర్థప్రపాఠకే చతుర్దశోఽనువాకః

మూలము: [1] అద్భ్యః స్వాహా వహన్తీభ్యః స్వాహా పరివహన్తీభ్యః స్వాహా సమన్తం వహన్తీభ్యః స్వాహా శీఘ్రం వహన్తీభ్యః స్వాహా శీభం వహన్తీభ్యః స్వాహోగ్రం వహన్తీభ్యః స్వాహా భీమం వహన్తీభ్యః స్వాహాఽమ్భోభ్యః స్వాహా నభోభ్యః స్వాహా మహోభ్యః స్వాహా సర్వస్మై స్వాహా (౧) ॥

[అద్భ్య ఏకాన్న విగ్ంశత్ ।]

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం సప్తమాష్టకే చతుర్థప్రపాఠకే చతుర్దశోఽనువాకః ॥౧౪॥

వేదార్థదీపిక

1. అర్థము : అద్భ్యః=సాధారణోదకములకొఱకు, స్వాహా=ఈ అన్నరూప హవిస్సు హుతమగుఁగాక. వహన్తీభ్యః=ప్రవాహ రూపములైన యుదకములకొఱకు, స్వాహా. పరివహన్తీభ్యః=వలయాకారముగ సుడియందుఁగల యుదకములకొఱకు, స్వాహా. సమన్తం వహన్తీభ్యః=(భూమి సమతల మగుటచే) అంతటను ప్రవహించుచున్న యుదకములకొఱకు, స్వాహా. శీఘ్రం వహన్తీభ్యః=(ఎక్కువ పల్లమునందు) శీఘ్రముగ ప్రవహించుచున్న యుదకముల కొఱకు, స్వాహా. శీభం వహన్తీభ్యః=(కొంచెము పల్లమునందు) శోభనముగ ప్రవహించుచున్న యుదకములకొఱకు, స్వాహా. ఉగ్రం వహన్తీభ్యః=(పర్వతాగ్రమునుండి అధోభాగమునందు పడుచుండుటచే) భయంకరముగ ప్రవహించుచున్న యుదకములకొఱకు, స్వాహా. భీమం వహన్తీభ్యః=(కనఁబడుచున్న మొసళ్లు మొదలగు జంతువులు కలిగియుండుటచే) భయంకరముగ ప్రవహించుచున్న యుదకములకొఱకు, స్వాహా. అమ్భోభ్యః=భూలోకమునందలి యుదకములకొఱకు, స్వాహా. నభోభ్యః=అంతరిక్షమునందలి యుదకములకొఱకు, స్వాహా. మహోభ్యః=ద్యులోకమునందలి యుదకములకొఱకు, స్వాహా. సర్వస్మై=సమస్తమైన యుదక స్వరూపముకొఱకు, స్వాహా.

తాత్పర్యము : తాత్పర్యము స్పష్టము. ఇవి పన్రెండు మంత్రములు. ఈ మంత్రములను పఠించుచు అన్న హవిస్సును హోమము చేయవలెను. పూర్వానువాకమునందును ఈ యనువాకమునందును విహితమైన హోమమునకు 'అపాంహోమ'మని వ్యవహారము. ఈ మంత్రములందలి అంభో నభో మహశ్శబ్దములచే వరుసగా పృథివ్యంతరిక్ష ద్యులోకములందలి యుదకములు చెప్పఁబడినవి. ఇందుకు "అయం వై లోకోఽమ్భాగ్ంసి," "అన్తరిక్షం వై నభాగ్ంసి" అసౌ వై లోకో మహాగ్ంసి" అను బ్రాహ్మణము ప్రమాణము.

చతుర్దశానువాకము సమాప్తము.

అథ సప్తమకాణ్డే చతుర్థప్రపాఠకే పఞ్చదశోఽనువాకః

మూలము: [1]యో అర్వన్తం జిఘాగ్ంసతి తమభ్యమీతి వరుణః । [2]పరో మర్తః పరః శ్వా । [3]అహం చ త్వం చ వృత్రహన్త్సం బభూవ సనిభ్య ఆ । అరాతీవా చిదద్రివోఽను నౌ శూర మగ్ంసతౌ భద్రా ఇన్ద్రస్య రాతయః । [4]అభి క్రత్వేన్ద్ర భూరధ జ్మన్న తే వివ్యఙ్మహిమానగ్ం రజాగ్ంసి । స్వేనా హి వృత్రగ్ం శవసా జఘన్థ న శత్రురన్తం వివిదద్యుధా తే (౧) ॥

[వివిదద్వే చ ।]

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం సప్తమాష్టకే చతుర్థప్రపాఠకే పఞ్చదశోఽనువాకః ॥౧౫॥

వేదార్థదీపిక

అవతారిక : పూర్వానువాకములందు రెండింటియందు 'అపాంపోమ' మంత్రము లభిహితము లైనవి. ఈ పంచదశానువాకమునందు శ్వప్రహారము చెప్పఁబడుచున్నది. శ్వ ప్రహారము=కుక్కను కొట్టుట. శ్వానము=కుక్క.

1. అర్థము : యః=ఏ శ్వానము, అర్వన్తమ్=అశ్వమును, జిఘాంసతి=చంపుట కిచ్ఛయించుచున్నదో, తమ్=ఆ శ్వానమును, వరుణః=జలాధిపతియైన వరుణుఁడు, అభ్యమీతి=అంతటను రోగగ్రస్తమును చేయుచున్నాఁడు.

తాత్పర్యము : జలమునందు మునిగియున్న అశ్వమును ఏ శ్వానము స్వయముగ జలమునందు ప్రవేశించి చంప నిచ్ఛయించునో, ఆ శ్వానమును జలాధిపతియగువరుణదేవుఁడు అంతటను రోగగ్రస్తమునుగా చేయును. ఈ మంత్రము చదువుచుండఁగా పౌంశ్చలేయుఁడు (అంకుటాలి కొడుకు) రోఁకలితో శ్వానమును కొట్టవలెను.

2. అర్థము : పరః శ్వా=ప్రబలమైన శ్వానము, పరః మర్తః అస్తు=అనంతరము పోయి మరణించుఁగాక.

తాత్పర్యము : పూర్వ మంత్రోక్తవిధముగ రోఁకలితో కొట్టఁబడిన శ్వానము తాడనానంతరము కొంతదూరము పోయి మరణించుఁగాక.

3. అర్థము : హే వృత్రహన్!=ఓ యజమానుఁడా!, త్వం చ=నీవును, అహం చ=బ్రహ్మనైన నేనును, సనిభ్యః=బహువిధ ద్రవ్యముల లాభము సిద్ధించటకై, ఆసంబభూవ=అంతటను కలిసికొందుము గాక. హే అద్రివః!=పర్వత సదృశ వజ్రముకల యింద్రునివంటి ఓ యజమానుఁడా!, హే శూర!=ఓ శౌర్యవంతుఁడా! అరాతీవా చిత్=హవిర్దాన వంతులము కానివార మైనను, నౌ=మమ్ము, ఇన్ద్రస్య=దేవాధిపతియగు నింద్రునియొక్క, భద్రాః రాతయః=మంగళకరములైన ఫలదానములు, అనుమంసతౌ=అంగీకరించుఁగాక (మమ్ముఁగూర్చి వచ్చుఁగాక).

తాత్పర్యము : యజమానుఁడు శత్రుహనన విషయమున నింద్రునితో సమానుఁడుగా వర్ణించఁబడెను. ఇంద్రసమానుఁడవైన ఓ యజమానుఁడా! నీవు బ్రహ్మనైన నేను ఉభయులము బహువిధ ద్రవ్యలాభసిద్ధికై కలసికొందము. పర్వత సమాన

వజ్రాయుధముగలవాఁడు ఇంద్రుఁడు. అట్టి యింద్రరూపుఁడవైన ఓ యజమానుఁడా! మన ముభయులము హవిర్దానవంతులము కానివారమైనను ఇంద్రునియొక్క మంగళకరములైన ఫలదానములు - అనఁగా ఇంద్రదత్తములైన ఫలములు మనలను పొందుఁగాక. బ్రహ్మయను ఋత్విజుఁడు ఈ మంత్రమును పఠించుచు యజమాన హస్తమును పట్టుకొనవలెను. ఇంద్రుఁడు వృత్ర సంహర్త. యజమానుఁడు శత్రు సంహర్త. అశ్వమేధయాగ కర్త క్షత్రియుడు రాజు కనుక రాజు యుద్ధములు చేసి శత్రువులను సంహరించుట ప్రసిద్ధము. ఆ విషయమున యజమానుఁడు ఇంద్రునితో పోల్చబడెను.

పంచదశానువాకము సమాప్తము.

అథ సప్తమకాణ్డే చతుర్థప్రపాఠకే షోడశోఽనువాకః

మూలము: [1]నమో రాజ్ఞే నమో వరుణాయ నమోఽశ్వాయ నమః ప్రజాపతయే నమోఽధిపతయేఽధిపతి రస్యధిపతిం మా కుర్వధిపతిరహం ప్రజానాం భూయాసం మాం ధేహి మయి ధేహ్యుపాకృతాయ స్వాహాఽఽలబ్ధాయ స్వాహా హుతాయ స్వాహా (౧) ।

[నమ ఏకాన్నత్రిగ్ంశత్ ।]

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం సప్తమాష్టకే చతుర్థప్రపాఠకే షోడశోఽనువాకః ॥౧౬॥

వేదార్థదీపిక

అవతారిక : పంచదశానువాకమునందు శ్వ ప్రహారము విహితమైనది. ఈ షోడశానువాకమునందు 'యవ్య'నామక హోమము విధించఁబడుచున్నది.

1. అర్థము : రాజ్ఞే=సోమదేవునికొఱకు, నమః=నమస్కారము. వరుణాయ=వరుణదేవునికొఱకు, నమః. అశ్వాయ=అశ్వము కొఱకు, నమః. ప్రజాపతయే=ప్రజాపతికొఱకు, నమః. అధిపతయే=ధర్మదేవతకొఱకు, నమః. [హే ధర్మదేవ!=ఓ ధర్మదేవా!, త్వమ్=నీవు,] అధిపతిః=అధిపతివి, అసి=అగుచున్నావు. మా=నన్ను, అధిపతిమ్=అధిపతినిగా, కురు=చేయుము. (త్వత్ప్రసాదాత్=నీయనుగ్రహమువలన,) అహమ్=నేను, ప్రజానామ్=ప్రజలకు, అధిపతిః=అధిపతిని, భూయాసమ్=అగుదును. మామ్=నన్ను, ధేహి=ప్రజల యాధిపత్యమునందు స్థాపించుము. మయి=నాయందు, ధేహి=ఆ ప్రజలను పాలనీయులనుగా స్థాపించుము. ఉపాకృతాయ=ఉపాకరణము చేయఁబడిన యశ్వముకొఱకు, స్వాహా=ఈ యన్నరూప హవిస్సు హుతమగుఁగాక (సమర్పిత మగుఁగాక). ఆలబ్ధాయ=ఆలంభము చేయఁబడిన యశ్వముకొఱకు, స్వాహా. హుతాయ=హుతమైన యశ్వము కొఱకు, స్వాహా.

తాత్పర్యము : సోమ, వరుణ, అశ్వ, ప్రజాపతి, ధర్మదేవతలకు నమస్కారము. ఓ ధర్మదేవా! నీవు అధిపతివి. నన్నుఁగూడ నధిపతిని చేయుము. నీ యనుగ్రహమువలన నే నధిపతి నగుదును. నన్ను ప్రజల యాధిపత్యమునందు స్థాపించుము. ఆ ప్రజలను నా పాలనమునందు పాలనీయులనుగా నుంచుము. ఇంతవఱకు ఆఱు మంత్రములు. యవ్య నామకములైన ఈ యాఱు మంత్రములచే అన్నహోమములు చేయవలెను. అశ్వమేధమునం దశ్వమును ప్రథమమున ఉపాకరణము (మంత్రములచే సంస్కారము) చేసి పిమ్మట దాని నాలంభనము చేసి యనంతరము దాని హవిస్సును హోమము చేయుదురు. ఈ మూఁడు దశలలో ఉన్నటువంటి యశ్వముకొఱకు అన్నరూప హవిస్సు హుత మగుఁగాక. ఇవి మూఁడు మంత్రములు. ఈ మూఁడు మంత్రములచేతను అనఁగా "ఉపాకృతాయ స్వాహా" అను మంత్రముచే ఉపాకృతాశ్వమునందును, "ఆలబ్ధాయ స్వాహా" అను మంత్రముచే ఆలబ్ధాశ్వమునందును, "హుతాయ స్వాహా" అను

మంత్రముచే హుతమైన యశ్వమునందును అన్నహోమము చేయవలెనని "ఉపాకృతాయ స్వాహేత్యుపాకృతే జుహోతీ" త్యాది బ్రాహ్మణము ఈ హోమములను విధించినది. "ధర్మో వా అధిపతిః" అను బ్రాహ్మణము ననుసరించి యిచట అధిపతి శబ్దమునకు ధర్మదేవుఁడని యర్థము వ్రాయఁబడినది.

షోడశానువాకము సమాప్తము.

అథ సప్తమకాణ్డే చతుర్థప్రపాఠకే సప్తదశోఽనువాకః

మూలము: [1]మయోభూర్వాతో అభి వాతూస్రా ఊర్జస్వతీ రోషధీరా రిశన్తామ్ । పీవస్వతీ ర్జీవధన్యాః పిబన్త్వవసాయ పద్వతే రుద్ర మృడ । [2]యాః సరూపా విరూపా ఏకరూపా యాసా మగ్ని రిష్ట్యా నామాని వేద । యా అఙ్గిరస స్తపసేహ చక్రుస్తాభ్యః పర్జన్య మహి శర్మ యచ్ఛ । [3]యా దేవేషు తనువ మైరయన్త యాసాగ్ం సోమో విశ్వా రూపాణి వేద । తా అస్మభ్యం పయసా పిన్వమానాః ప్రజావతీ రిన్ద్ర (౧)గోష్ఠే రిరీహి । [4]ప్రజాపతి ర్మహ్యమేతా రరాణో విశ్వై ర్దేవైః పితృభిః సంవిదానః । శివాః సతీరుప నో గోష్ఠమాఽకస్తాసాం వయం ప్రజయా సగ్ంసదేమ । [5]ఇహ ధృతిః స్వాహేహ విధృతిః స్వాహేహ రన్తిః స్వాహేహ రమతిః స్వాహా [6]మహీమూ షు సుత్రామాణమ్ (౨) ।

[ఇన్ద్రాష్టౌ త్రిగ్ంశచ్చ ।]

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం సప్తమాష్టకే చతుర్థప్రపాఠకే సప్తదశోఽనువాకః ॥౧౭॥

వేదార్థదీపిక

అవతారిక : షోడశానువాకమునందు యవ్య నామక హోమ మభిహితమైనది. సప్తదశానువాకమునందు గవ్య నామక మంత్రములచే హోమ మభిహిత మగుచున్నది. ఇవి పది మంత్రములు. వీనిలో నాలుగు ఋక్కులు. నాలుగు యజుస్సులు. రెండు ఋక్కుల ప్రతీకములును కలవు.

1. అర్థము : మయోభూః=సుఖమును కలుగఁజేయునట్టి, వాతః=వాయువు, ఉస్రాః అభి=గోవుల నభిలక్షించి, వాతు=ప్రసరించుఁగాక. [ఏతాః=ఈ గోవులు,] ఊర్జస్వతీః=రసయుక్తములైన, ఓషధీః=ఓషధులను, ఆరిశన్తామ్=ఆస్వాదించుఁగాక. జీవధన్యాః=ప్రాణిజాతమున కర్హములైనవియు, (త్రాగుటకు యోగ్యములైనవియు), పీవస్వతీః=పుష్టికరములునగు ఉదకములను, పిబన్తు=త్రాగుఁగాక. హే రుద్ర!=ఓ రుద్రదేవా!, అవసాయ=రక్షించుటకు యోగ్యమైన, పద్వతే=పాదసంచారియగు పశువుకొఱకు, మృడ=సుఖమును కలుగఁజేయుము.

తాత్పర్యము : సుఖకరుఁడైన వాయువు గోవుల నుద్దేశించి ప్రసరించుఁగాక. అతివాతముచే నుపద్రవమును కలుగనీయక మంద వాతముచే సుఖము కలుగునట్లుగా ప్రసరించుఁగాక. ఈ గోవులు రసవంతములైన యోషధుల నాస్వాదించుఁగాక. ప్రాణిజాతమున కర్హములైనవియు (త్రాగుటకు యోగ్యము లైనవియు), పుష్టిరూప స్థౌల్యమును కలుగఁజేయునవియునగు నుదకములను త్రాగుఁగాక. ఓ రుద్రదేవా! రక్షించుటకు యోగ్యమైన పాదచారియగు పశువునకు సుఖమును కలుగఁజేయుము. జీవరూపం ధనం, జీవధనమ్=ప్రాణిజాత మిత్యర్థః. జీవధనమ్ అర్హన్తీతి, జీవధన్యాః=పాతుం యోగ్యాః ఆపః ఇత్యర్థః. పానేన పుష్టిరూపస్య స్థౌల్యస్య ప్రాపణాత్=పీవస్వత్యః అపః ఇత్యర్థః. పద్వతే=పాదసంచారిణే పశవే. ఇది ప్రథమ ఋక్కు.

2. అర్థము : యాః=ఏ గోవులు, సరూపాః=సమాన ప్రమాణ దేహములు కలవియో, విరూపాః=వివిధ వర్ణములు కలవియో, ఏకరూపాః=ఏక జాతి యుక్తములో, అగ్నిః=ఆహవనీయాది రూపుఁడైన అగ్ని, ఇష్ట్యా=యాగనిమిత్తముగ, యాసామ్=ఏ గోవులయొక్క, నామాని=నామములను, వేద=తెలిసికొనెనో, అఙ్గిరసః=మహర్షులు, తపసా=తపస్సుచే, యాః=ఈ గోవులను, ఇహ=భూమియందు, చక్రుః=స్థాపించిరో, హే పర్జన్య!=ఓ పర్జన్య దేవా! (మేఘమా!), తాభ్యః=ఆ గోవులకొఱకు, మహి శర్మ=గొప్ప సుఖమును, యచ్ఛ=ఒసఁగుము.

తాత్పర్యము : గోవులలో కొన్ని సమాన ప్రమాణముకల దేహములు కలిగియుండును. అవి వివిధ వర్ణములు కలిగి యుండును. ఏకజాతీయములై యుండును. ఆహవనీయాది రూపుఁడైన యగ్నిదేవుఁడు యజ్ఞముమూలమున 'సా విశ్వాయూః', 'సా విశ్వవ్యచాః', 'సా విశ్వకర్మా' ఇత్యాదులు గాని, 'ఇడే' 'రన్తే' 'అదితే' ఇత్యాదులు కాని అయిన వేదోక్తములైన వాని నామధేయములను తెలిసికొనియుండెను. మఱియు మహర్షులు తమ తపస్సామర్థ్యముచే వానిని ఈ భూమియందు స్థాపించిరి. ఓ పర్జన్యదేవా! నీవు ఆ గోవులకు గొప్ప సుఖమును కలుగఁజేయుము. ఇది ద్వితీయ ఋక్కు.

3. అర్థము : యాః=ఏ గోవులు, దేవేషు=దేవతలు, నిమిత్తభూతు లగుచుండఁగా, తనువమ్=శరీరమును, ఐరయన్త=భూమియందు ప్రవర్తింపఁజేసినవో, సోమః=సోమదేవుఁడు, యాసామ్=ఏ గోవులయొక్క, విశ్వా(ని) రూపాణి=శుక్ల కృష్ణాదులు, అల్పక్షీర బహుక్షీరాదులునైన సర్వరూపములను, వేద=తెలిసికొనెనో, హే ఇన్ద్ర!=ఓ యింద్రుఁడా!, పయసా=క్షీరముచేత, పిన్వమానాః=ప్రాణిజాతమును తృప్తిపఱచుచున్నవియు, ప్రజావతీః=బహువత్సములతో కూడినవియునగు, తాః=ఆ గోవులను, అస్మభ్యమ్=మా కొఱకు, గోష్ఠే=గోశాలయందు, రీరిహి=పొందించుము.

తాత్పర్యము : గోవులు దేవతలు కారణభూతులుగా శరీరమును భూమియందు ప్రవర్తింపఁజేసినవి. భూమియందు సంచరించుచున్నవని భావము. శుక్ల కృష్ణాది వర్ణములచేతను, అల్పక్షీర బహుక్షీరాదులచేతను వానిని సోమదేవుఁడు తెలిసికొనియుండెను. ఓ యింద్రా! ఆ గోవులు తమ క్షీరముచేత ప్రాణిజాతమును తృప్తి పఱచునట్టివి. అట్టి గోవులను మాకొఱకు గోశాలయందు ప్రవేశింపఁజేయుము. ఇది తృతీయ ఋక్కు.

4. అర్థము : ప్రజాపతిః=ప్రజాపతి, మహ్యమ్=నా కొఱకు, ఏతాః=ఈ పూర్వోక్త లక్షణములు గల గోవులను, రరాణః=ఇచ్చుచు, విశ్వైః దేవైః=సర్వదేవతలతోను, పితృభిః=పితృదేవతలతోను, సంవిదానః=ఐకమత్యమును పొందినవాఁడై, శివాః సతీః=బహుక్షీరము నొసఁగుటచే కల్యాణరూపములై యుంటున్న, ఏతాః=ఈ గోవులను, నః=మాయొక్క, గోష్ఠమ్ ఉపాకః=గోశాలను పొందించుఁగాక. వయమ్=మేము, తాసామ్=ఆ గోవులయొక్క, ప్రజయా=వత్స రూప ప్రజతో, సంసదేమ=కూడియుందుము.

తాత్పర్యము : ప్రజాపతి యజమానుఁడనైన నాకు ఈ పూర్వోక్తములైన గోవుల నొసఁగుచు, సర్వదేవతలతోడను, పితృదేవతలతోడను ఐకమత్యము నొందినవాఁడై బహుక్షీర ప్రదానముచే మంగళ స్వరూపములై యుంటున్న యీ గోవులను మా గోశాలయందు ప్రవేశపెట్టుఁగాక. మేము ఆ గోవులయొక్క వత్సరూప ప్రజతో (సంతానముతో) కూడియుందుము. ఇది చతుర్థ ఋక్కు.

5. అర్థము : 1. 'ఇహ ధృతిః స్వాహా.' 2. 'ఇహ విధృతిః స్వాహా'. 3. 'ఇహ రన్తిః స్వాహా.'. 4. 'ఇహ రమతిః స్వాహా'. ఈ నాలుగు యజుస్సులు "విభూర్మాత్రా" అనెడి అనువాకమునందు అశ్వపాద స్థానవిషయములుగా వ్యాఖ్యానించఁబడినవి.

6. అర్థము : 1. "మహీమూ షు", 2. "సుత్రామాణమ్" అను నివి రెండును రెండు ఋక్కులకు ప్రతీకలు. ఈ ఉభయము "వైశ్వానరో న ఊత్యా" అనుచోట వ్యాఖ్యానించఁబడినది. గవ్యనామకములైన ఈ పది మంత్రములచేత అన్నరూప హవిస్సును హోమము చేయవలెను.

సప్తదశానువాకము సమాప్తము.

అథ సప్తమకాణ్డే చతుర్థప్రపాఠకే ఽష్టాదశోఽనువాకః

మూలము: [1]కిగ్ం స్విదాసీ త్పూర్వచిత్తిః కిగ్ం స్విదాసీ ద్బృహద్వయః । కిగ్ం స్విదాసీ త్పిశఙ్గిలా కిగ్ం స్విదాసీ త్పిలిప్పిలా । [2]ద్యౌరాసీ త్పూర్వచిత్తిరశ్వ ఆసీద్బృహద్వయః । రాత్రిరాసీత్పిశఙ్గిలాఽవిరాసీ త్పిలిప్పిలా । [3]కః స్విదేకాకీ చరతి క ఉ స్విజ్జాయతే పునః । కిగ్ం స్విద్ధిమస్య భేషజం కిగ్ం స్విదావపనం మహత్ । [4]సూర్య ఏకాకీ చరతి (౧) చన్ద్రమా జాయతే పునః । అగ్ని ర్హిమస్య భేషజం భూమి రావపనం మహత్ । [5]పృచ్ఛామి త్వా పరమన్తం పృథివ్యాః పృచ్ఛామి త్వా భువనస్య నాభిమ్ । పృచ్ఛామి త్వా వృష్ణో అశ్వస్య రేతః పృచ్ఛామి వాచః పరమం వ్యోమ । [6]వేదిమాహుః పరమన్తం పృథివ్యా యజ్ఞమాహు ర్భువనస్య నాభిమ్ । సోమమాహు ర్వృష్ణో అశ్వస్య రేతో బ్రహ్మైవ వాచః పరమం వ్యోమ (౨) ॥

[సూర్య ఏకాకీ చరతి షట్చత్వారిగ్ంశచ్చ ।]

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం సప్తమాష్టకే చతుర్థప్రపాఠకేఽష్టాదశోఽనువాకః ॥౧౮॥

వేదార్థదీపిక

అవతారిక : సప్తదశానువాకమునందు గవ్యనామక హోమ మభిహితమైనది. ఈ యష్టాదశానువాకమునందు బ్రహ్మోద్యము చెప్పఁబడుచున్నది. ఇరువదియొక్క యూపములలో మధ్యమందున్నట్టి యూపము అగ్నిష్ఠ మనఁబడును. బ్రాహ్మణుల యొక్క ఉక్తి ప్రత్యుక్తిరూపమున జరుగునట్టి సంవాదమునకు బ్రహ్మోద్యమని పేరు. ఈ యనువాకమునందు హోతయొక్క ప్రశ్నవాక్యములకు (పృష్టములకు) బ్రహ్మయను ఋత్విజుఁడు సమాధాన మొసఁగును. ఆ సమాధాన వాక్యములకు ప్రతిజ్ఞాతములని వ్యవహారము.

1. అర్థము : హే బ్రహ్మన్!=ఓ బ్రహ్మా!, పూర్వచిత్తిః=పుట్టినవారికి జన్మప్రభృతికల జ్ఞానము, కింస్విత్=ఎటువంటిది, ఆసీత్=ఉండెను? బృహత్ వయః=అత్యంత కమనీయ వస్తువు, కింస్విత్ ఆసీత్=ఏదియై యుండెను? పిశఙ్గిలా=మిశ్రవర్ణము, కింస్విత్ ఆసీత్?=ఏది యుండెను? పిలిప్పిలా=ప్రకాశించుచున్న శ్వేత వస్తువు, కింస్విత్ ఆసీత్?=ఏదియై యుండెను? సామాన్యాభిప్రాయముచే ఇచట 'కిమ్' అని నపుంసకము నిర్దిష్ట మైనది.

తాత్పర్యము : 1. ఓ బ్రహ్మో! పుట్టిన ప్రాణులకు పుట్టుకనుండి ఎటువంటి జ్ఞానముండెను? 2. అత్యంత కమనీయ మైనదేది? 3. మిశ్రవర్ణమెటువంటిది? 4. ప్రకాశించుచున్న శ్వేతవస్తు వెటువంటిదై యుండెను? అని హోత బ్రహ్మయను ఋత్విజుని గూర్చి నాలుగు ప్రశ్నముల నడిగెను. బ్రహ్మోద్యమందు ఇది పృష్ట ఋక్కు. ఇది ప్రథమ ఋక్కు.

2\. అర్థము : ద్యౌః=దివి, పూర్వచిత్తిః=పూర్వజ్ఞానము కలది, ఆసీత్=అయెను. అశ్వః=అశ్వము, బృహత్ వయః=కమనీయ వస్తువుగా, ఆసీత్=ఉండెను. రాత్రిః=రాత్రి, పిశఙ్గిలా=మిశ్రవర్ణము కలదిగా, ఆసీత్=ఉండెను. అవిః=శ్రీ, పిలిప్పిలా=అతిప్రకాశము కలదిగా, ఆసీత్=ఉండెను.

తాత్పర్యము : 1. ద్యులోకమునందలి దేవతలు జన్మప్రభృతి పూర్వజ్ఞానము కలవా రగుటచే ద్యులోకమునందు పూర్వజ్ఞాన ముండును. ఇది ప్రథమ ప్రశ్నకు సమాధానము. 2. రాజులు సర్వప్రయత్నములుచేసి యశ్వములను సంపాదించుచుందురు కనుక, అశ్వము అత్యంత కమనీయమైన వస్తువు. ఇది రెండవ ప్రశ్నకు సమాధానము. 3. రాత్రియందు అంధకారము, నక్షత్రములయొక్కయు, చంద్రునియొక్కయు ప్రకాశము ఉండును కనుక రాత్రి మిశ్రవర్ణము కలది. ఇది మూఁడవ ప్రశ్నకు సమాధానము. 4. అవతి=రక్షతి, సర్వం ప్రాణి జాతమితి, అవిః=శ్రీః. సిరి సర్వప్రాణులను రక్షించును కనుక శ్రీ అతి ప్రకాశ మైనది. "శ్రీర్వై పిలిప్పిలా" అని బ్రాహ్మణము కూడ శ్రీ అతిప్రకాశము కలదని చెప్పినది. ఇది నాల్గవ ప్రశ్నకు సమాధానము. హోత అడిగిన నాలుగు ప్రశ్నలకు బ్రహ్మ ఈ ఋక్కునందు నాలుగు సమాధానములను చెప్పెను. ఇది ద్వితీయ ఋక్కు.

3\. అర్థము : ఏకాకీ=సహాయాంతరాపేక్ష లేనిదై, కింస్విత్=ఏది, చరతి?=సంచరించుచున్నది? కః ఉ స్విత్=ఏది, పునః=మాటి మాటికి, జాయతే?=శుక్లపక్షమున పుట్టుచున్నది? హిమస్య=శైత్యకృతమైన ఉపద్రవమునకు, కింస్విత్ భేషజమ్?=ఏది ఔషధము? ఆవపనమ్=విత్తనములను విత్తుటకు యోగ్యమైనది, మహత్=విశాలమైనది, కింస్విత్?=ఏది?

తాత్పర్యము : 1. లోకమునందు ఇతర సహాయము నపేక్షించక, ఆలస్య రహితముగ నేది సంచరించును? 2. శుక్ల పక్షమునందు మాటిమాటికి ఏది పుట్టుచుండును? 3. శైత్యకృతమైన ఉపద్రవమునకు ఏది ఔషధము? 4. విత్తనములను విత్తుటకు యోగ్యమైనదియు, విశాలమైనదియు ఏది? అని హోత యీ ఋక్కునందు నాలుగు ప్రశ్నల నడిగెను. ఇది మూఁడవ ఋక్కు.

4\. అర్థము : సూర్యః=సూర్యుఁడు, ఏకాకీ=సహాయాంతరాపేక్ష లేనివాఁడై, చరతి= సంచరించుచున్నాఁడు. చన్ద్రమాః=చంద్రుఁడు, పునః=మఱల, జాయతే=పుట్టుచున్నాఁడు. అగ్నిః=అగ్ని, హిమస్య=శైత్యకృతమైన ఉపద్రవమునకు, భేషజమ్=ఔషధము. భూమిః=భూమి, ఆవపనమ్=విత్తనములను విత్తుటకు యోగ్యమైన, మహత్=విశాలము. ఈ ఋక్కునందు బ్రహ్మ హోత ప్రశ్నలకు నాల్గింటికి నాలుగు సమాధానములను చెప్పెను. ఇది చతుర్థ ఋక్కు.

తాత్పర్యము : 1. సూర్యుఁడు సహాయాంతరాపేక్ష లేనివాఁడై సంచరించుచున్నాఁడు. 2. చంద్రుఁడు శుక్లపక్షమునందు మఱల మఱల పుట్టుచున్నాఁడు. 3. అగ్ని శైత్యకృతమైన ఉపద్రవమునకు ఔషధము. 4. విత్తనములను విత్తుటకు యోగ్యమైన విశాల పదార్థము భూమి. ఈ విధముగ హోత అడిగిన నాలుగు ప్రశ్నలకు బ్రహ్మ నాలుగు సమాధానములను చెప్పెను. ఇది నాల్గవ ఋక్కు.

5\. అర్థము : (హే బ్రహ్మన్=ఓ బ్రహ్మో!), త్వా=నిన్ను, పృథివ్యాః=పృథివికి, పరమ్ అన్తమ్=ఉత్కృష్టమైన అంతప్రదేశమును గూర్చి, పృచ్ఛామి=అడుగుచున్నాను. (తథా=ఆ విధముగ,) త్వా=నిన్ను, భువనస్య=సర్వలోకమునకు, నాభిమ్=నాభి స్థానీయ మైన వస్తువును గూర్చి, పృచ్ఛామి=అడుగుచున్నాను. (తథా=ఆ విధముగ,) త్వా=నిన్ను, వృష్ణః=పుంస్త్వమునందు అధికమైన, అశ్వస్య=అశ్వము యొక్క, రేతః=రేతస్థానీయమైన సారమైన వస్తువును గూర్చి, పృచ్ఛామి=అడుగుచున్నాను. (తథైవ=ఆవిధముగనే,) వాచః=అక్షరాత్మికయైన వాక్కునకు, పరమం వ్యోమ=విశేషముగ రక్షక స్వరూపమైన వస్తువును గూర్చి, పృచ్ఛామి=అడుగుచున్నాను. ఇది పంచమ ఋక్కు.

తాత్పర్యము : 1. పృథివ్యాః=పృథివికి, పరమ్ అన్తమ్=ఉత్కృష్టమైన అంత ప్రదేశమును, వేదిమ్=యాగమునందలి వేదినిగా, ఆహుః=యాజ్ఞికులు చెప్పుచున్నారు. వేదికంటె నధికమైన ప్రదేశము లేదు. కనుకనే "ఏతావతీ వై పృథివీ యావతీవేదిః" వేదమునందు సోమప్రకరణమున చెప్పఁబడినది. 2. ఆ విధముగ యజ్ఞమును సర్వలోకమునకు నాభిస్థానీయమునుగా చెప్పుచున్నారు. నాభి నాశ్రయించి సర్వ చక్రము తిరుగుచున్న విధముగ సర్వప్రాణులకు ఇహలోక పరలోక సంచారము యజ్ఞాధీన మైనది. 3. ఆ విధముగ అశ్వముయొక్క రేతస్సువలె సారమైనది సోమము. త్రిరాత్రమైన యశ్వమేధ యాగముచేత బ్రహ్మహత్యాదికము సర్వము నివారించఁబడుచున్నది. 4. మంత్ర సంఘాతరూపమైన బ్రహ్మ అక్షరాత్మికయైన వాక్కునకు రక్షకము. ఆ మంత్రజాతముచే సర్వప్రాణులు రక్షించఁబడుచున్నారు కదా! హోతృప్రశ్నలకు నాల్గింటికి బ్రహ్మ యీ విధముగ నాలుగుసమాధానములను చెప్పెను. ఇది షష్ఠ ఋక్కు.

అష్టాదశానువాకము సమాప్తము.

అథ సప్తమకాణ్డే చతుర్థప్రపాఠక ఏకోనవింశోఽనువాకః

మూలము: 1అమ్బే అమ్బాల్యమ్బికే న మా నయతి కశ్చన । ససస్త్యశ్వకః । 2సుభగే కామ్పీలవాసిని సువర్గే లోకే
సం ప్రోర్ణ్వాథామ్ । ఆఽఽహ మజాని గర్భధమా త్వమజాసి గర్భధమ్ । 3తౌ సహ చతురః పదః సం
ప్ర సారయావహై । 4వృషా వాగ్‍ం రేతోధా రేతో దధాతూ5త్సక్థ్యో గృదం ధేహ్యఞ్జి ముదఞ్జి మన్వజ
యః స్త్రీణాం జీవభోజనో య ఆసామ్ (౧) బిలధావనః । ప్రియః స్త్రీణామపీచ్యః । య ఆసాం
కృష్ణే లక్ష్మణి సర్దిగృదిం పరావధీత్ । 6అమ్బే అమ్బాల్యమ్బికే న మా యభతి కశ్చన । ససస్త్యశ్వకః ।
7ఊర్ధ్వామేనా ముచ్ఛ్రియతా ద్వేణుభారం గిరావివ । అథాస్యా మధ్యమేధతాగ్‍ం శీతే వాతే పునన్నివ ।
8అమ్బే అమ్బాల్యమ్బికే న మా యభతి కశ్చన । ససస్త్యశ్వకః । 9యద్ధరిణీ యవమత్తి న (౨) పుష్టం
పశు మన్యతే । శూద్రా యదర్యజారా న పోషాయ ధనాయతి । 10అమ్బే అమ్బాల్యమ్బికే న మా
యభతి కశ్చన । ససస్త్యశ్వకః । 11ఇయం యకా శకున్తికాఽఽహలమితి సర్పతి । ఆహతం గభే పసో
ని జల్గులీతి ధాణికా । 12అమ్బే అమ్బాల్యమ్బికే న మా యభతి కశ్చన । ససస్త్యశ్వకః । 13మాతా చ
తే పితా చ తేఽగ్రం వృక్షస్య రోహతః (౩) । ప్ర సులామీతి తే పితా గభే ముష్టి మతగ్‍ంసయత్ ।
14దధిక్రావ్ణో అకారిషం జిష్ణో రశ్వస్య వాజినః । సురభి నో ముఖా కరత్ప్రి ణ ఆయూగ్‍ంషి తారిషత్ ।
15ఆపో హి ష్ఠా మయోభువస్తా న ఊర్జే దధాతన । మహే రణాయ చక్షసే । 16యో వః శివతమో

రసస్తస్య భాజయతేహ నః । ఉశతీరివ మాతరః । [17]తస్మా అరం గమామ వో యస్య క్షయాయ జిన్వథ।

ఆపో జనయథా చ నః (౪) ॥

[ఆస్తామత్తి న రోహతో జిన్వథ చత్వారి చ ।]

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం సప్తమాష్టకే చతుర్థప్రపాఠకే ఏకోనవింశోఽనువాకః ॥౧౯॥

వేదార్థదీపిక

అవతారిక : అష్టాదశానువాకమునందు బ్రహ్మోద్యము చెప్పఁబడినది. ఈ యేకోనవింశానువాకమునందు రాజపత్నుల విలాపరూపమైన మృతాశ్వోపచారము చెప్పఁబడుచున్నది.

1. అర్థము : హే అమ్బే!, హే అమ్బాలి!, హే అమ్బికే!=ఓ రాజపత్నులారా!, కశ్చన=ఒక్క పురుషుఁడును, మా=నన్ను, న నయతి=భోగమునకై రహస్య స్థలమునకు తీసికొనిపోలేదు. అశ్వకః=ఈ కుత్సితమైన యశ్వము, ససస్తి=నిద్రపోవుచున్నది.

తాత్పర్యము : ఉత్తమ, మధ్యమ, అధమ యని రాజపత్నులు మూఁడు విధములుగా నుందురు. ఇచట ప్రతిప్రస్థాత యను ఋత్విజుఁడు అంబ, అంబాలిక, అంబిక యను మూఁడు పదములచే వరుసగా ఆ ముగ్గురు రాజపత్నులను సంబోధించును. సంబోధించఁబడిన ఆ రాజపత్నులలో ఉత్తమయైన రాజమహిషి యీ విధముగ సమాధానము చెప్పుచున్నది. → 'ఏ ఒక పురుషుఁడును భోగమునకై నన్ను రహస్యప్రదేశమునకు తీసికొనిపోలేదు. కుత్సితమైన ఈ యశ్వము నిద్రపోవుచున్నది'. కుత్సితః అశ్వః=అశ్వకః. ఇచట 'క' ప్రత్యయము నిందార్థకము. రాజమహిషి భోగాభావమువలన కలిగిన దుఃఖముచే ఈ యశ్వమును నిందించుచున్నది.

2. అర్థము : హే సుభగే!=ఓ శోభన భగము కల పట్టపుదేవీ!, హే కామ్పీలవాసిని!=శ్లాఘ్యమైన వస్త్రవిశేషమును ఆచ్ఛాదించుకొనియున్న మహిషీ!, [త్వమ్=నీవు, అయం చ=ఈ అశ్వమును, ఉభౌ=ఇద్దఱు,] సువర్గే లోకే=స్వర్గలోక సదృశమైన ఈ స్థానమునందు, సంప్రోర్ణ్వాథామ్=ఈ క్షౌమ వస్త్రమును ఆచ్ఛాదించుకొనుఁడు. [ఆచ్ఛాద్యమానా చ=ఆచ్ఛాదించుకొనుచున్నదానవగుచును, తేన అశ్వేన సహ=ఆ యశ్వముతో కూడ, ఏవం బ్రూహి=ఈ విధముగ పలుకుము. "హే అశ్వ!=ఓ యశ్వమా!"] గర్భధమ్=గర్భమును ధరింపఁజేయునట్టి నిన్ను, అహమ్=నేను, ఆజాని=అభిముఖముగ పొందుదును. త్వమ్=నీవు, గర్భధమ్=గర్భమును ధరించునట్టి నన్ను, ఆజాసి=అభిముఖముగ పొందుము.

తాత్పర్యము : శోభన భగము కలదానవు, శ్రేష్ఠ వస్త్ర విశేషము నాచ్ఛాదించుకొనినదానవునైన ఓ రాజమహిషీ! నీవు, ఈ యశ్వము, ఇద్దఱును ఈ క్షౌమ వస్త్రమును కప్పుకొనుఁడు. ఆచ్ఛాదించుకొనుచును నీవు "ఓ యశ్వమా! గర్భమును ధరింపఁజేయునట్టి నిన్ను నేను అభిముఖముగ పొందుదును. నీవు కూడ గర్భమును ధరించునట్టి నన్ను అభిముఖముగ పొందుము. అధ్వర్యుఁ డీ మంత్రమును పఠించుచు రాజమహిషిని, అశ్వమును క్షౌమవస్త్రముచే నాచ్ఛాదించవలెను."

3. అర్థము : (హే అశ్వ!=ఓ యశ్వమా!, త్వమ్=నీవు, అహం చ=నేనును,) తౌ=ఆ యీ మన ముభయులము, చతురః పదః=నాలుగు పాదములను, సహ=కూడ, సంప్రసారయావహై=కలసికొనునట్లుగా చాచుకొందము.

తాత్పర్యము : ఓ యశ్వమా! నీవును, రాజమహిషినైన నేనును మన ముభయులము నా పాద ద్వయమును నీ వెనుకటి పాదద్వయమును అనఁగా నాలుగు పాదములను కలయునట్లుగా చాచుకొందము.

4\. అర్థము : వామ్=మీ యుభయులలో, వృషా=సేచకమైన యశ్వము, [సిఞ్చతు=వీర్య సేచనము చేయుఁగాక.] రేతోధాః=వీర్యమును ధరించునట్టి రాజమహిషి, రేతః=రేతస్సును, దధాతు= ధరించుఁగాక.

తాత్పర్యము : మీ యుభయులలో వీర్య సేచకమైన యశ్వము వీర్యమును సేచనము చేయుఁగాక. రేతస్సును ధరించునట్టి మహిషి రేతస్సును ధరించుఁగాక. అధ్వర్యు ఁడీ మంత్రముచే ఆ యుభయుల నభిమంత్రించవలెను.

5\. అర్థము : హే అశ్వ!=ఓ యశ్వమా!, గృదమ్=నీ పాశ్చాత్య భాగమును, సక్థ్యోః=మహిషియొక్క తొడలందు, ఉద్ధేహి=ఊర్ధ్వమున నుంచుము. యః=ఏ పురుషాంగము, స్త్రీణామ్=స్త్రీలకు, జీవభోజనః=జీవాత్మచే ప్రీతిపూర్వకముగ అనుభవించఁబడు నదియో, యః=ఏ పురుషాంగము, ఆసామ్=ఈ స్త్రీలయొక్క, బిలధావనః=యోనిని శీఘ్రముగ ప్రవేశించునదియో, స్త్రీణామ్=స్త్రీలకు, ప్రియః=ప్రియ మగుచు, అపీచ్యః=అత్యాదరముచే పొందఁబడునట్టిదియో, యః=ఏ పురుషాంగము, ఆసామ్=ఈ స్త్రీలయొక్క, కృష్ణే లక్ష్మణి=అసాధారణ లక్షణమైన స్త్రీ వ్యంజనమునందు, సర్దిగృదిమ్=శుక్రపాత స్థానవిశేషమును, పరావధీత్=వేగముగ కొట్టునో, హే అశ్వ!=ఓ యశ్వమా । తమ్ ఉదఞ్జిమ్=అటువంటి సర్వోన్నతమైన పురుషాంగమును, అఞ్జిమ్ అను=మహిషియొక్క యోనిని అభిలక్షించి, అజ=ప్రేరించుము.

తాత్పర్యము : ఓ యశ్వమా! త్వదీయ గుద సమీపవర్తి పాశ్చాత్య భాగమును రాజమహిషియొక్క తొడలయందు పైని స్థాపించుము. నీ యెత్తైన పురుషాంగమును రాజమహిషియొక్క యోని నభిలక్షించి ప్రేరణ చేయుము. పురుషుని పురుషాంగము స్త్రీ గుహ్యావయవమును ప్రీతి పూర్వకముగ ననుభవించునట్టిది. అనఁగా స్త్రీ జీవము పురుషుని పురుషాంగమువలన ప్రీతి ననుభవించునట్టిది. మఱియు ఆ పురుషాంగము స్త్రీ యోనియందు శీఘ్రముగ ప్రవేశించునట్టిది. ఇంకను స్త్రీలకు ప్రియమగుచు అత్యాదరముగ స్త్రీలచే.పొందఁబడునట్టిది. స్త్రీలయొక్క అసాధారణ లక్షణమైన స్త్రీ వ్యంజనమునందలి శుక్రపాత స్థానమును వేగముగ తాడనము చేయునట్టిది. "త్రివృత్త్వైజననమ్ । ఉపస్థో యోని ర్మధ్యమా" అని శ్రుతి. ఉపస్థము, యోని, మధ్యమము అను భేదములచే స్త్రీ గుహ్యావయవము మూఁడు స్థానములు కలిగియుండును. పురుషాంగము స్త్రీయొక్క గుహ్యావయవమునందలి మధ్యభాగమును (శుక్రపాత స్థానమును) బాగుగ తాకుటచే అక్కడ శుక్రము పడునని భావము. ఈ మంత్రముచే అశ్వ ప్రజననమును మహిషి ప్రజననమునందు ఉంచవలెను.

6\. అర్థము : హే అమ్బే!, హే అమ్బాలికే! హే అమ్బికే!=ఓ తల్లీ, కశ్చన=ఒక్కఁడును, మా=నన్ను, న యభతి=భోగించుటలేదు. అశ్వకః=ఈ కుత్సితమైన అశ్వము, ససస్తి=నిద్రించుచున్నది.

తాత్పర్యము : ఓ తల్లీ! ఒక్కఁడును నన్ను భోగించుట లేదు. ఈ కుత్సితమైన అశ్వము నిద్రపోవుచున్నది. ఇచట మహిషి భోగాభావ దుఃఖముచే విలపించుచు దగ్గఱ ఉన్నను లేకున్నను తనతల్లితో తనబాధను చెప్పుకొనుచున్నది. ఇచట అంబాది పదములు మాతృవాచకములు. లోకమునందు స్త్రీ బాల్యమునందు తనకు ఆపదలు కలిగినపుడు తల్లిని పిలిచి ఆమెతో తన బాధలను గూర్చి చెప్పుకొనుటకు అలవాటు పడియుండును. ఆ యలవాటుచే ఆ మాతృ సంబోధనమే వెంటనే నాలుకయందు వచ్చును. ఆ విధముగనే యిచట మహిషి తల్లిని సంబోధించి తనబాధను చెప్పుకొనినది.

7\. అర్థము : హే మహిషి!=ఓ పట్టమహిషీ!, గిరౌ=పర్వతమునందు, వేణుభారమివ=వెదుళ్లమోపునువలె, ఏనామ్=ఈ నీ యోనిని, ఊర్ధ్వామ్=ఊర్ధ్వాభిముఖముగ, ఉచ్ఛ్రియతాత్=ఎత్తి యుంచుము. అథ=అనంతరము, అస్యాః=ఈ యోనియొక్క, మధ్యమ్=మధ్యస్థానము, శీతే వాతే=చల్లని గాలియందు, పునన్నివ=ధాన్యమును శుద్ధిచేయుచుండువానివలె, ఏధతామ్= వృద్ధిచెందుఁగాక (హర్షించుఁగాక.)

తాత్పర్యము : తన దుఃఖమును తెలియఁజేయుటకై అంబాది శబ్దములచే తల్లిని సంబోధించుచున్న యీ రాజమహిషిని గూర్చి వస్త్రాచ్ఛాదనమునకు వెలుపల ఉన్నట్టి ఇతర రాజపత్ను లీ విధముగ బోధించుచున్నారు. ఓ రాజమహిషీ! ఒకానొకఁడు పర్వతమునందు వెదుళ్లను ఖండించి వానిని పెద్ద మోపుగా కట్టి యా మోపును స్వగృహమునకు తీసికొనిపోవుటకై ప్రథమమున నేలమీఁద ఊర్ధ్వముగ ఉంచినవిధముగ నీవు నీ యోనిని ఊర్ధ్వాభిముఖముగ చేసి యున్నతమైనదిగా నుంచుము. అనంతరము కళ్లమునందలి ధాన్యమును గ్రహించునతఁడు చేటచే ధాన్యమును తూర్పాఱఁబెట్టుటచే

అలసట చెందినవాఁడై చల్లని గాలి వీఁచుచుండఁగా సంతోషించువిధముగ నీ యోని స్వాభిమతమును పొందుటచే వృద్ధి నొందును (హర్షించును). ఇచట వృద్ధి యనఁగా హర్షవిశేషము.

8. అర్థము : అమ్బే!, అమ్బాలికే! అమ్బికే!, కశ్చన, మా, న యభతి. అశ్వకః, ససస్తి అర్థ తాత్పర్యములు. 6వ మంత్ర వ్యాఖ్యానమున వ్రాయఁబడినవి. రాజమహిషి భోగాభావ దుఃఖముచే తనబాధను దీనితో మూఁడు ఋక్కులచే తన తల్లికి తెలియఁజేయుచున్నది. ఆ ఋక్కులలో నిది మొదటిది. ఈ ఋక్కునందు మహిషి యశ్వమును గర్హించుటచే ఇది గర్హార్థ ఋక్కు అనఁబడుచున్నది.

9. అర్థము : యత్=ఎప్పుడు, హరిణీ=ఆఁడు లేడి, యవమ్=ధాన్యమును, అత్తి=తినునో, తత్=అప్పుడు, సా=ఆ లేడి, పుష్టమ్=బలిసి నదైనను, పశు(మ్)=పశువును, న మన్యతే=తెలిసికొనుటలేదు. [హే మహిషి!=ఓ రాజమహిషీ!, తథా=ఆ విధముగ, త్వమపి=నీవు కూడ, దేవతారూపేణ=దేవతారూపముతో, త్వామ్=నిన్ను, అనుభూయ=అనుభవించి, అన్తర్హితమ్ అశ్వమ్= అంతర్ధానము చెందిన యశ్వమును, న జానాసి=తెలిసికొనుట లేదు. కిం చ=మఱియు, కదాచిత్=ఒకానొకప్పుడు,] శూద్రా=ఒకానొక దాసి, యత్=ఎప్పుడు, అర్యజారా=తన యజమానుఁడు జారుఁడుగా కలదిగా, భవతి=అగుచున్నదో, (తదానీమ్=అప్పుడు, సా=ఆ దాసి,) పోషాయ=తన కుటుంబమును పోషించుకొనుటకై, న ధనాయతి=యజమా నునినుండి తనకు ధనమును కోరుటలేదు. [తథా=ఆ విధముగ, మనుష్య శరీరా త్వమపి=మనుష్య శరీరము గల నీవు కూడ, దేవతా రూపస్య అశ్వస్య స్వీకారాదేవ=దేవతారూపమైన అశ్వము నిన్ను స్వీకరించుటవలననే, పరితుష్టా భవ=సంతుష్టురాల వగుము. తు=కాని, తుచ్ఛమ్ ఇమం మానుషం భోగమ్=తుచ్ఛమైన యీ మనుష్య సంబంధమైన భోగమును, న అపేక్షస్వ=అపేక్షించకుము.]

తాత్పర్యము : ఒకానొకప్పుడు ఒక ఆఁడులేడి రాత్రియందు వచ్చి పొలము(క్షేత్రము)నందు యవధాన్యమును ఎప్పుడు భక్షించుచుం డునో, ఆ క్షేత్రమునందు భక్షించి మఱల అరణ్యమునందు వచ్చినట్టి పశువును పుష్టిగా ఉన్నదానినైనను తెలిసికొనని విధముగ, ఓ రాజమహిషీ! నీవు కూడ దేవతారూపమున నిన్ను అనుభవించి యంతర్హితమైన యశ్వమును తెలిసికొనుట లేదు. కాని నీకు భోగము మాత్రము అయినదనియే ఇతర రాజపత్నుల అభిప్రాయము. మఱియు ఎప్పుడు ఒకానొక దాసి ఒకానొకప్పుడు తన యజమానుఁడు జారుఁడుగా తనకు లభించునో, అప్పు డా దాసి తన యజమానుఁడు తనను స్వీకరించిన మాత్రముచేతనే సంతోషించును. కాని కుటుంబ పోషణమునకై యజమానునినుండి ధనమును కోరదు. ఆ విధముగనే మనుష్య శరీరముగల నీవు కూడ దేవతా రూపమున అశ్వము నిన్ను స్వీకరించుటవలననే (స్వీకరించినందుకే) సంతుష్టి నొందుము. తుచ్ఛమైన యీ మానుష భోగమును మాత్రము అపేక్షించకుము. ఇతర రాజపత్నులు ఈ ఋక్కుతో కూడ మూఁడు ఋక్కులతో రాజమహిషికి ప్రబోధము చేయుదురు. ఇది ప్రబోధనాత్మకమైన (అభిమేధనాత్మకమైన) ప్రథమ ఋక్కు.

10. అర్థము : హే అమ్బే!, హే అమ్బాలికే!, హే అమ్బికే!, కశ్చన, మా, న యభతి. అశ్వకః, ససస్తి. అర్థతాత్పర్యములు పూర్వోక్తములే. ఇది ద్వితీయ గర్హణార్థ ఋక్కు.

11. అర్థము : ఇయమ్=ఈ కనఁబడుచున్న, యకా శకున్తికా=ఒకానొక ఆఁడుపక్షి, ఆహలమ్ ఇతి=ఆహలమని ధ్వనిచేయుచు, సర్పతి=మగపక్షి ననుసరించి వెళ్లుచున్నది. [తృప్తా=తృప్తిచెందినదై, క్వచిత్=ఒకచోట, నావతిష్ఠతే=ఉండుట లేదు. హే మహిషి!=ఓ రాజమహిషీ!, ఏవమ్=ఈ విధముగ, త్వమపి=నీవు కూడ, న తృప్యసి=తృప్తిచెందుటలేదు. ఇది సమంజసము కాదు. కిం చ=మఱియు, లోకే=లోకమునందు, ధాణికా=గర్భమును ధరించునట్టి స్త్రీ, గభే (భగే)= యోనియందు, ఆహతమ్=ఉంచఁబడిన, పసః (సపః)=రేతస్సును, నిజల్గులీతి=గర్భరూపమున లోపల ధరించుచున్నది. (ఏవమ్=ఈ విధముగ, త్వమపి=నీవుకూడ, దేవతారూపాశ్వస్వీకారేణ=దేవతారూపమైన యశ్వమును స్వీకరించుటచే, సంతోష్టుమ్=సంతోషించుటకొఱకు, అర్హసి=తగుచున్నావు.]

తాత్పర్యము : ఈ కనఁబడుచున్న ఒకానొక ఆఁడుపక్షి ఆహలశబ్దము చేయుచు మగపక్షివెంట వెళ్లుచున్నది. తృప్తిచెందినదై ఒకచోట ఉండుటలేదు. ఓ మహిషీ! ఈ విధముగ నీవు కూడ తృప్తిచెందుట లేదు. ఇది మంచిదికాదని ఇతర రాజపత్నుల అభిప్రాయము. ఆహలశబ్దము పక్షి ధ్వనికి అనుకరణము. మఱియు లోకమున గర్భమును ధరించునట్టి స్త్రీ యోనియందు ఉంచఁబడిన రేతస్సును గర్భరూపమున లోపల ధరించి సంతోషించుచున్నది. ఈ విధముగ నీవు కూడ దేవతారూపమైన యశ్వమును స్వీకరించుటచేత సంతోషించుట కర్తృరాల వగుచున్నావు. ఇది అభిమేధనార్థమైన ద్వితీయ ఋక్కు.

12. అర్థము : అమ్బే!, అమ్బాలికే!, అమ్బికే!, కశ్చన, మా, న యభతి. అశ్వకః, ససస్తి. అర్థ తాత్పర్యములు పూర్వోక్తములు. ఇది తృతీయ గర్హార్థ ఋక్కు.

13. అర్థము : హే మహిషి!=ఓ పట్టమహిషీ!, తే=నీ యొక్క, మాతా చ=తల్లియు, తే= నీయొక్క, పితా చ=తండ్రియు, [ఉభౌ= ఇద్దఱు, యదా=ఎప్పుడు,] వృక్షస్య=వృక్షముయొక్క, అగ్రమ్=శాఖచే నిర్మితమైన తల్పమును, రోహతః=ఎక్కుచున్నారో (ఎక్కి శయనించుచున్నారో), తదా=అప్పుడు, తే పితా=నీ యొక్క తండ్రి, ప్రసులామీతి=ప్రవేశపెట్టుచున్నానని, గభే(భగే)=యోనియందు, ముష్టిమ్=ముష్టిసదృశమైన మేహనమును, అతంసయత్=ప్రవేశింపఁజేసెను. [ఏవమ్=ఈ విధముగ, అయమపి అశ్వః=ఈ యశ్వముకూడ, చకార=చేసెను. హే మహిషి!=ఓ పట్టమహిషీ!, త్వమ్=నీవు, ఉత్తిష్ఠ=లెమ్ము.]

తాత్పర్యము : ఓ పట్టమహిషీ! నీ తల్లియు, తండ్రియు, ఉభయులును ఎప్పుడు వృక్షశాఖానిర్మితమైన తల్పము నధిష్ఠించి శయనించుచున్నారో, అప్పుడు నీ తండ్రి ప్రవేశపెట్టుచున్నానని చెప్పి ముష్టివంటి మేహనమును యోనియందు ప్రవేశపెట్టెను. ఈ విధముగనే ఈ యశ్వము కూడ చేసినది. ఓ మహిషీ! ఇఁక నీవు లెమ్ము అని యభిప్రాయము. ఇది అభిమేధనార్థమైన తృతీయఋక్కు.

14. అర్థము : జిష్ణోః=జయశీలుఁడును, అశ్వస్య=వ్యాపించువాఁడును, వాజినః=అన్నవంతుఁడునగు, దధిక్రావ్ణః=దధిప్రియుఁడైన 'దధి క్రావన్' అను పేరు గల (అగ్ని) దేవునకు, అకారిషమ్=నేను కర్మను చేసితిని. సః=ఆ దేవుఁడు, నః=మాయొక్క, ముఖా (ఖమ్)=ముఖమును, సురభి=సుగంధోపేతముగ, కరత్ (కరోతు)=చేయుఁగాక. నః=మాకు, ఆయూంషి=ఆయువులను, ప్రతారిషత్=ప్రకర్షముగ వృద్ధిచేయుఁగాక.

తాత్పర్యము : దధిప్రియుఁడైన 'దధిక్రావన్' అను పేరు గల దేవునకు (అగ్నియని కొందఱి పక్షము.) నేను కర్మ చేసితిని. అనఁగా పూజ చేసితిని. అతఁడు జయశీలుఁడు. అంతటను వ్యాపించి యుండువాఁడు. అన్నవంతుఁడు. ఆ దేవుఁడు మా ముఖమును కర్పూరాది ద్రవ్యమును సమృద్ధిగా నొసఁగుటచే సుగంధోపేతముగ చేయుఁగాక. మా ఆయువులను వృద్ధి చేయుఁగాక. స్త్రీ లందఱు సురభిమతియైన ఈ ఋక్కును జపించవలెను. సురభిమతి=సురభి శబ్దము కలిగియున్నది.

15. అర్థము : హే ఆపః!=ఓ యుదకములారా!, (యూయం) హి=మీరే, మయోభువః=సుఖమును కలుగఁజేయువారు, స్థ=కండు. తాః=అటువంటి మీరు, నః=మమ్ము, ఊర్జే=రసానుభవముకొఱకు, దధాతన=స్థాపించుఁడు. మహే=గొప్పదైన, రణాయ=రమణీయమైన, చక్షసే=దర్శనముకొఱకు, దధాతన=స్థాపించుఁడు. మమ్ము పరతత్త్వ సాక్షాత్కార యోగ్యులను చేయుఁడు. ఈ ఋక్కుతో కలసి మూఁడు ఋక్కులతో నుదకమును మార్జనము చేయవలెను.

తాత్పర్యము : ఓ యుదక దేవతలారా! మీరే సుఖమును కలుగఁజేయుచున్నవారు. స్నానపానాదులకు హేతువు లగుటచే నుదకములు సుఖోత్పాదకములగుట ప్రసిద్ధము. అటువంటి మీరు మమ్ము భవదీయ రసానుభవముకొఱకు స్థాపించుఁడు. మఱియు గొప్పదియు, రమణీయమునగు దర్శనముకొఱకు స్థాపించుఁడు. అనఁగా మమ్ము పరతత్త్వ సాక్షాత్కార యోగ్యులను చేయుఁడు.

16. అర్థము : వః=మీయొక్క, శివతమః=మిక్కిలి శాంతమైన (సుఖైక హేతువైన), యః రసః=ఏ రసము, అస్తి=కలదో, ఉశతీః=ప్రీతియుక్తులైన, మాతరః ఇవ=తల్లులువలె, నః=మాకు, తస్య భాజయత=ఆ రసమును పొందించుఁడు.

తాత్పర్యము : ఓ యుదక దేవతలారా! మీకుఁగల సుఖైక హేతువైన రసమును, ప్రేమ కలిగియున్న తల్లులు తమ స్తన్య రసమును తమబిడ్డల కందించువిధముగ మా కందించుఁడు. ఇది ద్వితీయ ఋక్కు.

17. అర్థము : యస్య=ఏ రసముయొక్క, క్షయాయ=ఉండుటచేత, జిన్వథ=మీరు ప్రీతులగుచున్నారో, తస్మై=ఆ రసముకొఱకు, వః=మిమ్ము, అలమ్=మిక్కిలి, గమామ=పొందుచున్నాము. చ=మఱియు, హే ఆపః!=ఓ యుదకములారా!, (యూయమ్=మీరు,) నః=మమ్ము, జనయథా(థ)=ప్రజోత్పాదకులనుగాఁ జేయుఁడు.

తాత్పర్యము : సుఖైక హేతువైన రసము మీకు ఉండుటచే ఆ రసముకొఱకు అత్యంతము మిమ్ము పొందుచున్నాము. మఱియు ఓ యుదకములారా! మమ్ము సంతానోత్పాదకులను చేయుఁడు. ఇది తృతీయ ఋక్కు.

ఏకోనవింశానువాకము సమాప్తము.

అథ సప్తమకాణ్డే చతుర్థప్రపాఠకే వింశోఽనువాకః

మూలము: [1]భూర్భువః సువ [2]ర్వసవస్త్వాఽఞ్జన్తు గాయత్రేణ ఛన్దసా రుద్రాస్త్వాఽఞ్జన్తు త్రైష్టుభేన ఛన్దసాఽఽ
దిత్యాస్త్వాఽఞ్జన్తు జాగతేన ఛన్దసా [3]యద్వాతో అపో అగమదిన్ద్రస్య తనువం ప్రియామ్ । ఏతగ్ం
స్తోతరేతేన పథా పునరశ్వమా వర్తయాసి నః । [4]లాజీ౩ఞ్ఛాచీ౩న్యశో మమా౩మ్ । యవ్యాయై గవ్యాయా
ఏతద్దేవా అన్నమత్తైత దన్నమద్ధి ప్రజాపతే । [5]యుఞ్జన్తి బ్రధ్న మరుషం చరన్తం పరి తస్థుషః । రోచన్తే
రోచనా దివి । [6]యుఞ్జన్త్యస్య కామ్యా హరీ విపక్షసా రథే । శోణా ధృష్ణూ నృవాహసా । [7]కేతుం
కృణ్వన్నకేతవే పేశో మర్యా అపేశసే । సముషద్భి రజాయథాః (౧) ।

[బ్రధ్నం పఞ్చవిగ్ంశతిశ్చ ।]

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం సప్తమాష్టకే చతుర్థప్రపాఠకే వింశోఽనువాకః ॥౨౦॥

వేదార్థదీపిక

అవతారిక : ఏ కోనవింశానువాకమునందు అశ్వమునకు మరణానంతర కాలీనమైన ఉపచారము చెప్పఁబడినది. ఈ వింశానువాకమునందు అశ్వమునకు మరణపూర్వకాలీనమైన ఉపచార మభిహిత మగుచున్నది.

1. అర్థము : భూః, భువః, సువః=భూర్భువస్సువ శ్శబ్దములు (వ్యాహృతులు) వరుసగా భూలోక భువర్లోక సువర్లోక వాచకములు.

తాత్పర్యము : ఉత్తమ, మధ్యమ, అధమలైన మహిషి, వావాత, పరివృక్తి అనెడి రాజపత్నులు సౌవర్ణ రాజత శంఖమణులచే నశ్వము నలంకరించవలెనని "పత్న్యోఽశ్వ మలంకుర్వన్తి మహిషీ వావాతా పరివృక్తీతి .... సౌవర్ణ రాజత సాముద్రాన్............ ప్రత్యక్శ్రోణేః" అను కల్పసూత్రము చెప్పుచున్నది. సౌవర్ణ రాజత శంఖమణులు వరుసగా భూమ్యాది లోకత్రయ రూపములని ఈ సూత్రార్థము. అనఁగా "భూః భువః సువః" అను మంత్రములచే మహిష్యాది రాజపత్నులు అశ్వముయొక్క ముఖ మధ్య పాశ్చాత్యభాగములందలి కేశములందు అలంకరించవలెనని భావము.

2. అర్థము : హే అశ్వ!=ఓ యశ్వమా!, వసవః=అష్టవసువులు, గాయత్రేణ ఛన్దసా=గాయత్రీచ్ఛందస్సుతో కూడినవారై, త్వా=నిన్ను, (గుగ్గులు తైలముచే ముఖభాగమునందు), అఞ్జన్తు=పూయుదురు గాక. రుద్రాః=ఏకాదశ రుద్రులు, [కుసుమ్భజన్యేన తైలేన=కుసుమ పువ్వునుండి పుట్టిన తైలముచే, మధ్యభాగే=మధ్యభాగమునందు,] త్రైష్టుభేన=త్రిష్టుప్ ఛందస్సుతో కూడినవారై, త్వా=నిన్ను, అఞ్జన్తు. ఆదిత్యాః=ద్వాదశ సంఖ్యాకులైన యాదిత్యులు, జాగతేన ఛన్దసా=జగతీ ఛందస్సుతో

కూడినవారై, [ముస్తామూల జన్యేన తైలేన=ముస్తె వేళ్లనుండి తీసిన తైలముచే పాశ్చాత్యభాగే=వెనుకవైపునందు,] త్వా=నిన్ను, అఞ్జన్తు.

తాత్పర్యము : ఓ యశ్వమా అష్టవసువులు గాయత్రీ ఛ్చందోయుక్తులై గుగ్గుల జన్యతైలముచే నీ ముఖభాగమునందు పూయుదురు గాక. ఏకాదశ రుద్రులు త్రిష్టుప్ ఛందోయుక్తులై కుసుంభజన్య తైలముచే నీ మధ్య భాగమునందు పూయుదురుగాక. ద్వాదశాదిత్యులు ముస్తామూల (తుంగ)జన్య తైలముచే జగతీచ్ఛందోయుక్తులై నీ పాశ్చాత్యభాగమునందు పూయుదురుగాక. రాజపత్నులలో మహిషి "వసవస్త్వాఽఞ్జన్తు గాయత్రేణ ఛన్దసా" అను మంత్రభాగమును పఠించుచు అశ్వముయొక్క ముఖభాగమునందు గుగ్గులు జన్యతైలముచే పూయవలెను. వావాత యనెడి రాజపత్ని "రుద్రాస్త్వాఽఞ్జన్తు త్రైష్టుభేన ఛన్దసా" అను మంత్రభాగమును పఠించుచు కుసుంభ జన్య తైలముచే అశ్వ మధ్యభాగమునందు పూయవలెను. పరివృక్తియను రాజపత్ని "అదిత్యాస్త్వాఽఞ్జన్తు జాగతేన ఛన్దసా" అను మంత్రభాగమును పఠించుచు ముస్తామూల జన్యతైలముచే అశ్వముయొక్క పాశ్చాత్యభాగమునందు పూయవలెనని కల్పసూత్రము చెప్పుచున్నది.

3\. అర్థము : యత్=ఏ మార్గముచేత, (పురా=పూర్వము,) వాతః=వాయువు, అపః= జలములను, ఇన్ద్రస్య=ఇంద్రునియొక్క, ప్రియాం తనువమ్=ప్రియమైన (పర్జన్యరూప) శరీరమును, అగమత్= పొందించెనో, హే స్తోతః!=ఓ స్తుతికర్తా! త్వమ్=నీవు, ఏతేన పథా=ఈ పూర్వసిద్ధమైన మార్గముచేత, అశ్వమ్= ఈ యశ్వమును, నః=మమ్ముఁగూర్చి, ఆవర్తయాసి=ఆవృత్తమునుగాఁ జేయుము.

తాత్పర్యము : పూర్వము వాయువు ఒకానొక మార్గముచేత జలములను ఇంద్రునియొక్క పర్జన్యరూప శరీరమును గూర్చి పంపించెను. ఓ స్తుతికర్తా! నీవు అశ్వప్రేరణమునకై శబ్దము చేయుచు ఈ పూర్వోక్త మార్గముచే ఈ యశ్వమును మమ్ముఁ గూర్చి మఱలింపుము (ఆవృత్తము చేయుము). రథముతో కూడియుండిన ఈ యశ్వము ఏ రథశాలనుండి ప్రయాణమైనదో, మఱల ప్రదక్షిణముగ తిరిగినదై ఆ రథశాలయందే యుండవలెను.

4\. అర్థము : హే లాజీ!, హే శాచీ!, హే యశోమమామ్!=లాజి శాచి యశోమమ నామములచే వాచ్యమైన ఓ యశ్వమా!, హే దేవాః!=అశ్వశరీరమునందు ఉండునట్టి యో దేవతలారా! యవ్యాయై=యవ్య నామక హోమమునకు సంబంధించినదియు, గవ్యాయై=గవ్యనామక హోమమునకు సంబంధించినదియునైన, ఏతత్ అన్నమ్=ఈ యన్నమును, అత్త=భక్షించుఁడు. హే ప్రజాపతే!=ఓ ప్రజాపతీ!, ఏతత్=ఈ పూర్వోక్తమైన యన్నమును, అద్ధి=భక్షించుము.

తాత్పర్యము : రాత్రియందు పది అన్నహోమములు చేయఁబడును. ఆ యన్నశేషములందు లాజలు(పేలాలు) కూడ కలవు. ఆ లాజలను ఈ యశ్వము తినును కనుక ఇది లాజి యనఁబడుచున్నది. భక్షించుటకు శక్యములైన అన్న విశేషములు శాచము లనఁబడును. ఆ శాచములు కలది కనుక ఈ యశ్వము శాచి యనఁబడుచున్నది. అశ్వము తన యజమానునకు కీర్తిని సంపాదించును. ఆ వివక్షచే 'యశోమమ' (=నాకు కీర్తి) అను వాక్యము ఈ అశ్వమునకు పేరుగా ఇచట ప్రయోగించఁబడినది. ముగ్గురు రాజపత్నులు లాజీత్యాదులైన మూఁడు పేర్లతోను అశ్వమును పిలుతురు. ఈ మూఁడు నామములకు చివర ౩ అను అంకె ఉపయోగించఁబడినది. ఇది ప్లుత సూచకము. "దూరాదాహ్వానే" అను పాణినీయ సూత్రము ననుసరించి యిచట ప్లుతము ప్రయుక్తమైనది.

షోడశానువాకమునందు యవ్య నామకములైన అన్నహోమములు, సప్తదశానువాకమునందు గవ్యనామకములైన అన్నహోమములు విధించఁబడినవి. అశ్వశరీరము నధిష్ఠించియుండునట్టి యో దేవతలారా! యవ్యనామకములు గవ్యనామకములునైన అన్నహోమములకు సంబంధించిన అన్నమును మీరు భక్షించుడు. ఓ ప్రజాపతీ! నీవుకూడ ఆవిధముగనే ఈ హోమముల సంబంధమైన యన్నమును భక్షించుము. ఈ మంత్రమును పఠించుచు రాజపత్నులు ముగ్గురు అన్నహోమములకు సంబంధించిన యన్నముల నుంచవలెను.

5\. అర్థము : బ్రధ్నమ్=ఆదిత్యరూపమును, అరుషమ్=అగ్నిరూపమును, చరన్తమ్=వాయురూపమునైన, (ఇమమ్ అశ్వమ్=ఈ యశ్వమును,) పరితస్థుషః=అంతటను ఉంటున్న త్రిలోకరూపములైన యశ్వరూపములను, [దేవాః సర్వే=సర్వదేవతలు,

రథే=రథమునందు,] యుఞ్జన్తి=కూర్చుచున్నారు. దివి=ద్యులోకమునందలి, రోచనా(ని)=ప్రకాశ రూపములైన నక్షత్రములు, రోచన్తే=ఈ యశ్వమును ప్రకాశింపఁజేయుచున్నవి.

తాత్పర్యము : ఆదిత్యాగ్నివాయువుల రూపమైన ఈయశ్వమును, అంతట నున్నటువంటి మూఁడు లోకముల రూపములైన అశ్వరూపములను సర్వదేవతలు రథమునందు కూర్చుచున్నారు. దివియందలి నక్షత్రము లీ యశ్వమును ప్రకాశింపఁజేయుచున్నవి. ఈ మంత్రమును పఠించుచు అశ్వమును రథముయొక్క దక్షిణపు నొగయందు కూర్చవలెను. నొగ=కాఁడికి ఆధారమై బండి మొదలగువాని మొదటనుండెడి నిడుపాటి కఱ్ఱ.

6. అర్థము : అస్య=ఈ అశ్వమునకు, [సహాయభూతా=సహాయకారులును,] కామ్యా=కమనీయములును, విపక్షసా=విశేషముగ రథపార్శ్వమున నుండునవియు, శోణా=కొంచెము ఎఱ్ఱనివియు, ధృష్ణూ=శత్రువులను బెదిరించుటకు సమర్థములును, నృవాహసా=మనుష్యులను మోయునవియునగు, హరీ=రెండుఅశ్వములను, రథే=రథమునందు, యుఞ్జన్తి=దేవతలు కూర్చుచున్నారు.

తాత్పర్యము : దేవత లీ యశ్వమునకు సహాయకారులైన రెండుఅశ్వములను రథమునందు కూర్చుచున్నారు. ఆ యశ్వములు కమనీయములు. విశేషముగ రథపార్శ్వమునందు ఉండునట్టివి. కొంచెము ఎఱ్ఱనివి. శత్రువులను బెదిరించుటకు సమర్థములైనవి. మనుష్యులను మోయునవి. ఈ యశ్వమునకు సహాయకారులుగా రెండు ఇతరాశ్వములను రథమునందు కూర్చవలెను.

7. అర్థము : మర్యాః=మనుష్యులు, అకేతవే=ఇదివరలో టెక్కెము (జెండా) లేనట్టి, రథముకొఱకు, కేతుమ్=జెండాను, కృణ్వన్ (కుర్వన్తు)=చేయుదురు గాక. అపేశసే=సువర్ణాలంకార రహితమైన రథముకొఱకు, పేశః=సువర్ణాలంకారమును, కుర్వన్తు=చేయుదురు గాక. [హే రథ!=ఓ రథమా!, త్వమ్=నీవు,] ఉషద్భిః=జ్వాలాసదృశములైన సువర్ణ రశ్మలతో, సమ్ అజాయథాః=సంగతమైతివి.

తాత్పర్యము : మనుష్యులు ధ్వజరహితమైన రథమునకు ధ్వజమును (జెండాను) కూర్చుదురుగాక. సువర్ణాలంకార రహితమైన రథమునకు సువర్ణాలంకారమును చేయుదురు గాక. ఓ రథమా! నీవు సువర్ణ రశ్మలతో కూడిన దానవైతివి. ఈ మంత్రమును పఠించుచు రథమునందు జెండాను కూర్చవలెను.

వింశానువాకము సమాప్తము.

అథ సప్తమకాణ్డే చతుర్థప్రపాఠకే ఏకవింశోఽనువాకః

మూలము: [1]ప్రాణాయ స్వాహా వ్యానాయ స్వాహాఽపానాయ స్వాహా స్రావభ్యః స్వాహా సంతానేభ్యః స్వాహా పరిసంతానేభ్యః స్వాహా పర్వభ్యః స్వాహా సంధానేభ్యః స్వాహా శరీరేభ్యః స్వాహా యజ్ఞాయ స్వాహా దక్షిణాభ్యః స్వాహా సువర్గాయ స్వాహా లోకాయ స్వాహా సర్వస్మై స్వాహా (౧) ।

[ప్రాణాయాష్టావిగ్ంశతిః।]

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం సప్తమాష్టకే చతుర్థప్రపాఠకే ఏకవింశోఽనువాకః ॥౨౧॥

వేదార్థదీపిక

అవతారిక : జీవించియున్న యశ్వమునకు ఉపచారము వింశానువాకమునందు చెప్పఁబడినది. ఈ యేకవింశానువాకమునందు అన్నహోమ శేషము చెప్పఁబడుచున్నది.

[1] అర్థము : ప్రాణాయ=ప్రాణముకొఱకు, స్వాహా=ఈ యన్న హవిస్సు హుతమగుఁగాక. వ్యానాయ=వ్యానవాయువుకొఱకు, స్వాహా. అపానాయ=అపానముకొఱకు, స్వాహా. స్రావభ్యః=స్రావములకొఱకు, స్వాహా. సంతానేభ్యః=శరీరమునందలి స్రావములందు ఉత్పన్నములైన నాడీ విశేషములకొఱకు, స్వాహా. పరిసంతానేభ్యః=ఆ నాడులయందు ఉత్పన్నములైన ఉపశాఖల రూపములైన నాడీ విశేషములకొఱకు, స్వాహా. పర్వభ్యః=శరీరములోని కనుపులకొఱకు, స్వాహా. సంధానేభ్యః=సంధానములకొఱకు, స్వాహా. శరీరేభ్యః=శరీరములకొఱకు, స్వాహా. యజ్ఞాయ=యజ్ఞముకొఱకు, స్వాహా. దక్షిణాభ్యః=యజ్ఞమునందు ఋత్విజుల కీయఁబడు దక్షిణలకొఱకు, స్వాహా. సువర్గాయ=స్వర్గముకొఱకు, స్వాహా. లోకాయ=లోకసామాన్యముకొఱకు, స్వాహా. సర్వస్మై=సర్వముకొఱకు, స్వాహా.

తాత్పర్యము : పూర్వము కొన్ని అన్నహోమము లభిహితము లైనవి. తచ్ఛేష మిచట విహితమైనది. అశ్వమునకు సంబంధించిన ప్రాణాదులకొఱకు అన్నరూపమైన హవిస్సు హుతమగుఁగాక యని తాత్పర్యము. ఇవి పదునాలుగు మంత్రములు. ఈ పదునాలుగు మంత్రములచేత అన్నమును హోమము చేయవలెను. ఇది సంతతి నామక హోమము.

ఏకవింశానువాకము సమాప్తము.

అథ సప్తమకాణ్డే చతుర్థప్రపాఠకే ద్వావింశోఽనువాకః

మూలము: [1]సితాయ స్వాహాఽసితాయ స్వాహాఽభిహితాయ స్వాహాఽనభిహితాయ స్వాహా యుక్తాయ స్వాహాఽయుక్తాయ స్వాహా సుయుక్తాయ స్వాహోద్యుక్తాయ స్వాహా విముక్తాయ స్వాహా ప్రముక్తాయ స్వాహా వఞ్చతే స్వాహా పరివఞ్చతే స్వాహా సంవఞ్చతే స్వాహాఽనువఞ్చతే స్వాహోద్వఞ్చతే స్వాహా యతే స్వాహా ధావతే స్వాహా తిష్ఠతే స్వాహా సర్వస్మై స్వాహా (౧) ॥

[సితాయాష్టాత్రిగ్ంశత్ ।]

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం సప్తమాష్టకే చతుర్థప్రపాఠకే ద్వావింశోఽనువాకః ॥౨౨॥

వేదార్థదీపిక

అవతారిక : ఏకవింశానువాకమునందు అన్నహోమములలో సంతత్యాఖ్య హోమము లభిహితములైనవి. ఈ ద్వావింశానువాకమునందు అన్నహోమములలో ప్రముక్తి నామక హోమములు చెప్పఁబడుచున్నవి.

1. అర్థము : సితాయ=తెల్లని యశ్వము కొఱకు, స్వాహా=ఈ యన్న హవిస్సు హుతమగుఁగాక. అసితాయ=నల్లని యశ్వముకొఱకు, స్వాహా. ఇచట సితాసిత శబ్దములచే ఆరోహణ కాలీన బంధాబంధములు వివక్ష చేయఁబడినవి. అభిహితాయ=రశనాయుగళమున బంధితమైన యశ్వము కొఱకు, స్వాహా. అనభిహితాయ=రశనాయుగళమునందు బంధించఁబడని యశ్వము కొఱకు, స్వాహా. యుక్తాయ=రథమునందు సంయోజనము చేయఁబడిన యశ్వముకొఱకు, స్వాహా. అయుక్తాయ=రథమందు సంయోజితము కాని యశ్వము కొఱకు, స్వాహా. సుయుక్తాయ=రథమందు బాగుగ కూర్చఁబడిన యశ్వముకొఱకు, స్వాహా. ఉద్యుక్తాయ=యత్నించిన యశ్వముకొఱకు, స్వాహా. విముక్తాయ=విశేషముగ విడువఁబడిన యశ్వముకొఱకు, స్వాహా. ప్రముక్తాయ=ప్రకర్షముగ విడువఁబడిన యశ్వముకొఱకు, స్వాహా.

వఞ్చతే=అశ్వముపైని ఆరోహించినవానిచే ప్రేరితమైన యశ్వముకొఱకు, స్వాహా. పరివఞ్చతే=అంతటను ప్రేరితమైన యశ్వము కొఱకు, స్వాహా. సంవఞ్చతే=బాగుగ ప్రేరితమైన యశ్వముకొఱకు, స్వాహా. అనువఞ్చతే=వెనువెంటనే ప్రేరితమైన యశ్వముకొఱకు, స్వాహా. ఉద్వఞ్చతే=పైని ప్రేరితమైన యశ్వముకొఱకు, స్వాహా. యతే=స్వేచ్ఛగ ప్రయత్నించిన యశ్వముకొఱకు, స్వాహా. ధావతే=పరుగెత్తుచున్న యశ్వముకొఱకు, స్వాహా. తిష్ఠతే= నిలఁబడుచున్న యశ్వముకొఱకు, స్వాహా. సర్వస్మై=సర్వవిధములు కల యశ్వముకొఱకు, స్వాహా.

తాత్పర్యము : సితాసితాది విశేషణ విశిష్టమైన యశ్వముకొఱకు అన్నరూప హవిస్సు హుతమగుఁగాక. సితాది శబ్దము లర్థమునందు వివరించఁబడినవి. సితాసిత శబ్దములచే ఆరోహణ కాలీనములైన బంధాబంధములు వివక్ష చేయఁబడినవి.

అభిహితానభిహిత శబ్దములచే రశనాయుగళమునందలి బంధాబంధములు వివక్షచేయఁబడినవి. యుక్తాది పదచతుష్టయముచే రథ యోజన విశేషములు వివక్షితములైనవి. విముక్త ప్రముక్త శబ్దములచే మోచన విశేషములు వివక్షితములైనవి. వఞ్చతాది శబ్దపంచకముచే గమన ప్రకార విశేషములు వివక్షితము లైనవి. యతాది శబ్దములచే స్వేచ్ఛాకృత గమన ప్రకార విశేషములు వివక్షితము లైనవి. ఈ యేకోనవింశతి మంత్రములచే ప్రముక్త్యాఖ్య హోమము చేయఁదగినది.

ద్వావింశానువాకము సమాప్తము.

సప్తమాష్టకమునందు చతుర్థప్రపాఠకము పరిసమాప్తము.

అథ సప్తమకాణ్డే పఞ్చమః ప్రపాఠకః

తత్ర ప్రథమోఽనువాకః

హరిః ఓమ్ ।

మూలము: [1] గావో వా ఏతత్సత్ర మాసతాశృఙ్గాః సతీః శృఙ్గాణి నో జాయన్తా ఇతి కామేన తాసాం దశ మాసా
నిషణ్ణా ఆసన్నథ శృఙ్గాణ్యజాయన్త తా ఉదతిష్ఠ న్నరాత్స్మేత్యథ యాసాం నాజాయన్త తాః సంవత్సర
మాప్త్వోదతిష్ఠ న్నరాత్స్మేతి యాసాం చాజాయన్త యాసాం చ న తా ఉభయీ రుదతిష్ఠ న్నరాత్స్మేతి
గోసత్రం వై (౧) సంవత్సరో య ఏవం విద్వాగ్ంసః సంవత్సర ముపయన్త్యృధ్నువన్త్యేవ [2] తస్మాత్తూపరా
వార్షికౌ మాసౌ పర్త్వా చరతి సత్రాభిజితగ్ం హ్యస్యై [3] తస్మాత్సంవత్సరసదో యత్కిం చ గృహే
క్రియతే తదాప్త మవరుద్ధ మభిజితం క్రియతే [4] సముద్రం వా ఏతే ప్ర ప్లవన్తే యే సంవత్సర ముపయన్తి
యో వై సముద్రస్య పారం న పశ్యతి న వై స తత ఉదేతి సంవత్సరః (౨) వై సముద్రస్తస్యైతత్పారం
యదతిరాత్రౌ య ఏవం విద్వాగ్ంసః సంవత్సర ముపయన్త్యనార్తా ఏవోదృచం గచ్ఛన్తి [5] యం వై
పూర్వోఽతిరాత్రోఽసావుత్తరో మనః పూర్వో వాగుత్తరః ప్రాణః పూర్వోఽపాన ఉత్తరః ప్రరోధనం పూర్వ
ఉదయన ముత్తరో [6] జ్యోతిష్టోమో వైశ్వానరోఽతిరాత్రో భవతి జ్యోతిరేవ పురస్తా ద్దధతే సువర్గస్య
లోకస్యానుఖ్యాత్యై [7] చతుర్విగ్ంశః ప్రాయణీయో భవతి చతుర్విగ్ంశతి రర్ధమాసాః (౩) సంవత్సరః ప్రయన్త
ఏవ సంవత్సరే ప్రతితిష్ఠన్తి తస్య త్రీణి చ శతాని షష్టిశ్చ స్తోత్రీయా స్తావతీః సంవత్సరస్య రాత్రయ

ఉభే ఏవ సంవత్సరస్య రూపే అప్నువన్తి [8] తే సగ్ంస్థిత్యా అరిష్ట్యా ఉత్తరై రహోభి శ్చరన్తి [9] షడహో

భవన్తి షడ్వా ఋతవః సంవత్సర ఋతుష్వేవ సంవత్సరే ప్రతి తిష్ఠన్తి [10] గౌశ్చాఽఽయుశ్చ మధ్యతః

స్తోమౌ భవతః సంవత్సరస్యైవ తన్మిథునం మధ్యతః (౪) దధతి ప్రజననాయ [11] జ్యోతి రభితో భవతి

విమోచనమేవ తచ్ఛన్దాగ్ంస్యేవ తద్విమోకం యన్త్యథో ఉభయతోజ్యోతిషైవ షడహేన సువర్గం లోకం యన్తి

[12] బ్రహ్మవాదినో వదన్త్యాసతే కేన యన్తీతి దేవయానేన పథేతి బ్రూయాచ్ఛన్దాగ్ంసి వై దేవయానః పన్థా

గాయత్రీ త్రిష్టుబ్జగతీ జ్యోతిర్వై గాయత్రీ గౌ స్త్రిష్టుగాయు ర్జగతీ యదేతే స్తోమా భవన్తి దేవయానేనైవ

(౫) తత్పథా యన్తి [13] సమానగ్ం సామ భవతి దేవలోకో వై సామ దేవలోకాదేవ న యన్త్య [14] న్యా

అన్యా ఋచో భవన్తి మనుష్యలోకో వా ఋచో మనుష్యలోకాదేవాన్య మన్యం దేవలోక మభ్యారోహన్తో

యన్త్య [15] భివర్తో బ్రహ్మసామం భవతి సువర్గస్య లోకస్యాభివృత్త్యై [16] అభిజిద్భవతి సువర్గస్య లోకస్యాభిజిత్యై

[17] విశ్వజిద్భవతి విశ్వస్య జిత్యై [18] మాసిమాసి పృష్ఠాన్యుప యన్తి మాసిమాస్యతిగ్రాహ్యా గృహ్యన్తే

మాసిమాస్యేవ వీర్యం దధతి మాసాం ప్రతిష్ఠిత్యా [19] ఉపరిష్టాన్మాసాం పృష్ఠాన్యుప యన్తి తస్మా

దుపరిష్టా దోషధయః ఫలం గృహ్ణన్తి (౬)॥

[గోష్టోమం వా ఏతి సంవత్సరోఽర్ధమాసా మిథునం మధ్యతో దేవయానేనైవ వీర్యం త్రయోదశ చ ।]

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం సప్తమాష్టకే పఞ్చమప్రపాఠకే ప్రథమోఽనువాకః ॥౧॥

వేదార్థ దీపిక

అవతారిక: సంవత్సరాంతమైన సత్రయాగము చతుర్థ ప్రపాఠకమునం దభిహితమైనది ఈపంచమ ప్రపాఠకమునందు ఆ సంవత్సర యాగముయొక్క విశేషము వర్ణించఁబడుచున్నది. ఈ ప్రథమానువాకమున సంవత్సరసత్రము విధించఁబడుచున్నది.

1. అర్థము: పురా=పూర్వము, గావః=గోవులు, అశృఙ్గాః సతీః=శృంగములు (కొమ్ములు) లేని వగుచు, నః=మాకు, శృఙ్గాణి= శృంగములు, జాయన్తా(మ్)=కలుగుఁగాక, ఇతి కామేన=అనెడి కోరికతో, ఏతత్ సత్రమ్ ఆసత వై=ఈ సత్రయాగము ననుష్ఠించిన వఁట. తాసామ్=శృంగకామోపేతములై సత్రయాగానుష్ఠానమునందు ప్రవృత్తములైన యా గోవులకు, దశ మాసాః=పది మాసములు, నిషణ్ణాః ఆసన్=గడచిన వాయెను. అథ=దశమాసానంతరము, శృఙ్గాణి=కొమ్ములు, అజాయన్త=పుట్టినవి. తాః=కొమ్ములు కలిగిన యా గోవులు, అరాత్స్మ ఇతి=అపేక్షిత ఫలముచే సమృద్ధుల మైతిమని, ఉదతిష్ఠన్=ఆ సత్రయాగమునుండి లేచినవి. అథ=అనంతరము, యాసామ్=ఏ గోవులకు, న అజాయన్త=కొమ్ములు కలుగలేదో, తాః=ఆ గోవులు, సంవత్సరమ్ ఆప్త్వా=సంవత్సరసత్రమును పొంది (అనుష్ఠించి), అరాత్స్మేతి=అపేక్షిత ఫలముచే సమృద్ధులమైతిమని, ఉదతిష్ఠన్=సంవత్సరసత్రమునుండి లేచినవి.

యాసాం చ=ఏ గోవులకైతే, అజాయన్త=శృంగములు కలిగినవో, యాసాం చ=ఏ గోవులకైతే, న అజాయన్త=శృంగములు (ప్రథమమున) పుట్టలేదో, తాః ఉభయీః=ఆ రెండు విధములైన గోవులు, అరాత్స్మేతి=అపేక్షిత ఫలముచే సమృద్ధుల మైతిమని, ఉదతిష్ఠన్=సత్రయాగమునుండి లేచినవి. తత్=ఆ కారణమువలన, సంవత్సరః=సంవత్సర సత్రయాగము, గోసత్రం వై=గోసత్రముగానే, అభిధీయతే=చెప్పఁబడుచున్నది. యే=ఏ యజమానులు, ఏవమ్= ఈ పూర్వోక్తవిధముగ, విద్వాంసః=తెలిసికొనుచున్నవారై, సంవత్సరమ్=సంవత్సరసత్ర యాగమును, ఉపయన్తి=అనుష్ఠించుచున్నారో, తే=వారు, ఋధ్నువన్త్యేవ=తప్పక అపేక్షిత ఫలముచే సమృద్ధులగుచున్నారు.

తాత్పర్యము: పూర్వము గోవులు కొమ్ములు లేనివగుటచే తమకు కొమ్ములు కలుగవలెనని కోరికతో సంవత్సర సత్రము ననుష్ఠించినవి. యాగానుష్ఠానానంతరము పదిమాసములవఱకు కొమ్ములు కలుగలేదు. పదిమాసములు గడచిన పిమ్మట వానిలో కొన్నిగోవులకు కొమ్ములు కలిగినవి. తాము అపేక్షించిన ఫలము లభించుటచే సమృద్ధులమైతిమని తలఁచి అవి ఆ సత్రయాగమునుండి లేచినవి. కొమ్ములు కలుగని గోవులు మాత్రము ఇంకను రెండుమాసములు సత్రయాగానుష్ఠానమును కొనసాగించి తమకు కూడ శృంగములు పుట్టుటచే అవియు సత్రయాగమునుండి లేచినవి. శృంగములు కలిగిన గోవులు, శృంగములు కలుగని గోవులును ఉభయములు అపేక్షిత ఫలముచే సమృద్ధుల మైతిమని తలఁచి సత్రయాగమునుండి లేచినవి. గోవు లనుష్ఠించుటవలన గోసత్ర మనియే సంవత్సరాఖ్య కర్మవిశేష మభిహిత మగుచున్నది. ఈ విధముగ తెలిసికొని సంవత్సరసత్రము ననుష్ఠించినవారు తప్పక అపేక్షిత ఫలముచే సమృద్ధు లగుదురు.

గోవులు తిర్యక్కులు కావున వానికి కర్మాధికారిత్వము లేదు. అయినను గవాభిమాని దేవత యిచట గోశబ్దముచే వివక్ష చేయఁబడినది. గవాభిమాన దేవతలు శృంగభావాభావములను తమయం దారోపించుకొని గోవులతో కూడ అటువంటి బుద్ధితో వ్యవహరించుచున్నారు. ఇది అర్థవాదము.

2. అర్థము: తస్మాత్=శృంగములు కలుగని గోవులు సత్రయాగముచే సమృద్ధిని పొందుటవలన, తూపరా=కొమ్ములు కలుగని గోవు, వార్షికౌ మాసౌ=వర్షర్తు సంబంధములైన రెండు మాసము (లందు)లను, పర్త్వా=ప్రీతినిపొంది, చరతి=సంచరించు చున్నది. అస్యై=ఈ తూపర గోవునకు, (షష్ఠ్యర్థే చతుర్థీ.) సత్రాభిజితం హి=వర్షాకాలమున ప్రీతి కలుగుట సత్రయాగానుష్ఠాన లబ్ధము కదా!

తాత్పర్యము: జాత శృంగములు, అజాత శృంగములునైన ఉభయవిధ గోవులును సమృద్ధిని పొందినవని పూర్వమంత్రమునందు (అర్థవాదమునందు) చెప్పఁబడినది. శృంగములు కలిగినవానికి శృంగములు కలుగుటయే సమృద్ధి. శృంగములు కలుగని గోవులకు సమృద్ధి కలిగినదని చెప్పట సమంజసమా? అను ప్రశ్నకు ఈ మంత్రమున సమాధాన మీవిధముగ చెప్పఁబడినది.

కొమ్ములు కలుగనిగోవు తూపర యనఁబడుచున్నది. కొమ్ములు కలుగనితూపర గోవులు సత్రయాగముచేత సమృద్ధము లగుటవలన, తూపర వర్షర్తు సంబంధములైన రెండుమాసములందు సంతృప్తిని పొందుచున్నది. ఎట్లనఁగా:-

దీర్ఘశృంగములుకల గోవులు వర్షర్తువునందు అరణ్యమునందు మేఁతమేయుటకై సంచరించుచుండఁగా పెనుగాలితో కూడిన వర్షముచే ముఖమునందు కొట్టఁబడిన వగుచు అధోముఖము కలవియై శృంగభారముచే బాధపడుచుండును. కేశ శ్మశ్రువులు కలిగియున్న పురుషులకు సౌందర్యాభిమాన కృత సుఖముడన్నను నదీస్నాన ఘృతభోజనాదికమునందు వాలకష్టము కలుగు విధముగ శృంగభారముకల గోవులకుకూడ మహాక్లేశము సంభవించును. (శృంగములు లేని) యూపర గోవునకు ఈక్లేశము సంభవించక పోవుటచే ప్రీతియే కలుగును. ఈ ప్రీతిసంపాదనము సత్రానుష్ఠాన లబ్ధమే కదా!

3. అర్థము: తస్మాత్=సంవత్సర సత్రము ప్రశస్త మగుటవలన, సంవత్సర సదః=సంవత్సర సత్రము ననుష్ఠించిన యజమానుని యొక్క, గృహే=గృహమునందు, యత్కించ=ఏ కొంచె మయినను అనఁగా — అహోరాత్రాదికము అంగవికలముగ నైనను, క్రియతే=అనుష్ఠించఁబడుచున్నదో, తత్=అది, ఆప్తమ్=అంగ సంపూర్ణముగనే, క్రియతే=చేయఁబడుచున్నదగు చున్నది. అవరుద్ధమ్=అకాలమున చేయఁబడినదైనను సకాలములో చేయఁబడిన దగుచున్నది. అభిజితమ్=ఫలాపేక్షా రహితముగ చేయఁబడినదైనను సంపాదిత ఫలము కలదిగ, క్రియతే=చేయఁబడిన దగుచున్నది.

తాత్పర్యము: సంవత్సరసత్రము ప్రశస్తమైనదగుటవలన సంవత్సర సత్రము ననుష్ఠించిన యజమానునియొక్క గృహమునందు అహోరాత్రాది కర్మ అంగవికలముగ చేయఁబడినదైనను అది తేజోవిశేషముచే అంగ సంపూర్ణమే యగుచున్నది. అకాలమున చేయఁబడినదైనను సకాలమునచేయఁబడినట్లే యగుచున్నది. ఫలాపేక్ష రహితముగ చేయఁబడిన దైనను ఫలవంతమే యగుచున్నది. కనుకనే శాస్త్రన్యాయాభిజ్ఞులు "తేషాం తేజో విశేషేణ ప్రత్యవాయో న విద్యతే" "వారియొక్క తేజోవిశేషముచే ప్రత్యవాయము కలుగదు" అని చెప్పుచున్నారు.

4. అర్థము: యే=ఏ యజమానులు, సంవత్సరమ్ ఉపయన్తి=సంవత్సర సత్రయాగము ననుష్ఠించుచున్నారో, ఏతే=వీరు, సముద్రం వై=సముద్రమునే, ప్లవన్తే= ఈఁదుచున్నారు. యః=ఏ పురుషుఁడు, సముద్రస్య=సముద్రముయొక్క, పారం వై=ఆవలిదరినే, న పశ్యతి=చూచుటలేదో, సః=అతఁడు, తతః=ఆ సముద్రమునుండి, న ఉదేతి=పైకి లేచుటలేదు. సంవత్సరః=సంవత్సర సత్రము, సముద్రః వై=సముద్రమువంటిదే. అతిరాత్రౌ యత్=అతిరాత్ర యాగములు ఏవి కలవో, ఏతత్=ఈ అతిరాత్ర రూపము, తస్య=ఆ సముద్రముయొక్క, పారమ్=ఆవలిదరియే. యే=ఏ యజమానులు, ఏవమ్=ఈ విధముగ, విద్వాంసః=తెలిసికొనినవారై, సంవత్సరమ్ ఉపయన్తి=సంవత్సరసత్రము ననుష్ఠించుచున్నారో, తే=వారు, అనార్తాః ఏవ=మనస్సునందు ఉద్వేగ రహితులే అయినవారై, ఉదృచమ్=ఉత్తమమైన సమాప్తి సంబంధినియైన ఋక్కును, గచ్ఛన్తి=పొందుచున్నారు.

తాత్పర్యము: సంవత్సర సత్రయాగము ననుష్ఠించుచున్నవారు సముద్రమును బాహువులతో ఈదుచున్నవారివంటివారు. సముద్రముయొక్క ఆవలిదరిని చూడలేనివాఁడు ఆ సముద్రమునుండి పైకిలేచివచ్చుటకు సమర్థుఁడు కాఁడు. సంవత్సర సత్రము సముద్రమువంటిదే. అతిరాత్ర రూపములైన ప్రాయణీయోదయనీయములు సముద్రముయొక్క ఆవలిదరివంటివి. ఈవిధముగ తెలిసికొని సంవత్సరసత్రము ననుష్ఠించిన యజమానులు మనస్సున ఉద్వేగములేనివారే అయి ఉత్తమమైన సమాప్తి సంబంధినియగు ఋక్కును పొందుదురు. కనుక ప్రాయణీయోదయనీయ రూపములైన రెండు అతిరాత్ర యాగములను వరుసగా సంవత్సర సత్రముయొక్క ఆద్యంతదినములందు అనుష్ఠించవలెను. ఇచట ప్రాయణీయోదయనీయము లనెడి అహర్విశేషములు విధించఁబడినవి.

5. అర్థము: పూర్వః అతిరాత్రః=ప్రాయణాతిరాత్రము, ఇయం వై=ఈ పృథివీ రూపమే. ఉత్తరః=ఉదయనీయాతిరాత్రము, అసౌ=ద్యులోక స్వరూపము, పూర్వః=ప్రాయణీయాతిరాత్రము, మనః=మనస్స్వరూపము. ఉత్తరః=ఉదయనీయాతిరాత్రము, వాక్=వాక్స్వరూపము. పూర్వః=ప్రాయణీయము, ప్రాణః=ప్రాణస్వరూపము. ఉత్తరః=ఉదయనీయము, అపానః=అపాన స్వరూపము. పూర్వః= ప్రాయణీయము, ప్రరోధనమ్=ప్రారంభ రూపము. ఉత్తరః=ఉదయనీయము, ఉదయనమ్=సమాప్తి రూపము.

తాత్పర్యము: ప్రాయణీయరూపమైన అతిరాత్రయాగము సత్రయాగముయొక్క ప్రథమాహస్సునందు అనుష్ఠించఁబడుటచే అది పూర్వ శబ్ద వాచ్యమైనది. ఉదయనీయరూపమైన అతిరాత్రయాగము సత్రయాగముయొక్క అంత్యాహస్సునందు అనుష్ఠించఁబడుటచే అది ఉత్తర శబ్ద వాచ్యమైనది. ప్రాథమ్య సామ్యముచే ప్రాయణీయాతిరాత్రము పృథివ్యాది రూపముగాను, ఉదయనీయాతిరాత్రము పశ్చాద్భావిత్వ సామ్యముచే ద్యులోకాది రూపముగను వర్ణించఁబడినవి. ప్రరోధన మనఁగా — లౌకిక వ్యాపారమునకుఁగాని, వైదిక వ్యాపారమునకుఁగాని ప్రారంభము. ఉదయనము=పైని (చివరను) పొందునది. సమాప్తి యని యర్థము. ఇచట అతిరాత్రములు బహువిధములుగ ప్రశంసించఁబడినవి.

6. అర్థము: అతిరాత్రః=పూర్వోక్తమైన యతిరాత్రము, జ్యోతిష్టోమః=జ్యోతిష్టోమ రూపమును, వైశ్వానరః=వైశ్వానరాగ్నిచే చూడఁబడిన దియు, భవతి=కావలెను. [తదనుష్ఠానేన=ఆ జ్యోతిష్టోమ రూపమైన యతిరాత్ర యాగానుష్ఠానముచే,] పురస్తాత్=ఎదుట, జ్యోతిరేవ=జ్యోతిస్సునే, దధతే=(యాగకర్తలు) ధరించుచున్నారు. (తత్=ఆ జ్యోతిస్సు,) స్వర్గస్య=స్వర్గలోకముయొక్క అనుఖ్యాత్యై=ప్రకాశనముకొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము: పూర్వము అతిరాత్ర యాగములు సామాన్యాకారముగ విధించఁబడినవి. ఇచట ఆ యతిరాత్రములకు విశేషాకారముగ స్వరూపము విధించఁబడుచున్నది. ప్రాయణీయోదయనీయాహస్సులందు (ఆద్యంతాహస్సులందు) అనుష్ఠేయములైన యతిరాత్రయాగములు జ్యోతిష్టోమములు కావలెను. తదనుష్ఠానముచే సత్రయాగ కర్తలు స్వర్గమార్గమునందు ఎదుట జ్యోతిస్సునే ధరింతురు. ఆ జ్యోతిస్సు స్వర్గమును ప్రకాశింపఁజేయుటకు సమర్థమగును.

7. అర్థము: ప్రాయణీయః=ద్వితీయాహస్సునందు అనుష్ఠేయమైన ప్రాయణీయము, చతుర్వింశః=చతుర్వింశ (ఇరువదినాలుగు) స్తోమములతో కూడినది, భవతి=కావలెను. చతుర్వింశతిః అర్ధమాసాః=ఇరువదినాలుగు అర్ధమాసములు, సంవత్సరః= సంవత్సరము. ప్రయన్తః ఏవ=ప్రారంభించుచునేయున్న యజమానులు, సంవత్సరే=సంవత్సర సత్రానుష్ఠానమునందు, ప్రతితిష్ఠన్తి=ప్రతిష్ఠితు(స్థిరు) లగుచున్నారు. తస్య=ఆ అహస్సునకు, త్రీణి చ శతాని షష్టిః చ=షష్ట్యుత్తరశతత్రయ (366) పరిమితములైన స్తోత్రీయ ఋక్కులు, సన్తి=కలవు. సంవత్సరస్య=సంవత్సరమునకు, రాత్రయః=రాత్రులు, తావతీః=ఆ మాత్రపు సంఖ్య (366) కలవి. సంవత్సరస్య ఉభే ఏవ రూపే=సంవత్సరమునకుఁగల చతుర్వింశ త్యర్ధమాసాత్మక రూపము, షష్ట్యుత్తర శతత్రయ రాత్ర్యాత్మకమైన రూపము అను రెండురూపములను కూడ, ప్రాప్నువన్తి=సంఖ్యాసామ్యముచే పొందుచున్నవి.

తాత్పర్యము: సంవత్సరసత్రమునకు ప్రథమ ప్రాయణాహస్సు పూర్వము విహితమైనది. ఇచట తదనంతరము ఆరంభణీయాహస్సు విధించఁబడినది. దీనికిని ప్రాయణీయమని వ్యవహారము కలదు. ద్వితీయాహస్సు ప్రాయణీయాహస్సు ఎట్లు అగును? అను శంక కలుగుచున్నది. వక్ష్యమాణములైన అభిప్లవ షడహావృత్తిరూప మాసములకంటె ఈ ద్వితీయ ప్రాయణీయాహస్సు ప్రథమభావి యగుటచే ఈ ద్వితీయాహస్సు కూడ ప్రాయణీయముగా వ్యవహరించఁబడినది. ఈ ద్వితీయ ప్రాయణీయము ఉక్థ్య రూపము. అనఁగా ఈ ఆరంభణీయాహస్సునందు ఉక్థ్యయాగ మనుష్ఠించఁబడును. ఉక్థ్యయాగము పంచదశ స్తోత్రములు కలది. ఒక్కొక్క స్తోత్రమునందు ఇరువదినాలుగుఋక్కులు ఉండును. ఈ విధముగ కాఁగా ఉక్థ్యరూప ద్వితీయప్రాయణీయాహస్సునందు మొత్తము షష్ట్యుత్తర శతత్రయ పరిమితములైన స్తోత్రీయ ఋక్కులు ఏర్పడుచున్నవి. సంవత్సరమునకు గల చతుర్వింశత్యర్ధమాసాత్మకము, షష్ట్యుత్తర శతత్రయాత్మకము అను రెండు రూపములను కూడ సంఖ్యాసామ్యముచే ఆరంభణీయాహస్సునందలి షష్ట్యుత్తర శతత్రయ స్తోత్రీయ ఋక్కులు పొందుచున్నవి.

8. అర్థము: తే=ఆ యజమానులు, సంస్థిత్యై=అనంతరము ఉండునట్టి, అరిష్ట్యై=సత్రసమాప్తియొక్క అవినాశము కొఱకు, ఉత్తరైః అహోభిః=జ్యోతిష్టోమ గోష్టోమాయుష్టోమాదులైన ఉత్తరాహస్సులచే, చరన్తి=అనుష్ఠించవలెను.

తాత్పర్యము: ప్రాయణీయారంభణీయాహస్సుల ననుష్ఠించిన యజమానులు తదనంతరము ఉండునట్టి సత్రసమాప్తికి వినాశము లేకుండుటకై ఉత్తరములైన జ్యోతిష్టోమ గోష్టోమాయుష్టోమాదుల ననుష్ఠించవలెను. పూర్వప్రపాఠకమున

విహితములయిన అహస్సులకు ఇచట స్తుత్యర్థమైన అనువాద మనియు, అచట విహితములు కానివానికి విధి యనియు గ్రహించవలెను. ఇచట అనంతర భావులైన అహస్సులు విధించఁబడినవి.

9. అర్థము : షడహాః భవన్తి=జ్యోతిష్టోమాదులు షడహములుగా అనుష్ఠేయములు కావలెను. షట్ ఋతవః వై=ఆఱు ఋతువులే సంవత్సరః=సంవత్సరము. ఋతుషు సంవత్సరే ఏవ=షడృతు రూపమైన సంవత్సరమునందే, ప్రతితిష్ఠన్తి=ప్రతిష్ఠితు లగుచున్నారు.

తాత్పర్యము : జ్యోతిష్టోమాదులను షడహములనుగా ననుష్ఠించవలెను. అనఁగా — జ్యోతిష్టోమము, గోష్టోమము, ఆయుష్టోమము, ఆయుష్టోమము, గోష్టోమము, జ్యోతిష్టోమము అని ఈ వరుసలో ఈ యాగములు ననుష్ఠించవలెను. దీనిని అభిప్లవ షడహ మందురు. ఆఱు ఋతువులు ఒక సంవత్సర మగును. ఈ యభిప్లవ షడహము ననుష్ఠించిన యజమానులు సాంఖ్యా సామ్యముచే షడృతువుల ద్వారా సంవత్సరమునందు ప్రతిష్ఠితు లగుదురు. ఇచట జ్యోతిష్టోమాదులకు అభిప్లవ షడహ రూపత్వము విధించఁబడినది.

10. అర్థము : గౌశ్చ ఆయుశ్చ స్తోమా=గోష్టోమాయుష్టోమము లుభయములును మధ్యతః=అభిప్లవ షడహముయొక్క మధ్యమందు, భవతః=కర్తవ్యము లగుచున్నవి. తత్=దానిచే సంవత్సరస్య మధ్యే ఏవ= సంవత్సర సత్ర మధ్యమందే, మిథునమ్=మిథునమును, దధతి=సంపాదించుచున్నారు. తత్=ఆ మిథునము, ప్రజననాయ=సంతానమును కలిగించుటకై, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : పూర్వ మంత్రమున అభిప్లవ షడహము విహిత మైనది. ఆ యభిప్లవ షడహానుష్ఠానమువలన జ్యోతిష్టోమాయుష్టోమములు షడహముయొక్క మధ్యమం దనుష్ఠితము లగుచున్నవి. దానిచే సత్రయాగానుష్ఠాతలు సంవత్సర సత్రముయొక్క మధ్యమందే మిథునమును సంపాదించినవా రగుచున్నారు. ఆ మిథునము సంతానమును కలిగించుటకు కారణ మగుచున్నది. ఇచట షడహ మధ్యవర్తియైన అహర్ద్వయము ప్రశంసించఁబడినది.

11. అర్థము : అభితః=అభిప్లవ షడహముయొక్క ఆద్యంతములందు, జ్యోతిః భవతి=జ్యోతిష్టోమము అనుష్ఠేయ మగుచున్నది. తత్=ఆ యనుష్ఠానము, విమోచనమేవ=ఉపక్రమమందు నిరుద్ధమైనదానియొక్క విమోచన సమానమే, భవతి=అగుచున్నది. తత్=దానిచే, ఛన్దాంస్యేవ=జ్యోతి ర్గౌ రాయు రిత్యేతత్త్రియ రూపములైన గాయత్ర్యాది ఛ్ఛందస్సులే, విమోకమ్=విమోచనమును, యన్తి=పొందుచున్నవి. ఉభయతః=షడహముయొక్క రెండు పార్శ్వములందు, జ్యోతిష్షైవ=జ్యోతిర్యుక్తమే అయిన, షడహేన=షడహముచే, (యజమానాః=యదమానులు,) సువర్గం లోకమ్=స్వర్గలోకమును, యన్తి=పొందుచున్నారు.

తాత్పర్యము : అభిప్లవ షడహానుష్ఠానముచే షడహముయొక్క ఆద్యంతములందు జ్యోతిష్టోమ మనుష్ఠించఁబడుచున్నది. ఆ యనుష్ఠానమున ఉపక్రమమునందు విమోచనముతో సమానమే యగును. దానిచే జ్యోతిర్గౌరాయు రిత్యేతత్రయ రూపములైన గాయత్ర్యాది ఛ్ఛందస్సులే విమోచనమును పొందును. మఱియు షడహముయొక్క రెండు పార్శ్వము లందును జ్యోతిర్యుక్తమైన షడహముచే ప్రకాశితమైన స్వర్గలోకమును జయమానులు సుఖముగ పొందుదురు. ఇచట షడహముయొక్క ఆంద్యంతములైన అహర్విశేషములు ప్రశంసించఁబడినవి.

12. అర్థము : (యే=ఏ యజమానులు,) ఆసతే=సత్రయాగము ననుష్ఠించుచున్నారో, (తే=వారు) 'కేన=ఏ మార్గముచే, యన్తీతి=స్వర్గమును పొందుచున్నారు?' అని, బ్రహ్మవాదినః=మంత్రజ్ఞులు, వదన్తి=చెప్పుచున్నారు (ప్రశ్నించుచున్నారు). దేవయానేన పథా ఇతి=దేవయాన మార్గమనచేత ని, బ్రూయాత్=సమాధానము చెప్పవలెను. గాయత్రీ త్రిష్టుక్ జగతీ ఛన్దాంసి వై=గాయత్రీ త్రిష్టుప్ జగతీ ఛ్ఛందస్సులే, దేవయానఃపన్థాః=దేవతలు నడుచునట్టి మార్గము. జ్యోతిః వై=జ్యోతిష్టోమమే, గాయత్రీ=గాయత్రీ ఛ్ఛందస్సు, గౌః=గోష్టోమము, త్రిష్టుప్=త్రిష్టుప్ ఛందస్సు. ఆయుః=ఆయుష్టోమము, జగతీ=జగతీ

చ్ఛందస్సు. ఏతే స్తోమాః=ఈ జ్యోతిష్టోమ, గోష్టోమాయుష్టోమములు, భవన్తి యత్=అనుష్ఠింపఁబడిన వగుచున్నచో, తత్=ఆ యనుష్ఠానముచే, దేవయానేవ పథైవ=దేవయాన మార్గముచేతనే, గచ్ఛన్తి=యజమానులు స్వర్గమును పొందుచున్నారు.

తాత్పర్యము: సత్రయాగము ననుష్ఠించిన యజమాను లే మార్గముచే స్వర్గమును పొందుదురు? అని మంత్రజ్ఞులు ప్రశ్నించుచున్నారు. దేవతలు నడచునట్టి మార్గముచేత స్వర్గమునకు పోవుదురని బుద్ధిమంతుఁడు ఆ ప్రశ్నకు సమాధానము చెప్పవలెను. గాయత్ర్యాది ఛందస్సులే సర్వసాధనము లగుటచే ఆ గాయత్ర్యాది చ్ఛందస్సులే దేవయాన మార్గము. జ్యోతిష్టోమమే గాయత్రీ చ్ఛందస్సు. గోష్టోమము త్రిష్టుప్ ఛందస్సు. ఆయుష్టోమము జగతీచ్ఛందస్సు కనుక ఈ జ్యోతిష్టోమ గోష్టోమాయుష్టోమముల ననుష్ఠించిన యాగకర్తలు దేవయాన మార్గముచేతనే స్వర్గమునకు పోవుదురు. ఇచట ప్రశ్నోత్తరముల ద్వారా జ్యోతిష్టోమాదికము ప్రశంసించఁబడినది.

13. అర్థము: సమానం సామ=ఒక్క సామము, భవతి=గానము చేయఁబడినది కావలెను. దేవలోకః వై=దేవలోక మైతే, సామ=సామ స్వరూపము. (అనేన=ఈ యొక విధమైన సామముచేత,) దేవలోకాత్=దేవలోకమునుండి, న యన్త్యేవ=నిశ్చయముగ నివృత్తులు కారు.

తాత్పర్యము: సర్వాహస్సులలో పృష్ఠస్తోత్రమునందు బృహత్సామము కాని, రథంతర సామము కాని ఏదియేని ఒక్క సామమునే గానము చేయవలెను. దేవలోకము పక్షపాత రహిత మగుటచే సర్వసమ మగుటవలన సామరూప మగుచున్నది. కావున ఒకవిధమైన సామముచే స్వర్గమును పొందినవారు ఒకానొకప్పుడును దేవలోకమునుండి తిరిగిరారు. ఇచట సర్వాహస్సులలో పృష్ఠస్తోత్రమునందు సామైక్యము విధించఁబడినది.

14. అర్థము: అన్యాః అన్యాః ఋచః=భిన్న భిన్నములైన ఋక్కులు, భవన్తి=అనుష్ఠేయములు కావలెను. ఋచః=ఋక్కులు, మనుష్యలోకః వై=మనుష్యలోక స్వరూపములే. ఋచః=ఋక్స్వరూపమైన, అన్యమ్ అన్యమ్ మనుష్యలోకాత్=నానావిధమైన మనుష్యలోకమునుండి, (అన్యమన్యమితి పఞ్చమ్యర్థే ద్వితీయా.) దేవలోకమ్=దేవలోకమును, అభ్యారోహన్తః=అధిష్ఠించుచున్న యజమానులు, యన్త్యేవ=సుఖమును తప్పక పొందుచున్నారు.

లేదా: ఋచః మనుష్యలోకాత్=ఋక్స్వరూపమైన మనుష్య లోకమునుండి, అన్యమ్ అన్యమ్=కర్మవైచిత్ర్యముచే ఫలవైచిత్ర్యము కల, దేవలోకమ్=దేవలోకమును, అభ్యారోహన్తః=అధిరోహించుచున్న యజమానులు, యన్త్యేవ= నిశ్చయముగ సుఖమును పొందుచున్నారు.

తాత్పర్యము: మనుష్యలోకము కర్మానుష్ఠానము ద్వారా దేవలోకమున కాధారమైనవిధముగ సామమున కాధారములైన ఋక్కులు మనుష్యలోక స్వరూపములే యగును. యాగకర్తలు ఋక్స్వరూపమైన నానావిధ మనుష్యలోకమునుండి స్వర్గమునకు పోయి యచట సుఖమును పొందుదురు. కనుక ఈ పూర్వోక్తములైన యహస్సులందు ఒకవిధ సామమే అనుష్ఠేయమైనను ఋక్కుల విషయమున మాత్రము వేఱువేఱు ఋక్కులను పఠించవలెను.

ఈ మంత్రమందు 'అన్యమన్యమ్' అను పదములు 'పంచమ్యర్థే ద్వితీయా ప్రయుక్తా' అని మనుష్యలోకాత్ అను పదమునకు విశేషణములుగా చెప్పఁబడినవి. లేదా — ద్వితీయాంతముగ నైనను సమన్వయము చేయవచ్చును. అన్యమ్ అన్యమ్ దేవలోకమ్=కర్మవైచిత్ర్యముచే వేఱు వేఱు ఫలముల రూపమైన స్వర్గలోకమును, అభ్యారోహన్తః, యన్తి. వేఱువేఱు కర్మలవలన వేఱువేఱు ఫలముల స్వరూపమైన స్వర్గలోకమును పొంది యచట సుఖమును పొందుదురని తాత్పర్యము. ఇచట ఈ యహస్సులందు సామమున కాధారములైన ఋక్కుల భేదము విధించఁబడినది.

15. అర్థము: అభివర్తః=అభివర్త నామకమైన, బ్రహ్మసామమ్=బ్రహ్మసంబంధి సామము, భవతి=అనుష్ఠేయము కావలెను. తత్=ఆ యభివర్త సామము సువర్గస్య లోకస్య=స్వర్గలోకము యొక్క, అభిజిత్యై= ప్రాప్తికొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము: ప్రాకృత సామము కాక బ్రహ్మకు సంబంధించిన అభివర్త నామక సామము ననుష్ఠించవలెను. తదనుష్ఠానమువలన స్వర్గలోక ప్రాప్తి కలుగను. ఇచ్చట ప్రాకృత సామమును కాదని సామాంతరము విధించఁబడినది.

16. అర్థము: అభిజిత్ భవతి=అభిజిత్ అను యాగము అనుష్ఠేయము కావలెను. తత్=అది, సువర్గస్య లోకస్య=స్వర్గలోకముయొక్క, అభిజిత్యై=ప్రాప్తి కొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము: విషువత్ అను అహస్సునకు పూర్వము నందు స్వరసామము లనెడి మూఁడు అహస్సులు కలవు. ఆ యహస్సులకంటె పూర్వము అభిజిత్ అను అహస్సు ననుష్ఠించవలెను. అనఁగా ఆ యహస్సునందు అభిజిత్ అను యాగము ననుష్ఠించవలెను. ఆ యాగము ననుష్ఠించుటవలన స్వర్గప్రాప్తి కలుగును. ఇచట అహరంతరము విధించఁబడినది.

17. అర్థము: విశ్వజిత్ భవతి=విశ్వజిత్ అను అహస్సు అనుష్ఠేయము కావలెను. తత్=అది, విశ్వస్య జిత్యై=విశ్వముయొక్క జయము కొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము: విషువత్ అను అహస్సున కనంతరము స్వరసామము లనెడి మూఁడు అహస్సులు కలవు. ఆ యహస్సుల కనంతరము విశ్వజిత్ అను అహస్సు ననుష్ఠించవలెను. అనఁగా ఆ యహస్సునందు విశ్వజిత్ అను యాగము ననుష్ఠించవలెనని అర్థము. ఆ విశ్వజిదహ రనుష్ఠానమువలన విశ్వజయము కలుగును. మఱల ఇచట అహరంతరము విధించఁబడినది.

18. అర్థము: మాసి మాసి=ప్రతి మాసమునందు, పృష్ఠాని=పృష్ఠ స్తోత్రములను, ఉపయన్తి= అనుష్ఠించవలెను. మాసిమాసి=ప్రతిమాసమునందు, అతిగ్రాహ్యాః=అతిగ్రాహ్య గ్రహములు, గృహ్యన్తే= గ్రహించఁబడవలెను. మాసిమాసి=ప్రతిమాసమునందు, వీర్యమ్=బలమును, దధత్యేవ=నిశ్చయముగ ధరించుదురు. మాసామ్=మాసములయొక్క, ప్రతిష్ఠిత్యై=ప్రతిష్ఠకొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము: సంవత్సర సత్రయాగ కర్తలు ప్రతిమాసమునందు అభిప్లవ షడహముల కనంతరము పృష్ఠ స్తోత్ర యుక్తమైన పృష్ఠ్య షడహము ననుష్ఠించవలెను. మఱియు ప్రతిమాసమునందు అతిగ్రాహ్య గ్రహములను గ్రహించవలెను. ఈ విధముగ ననుష్ఠించిన యజమానులు ప్రతిమాసమునందు వీర్యమును ధరింతురు. అతిగ్రాహ్య గ్రహ గ్రహణము మాసముల ప్రతిష్ఠకొఱ కగును. ఇచట పృష్ఠ్యషడహము, అతిగ్రాహ్య నియమము విధించఁబడినవి.

19. అర్థము: మాసామ్ ఉపరిష్టాత్=మాసములలో ఊర్ధ్వభాగమున, పృష్ఠాని=పృష్ఠ స్తోత్రములను, ఉపయన్తి=అనుష్ఠించవలెను. తస్మాత్=ఆ కారణమువలన, ఓషధయః=ఓషధులు, ఉపరిష్టాత్=ఊర్ధ్వభాగమున, ఫలమ్=ఫలమును, గృహ్ణన్తి= గ్రహించుచున్నవి.

తాత్పర్యము: పూర్వమంత్ర విహితమైన పృష్ఠ్యషడహమును ప్రతిమాసమునందు ఊర్ధ్వభాగమున (మాసముల అంతమునందు) అనుష్ఠించవలెను. ఆ కారణమువలన ఓషధులు ఊర్ధ్వభాగమున ఫలమును గ్రహించుచున్నవి. ఇచట పృష్ఠ్యషడహానుష్ఠానమునకు మాసములలో అంత్యభాగము స్థానముగా విధించఁబడినది.

ప్రథమానువాకము సమాప్తము

అథ సప్తమకాణ్డే పఞ్చమప్రపాఠకే ద్వితీయోఽనువాకః

మూలము: [1] గావో వా ఏతత్సత్ర మాసతాశృఙ్గాః సతీః శృఙ్గాణి సిషాసన్తీ స్తాసాం దశ మాసా నిషణ్ణా ఆసన్నథ శృఙ్గాణ్యజాయన్త తా అబ్రువ న్నరాత్స్మోత్తిష్ఠామావ తం కామమరుత్స్మ హి యేన కామేన న్యషదామేతి [2] తాసాము త్వా అబ్రువన్నర్ధా వా యావతీర్వాఽఽసామహా ఏవేమౌ ద్వాదశౌ మాసౌ సంవత్సరగ్ం సంపాద్యోత్తిష్ఠామేతి తాసామ్ (౧) ద్వాదశే మాసి శృఙ్గాణి ప్రావర్తన్త శ్రద్ధయా వాఽశ్రద్ధయా వా తా ఇమా యాస్తూపరా ఉభయ్యో వావ తా ఆర్ధ్నువన్యాశ్చ శృఙ్గాణ్యసన్వన్యాశ్చోర్జ మవారున్ధతర్ధ్నోతి దశసు [3] మాసూత్తిష్ఠ న్నృధ్నోతి ద్వాదశసు య ఏవం వేద [4] పదేన ఖలు వా ఏతే యన్తి విన్దతి ఖలు వై పదేన యన్తద్వా [5] ఏత దృద్ధ మయనం తస్మాదేత ద్గోసని (౨) ॥

[తిష్ఠామేతి తాసాం తస్మాద్ద్వే చ ।]

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం సప్తమాష్టకే పఞ్చమప్రపాఠకే ద్వితీయోఽనువాకః ॥౨॥

వేదార్థ దీపిక

అవతారిక: ప్రథమానువాకమునందు గవామయన మనెడి సంవత్సరసత్రము కొన్నివిశేషములతో కూడ విహితమైనది. ఆ వృత్తములు, అనావృత్తములు అను భేదముచే సోమయాగములు రెండువిధములుగా నున్నవి. ఏకాహములు అనావృత్తము లనబడును. అహీనరూపములు, సత్రరూపములు అనుభేదముచే ఆవృత్త సోమయాగములు రెండు విధములుగా నున్నవి. ద్విరాత్రము మొదలు ఏకాదశరాత్ర పర్యంతముకల ఆవృత్తములు అహీనరూపములు. ఏకాదశరాత్ర ద్వాదశరాత్రములు మాత్రము అహీనరూప సత్రరూప భేదములచే రెండువిధములుగా నున్నవి. త్రయోదశరాత్రమునుండి ఆ పైని కల యాగములు సత్రములే. ఆ సత్రయాగములు రాత్రి సత్రములు, అయనాత్మకసత్రములు అను భేదముచే రెండువిధములు. వానిలో శతరాత్ర పర్యంతము లైనవి రాత్రిసత్రములు. సంవత్సరసత్రమునుండి యా పైనికల సత్రయాగములు అయనరూపములు. ఆ సర్వయాగములకు ఈ గవామయనము ప్రకృతిభూతము. సంవత్సరకాలములో సాధ్యమైన ప్రయోగముకల గవామయనము ప్రథమానువాకమునం దభిహితమైనది. ఈ ద్వితీయానువాకమునందు దశమాస సాధ్యప్రయోగముతో కూడ వికల్పము చెప్పఁబడుచున్నది.

1. అర్థము: గావః=గోవులు, అశృఙ్గాః సతీః=కొమ్ములు లేనివగుచు, శృఙ్గాణి=కొమ్ములను, సిషాసన్తీః=కోరుచున్నవై, ఏతత్ సత్రమ్=ఈ చెప్పఁబడుచున్న సత్రయాగమును, ఆసత వై=అనుష్ఠించిన వఁట! తాసామ్=సత్రము ననుష్ఠించుచున్న ఆ గోవులకు, దశ మాసాః=పది మాసములు, నిషణ్ణాః ఆసన్=గడచిన వాయెను. అథ=పది నెలలు గడచిన పిమ్మట, శృఙ్గాణి=శృంగములు, అజాయన్త=పుట్టెను. 'యేన కామేన=ఏ శృంగవిషయమైన కోరికచే, (వయమ్=మనము,) న్యషదామ=ఒక చోట కూర్చుంటిమో, తం కామమ్=ఆ కోరికను, అరుత్స్మహి=పొందితిమి కదా! అరాత్స్మ ఉత్తిష్ఠామావ ఇతి=పొందితిమి కనుక సత్రానుష్ఠానమునుండి లేచెదము' అని, తాః=ఆ గోవులు, అబ్రువన్=పలికినవి. (లేచినవని పూర్వము అర్థవాదమునందు చెప్పఁబడినది.)

తాత్పర్యము: పూర్వము గోవులు కొమ్ములు లేనివగుటచే తమకు కొమ్ములు కలుగవలెనని తలఁచినవై యీ సంవత్సర సత్రయాగము ననుష్ఠించినవి. అవి ఈ సంవత్సరసత్రము ననుష్ఠించుచుండఁగా పదినెలలు గడిచిన యనంతరము వానిలో కొన్నింటికి కొమ్ములు పుట్టినవి. 'మనకు కొమ్ములు కలుగవలెనని మనమొకచోట కూర్చుండి సత్రానుష్ఠానమును చేసితిమి. మనకు కొమ్ములు కలిగినవి. మన కోరిక ఫలించినది. కనుక ఈ సత్రమునుండి లేచెదము' అని యనుకొని యా గోవులు ఆ సత్రానుష్ఠానమునుండి లేచినవి. ద్వాదశమాస ప్రయోగాత్మకమైన సత్రయాగమును విధించుటకై పూర్వానువాకమునందలి యర్థవాదమే ఒకానొక విశేషాంశముతో కూడ నిచట పఠింపఁబడినది.

2. అర్థము: యావతీః వై=ఎన్ని గోవులైతే, సత్ర మన్వతిష్ఠన్=సత్రము ననుష్ఠించినవో, తాసామ్ ఉ త్యై=ఆ గోవులలోనే, అర్ధాః వై=కొన్నిగోవులే అబ్రువన్=ఈ విధముగ పలికినవి (మాటాడుకొనినవి). 'ఇమౌ ద్వాదశౌ మాసౌ ఏవ=ఈ సంవత్సరావశిష్టములైన ద్వాదశ సంఖ్యా పూరణములైన (రెండు) మాసములే, ఆసామహై ఏవ=తప్పక అనుష్ఠించుదము. (తత్రః=దానివలన,) సంవత్సరం సంపాద్య=సంవత్సరమును సంపాదించి (పూరించి), ఉత్తిష్ఠామేతి=సత్రానుష్ఠానము నుండి లేచెద'మని, అబ్రువన్=మాటుడుకొనినవి. తాసామ్=సంవత్సరమును (అనుష్ఠానముచే) పూరించిన యా గోవులకు, శ్రద్ధ యా వై=శృంగశ్రద్ధచేతనే, ద్వాదశే మాస=పంద్రెండవ మాసమునందు, శృఙ్గాణి=కొమ్ములు, ప్రావర్తన్త= ఏర్పడినవి. యాః తూపరాః=ఏ గోవులు కొమ్ములు లేనివో, తాః=అవి, అశ్రద్ధయా వై=శృంగవిషయమైన అశ్రద్ధచేతనే, ఇమాః సంపన్నాః=ఈ శృంగములు ఏర్పడనివి. యాశ్చ=ఏవియైతే, శృఙ్గాణి=కొమ్ములను, అసన్వన్=పొందనివో, యాశ్చ=ఏవియైతే, ఊర్జమ్=బలమును, అవారున్ధత=పొందినవో, తాః ఉభయ్యః వావ=ఆ ఉభయవిధములైన గోవులును, ఆర్ధ్నువన్=తమ తమ ప్రయోజనములు సిద్ధించుటచే సమృద్ధి నొందినవి.

తాత్పర్యము: సంవత్సర సత్రయాగానుష్ఠానము చేయుచున్న గోవులలో పదిమాసముల యనంతరము శృంగములు కలిగిన గోవులు ఆ సత్రానుష్ఠానమును విరమించుకొని వెళ్లిపోయినవి. మిగిలిన కొన్ని గోవులలో రెండు వర్గములు కలవు. వానిలో ఒక వర్గమునకు చెందిన గోవులు తమకు శృంగములు కావలెనని కోరుకొనినవి. రెండవ వర్గమునకు చెందిన గోవులు శృంగములతో ఏ మి ప్రయోజన ముండును? ఉదర పూరణ క్షమమైన బలమును సంపాదించుకొందు మనెడి కోరిక కలవి. ఈ రెండు వర్గములకు చెందిన గోవులు "సంవత్సర సత్రమును పది మాసము లనుష్ఠించఁగానే కొమ్ములు వచ్చిన గోవులు సత్రానుష్ఠానమునుండి లేచి వెళ్లినవి. సంవత్సరములో మిగిలిన రెండు మాసములు సంపూర్ణముగ సత్రము ననుష్ఠించుదము. సంవత్సరము సంపూర్ణము కాఁగానే లేచి వెళ్లుద" మని సంభాషించుకొనినవి. ద్వాదశ మాసమునందు శృంగశ్రద్ధ కల గోవులకు శృంగములు సంపన్నము లైనవి. శృంగశ్రద్ధ లేనివానికి శృంగములు కలుగలేదు. అవి ఇప్పుడు తూపరములుగా (శృంగరహితములుగా) కనఁబడుచున్న గోవులే. ఈ యుభయవిధ గోవులలో శృంగశ్రద్ధ కలవానికి శృంగసమృద్ధి కలిగినది. శృంగశ్రద్ధలేని గోవులకు సంవత్సరసత్రానుష్ఠానముచే బలసమృద్ధి కలిగినది. అనఁగా: దశమాసానుష్ఠానముచే శృంగమాత్రము ఫలము ద్వాదశమాసానుష్ఠానముచే రమణీయ శృంగత్వము ఫలము. "కర్మ భూయస్త్వాత్ ఫలభూయస్త్వమ్" అను న్యాయ మిచట సమన్వయించినది. పూర్వము శృంగములు కలుగని

గోవులు సంవత్సర కాలము సంపూర్ణముగ సత్రము ననుష్ఠించి సత్రమునుండి లేచిన వని వివక్ష చేయఁబడిన అంశము సవిశేషముగ నిచట చూపఁబడినది.

3. అర్థము: యః=ఏ యజమానుఁడు, ఏవం వేద=ఈ పూర్వోక్త విధముగ తెలిసికొనెనో, సః=ఆ యజమానుఁడు, దశసు మాసు=పదిమాసములు సత్రానుష్ఠానముచే గడచినవి కాఁగా, ఋధ్నోతి=స్వాపేక్షిత ఫలముచే సమృద్ధుఁ డగుచున్నాఁడు. ద్వాదశసు మాసు=పన్రెండుమాసములు సత్రానుష్ఠానముచే గడచినవి కాఁగా, ఋధ్నోతి=స్వాపేక్షిత ఫలముచే సమృద్ధుఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: పూర్వోక్త ప్రకార ద్వయమును తెలిసికొనిన యజమానుఁడు స్వేచ్ఛగా అన్యతర ప్రకారముగ సత్రము ననుష్ఠించి ఫల సమృద్ధిని పొందును. ఈ పూర్వోక్త విధముగ దశమాసానుష్ఠానమును, ద్వాదశమాసానుష్ఠానమును ప్రశంసించి శ్రుతి వికల్పిత పక్షద్వయము నిచట విధించినది.

4. అర్థము: ఏతే=దశమాసానుష్ఠానము చేసిన యీ యజమానులు, పదేన వై=శాస్త్రీయ మార్గముచేతనే, యన్తి ఖలు=అనుష్ఠించుచున్నారు కదా! పదేన యన్=రాజమార్గముచే పోవుచున్న పురుషుఁడు, విన్దతి ఖలు వై=నిశ్చయముగ గ్రామమును పొందుచున్నాఁడు కదా!

తాత్పర్యము: ద్వాదశ మాసములు సంపూర్ణముగ ననుష్ఠించుటవలన ఫలము కలుగవచ్చును. కాని దశమాసానుష్ఠానమువలన ఫలము ఎట్లు కలుగును? అను శంకను పోఁగొట్టుటకై యిచట సమాధానము చెప్పఁబడినది. ఒకానొక పురుషుఁడు రాజమార్గమున పోవుచు కొంచెము స్ఖలనమున్నను గమ్యమైన గ్రామమును చేరుకొనును కదా! ఆ విధముగనే దశ మాసములు అనుష్ఠానము చేసిన యజమానులు కాలము అల్పమైనను శాస్త్రీయ మార్గముననే యనుష్ఠించుచున్నారు కనుక, అపేక్షిత ఫలమును పొందుదురు.

5. అర్థము: యత్ అయనంసమాప్యతే=దశ మాసములందుఁగాని, ద్వాదశ మాసములందుఁగాని యే గవామయనము సమాప్తి చేయఁబడుచున్నదో, తత్ ఏతత్ ఆ యీ గవామయనము. ఋద్ధం వై=ఫలప్రదమే. తస్మాత్=ఆ కారణమువలన, ఏతత్=ఈ గవామయనము, గోసని గోవులకు లాభహేతువు.

తాత్పర్యము: ఈ గవామయనము దశమాసములం దనుష్ఠిత మైనను, ద్వాదశ మాసములం దనుష్ఠిత మైనను ఫలప్రదమే యగుచున్నది. ఈ గవామయనము ఇంతటి మహిమ కలది కనుక ఇది ఆర్యక్కులైనను గోవులకు లాభహేతు వగుచుండఁగా, విశిష్ట బ్రాహ్మణులకు లాభహేతువని వేఱుగ చెప్పవలయునా? ఉపపాదితమైన పక్షద్వయము ఇచట ముగింపఁబడినది.

ద్వితీయానువాకము సమాప్తము.

అథ సప్తమకాణ్డే పఞ్చమప్రపాఠకే తృతీయోఽనువాకః

మూలము: [1] ప్రథమే మాసి పృష్ఠాన్యుప యన్తి మధ్యమ ఉప యన్త్యుత్తమ ఉప యన్తి [2] తదాహుర్యాం వై త్రిరేకస్యాహ్న ఉపసీదన్తి దహ్రం వై సాఽపరాభ్యాం దోహాభ్యాం దుహేఽథ కుతః సా ధోక్ష్యతే యాం ద్వాదశ కృత్వ ఉపసీదన్తీతి సంవత్సరగ్ం సంపాద్యోత్తమే మాసి సకృత్పృష్ఠాన్యుపేయు స్తద్యజమానా యజ్ఞం పశూనవ రున్ధతే [3] సముద్రం వై (౧) ఏతేఽనవారనపారం ప్ర ప్లవన్తే యే సంవత్సర ముపయన్తి యద్బృహద్రథన్తరే అన్వర్జేయు ర్యథా మధ్యే సముద్రస్య ప్లవమన్వర్జేయు స్తాదృక్తదనుత్సర్గం బృహద్రథన్తరాభ్యా మిత్వా ప్రతిష్ఠాం గచ్ఛన్తి సర్వేభ్యో వై కామేభ్యః సంధిర్దుహే తద్యజమానాః సర్వాన్కామానవ రున్ధతే (౨) ॥

[సముద్రం వై చతుస్త్రిగ్ంశచ్చ ।]

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం సప్తమాష్టకే పఞ్చమప్రపాఠకే తృతీయోఽనువాకః ॥3॥

వేదార్థ దీపిక

అవతారిక: ద్వితీయానువాకమునందు దశమాస ద్వాదశమాస వికల్ప మభిహిత మైనది. ఈ తృతీయానువాకమునందు పృష్ఠ్యషడహ విషయమైన వికల్ప మభిహిత మగుచున్నది.

1. అర్థము: ప్రథమే మాసి=ప్రథమ మాసమునందు, పృష్ఠాని=పృష్ఠస్తోత్రములను, ఉపయన్తి= అనుష్ఠించవలెను. మధ్యమే=మధ్యమ మాసమందు, ఉపయన్తి=పృష్ఠస్తోత్రముల ననుష్ఠించవలెను. ఉత్తమే= ఉత్తమ (అంత్య) మాసమందు, ఉపయన్తి=పృష్ఠ స్తోత్రముల ననుష్ఠించవలెను.

తాత్పర్యము: "మాసిమాసి పృష్ఠాన్యుపయన్తి" ప్రతిమాసమునందు పృష్ఠస్తోత్రములను (పృష్ఠ్యషడహమును) అనుష్ఠించవలెనని పూర్వానువాకమున విహిత మైనది. ఆ విధిని కాదని యిచట పక్షాంతరము విధించఁబడుచున్నది. సర్వ మాసము లందు పృష్ఠ్య షడహము ననుష్ఠించ నవసరము లేదు. ద్వాదశ మాసములలో ప్రథమ మధ్యమోత్తమ మాసములందు మాత్రము పృష్ఠ్య షడహము ననుష్ఠించవలెను. ఇది యొక పక్షము.

2. అర్థము: యాం వై=ఏ గోవునైతే, ఏకస్య అహ్నః=ఒక రోజునకు, త్రిః=మూఁడు పర్యాయములు, ఉపసీదన్తి=పాలు పితుకుటకు పొందుచున్నారో, సా=ఆ గోవు, అపరాభ్యాం దోహాభ్యామ్=ఇతరములైన రెండు దోహనములవలన, దభ్రం వై=అల్పమునే, దుహే=పాలు పిదుకు (ఇచ్చు) చున్నది. అథ=అయినచో, యామ్=ఏ గోవును, ద్వాదశకృత్వః=పంద్రెండు పర్యాయములు, ఉపసీదన్తి=పాలు పిదుకుటకై పొందుచున్నారో, సా=ఆ గోవు, కుతః ధోక్ష్యతే?=ఎట్లు పిదుకఁబడును? ఇతి=అని, తత్=ఆ పృష్ఠ్య షడహ విషయమున, ఆహుః=అభిజ్ఞులు చెప్పుచున్నారు. సంవత్సరం సంపాద్య=సంవత్సరమును (అనుష్ఠించి) సంపాదించి, ఉత్తమే మాసి=అంతిమ మాసమందు, సకృత్=ఒక పర్యాయము, పృష్ఠాని ఉపేయుః=పృష్ఠస్తోత్రముల ననుష్ఠించవలెను. తత్=అప్పుడు, యజమానాః=యజమానులు, యజ్ఞమ్=యజ్ఞమును (సంపూర్ణముగ), పశూన్=పశువులను, అవరున్ధతే=పొందుచున్నారు.

తాత్పర్యము: ఒక దినమున ఆవును మూఁడు మారులు పాలు పిదికినచో, ఆ యావు మొదటి పర్యాయము పాలు సమృద్ధిగ నిచ్చును. రెండవ పర్యాయము, మూఁడవ పర్యాయమును పిదికినప్పుడు అల్ప క్షీరమునే యిచ్చును. రోజునకు మూఁడు మారులు పిదికినప్పుడే రెండవ మారు, మూఁడవ మారును ఆవు పాలు సమృద్ధిగ నిచ్చుట లేదు కదా!, ఒక గోవును పంద్రెండు మారులు పాలు పిదికినచో అది యెట్లు పాలు ఇచ్చును? కనుక గో సమానమైన పృష్ఠ్య షడహమునకు కూడ మాసత్రయానుష్ఠానము ఉచితము కాదు. గవామయనమును సంవత్సరము అనుష్ఠించి అంతిమ మాసమందు పృష్ఠ్య షడహము ననుష్ఠించవలెను. అప్పుడు పృష్ఠ్య షడహము సారమతముగ నుండును. కనుక యజమానులు యజ్ఞమును పశువులను సంపూర్ణముగ పొందుదురు. అని పృష్ఠ్య షడహానుష్ఠాన విషయమున అభిజ్ఞులు చెప్పుచున్నారు. ఇది మఱియొక పక్షము.

3. అర్థము: యే=ఏ యజమానులు, సంవత్సరమ్ ఉపయన్తి=సంవత్సర సత్రము ననుష్ఠించుచున్నారో, ఏతే=వీరు, అనవారమ్ అపారమ్=తీరద్వయ రహితమైన, సముద్రం వై=సముద్రమునే, ప్ర ప్లవన్తే=(బాహువులచే) ఈఁదుచున్నవా రగుచున్నారు. బృహద్రథంతరే=బృహద్రథంతర సామములను, అను అర్జేయుః యత్=అనుక్రమముగ (పృష్ఠస్తోత్రమునందు) సంపాదించుచో, సముద్రస్య=సముద్రముయొక్క, మధ్యే=మధ్యమందు, ప్లవమ్=తరణ సాధనమైన తెప్పను, అన్వర్జేయుః యథా=క్రమముగ నెట్లు పొందుదురో, తాదృక్=అటువంటిది. అనుత్సర్గమ్=విడువక, బృహద్రథంతరాభ్యామ్=బృహత్ రథంతర సామములచే, ఇత్వా=పృష్ఠస్తోత్రమును పొంది, ప్రతిష్ఠామ్=యజ్ఞసమాప్తిని, గచ్ఛన్తి=పొందుచున్నారు. సర్వేభ్యః కామేభ్యః వై సంధిః దుహే=సంధి సర్వవిధములైన కోరికలను నిశ్చయముగ పిదుకును. తత్=అట్లు, కాఁగా, యజమానాః= యజమానులు, సర్వాన్ కామాన్=సమస్తములైన కోరికలను, అవరున్ధతే=పొందుచున్నారు. ఒక గోవును మఱియొక గోవునకు సంబంధించిన దూడచే పాలు పిదుకుటకు శక్యమైన గోవు సంధి అనఁబడును.

తాత్పర్యము: సంవత్సర సత్రము ననుష్ఠించు యజమానులు తీరద్వయ రహితమైన సముద్రమును బాహువులచే ఈఁదునటువంటివారితో సమాను లగుదురు. కనుక సంవత్సర సత్రానుష్ఠానమున క్రమముగ పృష్ఠస్తోత్రమునందు బృహద్రథంతర సామముల ననుష్ఠించవలెను. ఈ విధముగ చేసిన యజమానులు సముద్ర మధ్యమందు తెప్పను తరణ సాధనముగ తీసికొనినవారితో సమాను లగుదురు. బృహద్రథంతర సామములు పృష్ఠస్తోత్రములకు సంబంధించినవి కావు. అయినను ఒక గోవును మఱియొక ఆవుయొక్క దూడచే పాలు పిదుకుటకు శక్యమైన విధముగ అన్యదీయములైన బృహద్రథంతర ములను ఆ యా యహస్సులందు ప్రయోగించినచో యజమానులు సర్వకామములను పొందుదురు. "సమానగ్ం సామ భవతి" 'బృహద్రథంతర సామములలో ఏదియేని ఒకటియే సర్వాహస్సులందు పృష్ఠస్తోత్రమున గానము చేయవలె' నని ఈ ప్రపాఠకమునందలి ప్రథమానువాకమున విహితమైనది. అదియే యిచట విశేషాకారమున విధించఁబడినది.

తృతీయానువాకము సమాప్తము.

అథ సప్తమకాణ్డే పఞ్చమప్రపాఠకే చతుర్థోఽనువాకః

మూలము: 1 సమాన్య ఋచో భవన్తి మనుష్యలోకో వా ఋచో మనుష్యలోకాదేవ న యన్త్యన్యదన్యత్సామ 2 భవతి దేవలోకో వై సామ దేవలోకా దేవాన్యమన్యం మనుష్యలోకం ప్రత్యవరోహన్తో యన్తి 3 జగతీ మగ్ర ఉప యన్తి జగతీం వై ఛన్దాగ్ంసి ప్రత్యవరోహన్త్యా 4 గ్రయణం గ్రహో బృహత్పృష్ఠాని త్రయస్త్రిగ్ంశగ్ం స్తోమా స్తస్మాజ్జ్యాయాగ్ంసం కనీయా న్ప్రత్యవరోహతి 5 వైశ్వకర్మణో గృహ్యతే విశ్వాన్యేవ తేన కర్మాణి యజమానా అవ రున్ధత ఆదిత్యః (౧) గృహ్యత ఇయం వా అదితి రస్యామేవ ప్రతి తిష్ఠన్త్య 6 న్యోన్యో గృహ్యేతే మిథునత్వాయ ప్రజాత్యా 7 అవాన్తరం వై దశరాత్రేణ ప్రజాపతిః ప్రజా అసృజత యద్దశరాత్రో భవతి ప్రజా ఏవ తద్యజమానాః సృజన్త ఏతాగ్ం హ వా ఉదఙ్కః శౌల్బాయనః సత్రస్యర్ధి మువాచ యద్దశరాత్రో యద్దశరాత్రో భవతి సత్రస్యర్ధ్యా అథో యదేవ పూర్వేష్వహ స్సు విలోమ క్రియతే తస్యైవైషా శాన్తిః (౨)॥

[ఆదిత్య స్తస్యైవ ద్వే చ ।]

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం సప్తమాష్టకే పఞ్చమప్రపాఠకే చతుర్థోఽనువాకః ॥౪॥

వేదార్థ దీపిక

అవతారిక: తృతీయానువాకమునందు పృష్ఠ్య షడహ విషయ ప్రకార విశేష మభిహితమైనది. ఈ చతుర్థానువాకమునందు ఉత్తర పక్షమునందలి ప్రకార విశేష మభిహిత మగుచున్నది. సంవత్సర సత్రమునకు రెండు పక్షములు కలవు. "యథా శాలాయై పక్షసీ ఏవగ్ం సంవత్సరస్య పక్షసీ"= "శాలకు రెండు పక్షము లున్నవిధముగ సంవత్సర సత్రమునకు కూడ రెండు పక్షము లున్నవని వేదమునందే మఱియొక చోట చెప్పఁబడినది. ఇచట ప్రథమ షణ్మాసాత్మకము పూర్వ పక్షము. ద్వితీయ షణ్మాసాత్మకము ఉత్తర పక్షము. సంవత్సర సత్రమునందలి ప్రథమ షణ్మాసాత్మకమైన పూర్వపక్షమునందు

సామైక్యము, ఋక్కుల నానాత్వము పూర్వ మభిహితము లైనవి. ఇప్పుడు ద్వితీయ షణ్మాసాత్మకమైన ఉత్తర పక్షమునందు పూర్వోక్తమునకు విపరీతముగ ఋగైక్యము, సామనానాత్వము అభిహితము లగుచున్నవి.

1. అర్థము: సమాన్యః=ఏక రూపములైన, ఋచః=ఋక్కులు, భవన్తి=అనుష్ఠేయములు (కర్తవ్యములు) కావలెను. ఋచః=ఋక్కులు, మనుష్యలోకః వై=మనుష్యలోక స్వరూపములే. మనుష్యలోకాదేవ=మనుష్యలోకమునుండియే, న యన్తి=తొలఁగి పోవుట లేదు.

తాత్పర్యము: మనుష్యలోకమునందు కర్మల ననుష్ఠించి యనంతరము దేవలోకమునకు పోవుచున్నారు కదా! ఈ విధముగనే సామమున కాధారమైన ఋక్కు నభ్యసించి యనంతరము ఆ ఋక్కునందు సామమును గానము చేయుచున్నారు. అందువలన ఋక్కులు మనుష్య స్వరూపములు. ఆ ఋక్కులను ఏక రూపములనే చేయవలెను. అనఁగా ఒక యహస్సునందు ఏ ఋక్కులు ప్రయోగించఁబడినవో, ఇంకొక యహస్సునందు కూడ ఆ ఋక్కులనే ప్రయోగించవలెను. ఇట్లు కాఁగా యజమానులు ఋగాత్మక మైన మనుష్యలోకమునుండి తొలఁగిపోరు. వారి అపత్యాది సంతానము అవిచ్ఛిన్నముగ భూలోకమునం దుండునని భావము. ఇచట ఋగైక్యము విధించఁబడినది.

2. అర్థము: అన్యత్ అన్యత్ సామ=వేఱు వేఱు సామము, భవతి=గానము చేయఁదగినది కావలెను. సామ=సామము, దేవలోకః వై=దేవలోక స్వరూపమే. (ఏవం సతి=ఇట్లు కాఁగా,) దేవలోకాదేవ=దేవలోకమునండియే, అన్యమ్ అన్యం మనుష్యలోకమ్=ఇతరేతరమైన మనుష్యలోక ప్రదేశమును, ప్రత్యవరోహన్తః=దిగుచున్నవారై, యన్తి=పొందుచున్నారు.

తాత్పర్యము: సామము పశ్చాద్భావి యగుటచే పశ్చాద్భావిత్వ సామ్యముచే సామము ద్యులోక రూపముగా వర్ణించఁబడినది. ప్రథమమున మనుష్యలోకమున కర్మలు చేసి తత్ఫలముగ అనంతరము ద్యులోకమును పొందుదురు. ప్రథమమున ఋక్కు నభ్యసించి యనంతరము ఆ ఋక్కునందు సామము గానము చేయఁబడుచున్నది. పూర్వ దినమునందు ఏ సామము గానము చేయఁబడినదో, ఉత్తరోత్తర దినములందు తత్తద్భిన్న సామములను గానము చేయవలెను. సామము దేవలోక స్వరూపమే. లోకమునందు దేవలోకమునుండి తిరిగివచ్చిన పురుషులు మనుష్యలోక మునందలి వేరు వేరు ప్రదేశములను పొందుచున్నారు. లేదా, కర్మఫలముల భేదము ననుసరించి విలక్షణమైన దేవలోకమునుండి దిగుచున్నవారై యజమానులు మనుష్యలోకమును పొందుదురు. ఇచట సామ నానాత్వము విధించఁబడినది.

3. అర్థము: అగ్రే=ఉత్తర పక్షమునందు, జగతీమ్=జగతీ ఛ్ఛందస్సును, ఉపయన్తి=అనుష్ఠించవలెను. జగతీం ప్రతి వై=జగతీ ఛ్ఛందస్సును గూర్చియే, ఛన్దాంసి=ఇతర ఛందస్సులు, అవరోహన్తి=అవరోహమును పొందుచున్నవి.

తాత్పర్యము: పూర్వ పక్షమునందు ప్రథమమున గాయత్రీ ఛ్ఛందస్సు అనుష్ఠించఁబడినది. ఉత్తర పక్షమునందు జగతీ ఛ్ఛందస్సును అనుష్ఠించవలెను. జగతీ ఛ్ఛందస్సును గూర్చియే ఇతర ఛందస్సులు అవరోహమును పొందుచున్నవి. ఇచట విశేషాంతరము విధించఁబడినది.

4. అర్థము: ఆగ్రయణం ప్రతి=ఆగ్రయణ గ్రహమును గూర్చి, గ్రహాః=ఇతర గ్రహములు, అవరోహన్తి=అవరోహమును పొందుచున్నవి. బృహత్ ప్రతి=బృహత్పృష్ఠ స్తోత్రమును గూర్చి, పృష్ఠాని=ఇతర పృష్ఠస్తోత్రములు, అవరోహన్తి. త్రయస్త్రింశం=త్రయస్త్రింశ స్తోమమును గూర్చి, స్తోమాః=ఇతర స్తోమములు, అవరోహన్తి. తస్మాత్=ఆ కారణమువలన, జ్యాయాంసం ప్రతి=పెద్దవాఁడైన తండ్రిని గుఱించి కాని, పితామహుని గుఱించి కాని, కనీయాన్=చిన్నవాఁడైన పుత్రుఁడు కాని, పౌత్రుఁడు కాని, అవరోహతి= అశ్వాది వాహనమునుండి అవరోహమును పొందుచున్నారు (దిగుచున్నారు).

తాత్పర్యము: గాయత్ర్యాది ఛ్ఛందస్సులలో పూర్వపక్షముకంటె విపర్యయముగ ఉత్తరపక్షమున కనుష్ఠానము పూర్వ మంత్రమున విహిత మైనది. ఆ విధముగనే గ్రహ సామ స్తోమములందు పూర్వపక్షముకంటె విపర్యయముగ అనుష్ఠాన మిచట విధించఁబడినది. ఎట్లనఁగా : పూర్వపక్షమున ఆగ్రయణ గ్రహము అంతమున గ్రహించఁబడినది. ఉత్తర పక్షమున ఆగ్రయణ గ్రహమును ఆదియందు గ్రహించవలెను. అప్పుడు ఈ యాగ్రయణ గ్రహమును గూర్చి ఇతర గ్రహము లవరోహమును పొందును. పూర్వ పక్షమున రథంతర పృష్ఠ స్తోత్రము పూర్వదినమున అనుష్ఠిత మైనది.

ఉత్తర పక్షమున బృహత్పృష్ఠమును పూర్వదినమునం దనుష్ఠించవలెను. ఇట్లు చేయఁగా సర్వ పృష్ఠస్తోత్రములు ప్రత్యవరూఢము లగును. పూర్వ పక్షమున అంతమునందు త్రయస్త్రింశ స్తోమ మనుష్ఠించఁబడినది. ఉత్తర పక్షమున ఆదియందు త్రయస్త్రింశ స్తోమము ననుష్ఠించవలెను. ఇట్లు చేయఁగా ఇచట ప్రౌఢమైన త్రయస్త్రింశము ప్రథమ భావియు, అర్వాంచములైన ఏకవింశాది స్తోమములు పశ్చాద్భావులు నగును. ఆ కారణమువలన లోకవ్యవహారమునఁ గూడ జ్యేష్ఠులైన పితృ పితామహాదులు ఎదుట కనఁబడఁగానే చిన్నవారైన పుత్ర పౌత్రాదులు తమ యశ్వాది వాహనమునుండి దిగుచున్నారు. మఱల ఇచట విశేషతయము క్రమముగ విధించఁబడినది.

5. అర్థము: వైశ్వకర్మణః=వైశ్వకర్మణ మనెడి అతిగ్రాహ్య గ్రహము, గృహ్యతే= గ్రహింపఁబడవలెను. తేన=ఆ యతిగ్రాహ్యముచేత, యజమానాః=యజమానులు, విశ్వాని కర్మాణ్యేవ= సర్వకర్మలను కూడ, అవరున్ధతే=పొందుచున్నారు. ఆదిత్యః=ఆదిత్య గ్రహము, గృహ్యతే=గ్రహింపఁబడవలెను. ఇయం వై=ఈ భూమియే, అదితిః=అదితి. అస్యామేవ=ఈ భూమియందే, ప్రతితిష్ఠన్తి=ప్రతిష్ఠితు లగుచున్నారు.

తాత్పర్యము: "వాచస్పతిం విశ్వకర్మాణ మూతయే" అను మంత్రముచే గ్రహించఁబడునట్టి యతిగ్రాహ్య గ్రహము వైశ్వకర్మణ మనఁబడును. ఆ వైశ్వకర్మణ మనెడి అతిగ్రాహ్య గ్రహమును గ్రహించవలెను. యజమానులు తద్గ్రహణముచేత సర్వ కర్మలను పొందుదురు. "మహీమూ షు మాతరమ్" అను మంత్రముచే గ్రహించఁబడునట్టి అతిగ్రాహ్య గ్రహము ఆదిత్య మనఁబడును. భూమి అదితి కనుక ఆదిత్య గ్రహ గ్రహణముచేత యజమానులు భూమియందు ప్రతిష్ఠితు లగుదురు. ఇచట అతిగ్రాహ్య ద్వయము విధించఁబడినది.

6. అర్థము : అన్యః అన్యః=ఒక్కొక్క గ్రహము భిన్న భిన్నముగా, గృహ్యేతే=గ్రహింపఁబడవలెను. (ఏ)తత్=ఈ గ్రహణము, మిథునత్వాయ=మిథునత్వముకొఱకు, ప్రజాత్యై=ప్రజోత్పత్తికొఱకును, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : పూర్వ దినమున వైశ్వకర్మణ గ్రహమును, పర దినమున ఆదిత్య గ్రహమును గ్రహించవలెను. ఆ పైని మూఁడవ దినమున వైశ్వకర్మణ గ్రహమును, నాల్గవ దినమున ఆదిత్య గ్రహమును అని యీ విధముగ విపర్యయముగ నీ యతి గ్రాహ్య గ్రహ ద్వయమును గ్రహించవలెను. ద్విత్వము మిథున రూపము కనుక ప్రజోత్పత్తి సిద్ధించును. ఈ విషయమునే సూత్రకారులు "వైశ్వకర్మణ మతిగ్రాహ్యేణా మష్టమం గృహ్ణాతి వాచస్పతిం విశ్వకర్మాణ మూతయ ఇతి శ్వోభూత ఆదిత్యం మహీమూ షు మాతరమితి తావేవమేవ వ్యత్యాసం గృహ్ణీత్యా మహావ్రతాత్." అని వివరించినారు. ఇచట పూర్వోక్తమైన అతిగ్రాహ్య గ్రహణమున వ్యత్యాసము విధించఁబడినది.

7. అర్థము : ఈ మంత్రమున ద్వాదశాహీయమైన దశరాత్రము విధించఁబడినది. ఈ మంత్రము నాల్గవ ప్రపాఠకమునందలి పంచమానువాకమున రెండు మంత్ర భాగములుగా (8, 9 మంత్రములుగా) చేసి వ్యాఖ్యానించఁబడినది.

చతుర్థానువాకము సమాప్తము.

అథ సప్తమకాణ్డే పఞ్చమప్రపాఠకే పఞ్చమోఽనువాకః

మూలము: 1 యది సోమౌ సగ్ంసుతౌ స్యాతాం మహతి రాత్రియై ప్రాతరనువాక ముపాకుర్యాత్పూర్వో వాచం
పూర్వో దేవతాః పూర్వశ్ఛన్దాగ్ంసి వృఙ్క్తే 2 వృషణ్వతీం ప్రతిపదం కుర్యాత్ప్రాతఃసవనా దేవైషామిన్ద్రం
వృఙ్క్తే 3 ఽథో ఖల్వాహుః సవనముఖే సవనముఖే కార్యేతి సవనముఖా త్సవనముఖా దేవైషామిన్ద్రం వృఙ్క్తే
4 సంవేశాయోపవేశాయ గాయత్రియా స్త్రిష్టుభో జగత్యా అనుష్టుభః పఙ్క్త్యా అభిభూత్యై స్వాహా
5 ఛన్దాగ్ంసి వై సంవేశ ఉపవేశ శ్ఛన్దోభి రేవైషామ్ (౧) ఛన్దాగ్ంసి వృఙ్క్తే 6 సజనీయగ్ం శస్త్యం
విహవ్యగ్ం శస్య మగస్త్యస్య కయాశుభీయగ్ం శస్య మేతావద్వా అస్తి యావదేత ద్యావదేవాస్తి తదేషాం
వృఙ్క్తే 7 యది ప్రాతఃసవనే కలశో దీర్యేత వైష్ణవీషు శిపివిష్టవతీషు స్తువీరన్యద్వై యజ్ఞస్యాతిరిచ్యతే
విష్ణుం తచ్ఛిపివిష్ట మభ్యతి రిచ్యతే తద్విష్ణుః శిపివిష్టోఽతిరిక్త ఏవాతిరిక్తం దధాత్యథో అతిరిక్తేనైవాతిరిక్త
మాప్త్వాఽవ రున్ధతే 8 యది మధ్యందినే దీర్యేత వషట్కారనిధనగ్ం సామ కుర్యు ర్వషట్కారో వై
యజ్ఞస్య ప్రతిష్ఠా ప్రతిష్ఠా మేవైన ద్గమయన్తి యది తృతీయసవన ఏతదేవ (౨) ॥

[ఛన్దోభి రేవైషా మవైకాన్నవిగ్ంశతిశ్చ]

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం సప్తమాష్టకే పఞ్చమప్రపాఠకే పఞ్చమోఽనువాకః ॥౫॥

వేదార్థ దీపిక

అవతారిక: చతుర్థానువాకమునందు ఉత్తర పక్షమునందలి విశేష మభిహిత మైనది. ఈ పంచమానువాకమునందు మాత్సర్యముతో ప్రవృత్తములైన రెండు గవామయనములందలి విశేష మభిహిత మగుచున్నది.

1. అర్థము: సోమౌ=రెండు యజమాన సంఘములు చేయుచున్న గవామయనములందలి సోమములు, సంసుతౌ స్యాతాం యది=కలసి అభిషుతము లైనచో, మహతి రాత్రియై=మహారాత్రియందు, ప్రాతరనువాకమ్=ప్రాతరనువాకమును, ఉపాకుర్యాత్=ఉపాకరణము చేయవలెను. పూర్వః=పూర్వము ప్రవృత్తమైన యజమాన సంఘము, వాచమ్=రెండవ యజమాన సంఘముయొక్క వాక్కును, వృఙ్క్తే=తీసికొనును. పూర్వః=పూర్వప్రవృత్తమైన యజమాన సంఘము, దేవతాః=రెండవ యజమాన సంఘముయొక్క గవామయనమందలి దేవతలను, వృఙ్క్తే=తీసికొనును. పూర్వః=పూర్వప్రవృత్త యజమాన సంఘము, ఛన్దాంసి=రెండవ యజమాన సంఘము యొక్క ఛందస్సులను, వృఙ్క్తే.

తాత్పర్యము: ఒకానొకప్పుడు కొందఱు యజమానులు ఒక సంఘముగాను, మఱికొందఱు యజమానులు ఇంకొక సంఘముగాను ఏర్పడి పరస్పర మాత్సర్యముతో వేఱు వేఱుగా చెరియొక గవామయనము నను ష్ఠించుచు సోమము నభిషవము చేయుచో అప్పుడు మహారాత్రి (అర్థరాత్రి) యందు మేల్కాంచి ప్రాతరనువాక నామకమైన శస్త్రమునకు ఉపాకరణము చేయవలెను. ఆ యుభయ యజమాన సంఘములలో నే యజమాన సంఘము రెండవ యజమాన సంఘ ప్రవృత్తికంటె పూర్వము ప్రవృత్తమై ఉపాకరణము చేయునో, ఆ పూర్వప్రవృత్తమైన యజమాన సంఘము రెండవ యజమాన సంఘముయొక్క వాగింద్రియమును, దేవతలను, ఛందస్సులను తీసికొనును. ఇచట ఒక విశేషము విధింపఁబడినది. ఉపాకరణము చేయుట యనఁగా — 'ప్రాతర్యావభ్యో దేవేభ్యః' ఇత్యాది సంప్రైషము నధ్వర్యుఁడు పఠించవలెనని యర్థము.

2. అర్థము: వృషన్వతీమ్='వృషన్వన్' శబ్దము కలిగియున్న ఋక్కును, ప్రతిపదమ్=ప్రథమమున, కుర్యాత్=చేయవలెను (అనుష్ఠించవలెను.) తథా సతి=అట్లు కాఁగా, సః] ఏవ=ఆ యజమానసంఘమే, ఇన్ద్రమ్= ఇతర యజమానులకు దేవతా రూపుఁడైన యింద్రుని ప్రాతఃసవనాత్=ప్రాతఃసవనము నుండి, వృఙ్క్తే= తొలఁగించుచున్నది.

తాత్పర్యము: ప్రకృతియందు "ఆపో రేవతీః క్షయథా హి" అను ఋక్కు ప్రథమ ప్రవృత్త మైనది. దానిని పరిత్యజించి యిచట 'వృషన్' శబ్దమును కలిగియున్న ఋక్కును ప్రథమమున అనుష్ఠించవలెను. ఈ విధముగ చేసిన యజమాన సంఘము ఇతర యజమానులకు దేవతా రూపుఁడైన యింద్రుని ప్రాతఃసవనమునుండి తొలఁగింపఁజేయును. ఇచట ప్రాతరనువాకమునందు ఋగ్విశేషము విధింపఁబడినది.

3. అర్థము: అథో ఖలు=మఱి అయితే, సవనముఖే సవనముఖే=మూఁడు సవనముల ప్రారంభమునందు, కార్యా ఇతి=వృషన్వతి యైన ఋక్కు పఠనీయమని, ఆహుః=చెప్పిరి. సవనముఖాత్ సవనముఖాత్=ఇతర యజమానులయొక్క సర్వ సవనముల ప్రారంభమునుండి, ఇన్ద్రమ్=ఇంద్రుని, వృఙ్క్తే= తొలఁగింపఁజేయును.

తాత్పర్యము: మఱికొందఱు ఋగనుష్ఠాన విషయమున ఇంకొక పక్షమును చెప్పిరి. ప్రాతఃసవనము, మాధ్యందినసవనము, సాయంసవనము అను మూఁడు సవనముల ప్రారంభమునందును వృషన్వతియైన ఋక్కును పఠించవలెను. ఇట్లు పఠించిన యజమాన సంఘము ఇతర యజమాన సంఘము యొక్క మూఁడు సవనముల ప్రారంభమునుండి యింద్రుని తొలఁగింపఁజేయును. ఇది పక్షాంతరము.

4. అర్థము: గాయత్రియాః=గాయత్రీ ఛ్ఛందస్సుయొక్క, త్రిష్టుభః=త్రిష్టుప్ ఛందస్సుయొక్క, జగత్యాః=జగతీ ఛ్ఛందస్సుయొక్క, అనుష్టుభః=అనుష్టుప్ ఛందస్సుయొక్క పఙ్క్త్యాః=పంక్తి ఛ్ఛందస్సుయొక్క, సంవేశాయ=స్వీయ యజ్ఞమునందు సమ్యక్ప్రవేశముకొఱకు, ఉపవేశాయ=స్థిరమైన అవస్థితికొఱకు, గాయత్ర్యాః అభిభూత్యై=పరకీయ గాయత్రీ ఛ్ఛందస్సుయొక్క అభిభవముకొఱకు, స్వాహా=ఈ హవిస్సు బాగుగ హుత మగుఁగాక.

తాత్పర్యము: తమయజ్ఞమునందు గాయత్ర్యాది ఛందస్సులు బాగుగ ప్రవేశించుటకొఱకు, ప్రవేశించి స్థిరముగ ఉండుటకొఱకును, ఇతర యజమాన సంఘమునకు సంబంధించిన గాయత్రీ ఛ్ఛందస్సుయొక్క అభిభవముకొఱకును ఈ హవిస్సు బాగుగ హుత మగుఁగాక. ఇచట అయిదు మంత్రభాగములు కలవు. "గాయత్రియాః సంవేశాయ, ఉపవేశాయ (పరకీయ) గాయత్రియాః అభిభూత్యై స్వాహా". ఇది ఒక మంత్రము. "త్రిష్టుభః సంవేశాయ, ఉపవేశాయ స్వాహా". ఇది రెండవ

మంత్రభాగము. ఇట్లే జగ త్యనుష్టుప్పంక్తి ఛ్ఛందస్సుల విషయమున మూఁడు మంత్రభాగములను గ్రహించవలెను. అయిదు అభిభూతి హోమ మంత్రములు.

5. అర్థము: సంవేశః ఉపవేశః=పూర్వ మంత్రోక్తములైన సంవేశోపవేశములు, ఛన్దాంసి వై= ఛందస్స్వరూపములే. ఛన్దోభిః ఏవ=స్వీయ ఛందస్సులచేతనే, ఏషామ్=ఈ యితర యజమానులయొక్క, ఛన్దాంసి= ఛందస్సులను, వృఙ్క్తే=యజమాన సంఘము నశింపఁజేయుచున్నది.

తాత్పర్యము: పూర్వ మంత్రోక్తములైన సంవేశోపవేశములు ఛందస్స్వరూపములే. అందువలన ఈ యజమాన సంఘము స్వీయ ఛందస్సులచేతనే యితర యజమానుల ఛందస్సులను నశింపఁజేయును. పూర్వోక్తములైన అభిభూతి హోమ మంత్రములయొక్క తాత్పర్య మిచట వివరించఁబడినది.

6. అర్థము: సజనీయమ్=సజనీయ మనెడి సూక్తము. శస్యమ్=పఠింపఁదగినది కావలెను. విహవ్యమ్=విహవ్య సూక్తము, శస్యమ్=పఠింపఁదగినది కావలెను. అగస్త్యస్య=అగస్త్యుని సంబంధియైన, కయాశుభీయమ్=కయాశుభీయ సూక్తము, శస్యమ్=పఠింపఁదగినది కావలెను. ఏతత్=ఈ సూక్తత్రయము, యావత్=ఎంత, అస్తి=కలదో, ఏతావత్ వై=ఈ మాత్రము సారమే ఏషామ్=ఈ యితర యజమానులకు, యావదేవ అస్తి=ఏ మాత్రము సారము కలదో, తత్=ఆ సారమును, వృఙ్క్తే=నశింపఁజేయుచున్నది.

తాత్పర్యము: "యో జాత ఏవ ప్రథమో మనస్వాన్" అను సూక్తమునందు "సజనాస ఇన్ద్రః" అని ఉండుటవలన ఈ సూక్తము 'సజనీయ' మనఁబడుచున్నది. దీనిని మహాకైవల్య శస్త్రమునందు "ఇన్ద్రస్య ను వీర్యాణి" అను పదముల స్థానమునందు పఠించవలెను. [2] "మమాగ్నే వర్చో విహవేష్వస్తు" అను సూక్తమునందు విహవ శబ్దము ఉన్నది కనుక, ఈ సూక్తము 'విహవ్య' మనఁబడుచున్నది. దీనిని మహావైశ్వదేవ శస్త్రమునందు "ఆ నో భద్రా" అను పదముల స్థానమునందు పఠించవలెను. [3] "కయా శుభా సవయసః" అను సూక్తమునందు 'కయా శుభా' అను పదము లుండుటవలన ఈ సూక్తము 'కయాశుభీయ' మనఁబడుచున్నది. ఈ సూక్తమునకు అగస్త్య మహర్షి ద్రష్ట కనుక ఇది అగస్త్య సంబంధి యగును. దీనిని మరుత్వతీయ శస్త్రమునందు "జనిష్ఠా ఉగ్ర" అను పదముల స్థానమునందు పఠించవలెను. ఈ సూక్తత్రయము సార మైనది. ఈ సూక్తత్రయమును పఠించుటవలన ఈ యజమాన సంఘముయొక్క ఈ సూక్తత్రయ రూప సారము ఇతర యజమానులయొక్క సమస్తమైన సారమును నశింపఁజేయును. ఇచట శస్త్రవిశేషములు విధించఁబడినవి.

7. అర్థము: ప్రాతఃసవనే=ప్రాతః సవనమునందు, కలశః=ద్రోణకలశము, దీర్యేత యది=పగిలినచో, వైష్ణవీషు=విష్ణుదేవతాకములును, శిపివిష్టవతీషు=శిపివిష్ట శబ్దముతో కూడినవియునగు ఋక్కులందు, స్తువీరన్= స్తుతిని చేయవలెను. యజ్ఞస్య=యజ్ఞ ముయొక్క, యత్ యంగము అతిరిచ్యతే=శాస్త్రీయ క్రమము నతిక్రమించి యుంటున్నదో, తత్=ఆ యంగము, శిపివిష్టమ్=శిపివిష్ట గుణ విశిష్టుఁడైన, విష్ణుమ్ అభి=విష్ణువు నభిలక్షించి, అతిరిచ్యతే=అతిరిక్త మగుచున్నది. తత్=ఆ యతిరిక్తమైన అంగము, శిపివిష్టః=శిపివిష్ట గుణ విశిష్టుఁడైన, విష్ణుః వై=విష్ణువే. తథా సతి=ఆ విధముగ వైష్ణవ ఋక్కులందు స్తుతి చేయఁబడుచుండఁగా, అతిరిక్తే ఏవ=అతిరిక్త స్వామియగు విష్ణువునందే, అతిరిక్తమ్=అతిరిక్తాం గమును, దధాతి=స్థాపించినవాఁ డగుచున్నాఁడు. అథో= మఱియు, అతిరిక్తేనైవ=అతిరిక్త స్వామియైన విష్ణువుచేతనే, అతిరిక్తమ్=అతిరిక్తాంగమును, ఆప్త్వా= శాస్త్రీయమునుగా చేసి, అవరున్ధతే=సత్రఫలమును పొందుచున్నాఁడు.

తాత్పర్యము: ప్రాతఃసవనమునందు ద్రోణకలశము పగిలినచో విష్ణుదేవతాకములైన శిపివిష్ట శబ్దముతో కూడిన ఋక్కులందు స్తుతి చేయవలెను. యజ్ఞముయొక్క ఏ యంగము శాస్త్రీయ క్రమము నతిక్రమించునో, అది శిపివిష్ట గుణవిశిష్టుఁడైన విష్ణువు నతిక్రమించినట్లే యగును. "పశవః శిపిః" అను శ్రుత్యంతరము ననుసరించి శిపి శబ్దము పశు వాచక మగుచున్నది. ఆ పశువులందు స్వామిగా ప్రవేశించుటచే విష్ణువు శిపివిష్ట గుణ విశిష్టుఁ డగుచున్నాఁడు. "యజ్ఞో వై విష్ణుః" అను శ్రుతి యజ్ఞము విష్ణు స్వరూపమే యని చెప్పుచున్నది. కనుక శాస్త్రీయ క్రమము నతిక్రమించిన యజ్ఞాంగము

శిపివిష్టుఁడైన విష్ణువే యగుచున్నది. పైని చెప్పఁబడిన విధముగ శిపి శబ్దముతో కూడిన విష్ణుదేవతాకములైన ఋక్కులందుస్తుతి చేయఁబడినచో అతిరిక్త స్వామియైన విష్ణువునందే అతిరిక్తాంగమును స్థాపించిన ట్లగును. మఱియు అతిరిక్త స్వామియైన విష్ణువుచేతనే అతిరిక్తాంగమును శాస్త్రీయముగా చేసి సత్ర ఫలమును పొందును. ఇచట నైమిత్తిక స్తోత్ర విశేషము విధించఁబడినది.

8. అర్థము: మధ్యందినే=మధ్యందిన సవనమునందు, దీర్యేత యది=ద్రోణకలశము భిన్న మైనచో, వషట్కార నిధనమ్=వషట్కారము పంచమ భాగముగా కలదియగు, సామ=సామమును, కుర్యుః=యజమానులు గానము చేయవలెను. వషట్కారః=వషట్కారము, యజ్ఞస్య=యజ్ఞమునకు, ప్రతిష్ఠా హి=సమాప్తి సాధనము కదా! (తథా సతి=అట్లు కాఁగా,) ప్రతిష్ఠామేవ=సమాప్తినే, ఏనత్ గమయన్తి=ఈ సత్రమును పొందింతురు. తృతీయసవనే యది=తృతీయ సవనమునందు ద్రోణకలశము భిన్న మైనచో, ఏతదేవ=ఈ విధానమే.

తాత్పర్యము: మధ్యందిన సవనమునందు ద్రోణకలశము భిన్న మైనచో వషట్కారము పంచమ భాగముగా కలిగిన సామమును యజమానులు గానము చేయవలెను. వషట్కారము హవిష్ప్రదాన సాధన మగుటవలన యజ్ఞమునకు సమాప్తి స్థాన మగుచున్నది. ఆ వషట్కార యుక్త సామగానముచేతనే యజమానులు యజ్ఞసమాప్తిని చేసినవా రగుదురు. అనఁగా యజ్ఞమును వైకల్య రహితముగ సమాప్తముగ చేసినవా రగుదురని భావము. తృతీయ సవనమునందు ద్రోణకలశము భిన్న మైనను ఈ విధముగనే చేయవలెను. ఇచట ద్వితీయ తృతీయ సవనములందు విశేషము విధించఁబడినది.

పంచమానువాకము సమాప్తము.

అథ సప్తమకాణ్డే పఞ్చమప్రపాఠకే షష్ఠోఽనువాకః

మూలము: [1]షడహై ర్మాసా న్త్సంపాద్యాహ రుత్సృజన్తి షడహైర్హి మాసాన్త్సంపశ్య [2]న్త్యర్ధమాసై ర్మాసా న్త్సంపాద్యాహ
రుత్సృజన్త్యర్ధమాసైర్హి మాసాన్త్సంపశ్య [3]న్త్యమావాస్యయా మాసాన్త్సంపాద్యాహ రుత్సృజన్త్యమావాస్యయా
హి మాసాన్త్సంపశ్యన్తి [4]పౌర్ణమాస్యా మాసాన్త్సంపాద్యాహ రుత్సృజన్తి పౌర్ణమాస్యా హి మాసా న్త్సంపశ్యన్తి
[5]యో వై పూర్ణ ఆసిఞ్చతి పరా స సిఞ్చతి యః పూర్ణాదుదచతి (౧) ప్రాణ మస్మిన్త్స దధాతి
యత్పౌర్ణమాస్యా మాసా న్త్సంపాద్యాహ రుత్సృజన్తి సంవత్సరాయైవ తత్ప్రాణం దధతి తదను సత్రిణః
ప్రాణన్తి [6]యదహ ర్నోత్సృజేయు ర్యథా దృతి రుపనద్ధో విపతత్యేవగ్ం సంవత్సరో విపతేదార్తి మార్ఛేయు
ర్యత్పౌర్ణమాస్యా మాసా న్త్సంపాద్యాహ రుత్సృజన్తి సంవత్సరాయైవ తదుదానం దధతి తదను సత్రిణ
ఉత్ (౨) అనన్తి నాఽఽర్తి మార్ఛన్తి [7]పూర్ణమాసే వై దేవానాగ్ం సుతో యత్పౌర్ణమాస్యా మాసా
న్త్సంపాద్యాహ రుత్సృజన్తి దేవానామేవ తద్యజ్ఞేన యజ్ఞం ప్రత్యవరోహన్తి [8] వి వా ఏతద్యజ్ఞం ఛిన్దన్తి
యత్షడహసంతతగ్ం సన్తమథాహ రుత్సృజన్తి ప్రాజాపత్యం పశుమా లభన్తే ప్రజాపతిః సర్వా దేవతా
దేవతాభిరేవ యజ్ఞగ్ం సం తన్వన్తి [9]యన్తి వా ఏతే సవనాద్యేఽహః (౩) ఉత్సృజన్తి తురీయం ఖలు
వా ఏతత్సవనం యత్సాంనాయ్యం యత్సాంనాయ్యం భవతి తేనైవ సవనాన్న యన్తి [10] సముపహూయ
భక్షయన్త్యేత త్సోమపీథా హ్యేతర్హి [11] యథాయతనం వా ఏతేషాగ్ం సవనభాజో దేవతా గచ్ఛన్తి
యేఽహ రుత్సృజన్త్యనుసవనం పురోడాశా న్నిర్వపన్తి యథా యతనాదేవ సవనభాజో దేవతా అవ

రున్ధతే[12] ఉష్టాకపాలా ప్రాతఃసవన ఏకాదశకపాలా న్మాధ్యందినే సవనే ద్వాదశకపాలాగ్ం స్తృతీయసవనే

ఛన్దాగ్ంస్యేవాఽఽప్త్వాఽవ రున్ధతే [13] వైశ్వదేవ్ చరుం తృతీయసవనే నిర్వపన్తి వైశ్వదేవం వై

తృతీయసవనం తేనైవ తృతీయసవనాన్న యన్తి (౪)॥

[ఉదచత్యుద్యేఽహరాప్త్వా పఞ్చదశ చ]

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం సప్తమాష్టకే పఞ్చమపాఠకే షష్ఠోఽనువాకః ॥౬॥

వేదార్థదీపిక

అవతారిక: పంచమానువాకమునందు గవామయన ప్రసంగముచే సత్రవిషయమున మాత్సర్యవిశేష మభిహితమైనది. ఇఁక ఈ షష్ఠానువాకమునందు గవామయనమునకు గుణవికార రూపమైన ఉత్సర్గ మభిహితమగుచున్నది.

1. అర్థము: షడహైః=అభిప్లవ షడహములచేత, మాసాన్=మాసములను, సంపాద్య=సంపాదించి (అనుష్ఠించి), అహః=అనంతర మాసమునందలి ప్రథమాహస్సును, ఉత్సృజన్తి=విడువవలెను. షడహైః=షడహములచే; మాసాన్=మాసములను, సంపశ్యన్తి హి=బాగుగ చూచుచున్నారు (నిశ్చయిచుచున్నారు) కదా!

తాత్పర్యము : 'అభిప్లవ షడహము' 'పృష్ఠ్య షడహము' అను భేదముచే షడహము రెండు విధములుగా నున్నదని పూర్వము చెప్పఁబడినది. 'జ్యోతిష్టోమము గోష్టోమము ఆయుష్టోమము' అను నీ స్తోమములను, 'ఆయుష్టోమము గోష్టోమము జ్యోతిష్టోమము' అని యీ విధముగ నావృత్తి చేయుటవలన నేర్పడిన షడహమునకు అభిప్లవ షడహమని పేరు. పృష్ఠ స్తోత్రములు కల షడహము పృష్ఠ్య షడహ మనఁబడును. అయిదుమారులు ఆవృత్తములైన అభిప్లవ షడహముల ననుష్ఠించుటచే ఒకమాసము అనుష్ఠానము చేయఁబడిన దగును. మఱల రెండవమాసమునందలి ప్రథమదినమునందు చేయవలసిన జ్యోతిష్టోమాఖ్యమైన అహస్సును విడువవలెను. లేదా - నాలుగు అభిప్లవ షడహములచేతను, ఒక పృష్ఠ్య షడహముచేతను ఒకమాసము అనుష్ఠానము పూర్తిచేసి యనంతరము ద్వితీయమాసమునందలి ప్రథమాహస్సును విడువవలెను. లోకమునందుకూడ అయిదు షడహములచే ముప్పదిదినములను లెక్కించి యిది సావనమాసమని నిశ్చయించుచున్నారు కదా! ఇచట గవామయనమునకు గుణవికార రూపమైన ఉత్సర్గము విధించఁబడినది.

2. అర్థము : అర్ధమాసైః=పంచదశ దినాత్మకములైన అర్ధమాసములచే, మాసాన్=మాసములను, సంపాద్య=సంపాదించి (అనుష్ఠానముచే సమాప్తి చేసి), అహః=ఉత్తర మాసారంభమునందు కర్తవ్యమైన అహర్విశేషమును, ఉత్సృజన్తి=యజమానులు విడువవలెను. అర్ధమాసైః=అర్ధమాసములచే, మాసాన్=మాసములను, సంపశ్యన్తి హి=బాగుగ చూచుచున్నారు (నిశ్చయించుచున్నారు) కదా!

తాత్పర్యము : పూర్వమంత్రమున చెప్పఁబడిన పక్షమునందు ప్రాయణీయారంభణీయములనెడి రెండుఅహస్సులను పరిత్యజించి తృతీయ దినమునందు షడహము ఆరంభమైనది. ఆ మూఁడవ దినమున నారంభించి త్రింశద్దినాత్మకమైన సావనమాసము గడిచినది కాఁగా ఆ పైని అహస్సును విడువవలెను. ఈ మంత్రమున చెప్పఁబడిన పక్షమునందు ప్రాయణీయ దినమున నారంభించి పంచదశ దినాత్మకములైన రెండు అర్ధమాసములచే మాసమును పూర్తిచేసి తదనంతర భావియైన అహస్సును విడువవలెను. లోకమునందు కూడ రెండు అర్ధమాసములచే మాస మేర్పడుచున్నదని అర్ధమాసములచేతనే

మాసస్వరూపమును నిశ్చయించుచున్నారు. ఈ పక్షద్వయము సావనమాసాభిప్రాయము. సావన మాసము=సౌర మాసము.

3. అర్థము : అమావాస్యయా=అమావాస్యచే, మాసాన్=మాసములను, సంపాద్య=సంపాదించి (పూర్తి చేసి), అహః=అనంతర మాస మునందలి ప్రథమ దినమున కర్తవ్యమైన అహర్విశేషమును, ఉత్సృజన్తి=విడువవలెను. అమావాస్యయా=అమావాస్యచే, మాసాన్=మాసములను, సంపశ్యన్తి హి=నిశ్చయించుచున్నారు కదా!

తాత్పర్యము : పూర్వము సౌరమాసాభిప్రాయముతో పక్షద్వయము చెప్పఁబడినది. ఇచట చాంద్రమాసాభిప్రాయముతో పక్షద్వయము చెప్పఁబడుచున్నది. చాంద్రమానమును చూచునట్టి కొందఱు అమావాస్యతో మాస సమాప్తిని నిశ్చయించుచున్నారు. కనుక ఇచట అమావాస్యతో మాసమును అనుష్ఠానముచే పూర్తిచేసి యనంతర మాసారంభ దినమైన శుక్లప్రతిపత్తునందు అనుష్ఠేయమైన యహస్సును విడువవలెను. చాంద్రమాస విషయమున ఇది ఒక పక్షము. అనఁగా శుక్లప్రతిపత్తు నారంభించి అమావాస్యతో అంత మగునట్టి చాంద్రమాసమని యర్థము.

4. అర్థము : పౌర్ణమాస్యా=పూర్ణిమతో, మాసాన్=మాసములను, సంపాద్య=సమాప్తిచేసి, అహః=అనంతర మాసారంభమైన కృష్ణప్రతి పత్తునందు అనుష్ఠేయమైన అహస్సును, ఉత్సృజన్తి=విడువవలెను. పౌర్ణమాస్యా=పూర్ణిమతో, మాసాన్=మాసములను, సంపశ్యన్తి హి=నిశ్చయించుచున్నారు కదా!

తాత్పర్యము : చాంద్రమానమును పరిగణించువారిలో కొందఱు పూర్ణిమతో మాసాంతమును నిశ్చయించుచున్నారు. కనుక, పూర్ణిమతో మాసమును అనుష్ఠానముచే పూర్తిచేసి అనంతరమాస ప్రారంభదినమైన కృష్ణప్రతిపత్తునందు అనుష్ఠేయమైన యహస్సును విడువవలెను. ఇది చాంద్రమానమున రెండవ పక్షము; ఇప్పటికి సౌరమానమున రెండు పక్షములు, చాంద్రమానమున రెండు పక్షములు చెప్పఁబడినవి.

5. అర్థము: యః వై=ఏ పురుషుఁడైతే, పూర్ణమ్=ఘృత క్షీరాదులచే నిండిన పాత్రమును, ఆసిఞ్చతి=మఱల ఆ క్షీరాదులచే నింపునో, సః=ఆ పురుషుఁడు, పరా సిఞ్చతి=ఆ ద్రవ్యమును క్రింద పడవేసినవాఁడగును. యః=ఏ పురుషుఁడు, పూర్ణాత్=పూర్ణమైన పాత్రమునుండి, ఉదచతి=స్వల్పమును ఉద్ధరించునో, సః=అతఁడు, అస్మిన్=ఈ పాత్రము నందు, ప్రాణమ్=ప్రాణరూప వాయువును, దధాతి=స్థాపించినవాఁ డగుచున్నాఁడు. [తథా సతి=అట్లు కాఁగా, యజమానాః=యజమానులు,] పౌర్ణమాస్యా= పూర్ణిమచే, మాసాన్=మాసములను, సంపాద్య=అనుష్ఠానముచే సమాప్తి చేసి, అహః=అనంతర మాసారంభ దినమైన కృష్ణ ప్రతిపత్తునందు కర్తవ్యమైన అహస్సును, ఉత్సృజన్తి యత్=విసర్జిం చుచో, తత్=అప్పుడు, సంవత్సరాయైవ=సంవత్సరసత్ర రూప పురుషునికొఱకే, ప్రాణమ్=ప్రాణవాయువును, దధతి=(ఆ దినమందు) స్థాపించినవా రగుచున్నారు. తదను=ఆ సంవత్సర ప్రాణ స్థాపనము ననుసరించి, సత్రిణః=సత్రయాగకర్తలైన యజమానులు, ప్రాణన్తి=జీవించుచున్నారు.

తాత్పర్యము లోకమునందు ఏ పురుషుఁడు ఘృత క్షీరాదులచే నిండిన పాత్రమునందు మఱల ఘృత క్షీరాదులను పోసినచో అతఁడు ఆ ఘృత క్షీరాదులను భూమియందు పడవైచి నాశనము చేసినవాఁడగును. ఘృతక్షీరాదులచే నిండిన పాత్రములోని క్షీరాది ద్రవ్యమును కొంచెముతీసి ఆ పాత్రమునందు ప్రాణరూప వాయువును ఉంచినవాఁడు బుద్ధిమంతుఁడగును. ఆ పాత్రమునందు అవకాశ మున్నపుడే వాయువు సంచరించుటకు వీలగును కదా! ఈ విధముగనే యజమానులు ఆ యా పూర్ణిమతో ఆ యా మాసమును పూర్తిచేసి ఉత్తరమాసారంభ దినమైన కృష్ణప్రతిపత్తునందు కర్తవ్యమైన అహర్విశేషమును విడిచినచో అప్పుడు సంవత్సరసత్ర రూప పురుషార్థమైన ప్రాణవాయువును ఆ దినమునందు స్థాపించఁగలుగుదురు. ఆ సంవత్సర ప్రాణస్థాపనము ననుసరించి సత్రయాగ కర్తలైన యజమానులు కూడ శ్వాసనిరోధాభావముచే జీవింతురు. ఇచట చాంద్రమాస పక్షములలోని రెండవ పక్షము ప్రశంసించఁబడినది.

6. అర్థము : అహః=అహస్సును, నోత్సృజేయుః యత్=విడువనిచో, దృతిః=ఉదక పూర్ణమైన తిత్తి, ఉపనద్ధః=దృఢముగ బంధించఁబడి నదైనను, యథా=ఏ విధముగ, విపతతి=నశించుచున్నదో, [ఏవమ్=ఈ విధముగ,] సంవత్సరః=సంవత్సర సత్ర క్రతువు,

విపతేత్=నశించును. [యజమానాశ్చ=యజమానులును,] ఆర్తిమ్=మరణమును, ఆర్ఛేయుః=పొందుదురు. తత్=ఆ కారణమువలన, పౌర్ణమాస్యా=పూర్ణిమచే, మాసాన్=మాసములను, సంపాద్య=సంపాదించి (పూర్తిచేసి), అహః=ఆ హస్సును, ఉత్సృజన్తి=విడువవలెను. [తేన=ఆ విడచుటచేత,] సంవత్సరాయ=సంవత్సర సత్రమునకు వినాశము లేకుండుటకై, తత్ ఉదానమ్=ప్రాణసంచార స్థానీయమైన ఆ యుదానమును, దధతి=సంపాదించినవా రగు చున్నారు. తదను=దాని ననుసరించి, సత్రిణః=సత్రయాగ కర్తలు, ఉదనన్తి=ఉచ్ఛ్వాసము చేయుదురు. ఆర్తిమ్=మరణమును, నార్ఛన్తి=పొందరు.

తాత్పర్యము : పూర్వోక్త న్యాయముచే అహస్సును విడువనిచో ఉదక పూర్ణమైన తిత్తి దృఢముగ బంధించఁబడినను ద్వైధీభావముచే నశించువిధముగ సంవత్సర సత్ర క్రతువు నశించును. యజమానులు కూడ నశింతురు. పూర్ణిమచే మాసమును పూర్తిచేసి అనంతర మాసారంభ దినమైన కృష్ణప్రతిపత్తునందు కర్తవ్యమైన అహర్విశేషమును ఉత్సర్జించినచో (విడిచినచో) ఆ యుత్సర్గముచే సంవత్సర సత్రము నశింపకుండుటకై ప్రాణ సంచార స్థానీయమైన ఉదానమును సంపాదించినవా రగుదురు. ఆ సంపాదనము ననుసరించి సత్రకర్తలు ఉచ్ఛ్వసింతురు. మరణమును పొందరు. ఇచట పూర్వ ప్రశంసిత పక్షము వ్యతిరేకముఖముగ మఱల ప్రశంసించఁబడినది.

7. అర్థము : పూర్ణమాసే వై=పూర్ణిమయందే, దేవానామ్=దేవతలకు, సుతః=సోమము అభిషుత మగుచున్నది. పౌర్ణమాస్యా= పూర్ణిమచే, మాసాన్=మాసములను, సంపాద్య=సంపాదించి (పూరించి), ఉత్సృజన్తి యత్=అహస్సు నుత్సర్జనము చేసినచో, దేవానామ్=దేవతలయొక్క, తద్యజ్ఞేనైవ=ఆ పూర్వయాగముతోనే, యజ్ఞమ్=ఈ యజ్ఞమును, (యజమానాః= యజమానులు), ప్రత్యవరోహన్తి=ప్రత్యవరోహము చేయుదురు.

తాత్పర్యము : ప్రకృతియందు పూర్ణిమయందే, దేవతల సంబంధియైన సోమ మభిషుత మగును. పూర్ణిమతో మాసమును పూర్తిచేసి కృష్ణపాద్యమినాఁడు కర్తవ్యమైన అహర్విశేషము నుత్సర్జనము చేసినచో దేవతల సంబంధియైన ఆ పూర్వయాగముతోనే కలుపుటకు యజమానులు ఈ యజ్ఞమును ప్రత్యవరోహము చేసిన వా రగుదురు. పూర్వము ప్రశంసించఁబడిన పక్షమే ప్రకారాంతరముగ మఱల నిచట ప్రశంసించఁబడినది.

8. అర్థము : షడహ సన్తతం సన్నమ్=అభిప్లవ పృష్ఠ్యరూపములైన షడహములతో నవిచ్ఛిన్నముగ ఉంటున్న యజ్ఞమును, (ఉపేత్య= పొంది,) అథ=అనంతరము, అహః=అహస్సును, ఉత్సృజన్తి యత్=ఉత్సర్జనము చేయుచో, ఏతత్=ఈ యుత్సర్జన ముచేత, యజ్ఞమ్=యజ్ఞమును, విచ్ఛిన్దన్తి వై=విచ్ఛిన్నము చేసినవారే యగుచున్నారు. ప్రాజాపత్యం పశుమ్=ప్రజాపతి దేవతాకమైన పశువును, ఆలభన్తే=ఆలంభనము చేయవలెను. ప్రజాపతిః=ప్రజాపతి, సర్వాః దేవతాః=సర్వదేవతా స్వరూపుఁడు. దేవతాభిః ఏవ=దేవతలతోనే, యజ్ఞమ్=యజ్ఞమును, సంతన్వన్తి=కూడినదానినిగా చేసినవా రగుచున్నారు.

తాత్పర్యము : అభిప్లవ పృష్ఠ్యరూపములైన షడహములతో అవిచ్ఛిన్నమై యుంటున్న యజ్ఞమునుపొంది పూర్వోక్తవిధముగ అహస్సును ఉత్సర్జనము చేయునెడల ఆ యజమానులు ఈ యహరుత్సర్జనముచేత యజ్ఞమునే నశింపఁజేసినవా రగుదురు. ఆ దోషము పోవుటకై ఆ యహరుత్సర్జనము చేసిననాఁడు వారు ప్రజాపతి దేవతాకమైన పశువు నాలంభనము చేయవలెను. ప్రజాపతి సర్వస్రష్ట కనుక సర్వదేవతాత్మకుఁ డగును. ఇట్లు చేసిన యజమానులు దేవతలతోనే యజ్ఞమును సంతత మైనదానినిగా చేసినవా రగుదురు. ఏ దినమున కర్తవ్యమైన అహర్విశేషము ఉత్సర్జించఁబడునో ఆ దినమున కర్తవ్యమైన మఱియొక అంశ మిచట విధించఁబడినది.

9. అర్థము : యే=ఏ యజమానులు, అహః=అహస్సును, ఉత్సృజన్తి=ఉత్సర్జనము చేయుచున్నారో, ఏతే=ఈ యజమానులు, సవనాత్=ప్రాతస్సవనాదికమునుండి, యన్తి వై=తప్పక తొలఁగిపోవుదురు. సాంనాయ్యం యత్=సాంనాయ్యము ఏది కలదో, ఏతత్=ఇది, తురీయం సవనం ఖలు వై=ప్రాతస్సవనాది త్రయముకంటె అతిరిక్తమైన చతుర్థ సవన స్థానీయమే కదా! సాంనాయ్యం భవతి యది=సాంనాయ్య మనుష్ఠిత మైనచో, తేనైవ=ఆ సాంనాయ్యముచేతనే, సవనాత్=సవనమునుండి, న యన్తి=తొలఁగిపోవుట లేదు.

తాత్పర్యము : అహరుత్సర్జనము చేసిన యజమానులు ప్రాతస్సవనాద్యనుష్ఠానము లేకుండుటచే ప్రాతస్సవనాదికమునుండి తొలఁగిపో వుదురు. సాంనాయ్య మనునది ప్రాతస్సవనాది త్రయముకంటె నతిరిక్తమైన చతుర్థ సవన స్థానీయమైనది. కావున

సాంనాయ్యము ననుష్ఠించినచో ఆ యజమానులు సవనమునుండి తొలఁగిపోరు. అహరుత్సర్జనము చేసిన దినమున కర్తవ్యాంతర మిచట విధించఁబడినది.

10. అర్థము : ఏతర్హి=ఈ కాలమునందు, ఏతత్సోమపీథాః హి=యజమానులు ఈ సాంనాయ్య శేష భక్షణమే సోమపానముగా కలవారు కదా! [అతః=ఈ కారణమువలన,] సముపహూయ=పరస్పరము తెలియఁజేసికొని, భక్షయన్తి=సాంనాయ్య శేషమును భక్షించవలెను.

తాత్పర్యము : ఉత్సృష్టాహస్సునందు ముఖ్యమైన సోమము ఉండదు. కనుక ఆ దినమున పూర్వ మంత్రోక్తవిధముగ సాంనాయ్యము ననుష్ఠించి (హోమము చేసి) యజమానులు సాంనాయ్య శేషభక్షణయే సోమపానముగా కలవారు కనుక సోమ మువలెనే ఋత్విగ్యజమానులు సాంనాయ్యమును ఆహ్వానపూర్వకముగ భక్షించవలెను. ఇచట సాంనాయ్య శేషమునకు సోమమునకువలె ఉపాహ్వాన పూర్వక భక్షణము విధించఁబడినది.

11. అర్థము : యే=ఏ యజమానులు, అహః=అహస్సును, ఉత్సృజన్తి=ఉత్సర్జనము చేయుచున్నారో, ఏతేషామ్=ఈ యజమానుల సంబంధులైన, సవనభాజః=ప్రాతస్సవనాదులందుండునట్టి, దేవతాః=దేవతలు, యథాయతనం వై=వారి వారి స్థానము లను గూర్చియే, గచ్ఛన్తి=పోవుచున్నారు. అనుసవనమ్=తత్తత్సవన స్థానమునందు, పురోడాశాన్=పురోడాశములను, నిర్వపన్తి=నిర్వాపము చేయవలెను. సవనభాజః దేవతాః= సవనములం దుండునట్టి దేవతలు, యథాయతనాదేవ=ఆ యా స్థానమునుండియే, అవరున్ధతే=పురోడాశములను పొందుదురు.

తాత్పర్యము : సాధారణముగ యజ్ఞము జరుగుచుండఁగా దేవత లా యజ్ఞమునకు సంబంధించిన ప్రాతస్సవనాదులందు ఉందురు. వారు సవనభాక్కు లనబడుదురు. అహరుత్సర్జనము చేసినచో ప్రాతస్సవనాదులు ఉండవు కనుక, ఈ యహరుత్సర్జ నము చేసిన యజమానుల సంబంధులైన సవనాభాగ్దేవతలు సవనభావము వలన నిరాశులై తమతమ స్థానములకు పోవుదురు. ఆ విధముగ వారు పోకుండుటకై యజమానులు అహరుత్సర్జన దినమునందు పురోడాశములను నిర్వాపము చేయవలెను. అప్పు డా దేవతలు వారి వారి స్థానములనుండియే పురోడాశములను స్వీకరింతురు. మఱల నిచట కర్తవ్యాంతరము విధించఁబడినది.

12. అర్థము : ప్రాతఃసవనే=ప్రాతఃసవనమునందు, అష్టాకపాలాన్=ఎనిమిది పాత్రములందు సంస్కృతమైన పురోడాశములను, మాధ్యం దినే సవనే=మాధ్యందిన సవనమునందు, ఏకాదశ కపాలాన్=పదునొకండు పాత్రములందు సంస్కృతములైన పురోడా శములను, తృతీయ సవనే=తృతీయ సవనమునందు, ద్వాదశకపాలాన్=పంన్రెండు పాత్రములందు సంస్కృతములైన పురోడాశములను, నిర్వపన్తి=నిర్వాపము చేయవలెను. (తథా సతి=అట్లు కాఁగా,) ఛన్దాంస్యేవ=గాయత్ర్యాది ఛందస్సులనే, ఆప్త్వా=పొంది, అవరున్ధతే=దేవతలు రోడాశములను పొందుచున్నారు.

తాత్పర్యము : యజమానులు ప్రాతస్సవన, మాధ్యందినసవన, సాయంసవనములందు వరుసగా ఎనిమిది, పదునొకందు, పంన్రెండు పాత్రములందు సంస్కృతములైన పురోడాశములను నిర్వాపముచేయవలెను. ఇట్లు చేయుటవలన అష్టత్వాది సంఖ్యా సామ్యముచే గాయత్ర్యాది ఛందస్సులనే పొంది దేవతలు పురోడాశములను పొందుదురు. ఇచట పూర్వవిహిత పురోడాశములందు విశేషాంశము విధించఁబడినది.

13. అర్థము : తృతీయ సవనే=తృతీయ సవనమునందు, వైశ్వదేవమ్=విశ్వేదేవ దేవతాకమైన, చరుమ్=చరువును (చరుహవిస్సును), నిర్వపన్తి=నిర్వాపము చేయవలెను. తృతీయ సవనమ్=తృతీయ సవనమ్, వైశ్వదేవం వై=విశ్వేదేవ దేవతాకమే. తేనైవ=ఆ నిర్వాపముచేతనే, తృతీయ సవనాత్=తృతీయ సవనమునుండి, న యన్తి=యజమానులు తొలఁగి పోవుట లేదు.

తాత్పర్యము : తృతీయ సవనము విశ్వేదేవ దేవతాకమే కనుక యజమానులు తృతీయ సవనమునందు చరుహవిస్సును నిర్వాపము చేయవలెను. ఆ చరుహవిర్నిర్వాపముచేతనే యజమానులు తృతీయ సవనమునుండి తొలఁగిపోరు. ఇచట మఱల విశేషాంతరము విధించఁబడినది.

షష్ఠానువాకము సమాప్తము.

అథ సప్తమకాణ్డే పఞ్చమప్రపాఠకే సప్తమోఽనువాకః

మూలము: [1]ఉత్సృజ్యా౩ం నోత్సృజ్యా౩మితి మీమాగ్ంసన్తే బ్రహ్మవాదిన స్తద్వాహు రుత్సృజ్యమేవే[2]త్యమావా
స్యాయాం చ పౌర్ణమాస్యాం చోత్సృజ్య మిత్యాహురేతే హి యజ్ఞం వహత ఇతి [3]తే త్వావ నోత్సృజ్యే
ఇత్యాహుర్యే అవాన్తరం యజ్ఞం భేజాతే ఇతి [4] యా ప్రథమా వ్యష్టకా తస్యా ముత్సృజ్య మిత్యాహురేష
వై మాసో విశర ఇతి [5] నాఽఽదిష్టమ్ (౧) ఉత్సృజేయు [6] ర్యదాదిష్ట ముత్సృజేయు ర్యాదృశే పునః
పర్యాప్లావే మధ్యే షడహస్య సంపద్యేత షడహై ర్మాసాన్త్సంపాద్య యత్సప్తమ మహస్తస్మి న్నుత్సృజేయు
స్తదగ్నయే వసుమతే పురోడాశ మష్టాకపాలం నిర్వపేయు రైన్ద్రం దధీన్ద్రాయ మరుత్వతే పురోడాశ
మేకాదశకపాలం వైశ్వదేవం ద్వాదశకపాల [7]మగ్నేర్వై వసుమతః ప్రాతఃసవనం యదగ్నయే వసుమతే
పురోడాశ మష్టాకపాలం నిర్వపన్తి దేవతామేవ తద్భాగినీం కుర్వన్తి (౨) సవన మష్టాభిరుప యన్తి
[8]యదైన్ద్రం దధి భవతీన్ద్రమేవ తద్భాగధేయాన్న చ్యావయన్తీ [9]న్ద్రస్య వే మరుత్వతో మాధ్యందినగ్ం
సవనం యదిన్ద్రాయ మరుత్వతే పురోడాశ మేకాదశకపాలం నిర్వపన్తి దేవతామేవ తద్భాగినీం కుర్వన్తి
సవన మేకాదశభిరుప యన్తి [10] విశ్వేషాం వై దేవానా మృభుమతాం తృతీయసవనం యద్వైశ్వదేవం
ద్వాదశ కపాలం నిర్వపన్తి దేవతా ఏవ తద్భాగినీః కుర్వన్తి సవనం ద్వాదశభిః (౩) ఉప యన్తి [11]
ప్రాజాపత్యం పశుమా లభన్తే యజ్ఞో వై ప్రజాపతి ర్యజ్ఞస్యానసర్గాయాభివర్త ఇతః షణ్మాసో బ్రహ్మసామం
భవతి బ్రహ్మ వా అభివర్తో బ్రహ్మణైవ తత్సువర్గం లోకమభివర్తయన్తో యన్తి ప్రతికూలమివ హీతః ।

సువర్గో లోక [12] ఇన్ద్ర క్రతుం న ఆ భర పితా పుత్రేభ్యో యథా । శిక్షా నో అస్మిన్పురుహూత యామని

జీవా జ్యోతిరశీమహీత్యముత ఆయుతాగ్ం షణ్మాసో బ్రహ్మసామం భవత్యయం వై లోకో జ్యోతిః ప్రజా

జ్యోతి రిమమేవ తల్లోకం పశ్యన్తోఽభివదన్త ఆ యన్తి (౮)॥

[నాఽఽదిష్టం కుర్వన్తి ద్వాదశభిరితి విగ్ంశతిశ్చ]

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం సప్తమాష్టకే పఞ్చమప్రపాఠకే సప్తమోఽనువాకః ॥౭॥

వేదార్థదీపిక

అవతారిక : షష్ఠానువాకమునందు అహరుత్సర్గము చెప్పఁబడినది. ఈ సప్తమానువాకమునందు ఆ యుత్సర్గమునందలి విశేషము చెప్పఁబడుచున్నది.

1. అర్థము : ఉత్సృజ్యా౩మ్?=అహస్సును ఉత్సర్జించవలెనా?, నోత్సృజ్యా౩మ్?=ఉత్సర్జించరాదా?, ఇతి=అని, బ్రహ్మవాదినః=మంత్రజ్ఞులు, మీమాంసతే=విచారణ చేయుచున్నారు. తత్ ఉ=ఆ విషయమునందే, అభిజ్ఞః=అభిజ్ఞులు, ఉత్సృజ్యమేవేతి=అహస్సును విడువవలెననియే, ఆహుః=చెప్పుచున్నారు.

తాత్పర్యము : అభిప్లవ పృష్ఠ్యరూప షడహములచే పూర్ణిమతో మాసమును పూర్తిచేసి యనంతర మాసారంభమైన దినమునందు కర్తవ్యమైన యహర్విశేషము నుత్సర్జించినచో యజ్ఞవిచ్ఛేదము కలుగుననియు, ఉత్సర్జించనిచో శ్వాసనిరోధ మేర్పడుననియు పూర్వానువాకమునందు విచారణ చేయఁబడినది. మంత్రజ్ఞు లీ విషయమునే పరిశీలించుచున్నారు. ప్రాజాపత్య పశువు నాలంభము చేయుటచే యజ్ఞవిచ్ఛేద దోషమును వారించవచ్చును గనుక శ్వాసనిరోధము ఏర్పడకుండుటకై అహస్సును విడువలయు ననియే అభిజ్ఞులు చెప్పుచున్నారు. విచారణ=ప్రమాణములచే విషయమును పరిశీలించుట.

2. అర్థము : అమావాస్యాయాం చ=అమావాస్యయందును, పౌర్ణమాస్యాం చ=పూర్ణిమయందును, ఉత్సృజ్యమ్ ఇతి=అహర్విశేషము విడువఁదగినదని, ఆహుః=అభిజ్ఞులు చెప్పుచున్నారు. ఏతే=ఈ యమావాస్య పూర్ణిమయు, యజ్ఞమ్=యజ్ఞమును, వహతః హి ఇతి=వహించుచున్నవి కదా! యని, ఆహుః=చెప్పుచున్నారు.

తాత్పర్యము : "తే అబ్రూతాం వరం వృణావహై ఆవం దేవానాం భాగధే అసావ"=ఆ దేవతల హవిర్భాగమును ధరించి యుందుమని యా పూర్ణిమామావాస్య దేవతలు వరమును కోరుకొనినవని శ్రుత్యంతరమునం జెప్పఁబడినది. కావున ఆ రెండు తిథులందు ఏ యే అహస్సు కర్తవ్యముగా ప్రాప్తమగునో ఆ యహస్సును విడువవెనని యభిజ్ఞులు నిర్ణయించిరి.

3. అర్థము : యే=ఏ పౌర్ణమాస్యమావాస్యలు, అవాన్తరం యజ్ఞమ్=వాంతర యజ్ఞమును, భేజాతే=పొందుచున్నవో, తే తు=ఆ పౌర్ణమాస్యమావాస్యలైతే, వావ=అన్ని విధములచేతను, నోత్సృజ్యే=విడువఁదగినవి కావు, ఇతి=అని, ఆహుః=మఱికొందఱభిజ్ఞులు చెప్పుచున్నారు.

తాత్పర్యము: పౌర్ణమాస్యమావాస్యలు కేవలము ధర్మపూర్ణమాసాత్మకమైన కర్మనే కాక, అయనాది గతమైన అవాంతర కర్మను కూడ నిష్పన్నము చేయుచున్నవి. కనుక అవాంతర కర్మను పొందినట్టి పౌర్ణమాస్యమావాస్యలు ఉత్సర్జించఁదగినవి కావని మఱికొంద అభిజ్ఞులు చెప్పుచున్నారు. ఇచట ఇతరుల పక్షము చెప్పఁబడినది.

4. అర్థము : యా=ఏది, ప్రథమా వ్యష్టకా=ప్రథమమైన కృష్ణపాడ్యమియో, తస్యామ్=ఆ కృష్ణప్రతిపత్తునందు, ఉత్సృజ్యమ్ ఇతి=అహర్విశేషము విడువఁదగినదని, ఏషః వై=ఈ దినవిశేషమే, విశరః మాసః ఇతి=విశీర్ణమాసమని, ఆహుః=చెప్పుచున్నారు.

తాత్పర్యము : వ్యష్టక అనఁగా కృష్ణపాడ్యమి. కృష్ణప్రతిపత్తునందు ప్రాప్తమైన అహస్సును ఉత్సర్జింజవలెననియు, ఈ యహర్విశేషమే విశీర్ణమాసమనియు వారు చెప్పుచున్నారు. ఏ దినమునందు అహరుత్సర్గము? అను ప్రశ్నకు ఇచట సమాధానము చెప్పఁబడినది.

5. అర్థము : ఆ దిష్టమ్=అదిష్టమైన అహఃకర్మను, న ఉత్సృజేయుః=విడువరాదు.

తాత్పర్యము : "విషువాన్ మహావ్రతమ్" అని నామ నిర్దేశ పురస్సరముగ విశేషముగ చెప్పఁబడునట్టి అహః కర్మ ఆదిష్ట మనఁబడును. అట్టి యాదిష్టమైన కర్మను యజమానులు విడువరాదు. పూర్వోక్తమైన అహరుత్సర్గమునకు కొన్నిచోట్ల అపవాదము (మినహాయింపు) ఇచట చెప్పఁబడినది.

6. అర్థము : ఆదిష్టమ్=శాస్త్రోపదిష్టమైన యహస్సును, ఉత్సృజేయుః యత్=ఉత్సర్జించుచో, యాదృశే (శమ్)=ఎటువంటి జ్యోతిరాదికమైన అహఃకర్మ, పునః పర్యాప్లవే=మఱల మఱల ఆవృత్త మగుచున్న, షడహస్య మధ్యే=షడహముయొక్క, మధ్యమందు, సంపద్యేత=సంపన్న మగునో, షడహైః=అభిప్లవ పృష్ఠ్యాఖ్యములైన షృహములచే, మాసాన్=మాసములను, సంపాద్య=సంపాదించి (సమాప్తిచేసి) స ప్తమమ్, అహః=ఆ షడహమున కనంతరమైన సప్తమహస్సు, యత్=ఏది కలదో, తస్మిన్=ఆ అహస్సునందు, (ప్రాప్తమ్= ప్రాప్తమైన జ్యోతిరాదికమైన కర్మను,) ఉత్సృజేయుః=యజమానులు విడువవలెను.

తాత్పర్యము : శాస్త్రోపదిష్టమైన (ఆదిష్టమైన) అహస్సునకు ఉత్సర్గాపేక్ష యున్నచో, అప్పుడును మఱల మఱల ఆవృత్త మగుచున్న షడహముయొక్క మధ్యమందు ప్రాప్త మగునట్టి జ్యోతిరాదిగమైన కర్మను ఉత్సర్జించవలెను. ప్రతిపదోక్తమైన విషువదాదిక కర్మను ఉత్సర్జించరాదు. అందువలన అభిప్లవ పృష్ఠ్యషడహములచే మాసమును పూర్తిచేసి తదనంతర భావియైన సప్తమాహస్సునందు ప్రాప్తమగు జ్యోతిరాదిక కర్మను ఉత్సర్జించవలెను. పూర్వోక్త పాక్షికమైన ఉత్సర్గవిధాన మిచట విశదీకరించఁబడినది.

7. అర్థము : తత్=పూర్వోక్తమైన ఆ యుత్సర్గ దినమునందు, వసుమతే=వసుగణవంతుఁడైన, అగ్నయే=అగ్నికొఱకు, అష్టాకపాలమ్=ఎనిమిది పాత్రములందు సంస్కృతమైన, పురోడశమ్=పురోడాశమును, ఐన్ద్రిమ్=ఇంద్రదేవతాకమైన, దది=పెరుఁగును. మరుత్వతే=మరుద్గణవంతుఁడైన, ఇన్ద్రాయ=ఇంద్రునికొఱకు, ఏకాదశకపాలమ్=పదునొకండు పాత్రములందు సంస్కృతమైన, పురోడాశమ్=పురోడాశమును, వైశ్వదేవమ్=విశ్వేదేవ దేవతాకమైన, ద్వాదశకపాలమ్=పన్రెండు పాత్రములందు సంస్కృతమైన పురోడాశమును.

తాత్పర్యము : పూర్వము ఉత్సర్గమును విశదీకరించి ఆ యుత్సర్గ దినమునందు అనుష్ఠేయమైన విశేష మిచట విశదీకరించఁబడుచున్నది. వసుమంతుఁడైన అగ్నికొఱకు అష్టాకపాల సంస్కృత పురోడాశమును, కేవలము ఇంద్రునికొఱకు దధిని, దేవతలతో కూడియున్న ఇంద్రునికొఱకు పదునొకండు పాత్రములందు సంస్కృతమైన పురోడాశమును, విశ్వేదేవతలకొఱకు ద్వాదశ కపాల సంస్కృత పురోడాశమును యజమానులు నిర్వాపము చేయవలెను. ఆ యుత్సర్గ దినమునందు నాలుగు హవిస్సులు నిర్వాపము చేయవలెనని యిచట చెప్పఁబడినది.

8. అర్థము : ప్రాతఃసవనమ్=ప్రాస్సవనము, వసుమతః=వసుమంతుఁడైన, అగ్నేః వై=అగ్నికి సంబంధించినదియే. వసుమతే అగ్నయే=వసుమంతుఁడైన అగ్నయే=అగ్నికొఱకు, అష్టాకపాలం పురోడాశమ్=అష్టాకపాల సంస్కృత పురోడాశమును, నిర్వపన్తి యత్=నిర్వాపము చేయుచో, తద్భాగినీం దేవతామ్ ఏవ=అగ్నిని తత్పురోడాశమును పొందునట్టి దేవతనుగానే, కుర్వన్తి=

చేసినవా రగుదురు. అష్టాభిః=కపాలగతమైన అష్టత్వ సంఖ్యచే, సవనమ్=గాయత్రీ ద్వారా, ఉపయన్తి=పొందించినవా రగుదురు.

తాత్పర్యము : వసుమంతుఁడైన యగ్ని ప్రాతస్సవనమునకు స్వామి. ఈ విషయము "తగ్ం స్తృతం దేవతా ప్రేధా వ్యగృహ్ణత, అగ్నిః ప్రాతఃసవనమ్, ఇన్ద్రో మాధ్యందినగ్ం సవనం, విశ్వే దేవా స్తృతీయసవనమ్" అను శ్రుతివలనను, "యద్వాసూనాం ప్రాతఃసవనమ్" అను శ్రుతివలనను స్పష్ట మగుచున్నది. అట్టి వసుమంతుఁడైన యగ్నికొఱకు అష్టాకపాల సంస్కృత పురోడాశమును నిర్వాపము చేసినచో అగ్నిదేవతను తత్పురోడాశ భాగినిగా చేసినవా రగుదురు. మఱియు కపాలగతమైన అష్టత్వ సంఖ్యా సాదృశ్యముచే అష్టా అక్షరయైన గాయత్రీద్వారా సవనభాగినిగాను చేసినవా రగుదురు. పూర్వోక్తమైన నాలుగు హవిస్సులలో ప్రథమ హవిస్సు ఇచట ప్రశంసించఁబడినది.

9. అర్థము : ఐన్ద్రం దధి భవతి యత్=ఇంద్రదేవతాకమైన దధి నిర్వాపము చేయఁబడిన దగుచున్నచో, తద్భాగధేయాత్=ఆ యింద్రుని భాగమునుండి, ఇన్ద్రమ్=ఇంద్రుని, న చ్యావయన్తి= తొలఁగింపఁజేయనివా రగుచున్నారు.

తాత్పర్యము : ఇంద్రునికొఱకు దధిని నిర్వాపము చేసినచో ఇంద్రుని భాగమైన ఆ దధిహవిస్సునుండి ఇంద్రుని తొలఁగింపఁజేసిన వారేకారు. అనఁగా ఇంద్రుని భాగమును ఇంద్రునకు చెందునట్లు చేసినవా రగుదురు. ఇచట ద్వితీయ హవిస్సు ప్రశంసించఁబడినది. ఇంద్రునకు మాధ్యందిన సవన ప్రాప్తియని యర్థము.

10. అర్థము : మాధ్యందినం సవనమ్=మాధ్యందిన సవనము, మరుత్వతః=దేవతలతోఁ గూడియున్న, ఇన్ద్రస్య వై=ఇంద్రునకు సంబంధించినదియే. మరుత్వతే ఇన్ద్రాయ=మరుత్వంతుఁడైన యింద్రునికొఱకు, ఏకాదశకపాలం పురోడాశమ్=ఏకాదశ కపాల సంస్కృత పురోడాశమును, నిర్వపన్తి యత్=నిర్వాపము చేయుచో, తద్భాగినీం దేవతామేవ=ఇంద్రుని ఆ త్పురోడాశమును పొందునట్టి దేవతనుగానే, కుర్వన్తి=చేయుచున్నవా రగుచున్నారు. ఏకాదశభిః=కపాలగతమైన ఏకాదశ సంఖ్యచే, సవనమ్=సవనవలను, ఉపయన్తి=పొందించుచున్నవా రగుచున్నారు.

తాత్పర్యము: ఇంద్రుఁడు మాధ్యందిన సవనమునకు స్వామి. మరుత్వంతుఁడైన యింద్రునికై యేకాదశ కపాల సంస్కృత పురోడాశమును నిర్వాపము చేసినచో ఆ పురోడాశమును ఇంద్రదేవతకు చెందునట్లు చేసినవా రగుదురు. త్రిష్టుప్ ఛందస్సు ఏకాదశాక్షరములు కలది. పురోడాశము ఏకాదశ కపాల సంస్కృతము. కపాలగతమైన ఏకాదశ సంఖ్యా సామ్యముచే త్రిష్టుప్ ఛందో దేవతద్వారా సవనమును పొందించినవా రగుదురు. ఇచట తృతీయ హవిస్సు ప్రశంసించఁబడినది. మరుత్వంతుఁడైన యింద్రునకు సవనప్రాప్తి యని యర్థము.

11. అర్థము : తృతీయ సవనమ్=తృతీయ సవనము, ఋభుమతామ్=ఋభునామక దేవతలతోఁ గూడినవారైన, విశ్వేషాం దేవానాం వై=విశ్వేదేవ దేవతలకు సంబంధించినదియే. వైశ్వదేవమ్=విశ్వేదేవ దేవతాకమైన, ద్వాదశకపాలమ్=ద్వాదశ కపాల సంస్కృత పురోడశమును, నిర్వపన్తి యత్=నిర్వాపము చేయుచో, దేవతాః=విశ్వేదేవ దేవతలను, తద్భాగినీః ఏవ=ఆ పురోడాశమును పొందినవారినిగానే, కుర్వన్తి=చేసినవా రగుచున్నారు. ద్వాదశభిః= కపాలగత ద్వాదశ సంఖ్యచే, సవనమ్=తృతీయ సవనమును, ఉపయన్తి=పొందించినవా రగుచున్నారు.

తాత్పర్యము : తృతీయ సవనము ఋభునామకులైన దేవతలతోఁ గూడియున్న విశ్వేదేవదేవతలకు సంబంధించినది. విశ్వేదేవ దేవతలకు తృతీయ సవన స్వామిత్వము పూర్వము ఉదాహృత మైనది. ఋభుమంతులైన విశ్వేదేవ దేవతల కొఱకు ద్వాదశ కపాల పురోడాశమును నిర్వాపము చేసినచో ఆ యజమానులు ఆ విశ్వేదేవ దేవతలను తత్పురోడాశ భాగులనుగానే చేసినవా రగుదురు. ఈ పురోడాశమును ద్వాదశ కపాల సంస్కృతము. జగతీచ్ఛందస్సు ద్వాదశాక్షరములు కలది. కనుక కపాలగత ద్వాదశ సంఖ్యా సాదృశ్యముచే జగతీచ్ఛందో దేవతద్వారా విశ్వేదేవ దేవతలను తృతీయ సవనమును పొందువారినిగా చేసినవా రగుదురు. ఇచట చతుర్థ హవిస్సు ప్రశంసించఁబడినది.

12. అర్థము : ప్రాజాపత్యం పశుమ్=ప్రజాపతి దేవతాకమైన పశువును, ఆలభన్తే=(యజమానులు ఉత్సృజ్యమాన దినమునందు) ఆలంభనము చేయుచున్నారు. యజ్ఞః=యజ్ఞము, ప్రజాపతిః వై=ప్రజాపతి స్వరూపమే. [ఏతత్=ఈ యాలంభనము,] యజ్ఞస్య=యజ్ఞముయొక్క, అననుసర్గాయ=అపరిత్యాగముకొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : ఏ దినమునందు అహర్విశేష కర్మ ఉత్స్రష్ట మగునో, ఆ దినమునందు యజమానులు ప్రజాపతికొఱకు పశువు నాలంభనము చేయవలెనని షష్ఠానువాకమునందలి 8వ మంత్రభాగమునందు చెప్పఁబడినది. యజ్ఞము ప్రజాపతిచే సృజించఁబడినది కావున ప్రజాపతి స్వరూప మగుచున్నది. ఈ ప్రజాపతి దేవతాక పశ్వాలంభనము యజ్ఞము పరిత్యక్తము కాకుండుటకు కారణ మగును. ఇచట పూర్వానువాకోక్తమైన ప్రాజాపత్య పశ్వాలంభనము ప్రశంసించఁబడినది.

13. అర్థము : ఇతః=ఈ భూలోకమునుండి స్వర్గమునకుపోవు యజమానులకు, షణ్మాసః=ఆఱుమాసములు నిరంతరము, అభివర్తః=అభివర్తనామకమైన, బ్రహ్మసామమ్=బ్రహ్మసామము, భవతి=గానము యుఁదగినది కావలెను. అభివర్తః=అభివర్త సామము, బ్రహ్మ వై=బ్రహ్మస్వరూపమే. తత్=అందువలన, బ్రహ్మణైవ=బ్రహ్మసామర్థ్యముచేతనే, సువర్గం లోకమ్ అభియన్తః=స్వర్గలోకమున కభిముఖముగ పోవుచున్నవారగుచు యన్తి=స్వర్గమును పొందుచున్నారు. ఇతః=ఈ భూలోకమునుండి, సువర్గః లోకః=స్వర్గలోకము, ప్రతికూలమివ హి=ప్రతికూలముగవలె నున్నది. కదా!

తాత్పర్యము : ఈ యనువాకమున చెప్పఁబడుచున్న ఉత్సర్గిణామయనము గవామయనమునకు వికృతి యగుచున్నది. ప్రకృతియైన గవామయనమునకువలె వికృతియైన ఉత్సర్గిణామయనమునకుఁ గూడ పూర్వపక్షము, ఉత్తరపక్షము అని రెండు పక్షములు కలవు. ఇందు పూర్వపక్షము ఆఱుమాసములు, ఉత్తరపక్షము ఆఱుమాసములు అని విభాగము. ఈ భూలోకమునుండి స్వర్గమునకు పోవునట్టి యజమానులు పూర్వపక్షమునందు అనఁగా ఆఱుమాసములు అభివర్త నామకమైన బ్రహ్మసామమును గానము చేయవలెను. అభివర్తసామము బ్రహ్మస్వరూపమే. భూలోకమునకు స్వర్గలోకము ప్రతికూలముగా నున్నదివలె కనఁబడుచున్నది. భూలోకమునుండి స్వర్గమునకు పోవుచున్న యజమానుల కనుకూలముగ పూర్వపక్షమున ఆఱుమాసములును నిరంతరము ప్రతిదినము అభివర్తాఖ్యమైన బ్రహ్మసామమును గానము చేయుటవలన, బ్రహ్మసామర్థ్యముచే యజమానులు స్వర్గాభిముఖముగ పోవుచు స్వర్గమును పొందుదురు. ఇచట పూర్వపక్షమునందు బ్రహ్మసామము విధించఁబడినది.

14. అర్థము : అముతః=స్వర్గలోకమునుండి, ఆయతామ్=భూలోకమును గూర్చి వచ్చుచున్నటువంటి యజమానులకు, [అనుకూల్యేన= అనుకూలముగ, ఉత్తరస్మిన్ పక్షసి=ఉత్తరపక్షమునందు] షణ్మాసః=ఆఱుమాసములు నిరంతరము, "ఇన్ద్ర క్రతుం నః" అను ఋక్కునందు పుట్టిన, బ్రహ్మసామమ్=బ్రహ్మసామము, భవతి=గానము చేయఁదగినది కావలెను. అయం లోకః వై=ఈ భూలోకమే, జ్యోతిః=ప్రకాశ స్వరూపము. ప్రజా=ప్రజ, జ్యోతిః=ప్రకాశ స్వరూపము. తత్=ఆ కారణమువలన, ఇమం లోకమేవ=ఈ లోకమునే, పశ్యన్తః=చూచుచున్నవారును, అభివదన్తః=చెప్పుచున్నవారు నగుచు, ఆయన్తి=వచ్చుచున్నారు. "హే ఇన్ద్ర!= ఓ ఇంద్రుఁడా!, నః=మాకొఱకు, క్రతుమ్=ఈ క్రతువును, పితా=తండ్రి పుత్రేభ్యః యథా=పుత్రులకొఱకువలె, ఆభర=తెమ్ము. హే పురుహూత! ఓ ఇంద్రా!, అస్మిన్=ఈ యనుష్ఠించఁబడు చున్న, యామని=క్రతువిశేష రూపమైన నియమమునందు, శిక్ష=హితోపదేశమును చేయుము. వయమ్=మేము, త్వత్ప్రసాదాత్=నీ యనుగ్రహమువలన, జీవాః=జీవించుచున్నవారమై, జ్యోతిః=ప్రకాశరూపమైన యీ భూలోకమును, అశీమహి=పొందుదుము. అని ఋక్కున కర్థము.

తాత్పర్యము : "ఓ యింద్రా! మాకొఱకు ఈ క్రతువును తండ్రి కుమారునకు భాగము నొసఁగు విధముగ తెచ్చి యిమ్ము. ఓ యింద్రా! ఈ యనుష్ఠించఁబడుచున్న క్రతువిశేష రూపమైన నియమవిశేషమునందు ఉపదేశమును చేయుము. మేము నీయనుగ్రహమువలన జీవించుచున్నవారమై, ప్రకాశరూపమైన యీ భూలోకమును పొందుదుము" అనెడి ఈ ఋక్కునందు ఉత్పన్నమైన బ్రహ్మసామమును స్వర్గలోకమునుండి భూలోకమునకు తిరిగివచ్చుచున్న యజమానుల కనుకూలముగ ఉత్తర పక్షమునందు ఆఱుమాసములును నిరంతరము ప్రతిదినము గానము చేయవలెను. 'ఈ లోకము ప్రకాశ స్వరూపము. ప్రజయు ప్రకాశ స్వరూపము'. అని యీ లోకమును చూచుచు, చెప్పుచు యజమానులు తిరిగివత్తురు. ఇచట ఉత్తరపక్షమునందు బ్రహ్మసామము విధించఁబడినది.

సప్తమానువాకము సమాప్తము.

అథ సప్తమకాణ్డే పఞ్చమప్రపాఠకేఽష్టమోఽనువాకః

మూలము: [1]దేవానాం వా అన్తం జగ్ముషా మిన్ద్రియం వీర్య మపాక్రామ త్తత్క్రోశేనావారున్ధత తత్క్రోశస్య క్రోశత్వం
యత్క్రోశేన చాత్వాలస్యాన్తే స్తువన్తి యజ్ఞస్యైవాన్తం గత్వేన్ద్రియం వీర్యమవ రున్ధతే [2]సత్రస్యర్ధ్యాఽఽహవ
నీయస్యాన్తే స్తువన్త్యగ్నిమేవోపద్రష్టారం కృత్వర్ధిముప యన్తి [3] ప్రజాపతే ర్హృదయేన హవిర్ధానేఽన్తః స్తువన్తి
ప్రేమాణమేవాస్య గచ్ఛన్తి [4] శ్లోకేన పురస్తాత్సదసః (౧) స్తువన్త్యనుశ్లోకేన పశ్చాద్యజ్ఞస్యైవాన్తం గత్వా
శ్లోకభాజో భవన్తి [5] నవభి రధ్వర్యు రుద్గాయతి నవ వై పురుషే ప్రాణాః ప్రాణానేవ యజమానేషు
దధాతి [6] సర్వా ఐన్ద్రియో భవన్తి ప్రాణేష్వేవేన్ద్రియం దధ[7]త్యప్రతిహృతాభి రుద్గాయతి తస్మాత్పురుషః
సర్వాణ్యన్యాని శీర్ష్ణోఽఙ్గాని ప్రత్యచతి శిర ఏవ న [8]పఞ్చదశగ్ం రథంతరం భవతీన్ద్రియ మేవావ
రున్ధతే సప్తదశమ్ (౨) బృహదన్నాద్యస్యావరుద్ధ్యై అథో ప్రైవ తేన జాయన్త [9]ఏకవిగ్ంశం భద్రం
ద్విపదాసు ప్రతిష్ఠిత్యై [10]పత్నియ ఉప గాయన్తి మిథునత్వాయ ప్రజాత్యై [11]ప్రజాపతిః ప్రజా అసృజత
సోఽకామయతాఽఽసామహగ్ం రాజ్యం పరీయామితి తాసాగ్ం రాజనేనైవ రాజ్యం పర్యైత్తద్రాజనస్య
రాజనత్వం యద్రాజనం భవతి ప్రజానామేవ తద్యజమానా రాజ్యం పరి యన్తి [12]పఞ్చవిగ్ంశం
భవతి ప్రజాపతేః (౩) ఆప్త్యై [13]పఞ్చభి స్తిష్ఠన్తః స్తువన్తి దేవలోకమేవాభి జయన్తి పఞ్చభి రాసీనా
మనుష్యలోకమేవాభి జయన్తి దశ సం పద్యన్తే దశాక్షరా విరాడన్నం విరాడ్విరాజైవాన్నాద్యమవ రున్ధతే
[14] పఞ్చధా వినిషద్య స్తువన్తి పఞ్చ దిశో దిక్ష్వేవ ప్రతి తిష్ఠ[15]న్త్యేకైకయాఽస్తుతయా సమాయన్తి

దిగ్భ్య ఏవాన్నాద్యగ్ం సం భరన్తి 16 తాభి రుద్గాతోద్గాయతి దిగ్భ్య ఏవాన్నాద్యమ్ (౪) సంభృత్య తేజ

ఆత్మన్దధతే తస్మాదేకః ప్రాణః సర్వాణ్యఙ్గాన్యవత్యథో యథా సుపర్ణ ఉత్పతిష్యఞ్ఛిర ఉత్తమం కురుత

ఏవమేవ తద్యజమానాః ప్రజానా ముత్తమా భవ 17 న్త్యాసన్దీ ముద్గాతాఽఽరోహతి సామ్రాజ్యమేవ గచ్ఛన్తి

ప్లేఙ్ఖగ్ం హోతా నాకస్యైవ పృష్ఠగ్ం రోహన్తి కూర్చావధ్వర్యు ర్బ్రధ్నస్యైవ విష్టపం గచ్ఛన్త్యేతావన్తో వై

దేవలోకా స్తే ష్వేవ యథాపూర్వం ప్రతి తిష్ఠన్త్యథో ఆక్రమణమేవ తత్సేతుం యజమానాః కుర్వతే

సువర్గస్య లోకస్య సమష్ట్యై (౫)॥

[సదసః సప్తదశం ప్రజాపతే ర్గాయతి దిగ్భ్య ఏవాన్నాద్యం ప్రత్యేకాదశ చ॥]

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం సప్తమాష్టకే పఞ్చమప్రపాఠకేఽష్టమోఽనువాకః ॥౮॥

వేదార్థదీపిక

అవతారిక : సప్తమానువాకమునందు సత్రిణామయనము చర్చచే (మీమాంసచే) నిర్ణయించఁబడినది. ఈ సత్రిణామయనము ప్రకృతియైన గవామయనమునకు వికృతి. తావన్మాత్రముచే ఈ వికృతి సమాప్తిచేసి యనంతరము ప్రకృతియైన గవామయనమునందలి మహావ్రతమునందుఁ గల కొన్ని విశేషము లీ యనువాక త్రయముచే (8,9,10 అనువాకములచే) చెప్పఁబడుచున్నవి. వానిలోని ఈ యష్టమానువాకమునందు కొన్ని సామవిశేషము లభిహితము లగుచున్నవి.

1. అర్థము : అన్తమ్=సత్రసమాప్తిని, జగ్ముషామ్=పొందినట్టి, దేవానామ్=దేవతలయొక్క, ఇన్ద్రియం వీర్యమ్=ఇంద్రియ సామర్థ్యమును, అపాక్రామత్ వై=తొలఁగిపోయెనఁట! తత్=ఆ యింద్రియ సామర్థ్యమును, క్రోశేన=క్రోశ నామక సామముచేత, అవారున్ధత=దేవతలు పొందిరి. తత్=ఆ కారణమువలన, క్రోశస్య=క్రోశ సామమునకు; క్రోశత్వమ్=క్రోశ మనెడి పేరు, అభవత్=ఆయెను. క్రోశేన=క్రోశాఖ్య సామముచే, చాత్వాలస్య=చాత్వాలముయొక్క, అన్తే=సమీపమునందు, స్తువన్తి యత్=స్తోత్రించినచో, యజ్ఞస్య=యజ్ఞముయొక్క, అన్తమేవ=సమాప్తినే, గత్వా=పొంది, ఇన్ద్రియం వీర్యమ్=ఇంద్రియ సామర్థ్యమును, అవరున్ధతే=పొందుదురు.

తాత్పర్యము : పూర్వ మొకానొకప్పుడు దేవతలు సత్రయాగము ననుష్ఠించి తత్సమాప్తిని పొంది వీర్యసామర్థ్యమును కోల్పోయిరఁట! అప్పుడు వారు క్రోశ నామకమైన సామమును గానముచేసి మఱల ఇంద్రియ సామర్థ్యమును పొందిరి. "క్రుశ=ఆహ్వానే"అను ధాతువునుండి క్రోశ శబ్దము పుట్టినది. ఆ క్రోశ శబ్దము ఇచయ ఆహ్వానసాధన మనెడి అర్థమును చెప్పచున్నది. కనుక ఈ సామము పోయిన ఇంద్రియసామర్థ్యము నాహ్వానించుటయందు సాధనమగుటచే ఈ సామమునకు క్రోశ నామధేయ మేర్పడినది. ఆ క్రోస సామముచే చాత్వాల సమీపమున యజమానులు స్తుతించినచో (స్తుతించవలెనని విధి.) వారు యజ్ఞసమాప్తినే పొంది యింద్రియ సామర్థ్యమును పొందుదురు. ఇచట క్రోశాఖ్య సామము విధించఁబడినది.

2. అర్థము : సత్రస్య=సత్రమునకు సంబంధించిన, బుద్ధ్యా=బుద్ధి నామక సామముచే, ఆహవనీయస్య=ఆహవనీయాగ్నియొక్క, అన్తే=సమీపమునందు, స్తువన్తి=స్తుతిని చేయవలెను. (తథా సతి=అట్లు కాఁగా,) అగ్నిమేవ=అగ్నినే, ఉపద్రష్టారమ్=సాక్షినిగా, కృత్వా=చేసి, బుద్ధిమ్=సమృద్ధిని, ఉపయన్తి=పొందుదురు.

తాత్పర్యము : సత్రయాగమునకు సంబంధించిన బుద్ధినామక సామముచే ఆహవనీయాగ్నియొక్క సమీపమున స్తుతిని చేయవలెను. ఆ విధముగ చేసిన యజమానులు అగ్నినే స్తుతికి సాక్షినిగా చేసి సమృద్ధినే పొందుదురు. ఇచట బుద్ధి నామక సామాంతరము విధించఁబడినది.

3. అర్థము : ప్రజాపతేర్హృదయేన=ప్రజాపతిహృదయ మనెడి సామముచే, హవిర్ధానే=హవిర్ధానమునందు, అన్తః=లోపల, స్తువన్తి=స్తుతిని చేయవలెను. (తేన=ఆ స్తోత్రముచే,) అస్య ప్రజాపతేః=ఈ ప్రజాపతియొక్క, ప్రేమాణమేవ=ప్రీతినే, గచ్ఛన్తి=పొందుదురు.

తాత్పర్యము: సత్రయాగ కర్తలు హవిర్ధానముయొక్క లోపల ఉండి "ప్రజాపతిహృదయ" మనెడి సామముచే స్తుతి చేయవలెను. ఆ స్తోత్రముచే వారు ప్రజాపతియొక్క ప్రీతినే పొందుదురు. ఇచట 'ప్రజాపతిహృదయ' నామక సామము విధించఁబడినది.

4. అర్థము : శ్లోకేన=శ్లోక నామక సామముచేత, సదసః=సదస్సునకు, పురస్తాత్=పురోభాగముననను, అనుశ్లోకేన=అనుశ్లోక నామక సామముచేత, పశ్చాత్=పశ్చిమభాగముననను, స్తువన్తి=స్తుతి చేయవలెను. [తేన=ఆ స్తోత్రముచేత, తే=ఆ యజమానులు,] యజ్ఞస్య=యజ్ఞముయొక్క, అన్తమేవ=సమాప్తినే, గత్వా=పొంది, శ్లోకభాజః=కీర్తిని పొందువారు, భవన్తి=అగుచున్నారు.

తాత్పర్యము : శ్లోక శబ్దము, అనుశ్లోక శబ్దము సామవిశేష వాచకములు. యజమానులు సదస్సునకు పురోభాగమున శ్లోక సామముచేత, పశ్చిమభాగమున అనుశ్లోక సామముచేతను స్తుతించవలెను. ఆ స్తుతిచేత వారు సత్రయాగసమాప్తినే పొంది కీర్తిభాక్కు లగుదురు. ఇచట శ్లోకానుశ్లోకాత్మకమైన సామద్వయము విధించఁబడినది.

5. అర్థము : అధ్వర్యుః=అధ్వర్యుఁడు, నవభిః=తొమ్మిది ఋక్కులచేత, ఉద్గాయతి=ఉచ్చైస్స్వరముతో గానము చేయవలెను. పురుషే=పురుషునియందు, ప్రాణాః=ప్రాణములు, నవ వై=నవ సంఖ్యాకములే. [తథా కృతవాన్ అధ్వర్యుః=ఆ విధముగ గానము చేసిన యధ్వర్యుఁడు, యజమానేషు=యజమానులయందు, ప్రాణానేవ=ప్రాణములనే, దధాతి=స్థాపించుచున్నాఁడు.]

తాత్పర్యము : ఈ యనుశ్లోక సామమునకు ఆధారములైన స్తోత్రియఋక్కులు తొమ్మిది కలవు. గానకర్త యధ్వర్యుఁడు. ఉద్గాత గానకర్తకాఁడు. పురుషశరీరమునందుఁగల ప్రాణములు నవచ్ఛిద్రములందు వర్తించుటచే అవి నవసంఖ్యాకము లగుచున్నవి. అధ్వర్యుఁడు అనుశ్లోక సామమున కాధారములైన తొమ్మిది స్తోత్రియ ఋక్కులచే ఉచ్చైస్స్వరముతో గానము చేయవలెను. పురుషశరీరమునందలి ప్రాణములు తొమ్మిది కనుక, నవత్వసంఖ్యాసామ్యముచే నధ్వర్యుఁడా గానముచేత యజమానులందు ప్రాణములనే స్థాపించినవాఁడగును. పూర్వోక్తమైన యనుశ్లోకమునందు ఒకవిశేష మిచట చెప్పఁబడినది.

6. అర్థము : సర్వాః=సర్వ ఋక్కులు, ఐన్ద్రియః=ఇంద్రదేవతాకములు, భవన్తి=కావలెను. ప్రాణేషు=ప్రాణములందు, ఇన్ద్రియమేవ=సామర్థ్యమునే, దధతి=స్థాపించినవాఁడగును.

తాత్పర్యము : అధ్వర్యుఁ డింద్రదేవతాకములైన తొమ్మిది ఋక్కులనే గానము చేయవలెను. ఆ గానముచే నధ్వర్యుఁడు యజమానుల ప్రాణములఁదు సామర్థ్యమునే స్థాపించినవాఁడగును. ఇచట పూర్వోక్త ఋక్కులందు విశేషము విధించఁబడినది.

7. అర్థము : అప్రతిహృతాభిః=ప్రతిహారములేని ఋక్కులచేత, ఉద్గాయతి=అధ్వర్యుఁడు ఉచ్చైస్స్వరముతో గానము చేయవలెను. తస్మాత్=ఆ గానమువలన, పురుషః=పురుషుఁడు, శీర్ష్ణః=శిరస్సుకంటె, అన్యాని సర్వాణి అఙ్గాని=ఇతరములైన సర్వాంగములను, ప్రత్యచతి=ప్రత్యాహృతములుగా (సంకుచితములుగా) చేయుచున్నాఁడు. శిరః ఏవ=శిరస్సునే, న=సంకుచితముగా చేయుట లేదు.

తాత్పర్యము : గానము చేయఁబడు సామమునకు హింకారము, ప్రస్తావము, ఉద్గీథము, ప్రతిహారము, నిధనము అనెడి అయిదు భాగములు కలవు. వానిలో ప్రతిహార భాగమును విడిచి తద్రహితములైన పూర్వోక్తములైన తొమ్మిది ఋక్కులచేతను గానము చేయవలెను. లోకమునందు కూడ పురుషుఁడు శిరోవ్యతిరిక్తములైన హస్త పాదాద్యంగములనే సంకుచితముల నుగా చేయుచున్నాఁడు. కాని, శిరస్సును సంకుచితముగా చేయుట లేదు. హస్త పాదములవలెను, అంగుళులవలెను శిరస్సును సంకుచితముగా చేయుటకు సాధ్యము కాదు. కావున శిరస్థానీయమైన అధ్వర్యుగానమునందు ప్రతిహారము వర్జింపఁదగినది. ఇచట ఋక్కులందు ప్రతిహార భాగము నిషేధించఁబడినది.

8. అర్థము : పఞ్చదశం రథంతరమ్=పంచదశ స్తోమ యుక్తమైన రథంతర సామము, భవతి=గానము చేయబడినది కావలెను. తేన=ఆ గానముచేత, ఇన్ద్రియమేవ=ఇంద్రియ సామర్థ్యమునే, అవరున్ధతే=పొందుచున్నారు. అన్నాద్యస్య అవరుద్ధ్యై=శ్రేష్ఠమైన అన్నముయొక్క ప్రాప్తికొఱకు, సప్తదశం బృహత్=సప్తదశ స్తోమయుక్తమైన బృహత్సామము, భవతి=గేయము కావలెను. అథో=మఱియు, తేన=ఆ గానముచేత, ప్ర జాయన్తే ఏవ=ప్రకర్షముగా ప్రజలు (సంతానము) పుట్టుదురు.

తాత్పర్యము : పూర్వమంత్రోక్త గానమునకు ఒకవైపున పంచదశస్తోమయుక్తమైన రథంతరసామమును గానము చేయవలెను. పంచదశ స్తోమము ఇంద్రునితోకూడ పుట్టుటచే ఈ గానమువలన ఇంద్రియసామర్థ్యము లభించును. ఇంకొక వైపున సప్తదశ స్తోమయుక్తమైన బృహత్సామమును గానము చేయవలెను. సప్తదశ స్తోమము అన్న ప్రజా హేతువగుటచే ఈ గానము వలన అన్న, ప్రజాప్రాప్తి కలుగును. పక్షికిఁ గల రెండుఱెక్కలవలె స్తోమద్వయ యుక్తములైన బృహద్రథంతర సామములు పూర్వమంత్ర విహిత గానమునకు నిరువైపుల నుండునని "పఞ్చదశోఽన్యః పక్షో భవతి! సప్తదశోఽన్యః"అను శ్రుతి చెప్పుచున్నది. ఇచట పూర్వోక్తగానమునకు రెండువైపులందు స్తోమద్వయ విశిష్ట సామద్వయము విధించఁబడినది.

9. అర్థము : ఏకవింశం భద్రమ్=ఏకవింశ స్తోమ విశిష్టమైన భద్రనామక సామము, ద్విపదాసు=రెండుపాదములుగల ఋక్కులందు, ప్రతిష్ఠిత్యై=ప్రతిష్ఠకొఱకు, గేయం భవతి=గానము చేయఁదగినది కావలెను.

తాత్పర్యము : ఏకవింశ మనునది ఒక స్తోమము. భద్ర శబ్దము ఒకానొక సామవిశేషమునకు నామధేయము. పాదద్వయముతోఁ గూడియుండునవి ఋక్కులు. ఋక్కులను గానము చేయునపుడు ఏకవింశ స్తోమయుక్తమైన భద్రనామక సామవిశే షమును గానము చేయవలెను. ఈ గానమువలన పాదద్విత్వముచేత ప్రతిష్ఠ కలుగును. ఇచట ఋగ్విశేషములందు స్తోమసామముల విశేషము విధించఁబడినది.

10. అర్థము : ప్రత్నయః=యజమానుల భార్యలు, ఉప=భద్ర సామ గానముయొక్క సమీపమునందు, గాయన్తి=గానము చేయవలెను (ఏతత్=ఈ గానము,)మిథునత్వాయ= మిథునత్వము కొఱకు, ప్రజాత్యై=ప్రజోత్పత్తికొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము: యజమానుల పత్ను లందఱు భద్ర సామ గాన సమీపమున స్వయముగ గానము చేయవలెను. ఈ విధముగ నేర్పడిన పురుషులయొక్కయు, పత్నులయొక్కయు గానముచే మిథునత్వ మేర్పడును. పత్నికి సంతానోత్పత్తి కలుగును. ఇచట పూర్వమంత్రోక్త భద్రసామ గాన సమీపమున పత్నీగానము విధించఁబడినది.

11. అర్థము : ప్రజాపతిః=ప్రజాపతి, ప్రజాః=ప్రజలను, అసృజత=సృజించెను. సః=ఆ ప్రజాపతి, "అహమ్=నేను, ఆసామ్=ఈ ప్రజలయొక్క, రాజ్యమ్=రాజ్యమును, పరీయామ్=పొందెదను", ఇతి=అని, అకామయత=కోరెను (సంకల్పించెను). రాజనేనైవ=రాజన నామక సామముచేతనే, తాసాం రాజ్యమ్=ఆ ప్రజలయొక్క రాజ్యమును, పర్యైత్=పొందెను. తత్=రాజ్య సాధన మగుటచే, రాజనస్య=రాజన సామమునకు, రాజనత్వమ్=రాజన మనెడి నామధేయము సిద్ధ్యతి= సిద్ధించుచున్నది. రాజనం భవతి యత్=రాజన సామము గానము చేయఁబడిన దైనచో, తత్=ఆ రాజన సామగానముచే, యజమానాః=యజమానులు, ప్రజానామ్=ప్రజలయొక్క, రాజ్యమేవ=రాజ్యమునే, పరియన్తి=అంతటను పొందుదురు.

తాత్పర్యము : ప్రజాపతి ప్రజలను సృష్టించి యా ప్రజలయొక్క రాజ్యమును తాను పొదవలెనని సంకల్పించి రాజన నామక సామము గానము చేసెను. ఆ రాజన సామగానముచే నతఁడు ప్రజల రాజ్యమును పొందెను. రాజ్య సాధన మగుటచే ఆ సామమునకు రాజన నామధేయ మేర్పడినది. కనుక యజమానులు సత్రయాగమునందు రాజన సామమును

గానము చేయవలెను. ఈ గానమువలన వారు రాజ్యమును పొందుదురు. ఇచట రాజన మనెడి సామాంతరము విధించcబడినది.

12. అర్థము : పఞ్చవింశమ్=పంచవింశ స్తోమము, భవతా=అనుష్ఠేయము కావలెను. ఏతత్=ఈ పంచవింశ స్తోమానుష్ఠానము, ప్రజాపతేః=ప్రజాపతి యొక్క, ఆప్త్యై=ప్రాప్తికొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : సత్రయాగ కర్తలు పంచవింశ స్తోమము ననుష్ఠించవలెను. ఈ యనుష్ఠానముచే వారు ప్రజాపతిని పొందుదురు. ప్రజాపతి పంచవింశ స్తోమ స్రష్ట కనుక ఆ స్తోమము ననుష్ఠించుటవలన ప్రజాపతి ప్రాప్తి కలుగునని భావము. ఇచట పంచవింశ మనెడి స్తోమవిశేషము విధించcబడినది.

13. అర్థము : తిష్ఠన్తః=ఋత్విజులు నిలుచున్నవారై, పఞ్చభిః=అయిదు ఋక్కులచే, స్తువన్తి=స్తుతించవలెను. (తేన=ఆ స్తోత్రముచే, యజమానాః=యజమానులు,) దేవలోకమేవ=దేవలోకమునే, అభిజయన్తి=అభింతటను పొందుదురు. ఆసీనాః= కూర్చున్నవారై, పఞ్చభిః=అయిదు ఋక్కులచే, స్తువన్తి=స్తోత్రము చేయవలెను. (అనేన=ఈ స్తోత్రముచే,) మనుష్యలోకమేవ=మనుష్యలోకమునే, అభిజయన్తి=అంతటను పొందుదురు. దశ సంపద్యన్తే=మొత్తము పది ఋక్కులే ర్పడుచున్నది. విరాట్=విరాట్ఛందస్సు, దశాక్షరా=పదిఅక్షరములుకలది. అన్నమ్=అన్నము, విరాట్=విరాట్స్వరూపము. విరాజైన=విరాట్ద్వారా, అన్నాద్యమ్=శ్రేష్ఠమైన యన్నమును, అవరున్ధతే=పొందుచున్నారు.

తాత్పర్యము : పంచవింశ స్తోమమునందలి మొదటి అయిదు ఋక్కులచే ఋత్విజులు నిలుచుండి స్తోత్రము చేయవలెను. దేవలోకము ఊర్ధ్వభాగమున నుండును కనుక, నిరుచుండి చేసిన స్తుతిచే యజమానులు దేవలోకమును పొందుదురు. అనంతరభావులైన అయిదు ఋక్కులచే ఋత్విజులు కూర్చుండి స్తుతించవలెను. మనుష్యలోకము దేవలోకమునకంటె క్రిందిభాగమున నుండును కనుక, కూర్చుండి చేసిన స్తుతిచే వారు మనుష్య లోకమును పొందుదురు. ఈ రెండువిధములైన స్తుతులచే మొత్తము పది ఋక్కు లేర్పడినవి. విరాట్ ఛందస్సు పదిఅక్షరములు కలది. అన్నము విరాట్స్వరూపము. మొత్తము పదిఋక్కుల స్తుతిచే దశసంఖ్యాసామ్యమువలన యజమానులు విరాట్టుద్వారా శ్రేష్ఠమైన యన్నమును పొందుదురు. ఇచట పూర్వోక్త పంచవింశ స్తోమమునందు ఒకానొక విశేషము విధించcబడినది.

14. అర్థము : పఞ్చధా=అయిదు విధములుగా, వినిషద్య=స్థానవిశేషములందు కూర్చుండి, స్తువన్తి=స్తుతించవలెను. దిశః=దిక్కులు, పఞ్చ=పంచ సాంఖ్యాకములు. దిక్ష్వేవ=దిక్కులందే, ప్రతితిష్ఠన్తి=ప్రతిష్ఠితు లగుచున్నారు.

తాత్పర్యము : స్థానవిశేషములందు అయిదు విధములుగ కూర్చుండి ఋత్విజులు అయిదు ఋక్కులచే స్తుతించవలెను. దిక్కులు ఊర్ధ్వ దిక్కుతో కూడ అయిదు. ఈ విధముగ గానము చేయుటచే యజమానులు పంచ దిక్కులందు మంచి స్థితి కలవా రగుదురు. ఇచట ఆసీన గానమునందు ఒకానొక విశేషము విధించcబడినది.

15 అర్థము : (ఇతరే ఋత్విజః=ఇతర ఋత్విజులు,) ఏకైకయా అస్తుతయా=స్తోత్రియమైన అస్తుత ఋక్కుతో, (ఉద్గాతారమ్= ఉద్గాతను,) సమాయన్తి=కలిసికొని కూర్చుండవలెను. [తథా సతి=అట్లు కాcగా,] దిగ్భ్యః ఏవ=దిక్కులనుండియే, అన్నాద్యమ్=శ్రేష్ఠమైన యన్నమును, సంభరన్తి=సంపాదింతురు.

తాత్పర్యము : అయిదు స్థానములలో కూర్చుండు సమయమున ప్రథమవలన ఉద్గాత ఒకచోట కూర్చొనియుండును. అప్పుడు ఇతర ఋత్విజు లందఱు స్తుతిచవలసిన ఒక్కొక్క ఋక్కుతో ఉద్గాతను చేరి కూర్చుండవలెను. ఈ విధముగ నా యా స్థానములందు ప్రథమమునే ఉద్గాతయే కూర్చునియుండcగా ఆ యా ఋక్కుల స్తుతికి పూర్వమే యితర ఋత్విజు లందఱు ఉద్గాతను సమీపించి కూర్చుండవలెను. ఇట్లు చేయుటవలన యజమానులు సర్వదిక్కులనుండియే శ్రేష్ఠమైన యన్నమును సంపాదింతురు. ఇచట ఆ యాసీన గానమునందే మఱియొక విశేషము విధించcబడినది.

16. అర్థము : తాభిః=ఆ స్తోత్రియ ఋక్కులచే, ఉద్గాతా=ఉద్గాత, ఉద్గాయతి=ఉచ్చైస్స్వరముతో గానము చేయవలెను. (తథా సతి= అట్లు కాcగా,) దిగ్భ్యః ఏవ=దిక్కులనుండియే, తేజః అన్నాద్యమ్=తేజోరూపమైన అన్నమును, సంభృత్య=సంపాదించి, ఆత్మన్=అందఱు తమ యాత్మయందు, దధతే=స్థాపింతురు. తస్మాత్=ఋత్విజు లందఱు ఉండcగా ఉద్గాత ఒక్కcడే

గానము చేయుటవలన, ఏకః ప్రాణః=ఒక్క ప్రాణము, సర్వాణి అఙ్గాని=సర్వాంగములను, అవతి=రక్షించుచున్నది. అథో=మఱియు, సుపర్ణః=పక్షివిశేషము, ఉత్పతిష్యన్=ఆకాశమున నెగురఁబోవుచు, యథా=ఏ విధముగ, శిరః=శిరస్సును, ఉత్తమమ్=ఊర్ధ్వముగ, కురుతే=చేయుచున్నదో, ఏవమేవ=ఈ విధముగనే, తత్=ఆ యుద్గాతృ గానముచేత, యజమానాః=యజమానులు, ప్రజానామ్=ప్రజలలో, ఉత్తమాః=ఉత్తములు, భవన్తి=అగుచున్నారు.

తాత్పర్యము : ఇతర ఋత్విజులు ఏ యేస్తోత్రియ ఋక్కును పురస్కరించుకొని ఉద్గాతను చేరుచున్నారో, ఆ ఋక్కులచే ఉద్గాత గానము చేయవలెను. అట్లు చేయఁగా దిక్కులనుండియే సంపాదించఁబడిన తేజోరూపమైన యన్నమును అందఱును స్వాత్మయందే స్థాపించుదురు. ఋత్విజు లందఱు ఉండఁగా ఒక్క ఉద్గాతయే గానము చేయుటవలన శరీరమధ్యమందుకూడ ఒక్కప్రాణమే సర్వాంగములను రక్షించుచున్నది. ఇఱియు ఒకానొక పక్షి విశేషము ఆకాశమున నెగురఁబోవుచు శిరస్సును ఊర్ధ్వముగ చేయువిధముగ ఆ యుద్గాతృ గానముచేత ప్రజలలో యజమానులు ఉత్తములుగా నుంటున్నారు. ఇతర ఋత్విజులు వచ్చినప్పుడు ఉద్గాతృకృత్య మేదియో, అది యిచట విధించఁబడినది.

17. అర్థము : ఉద్గాతా=ఉద్గాత, ఆసన్దీమ్=ఆసందిని (పొడవైన నాలుగు కోళ్లతో కూడిన ఖట్వాకారముగ ఉన్న వస్తువిశేషమును), ఆరోహతి=అధిష్ఠించవలెను. (తేన=ఆ యారోహణముచే, యజమానాః=యజమానులు,) సామ్రాజ్యమేవ=దేశాధిపత్యమునే, గచ్ఛన్తి=పొందుదురు. హోతా=హోత, ప్లేఙ్ఖమ్=ఊయలను (డోలను), సమారోహతి=అధిష్ఠించవలెను. తేన=ఆ డోలారోహణముచేత, తే సర్వేపి=ఆ యజమాను లందఱును, నాకస్య పృష్ఠమేవ=స్వర్గమునే, ఆరోహన్తి=అధిష్ఠింతురు. అధ్వర్యుః=అధ్వర్యుఁడు కూర్చౌ=దర్భవిశేషములను, ఆరోహతి=ఆరోహించవలెను. తేన=ఆ యారోహణముచే, తే=ఆ యజమానులు, బ్రధ్నస్య విష్టపమేవ=ఆదిత్యునియొక్క స్థానమునే, గచ్ఛన్తి=పొందుదురు.

దేవలోకాః=దేవలోకములు, ఏతావన్తః వై=అపేక్షితములైనవి ఈ మాత్రమే. తేష్వేవ=ఆ దేవలోకములందే, యథాపూర్వమ్=అనుక్రమముగ, ప్రతితిష్ఠన్తి=ప్రతిష్ఠితు లగుదురు. అథో=మఱియు, యజమానాః=యజమానులు, తత్=ఆ యారోహణముచే, ఆక్రమణమ్=స్వర్గ సముద్రమునకు ఆక్రమణ సాధనమైన, సేతుమేవ=సేతువునే, కుర్వతే=చేయుచున్నారు. తత్=అది, సువర్గస్య లోకస్య=స్వర్గలోకముయొక్క, సమష్ట్యై=ప్రాప్తికొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : ఉద్గాత, హోత, అధ్వర్యుఁడు యథాక్రమముగ ఆసందిని ఊయలను, దర్భవిశేషములను అధిష్ఠించవలెను. ఆ యారోహణములచే యజమానులు వరుసగా దేశాధిపత్యమును, స్వర్గమును, ఆదిత్య స్థానమును పొందుదురు. ఈ సామ్రాజ్య స్వర్గాదిత్యస్థాన రూపములైన దేవలోకములే అపేక్షితము లైనవి. వానియందే యజమానులు యథాక్రమముగ ప్రతిష్ఠితు లగుదురు. మఱియు ఆ యారోహణముచే యజమానులు స్వర్గసముద్రమునకు ఆక్రమణ సాధనమైన సేతువును చేయుచున్నారు. అది స్వర్గప్రాప్తికి సాధన మగును. ఇచట ముగ్గురు ఋత్విజులకు ఆధార విశేషములు విధించఁబడినవి.

అష్టమానువాకము సమాప్తము.

అథ సప్తమకాణ్డే పఞ్చమప్రపాఠకే నవమోఽనువాకః

౯ మూలము: [1]ఆర్కేణ వై సహస్రశః ప్రజాపతిః ప్రజా అసృజత తాభ్య ఇలాన్దేనేరాం లూతామవారున్ధ యదర్క్యం
భవతి ప్రజా ఏవ తద్యజమానాః సృజన్త ఇలాన్దం భవతి ప్రజాభ్య ఏవ సృష్టాభ్య ఇరాం లూతామవ రున్ధతే
తస్మాద్యాగ్ం సమాగ్ం సత్రగ్ం సమృద్ధం క్షోధుకాస్తాగ్ం సమాం ప్రజా ఇషగ్ం హ్యాసామూర్జమాదదతే
యాగ్ం సమాం వ్యృద్ధ మక్షోధుకాస్తాగ్ం సమాం ప్రజాః (౧) న హ్యాసా మిష మూర్జ మాదదత [2]ఉత్క్రోదం
కుర్వతే యథా బన్ధాన్ముముచానా ఉత్క్రోదం కుర్వత ఏవమేవ తద్యజమానాదేవ బన్ధాన్ముముచానా
ఉత్క్రోదం కుర్వత ఇషమూర్జ మాత్మన్దధానా [3] బాణః శతతన్తు ర్భవతి శతాయుః పురుషః శతేన్ద్రియ
ఆయుష్యేవేన్ద్రియే ప్రతితిష్ఠ[4]న్త్యాజిం ధావన్త్యనభిజితస్యాభిజిత్యై [5]దున్దుభీ న్త్సమాఘ్నన్తి పరమా వా
ఏషా వాగ్యా దున్దుభౌ పరమామేవ (౨) వాచమవ రున్ధతే [6]భూమిదున్దుభిమా ఘ్నన్తి యైవేమాం
వాక్ప్రవిష్టా తామేవావ రున్ధతేఽథో ఇమామేవ జయన్తి [7]సర్వా వాచో వదన్తి సర్వాసాం వాచామవరుద్ధ్యై
[8] ఆర్ద్రే చర్మన్వ్యాయచ్ఛేతే ఇన్ద్రియస్యావరుద్ధ్యై [9]ఆఽన్యః క్రోశతి ప్రాన్యః శగ్ంసతి య ఆక్రోశతి
పునాత్యేవైనాన్త్స యః ప్రశగ్ంసతి పూతేష్వేవాన్నాద్యం దధా[10]త్యృషికృతం చ (౩) వా ఏతే దేవకృతం
చ పూర్వైర్మాసైరవ రున్ధతే యద్భూతేచ్ఛదాగ్ం సామాని భవన్త్యుభయస్యావరుద్ధ్యై[11] యన్తి వా ఏతే
మిథునాద్యే సంవత్సర ముపయన్త్యన్తర్వేది మిథునౌ సం భవత స్తేనైవ మిథునాన్న యన్తి (౪)॥

[వ్యృద్ధమక్షోధుకాస్తాగ్ం సమాం ప్రజాః పరమామేవ చ త్రిగ్ంశచ్చ ।]

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం సప్తమాష్టకే పఞ్చమప్రపాఠకే నవమోఽనువాకః ॥౯॥

వేదార్థదీపిక

అవతారిక : అష్టమానువాకమునందు క్రోశ సామాదులు చెప్పఁబడినవి. ఈ నవమానువాకమునందు శతతంతు వీణాదికము చెప్పఁబడుచున్నది.

1. అర్థము : ప్రజాపతిః=ప్రజాపతి, అర్క్యేణ=అర్క్య నామక సామముచే, సహస్రశః ప్రజాః=సహస్రసంఘరూపులైన ప్రజలను, అసృజత వై=పూర్వము సృజించెను. తాభ్యః=ఆ ప్రజలకొఱకు, ఇలాన్దేన=ఇలాంద నామక సామముచేత, లూతామ్=విచ్ఛిన్నమైన, ఇరామ్=అన్నమును, అవారున్ధ=పొందెను. అర్క్యమ్=అర్క్యనామకసామము, భవతి యత్=అనుష్ఠితమైనచో, తత్=ఆ అర్క్యసామముచే, యజమానాః=యజ్ఞకర్తలు, ప్రజాః=ప్రజలను, సృజన్తే ఏవ=తప్పక సృజింతురు. ఇలాన్దమ్=ఇలాందక సామము, భవతి=అనుష్ఠేయము కావలెను. లూతామ్=విచ్ఛిన్నమైన, ఇరామ్=అన్నమును, సృష్టాభ్యః ప్రజాభ్యః=సృజించఁబడిన ప్రజలకొఱకు, అవరున్ధతే=పొందుదురు. తస్మాత్=ఆ కారణమువలన, యాం సమామ్=ఏ సంవత్సరమును గూర్చి (ఏ సంవత్సరమునందు,) సత్రమ్=సత్ర యాగము, సమృద్ధమ్=ప్రవృత్త మాయెనో, తాం సమామ్=ఆ సంవత్సరమును గూర్చి (ఆ సంవత్సరమునందు), క్షోధుకాః ప్రజాః=ఆఁకలిగొన్న ప్రజలు, (సమాగచ్ఛన్తి=సత్రయాగ కర్తల సమీపమునకు వచ్చుచున్నారు.) ఆసామ్=వచ్చిన యీ ప్రజలకు, (సత్రిణః=సత్రకర్తలు,) ఇషమ్=అన్నమును, ఊర్జమ్=క్షీరాది రసమును, ఆదదతే=తీసికొనివచ్చుచున్నారు. యాం సమామ్=ఏ సంవత్సరమును గూర్చి, వ్యృద్ధమ్=సత్రయాగము ప్రవృత్తము కాలేదో, తాం సమామ్=ఆ సంవత్సరమును గూర్చి, అక్షోధుకాః=ఆఁకలిగొన్న ప్రజలు కొందఱు కూడ వచ్చుట లేదు. ఆసామ్=ఈ ఆఁకలిగొన్న ప్రజలకు, (సత్రిణః=సత్రకర్తలు,) ఇషమ్=అన్నమును, ఊర్జమ్=క్షీరాది రసమును, నాదదతే హి=తీసికొనివచ్చుట లేదు కదా!

తాత్పర్యము : పూర్వము ప్రజాపతి అర్క్యనామక సామము ననుష్ఠించి తన్మహిమచే ప్రజలను సృష్టించెను. సృజించిన యీ ప్రజలకొఱకు ఇలాంద నామక సామము ననుష్ఠించి పూర్వము విచ్ఛిన్నమై యన్నమును సంపాదించెను. అందువలన యజమానులు కూడ ఈ సామద్వయము ననుష్ఠించినచో తన్మహిమచే ప్రజలను సృష్టించి వారికి అన్నమును సంపాదింతురు. ఏ సంవత్సరమందు సత్రయాగ మనుష్ఠించఁబడునో, ఆ సంవత్సరమున సత్రకర్తల సమీపమునకు ఆఁకలిగొన్న ప్రజలు సర్వదిక్కులనుండి వత్తురు. సత్రకర్తలు ఈ వచ్చిన ప్రజలకు నానావిధమైన యన్నమును, క్షీరాది రసమును తెచ్చి యిత్తురు. ఏ సంవత్సరమున సత్రయాగ మనుష్ఠించఁబడదో, ఆ సంవత్సరమున సత్రకర్తలు ఈ ప్రజలకు అన్నమును, క్షీరాది రసమును ఈయకపోవుటచే వీరియొద్దకు ప్రజలు రారు. ఇచట సామద్వయము విధించఁబడినది.

2. అర్థము : ఉత్క్రోదమ్=ఉత్క్రోద నామక సామము, కుర్వతే=సత్రకర్తలు గానముచేయవలెను. బన్ధాత్=శృఙ్ఖలా బంధమునుండి, ముముచానాః=విముక్తులైన ప్రజలు, యథా=ఏ విధముగ, ఉత్క్రోధమ్=సంతోష పూర్వకమైన ఉచ్చధ్వనిని చేయుచున్నారో, ఏవమేవ=ఈ విధముగనే, తత్=ఆ ఉత్క్రోద నామక సామానుష్ఠానముచే, యజమానాః=సంవత్సర సత్రయాగకర్తలు, దేవబన్ధాత్=చిరకాల మనుష్ఠేయమైన సత్రయాగ మనెడి దేవబంధమునుండి, ముముచానాః=విముక్తులై, ఆత్మన్=తమయందు, ఇషమ్=నానావిధమైన అన్నమును, ఊర్జమ్=క్షీరాది రసమును, దధానాః=సంపాదించుచున్నవారగుచు, ఉత్క్రోదమ్=హర్ష నిమిత్తమైన ఉచ్చధ్వనిని, కుర్వతే=చేయుచున్నారు.

తాత్పర్యము : సత్రయాగకర్తలు ఉత్క్రోద నామక సామము ననుష్ఠించవలెను. లోకమునందు చిరకాలము శృంఖలాబద్ధులైన పురుషులు ఆ బంధమునుండి విముక్తులై సంతోషముతో ఉచ్చధ్వనిని చేయువిధముగ ఈ సత్రయాగకర్తలు కూడ చిరకాల మనుష్ఠించఁదగిన సత్రయాగమనెడి దేవబంధము నుండి (యాగ సమాప్తిచే) విముక్తులై సత్రయాగ సామర్థ్యముచే తాము అన్నసమృద్ధిని క్షీరాది రసమును సంపాదించుకొని అత్యంతసంతోషముతో ఉచ్చధ్వనిని చేయుదురు. కనుక సత్రకర్తలు ఉత్క్రోద నామక సామము ననుష్ఠించవలెను. ఇచట ఉత్క్రోద మనెడి సామాంతరము విధించఁబడినది. హర్షనిమిత్తమైన ఉచ్చధ్వని ఉత్క్రోద మనఁబడును.

3. అర్థము : శతతన్తుః బాణః భవతి=శతతంతువైన బాణము అనుష్ఠేయము కావలెను. పురుషః=పురుషుఁడు, శతాయుః=నూఱు సంవత్సరములు ఆయువు కలవాఁడు. శతేన్ద్రియః=నూఱు ఇంద్రియములు కలవాఁడు. [ఏవమ్ అనుష్ఠితవన్తః=ఈ

విధముగ ననుష్ఠించిన సత్రకర్తలు,] శతేన్ద్రియే=శతేంద్రియ రూపమైన, ఆయుషి=ఆయువునందు, ప్రతితిష్ఠన్తి=ప్రతిష్ఠితులగుచున్నారు.

తాత్పర్యము: మేడికఱ్ఱను నిలువున పదిభాగములుగ మధించి (చీల్చి) ఒక్కొక్కభాగమునందు పదేసి దర్భలను కూర్చినచో నేర్పడిన దండము శతతంతు వగును. అట్టి శతతంతు రూపమైన బాణమును సత్రయాగమునందు ఉపయోగించవలెను. మానవుఁడు శతాయువు కలవాఁడు. పదిఇంద్రియములు పదినాడులందు సంచరించుటచే శతేంద్రియము లగుచున్నవి. అట్టి శతేంద్రియుఁ డగుచున్నాఁడు కనుక శతతంతు రూపమైన బాణము నుపయోగించిన సత్రకర్తలు శతశంఖ్యాసామ్యముచే తమకు విధినిర్దిష్టమైన శతాయువునందు, శతేంద్రియములందును ప్రతిష్ఠితు లగుదురు. నూఱు ఇంద్రియములతో నూఱు సంవత్సరములు జీవింతురని భావము. [ఇచట శతతంతు బాణము విధించఁబడినది. దీని ఉపయోగము 6వ మంత్రవ్యాఖ్యానమున వివరించఁబడును.]

4. అర్థము : ఆజిమ్=సమభూమిని గూర్చి ధవన్తి=సత్రయాగ కర్తలు పరుగెత్తవలెను. (ఇదమ్=ఈ పరుగెత్తుట,) అనభిజితస్య=పూర్వము సంపాదించఁబడని ఫలముయొక్క, అభిజిత్యై=సంపాదనము (ప్రాప్తి) కొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : పూర్వము పొందఁబడని (లభించని) ఫలమును పొందుటకై సత్రకర్తలు ఆజివఱకు పరుగెత్తవలెను. ఉత్సాహవంతులైన యజమానులకు ఒక హద్దును నిర్ణయించి యా హద్దువఱకు ధావనము ఇచట విధించఁబడినది.

5. అర్థము : దున్దుభీన్=దుందుభు లనెడి వాద్య విశేషములను, సమాఘ్నన్తి=బాగుగ మ్రోయించవలెను. దున్దుభౌ=దుందుభియందు, యా=ఏ ధ్వని, (అస్తి=కలదో,) ఏషా=ఈ ధ్వని, పరమా వై=ఉత్తమ మైనదే. (తత్=ఆ వాదనముచేత యజమానాః=యజమానులు,) పరమాం వాచమ్=ఉత్తమమైన వాక్కును, అవరున్ధతే=ఏవ=నిశ్చయముగ పొందుదురు.

తాత్పర్యము : యజ్ఞవేదికి నాల్గుదిక్కులందు ఉంచఁబడిన దుందుభులనెడి వాద్యవిశేషములను బాగుగ మ్రోయించవలెను. సర్వధ్వనులలో దుందుభిధ్వని ఉచ్చమైనది కనుక ఉత్తమము. ఆ వాదనముచేత యజమానులు సభారంజన క్షమమైన వాక్కును తప్పక పొందుదురు. ఇచట ఉత్సాహద్యోతకమైన మఱియొక అంశము (దుందుభి తాడనము) విధించఁబడినది.

6. అర్థము : భూమిదున్దుభిమ్=భూమియందు ఉంచఁబడిన వాద్యమును, ఆఘ్నన్తి=అంతటను మ్రోయించవలెను. యా ఏవ వాక్=ఏ వాక్కు అయితే, ఇమామ్=ఈ దుందుభిని, ప్రవిష్టా=ప్రవేశించినదో, తామేవ=ఆ వాక్కును, అవరున్ధతే=పొందుచున్నారు. అథో=మఱియు, ఇమామేవ=ఈ దుందుభి ధ్వనిరూప వాక్కునే, జయన్తి=జయించుచున్నారు.

తాత్పర్యము : ఆగ్నీధ్రమండపమునకు, భూమిదుందుభికిని పార్శ్వభాగమునందు వేదికి అర్థభాగము లోపలను, అర్థభాగము వెలుపలను అవటమును త్రవ్వి, దానిని ఆర్ద్రమైన చర్మముతో లోమములు వెలుపల ఉండునట్లుగా పఱచి దానిపైని శంకువులను (మేకులను) నాటి, మూఁడవ మంత్రమున చెప్పఁబడిన శతతంతు బాణమును దుందుభిని మ్రోయించుటకై దానిపైని ఉంచవలెను. ఆ దండముచే వాదనము ఇచట విధించఁబడినది. మూఁడవ మంత్రమున విహితమైన శతతంతు బాణముచే భూమిదుందుభిని మ్రోయించవలెను. ఆ యాఘతముచే పార్థివ ద్రవ్యములందు పరస్పర సంఘట్టనముచే కలుగునట్టి శబ్దవిశేషము లన్నియు స్వాధీనము లగును.

7. అర్థము : సర్వాసాం వాచామ్=సర్వవిధములైన వాక్కులయొక్క, అవరుద్ధ్యై= ప్రాప్తికొఱకు, సర్వాః వాచః=సర్వవిధ వాద్యవిశేష జన్యములైన శబ్దములను, వదన్తి=శబ్దింపఁజేయవలెను.

తాత్పర్యము : యజమానులు ఉచ్చైర్ధ్వనిని చేయవలెను. యజమానుల పత్నులు తుంబురు వీణాది వాద్య విశేషములను మ్రోయిచవలెను. దీనివలన సర్వవిధములైన వాక్కులు పొందఁబడును. ఇచట సర్వవిధ వాద్యవిశేష వాదనము విధించఁబడినది.

8. అర్థము : ఆర్ద్రే చర్మన్=ఆర్ద్రమైన చర్మము విషయమై, వ్యాయచ్ఛతే=కలహము చేయవలెను. (అయమ్=ఈ కలహము,) ఇన్ద్రియస్య=సామర్థ్యము యొక్క ప్రాప్తికై, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : ఆర్ద్రమైన చర్మమునిమిత్తము వివాదపడవలెను. ఈ వివాదమువలన సామర్థ్య సంపత్తి కలుగును. కలహ ప్రకారము కల్పసూత్రమునందు ఈ విధముగ వివరించఁబడినది. శూద్ర బ్రాహ్మణు లిరువురు ఆర్ద్రచర్మము విషయమున వివాదము చేయవలెను. వేదికి లోపల బ్రాహ్మణుఁడుఉండి ప్రశంసించవలెను. వేదికి వెలుపల శూద్రుఁడుఉండి ఆక్రోశించవలెను. ఈ వివాదమున బ్రాహ్మణుఁడు శూద్రుని జయించి అగ్నీధ్రస్థానమునందు చర్మము నుంచవలెను. ఇచట చర్మము నిమిత్తము బ్రాహ్మణ శూద్రులకు కలహము విధించఁబడినది.

9\. అర్థము : అన్యః=బ్రాహ్మణునికంటె నితరుఁడైన శూద్రుఁడు, ఆక్రోశతి=ఆ క్రోశించవలెను. అన్యః=శూద్రునికంటె నితరుఁడైన బ్రాహ్మణుఁడు, ప్రశంసతి=ప్రశంసించవలెను. యః=ఎవఁడు, ఆక్రోశతి=ఆక్రోశించుచున్నాఁడో, సః=అతఁడు, ఏనాన్=ఈ యజమానులను, పూనాత్యేవ=నిశ్చయముగ పవిత్రులనుగా చేయుచున్నాఁడు. యః=ఎవఁడు, ప్రశంసతి=ప్రశంసించు చున్నాఁడో, సః=అతఁడు, పూతేషు=పవిత్రులైన యజమానులందు, అన్నాద్యమ్=శ్రేష్ఠమైన యన్నమును, దధాత్యేవ=తప్పక స్థాపించుచున్నాఁడు. ఆక్రోశము=తిట్టుట. దూషించుట.

తాత్పర్యము : [కల్పసూత్రమునందు చెప్పఁబడిన కలహప్రకారము వివరణపూర్వకముగ నిచట విధించఁబడుచున్నది.] "ఈ సత్రానుష్ఠానము చేసిన యజమానులు ద్రవ్యవ్యయము చేసి సర్వశూన్యకారులైరి. కావున వీరు దుర్వ్యాపారము చేసిరి" అని శూద్రుఁడు సత్రకర్తలను ఆక్రోశించవలెను (దూషించవలెను). "ఈ యజమానులు సమృద్ధిని పొందిరి. వీరు సద్వ్యాపారము చేసిరి" అని బ్రాహ్మణుఁడు యజమానులను ప్రశంసించవలెను. ఈ దూషించిన శూద్రుఁడు యజమానులను శోధించి పాపరహితులనుగా చేసినవాఁ డగును. ఈ ప్రశంసించిన బ్రాహ్మణుడు పవిత్రులైన (పాపరహితులైన) యజమానులందు శ్రేష్ఠమైన అన్నమును సంపాదించినవాఁడగును.

10\. అర్థము : ఉభయస్య=దేవతలు ఋషులు (మనుష్యులు) చేసిన ఉపకార ద్వయముయొక్క, అవరుద్ధ్యై=ప్రాప్తికై, భూతేచ్ఛదామ్='భూతేచ్ఛద్' నామకులైన ఋషులయొక్క, సామాని=సామములు, భవన్తి యత్=గానము చేయఁబడిన వగుచున్నవో, ఏతే=ఈ సత్రకర్తలు, ఋషికృతం చ=మనుష్యకృతమును, దేవకృతం చ=దేవకృతమును అయిన ఉపకారమును, పూర్వైః మాసైః=గవామయనమునందలి మహావ్రతమునకు సంబంధించిన ఉపాంత్య దినమునకు పూర్వ మనుష్ఠించఁబడిన మాసములచేత, అవరున్ధతే=పొందుచున్నారు.

తాత్పర్యము: దేవ మనుష్య కృతమైన ఉపకారమును పొందుటకై సత్రయాగ కర్తలు 'భూతేచ్ఛత్' అను ఋషులు కనుఁగొనిన సామములను గానము చేయవలెను. ఈ సామగానముచేసిన యజమానులు గవామయనమునందలి మహావ్రతము యొక్క ఉపాంత్యదినమునకు పూర్వము అనుష్ఠితములైన మాసములచే ఋషికృతము, దేవకృతమునైన ఉపకారమును పొందుదురు. ఇచట కొన్ని సామవిశేషములు విధించఁబడినవి.

11\. అర్థము : ఏ=ఏ యజమానులు, సంవత్సరమ్=సంవత్సర సత్ర యాగమును, ఉపయన్తి=అనుష్ఠించుచున్నారో, ఏతే=వీరు, మిథునాత్=మిథున శక్తినుండి, యన్తి వై=తప్పక తొలఁగి పోవుచున్నారు, అన్తర్వేది=వేది మధ్యమందు, మిథునౌ=మిథునావయములు (స్త్రీపురుషులు), సంభవతః=సంభవించవలెను. తేనైవ=ఆ సంభవముచే, మిథునాత్=మిథున శక్తినుండి, న యన్తి=తొలఁగిపోరు.

తాత్పర్యము : సత్రయాగ కర్తలు సంవత్సరకాలము సత్రయాగము ననుష్ఠించుచుండునపుడు ఆ సంవత్సరకాలము బ్రహ్మచర్యము నవలంబింతురు. చిరకాల బ్రహ్మచర్యాభ్యాసమువలన వారు మిథున శక్తినుండి తొలఁగిపోవుదురు (మిథుల శక్తివిహీనులగుదురు.) అందువలన వేదియొక్క ఉత్తర శ్రోణియందు బ్రహ్మచారియు, పుంశ్చలియు దగ్గఱగా నుండవలె ననియు, ఆ బ్రహ్మచారి మగధ దేశీయుఁడై యుండవలెననియు కల్పసూత్ర కారుఁడు సూత్రీకరించి యుండెను. అప్పుడు మిథునావయవములు సంభవము లగును. ఆ మిథునావయవ సంభవముచే సంవత్సర సత్రకర్తలు మిథునశక్తిని కోల్పోవరు. ఇచట బ్రహ్మచారి పుంశ్చలులకు మిథునీ భావము విధించఁబడినది. పుంశ్చలి=ఱంకుటాలు.

నవమానువాకము సమాప్తము.

అథ సప్తమకాణ్డే పఞ్చమప్రపాఠకే దశమోఽనువాకః

మూలము: [1]చర్మావ భిన్దన్తి పాప్మాన మేవైషామవ భిన్దన్తి [2]మాఽప రాత్సీర్మాఽతి వ్యాత్సీరిత్యాహ సంప్రత్యేవైషాం పాప్మానమవ భిన్దన్త్యు[3]దకుమ్భా నధినిధాయ దాస్యో మార్జాలీయం పరి నృత్యన్తి పదో నిఘ్నతీరిదం మధుం గాయన్త్యో మధు వై దేవానాం పరమ మన్నాద్యం పరమ మేవాన్నాద్యమవ రున్ధతే పదో ని ఘ్నన్తి మహీయామేవైషు దధతి (౧) ॥

[చర్మైకాన్నపఞ్చాశత్ ।]

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం సప్తమాష్టకే పఞ్చమప్రపాఠకే దశమోఽనువాకః ॥౧౦॥

వేదార్థదీపిక

అవతారిక : నవమానువాకమునందు ఉత్క్రోదాదికము చెప్పఁబడినది. ఈ దశమానువాకమునందు దాసీనృత్యము విధించఁబడుచున్నది.

1. అర్థము : చర్మ=ఆర్ద్రమైన చర్మమును, అవభిన్దన్తి=భేదించవలెను. (తేన=ఆ చర్మభేదనముచేత,) ఏషామ్=ఈ యజమానుల యొక్క, పాప్మానమేవ=పాపమునే, అవభిన్దన్తి=భేదించినవా రగుచున్నారు.

తాత్పర్యము : కవచధారులు ఆర్ద్రచర్మమును బాణముచే రంధ్రము పడునట్లు భేదించవలెను. ఆ భేదనముచే వారు యజమానుల పాపమునే భేదించినవా రగుదురు. ఇచట దాసీనృత్యమునకు ముందుగా చర్మభేదనము విధించఁబడినది.

2. అర్థము : [హే కవచిన్!=ఓ కవచధారీ!,] మా అపరాత్సీః=బాణము జారిపడుట యనెడి అపరాధమును చేయవద్దు. మా అతివ్యాత్సీః=అతివ్యధనమును చేయవద్దు. ఇతి=అని, ఆహ=అధ్వర్యుఁడు పలుకవలెను. సంప్రతి=ఇప్పుడు, ఏషామ్=ఈ యజమానులయొక్క, పాప్మానమేవ=పాపమునే, అవభిన్దన్తి=బాగుగనే భేదించినవా రగుచున్నారు.

తాత్పర్యము : ఓ కవచధారీ! చర్మమును భేదించుటకై ప్రయుక్తమైన బాణము జారి పడునట్టి యపరాధమును చేయవద్దు. చర్మమును భేదించినను ఆ బాణము మఱియొక చోటకు చొచ్చుకొని యధికముగ భేదించునట్లు చేయవలదు. ఇట్లు చేయుటవలన కవచధారులు యజమానుల పాపమును బాగుగనే పోఁగొట్టినవా రగుదురు. ఇచట చర్మ వేధనమునకు పూర్వము కవచధారులను అధ్వర్యుఁడు శాసించుట విధించఁబడినది.

3. అర్థము : దాస్యః=దాసీజనులు, ఉదకుమ్భాన్=ఉదకముతో నిండిన పాత్రములను, అధినిధాయ=శిరోభాగముపైని ఉంచుకొని, మార్జాలీయం పరి=మార్జాలీయ మనెడి ధిష్ణ్యము (స్థానము) నకంతటను, పదః=(దక్షిణ)పాదములను, నిఘ్నతీః=నేలపైని కొట్టుచున్నవారును, ఇదంమధుమ్="ఇదమేవ సారఘం మధు" అను మంత్రమును, గాయన్త్యః=గానము చేయుచున్న వారునై, నృత్యన్తి=నృత్యము చేయవలెను. మధు=మధువు, దేవానామ్=దేవతలకు, పరమమ్ అన్నాద్యం వై=అత్యంతము

ప్రియమైన అన్నమే (అనేన=ఈ గనామువేత యజమానాః=యజమానులు,) పరమమ్=అన్నాద్యమేవ=అత్యంతము ప్రియమైన అన్నమునే, అవరున్దతే=పొందుచున్నారు. పదః నిఘ్నన్తి=పాదములను నేలపైని కొట్టవలెను. (అనేన=ఈ పాదఘాతముచేత,) ఏషు=ఈ యజమానులందు, మహీయామ్=పూజను, దధతి=సంపాదించుచున్నారు.

తాత్పర్యము: దాసీజనులు ఉదకపాత్రములను తలపైనుంచుకొని దక్షిణపాదములను భూమిమీఁద కొట్టుచును, "ఇదం మధు" అను శబ్దమును గాని, "ఇదమేవ సారఘం మధు" అను మంత్రమును గాని గానము చేయుచును మార్జాలీయ నామకమైన ధిష్ణియము (స్థానము)న కంఠటను నృత్యము చేయవలెను. మధువు దేవతలకు ప్రియమైన అన్నమే. ఈ గానముచే యజమాను లత్యంతము ప్రియమైన అన్నమును పొందుదురు. ఈ పాదఘాతముచే యజమానులందు పూజను సంపాదించుచున్నారు. ఇచట నృత్యము విధించఁబడినది.

దశమానువాకము సమాప్తము.

అథ సప్తమకాణ్డే పఞ్చమప్రపాఠకే ఏకాదశోఽనువాకః

మూలము: పృథివ్యై స్వాహాఽన్తరిక్షాయ స్వాహా దివే స్వాహా సంప్లోష్యతే స్వాహా సంప్లవమానాయ స్వాహా సంప్లుతాయ స్వాహా మేఘాయిష్యతే స్వాహా మేఘాయతే స్వాహా మేఘితాయ స్వాహా మేఘాయ స్వాహా నీహారాయ స్వాహా నిహాకాయై స్వాహా ప్రాసచాయ స్వాహా ప్రచలాకాయై స్వాహా విద్యోతిష్యతే స్వాహా విద్యోతమానాయ స్వాహా సంవిద్యోతమానాయ స్వాహా స్తనయిష్యతే స్వాహా స్తనయతే స్వాహోగ్రగ్ం స్తనయతే స్వాహా వర్షిష్యతే స్వాహా వర్షతే స్వాహాఽభివర్షతే స్వాహా పరివర్షతే స్వాహా సంవర్షతే (౧) స్వాహాఽనువర్షతే స్వాహా శీకాయిష్యతే స్వాహా శీకాయతే స్వాహా శీకితాయ స్వాహా ప్రోషిష్యతే స్వాహా ప్రుష్ణతే స్వాహా పరిప్రుష్ణతే స్వాహోద్గ్రహీష్యతే స్వాహోద్గృష్ణతే స్వాహోద్గృహీతాయ స్వాహా విప్లోష్యతే స్వాహా విప్లవమానాయ స్వాహా విప్లుతాయ స్వాహాఽతప్స్యతే స్వాహాఽఽతపతే స్వాహోగ్రమాతపతే స్వాహర్గ్భ్యః స్వాహా యజుర్భ్యః స్వాహా సామభ్యః స్వాహాఽఙ్గిరోభ్యః స్వాహా వేదేభ్యః స్వాహా గాథాభ్యః స్వాహా నారాశగ్ంసీభ్యః స్వాహా రైభీభ్యః స్వాహా సర్వస్మై స్వాహా (౨)॥

[సంవర్షతే రైభీభ్యః స్వాహా ద్వే చ।]

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం సప్తమాష్టకే పఞ్చమప్రపాఠకే ఏకాదశోఽనువాకః ॥౧౧॥

వేదార్థదీపిక

అవతారిక : దశమానువాకమునందు దాసీనృత్యము విహితమైనది. దీనితో మహావ్రతము సమాప్తము. ఇఁక ఉత్తరానువాకములందు అశ్వమేధాంగ మంత్రములు చెప్పఁబడుచున్నవి. వానిలో రెండు అనువాకములందు (11,12 అనువాకములందు) అన్నహోమ మంత్రములు చెప్పఁబడుచున్నవి.

11. అర్థము : పృథివ్యై=పృథివికొఱకు, స్వాహా=ఈ అన్నరూపమైన హవిస్సు హుతమగుఁగాక (సమర్పిత మగుఁగాక). అన్తరిక్షాయ =అన్తరిక్షముకొఱకు, స్వాహా. దివే=దివికొఱకు, స్వాహా, 'సంప్లోష్యతే స్వాహా' ఇత్యాది మంత్రములకు కూడ ఈ విధముగనే సమన్వయము. ఆ యా పదముల కర్థము మాత్ర మిచట వివరించఁబడుచున్నది.

మేఘోత్పాదనముకొఱకు ఏర్పడునట్టి ధూమజ్యోతిస్సలిల మరుత్తుల సన్నిపాతము సంప్లవ మనఁబడును. అది ఆగామి, వర్తమాన భూత భేదములచే మూఁడు విధములుగా నుండును. 'సంప్లోష్యతే' అనఁగా ఆగామి సంప్లవముకొఱకు అని యర్థము. సంప్లవమానాయ=వర్తమాన సంప్లవముకొఱకు. సంప్లుతాయ=భూత సంప్లవము కొఱకు. ధూమాదుల సన్నిపాతానంతరము భవిష్య ద్వర్తమానాతీత దశలను పొందిన మేఘోత్పత్తి మూఁడు విధములుగా నుండును. మేఘాయిష్యతే=భవిష్యదుత్పత్తి దశలో ఉన్నట్టి మేఘముకొఱకు, మేఘాయతే=వర్తమానోత్పత్తి దశలోఉన్న మేఘముకొఱకు. మేఘితాయ=అతీతోత్పత్తిదశలో ఉన్న మేఘముకొఱకు. మేఘాయ=ఆ మూఁడు దశలందు అనుగతముగ నుండునట్టి మేఘముకొఱకు.

నీహారము=మేఘము నిష్పన్నమైన యనంతరము కలిగెడి ద్రప్సపతనము. నిహాకా=ద్రప్సములు (నీటిబొట్టులు) అధికములై కొంచెము చీఁకటిని కలిగింపఁజేయును. ఆ యంధకారాపాదనమే నిహాక యని యర్థము. ప్రాసచా=తదీయ శైత్యముచే కలిగెడి అవయవ సంకోచము. ప్రచలాకా=సంకోచానంతర మేర్పడునట్టి పలాయనము. 'విద్యోతిష్యతే, విద్యోతమానాయ, సంవిద్యోతమానాయ' అను పదములు అనంతరము ఏర్పడునట్టి విద్యుత్తుయొక్క భవిష్య ద్వర్తమాన భూత రూపములకు వాచకములు. 'స్తనయిష్యతే, స్తనయతే, ఉగ్రంస్తనయతే, అను పదములు గర్జనముయొక్క అవస్థా త్రయమునకు వాచకములు. 'వర్షిష్యతే, వర్షతే, అభివర్షతే' అను పదములు గర్జానానంతరము కలిగెడి వృష్టియొక్క అవస్థాత్రయమునకు వాచకములు. వృష్టియొక్క తృతీయావస్థయందు నాలుగు భేదములు కలవు.

(1) అభివర్షణమ్=వాయువశమున అభిముఖ వర్షించుట. (2) పరివర్షణమ్=మండలాకారమున వర్షించుట. (3) సంవర్షణమ్=ఋజుధారారూపము. (4) అనువర్షణమ్=వెళ్లుచున్న పురుషునకు వెనుక వర్షించుట. వృష్టిచే తడిసిన పురుషునకు కలుగునట్టి మూఁడు విధములైన శైత్యావస్థలు వరుసగా 'శీకాయిష్యతే, శీకాయతే, శీకితాయ' అను పదముల కర్థములు. గ్రీష్మకాలమున సంతప్తమైన భూమియందు ప్రథమ వృష్టియొక్క అవసానమున కలుగునట్టి ఊష్మము ప్రోషము అనఁబడును. 'ప్రోషిష్యతే, ప్రుష్ణతే, పరిప్రుష్ణతే' అను పదములు వరుసగా ఆ ప్రోషముయొక్క అవస్థాత్రయమునకు వాచకములు. వృష్టియొక్క ఉపరమము ఉద్గ్రహణము. ఉద్గ్రహీష్యతే, ఉద్గృహ్ణతే, ఉద్గృహీతాయ" అను పదములు ఆ యుద్గ్రహణముయొక్క అవస్థా త్రయమునకు వాచకములు. తదనంతరము మేఘలేశములు తొలఁగిపోవుట విప్లవ మనఁబడును. అదియు మూఁడు విధములుగా నున్నది. 'విప్లోష్యతే, విప్లవమానాయ, విప్లుతాయ' అను పదములు వరుసగా ఆ విప్లవముయొక్క అవస్థాత్రయమును చెప్పునట్టివి.

మేఘలేశములు తొలఁగిపోయిన యనంతరము కలిగెడి సూర్యప్రకాశ సంచారము ఆతప మనఁబడును. అదియు త్రివిధము. 'ఆతప్స్యతే, ఆతపతే, ఉగ్రమ్ ఆతపతే' అను పదములు వరుసగా ఆ యాతపముయొక్క మూఁడు దశలను తెలుపుచున్నవి. ఋచః=పాదబద్ధములైన మంత్రములు. యజూంషి=ప్రశ్లిష్ట పఠితములు. (పాదబద్ధములు కానివి). సామాని=గీత్మాత్మకములైన మంత్రములు. అఙ్గిరసః=అంగిరోమునిచే చూడఁబడిన అథర్వ (చతుర్థ) వేద మంత్రములు. వేదాః=విధిభాగములులతో కూడిన సర్వవేదములు. గాథాః=దేవతా విషయములైన ఆఖ్యానముల (కథల)ను తెలుపునట్టి మంత్రములు. నారాశంస్యః=మనుష్య విషయములైన కథలను తెలుపునట్టి ఋక్కులు. రైభ్యః=శబ్దకృదగ్ని విషయములైన ఋక్కులు. సర్వ శబ్దము అనుక్త సంగ్రహార్థము.

తాత్పర్యము : 'పృథివ్యై స్వాహా' ఇత్యాదులైన పంచాశ (50) న్మంత్రములచే రాత్రియందు అన్నహోమములు చేయవలెను. తాత్పర్యము అర్థమునందు వివరించఁబడినది. అశ్వము సర్వాత్మక ప్రజాపత్యభిన్నము కనుక ఆ యశ్వము తత్తద్రూపమున నిర్దేశించఁబడినది.

ఏకాదశోనువాకము సమాప్తము.

అథ సప్తమకాణ్డే పఞ్చమప్రపాఠకే ద్వాదశోఽనువాకః

మూలము: [1] దత్వతే స్వాహాఽదన్తకాయ స్వాహా ప్రాణినే స్వాహాఽప్రాణాయ స్వాహా ముఖవతే స్వాహాఽముఖాయ స్వాహా నాసికవతే స్వాహాఽనాసికాయ స్వాహాఽక్షణ్వతే స్వాహాఽనక్షికాయ స్వాహా కర్ణినే స్వాహాఽకర్ణకాయ స్వాహా శీర్షణ్వతే స్వాహాఽశీర్షకాయ స్వాహా పద్వతే స్వాహాఽపాదకాయ స్వాహా ప్రాణతే స్వాహాఽప్రాణతే స్వాహావదతే స్వాహాఽవదతే స్వాహా పశ్యతే స్వాహాఽపశ్యతే స్వాహా శృణ్వతే స్వాహాఽశృణ్వతే స్వాహా మనస్వినే స్వాహా (౧) అమనసే స్వాహా రేతస్వినే స్వాహాఽరేతస్కాయ స్వాహా ప్రజాభ్యః స్వాహా ప్రజననాయ స్వాహా లోమవతే స్వాహాఽలోమకాయ స్వాహా త్వచే స్వాహాఽత్వక్కాయ స్వాహా చర్మణ్వతే స్వాహాఽచర్మకాయ స్వాహా లోహితవతే స్వాహాఽలోహితాయ స్వాహా మాగ్ంసన్వతే స్వాహాఽమాగ్ంసకాయ స్వాహా స్నావభ్యః స్వాహాఽస్నావకాయ స్వాహాఽస్థన్వతే స్వాహాఽనస్థికాయ స్వాహా మజ్జన్వతే స్వాహాఽమజ్జకాయ స్వాహాఽఙ్గినే స్వాహాఽనఙ్గాయ స్వాహాఽఽత్మనే స్వాహాఽనాత్మనే స్వాహా సర్వస్మై స్వాహా (౨)॥

[మనస్వినే స్వాహాఽనాత్మనే స్వాహా ద్వే చ ।]

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం సప్తమాష్టకే పఞ్చమప్రపాఠకే ద్వాదశోఽనువాకః ॥౧౨॥

వేదార్థదీపిక

అవతారిక : ఈ ద్వాదశానువాకమునందు శరీరహోమమంత్రములు చెప్పఁబడుచున్నవి. "దత్వతే స్వాహాఽదన్తకాయ స్వాహేతి శరీర హోమాఞ్జుహోతి" అను బ్రాహ్మణము శరీరహోమములను విధించుచున్నది. తత్తచ్ఛరీరాత్మక ప్రజాపత్యభిన్నమైన అశ్వముకొఱకు అన్నరూప హవిస్సును హోమము చేయవలెనని భావము. ఇవి ఏకపంచాశన్మంత్రములు.

12. అర్థము : లోకమునందు జీవుల 'తత్తదవయవోపేతులు, తద్రికలులు' అను భేదముచే రెండు విధములుగ నున్నారు. అశ్వము ప్రాజాపత్యము అను అభిప్రాయముతో 'దత్వతే' ఇత్యాది విశేషణములు చెప్పఁబడుచున్నవి. దత్వతే=దంతములు కల జీవునికొఱకు, స్వాహా=ఈ యన్నరూప హవిస్సు సమర్పితమగుఁగాక. అదన్తకాయ=దంతములులేని జీవునికొఱకు, స్వాహా. దంతయుక్తజీవులు ప్రసిద్ధులే. అత్యంత బాలురు వృద్ధులును దంతరహితులు. ప్రాణినే=జంగమమైన ప్రాణికొఱకు (ప్రాణము కల జీవుని కొఱకు), స్వాహా. అప్రాణాయ=ప్రాణములేని స్థావరముకొఱకు, స్వాహా. ముఖవతే=ముఖము కల జీవునికొఱకు, స్వాహా. అముఖాయ=ముఖములేని జీవునికొఱకు, లేదా ముఖ సౌకర్యము లేని జీవునికొఱకు, స్వాహా. ఇఁక ముందు కూడ 'అనాసికాయ' ఇత్యాది నిషేదవాచకములైన రెండువిధములుగ నర్థము చెప్పవచ్చును. నాసికవతే=ఘ్రాణేంద్రియముకల జీవునికొఱకు, స్వాహా. అనాసికాయ=ఘ్రాణేంద్రియములేని జీవునికొఱకు, స్వాహా. అక్షణ్వతే=చక్షురింద్రియముకల జీవునికొఱకు, స్వాహా. అనక్షికాయ=చక్షురింద్రియ రహిత జీవునికొఱకు, స్వాహా.

కర్ణీ=శ్రోత్రేంద్రియము కలవాఁడు. అకర్ణకః=శ్రోత్రేంద్రియ రహితుఁడు. శీర్షన్వాన్=శిరస్సు కలవాఁడు. అశీర్షకః=శిరస్సు లేనివాఁడు. పద్వత్=పాదములు కలవాడు. అపాదకః=పాదములు లేనివాఁడు. ప్రాణతే=శ్వాస వ్యాపారము కల (బ్రతుకుచున్న) వానికొఱకు, అప్రాణతే=శ్వాస వ్యాపారములేనివానికొఱకు, వదతే=మాటాడుచున్నవానికొఱకు, అవదతే=మాటాడలేనివానికొఱకు, పశ్యతే=చూచుచున్నవానికొఱకు, అపశ్యతే=చూచుచుండని (చూడలేని) వానికొఱకు, శృణ్వతే=వినుచున్నవానికొఱకు, అశృణ్వతే=వినుచుండని (వినలేని) వానికొఱకు, మనస్వీ=మనస్సు కలవాఁడు, అమనసే=మనస్సులేనివాని కొఱకు, రేతస్వీ=రేతస్సు కలవాఁడు, అరేతస్కః=రేతస్సు లేనివాఁడు. ప్రజాభ్యః=ప్రజలకొఱకు, ప్రజననాయ=ప్రకృష్టమైన పుట్టుపుకొఱకు.

లోమవాన్=రోమములు కలవాఁడు. అలోమకః=రోమములు లేనివాఁడు. త్వక్=త్వగింద్రియము, అత్వక్కః=త్వగింద్రియ జ్ఞానము లేనివాఁడు, చర్మణ్వత్=ఇంద్రియమున కాధారమైన గోళకము, అచర్మకః=ఆ గోళకము లేనివాఁడు, లోహితవాన్=నెత్తురు కలవాఁడు, అలోహితః=నెత్తురు లేనివాఁడు, మాంసన్వతే=శరీరమునందు మాంసము కలవాఁడు, అమాంసకః=శరీరమందు మాంసము లేనివాఁడు, స్నావభ్యః=వస కలవానికొఱకు, అస్నావకః=వసలేనివాఁడు, అస్థన్వతే=ఎముక కలవానికొఱకు, అనస్థికః=ఎముకలేనివాఁడు, మజ్జన్వతే=ఎముకలయందలి నేయికలవానికొఱకు, అమజ్జకః=మజ్జ లేనివాఁడు, అఙ్గీ=శరీరము కలవాఁడు, అనఙ్గః=శరీరము లేనివాఁడు, ఆత్మా=మనస్సు, లేక శరీరము, అనాత్మా=మనస్సు లేనివాఁడు, సర్వస్మై=సర్వ స్వరూపమైన అశ్వము కొఱకు, స్వాహా=ఈ యన్న హవిస్సు హుత మగుఁగాక.

తాత్పర్యము : ఇచట శరీరమునకు సంబంధించిన అన్నియంశములు వివరించఁబడినవి. ఆ సర్వ స్వరూపమైన యశ్వముకొఱకు అన్నహవిస్సు సమర్పితమగుఁగాక యనియర్థము. ఇవి శరీర హోమ మంత్రములు.

ద్వాదశానువాకము సమాప్తము.

అథ సప్తమకాణ్డే పఞ్చమప్రపాఠకే త్రయోదశోఽనువాకః

మూలము: [1]కస్త్వా యునక్తి స త్వా యునక్తు విష్ణుస్త్వా యునక్త్వస్య యజ్ఞస్యర్ధ్యై మహ్యగ్ం సంనత్యా అముష్మై

కామాయాఽఽయుషే త్వా ప్రాణాయ త్వాఽపానాయ త్వా వ్యానాయ త్వా వ్యుష్ట్యై త్వా రయ్యై త్వా

రాధసే త్వా ఘోషాయ త్వా పోషాయ త్వాఽఽరాద్ఘోషాయ త్వా ప్రచ్యుత్యై త్వా (౧)

[కోఽష్టాత్రిగ్ంశత్ ।]

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం సప్తమాష్టకే పఞ్చమప్రపాఠకే త్రయోదశోఽనువాకః ॥౧౩॥

వేదార్థదీపిక

అవతారిక : ఏకాదశానువాకమునందు పంచాశన్మంత్రములతోను (50), ద్వాదశానువాకమునందు ఏకపంచాశన్మంత్రములతోను (51) అన్న హోమములు చెప్పఁబడినవి. ఈ త్రయోదశానువాకమునందు పరిధి మంత్రములు చెప్పఁబడుచున్నవి.

1. అర్థము : హే మధ్యమ పరిధే!=ఓ మధ్యమ పరిధీ!, కః=ప్రజాపతి, అస్య యజ్ఞస్య=ఈ యజ్ఞముయొక్క, ఋద్ధ్యై=సమృద్ధికొఱకు, త్వా=నిన్ను, యునక్తి=అగ్నిసమీపమున కూర్చుచున్నాఁడు. హే దక్షిణ పరిధే!=ఓ దక్షిణ పరిధీ!, సః=ఆ ప్రజాపతి, యజ్ఞస్య=యజ్ఞముయొక్క, ఋద్ధ్యై=సమృద్ధికొఱకు, త్వా=నిన్ను, యునక్తు=వహ్ని సమీపమున కూర్చుఁగాక. హే ఉత్తర పరిధే!=ఓ ఉత్తర పరిధీ!, విష్ణుః=విష్ణువు, యజ్ఞస్య, ఋద్ధ్యై, త్వా, యునక్తు.

మహ్యం సంనత్యై=నన్నుఁగూర్చి ప్రజలయొక్క సంనమనముకొఱకు, అముష్మై కామాయ=ఈ ప్రజాది రూపమైన కామముకొఱకు, ఆయుషే=ఆయుర్వృద్ధికొఱకు, త్వా=నిన్ను, యునజ్మి=వహ్ని సమీపమున కూర్చుచున్నాను. ప్రాణాయ=ప్రాణముకొఱకు, త్వా, యునజ్మి. అపానాయ, త్వా, యునజ్మి. వ్యానాయ, త్వా, యునజ్మి. (ప్రాణాపానవ్యానములు ప్రసిద్ధములు.) వ్యుష్ట్యై=ప్రభాతముకొఱకు, త్వా, యునజ్మి. రయ్యై=ధనముకొఱకు, త్వా, యునజ్మి. రాధసే=అన్నముకొఱకు, త్వా, యునజ్మి. ఘోషాయ=కీర్తికొఱకు, త్వా, యునజ్మి. పోషాయ=పశ్వాది పుష్టికొఱకు, త్వా, యునజ్మి. ఆరాద్ఘోషాయ=దూరశబ్ద వాచిత్వముకొఱకు, త్వా, యునజ్మి. ప్రచ్యుత్యై=సర్వ దుఃఖ నివృత్తికొఱకు, త్వా, యునజ్మి.

తాత్పర్యము : ఓ మధ్యమ పరిధీ! ప్రజాపతి నిన్ను యజ్ఞసమృద్ధికొఱకు వహ్నిసమీపమున కూర్చుచున్నాఁడు. ఓ దక్షిణ పరిధీ!=ఆ ప్రజాపతి నిన్ను యజ్ఞసమృద్ధికొఱకు వహ్నిసమీపమున కూర్చుఁగాక. ఓ ఉత్తర పరిధీ! యజ్ఞసమృద్ధి నిన్ను విష్ణుమూర్తి వహ్నిసమీపమున కూర్చుఁగాక. ప్రజలు నాకు విధేయు లగుటకొఱకు, ఈ ప్రజాది రూపమైన కోరికకొఱకు, ఆయుర్వృద్ధికొఱకు, ప్రాణాపానాదులకొఱకును ఆ విధముగ నేను నిన్ను వహ్నిసమీపమున కూర్చుచున్నాను. "యజ్ఞస్య ఋద్ధ్యై, మహ్యం సంనత్యై" అనునవి అన్ని వాక్యములందు సమన్వయించును. ఈ మంత్రమును పఠించుచు మధ్యమ దక్షిణోత్తర పరిధులను వహ్నిసమీపమున కూర్చవలెను.

త్రయోదశోనువాకము సమాప్తము.

అథ సప్తమకాణ్డే పఞ్చమప్రపాఠకే చతుర్దశోఽనువాకః

మూలము: [1] అగ్నయే గాయత్రాయ త్రివృతే రాథంతరాయ వాసన్తాయాష్టాకపాల ఇన్ద్రాయ త్రైష్టుభాయ పఞ్చదశాయ బార్హతాయ గ్రైష్మాయైకాదశకపాలో విశ్వేభ్యో దేవేభ్యో జాగతేభ్యః సప్తదశేభ్యో వైరూపేభ్యో వార్షికేభ్యో ద్వాదశకపాలో మిత్రావరుణాభ్యా మానుష్టుభాభ్యా మేకవిగ్ంశాభ్యాం వైరాజాభ్యాగ్ం శారదాభ్యాం పయస్యా బృహస్పతయే పాఙ్క్తాయ త్రిణవాయ శాక్వరాయ హైమన్తికాయ చరుః సవిత్ర అతిచ్ఛన్దసాయ త్రయస్త్రిగ్ంశాయ రైవతాయ శైశిరాయ ద్వాదశకపాలోఽదిత్యై విష్ణుపత్న్యై చరు రగ్నయే వైశ్వానరాయ ద్వాదశకపాలోఽనుమత్యై చరుః కాయ ఏకకపాలః (౧)॥

[అగ్నయే గాయత్రాయాదిత్యా అనుమత్యై చరుః సప్తచత్వారిగ్ంశః।]

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం సప్తమాష్టకే పఞ్చమప్రపాఠకే చతుర్దశోఽనువాకః ॥౧౪॥

వేదార్థదీపిక

అవతారిక : "అగ్నయే గాయత్రాయేతి దశహవిషగ్ం సర్వపృష్ఠాం నిర్వపతి" అను కల్పసూత్రము 'అగ్నయే గాయత్రాయ' ఇత్యాదులైన పదిమంత్రములచే పదిహవిస్సులను నిర్వాపము చేయవలెనని చెప్పుచున్నది. ఈ దశహవిస్సంఘాతము కల యిష్టి సర్వపృష్ఠేష్టి యనఁబడును.

I. అర్థము : (1) గాయత్రాయ=గాయత్రీ ఛందస్సహితుఁడును, త్రివృతే=త్రివృత్ స్తోమ సహితుఁడును, రాథాంతరాయ=రథంతర సామ సహితుఁడును, వాసన్తాయ=వసంతఋతు సహితుఁడునగు, అగ్నయే=అగ్నిదేవునికొఱకు అష్టాకపాలః=ఎనిమిది పాత్రములందు సంస్కరించఁబడిన పురోడాశము, నిరుప్తః=నిర్వాపము చేయఁబడినది, భవత్=కావలెను. (2) త్రైష్టుభాయ=త్రిష్టుప్ ఛందో యుక్తుఁడును, పఞ్చదశాయ=పంచదశ స్తోమ యుక్తుఁడును, బార్హతాయ=బృహత్ సామ యుక్తుఁడును, గ్రైష్మాయ=గ్రీష్మర్తు యుక్తుఁడునగు, ఇన్ద్రాయ=ఇంద్రునికొఱకు, ఏకాదశకపాలః=పదునొకండు పాత్రములందు సంస్కరించఁబడిన పురోడాశము, నిరుప్తః=నిర్వాపము చేయఁబడినది, భవతి=కావలెను. (3) జాగతేభ్యః జగతీ ఛందోయుక్తులును, సప్తదశేభ్యః=సప్తదశ స్తోమ యుక్తులును, వైరూపేభ్యః=వైరూప సామ యుక్తులును, వార్షికేభ్యః=వర్షర్తు యుక్తులునగు, విశ్వేభ్యః, దేవేభ్యః=విశ్వేదేవ దేవతలకొఱకు, ద్వాదశకపాలః=పంద్రెండు పాత్రములందు సంస్కరించఁబడిన పురోడాశము, నిరుప్తః, భవతి.

(4) ఆనుష్టుభాభ్యామ్=అనుష్టుప్ ఛందో యుక్తులును, ఏకవింశాభ్యామ్=ఏకవింశ స్తోమ యుక్తులును, వైరాజాభ్యామ్=వైరాజ సామ యుక్తులును, శారదాభ్యామ్=శరదృతు యుక్తులు నగు, మిత్రావరుణాభ్యామ్=మిత్రావరుణ దేవతలకొఱకు, పయస్యా=పాలయందు ఏర్పడిన ఆమిక్ష (హవిస్సు), నిరుప్తః, భవతి (5) పాఙ్క్త్యా=పంక్తి ఛ్ఛందో యుక్తుఁడును, త్రిణవాయ=త్రిణవ స్తోమ యుక్తుఁడును, శాక్వరాయ=శాక్వర సామ యుక్తుఁడును, హైమన్తికాయ=హేమంత ఋతు యుక్తుఁడునగు, బృహస్పతయే=బృహస్పతికొఱకు, చరుః=చరు హవిస్సు, నిరుప్తః, భవేత్. అతిచ్ఛన్దసాయ=అతి ఛ్ఛందో నామక ఛందోయుక్తుఁడును, త్రయస్త్రింశాయ=త్రయస్త్రింశ స్తోమయుక్తుఁడును, రైవతాయ=రైవత సామ యుక్తుఁడును, శైశిరాయ=శిశిరఋతు యుక్తుఁడునగు, సవిత్రే=సవితృ దేవునికొఱకు, ద్వాదశకపాలః= ద్వాదశ కపాల సంస్కృత పురోడాశము, నిరుప్తః, భవతి.

(7) విష్ణుపత్న్యై=విష్ణుభార్యయైన, అదిత్యై=అదితి దేవతకొరకు, చరుః=చరు హవిస్సు, నిరుప్తః, భవతి. (8) వైశ్వానరాయ అగ్నయే=వైశ్వానరాగ్నికొఱకు, ద్వాదశకపాలః=ద్వాదశ కపాల సంస్కృత పురోడాశము, నిరుప్తః, భవతి. అనుమత్యై=అనుమతి దేవతకొఱకు, చరుః, నిరుప్తః, భవతి. కాయ=ప్రజాపతికొఱకు, ఏకకపాలః=ఏక కపాల సంస్కృత పురోడాశము, నిరుప్తః భవతి=నిర్వాపము చేయఁబడినది కావలెను.

తాత్పర్యము : అగ్న్యాది దేవతలకు అష్టాకపాల పురోడాశాది హవిస్సులను నిర్వాము చేయవలెను. శేషము అర్థమునందు వివరించఁబడినది.

చతుర్దశానువాకము సమాప్తము.

అథ సప్తమకాణ్డే పఞ్చమప్రపాఠకే పఞ్చదశోఽనువాకః

మూలము: [1]యో వా అగ్నావగ్నిః ప్రహ్రియతే యశ్చ సోమో రాజా తయో రేష ఆతిథ్యం యదగ్నీషోమీయోఽథైష రుద్రో యశ్చీయతే యత్సంచితేఽగ్నావేతాని హవీగ్ంషి న నిర్వపేదేష ఏవ రుద్రోఽశాన్త ఉపోత్థాయ ప్రజాం పశూ న్యజమానస్యాభి మన్యేత యత్సంచితేఽగ్నావేతాని హవిగ్ంషి నిర్వపతి భాగధేయేనైవైనగ్ం శమయతి నాస్య రుద్రోఽశాన్తః (౧) ఉపోత్థాయ ప్రజా పశూనభి మన్యతే [2]దశ హవీంగ్ంషి భవన్తి నవ వై పురుషే ప్రాణా నాభిర్దశమీ ప్రాణానేవ యజమానే దధాత్యథో దశాక్షరా విరాడన్నం విరాడ్విరాజ్యేవా న్నాద్యే ప్రతి తిష్ఠ [3] త్యృతుభిర్వా ఏష ఛన్దోభిః స్తోమైః పృష్ఠైశ్చేతవ్య ఇత్యాహు ర్యదేతాని హవీగ్ంషి నిర్వపత్యృతుభి రేవైనం ఛన్దోభిః స్తోమైః పృష్ఠైశ్చినుతే [4]దిశః సుషువాణేన (౨) అభిజిత్యా ఇత్యాహు ర్యదేతాని హవీగ్ంషి నిర్వపతి దిశామభిజిత్యా [5] ఏతయా వా ఇన్ద్రం దేవా అయాజయ న్తస్మాదిన్ద్రసవ ఏతయా మనుం మనుష్యా స్తస్మాన్మనుసవో యథేన్ద్రో దేవానాం యథా మనుర్మనుష్యాణామేవం భవతి య ఏవం విద్వానేతయేష్ట్యా యజతే [6]దిగ్వతీః పురోనువాక్యా భవన్తి సర్వాసాం దిశామభిజిత్యై (౩)॥

[అశాన్తః సుషువాణేనైక చత్వారిగ్ంశచ్చ॥]

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం సప్తమాష్టకే పఞ్చమప్రపాఠకే పఞ్చదశోఽనువాకః ॥౧౫॥

వేదార్థదీపిక

అవతారిక : ఈ పంచదశానువాకమందు శ్రుతి పూర్వానువాకోక్తములైన హవిస్సుల యుత్పత్తిని చెప్పి ప్రయోగమును విధించుచున్నది.

1. అర్థము : అగ్నౌ=ఆధాన సిద్ధమైన అగ్నియందు, యః అగ్నిః వై=ఏ మఱియొక అగ్నియైతే, ప్రహ్రియతే=మథించి తీసికొని రాఁబడుచుండెనో, యః=ఏ, సోమః రాజా చ=వల్లీరూప సోమరాజు, [స్థాపితః=స్థాపించఁబడెనో,] అగ్నీషోమీయః

యత్=అగ్నీషోమీయ పశువు ఏది కలదో, ఏషః=ఇది, తయోః=ఆ యుభయులకు, ఆతిథ్యమ్=అతిథిసత్కారము, అథ=మఱియు, యః=ఏ యగ్నీ, చీయతే=చయనముచే నిష్పన్నుఁడగు చున్నాఁడో, ఏషః=ఈ యగ్ని, రుద్రః వర్తతే=క్రురుఁడుగా నుంటున్నాఁడు. సంచితే అగ్నౌ=చయనముచే నిష్పన్నుఁడైన యగ్నియందు, ఏతాని హవీంషి=ఈ పుర్వానువాకోక్తములైన హవిస్సులను, న నిర్వపేత్ యత్=నిర్వాపము చేయనిచో, ఏషః రుద్రః ఏవ=ఈ క్రూరుఁడైన అగ్నియే, అశాన్తః=శాంతించనివాఁడై, ఉపోత్థాయ=సమీపమునకు వచ్చి, యజమానస్య=యజమానునియొక్క, ప్రజామ్=ప్రజను (సంతానమును), పశూన్=పశువులను, అభిమన్యేత=హింసించును.

సంచితే అగ్నౌ=బాగుగ చయనము చేయఁబడిన యగ్నియందు, ఏతాని హవీంషి=ఈ పూర్వోక్తములైన హవిస్సులను, నిర్వపతి యత్=నిర్వాపము చేయుచో, భాగధేయేనైవ=హవిర్భాగముచేతనే, ఏనమ్=ఈ సంచితాగ్నిని (క్రూరాగ్నిని), శమయతి=శాంతింపఁజేసినవాఁడగుచున్నాఁడు. అస్య=ఈ యజమానునకు, రుద్రః=రుద్ర రూపుఁడైన యగ్ని, అశాన్తః=అశాంతు డగుచు, ఉపోత్థాయ=సమీపమునకు వచ్చి, ప్రజామ్= ప్రజను, పశూన్=పశువులను, న అభిమన్యతే=హింసించఁడు.

తాత్పర్యము : ఆధానమునందు ఏర్పడిన అగ్నియందు మఱియొక అగ్నిని మంథనముచే పుట్టించి తెచ్చి యుంచుదురు. వల్లీరూప సోమరాజు కూడ కలఁడు. ఆ యుభయులకు అగ్నీషోమీయ పశువు ఆతిథ్యముగా నీయఁబడుచున్నది. కనుక ఆ సత్కారముచే వా రుభయులు సంతుష్టులై యుందురు. అగ్నిచయన కర్మయందు చయనముచే నిష్పన్నుడైన యగ్ని క్రూరస్వభావుఁడు. ఈ యగ్నికి పూర్వానువాకోక్తములైన హవిస్సులను నిర్వాపము చేయనిచో అప్పుడే యా క్రూరాగ్ని శాంతించనివాఁడగుచు యజమానుని సమీపమునకు వచ్చి ఈ యజమానునియొక్క ప్రజను, పశువులను హింసించును. పూర్వోక్తములైన హవిస్సులను యజమానుఁడీ క్రూరాగ్నికి నిర్వాపము చేసినచో యజమానుఁ డా హవిర్భాగముచే ఈ క్రూరాగ్నిని శాంతింపఁజేసినవాఁ డగును. అప్పు డా క్రూరాగ్ని శాంతించును. యజమానునియొక్క ప్రజను, పశువులను హింసించఁడు.

2. అర్థము : దశ హవీంషి=చతుర్దశానువాకోక్తములైన హవిస్సులు దశసంఖ్యాకములు, భవన్తి=అగుచున్నవి. పురుషే=పురుషుని యందు, ప్రాణాః=ప్రాణములు, నవ వై=నవ సంఖ్యాకములే. నాభిః=నాభి; దశమీ=పదవది [అతః=ఈ కారణమువలన, అధ్వర్యుః=అధ్వర్యుఁడు,] యజమానే= యజమానునియందు, ప్రాణానేవ=ప్రాణములనే, దధాతి=స్థాపించినవాఁ డగు చున్నాఁడు. అథో=మఱియు, విరాట్=విరాట్ ఛందస్సు, దశాక్షరా=పదిఅక్షరములు కలది. అన్నమ్=అన్నము, విరాట్=విరాట్ స్వరూపము. (అతః=ఈ కారణమువలన,) విరాజి=విరాట్ స్వరూపమైన, అన్నాద్యే ఏవ=శ్రేష్ఠమైన అన్నమునందే, ప్రతితిష్ఠన్తి= యజమానాదులు ప్రతిష్ఠితు లగుచున్నారు.

తాత్పర్యము : చతుర్దశానువాకమునందు పదిహవిస్సులు అగ్న్యాదిదేవతలకు నిర్వాపము చేయవలెనని చెప్పఁబడినది. పురుషునియందు తొమ్మిది ప్రాణములు, ఒక నాభియు కలసి పది కలవు. దశసంఖ్యాసాదృశ్యముచే అధ్వర్యుఁడు యజమానునియందు ప్రాణములనే స్థాపించినవాఁ డగును. మఱియు, విరాట్ ఛందస్సు పదిఅక్షరములు కలది. అన్నము విరాట్ స్వరూపము. ఈ దశసంఖ్యాసామ్యముచే యజమానాదులు విరాట్ద్వారా శ్రేష్ఠమైన అన్నమునందు ప్రతిష్ఠితు లగుదురు. శ్రేష్ఠమైన అన్నమును పొందుదురని భావము. ఇచట హవిస్సంఖ్య ప్రశంసించఁబడినది.

3. అర్థము : ఏషః=ఈ చయనింపఁబడునట్టి యగ్ని, ఋతుభిః=ఋతువులచేతను, ఛన్దోభిః=ఛందస్సులచేతను, స్తోమైః=స్తోమములచే తను, పృష్ఠైః=పృష్ఠ స్తోత్రముల (సామముల)చేతను, చేతవ్యః=చయనింపఁదగినవాఁడు, ఇతి=అని, ఆహుః=అభిజ్ఞులు చెప్పుచున్నారు కదా! ఏతాని హవీంషి=పూర్వానువాకమున చెప్పఁబడిన హవిస్సులను, నిర్వపతి చేత్=ఆ యా విశేషణ ములతో కూడిన దేవతలకు నిర్వాపము చేయుచో, సః=ఆ నిర్వాపము చేసిన యజమానుఁడు, ఋతుభిః=వసంతాది ఋతువులచేతను, ఛన్దోభిః=ఛందస్సులచేతను, స్తోమైః=స్తోమములచేతను, పృష్ఠైః=పృష్ఠ స్తోత్రముల (రథంతరాది సామముల)చేతను, చినుతే ఏవ=చయనము చేసినవాఁడే యగుచున్నాఁడు.

తాత్పర్యము : అగ్ని ఋత్వాదులచే చయనింపఁదగినవాఁడని యభిజ్ఞులు చెప్పుచున్నారు కదా! చతుర్దశానువాకమున అగ్న్యాది దేవతలు వసంత ఋత్వాది విశేషణ విశిష్టులగుటచే అట్టి వసంతాదులతోకూడిన దేవతలకే యజమానుఁడు హవిస్సులను నిర్వాపము చేయుటవలన వసంత ఋత్వాదులచేతనే అగ్నిని చయనము చేసినవాఁ డగుచున్నాఁడు. ఇచట పూర్వానువాకమున చెప్పఁబడిన దేవతా విశేషణములు ప్రశంసించఁబడినవి.

4. అర్థము : సుషువాణేన=సోమము నభిషవము చేయునట్టి యజమానునిచే, దశ=పదిదిక్కులు, అభిజిత్యాః ఇతి=అంతటను జయింపఁదగినవని, ఆహుః=అభిజ్ఞులు చెప్పుచున్నారు. ఏతాని హవీంషి=ఈ పూర్వానువాకోక్తములైన పది హవిస్సులను, నిర్వపతి యత్=నిర్వాపము చేయుచో, (సః=ఆ నిర్వాపము), దిశామ్=దిక్కులయొక్క, అభిజిత్యై=అభిజయముకొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : సోమాభిషవము చేయువానిచే దశదిక్కులు జయింపఁదగినవని అభిజ్ఞులు చెప్పుచున్నారు. కదా! యజమానుఁడు పూర్వోక్తములైన పదిహవిస్సులను నిర్వాపము చేసినచో ఆ దశ హవిర్నిర్వాపము దశ దిగ్జయమునకు కారణమగును. ప్రాచ్యాది ప్రధానదిక్కులు నాలుగు. ఆగ్నేయాదులైన యవాంతరదిక్కులు నాలుగు. ఊర్ధ్వాధో దిక్కులు రెండు. మొత్తము దిక్కుల సంఖ్య పది. నిర్వాప్యములైన హవిస్సులు పది. ఇచట హవిస్సులు ప్రశంసించఁబడినవి.

5. అర్థము : దేవాః=దేవతలు, ఏతయా వై=ఈ దశ హవిస్సంఘాత రూపమైన సర్వపృష్ఠేష్టిచేతనే, ఇన్ద్రమ్=ఇంద్రుని, అయాజయన్=యజింపఁజేసిరి. తస్మాత్=ఆ కారణమువలన, ఇన్ద్రసవః=(ఈ యజ్ఞము) ఇంద్రునియొక్క ఐశ్వర్యమునకు హేతువైనది. మనుష్యాః=మనుష్యులు, మనుమ్=మనువును, ఏతయా=ఈ దశ హవిస్సంఘత రూపమైన సర్వపృష్ఠేష్టిచే, అయాజయన్=యజింపఁజేసిరి. తస్మాత్=ఆ కారణమువలన, మనుసవః=(ఈ యజ్ఞము) మనువుయొక్క ఐశ్వర్యమునకు హేతువైనది. యః=ఏ యజమానుఁడు, ఏవమ్=ఈ విధముగ, విద్వాన్=తెలిసికొనినవాఁడై, ఏతయా ఇష్ట్యా యజతే=ఈ సర్వపృష్ఠేష్టిని అనుష్ఠించునో, సః=అతఁడు, దేవానామ్ ఇన్ద్రః యథా=దేవతలకు ఇంద్రుఁడువలెను, మనుష్యాణాం మనుః=యథా మనుష్యులకు మనువువలెను, భవతి=అగుచున్నాఁడు.

తాత్పర్యము : పూర్వము దేవతలు ఇంద్రునిచే ఈ దశ హవిస్సంఘాతరూప సర్వపృష్ఠేష్టియనెడి యజ్ఞమును చేయించుటచే ఈ యజ్ఞము ఇంద్రసవమైనది. మనుష్యులు మనువుచే దీని ననుష్ఠింపఁజేయుటచే ఈ యజ్ఞము మనుసవమైనది. అనఁగా ఇంద్రునిఐశ్వర్యమునకు హేతువును, మనువుయొక్క ఐశ్వరమునకు హేతువునైనది. ఈ విధముగ తెలిసికొని యీ దశ హవిస్సంఘాత రూపమైన సర్వపృష్ఠేష్టియనెడి యజ్ఞము ననుష్ఠించిన యజమానుఁడు దేవతలకు ఇంద్రుఁడువలెను, మనుష్యులకు మనువువలెను అగును. ఇచట దశ హవిస్సంఘాత రూప సర్వపృష్ఠేష్టి ప్రశంసించఁబడినది.

6. అర్థము : సర్వాసాం దిశామ్=అన్ని దిక్కులను, అభిజిత్యై=అంతటను జయించుటకై, దిగ్వతీః= దిక్శబ్ద యుక్తములైన, పురోనువాక్యాః=యాజ్యా పురోనువాక్యలు, భవన్తి=అనుష్ఠేయములు కావలెను.

తాత్పర్యము : పూర్వోక్తములైన పదిహవిస్సులందు "సమిద్దిశా మాశయా నః" అను అనువాకోక్తములైన దిక్శబ్దయుక్త యాజ్యా పురోనువాక్యల ననుష్ఠించవలెను (పఠించవలెను.) ఈ యాజ్యా పురోనువాక్యల పఠనమువలన సర్వదిక్కుల జయము కలుగును. ఇచట దశ హవిస్సులందు దిక్శబ్దయుక్త యాజ్యానువాక్యాలు విధించఁబడినవి.

పంచదశానువాకము సమాప్తము.

అథ సప్తమకాణ్డే పఞ్చమప్రపాఠకే షోడశోఽనువాకః

మూలము: [1] యః ప్రాణతో నిమిషతో మహిత్వైక ఇద్రాజా జగతో బభూవ । య ఈశే అస్య ద్విపదశ్చతుష్పదః కస్మై దేవాయ హవిషా విధేమ । ఉపయామగృహీతోఽసి ప్రజాపతయే త్వా జుష్టం గృహ్ణామి తస్య తే ద్యౌర్మహిమా నక్షత్రాణి రూప మాదిత్యస్తే తేజస్తస్మై త్వా మహిమ్నే ప్రజాపతయే స్వాహా (౧)॥

[యః ప్రాణతో ద్యౌరాదిత్యోఽష్టాత్రిగ్ంశత్ ।]

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం సప్తమాష్టకే పఞ్చమప్రపాఠకే షోడశోఽనువాకః ॥౧౬॥

వేదార్థదీపిక

అవతారిక : "యః ప్రాణతో య ఆత్మదా ఇతి మహిమానౌ జుహోతి రాజతేన పూర్వాగ్ం సౌవర్ణేనోత్తరమ్" మహిమాఖ్యములైన గ్రహములలో రాజతమైన పూర్వగ్రహమును "యః ప్రాణతః" ఇత్యాది మంత్రమును పఠించుచు సౌవర్ణమైన ఉత్తర గ్రహమును "య ఆత్మదాః" అను మంత్రమును పఠించుచు హోమము చేయవలెనని ఈ కల్పసూత్రము చెప్పుచున్నది. రాజతము=వెండితోఁ జేయఁబడినది. సౌవర్ణము=బంగారముతోఁ జేయఁబడినది.

1. అర్థము : యః=ఏ ప్రజాపతి, ఏకః ఇత్=ఒక్కఁడే, ప్రాణతః=శ్వాసయుక్తమును, నిమిషతః=రెప్పపాటుతో కూడినదియునగు, జగతః=జగత్తునకు, రాజా=రాజుగా, బభూవ=ఉండెనో, యః=ఏ ప్రజాపతి, అస్య=ఈ, ద్విపదః=మనుష్యాదికమునకు, చతుష్పదః=గవాదికమునకు, ఈశే=స్వామి యగుచున్నాఁడో, కస్మై దేవాయ=అనిశ్చిత రూపుఁడైన ప్రజాపతిదేవుని కొఱకు, హవిషా=హవిస్సుచే, విధేమ=పరిచర్య చేయుదుము. [హే గ్రహ!=ఓ గ్రహమా! త్వమ్=నీవు] ఉపయామ గృహీతః=పృథివీ వికారమైన పాత్రముచే గ్రహించఁబడినదానవు, అసి=అగుచున్నావు. ప్రజాపతయే=ప్రజాపతికొఱకు, జుష్టమ్=ఇష్టమైన, త్వా=నిన్ను, గృహ్ణామి=గ్రహించుచున్నాను.
హే ప్రజాపతే!=ఓ ప్రజాపతీ!, తస్య తే=అటువంటి నీకు, ద్యౌః=ద్యులోకరూపమే, మహిమా=ఈ మహిమాఖ్య గ్రహము. నక్షత్రాణి=కనఁబడుచున్న నక్షత్రములు, తస్య తే=అటువంటి నీ యొక్క, రూపమ్=రూపము. ఆదిత్యః=ఆదిత్యుఁడు, తేజః=నీ తేజస్సు. హే గ్రహ!=ఓ మహిమ గ్రహమా!, త్వా=నిన్ను, తస్మై=అటువంటి, మహిమ్నే=మహిమ యుక్తుఁడైన, ప్రజాపతయే=ప్రజాపతికొఱకు, స్వాహా=హోమము చేయుచున్నాను.

తాత్పర్యము : శ్వాస యుక్తము రెప్పపాటుతో కూడినదియునగు జగత్తునకు ప్రజాపతి యొక్కఁడే రాజుగా నుండెను. మనుష్యాదులైన ద్విపాదులకు, గవాదులైన చతుష్పాదులకు ప్రజాపతి స్వామి యగుచున్నాఁడు. అనిశ్చిత రూపుఁడుగా ప్రాకృత ప్రాణులు భావించుచున్న అటువంటి ప్రజాపతికి ఈ హవిస్సుచే పరిచర్య చేయుదుము. ఓ గ్రహమా! నీవు పృథివీవికారమైన పాత్రముచే గ్రహించఁబడినదాన వగుచున్నావు. ఓ ప్రజాపతీ! అటువంటి నీకు ద్యులోకమే యీ మహిమాఖ్య గ్రహము. ఈ కనఁబడుచున్న నక్షత్రములు నీయొక్క రూపము. ఆదిత్యుఁడు నీ తేజస్సు. ఓ మహిమాఖ్య గ్రహమా! అటువంటి మహిమకల ప్రజాపతికొఱకు నిన్ను హోమము చేయుచున్నాను.

షోడశానువాకము సమాప్తము.

అథ సప్తమకాణ్డే పఞ్చమప్రపాఠకే సప్తదశోఽనువాకః

మూలము: [1]య ఆత్మదా బలదా యస్య విశ్వ ఉపాసతే ప్రశిషం యస్య దేవాః । యస్య ఛాయాఽమృతం యస్య మృత్యుః కస్మై దేవాయ హవిషా విధేమ । ఉపయామ గృహీతోఽసి ప్రజాపతయే త్వా జుష్టం గృహ్ణామి తస్య తే పృథివీ మహిమౌషధయో వనస్పతయో రూప మగ్నిస్తే తేజస్తస్మై త్వా మహిమ్నే ప్రజాపతయే స్వాహా (౧)॥

[య ఆత్మదా యః పృథివ్యగ్ని రేకాన్న చత్వారిగ్ంశత్।]

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం సప్తమాష్టకే పఞ్చమప్రపాఠకే సప్తదశోఽనువాకః ॥౧౭॥

వేదార్థదీపిక

అవతారిక : షోడశానువాకమున ప్రథమగ్రహ మంత్ర మభిహితమైనది. ఈ సప్తదశానువాకమున ద్వితీయగ్రహ మంత్ర మభిహిత మగుచున్నది.

1. అర్థము : యః=ఏ ప్రజాపతి, ఆత్మదాః=అందఱికి శరీరము నొసఁగువాఁడో, బలదాః=ఆ శరీరమునందు బలము నిచ్చువాఁడో, యస్య=ఏ ప్రజాపతి యొక్క, ప్రశిషమ్=ప్రకృష్టమైన శాసనమును, విశ్వే=అందఱు, ఉపాసతే=సేవించుచున్నారో, దేవాః (అపి)=దేవతలుకూడ, యస్య=ఏ ప్రజాపతియొక్క, ప్రశిషమ్=ప్రకృష్ట శాసనమును, ఉపాసతే=సేవించుచున్నారో, యస్య=ఏ ప్రజాపతికి, అమృతమ్=అమృతము, ఛాయా=నీడవలె స్వాధీనమో, యస్య=ఏ ప్రజాపతికి, మృత్యుః=ప్రాణుల మృత్యువు, ఛాయా=నీడవలె స్వాధీనమో, యస్య=ఏ ప్రజాపతికి, మృత్యుః=ప్రాణుల మృత్యువు, ఛాయా=నీడవలె స్వాధీనమో, కస్మై=ఎవని విజ్ఞాతము కాని స్వరూపము కల, దేవాయ=ప్రజాపతి దేవునికొఱకు, హవిషా=హవిస్సుచేత, విధేమ=పరిచర్య చేయుదుము.

[హే గ్రహ!=ఓ గ్రహమా (పాత్రమా)! త్వమ్=నీవు,] ఉపయామ గృహీతః=పార్థివ పాత్రముచే గ్రహింపఁబడిన దానవు, అసి=అగుచున్నావు. ప్రజాపతయే=ప్రజాపతికొఱకు, జుష్టమ్=ప్రియమైన, త్వా=నిన్ను, గృహ్ణామి=గ్రహించుచున్నాను. హే=ప్రజాపతే!=ఓ ప్రజాపతీ!, తస్య తే=అటువంటి నీకు, పృథివీ=పృథివీ రూపము, మహిమా=మహిమాఖ్యమైన గ్రహము. ఓషధయః=ఓషధులు (లతాదులు), వనస్పతయః=వనస్పతులు (పనస మేడి మొదలగునవి), రూపమ్=నీ స్వరూపము. అగ్నిః=అగ్ని, తే=నీయొక్క, తేజః=తేజస్సు. హే గ్రహ!=ఓ మహిమాఖ్య గ్రహమా!, త్వా=నిన్ను, తస్మై=అటువంటి మహిమకల, ప్రజాపతయే=ప్రజాపతికొఱకు, స్వాహా=హోమము చేయుచున్నాను.

తాత్పర్యము : ప్రజాపతి యందఱికి శరీరము నొసఁగువాఁడు. ఆ శరీరమునందు బలమును కలుగఁజేయువాఁడు. ఆ ప్రజాపతియొక్క ప్రకృష్ట శాసనమును మనుష్యులు, దేవతలు కూడ సేవింతురు. (అనువర్తింతురు). అతనికి అమృతము, ప్రాణుల మృత్యువును నీడవలె స్వాధీనములై యుండును. అతని స్వరూపము ఎవరికిని తెలియరానిది. అట్టి ప్రజాపతికి ఈ హవిస్సుచే పరిచర్య చేయుదుము. ఓ గ్రహమా! నీవు పృథివీ వికారమైన పాత్రముచే గ్రహింపఁబడుచున్నావు. ప్రజాపతి కిష్టమైన నిన్ను ప్రజాపతికొఱకు గ్రహించుచున్నాను. ఓ ప్రజాపతీ! అటువంటి నీకు పృథివీరూపము మహిమాఖ్య గ్రహము. ఓషధులు, వనస్పతులును నీ రూపములు. అగ్ని నీ తేజస్సు. ఓ గ్రహమా! నిన్ను అటువంటి మహిమకల ప్రజాపతికొఱకు హోమము చేయుచున్నాను.

సప్తదశానువాకము సమాప్తము.

అథ సప్తమకాణ్డే పఞ్చమప్రపాఠకే అష్టాదశోఽనువాకః

మూలము: [1] ఆ బ్రహ్మ న్బ్రాహ్మణో బ్రహ్మవర్చసీ జాయతామాఽస్మి న్రాష్ట్రే రాజన్య ఇషవ్యః శూరో మహారథో జాయతాం దోగ్ధ్రీ ధేనుర్వోఢానడ్వానాశుః సప్తిః పురన్ధిర్యోషా జిష్ణూ రథేష్ఠాః సభేయో యువాఽస్య యజమానస్య వీరో జాయతాం నికామేనికామే నః పర్జన్యో వర్షతు ఫలిన్యో న ఓషధయః పచ్యన్తాం యోగక్షేమో నః కల్పతామ్ (౧)॥

[ఆ బ్రహ్మన్నేక చత్వారిగ్ంశత్।]

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం సప్తమాష్టకే పఞ్చమప్రపాఠకే అష్టాదశోఽనువాకః ॥౧౮॥

వేదార్థదీపిక

అవతారిక : షోడశ సప్తదశానువాకములందు మహిమాఖ్య గ్రహముల హోమము విహితమైనది. ఈ యష్టాదశానువాకమునందు బ్రహ్మవర్చస నామకములైన హోమములు చేయవలెనని "ఆ బ్రహ్మన్బ్రాహ్మణో బ్రహ్మవర్చసీ జాయతామితి సమస్తాని బ్రహ్మవర్చసాని జుహోతి" అను కల్పసూత్రము చెప్పుచున్నది.

1\. అర్థము : (1) బ్రహ్మన్=బ్రాహ్మణ జాతియందు, బ్రహ్మవర్చసీ=శ్రుతాధ్యయన సంపన్నుఁడగు, బ్రాహ్మణః=బ్రాహ్మణుఁడు, ఆ జాయతామ్=అంతటను పుట్టుఁగాక. (2) అస్మిన్ రాష్ట్రే= ఈ రాష్ట్రమునందు, ఇషవ్యః=బాణాద్యాయుధములందు నేర్పరియు, శూరః=విక్రమించు వాఁడును, మహారథః= పదునొకండువేల విలుకాండ్రతో పోరాడునట్టి యోధుఁడైన, రాజన్యః=క్షత్రియుఁడు, ఆ జాయతామ్=అంతటను పుట్టుఁగాక, (3) దోగ్ధ్రీ=పాలిచ్చునట్టి, ధేనుః=లేఁగటియావు, ఆ జాయతామ్=అంతటను పుట్టుఁగాక. (4) వోఢా=భారవాహియగు, అనడ్వాన్=ఎద్దు, ఆ జాయతామ్. (5) ఆశుః=శీఘ్రగామియగు, సప్తిః=అశ్వము, ఆ జాయతామ్. పురన్ధిః=రూపవతియైన (పురవాసులచే ధ్యానించఁబడునట్టి), యోషా=స్త్రీ, ఆ జాయతామ్. జిష్ణుః=జయశీలుఁడును, రథేష్ఠాః=రథమునందు స్థిరముగ నుండువాఁడును, సభేయః=సభాయోగ్యుఁడును, వీరః=విక్రమించువాఁడునగు, యువా=యువకుఁడు, అస్య యజమానస్య=ఈ యజమానునకు, ఆ జాయతామ్.

(6) నికామే నికామే=ప్రతికోరికయందు (అపేక్ష కలిగినప్పుడు), నః=మాకు, పర్జన్యః=ఉఱిమెడి మేఘము, వర్షతు=వర్షించుఁగాక. (7) నః=మాకు, ఫలిన్యః=బహుఫలయుక్తములైన, ఓషధయః=ఓషధులు, పచ్యన్తామ్=ఫలించుఁగాక. (8)నః=మాకు, యోగక్షేమః=యోగముతో కూడిన క్షేమము, కల్పతామ్= కలుగుఁగాక. (యోగః=లేని దానిని పొందుట, క్షేమః=ఉన్నదానిని రక్షించుకొనుట).

తాత్పర్యము : బ్రాహ్మణజాతియందు అంతటను శ్రుతాధ్యయన సంపన్నుఁడగు బ్రాహ్మణుఁడు కలుగుఁగాక. ఈ రాష్ట్రమునందు అంతటను ఇషవ్యాది విశేషణ విశిష్టుఁడైన క్షత్రియుఁడు పుట్టుఁగాక. మఱియు దోగ్ధ్రియగు ధేనువు, వోఢవైన ఎద్దు, శీఘ్రగామియగు అశ్వము, రూపవతియగు స్త్రీయు కలుగుదురు గాక. ఇంకను ఈ యజమానునకు జిష్ణుత్వాది విశేషణ యుక్తుఁడగు యువకుఁడు పుట్టుఁగాక. మాకు అపేక్ష కలిగినప్పుడు ఉఱిమెడి మేఘము వర్షించుఁగాక. బహుఫలయుక్తములగు నోషధులు ఫలించుఁగాక. మాకు యోగక్షేమములు కలుగుఁగాక.

అష్టాదశానువాకము సమాప్తము.

అథ సప్తమకాణ్డే పఞ్చమప్రపాఠకే ఏకోనవింశోఽనువాకః

మూలము: [1] ఆఽక్రాన్వాజీ పృథివీ మగ్నిం యుజ మకృత వాజ్యర్వాఽక్రాన్వాజ్యన్తరిక్షం వాయుం యుజ మకృత వాజ్యర్వా ద్యాం వాజ్యాఽక్రగ్ంస్త సూర్యం యుజ మకృత వాజ్యర్వాఽగ్నిస్తే వాజిన్యుఙ్జను త్వాఽఽరభే స్వస్తి మా సం పారయ వాయుస్తే వాజిన్యుఙ్జను త్వాఽఽరభే స్వస్తి మా సమ్ (౧) పారయాఽఽదిత్యస్తే వాజిన్యుఙ్జను త్వాఽఽరభే స్వస్తి మా సం పారయ ప్రాణధృగసి ప్రాణం మే దృగ్ంహ వ్యానధృగసి వ్యానం మే దృగ్ంహాపానధృగస్యపానం మే దృగ్ంహ చక్షురసి చక్షుర్మయి ధేహి శ్రోత్రమసి శ్రోత్రం మయి ధేహ్యాయు రస్యాయుర్మయి ధేహి (౨)॥

[వాయుస్తే వాజిన్యుఙ్జను త్వాఽఽరభే స్వస్తి మా సం త్రిచత్వారిగ్ంశచ్చ ।]

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం సప్తమాష్టకే పఞ్చమప్రపాఠకే ఏకోనవింశోఽనువాకః ॥౧౯॥

వేదార్థదీపిక

అవతారిక : అష్టాదశానువాకమునందు బ్రహ్మావర్చస నామకములైన హోమములు చెప్పఁబడినవి. ఈ యేకోనవింశానువాకమునందు అశ్వానుమంత్రణము చెప్పఁబడుచున్నది. అనఁగా అశ్వాను మంత్రణ మంత్రములు ఆమ్నాతములైనవని యర్థము. ఇవి మూఁడు మంత్రములు.

1. అర్థము : వాజీ=వేగవంతమైన అశ్వము, పృథివీమ్=భూమిని, ఆక్రాన్=ఆక్రమించెను. వాజీ అర్వా=వేగవంతమును, వేగముగ పోవునదియునగు ఆ యశ్వము, అగ్నిమ్=అగ్నిని, యుజమ్ అకృత=పృథివియందు వ్యవహార నిర్వాహకుని గఁజేసెను. వాజీ=వేగవంతమైన అశ్వము, అన్తరిక్షమ్=అంతరిక్షమును, ఆక్రాన్=ఆక్రమించెను. వాజీ అర్వా=వేగవంతమును, వేగముగ పోవునదియునగు ఆ యశ్వము, వాయుమ్=వాయువును, యుజమ్ అకృత=అంతరిక్షమున వ్యవహార నిర్వాహకునిగఁ జేసెను. వాజీ=వేగవంతమైన యశ్వము, ద్యామ్=దివిని, ఆక్రంస్త=ఆక్రమించెను. వాజీ=వేగవంతమును, వేగముగ పోవునదియునగు నా యశ్వము, సూర్యమ్=సూర్యుని, యుజమ్ అకృత=దివియందు వ్యవహార నిర్వహకునిగఁ జేసెను.

హే వాజిన్!=ఓ యశ్వమా!, అతే=నీకు, అగ్నిః=అగ్ని, యుజ్=సహాయ భూతుఁడు, త్వా=నిన్ను, అన్వారభే=అనుమంత్రణము చేయుచున్నాను (త్వమ్=నీవు), స్వస్తి=వినాశము లేనివిధముగ, మా=నన్ను, సంపారయ=బాగుగ కర్మసమాప్తిని

పొందించుము. హే వాజిన్!, తే, వాయుః=వాయువు, యుజ్. త్వా అన్వారభే. త్వమ్, స్వస్తి, మా, సంపారయ. హే వాజిన్!, తే, ఆదిత్యః=సూర్యుఁడు, యుజ్. త్వా, అన్వారభే. త్వమ్, స్వస్తి, మా, సంపారయ.

హే అశ్వ!=ఓ యశ్వమా!, త్వమ్=నీవు, ప్రాణధృక్=ప్రణమును దృఢముగఁ జేయుదానవు, అపి=అగుచున్నావు. అతః=ఈ కారణమువలన, మే=నాయొక్క, ప్రాణమ్=ప్రాణమును, దృంహ=దృఢముగఁజేయుము. హే అశ్వ! త్వమ్, వ్యానధృక్=వ్యానవాయువును దృఢముగ చేయుదానవు, అని. అతః, మే, వ్యానమ్, దృంహ. హే అశ్వ!, త్వమ్, అపాన దృక్=అపానమును దృఢముగ చేయుదానవు, అపి, అతః, మే, అపానమ్, దృంహ హే అశ్వ!, త్వమ్, చక్షుః=చంక్షురింద్రియ స్వరూపము, అపి=అగుచున్నావు. అతః=ఈ కారణమువలన, మయి=నాయందు, చక్షుః=చక్షురింద్రియమును, ధేషి=స్థాపించుము. హే అశ్వ!, త్వమ్; శ్రోత్రము=శ్రోత్రేంద్రియ స్వరూపము, అపి, అతః, మయి, శ్రోత్రమ్, ధేహి. హే అశ్వ!, త్వమ్, ఆయుః=ఆయుస్స్వరూపము, అసి. అతః, మయి, ఆయు; ధేహి.

తాత్పర్యము : వేగవంతమైన ఈ యశ్వము భూలోకము నాక్రమించినది. వేగవంతమును వేగముగ పోవునదియునగు నీ యశ్వము పృథివీలోకమందు అగ్నిని వ్యవహార నిర్వాహకునిగఁజేసెను. ఇట్లే వాయ్వాదిత్యులను వరుసగ అంతరిక్షద్యులోకము లందు వ్యవహార నిర్వాకులనుగఁ జేసెను. ఓ యశ్వమా! నీకు అగ్ని వాయ్వాదిత్యులు సహాయభూతులు. నిన్ను అనుమంత్రణము చేయుచున్నాను. నా యీ కర్మను నిర్విఘ్నముగ సమాప్తి చేయించుము. ఓ యశ్వమా! నీవు ప్రాణాపానవ్యానములను దృఢముగ చేయుదాన వగుచున్నావు. కావున నా ప్రాణాపానవ్యానములను దృఢముగఁ జేయుము. ఓ యశ్వమా! నీవు చక్షు శ్శ్రోత్రములను, స్వరూపము ఆయురూపము నగుచున్నావు. కనుక నా యందు చక్షుశ్శ్రోత్రములను, ఆయువును స్థాపించుము. ఈ మంత్రములను పఠించుచు అశ్వమును ననుమంత్రించవలెను. "ఆఽక్రాన్వాజీ క్రమైరత్యక్రమీత్" ఇత్యాది బ్రాహ్మణము అనుమంత్రణ విధాయకము.

ఏకోనవింశానువాకము సమాప్తము.

అథ సప్తమకాణ్డే పఞ్చమప్రపాఠకే వింశోఽనువాకః

మూలము: [1] జజ్ఞి బీజం వర్ష్టా పర్జన్యః పక్తా సస్యగ్ం సుపిప్పలా ఓషధయః స్వధిచరణేయగ్ం సూపసదనోఽగ్నిః స్వధ్యక్ష మన్తరిక్షగ్ం సుపావః పవమానః సూపస్థానా ద్యౌః శివమసౌ తపన్యథాపూర్వ మహోరాత్రే పఞ్చదశినోఽర్ధమాసా స్త్రిగ్ంశినో మాసాః క్లృప్తా ఋతవః శాన్తః సంవత్సరః (౧)॥

[జజ్ఞ్యేకత్రిగ్ంశత్ ।]

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం సప్తమాష్టకే పఞ్చమప్రపాఠకే వింశోఽనువాకః ॥౨౦॥

వేదార్థదీపిక

అవతారిక : ఏకోనవింశానువాకమునందు అశ్వానుమంత్రణ మంత్రము లామ్నాతము లైనవి. ఈ వింశానువాకమున అన్నహోమ మంత్రములు చెప్పఁబడుచున్నవి. "జజ్ఞి బీజమితి జుహోత్యనన్తరిత్యై" అను బ్రాహ్మణము అన్నహోమ విధాయకము.

1. అర్థము : బీజమ్=వ్రీహ్యాది బీజము (విత్తనము), జజ్ఞి=జనన స్వభావము కలది, అస్తు=అగుఁగాక. పర్జన్యః=ఉఱిమెడి మేఘుఁడు, వర్షా=వృష్టికారుఁడు, అస్తు. సస్యమ్=సస్యము, పక్తా= పాకశీలము కలది, అస్తు. ఓషధయః=ఓషధులు, సుపిప్పలాః=శోభన ఫలవంతములు, సన్తు. ఇయమ్=ఈ పృథివి, స్వధిచరణా=సుఖముగ నధిష్ఠించి యుండుటకు సమర్థమైనది, అస్తు. అగ్నిః=అగ్ని, సూపసదనః=సుఖముగ సేవించుటకు శక్యుఁడు, అస్తు. అన్తరిక్షమ్=అంతరిక్షము, స్వధ్యక్షమ్=సుఖముగ అధ్యక్షితవ్యము (ధూమకేత్వాద్యుత్పాత రహితము), అస్తు. పవమానః=వాయువు, సుపావః=ఉపద్రవము లేని సంచారము కలవాఁడు, అస్తు. ద్యౌః=దివి, సుపస్థానా=సుఖముగ నుండుటకు శక్యమైనది, అస్తు. అసౌ=ఈ సూర్యుఁడు, శివమ్=ఉపద్రవ రహితముగ, తపన్=దీపించుచు, వర్తతామ్=వర్తించుఁగాక. అహోరాత్రే=పగలు, రాత్రియు, యథాపూర్వమ్ వర్తేతామ్=కల్పాదినుండి యున్నవిధముగ వర్తించుఁగాక. అర్ధమాసాః=అర్ధమాసములు (పక్షములు), పఞ్చదశినః=న్యూనాధిక రాహిత్యముచే పదునైదు దినములతో కూడినవి. సన్తు. మాసాః=మాసములు, త్రింశినః= ముప్పది దినములతో కూడినవి. సన్తు. ఋతవః=వసంతాది ఋతువులు, క్లృప్తాః=తత్తల్లక్షణోపేతములు, సన్తు. సంవత్సరః=సంవత్సరము, శాన్తః=ప్రజాపీడా రహితము, అస్తు=అగుఁగాక.

తాత్పర్యము : ఈ పంచదశ మంత్రములను పఠించుచు అన్నహోమములు చేయవలెను. తాత్పర్యము స్పష్టము.

వింశానువాకము సమాప్తము.

అథ సప్తమకాణ్డే పఞ్చమప్రపాఠకే ఏకవింశోఽనువాకః

మూలము: [1]అగ్నేయోఽష్టాకపాలః సౌమ్యశ్చరుః సావిత్రోఽష్టాకపాలః పౌష్ణశ్చరూ రౌద్రశ్చరురగ్నయే వైశ్వానరాయ ద్వాదశకపాలో మృగాఖరే యది నాఽఽగచ్ఛే దగ్నయే ఽగంహోముచేఽష్టాకపాలః సౌర్యం పయో వాయవ్య ఆజ్యభాగః (౧)॥

[అగ్నేయశ్చతుర్విగంశతిః ।]

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం సప్తమాష్టకే పఞ్చమప్రపాఠకే ఏకవింశోఽనువాకః ॥౨౧॥

వేదార్థదీపిక

అవతారిక : వింశానువాకమునందు అన్నహోమ మంత్రము లభిహితము లైనవి. ఈ యేకవింశానువాకమునందు ప్రాయశ్చిత్తేష్టులు చెప్పఁబడుచున్నవి. అశ్వమునకు రోగాది నిమిత్తము సంభవించినప్పుడు ఈ ప్రాయశ్చిత్తేష్టుల ననుష్ఠించవలెనని "యద్యశ్వ ముపతప ద్విన్దేత్ । ఆగ్నేయ మష్టాకపాలం నిర్వపేత్" అను బ్రాహ్మణవాక్యము చెప్పుచున్నది. ఇచట మృగారేష్టి యను ప్రాయశ్చిత్తేష్టి విధించఁబడుచున్నది.

1. అర్థము : మృగారవరే=అశ్వ నివాసస్థానమునందు, అన ఆగచ్ఛేత్ యది=అశ్వము రానియెడల, ఆగ్నేయః=అగ్నిదేవతాకమును, అష్టాకపాలః=ఎనిమిది పాత్రములందు సంస్కృతమునైన పురోడాశము, నిర్వపేయః= నిర్వాపము చేయఁదగినది. భవేత్=కావలెను. సౌమ్యః=సోమదేవతాకమైన, చరుః=చరు హవిస్సు, నిర్వపేయః, భవేత్. సావిత్రః=సవితృ దేవతాకమును, అష్టాకపాలః=అష్టాకపాల సంస్కృతమునగు పురోడాశము, నిర్వపేయః, భవేత్. పౌష్ణః=పూష దేవతాకమైన, చరుః=చరు హవిస్సు, నిర్వపేయః, భవేత్. రౌద్రః=రుద్ర దేవతాకమైన, చరుః=చరు హవిస్సు, నిర్వపేయః, భవేత్. వైశ్వానరాయ అగ్నయే=వైశ్వానరాగ్నికొఱకు, ద్వాదశకపాలః=పండ్రెండు పాత్రములందు సంస్కృతమైన పురోడాశము, నిర్వపేయః, భవేత్. అంహోముచే=పాపమునుండి విడిపించునట్టి, అగ్నయే=అగ్నికొఱకు, అష్టాకపాలః=అష్టాకపాల సంస్కృత పురోడాశము, నిర్వపేయః, భవేత్. సౌర్యమ్=సూర్య దేవతాకమైన, పయః=పయస్సు (పాలు), నిర్వపేయమ్, భవేత్. వాయవ్యః=వాయుదేవతాకమైన, ఆజ్యభాగః=ఆజ్యము (నేయి) అనెడి హవిర్భాగము, నిర్వపేయః, భవేత్.

తాత్పర్యము : అశ్వము తన నివాసస్థానమునకు రానిచో పైని వివరించఁబడిన హవిస్సులను అగ్న్యాది దేవతలకు నిర్వాపము చేయవలెను. ఇచట అశ్వము స్వస్థానమునకు రాకుండుట యనునది నిమిత్తము. ఇతర నిమిత్తములు బ్రాహ్మణమునందు చూపఁబడినవి. ఈ ప్రాయశ్చిత్తేష్టి మృగారేష్టి యనఁబడుచున్నది.

ఏకవింశానువాకము సమాప్తము.

అథ సప్తమకాణ్డే పఞ్చమప్రపాఠకే ద్వావింశోఽనువాకః

మూలము: 1 అగ్నయే ఽగ్ంహోముచేఽష్టాకపాల ఇన్ద్రాయాగ్ంహోముచ ఏకాదశకపాలో మిత్రావరుణాభ్యా మాగో
ముగ్భ్యాం పయస్యా వాయోసావిత్ర ఆగోముగ్భ్యాం చరురశ్విభ్యా మాగోముగ్భ్యాం ధానా మరుద్భ్య
ఏనోముగ్భ్యః సప్తకపాలో విశ్వేభ్యో దేవేభ్య ఏనోముగ్భ్యో ద్వాదశకపాలోఽనుమత్యై చరురగ్నయే వైశ్వాన
రాయ ద్వాదశకపాలో ద్యావాపృథివీభ్యా మగ్ంహోముగ్భ్యాం ద్వికపాలః (౧)॥

[అగ్నయేఽగ్ంహోముచే త్రిగ్ంశత్।]

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం సప్తమాష్టకే పఞ్చమప్రపాఠకే ద్వావింశోఽనువాకః ॥౨౨॥

వేదార్థదీపిక

అవతారిక : ఏకవింశానువాకమునందు మృగారేష్టి యను ప్రాయశ్చిత్తేష్టి విధించఁబడినది. ఆ మృగారేష్టి ననుసరించి యీ ద్వావింశానువాకమునందు దశహవిష్కమైన యిష్టి విధించఁబడుచున్నది.

12 అర్థము : అంహోముచే=పాపమునుండి విడిపించునట్టి, అగ్నయే=అగ్నికొఱకు, అష్టాకపాలః=అష్టాకపాల సంస్కృత పురోడాశము, నిర్వపణీయః=నిర్వాపము చేయఁదగినది. అంహోముచే, ఇన్ద్రాయ, ఏకాదశకపాలః=ఏకాదశ కపాల సంస్కృత పురోడాశము, నిర్వపణీయః. ఆగోముగ్భ్యామ్=ఆగము (పాపము) నుండి విడిపించునట్టి, మిత్రావరుణాభ్యామ్=మిత్రావరుణ దేవతలకొఱకు, పయస్యా=ఆమిక్షయనెడి హవిస్సు. నిర్వపణీయా. ఆగోముగ్భ్యామ్, వాయోసావిత్రః=వాయు సవితృ దేవతలకైన, చరుః=చరు హవిస్సు, నిర్వపణీయః. ఆగోముగ్భ్యామ్, అశ్విభ్యామ్=అశ్వినీదేవతలకొఱకు, ధానాః=వేఁపుడు బియ్యము (బొరుగులు), నిర్వపణీయాః. ఏనోముగ్భ్యః=ఏనస్సు (పాపము) నుండి విడిపించునట్టి, మరుద్భ్యః=మరుద్దేవతలకొఱకు, సప్తకపాలః=సప్తకపాల సంస్కృత పురోడాశము, నిర్వపణీయః. ఏనోముగ్భ్యః, విశ్వేభ్యః దేవేభ్యః=విశ్వేదేవతలకొఱకు, ద్వాదశకపాలః=ద్వాదశ కపాల సంస్కృత పురోడాశము, నిర్వపణీయః. అను మత్యై=అనుమతి దేవతకొఱకు, చరుః, నిర్వపణీయః. వైశ్వానరాయ అగ్నయే, ద్వాదశకపాలః నిర్వపణీయః. అంహోముగ్భ్యామ్=అంహస్సు (పాపము) నుండి విడిపించునట్టి, ద్యావాపృథివీభ్యామ్=ద్యావాపృథివీ దేవతలకొఱకు, ద్వికపాలః=రెండు పాత్రములందు సంస్కృతమైన పురోడాశము, నిర్వపణీయః=నిర్వాపము చేయఁదగినది.

తాత్పర్యము : అగ్నీంద్రాది దేవతలు అశ్వమేధ యజ్ఞకర్తను పాపమునుండి విడిపించువారు. అశ్వమేధ యజ్ఞకర్త అట్టి అగ్నీంద్ర, మిత్రావరుణాది దేవతలకొఱకు ఈ మంత్రములందు చెప్పఁబడిన పురోడాశాది హవిస్సులను ఏతన్మంత్రోక్తవిధముగ నిర్వాపము చేయవలెను.

ద్వావింశానువాకము సమాప్తము.

అథ సప్తమకాణ్డే పఞ్చమప్రపాఠకే త్రయోవింశోఽనువాకః

మూలము: [1] అగ్నయే సమనమత్పృథివ్యై సమనమ ద్యథాఽగ్నిః పృథివ్యా సమనమదేవం మహ్యం భద్రాః సంనతయః సం నమన్తు వాయవే సమనమ దన్తరిక్షాయ సమనమద్యథా వాయు రన్తరిక్షేణ సూర్యాయ సమనమద్దివే సమనమద్యథా సూర్యో దివా చన్ద్రమసే సమనమ న్నక్షత్రేభ్యః సమనమద్యథా చన్ద్రమా నక్షత్రై ర్వరుణాయ సమనమదద్భ్యః సమనమద్యథా (౧) వరుణోఽద్భిః సామ్నే సమనమదృచే సమనమద్యథా సామర్చా బ్రహ్మణే సమనమ త్క్షత్రాయ సమనమద్యథా బ్రహ్మ క్షత్రేణ రాజ్ఞే సమనమద్విశే సమనమద్యథా రాజా విశా రథాయ సమనమ దశ్వేభ్యః సమనమద్యథా రథోఽశ్వైః ప్రజాపతయే సమనమ ద్భూతేభ్యః సమనమద్యథా ప్రజాపతిర్భూతైః సమనమదేవం మహ్యం భద్రాః సంనతయః సం నమన్తు (౨)॥

[అద్భ్యః సమనమద్యథా మహ్యం చత్వారి చ]

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం సప్తమాష్టకే పఞ్చమప్రపాఠకే త్రయోవింశోఽనువాకః ॥౨౩॥

వేదార్థదీపిక

అవతారిక : ద్వావింశానువాకమునందు మృగారేష్టి ననుసరించి దశహవిస్సులు విహితము లైనవి. ఈ త్రయోవింశానువాకమునందు సంనతి హోమమంత్రము లామ్నాతము లైనవి. "అగ్నయే సమనమ త్పృథివ్యై సమనమదితి సంనతిహోమాఞ్జుహోతి" అను బ్రాహ్మణము సంనతి హోమ విధాయకము.

1. అర్థము : [సర్వోఽపి యజమానః=సర్వ యజమానుఁడును,] అగ్నయే=అగ్నికొఱకు, సమనమత్=పరిచర్య చేసెను. పృథివ్యై=పృథివి కొఱకు; సమనమత్=పరిచర్య చేసెను. పృథివ్యా=పృథివితో కూడిన, అగ్నిః=అగ్ని, [తస్మై=ఆ యజమానునికొఱకు,] యథా=ఏ విధముగ, సమనమత్=ఉపకారము చేసెనో, ఏవమ్=ఈ విధముగ, మహ్యమ్=నా కొఱకు, భద్రాః=మంగళ కరములైన, సంనత యః=ఆ పృథివ్యగ్నుల యుపకారములు, సం నమన్తు=ప్రాప్తము లగుఁగాక. వాయవే=వాయువు కొఱకు, సమనమత్=సర్వయజమానుఁడు పరిచర్య చేసెను. అన్తరిక్షాయ=అంతరిక్షము కొఱకు, సమనమత్=పరిచర్య చేసెను. అన్తరిక్షేణ=అంతరిక్షముతోఁ గూడిన, వాయుః=వాయువు, యథా=ఏ ప్రకారముగ, సమనమత్=ఉపకారము

చేసెనో, ఏవమ్=ఈ విధముగ, మహ్యామ్, భద్రాః, సంనతయః, సంనమన్తు. సూర్యాయ=సూర్యునికొఱకు, సమనమత్. దివే=దివికొఱకు, సమనమత్. దివా=దివితోఁగూడిన, సూర్యః=సూర్యుఁడు, తస్మై=ఆ యజమానునికొఱకు, సమనమత్, ఏవమ్, మహ్యామ్, భద్రాః సంనతయః, సం నమన్తు.

చన్ద్రమసే=చంద్రునికొఱకు, సమనమత్, నక్షత్రేభ్యః=నక్షత్రములకొఱకు, సమనమత్, నక్షత్రైః=నక్షత్రములతోఁ గూడిన, చన్ద్రమాః=చంద్రుఁడు, తస్మై=ఆ యజమానునికొఱకు, యథా=ఏ విధముగ, సమనమత్=ఉపకారము చేసెనో, ఏవమ్=ఈ విధముగ, మహ్యామ్, భద్రాః, సంనతయః, సంనమన్తు. వరుణాయ=వరుణునికొఱకు, సమనమత్. అద్భ్యః=ఉదక దేవతలకొఱకు, సమనమత్. అద్భిః=ఉదక దేవతలతోఁ గూడిన, వరుణః=వరుణ దేవుఁడు, తస్మై=ఆ యజమానునికొఱకు, యథా=ఏ విధముగ, సమనమత్=ఉపకారము చేసెనో, ఏవమ్, మహ్యామ్, భద్రాః, సంనతయః, సం నమన్తు, సామ్నే=సామముకొఱకు, సమనమత్, ఋచే=ఋక్కుకొఱకు, సమనమత్. ఋచా=ఋక్కుతోఁ గూడిన, సామ=సామము, యథా, తస్మై, సమనమత్; ఏవమ్, మహ్యామ్, భద్రాః సంనతయః సంనమన్తు.

సర్వః, యజమానః, బ్రహ్మణే=బ్రాహ్మణునికొఱకు, సమనమత్. క్షత్రాయ=క్షత్రియునికొఱకు, సమనమత్. క్షత్రేణ= క్షత్రియునితోఁగూడిన, బ్రహ్మ=బ్రాహ్మణుఁడు, యథా, తస్మై, సమనమత్; ఏవమ్, మహ్యామ్, భద్రాః, సంనతయః, సంనమన్తు. రాజ్ఞే=రాజుకొఱకు, సమనమత్. విశే=కోమటికొఱకు, సమనమత్. విశా=కోమటితోఁ గూడిన, రాజా=రాజు, యథా, తస్మై, సమనమత్ ఏవమ్ మహ్యామ్ భద్రాః, సంనతయః, సంనమన్తు. రథాయ=రథముకొఱకు, సమనమత్. అశ్వేభ్యః=అశ్వములకొఱకు, సమనమత్. అశ్వైః=గుఱ్ఱములతోఁగూడిన, రథః=రథము, యథాతస్మై, సమనమత్=ఉపకారము చేసెనో, ఏవమ్, భద్రాః, సంనతయః, సంనమన్తు. ప్రజాపతయే=ప్రజాపతికొఱకు, సమనమత్. భూతేభ్యః=ప్రాణులకొఱకు, లేక, దేవయోని విశేషములకొఱకు, సమనమత్. భూతైః=భూతములతోఁ గూడిన, ప్రజాపతిః=ప్రజాపతి, తస్మై, సమనమత్, ఏవమ్, మహ్యామ్, భద్రాః సంనతయః, సంనమన్తు.

తాత్పర్యము : పూర్వము సర్వయజమానుఁడును అగ్నికి, పృథివికి పరిచర్యచేసెను. పృథివితోఁగూడిన ఆ యగ్ని పరిచరించిన ఆ యజమానునకు ఏ విధముగ ఉపకారము చేసెనో, ఆ విధముగ మంగళకరములైన ఆ యుపకారములు నన్ను పొందుఁగాక. ఇది యొక మంత్రము. ఇందు పది మంత్రములు కలవు. ప్రతి మంత్రమునందును 'సర్వః యజమానః' తస్మై, మహ్యామ్, భద్రాః, సంనతయః, సంనమన్తు" అను పదములను అన్వయింపఁజేసి అర్థము చెప్పుకొనవలెను. మిగిలిన తొమ్మిది మంత్రముల తాత్పర్యము నీ విధముగనే గ్రహించవలెను.

త్రయోవింశానువాకము సమాప్తము.

అథ సప్తమకాణ్డే పఞ్చమప్రపాఠకే చతుర్వింశోఽనువాకః

మూలము: [1]యే తే పన్థానః సవితః పూర్వ్యాసోఽరేణవో వితతా అన్తరిక్షే । తేభిర్నో అద్య పథిభిః సుగేభీ రక్షా చ నో అధి చ దేవ బ్రూహి । [2] నమోఽగ్నయే పృథివిక్షితే లోకస్పృతే లోకమస్మై యజమానాయ దేహి నమో వాయవేఽన్తరిక్షక్షితే లోకస్పృతే లోకమస్మై యజమానాయ దేహి నమః సూర్యాయ దివిక్షితే లోకస్పృతే లోకమస్మై యజమానాయ దేహి (౧)॥

[యే తే చతుశ్చత్వారిగ్ంశత్।]

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం సప్తమాష్టకే పఞ్చమప్రపాఠకే చతుర్వింశోఽనువాకః ॥౨౪॥

వేదార్థదీపిక

అవతారిక : త్రయోవింశానువాకమునందు సంనతి హోమమంత్రము లామ్నాతములైనవి. ఈ చతుర్వింశానువాకమునందు అధ్వర్యుఁడు యజమానునిచే పఠింపఁజేయవలసిన మంత్రము, అధ్వర్యుఁడు పఠించవలసిన మంత్రమును ఆమ్నాతము లైనవి.

1. అర్థము : హే సవితః దేవ!=ఓ సవితృదేవా! పూర్వ్యాసః=పూర్వము ఉన్నవియు, వితతాః=విస్తృతములును, అరేణవః=ధూళి లేనివియునగు, తే=నీకు సంబంధించిన, యే పన్థానః=ఏ మార్గములు, సన్తి=కలవో, సుగేభిః=బాగుగ వెళ్లుటకు శక్యములైన, తేభిః పథిభిః= ఆ మార్గములచే, (ఆగత్య=వచ్చి,) అద్య=ఇప్పుడు (ఈ కర్మయందు), నః=మమ్ము, రక్షా=రక్షించుము. చ=మఱియు, నః=మమ్ము, అధి బ్రూహి=అధికులనుగా చెప్పుము.

తాత్పర్యము : ఓ సవితృదేవా! నీవు నీకు సంబంధించిన మార్గములచే వచ్చి ఇచట ఈ కర్మయందు మమ్ము రక్షించుము. నీ మార్గములు పూర్వము ఉన్నవియే. విస్తృతము లైనవి. ధూళి లేనివి. సుఖముగ వెళ్ళుటకు యోగ్యము లైనవి. ఆ విధముగనే ఈ యజమాను డధికుఁడని కూడ దేవతలయెదుట చెప్పుము. అధ్వర్యు డీ మంత్రమును యజమానునిచే పఠింపఁ జేయవలెను.

2. అర్థము : పృథివి క్షితే=భూ లోకమున నుండువాఁడును, లోకస్పృతే=లోకమును సంతోషింపఁజేయువాఁడునగు, అగ్నయే=అగ్నికొఱకు, నమః=నమస్కారము, అస్తు=అగుఁగాక. (హే అగ్నే!=ఓ యగ్నీ!, త్వమ్=నీవు,) అస్మై యజమానాయ=ఈ యజమానునికొఱకు, లోకమ్=ఉత్తమ స్థానమును, దేహి=ఇమ్ము. అన్తరిక్ష క్షితే=అంతరిక్షమున నుండువాఁడును, లోకస్పృతే=లోకమును తృప్తిఁబొందించువాఁడునగు, వాయవే=వాయువుకొఱకు, నమః=నమస్కారము, అస్తు=అగుఁగాక. హే వాయో!=ఓ వాయూ!, త్వమ్=నీవు, అస్మై, యజమానాయ, లోకమ్, దేహి. దివిక్షితే=ద్యులోక నివాసియు,

లోకస్పృతే=లోకమును సంతోషింపఁజేయువాఁడునగు, సూర్యాయ=సూర్యునికొఱకు, నమః, అస్తు. హే సూర్య!, త్వమ్, అస్మై, యజమానాయ, లోకమ్, దేహి.

తాత్పర్యము : అగ్ని భూలోక నివాసి. వాయువు అన్తరిక్ష నివాసి. సూర్యుఁడు ద్యులోక నివాసి. ఈ ముగ్వురును ఆ యా లోకములకు తృప్తిని కలుగఁజేయువారు. అట్టి యా యగ్ని వాయు సూర్యులకు సమస్కారము. ఓ అగ్ని వాయు సూర్య దేవతలారా! మీ రీ యజమానునకు ఉత్తమ స్థానము మొసఁగుఁడు. అధ్వర్యుఁడు ఈ మంత్రమును పఠించుచు అగ్ని వాయు సూర్యదేవతలకు సమస్కరించవలెను.

చతుర్వింశానువాకము సమాప్తము.

అథ సప్తమకాణ్డే పఞ్చమప్రపాఠకే పఞ్చవింశోఽనువాకః

మూలము: 1 యో వా అశ్వస్య మేధ్యస్య శిరో వేద శీర్షణ్వాన్మేధ్యో భవత్యుషా వా అశ్వస్య మేధ్యస్య శిరః సూర్య
శ్చక్షు ర్వాతః ప్రాణ శ్చన్ద్రమాః శ్రోత్రం దిశః పాదా అవాన్తరదిశాః పర్శవోఽహోరాత్రే నిమేషోఽర్ధమాసాః
పర్వాణి మాసాః సన్ధానాన్యృతవోఽఙ్గాని సంవత్సర ఆత్మా రశ్మయః కేశా నక్షత్రాణి రూపం తారకా
అస్థాని నభో మాగ్ంసాన్యోషధయో లోమాని వనస్పతయో వాలా అగ్నిర్ముఖం వైశ్వానరో వ్యాత్తమ్ (౧)
సముద్ర ఉదర మన్తరిక్షం పాయు ర్ద్యావాపృథివీ ఆణ్డౌ గ్రావా శేపః సోమో రేతో యజ్జంజభ్యతే తద్వి
ద్యోతతే యద్విధూనుతే తత్స్తనయతి యన్మేహతి తద్వర్షతి వాగేవాస్య వాగహర్వా అశ్వస్య జాయమానస్య
మహిమా పురస్తా జ్జాయతే రాత్రిరేనం మహిమా పశ్చాదను జాయత ఏతౌ వై మహిమానా వశ్వమభితః
సంబభూవతు ర్హయో దేవా నవహదర్వాఽసురాన్వాజీ గన్ధర్వానశ్వో మనుష్యాన్సముద్రో వా అశ్వస్య
యోనిః సముద్రో బన్ధుః (౨)॥ [వ్యాత్తమవహ ద్వాదశ చ]

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం సప్తమాష్టకే పఞ్చమప్రపాఠకే పఞ్చవింశోఽనువాకః ॥౨౫॥

గావో గావః సిషాసన్తీః ప్రథమే మాసి సమాన్యో యది సోమా షడహై రుత్సృజ్యా ౩ దేవానా మార్క్యేణ
చర్మావ పృథివ్యై దత్వతే కస్త్వాఽగ్నయే యో వై యః ప్రాణతో య ఆత్మదా ఆ బ్రహ్మన్నాఽక్రాన్వాజీ
జజ్ఞిబీజ మాగ్నేయోఽష్టాకపాలోఽగ్నయే ఽగ్ంహోముచేఽష్టాకపాలోఽగ్నయే సమనమద్యై తే పన్థానో
యో వా అశ్వస్య మేధ్యస్య శిరః పఞ్చవిగ్ంశతిః ॥౨౫॥

గావః సమాన్యః సవన మష్టాభిర్వా ఏతే దేవకృతం చాభిజిత్యా ఇత్యాహు ర్వరుణోఽద్భిః సామ్నే చతుః

పఞ్చాశత్ ॥౫౪॥

హరిః ఓమ్

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం సప్తమాష్టకే పఞ్చమప్రపాఠకః ॥౫॥

వేదార్థదీపిక

అవతారిక : ఈ యనువాకమునందు అశ్వము సర్వజగత్స్వరూపముగ స్తుతించఁబడుచున్నది. లేదా, ఈ యనువాకము విరాడ్రూపమున అశ్వోపాసన ప్రతిపాదక మగుటచే ఈ పాఠమును ఈ ప్రకరణమునుండి తీసి ఉపనిషదాదియందు చూడవలసినది. కనుకనే వాజసనేయు లీ యనువాకార్థమును ప్రతిపాదించునట్టి బ్రాహ్మణము నుపనిషదాదియందు పఠించుచున్నారు. క్రత్వనుష్ఠానమునకు, ఉపాసనమునకును ఫలము సమానమే. కనుకనే అశ్వమేధ యాగము 'యాగరాట్' అనఁబడుచున్నది.

1. అర్థము : యః వై=ఏ పురుషుఁడైతే, మేధ్యస్య=యాగయోగ్యమైన, అశ్వస్య= అశ్వముయొక్క, శిరః=శిరస్సు మొదలగు అవయవములను, వేద=విరాట్టుయొక్క అవయవములైన ఉషఃకాలాదుల రూపమున నుపాసించునో, సః=అతఁడు, శీర్షణ్వాన్=ఉషఃకాలాది రూప శిరఃప్రభృతి విరాడవయవములతో కూడినవాఁడును, మేధ్యః=యాగఫల యోగ్యుఁడును, భవతి=అగును. అశ్వముయొక్క ఏ యవయవమునందు విరాట్టుయొక్క ఏ యవయవమును ధ్యానించవలెను? అను ప్రశ్నకు సమాధానము.

మేధ్యస్య=యాగయాగ్యమైన, అశ్వస్య=అశ్వముయొక్క, శిరః=శిరస్సు, ఉషా వై=విరాట్టుయొక్క అవయవమైన యుషఃకాల రూపమే. చక్షుః=అశ్వముయొక్క, చక్షుస్సు, సూర్యః=విరాడవయవ భూత సూర్యుఁడు. ప్రాణః=ప్రాణము, వాతః=(బాహ్యమైన) వాయువు. శ్రోత్రమ్=శ్రోత్రము, చన్ద్రమాః=చంద్రుఁడు. పాదాః=పాదములు, దిశః=ప్రాచ్యాది దిక్కులు. పర్శవః=పార్శ్వమునందలి అస్థివిశేషములు, అవాన్తరదిశాః= ఆగ్నేయాదులైన యవాంతర దిక్కులు. నిమేషః=ఉన్మేషముతో కూడిన నిమేషము (కన్నులిచ్చుట, కన్నుమూయుటలు), అహోరాత్రే=దివారాత్రములు. పర్వాణి=హస్తపాదాదుల కనుపులు, అర్ధమాసాః=శుక్ల కృష్ణ పక్షరూపములైన అర్ధమాసములు. సంధానాని=ఆ పర్వముల యొక్క, సంధానములు, మాసాః=చైత్రాది మాసములు. అఙ్గాని= అనుక్త విశేషములైన గొరిజ మున్నగు నవయవములు, ఋతవః=వసంతాది ఋతువులు. ఆత్మా=అశ్వముయొక్క మధ్యదేహము, సంవత్సరః=సంవత్సరకాలము. కేశాః=వెండ్రుకలు, రశ్మయః=సూర్యరశ్మిలు. రూపమ్=అశ్వము యొక్క భాస్వర (ప్రకాశించు) రూపము, నక్షత్రాణి=కృత్తికాది నక్షత్రములు. అస్థాని=అనుక్తములైన అస్థులు (ఎముకలు), తారకాః=శుక్ర ధ్రువాది ప్రౌఢ తారకలు.

మాంసాని=అశ్వశరీరమునందచటచటఁగల మాంసఖండములు, నభః=ఆకాశము. లోమాని=రోమములు (ముఖము శిరము తక్కఁ దక్కిన శరీరమునందుఁగల వెండ్రుకలు), ఓషధయః=ఓషధులు. వాలాః=తోఁకయందలి దీర్ఘకేశములు, వనస్పతయః=వనస్పతులు. ముఖమ్=ముఖము, అగ్నిః=లోక ప్రసిద్ధమైన యగ్ని. వ్యాత్తమ్=ముఖ విదారణము (ముఖమును తెఱచుట), వైశ్వనరః=వైశ్వానరుఁ డనెడి దేవుఁడు. ఉదరమ్=కడుపు, సముద్రః=సముద్రము. పాయుః=గుదము, అన్తరిక్షమ్=అంతరిక్షము. అణ్డౌ=వృషణములు, ద్యావాపృథివీ=ద్యావాభూములు. శేపః(ఫః)=మగగుఱి, గ్రావా=(సోమలత నభిషవము చేయుట కుపయోగింపఁబడెడి)ఱాయి. రేతః=రేతస్సు, సోమః=సోమరసము. యత్ జంజభ్యతే=ఏది అవయవముల నత్యంతము వినామము చేయునో, తత్ విద్యోతతే=అది మెఱయుచున్నది.

గాత్రవినామమును మెఱపుగ భావన చేయవలెనని భావము. యత్ విధూనుతే=ఏది కంపింపఁజేయుచున్నదో, తత్ స్తనయతి=అది గర్జించున్నది. అనఁగా శరీర కంపమును గర్జనముగ భావించవలెను. యత్ మేహతి=ఏది మూత్రవిసర్జనమో, తత్ వర్షతి=అది వర్షించుచున్నది. అశ్వము యొక్క మూత్రవిసర్జనమును వర్షముగ భావించవలెనని యర్థము.

అస్య=ఈ యశ్వముయొక్క, వాగేవ=హేషా శబ్దరూప వాక్కే, వాక్=వేదరూప వాక్కు. జాయమానస్య=అశ్వమేధ క్రతువునందు ప్రయోగించఁబడుచున్న, అశ్వస్య=అశ్వముయొక్క, పురస్తాత్=ఆలంభనమునకు పూర్వము, మహిమా= మహిమ నామకమైన రాజత గ్రహము, జాయతే=పుట్టుచున్నది. తత్=అది, అహః=అహస్సు. మహిమా పశ్చాత్ అను జాయతే=అశ్వాలంభనానంతరమే మహిమనామక సౌవర్ణగ్రహము వినియోగించఁబడుచున్నది. రాత్రిః ఏనమ్=ఇది రాత్రి. ఏతౌ మహిమానౌ వై=మహిమ నామకములైన యీ రాజత సౌవర్ణ గ్రహములే, అశ్వమ్ అభితః=అశ్వాలంభనమునకు పూర్వమునందు పరమునందును, సంబభూవతుః=వ్యవస్థితములైయున్నవి. హయః=హయ నామకమైన అశ్వము, దేవాన్=దేవతలను, అవహత్=వహించెను. అర్వా=అర్వనామకమైన యశ్వము, అసురాన్=అసురులను, అవహత్= వహించెను. వాజీ=వాజి నామకమైనయశ్వము, గంధర్వాన్=గంధర్వులను, అవహత్=వహించెను. అశ్వః=అశ్వ నామకమైన గుఱ్ఱము, మనుష్యాన్=మనుష్యులను, అవహత్=వహించెను. ('హయ, అర్వ, వాజి, అశ్వ' అనునవి గుఱ్ఱముయొక్క అవాంతర జాతులను తెలుపునట్టి శబ్దములు. ఆ హయాదులు దేవాదులను వహించినవని యర్థము.) అశ్వస్య=ఇటువంటి విరాట్ రూపమైన యశ్వమునకు, సముద్రః వై=పరమాత్మయే, యోనిః=కారణము (సమ్యక్ ద్రవతి=ఉత్పద్యతే జగత్ అస్మాదితి సముద్రః=పరమాత్మా. ఈ పరమాత్మనుండి జగత్తు బాగుగ నుత్పన్నమగుచున్నదని సముద్ర శబ్దమునకు వ్యుత్పత్త్యర్థము.) బన్ధుః=ఆ పరమాత్మయే యీ విరాట్ రూపమైన యశ్వమునకు స్థితి హేతువు.

❀ సంహితయందుఁ గాని, పదపాఠమునందుఁగాని 'బన్ధుః' అను పదమును వైదికులు (వేదాధ్యాపకులు, అధ్యేతలును) పఠించుట లేదు. అయినను ఈ 'బన్ధు' పదము భాష్యకల సంమత మగుటవలనను, "వ్యాత్త మవహద్ద్వాదశ చ" అను వైదిక సంప్రదాయానురోధి ప్రతీక వాక్యమునందు చెప్పఁబడిన ద్వాదశసంఖ్యా పూరణమున కావశ్యక మగుటవలనను ఇచట 'బన్ధు' పదము ఉంచఁబడినది.

తాత్పర్యము : ఈ యనువాకమునందు అశ్వము సర్వజగత్స్వరూపముగ స్తుతించఁబడినది. లేదా, విరాట్ రూపముగ వర్ణించఁబడినది. ఇచట ఉష స్సూర్య వాయుచంద్రాది పదార్థము లన్నియు విరాట్టుయొక్క యవయవములు. శిర శ్చక్షుః ప్రాణ శ్రోత్రాదులు అశ్వముయొక్క అవయవములు. ఈ యశ్వావయవములను విరాడవయవములనుగ భావన చేసి ఉపాసన చేసిన యజమానుఁడు పాపక్షయము ద్వారా విరాడ్రూపమును పొందును. ఆ విరాట్ప్రాప్తి క్రమముక్తి హేతువగును. విరాట్ప్రాప్తి దశయందు జ్ఞానము కలుగఁగా విరాట్త్వముతో గూడ ముక్తుఁ డగును. అనఁగా స్వస్వరూపానుసంధాన మనెడి మోక్షము లభించును. ఈ విషయమున వ్యాస భగవానుఁడు బ్రహ్మసూత్రములందు "కార్యాత్యయే తదధ్యక్షేణాతః పరమభిధానాత్" అను అధికరణమునందు విపులముగ ప్రతిపాదించినారు. "బ్రహ్మణా తే సర్వే సంప్రాప్తే ప్రతిసంచరే । పరస్యాన్తే కృతాత్మానః ప్రవిశన్తి పరం పదమ్" అను స్మృతియు ఈ యర్థమునే స్పష్టీకరించినది. మంగళం మహత్.

వేదార్థస్య ప్రకాశేన తమో హార్దం నివారయన్ ।
పుమర్థాంశ్చతురో దేయా ద్విద్యాతీర్థమహేశ్వరః ॥

పంచవింశానువాకము సమాప్తము.

పంచమ ప్రపాఠకము పరిసమాప్తము.

సప్తమ కాండము సంపూర్ణము.